ఆంధ్ర సాహిత్యములో హరిశ్చంద్రోపాఖ్యానము

1978లో పిహెచ్. డి. పట్టము కొరకు
ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు
సమర్పించిన, పరిశోధన గ్రంథము.

డాక్టర్ వాసా ప్రభావతి
ఎం. ఏ. పిహెచ్. డి.

Andhra Sahityamulo Harischandropakhyanam.

By Dr. Vasa Prabhavati

ప్రథమ ముద్రణ మార్చి 1987

మూల్యము రూ. 65/- లు.

ప్రతులకు :

వి. వి. ఎస్. ప్రకాష్,
వాసా నిలయం,
11/2 ఆర్. టి. మునిసిపల్ కాలనీ,
మలక్ పేట, హైదరాబాదు - 500 036.

కవరు పేజి : శీలా వీర్రాజు

ముద్రణ :
స్నేహలతా ప్రింటర్స్,
తిలక్ నగర్, హైదరాబాదు.

అంకితం

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

డా॥ ఉపద్రష్టుల సత్యనారాయణగారికి

[illegible]

శ్రీమతి ఉపద్రష్టుల సూర్యమణిగారికి

[illegible]

—వాసా ప్రభావతి

Andhra Sahityamulo Harischandropakhyana

By Dr. Vasa Prabhavati

ప్రథమ ముద్రణ మార్చి 1987

మూల్యము రూ. 65/- లు.

ప్రతులకు :

వి. వి. ఎస్. ప్రకాష్,
వాసా నిలయం,
11/2 ఆర్. టి. మునిసిపల్ కాలనీ,
మలక్‌పేట, హైదరాబాదు - 500 036.

కవరు పేజీ : శీలా వీర్రాజు

ముద్రణ :
స్నేహలతా ప్రింటర్స్,
తిలక్‌నగర్, హైదరాబాదు.

కానుక

ఘన జటావల్లభుల వంశమున జన్మించి

ఆర్థిక శాస్త్రమున డాక్టరేటు పట్టము పొంది

యునైటెడ్ నేషన్సులో

ఆర్థిక సలహాదారుగా పనిచేసి

విశేష ఖ్యాతి సంపాదించి

బంధు మిత్రులకు ఆత్మీయులైన

నా మేనమామ

డా॥ జటావల్లభుల సత్యన్నారాయణగారికి

వారి సతీమణి, ఆదర్శ గృహిణి

శ్రీమతి జటావల్లభుల సూర్యమణిగారికి

నా ఈ గ్రంథాన్ని కానుకగా

సమర్పిస్తున్నాను.

—వాసా ప్రభావతి

ఆచార్య తూమాటి దోణప్ప
ఉపాధ్యక్షులు
తెలుగు విశ్వ విద్యాలయం
ఆంధ్రప్రదేశ్.

ప్రస్తావన

—తూమాటి దోణప్ప

వైదిక వాఙ్మయంలోను, లౌకిక వాఙ్మయంలోను విశేష ప్రచార ప్రశస్తులు పొందిన పురా భారత గాథాచక్రంలో హరిశ్చంద్రోపాఖ్యానం ఒకటి. పౌర జానపదులు ఈ ఇరు వర్గాలలోను ఊరూరా, వాడవాడలా లోకాలోకవ్యాప్తిగల అభ్యాసమిది. వేద హరిశ్చంద్రంలోను, కావ్య హరిశ్చంద్రంలోను ఇంచుమించుగా ఇతివృత్తం ఒక్కటే! అందునా ఇందునా కథానాయకుడూ ఒక్కడే. ఐనా, వేద హరిశ్చంద్రునకూ, కావ్య హరిశ్చంద్రునకూ సత్య వాక్పరిపాలనంలో అజగజాంతరం ఉంది. ఒకరు అబద్ధాలపుట్ట; ఒకరు సుబద్ధాలపట్ట.

దేవభాష కానివ్వండి, దేశభాషలు కానివ్వండి కవులకూ, కథాకారులకూ, తక్కిన కళాకారులకూ కావ్య హరిశ్చంద్రమే కథావస్తువు. కావ్యనాయకపరమైన కర్తవ్య పాలనంలోని కఠోరదీక్ష ఆర్షధర్మ నిర్వహణోత్సుకులైన ఆయాశిల్పులను అమితంగా ఆకర్షించినందువల్లనే కాబోలు కథావస్తు స్వీకారంలో ఈ రీతి ఎంపిక జరిగినట్లు ఊహించవచ్చు.

దేశభాషా సాహిత్యాలలో-శిష్ట జనుల కూర్పులోనే కాక జానపదుల తీర్పులోను-ఈ కథకుగల ప్రాముఖ్యం అంతా ఇంతా అని చెప్పలేము. విశ్వ, నక్షత్రక విశ్వామిత్ర హరిశ్చంద్రాది కథాగతపాత్రల గుణ శీలాల పరిగణన అనుదిన వ్యవహారంలో ఆబాల గోపాలనికి కొట్టినపిండి. 'వాడసలే విశ్వామిత్రుడు, వాడికితోడు వీడొక నక్షత్రకుడు' అన్నది నాగరుల పలుకుబడి. "అడి తప్పనివాడు అరిచంద్రమారాజు-పలికి బొంకనివాడు బల్లాణరాజు" అన్నది జానపదుల నుడికారం.

ప్రస్తుతం ముద్రితరూపాన వెలువడుతున్న ఈ గ్రంథం డా॥ శ్రీమతి వాసాప్రభావతిగారి ఉదాత్త పరిశోధనా సమారాధనకు సుఫలంగా ఉస్మానియా

విశ్వ విద్యాలయం వారినుంచి తెలుగులో పి.హెచ్.డి. పట్టం పొందిన సిద్ధాంత ప్రబంధం. సృజనాత్మక సాహితీ నిర్వహణంలోనూ, విమర్శనాత్మక రచనా వైచక్షణంలోనూ సమానమైన శక్తి, ఆసక్తి ఉన్న సాధకులు చాల అరుదు. ఈ రెండింటా మంచి పేరుపెంపులుగల విదుషీమణి డా॥ ప్రభావతిగారు.

సామగ్రీ సంకలనంలోనూ, చారిత్రక సమన్వయంలోనూ, శాస్త్రీయ విశ్లేషణంలోనూ, సమీక్షా నిర్ణయ ప్రకటనంలోనూ ప్రశంసార్హమైన దృఢ పరిశ్రమ ఈ ప్రబంధ నిబంధనంలో కన్పిస్తుంది. వివిధ యుగాలలో వివిధ సాహితీ శాఖలలో ఆయా కవివతంసులు తెలుగులో తీర్చిన హరిశ్చంద్ర కథా కథనరీతుల సమీచీన సమీక్షణం ప్రకృత రచనకు పరమార్థం. ఇతర దేశ భాషల సాహితీ సృష్టిలోని సంవాది కథనాల తులనాత్మకానుశీలనం ఈ రచనా ద్యమంలోని ఒక విశిష్టత. డాక్టర్ ప్రభావతిగారి ఇతోఽధిక పరిశోధనా సాధనకు ఇది శుభాది కాగలదని మా ఆకాంక్ష. రచయిత్రికి మా హార్దికమైన అభినందనాలు.

ప్రభవ-ఉగాది పర్వదినం
మార్చి 30, 1987.

— ఆచార్య ఎం. కులశేఖరరావు
ఉస్మానియా విశ్వవిద్యాలయం
తెలుగు విభాగం అధ్యక్షులు.

తేది: 20-1-87

డా॥ వాసా ప్రభావతిగారు రచించిన 'ఆంధ్ర సాహిత్యంలో హరిశ్చంద్రో పాఖ్యానము' అనే సిద్ధాంత వ్యాసాన్ని శ్రద్ధగా చదివినాను. ఇటీవల వెలువడిన మంచి సిద్ధాంత గ్రంథాలలో ఇది ఒకటి అనే అభిప్రాయం నాకు కలిగింది.

డా॥ ప్రభావతిగారు ఈ పరిశోధన గ్రంథంలో ఇక్ష్వాకువంశ ప్రభు వైన హరిశ్చంద్రుని గురించి సమగ్రంగా అన్ని విశేషాలు మనకు తెలియ చేసినారు. చాలామందికి నాటకాల్లో, కావ్యాల్లో కనిపించే సత్య హరిశ్చంద్రుడే తెలుసుకాని వేదాల్లోనూ హరిశ్చంద్రోపాఖ్యానం ఉన్నదని, ఐతరేయ బ్రాహ్మ ణంలోని హరిశ్చంద్రుడు ఆంధ్రుల ప్రాచీన మూలపురుషునితో సంబంధం కలిగినవాడని ఈ గ్రంథంలో వివరింపబడింది. ఈ విశేషం లోకంలో వెల్లడి కావడానికి ఈ గ్రంథం ఒక సాధనం కావడం హర్షించదగింది.

ఈ పరిశోధకురాలు బ్రహ్మాండ పురాణంలో, భాగవత మహాపురాణంలో, రామాయణంలో, మార్కండేయ పురాణంలో హరిశ్చంద్రోపాఖ్యానం ఏవిధంగా వర్ణితమైందో వివరించి చెప్పినారు. ఈ వివరణతో కేవలం కథాంశాలు చెప్ప డమేకాక అనేక ప్రామాణికమైన విశేషాలు ఉల్లేఖించినారుకూడ. వేద పురాణ హరిశ్చంద్ర కథలను తులనాత్మకంగా పరిశీలించే సందర్భంలో ఈ పరి శోధన పరమ ప్రామాణికంగా జరిగింది. పురాణ హరిశ్చంద్రుని కథ ధార్మిక మైన పోరాటానికి, సత్య వాక్య పరిపాలనా వ్యవస్థకు ఎంతటి గొప్పదనం కలదో నిరూపించింది. స్కాంద పురాణంలోని హరిశ్చంద్రుని కథ నవ్యతను కలిగి నట్టిది. దానిలో వసంత కాలగమన వర్ణనము, విశ్వామిత్రుడు అనేక పక్షి మృగ సమూహాలను సృష్టించడం, మాయా మృగసృష్టి నూతనంగా చేసిన కల్పనములై ఉన్నాయి.

హరిశ్చంద్రుని కథతోపాటు త్రిశంకుని కథకూడ అనుబంధమై ఉండడం గమనించదగిన విషయం. ఇది తెలుగువారు త్రిశంకు స్వర్గంతో

ప్రతిరోజు జ్ఞాపకం చేసుకొనే వృత్తాంతం. ప్రభావతిగారు [illegible] కథను కూడ గ్రహించి దానిలో వుండే సమస్త విషయాలను ప్రస్తావించారు. ఈ పరిశోధన గ్రంథానికి వన్నె చేకూర్చింది.

మన భాషలోనేకాక కన్నడ సాహిత్యంలో రాఘవాంకుడు హరిశ్చంద్ర కావ్యం రచించినాడు. ఈ కథను అతడు మహాభారతం నుండి గ్రహించినాడు. ఈ పరిశోధకురాలు ఈ కన్నడ కావ్యంలోని అనేక విశేషాలు వివరించడమే కాక దానిని తెలుగు కావ్యాలతోకూడ పోల్చడం వారి శోధనా పటిమకు తార్కాణంగా ఉన్నది. చంద్రమతి దావాగ్నిలో ప్రవేశించింది. ఆమె పాతివ్రత్య మహిమచేత ఆ దావాగ్ని చల్లారిపోయిందట. ఈ విశేషాలు రాఘవాంకుని కావ్యంలో ఉన్నాయి.

తెలుగు సాహిత్యంలో గౌరన రచించిన హరిశ్చంద్రోపాఖ్యానము ముఖ్యమని అందరికీ తెలిసిందే. దేశీయ ఛందస్సులో ఆయన వ్రాసిన ఈ ద్విపద కావ్యం తెలుగువారి మన్ననను పొందింది. శ్రీమతి ప్రభావతి గౌరన కావ్యాన్ని గ్రహించి కూలంకషంగా చర్చించినారు. ఆయన చేసిన మార్పులు, చేర్పులు, ఆయన కవితలోని వైభవం రసపోషణ చాతుర్యం, శిల్ప లక్షణం, మొదలైన విశేషాలు చాలా చక్కగా ఈ సిద్ధాంత వ్యాసంలో చర్చించినారు. గౌరన, రాఘవాంకుల హరిశ్చంద్రోపాఖ్యానంలోని సాదృశ్యాలనుకూడ ఈ పరిశోధకురాలు చూపించినారు.

ఈ సిద్ధాంత గ్రంథంలో శంకరకవి, శరభకవి, రామరాజభూషణుడు, మల్లారెడ్డి, రామచంద్రకవి, రామభద్రకవి, లింగనామాత్యుడు, చంద్రశేఖరకవి మొదలైనవారు వ్రాసిన హరిశ్చంద్రుని కథలు, వాటి పూర్వాపరాలు చర్చింపబడినవి. డా॥ ప్రభావతి ఏ విషయం గ్రహించినా సమగ్రంగా చర్చించి ఆ విషయ స్వరూపాన్ని ఆవిష్కరింపజేసే సామర్థ్యం కలిగినవారు. సత్య సంధతను, ఉత్తమ శీలాన్ని నిలిపే హరిశ్చంద్రోపాఖ్యానం ఈనాడు మనకు ఎంతయినా అవసరం వున్నది. సాంఘిక వ్యవస్థలో లోపాలు ఉన్నంతకాలం హరిశ్చంద్రుడు మనకు వెలుగుబాటను చూపిస్తూనే ఉంటాడు.

ఈ సిద్ధాంత వ్యాసంలో ఉండే కొన్ని విషయాలను మాత్రమే నేను ప్రస్తావించినాను. హరిశ్చంద్రుని కథకు సర్వస్వం అనదగిన గ్రంథం ఇది. ఇటువంటి ఉత్తమగ్రంథాన్ని తీర్చిదిద్ది, అనేక నూతన విషయాలను వెల్లడించిన డా॥ వాసా ప్రభావతిగారిని అభినందిస్తున్నాను.

— జి.వి. సుబ్రహ్మణ్యం

హైదరాబాదు.
18-2-1987

ప్రొఫెసర్ & హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు,
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్,
హైదరాబాద్-500 139

హరిశ్చంద్ర కథా కల్పకము

మన పురాణములలో ప్రసిద్ధమై, ప్రజా హృదయములను ఆకట్టుకొని, వివిధ సాహిత్య ప్రక్రియలలో విశేషముగా వెలుగొందిన ఉపాఖ్యానములలో మొదట పేర్కొనదగినది హరిశ్చంద్రోపాఖ్యానము. హరిశ్చంద్రోపాఖ్యానము వేదములందును చెప్పబడియున్నది. అందువలన వేద పురాణ హరిశ్చంద్రోపాఖ్యానములు ప్రసిద్ధములు. ఈ రెండింటిలో పురాణ హరిశ్చంద్రోపాఖ్యానము అధికమైన ప్రశస్తి లోకమునందును, సాహిత్య జగత్తునందును లభించినది. దానికి కారణము పురాణ హరిశ్చంద్రుని ఆదర్శపాత్ర స్వభావమే. సహృదయులకు ఆదర్శ పాత్రలయందు సహానుభూతి కలుగుట సహజము. మిశ్రపాత్రలయందు సానుభూతి జనించుట నైజము. దుష్ట పాత్రలయందు ఆసక్తి మాత్ర మాపాదించియుండుట విదితము. సంతానముపైగల మమకారము వలన సత్యవాక్య పాలనము గావించుటయందు నిష్ఠ ప్రకటింపలేని వేద హరిశ్చంద్రుడు మన సానుభూతిని పొందగలడేమో కాని, సహానుభూతిని మాత్రము పొందలేడు. ఆడినమాటను కష్టము లెన్ని వచ్చినను నిలుపబెట్టుకొనుటకు యత్నించి, భార్యను అమ్ముకొని, పుత్రుని కోల్పోయినను కర్తవ్య నిష్ఠపై, సత్యవాక్య పాలనపై అచంచల దీక్షాశక్తిని ప్రకటించిన పురాణ హరిశ్చంద్రుడు సహృదయ హృదయ సింహాసనస్థితుడై యున్నాడు. అతడు షట్చక్రవర్తులలో నొకడుగా ప్రశస్తిగాంచినాడు; మహాపురుషుల జీవితముల కాదర్శప్రాయుడై నిలిచినాడు, కావ్యకథకు ధీరోదాత్త నాయకుడై వరలినాడు.

హరిశ్చంద్రుని చరిత్రము ఆఖ్యానముగాగాక ఉపాఖ్యానముగా మాత్రమే ప్రసిద్ధి చెందియుండుట గమనింపదగిన విశేషము. కొందరుకవులు తమ కావ్యములకుకూడ 'హరిశ్చంద్రోపాఖ్యానము' అని పేరుంచుట అభ్యాసముగా కన్పట్టుచుండును. దీనికి కారణమును కొంత గాఢముగా భావించినచో ఇట్లై యుండవచ్చునని తోచుచున్నది- కొన్ని కథలు లోకమునందు ఆసక్తితో చెప్పుకొని ఆనందించుటకు తోడ్పడును. మరికొన్ని కథలు ఉపదేశము కొరకై ఉదాహరణములుగా నిబంధించుట కుపయోగపడును. హరిశ్చంద్రుని కథ ఉభయతారకముగా నుద్భవిల్లినది. అతని వీరసత్యవ్రతనిష్ఠ ఉపరంజనము కంటె ఉపదేశము వైపునకే ఒకింత మొగ్గు చూపునట్లు చేసినది. ఉపాఖ్యాన స్వభావముకూడ ఇట్టిదే. స్వీయప్రయోజనము సాధించుకొనుటకు ప్రధాన విష క్రోని కార్యసాధనకు తోడ్పడునది ఉపాఖ్యానము. అంగిగాకంటె అంగముగా రాణింపగల వైనము దానిది. ఉపరంజన శక్తి చేత ప్రాముఖ్యమును వహించుట కంటె ఉపదేశ మహిమచేత ఉపయోగిత్వము సాధించుట అధికము. కథ యందు నైజముగానున్న ఈ లక్షణమును గుర్తించి పురాణేతిహాసములు హరిశ్చంద్రుని కథను ఉపాఖ్యానముగా తమయందు సంతరించుకొని రాణించినవి. సాహితీ లోకమునందు ఆ కథయొక్క ఉపాఖ్యాన స్వభావమే బలముగా మిగిలిపోయినది. ఆ కథను కావ్యముగా వ్రాసినను ఆ ఉపాఖ్యాన స్వభావమునే ఉన్మీలింప జేసినట్లు ప్రయత్నించుటచే కావ్యకర్తలు కూడ 'హరిశ్చంద్రోపాఖ్యాన'మను శీర్షికయే యుంచుట పరిపాటియయినది. ఆఖ్యానమైనను ఉపాఖ్యానమైనను హరిశ్చంద్రుని సత్యనిష్ఠ ఆదర్శప్రాయము కోటికొక్కడు అనుసరించుటకు వీలుగా నుండుటచే ఉపదేశ ప్రధానముగా మిగిలిపోయినది.

సోదరి డా॥ వాసా ప్రభావతి "ఆంధ్ర సాహిత్యములో హరిశ్చంద్రోపాఖ్యానములు" అను శీర్షికను గ్రహించుట కూడ ఆ కథయందున్న ఉపాఖ్యాన స్వభావము చెప్పకయే చెప్పుచున్నది. వీరి సిద్ధాంత వ్యాసమునందు హరిశ్చంద్రుని కథ ఉపాఖ్యానముగాను, కావ్యేతివృత్తముగను, బహువిధ సాహిత్య ప్రక్రియలలో వ్యాపించిన ప్రసిద్ధ కథావస్తువుగను గల కృతులను సమీక్షించిన వైఖరి గమనించినచో 'హరిశ్చంద్రోపాఖ్యానము' అనునది హరిశ్చంద్ర వృత్తాంతము అనుదానికి మారుపేరుగా లోకమునందు రూఢి చెందినదనుట సత్యము.

డా॥ వాసా ప్రభావతిగారు రచయిత్రిగా, కవయిత్రిగా, ఆధునికాంధ్ర సాహిత్య రంగములో గుర్తింపు పొందియున్నవారు. ఆమె కవితలనేగాక, కథలు, నాటకములు, వ్యాసములు మొ॥ సాహిత్య ప్రక్రియల నెన్నింటినో సమర్థవంతముగా నిర్వహించుచున్నారు. ఆమె ఎంతటి రచయిత్రియో అంతటి ఉపాధ్యాయిని కూడ. ఆమెయొద్ద చదివిన విద్యార్థినులెందరో సాహిత్యమునం దభిరుచిని పెంచుకొని పై చదువులు చదివినారు. ఆమెవలన వారు పొందిన ప్రేరణను, ప్రోత్సాహమును అభిమానముతో చెప్పుకొనుచుండుట నేనెఱుగుదును. అవి యన్నియు నొకయెత్తు, వారి పరిశోధన సిద్ధాంత గ్రంథ రచనము ఒకటి మరియొక యెత్తు.

కొన్ని పరిశోధనల స్వరూప స్వభావములను ఎన్నుకొనిన సమస్యయే నిర్దేశించుచుండును. ఒక్కొక్కసారి నిర్ణయించుచుండును. డా॥ వాసా ప్రభావతిగా రెన్నుకొనిన సమస్య సహజముగా వర్ణనాత్మకమయినది. కావున నీ వర్ణనాత్మక పరిశోధనా వ్యాసమునందు విషయ సేకరణము విరివిగా సాగవలయును వివేచనాత్మక విశ్లేషణ విధానము ననుసరించి హరిశ్చంద్ర కథా వస్తుకములైన కావ్యములందలి విశేషములను వివరించుట జరుగవలయును. గ్రంథ శీర్షికయే ఈ మార్గమును చూపించుటచేత డా॥ వాసా ప్రభావతిగారు గ్రంథ ప్రణాళికను తదనుగుణముగనే నిర్మించుకొనుట యయినది. కన్నడ సాహిత్యములోనున్న హరిశ్చంద్రోపాఖ్యానములను కూడ చదివి తులనాత్మక దృష్టితో తెలుగువానితో పోల్చెడి ప్రయత్నము ప్రభావతిగారి పరిశోధన దృష్టికి తార్కాణము. ఈ గ్రంథమును చదివినచో తెలుగులో హరిశ్చంద్ర కథ ఎన్ని ప్రక్రియల నాశ్రయించి ఎంతమంది కవుల రచనల కలంకార ప్రాయమైనదో వివరముగా తెలుసుకొనవచ్చును. విషయ సేకరణమునందు డా॥ ప్రభావతిగారు చూపిన శ్రద్ధ అభినందనీయము.

ఒక కథను ఆధారముగా జేసికొని వెలువడిన వివిధ కావ్యములను సమీక్షింప వలసివచ్చినపుడు పాటించెడి సామాన్య సూత్రములను డా॥ ప్రభావతిగారు సమర్థవంతముగా పాటించినవారు. అయినను వారి దృష్టిలో ప్రధానముగా నిలచినది కథాంగముల విశ్లేషణము, తులనాత్మక పరిశీలనము, యథార్థ సార్థక్య విచారము. సంస్కృత సాహిత్యమునందలి హరిశ్చంద్రోపాఖ్యానము

అవు, ప్రాచీనాంధ్ర కవుల గ్రంథములలో కానవచ్చు హరిశ్చంద్రోపాఖ్యానములను తులనాత్మకముగా పరిశీలించినపుడు అనువాదములో గానవచ్చు భేద సాదృశ్యములను విశేషించి విపరించినారు. గౌరన, శంకరకవి, శరభకవి రచించిన కావ్యములలోని స్వతంత్ర ప్రతిపత్తిని విశేషించి నిరూపించుట ప్రభావతిగారి ప్రజ్ఞకు సాక్ష్యము. గౌరన, రాఘువాంకుల రచనల తులనాత్మక పరిశీలనము ప్రత్యేకముగా పేర్కొనదగినది. ఇట్టి పరిశీలనలో కథాంశ విశ్లేషణకు, వివరణకు మాత్రమే ప్రథమ తాంబూల ముండుట సహజము. డా॥ ప్రభావతిగారు సహజముగా రచయిత్రులు అగుటచే విసుగుదలలేని సరళమయిన వచన రచన తమ వ్యాసమునందు వెలయించినారు.

ఈ పరిశోధనలో సాధించిన నవసూత్రములను ఉపసంహార ఖండము నందు సమర్పించి మూడు పుటలలో వ్యాస సంగ్రహమును మొత్తమును పఠితకు సమర్పించి తమ రచన కెంతయో సౌలభ్యమును కల్పించినారు. ఇక నిప్పటినుండి హరిశ్చంద్రకథకు సంబంధించిన ఎట్టి కథాంశమైనను ఒక గ్రంథమునందు దొరుకగలదను ధైర్యము అంధ్ర సహృదయ లోకమునకు ఏర్పడినది. అది డా॥ ప్రభావతిగారి ప్రయత్న ఫలము; హరిశ్చంద్ర కథా కల్పకము.

ఇట్టి ఉత్తమ పరిశోధన వ్యాసమునకు ఉస్మానియా విశ్వవిద్యాలయము వారు పిహెచ్. డి. పట్టము నొసగి గౌరవించినారు. ఇది ప్రచురితమైనది. ఇక పాఠకలోకము దీనికి ప్రశంసాపత్రములను సమర్పింపగలదు. ఆ బాటలో ఇది ఒక తొలిమాట.



కృతజ్ఞతలు

1978లో పిహెచ్. డి. పట్టముకొరకు ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు సమర్పించిన పరిశోధన గ్రంథమిది.

పిహెచ్. డి. పట్టముకొరకై పరిశోధన చేయవలెనన్న పట్టుదల కలిగించినవారు కీర్తిశేషులు పాటిబండ మాధవశర్మగారు.

ఆంధ్ర సాహిత్యములో "హరిశ్చంద్రోపాఖ్యానము"అను విషయమును సూచించిన వారు కీర్తిశేషులు ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు.

పరిశోధన వ్యాసమును వ్రాయుటకు తగిన సూచనలు ఎప్పటికప్పుడు చేసినవారు బొడ్డపాటి కుటుంబరావుగారు.

వ్యాసము వ్రాయుటకు అవసరమైన ప్రణాళికకు ఎన్నియో విషయములను తెల్పినవారు డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు.

కన్నడ రాఘవాంకుని హరిశ్చంద్రోపాఖ్యానమునుగూర్చి వ్రాయుటకు సహకరించినవారు కన్నడ ప్రొఫెసర్ డా॥ రామచంద్రరావుగారు అందరికి నా కృతజ్ఞతలు.

నా పరిశోధనకు సహకరించిన శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయం (హైదరాబాదు), జనరల్ లైబ్రరీ (ఉస్మానియా యూనివర్శిటీ), స్టేట్ లైబ్రరీ (హైదరాబాద్), గౌతమీ పరిషత్ లైబ్రరీ (రాజమండ్రి), ఆర్. కె. వి. యస్. లైబ్రరీ (మద్రాసు), ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ (మద్రాసు), ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ (మైసూరు),ఇవేకాకుండా, కాకినాడ, వేటపాలెం లైబ్రరీ యాజమాన్యము వారికి నా కృతజ్ఞతలు.

అందమైన కవరుపేజీ వేసియిచ్చిన శీలా వీర్రాజుగారికి, అచ్చుతప్పులు లేకుండా సర్వాంగ సుందరముగా తీర్చిదిద్దిన స్నేహలతా ప్రింటర్స్, తిలక్ నగర్, హైదరాబాద్ వారికి నా కృతజ్ఞతలు.

అడిగిన వెంటనే తమ అమూల్యమైన అభిప్రాయములను వ్రాసియిచ్చిన ఆచార్య దోణప్పగారికి, ఆచార్య కులశేఖరరావుగారికి, ఆచార్య బి. వి. సుబ్రహ్మణ్యంగారికి నా కృతజ్ఞతలు అందజేస్తున్నాను.

ఇంకను అనేక విధములుగా సహాయ మొనరించిన సహృదయులందరికి నా కృతజ్ఞతలు.

హైదరాబాదు
20-3-1987

విధేయురాలు,
శ్రీమతి వాసా ప్రభావతి

సూచిక

ప్రథమ ప్రకరణము :-

ద్వితీయ ప్రకరణము :-

తృతీయ ప్రకరణము :-

చతుర్థ ప్రకరణము :-

పంచమ ప్రకరణము :-

షష్ఠప్రకరణము :-

ప్రథమ ప్రకరణము

ఉపాఖ్యాన స్వరూప స్వభావములు.

1. ఉపాఖ్యాన ప్రాధాన్యము.
2. ఉపాఖ్యాన నిర్వచనములు.
3. ఆఖ్యాన ఉపాఖ్యానముల తారతమ్యము.
4. మార్కండేయ పురాణము నందలి ఉపాఖ్యానముల ప్రాధాన్యము.

ఉపాఖ్యాన స్వరూప స్వభావములు

తెలుగు సాహిత్యమున నుపాఖ్యానములు మిక్కిలి ప్రాధాన్యము వహించి నవి. ఆఖ్యానములయం దంతర్భాగములైన యీ యుపాఖ్యానములు, వేదకాల ప్రసిద్ధములైన యాఖ్యానములతో పాటు సమాన ప్రతిపత్తిని వహించినవి. ఆఖ్యానములు వేదకాలము నుండియు వర్ధిల్లుచుండ నుపాఖ్యానములు వాని ప్రక్కనే వికసింప మొదలిడినవి. వేదముల యందు సూక్ష్మముగా నుండిన యంశములే బ్రాహ్మణములయందు నిర్దిష్టరూపమునందినవి. అవియే పురాణేతిహాసముల యందు నీ యుపాఖ్యానముల రూపమున కొల్లలుగ వెలసినవి, అట్లు వెలసిన యుపాఖ్యానములకు, మొదట సంస్కృత సాహిత్యమున స్వతంత్ర కావ్యరూపము సిద్ధించినది. దానినాధారముగా గ్రహించి వికాసమునొందిన తెలుగు సాహిత్యము అట్టి యుపాఖ్యానముల కెన్నింటికో మహా కావ్యరూపము సిద్ధింప జేసినది.

హైందవసంస్కృతి కంతకును వేదములు మూలాధారములు. ఇందు వివిధములైన విషయములును సంవాదములును మంత్రములును తంత్రములును వర్ణింపబడినవి. వేదములయందలి విషయములేకాక యందు కానరాని విషయములెన్నియో బ్రాహ్మణాదులయందు వెలసినవి. తదుపరి వెలసిన పురాణములు, బ్రాహ్మణారణ్యకోపనిషత్తులయందలి విషయములను విపులీకరించుచు మతధర్మ సంప్రదాయ సృష్టిరహస్యాదులను బోధించుచు ననేక మునులయు దేవతలయు చరిత్రలనేగాక మానవచరిత్రలనుగూడ విపులీకరించుచు భక్తి ప్రాధాన్యములై వెలసినవి. వీని నాధారముగా జేసికొనియే రామాయణ మహాభారతాదులు వెలయుటయు, పలు భాషలలో సాహిత్య సంపద పుట్టిపెరుగుటయు సంభవించెను. ప్రభుసమ్మితములైన వేదములకంటెను, మిత్ర సమ్మితములైన పురాణాదుల కంటెను కాంతా సమ్మితములైన కావ్యము లావశ్యకములగుటచేతనే పురాణేతిహాసములయందలి ఉపాఖ్యానములు మనోరంజకములైన కావ్యములుగ వెలయుట జరిగెను. వేదములయందలి కథలును, గాథలును, సంవాదములును కావ్య జగత్తులోనికి వ్యాపించినవి. ఋగ్వేదమునందలి ఊర్వశీపురూరవుల వృత్తాంతము,

అపాలభుజ గౌతమాత్రి వాసుదేవాదుల [illegible]
ఋగ్వేదమునందలి వేయగు శునశ్శేపుని [illegible]
శునశ్శేఫోపాఖ్యానముగ వెలసిలవి.[1] [illegible]
నున్న[2] మొదటి యుపాఖ్యానమని చెప్పవచ్చు [illegible]
మున[3] నాఖ్యాన రూపమున ఊర్వశీపురూరవుల [illegible]
నందు నాచికేతుపాఖ్యానమును వెలసినవి. [illegible]
నందును ప్రఖ్యాతి వహించిన [illegible]
కాన్పించుచున్నది. వేదములయందలి [illegible]
అనేక విధములుగా వెలయుటయేగాక [illegible]
చున్నది. ఋగ్వేదమునందలి శునశ్శేఫోపాఖ్యానము [illegible]
పురాణ భాగవతాదులయందొక విధముగను [illegible]
విధముగను కన్పట్టుచున్నది. ప్రవిఖ్యముగల [illegible]
చేకూర్చి దేవీభాగవతము వర్ణించినది. ఐతరేయ బ్రాహ్మణ [illegible]
సత్యసంధత మార్కండేయమునందు హరిశ్చంద్ర [illegible]
సత్యహరిశ్చంద్రునికథ తెలుగుకవుల దృష్టినేగాక [illegible]
కవుల దృష్టినికూడా నాకర్షించి స్వతంత్ర కావ్యముగ [illegible]
లలో వెలసినది.

ఉపఖ్యాన నిర్వచనములు :

"ఆ" అను ఉపసర్గతో కూడి 'ఖ్యా' [illegible]
ఆఖ్యానము. పూర్వము జరిగిన కథను [illegible]
ఆఖ్యాన మనగా పూర్వ వృత్తాంతమును తెలుపునది [illegible]
దర్పణాదులు[6]. ఈ యాఖ్యానమునకు ఉప [illegible]

1. ఐతరేయ బ్రాహ్మణము 7-18, 4[illegible]
2. ఋగ్వేదము 10-95
3. శతపథ బ్రాహ్మణము ([illegible]) [illegible]
4. Tirthayatra Section (Section of Philgrimagus) 3-8-15
5. వాచస్పత్యము : -ఆ-ఖ్యా-భావ-ల్యుట్ ([illegible]) [illegible] కథనే.
6. సాహిత్యదర్పణము : -ఆఖ్యానము పూర్వ[illegible].

'ఉపాఖ్యాన'మైనది. ఉపాఖ్యానము 'పూర్వవృత్తాంతమును తెలుపునది' అనియే పాణినీయమును[7] వాచస్పత్యమును[8] శబ్దకల్పద్రుమము[9]ను వివరించినవి. వీనిని బట్టి ఆఖ్యానమునకు నెట్టి భేదమును కానరాదు. వీనిననుసరించిన 'రామసందేశ రాయ్' అను ఆంగ్లేయ నిఘంటువు[10] కూడా 'పూర్వ వృత్తాంతమును తెలుపునది ఆఖ్యాన'మని వివరించినది. వేదములనుండి ఉపవేదములును, పురాణములనుండి ఉపపురాణములును వెలసినట్లే ఈ యాఖ్యానములనుండి ఉపాఖ్యానములును వెలసినవని చెప్పవచ్చును.

పురాణములకు గాథలకు నాధారమైన వేదమంత్రము లితిహాసములుగ నాఖ్యానములుగ పిలువబడుచుండెడివని తెలియుచున్నది. పతంజలి యాఖ్యానము అను గాథను తెలుపుచు యయాతి చరిత్రమంటి యితిహాస కథల నాఖ్యానములుగ పేర్కొనినాడు. వేదములందలి గాథలకాధారమైన వేదమంత్రములను తెలుపు వాక్యము ఇతిహాసికములని నిరుక్తమున యాస్కుడు పేర్కొనినాడు[11]. ఈ యాఖ్యానము లనే బృహదారణ్యకోపనిషత్తు ఇతిహాసములుగ పురాణములుగ పేర్కొనినది.[12] వేదములయందలి 'నారాశంసులు' పితృదేవతల ప్రీత్యర్థమైన మంత్రభేదము అనుటచే వీనిని పేరొందిన విశిష్టమైన ఇతిహాసములని చెప్పవచ్చును. ఇందలి కొన్ని మంత్రములను శ్రాద్ధకర్మలయందు పఠించెడివారని మనుధర్మశాస్త్రము తెలుపుచున్నది.[13] రాజసూయాశ్వమేధాదియాగములయందు శునశ్శేపసుపర్ణాది కథలను

---

7. పాణినిసూత్రములు :- [illegible] ఉపపరార్ద్ధిహా[illegible] పరార్ద్ధేసధికా [illegible]
8. వాచస్పత్యము :- ఉపాఖ్యానమ్ - ఉప - ఆ - ఖ్యా - ల్యుట్ - పూర్వవృత్తకథనే. రామోపాఖ్యాన [illegible] (ఆ-అ-ప)
9. శబ్దకల్పద్రుమము : - ఆఖ్యానం (క్లీ, ఆఙ్-ఖ్యా-ల్యుట్-కథనం [illegible]-ఉప (అవ్యయము) [illegible] పసర్గానర్గత ఉపసర్గ విశేషః ఉపాఖ్యానము (క్లీ) ఉప-ఆ-ఖ్యా-ల్యుట్-పూర్వ వృత్తాంత కథనము.
10. రామసందేశరాయ్ P.V. 4.90 (ఆఖ్యానమ్) Speaking declaration ఉపాఖ్యానము-జరిగిన కథను చెప్పుట.
11. నిరుక్తము XI.25
12. బృహదారణ్యకోపనిషత్తు 11.4.10
13. మను III—232

చెప్పెడివారిని 'ఆఖ్యానవిదు'లనేడివారిని ఐతరేయ[14] శతపథ బ్రాహ్మణములు[15] తెల్పుచున్నవి. మాక్సిముల్లరును, సంస్కృత విద్వాంసులును [illegible] సుపర్ణాది కథల[16] నాఖ్యానములుగ పేర్కొనిరి. ఓల్డెన్‌బర్గ్, [illegible] వారు ఆఖ్యాన సాహిత్యము వేదకాలమున వెలసినదియని అంగీకరించినారు.[17]

పూర్వకాలమునందు 'ఇతిహాస' శబ్దమునకు[18] 'పురాణ' శబ్దమునకు 'ఆఖ్యాన' శబ్దమునకునెట్టి యర్థభేదము లేకయే వాడుచుండినారు.

పంచలక్షణ సమన్వితమిలైన యీ ఆఖ్యానములే తదుపరి పురాణములుగ[19] వెలసినవని చెప్పనొప్పును. సాహస గాధలను పూర్వరాజుల వృత్తాంతములను తెలుపు కథలు రామాయణ భారతాదులయందు ఆఖ్యానములుగ పేర్కొన బడినవి. రామాయణము ఆఖ్యానమని బాలకాండ[20] యుద్ధకాండ[21] ములయందు వుటంకింపబడెను. ఇటులనే పంచమవేదమని చెప్పబడు సంస్కృత

14. ఐతరేయము VI.18.10
15. శతపథబ్రాహ్మణము XII.4.3.2
16. Max Muller-Ancient Sanskrit Literature P.P 37 ff. Macdonell and Keith-Vedic Index P. 55.
17. For a review of these so called Akhyana theories See Keith JRAS 1911 P.P. 979-100; For criticism, See Oldenberg's reply JPTS 1910 PP 1-9-15.
18. ఇతిహాసము (ఇతి-హాసము) ఇట్లు జరిగెనని చెప్పుట. ఇతి అనగా పరంపరాగత దేశము.
19. 'సర్గశ్చ ప్రతి సర్గశ్చ వంశో మన్వంతర రాణిచ వంశానుచరితం చైవ పురాణం పంచ లక్షణమ్' విష్ణు 3.6.25- మత్స్యపురాణము 53.4- బ్రాహ్మవైవర్త-ద్వి-భా-అం-శ్లో. 181.6
20. ఇక్ష్వాకుణ మదం తేషం రాజ్ఞాం వంశే మహాత్మనామ్ ॥ బా.కాం. 5 స్వర్గ శ్లో.3. మహదుత్పన్న మాఖ్యానాం రామాయణ [illegible] 11- స్వ.శ్లో.7.
21 పవ మేతత్పురావృత్తమాఖ్యానం భద్ర మస్తువః ప్రవ్యాహరత విస్రబ్ధమ్ బలం విష్ణోః ప్రవర్ధతామ్(యుద్ధకాండ-181 స.శ్లో 119)

భారతము కూడా 'ఆఖ్యాన' పదమును పేర్కొనినది.[22] ఆఖ్యానముగా పిలువ బడిన రామాయణము 'కథ'గా పేర్కొబడినది[23] :-

'కురు రామకథాం పుణ్యాం శ్లోకబద్ధాం మనోరమామ్'. ఇందుచే 'కథ' కును 'ఆఖ్యానము' నకు నెట్టి భేదమును లేదు. కాని 'కల్పితమైనది కథ' యని అమర కోశమున తెలుపబడినది[24]. అయినను పై రామాయణకథకును ఈ నిర్వ చనమునకు నెట్టి సంబంధమును కానరాదు.

సంస్కృత భారత మితిహాసముగను పురాణముగను నాఖ్యానముగను పేర్కొనబడెను. భారతమున నన్నయ :-

> "ధర్మతత్త్వజ్ఞులు ధర్మ శాస్త్రం బని
> యధ్యాత్మ విదులు వేదాంత మనియు
> నీతి విచక్షణుల్ నీతి శాస్త్రం బని
> కవి వృషభులు మహాకావ్య మనియు

> లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహ మని
> యైతిహాసికు లితిహాసమనియు
> బరమ పౌరాణికుల్ బహుపురాణస ముచ్చయంబని

కొనియాడి రని తెలిపెను[25]. పిమ్మట "అమితాఖ్యానక శాఖలంబాలిచి మహాభారత పారిజాత మమరు నని పేర్కొనెను."[26]

దీనిని బట్టి ఇతిహాసపురాణ ఆఖ్యాన పదములుగ నాటి కాలమున అంత నియతార్థ ప్రయుక్తములుగాక పర్యాయ పదములుగ వాడ బడెనని

---

22 సాంగోపనిషదాన్ వేదన్ చతురాఖ్యాన పంచమమ్ (మ.భా.వన.ప. 644శ్లో 8- "వేదాశ్చాఖ్యాన పంచమా" మహాభా. కర్ణ. అధ్యా91. శ్లో 44)

23 రామాయణము. బాలకాం. 2స 36.భా

24. అమరకోశము. 1.5.7. ప్రబంధ కల్పనా కథ (గురుబాల ప్రభోదిక పుట 127 వావిళ్ళ 1958)

25. ఆం భా ఆది అవ 32 !

ఆఖ్యానము - ఉపాఖ్యానము:- ఆఖ్యానోపాఖ్యానములు రెండును ప్రాచీన మైనవి: రెండును వేదకాలమున వెలసినవే. వేదము నందలి [illegible] ములును బ్రాహ్మణాదులయందు వెలయునప్పటి [illegible] వచ్చును. ఆఖ్యానములయందును పురాణాదులయందును వెలసిన [illegible] ఖ్యానములని పిలువబడినవి. ఈ యాఖ్యానములే మరి [illegible] ఖ్యానములుగ వచ్చుట విశేషము. రామాయణము, [illegible] పాఖ్యానముగ వెలయుట దీనికి నిదర్శనము[35]. దీనిని [illegible] పరిమాణములో నుపాఖ్యానముల పంటివనియే చెప్పవచ్చును. [illegible] పరచుటకై నడుమ నెన్నియో యుపాఖ్యానములను [illegible] ప్రబోధములను వెలయుట వలననే యాఖ్యానము [illegible] విస్తృతములై నెగడినవి. ప్రతి గ్రంథము కూడ [illegible] బాహుళ్య మభిలషితమగుచో నుపాఖ్యానములను సంతరింపక తప్పదని [illegible] పెద్దలు పేర్కొనిరి.

ఆఖ్యానములు మొదట గద్యపద్య మిశ్రితములై [illegible]. [illegible]

35. మహాభాగవతోపన్యాసములు (శ్రీ స్వామి [illegible]) [illegible] ఖ్యానములు - అంతరార్థములు, పుట - 79 ([illegible]). ప్రతి గ్రంథము కూడ ఆఖ్యానమే, ఎదుటి వారిని సంబోధించి చెప్పినట్లు [illegible] పోయినను ఆ గ్రంథకర్త అప్రత్యక్షముగా [illegible] కారికి చెప్పుచున్నట్లే భావింపనగును. [illegible] ప్రధాన వృత్తము సామాన్యముగా సుదీర్ఘముగా నుండును. గ్రంథ బాహుళ్య [illegible] అభిలషిత మగుచో నుపాఖ్యానములను సంతరింపక తప్పదు. ఆఖ్యానము నడచుచుండగా సందర్భోచితముగాను [illegible] సముద్భూతమగును.

36. చంపూకావ్యము 'గద్యపద్యమయీ' అని దండి కావ్యాదర్శము [illegible]

గద్యము కాలక్రమమున నశించినది. ఓల్డెన్ బెర్గ్[37] వింటర్ నిట్జ్[38] ప్రభృతులు తమ సిద్ధాంతములలో నాఖ్యానములు గద్యపద్య మిశ్రితములని పేర్కొనిరి.

ఆది నుండియు పద్యముతో పాటు గద్యము కూడ వెలయుటచే నట్టి గద్యములనుండి వెలసినదే ఆఖ్యాయిక యని చెప్పవచ్చును. చంపువులుగా వెలసినవే యాఖ్యానోపాఖ్యానములు.

పురాణేతిహాసములందును ఆఖ్యానములయందును నుపాఖ్యానములే కాక చరిత్ర, వృత్తాంతము, కథ మొదలగు పేర్లతో చిన్నచిన్న కథలు కలవు. 'నలోపాఖ్యానము' నలుని చరిత్రగకూడ పిలువబడును. ఇవి యన్నియు వేదకాల ప్రసిద్ధములగుటచే వీనికి నట్టి భేదము లేదనియు చెప్పవచ్చును. రామాయణము నందలి ఋష్యశృంగుని కథ యుపాఖ్యానముగ పేర్కొనబడక పోవుటయే దీనికి నిదర్శనము.

'ఉపాఖ్యానము' శ్రవ్యకావ్య భేదములలో నొకటి. భోజుడు[39] శ్రవ్యకావ్య భేదములను 'ఆఖ్యాయికా నిదర్శనము' మొదలగు ఇరువది నాలిగింటిలోను 'ఉపాఖ్యాన' మొకటిగ పేర్కొనెను.

పురాణేతిహాసములందలి యుపాఖ్యానములను పరిశీలించినచో ఉపాఖ్యాన స్వరూప స్వభావములు స్పష్టముగా తెలియగలవు. భాగవతము భక్తి ప్రధానమైన గ్రంథము. సప్తమదినమందున మరణింతు తప్పదని యెరిగిన పరీక్షిత్తునకు శుకుడు చేసిన ముక్తి మార్గోపదేశ మందు వర్ణింపబడినది. ఇందలి నవవిధ భక్తి మార్గములే ముక్తిమార్గములని చెప్పవచ్చును. జ్ఞానవైరాగ్యములు కలిగించి ముక్తిమార్గమును చూపించుటకై భాగవతములో నన్నియో యుపాఖ్యానములు సిద్ధములైనవి. ఈ యుపాఖ్యానములను తొలగించినచో భాగవత పరిమాణము

---

37. According to olden berg's theory the vedic Akheyanas were in both verse a prose, the form alone being preserved to us.
38. Winter Nitz accepts this position and says that when these Verse Akhayana were used in introduction or conclusion or interinles were added in prose.
39. భోజుని శృం.ప్ర.సం.2.పుట.412

తగ్గుటయేగాక ప్రాశస్త్యము కూడ సన్నగిల్లును. ఒక్కొక్క సందేహనివృత్తికై యొక్కొక్క యుపాఖ్యానము కూర్పబడును. భాగవతమున చెప్పబడిన వానిలో ధ్రువోపాఖ్యాన మొకటి. బాలుడైన ధ్రువుడు భక్తి వైరాగ్యములతో మహాజ్ఞానియై విష్ణుసాక్షాత్కారమును పొందిన విధమందు వర్ణింపబడినది. ఇటు లనే ఆయాభక్తి బోధక సందర్భములయందు నాయా యుపాఖ్యానములు వర్ణింప బడినవి.

మార్కండేయము నందలి యుపాఖ్యానములను బరిశీలించినచో నందు భక్తికంటె సందేహనివృత్తియే యెక్కువగా కనబడుచున్నది. భారత కథ యందు జైమిన్యాదుల సందేహనివృత్తికై ధర్మపక్షులు సందర్భవశమున నెన్నియో యుపాఖ్యానములను వర్ణించి చెప్పినది. అందు ద్రౌపదేయుల కథా సందర్భమున హరిశ్చంద్రోపాఖ్యానము చెప్పబడినది. అందు విశ్వామిత్రునిచే గాసినొందిన హరిశ్చంద్రుని జూచి జాలిపడిన విశ్వదేవతలు విశ్వామిత్రుని శాప ముచే పాండవులుగ జన్మించుట ప్రధానమైన విషయము. దీనికి సంబంధము చేకూర్చుచు హరిశ్చంద్రోపాఖ్యానము చెప్పబడినది.

ఇటులనే రామాయణమునందు గంగావతరణోపాఖ్యానమును విశ్వామిత్రుడు సందర్భవశమున శ్రీరామునకు వర్ణించి చెప్పి దానిని వినుటవలన ధనము, యశము, ఆయువు, పుత్రులు, స్వర్గము మొదలగునవి లభించుననియు దేవతా ప్రసన్నము కూడ గలుగుననియు చెప్పెను.

భారతము నందలి యుపాఖ్యానములలో నలదమయంతుల, సావిత్రి మొదలగు న యుపాఖ్యానములు మిక్కిలి ప్రాధాన్యము వహించినవి. అందుమొదట జూదమాడి యరణ్యవాసము చేయుచున్న ధర్మజుడు బృహదశ్వమహర్షిని గాంచి పలుకుచు, రాజ్యమును బంధువులను విడిచి విపినములలో నిడుమలు బడిన రాజున్నాడా యని యడుగగామహర్షి నలచరిత్రము చెప్పెను. నలుడు నటుల జూద మాడి సర్వమును గోల్పోయి యొక్కరుడే యరణ్యమందు నిడుమలు పడిన విధము దెలిపి యతనికంటె దేవసములైన యనుజులతో విప్రులతో ధర్మనిష్ఠత బుద్ధిచే నారణ్యవాసము చేయుచున్న నీవే ధన్యుడవని బృహదశ్వుడు పలికి ధర్మ జుని మనోతాప మడగించెను.

తదుపరి ధర్మజుడు పుణ్యసతీ చరిత్రము విన వేడుకగలదని తెలుప మార్కండేయుడు ధర్మజునకు సావిత్ర్యుపాఖ్యానము చెప్పుచు పాతివ్రత్య బలమును సావిత్రి యముని నెదిరించి సత్యవంతుని ప్రాణములను గాపాడికొనిన విధము' తెలిపెను. ఈ రీతిగా ఎన్నియో ముఖ్యవిషయములు ఈ యుపాఖ్యానములయందు తెలుపబడినవి.

పై ఉపాఖ్యానములను బరిశీలించుటవలన ప్రయోజనము ననుసరించి వీని క్రింది విధముగా విభజింప వచ్చునని తోచుచున్నది:—

1. భక్తి రస ప్రధానములు.
2. ముక్తి మార్గ బోధకములు.
3. వేదాంతార్థ ప్రతిపాదకములు.
4. సృష్టిరహస్యాది వివరణాత్మకములు.
5. తీర్థమహిమా ద్యోతకములు.
6. పతివ్రతా మహాత్మ్య ప్రకాశకములు.
7. కర్మరహస్యాది వివరణాత్మకములు.
8. పరాక్రమ ప్రదర్శకములు.
9. సత్యమహిమా ప్రకాశకములు.
10. మోహ నివృత్తికరములు.
11. సంశయ నివృత్తిప్రదములు.
12. కర్తవ్యోప దేశకములు.

ఇట్లు విభజింపగాను వీటియందింకను ఎన్నియో రకములుగ నుపాఖ్యానము లేర్పడుచున్నవి.

ఉపాఖ్యాన స్వరూప స్వభావములు:- 1. ఉపాఖ్యానములు వేదకాలమునందే వెలసిన వనుటకు వీలున్నవి వేదములయందలి మంత్రములే బ్రాహ్మణాదులయందుపాఖ్యానములుగ వెలసినవి.

2. రామాయణ భారతాదుల యందును మార్కండేయ పద్మస్కాంద భాగవతాది పురాణముల యందును ఉపనిషత్తులయందును బ్రాహ్మణముల యందును కూడ నుపాఖ్యానములు స్పష్టముగా పేర్కొనబడుటచే నిందలి కథలు

వానికంటె ప్రాచీనములైనవనుట స్పష్టము. ఊర్వశీ పురూరవుల వృత్తాంతము, శునశ్శేపోపాఖ్యానము, ఋగ్వేదమునందలివి యగుటచే నవి వేదకాలము కంటెను పురాతనమైనవని చెప్పవచ్చును. కాని వానికి రూపకల్పనము మాత్రము జరుగలేదు.

3. తెలుగున పురాణాదులను బరిశీలించినచో నీయుపాఖ్యానములు పద్య గద్యాత్మకములై నిలిచినవి. ఒక్కచో నాఖ్యానములే వేరొకచో నుపాఖ్యానము లుగా చెప్పబడును ఇందులకు భారతమునందలి రామోపాఖ్యాన ముదాహరణము.

4. ఈ యుపాఖ్యానములు ఆఖ్యానము సందర్భాంతర కథలుగా వర్ణింప బడుటచే వీనిని ఆఖ్యానముకంటె పరిమాణములో చిన్నవియని చెప్పవచ్చును.

5. అటులనే ఆఖ్యానమును సుదీర్ఘము చేయుటకై మధ్యలో నుపాఖ్యాన ములు చేర్చబడును. ఈ యుపాఖ్యానములను తొలగించినచో నాఖ్యానములు పరి మాణములో నుపాఖ్యానములే యగును.

6. ఇక ప్రయోజనమును బట్టి వీనిని ఆఖ్యానములవంటివే యని చెప్ప వచ్చును. ఆఖ్యానమునందలి ముఖ్య ప్రయోజనమును సూచించుటకు ఉపాఖ్యాన ములు నిబంధింపబడినవి.

7. యుపాఖ్యానములు క్రమముగా పురాణాదులనుండి వేరుగావింపబడి వస్తువు, రసము, నాయకుడు, వర్ణనలు మొదలగువానితో పరిపుష్టినంది స్వతంత్ర ప్రతిపత్తిని సంపాదించి బృహత్తర రూపమును దాల్చుచున్నవి.

8. ఈ యుపాఖ్యానములు కర్తవ్యోపదేశమును చేయుచు భక్తి భావము లను కలిగించుచు సత్యనిరూపణ కుపకరించుచు మతవిజ్ఞాన వైరాగ్యదీపములై వెలయుచున్నవి. ఇవి సుదీర్ఘములు కాకపోవుటచే నింపైనకథ యద్దములోని ప్రతిబింబమువలె స్ఫుటముగ గోచరించును. అందుచే చదువరుల కుత్సాహము కలిగించి యివి విసుగు జనింప నీయవు.

9. బ్రాహ్మణములయందు గల యుపాఖ్యానములు విన్నియో పురాణేతి హాసములయందు కన్పించుచున్నవి. ఇవిగాక యిందు చరిత్రలు, ఉపాఖ్యానములు, కథలు, గాథలు, పురావృత్తములు మొదలగునవి పెక్కుగలవు. ఇందు వేనికిని

ఉపాఖ్యానములకు నెట్టి తారతమ్యమును కానరాదు. ఇవి వాని రూపాంతరము లని చెప్పవచ్చును.

10. ఆఖ్యానములే మరియొకచోట వర్ణనలను నవాంతరకథలను వదిలివేసి యుపాఖ్యానములైనవి. రామాయణ ముపాఖ్యానముగ భారతములో నెలకొన్నది. ఇటులనే రామాయణమునందు[40] ఋష్యశృంగుని కథ యుపాఖ్యానముగాక పురావృత్త' మని చెప్పబడినవి.

11. ఒకే యుపాఖ్యానము ఒకే కావ్యమునందు ప్రసంగమున పలుచోట్ల పలురీతులుగా చెప్పబడుట యొక విశేషము. భారతమున శునశ్శేపుని ప్రసంగమును హరిశ్చంద్రుని ప్రసంగమును దీని కుదాహరణములు.

వేదపురాణ హరిశ్చంద్రోపాఖ్యానములు

వేదకాలము నుండి ప్రఖ్యాతమై తెలుగు సాహిత్యమున వెలసిన ఉపాఖ్యానములలో ముఖ్యమైనది హరిశ్చంద్రోపాఖ్యానము. ఈ ఉపాఖ్యానము మొదట ఐతరేయ బ్రాహ్మణము నందు చెప్పబడెను. ఇందు ఇక్ష్వాకువంశజుడైన హరిశ్చంద్రుడు తాను చేసిన వాగ్దానము ప్రకారము తన కుమారుని బలిపశువుగా చేసి యాగము చేయుటకు మారుగా అజీగర్తుని కుమారుడైన శునశేపుడను బ్రాహ్మణబాలుని యాగపశువుగా చేసి యజ్ఞము ప్రారంభించుటయు విశ్వామిత్రుడు వచ్చి ఆ బాలుని రక్షించుటకు ప్రయత్నించుటయు విపులముగ చెప్పబడినది. కాని నేటి కావ్యములందు వెలసిన హరిశ్చంద్రునికథ దీనికి విరుద్ధముగా గలదు. హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని యాజ్ఞచే లోహితాస్యుడను కుమారునితోను భార్యయగు చంద్రమతితోను అరణ్యములకేగి బాధలు పడుటయు అతని సత్యదీక్షకు దేవతలు ప్రసన్నులగుటయు కావ్యములలో వర్ణింపబడినవి. దీనిని బట్టి వేదములందలి కథ కావ్యములయందు మిక్కిలి మార్పులు చెందినదని చెప్పవచ్చును. కావ్యములయందలి కథ, నాయకరసాదులపై నాధారపడియుండును. అందుచే కావ్యకథలను అనుకూలముగా కొన్ని మార్పులు చేయబడుచుండును. కొన్ని పురాణముల యందు మార్పులతో చెప్పబడిన హరిశ్చంద్రోపాఖ్యానము కావ్యకథలకాధారమని చెప్పవచ్చును. తెలుగున మొదట హరిశ్చంద్రోపాఖ్యానము ద్విపద యందు రచించిన గౌరన పురాణహరిశ్చంద్రనే అనుసరించెను. తరువాతి తెలుగు కవులందరు దీనినే అనుసరించిరి. హరిశ్చంద్ర కథలలోని భేదములను తెలుపుటకే 'వేదహరిశ్చంద్ర - కావ్య హరిశ్చంద్రులు' అని శ్రీ. శ్రీ. విశ్వనాథ సత్యనారాయణ గారు పేర్కొనిరి[1]. కావ్యహరిశ్చంద్రునకు మార్కండేయము[2]

---

1. వేదహరిశ్చంద్ర-కావ్యహరిశ్చంద్ర (విశ్వనాథ-రేడియో నాటిక.)
2. మార్కండేయ పురాణము-నవమా అధ్యాయము.

ఉపాఖ్యానములకు నెట్టి తారతమ్యమును కానరాదు. ఇవి వాని రూపాంతరము లని చెప్పవచ్చును.

10. ఆఖ్యానములే మఱియొకచోట వర్ణనలను నవాంతర కథలను విడిచిపేసి యుపాఖ్యానములైనవి. రామాయణ ముపాఖ్యానముగ భారతములో నెలకొన్నది. ఇటులనే రామయణము నందు[40] ఋష్యశృంగుని కథ యుపాఖ్యానము గాక 'పురావృత్త' మని చెప్పబడినవి,

11. ఒకే యుపాఖ్యానము ఒకే కావ్యమునందు ప్రసంగమున పలు చోట్ల పలుతులుగా చెప్పబడుట యొక విశేషము. భారతమున శునశ్శేపుని ప్రసంగమును హరిశ్చంద్రుని ప్రసంగమును దీని కుదాహరణములు.

ద్వితీయ ప్రకరణము

వేదపురాణ హరిశ్చంద్రోపాఖ్యానములు

1. ఋగ్వేదము - హరిశ్చంద్రుని ప్రశంస
2. ఐతరేయ బ్రాహ్మణము - హరిశ్చంద్రోపాఖ్యానము.
3. బ్రహ్మపురాణము - హరిశ్చంద్రోపాఖ్యానము.
4. భాగవత మహాపురాణము - హరిశ్చంద్రోపాఖ్యానము.
5. మహాభారతము - హరిశ్చంద్రోపాఖ్యానము.
6. రామాయణము - శునశ్శేపోపాఖ్యానము.
7. మార్కండేయ పురాణము - హరిశ్చంద్రోపాఖ్యానము.
8. వేదపురాణ హరిశ్చంద్రోపాఖ్యానము తారతమ్యములు.
9. దేవీ భాగవతాంతర్గత హరిశ్చంద్రోపాఖ్యానము.
10. స్కాంద పురాణ తీర్థ ఖండస్థ హరిశ్చంద్రోపాఖ్యానము.
11. త్రిశంకుని వృత్తాంతము.
12. ఇక్ష్వాకుని వర్ణనము.

వేదపురాణ హరిశ్చంద్రోపాఖ్యానములు

వేదకాలము నుండి ప్రఖ్యాతమై తెలుగు సాహిత్యమున నిలిచిన ఉపాఖ్యానములలో ముఖ్యమైనది హరిశ్చంద్రోపాఖ్యానము. ఈ ఉపాఖ్యానము మొదట ఐతరేయ బ్రాహ్మణము నందు పేర్కొనబడెను. అందు ఇక్ష్వాకువంశరాజైన హరిశ్చంద్రుడు తాను చేసిన వాగ్దానము ప్రకారము తన కుమారుని బలిపశువుగా చేసి యాగము చేయుటకు మారుగా అజీగర్తుని కుమారుడైన శునశ్శేపుని బ్రాహ్మణబాలుని యాగపశువుగా చేసి యజ్ఞము ప్రారంభించుటయు విశ్వామిత్రుడు వచ్చి ఆ బాలుని రక్షించుటకు ప్రయత్నించుటయు విపులముగ చెప్పబడినది. కాని నేటి కావ్యములందు కనిపించు హరిశ్చంద్రుని కథ దీనికి విరుద్ధముగ గలదు. హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని యుక్తిచే లోబడి తానును తన కుమారునితోడను భార్యయగు చంద్రమతి తోడను అరణ్యముల కేగి బాధలు పడుటయు అతని సత్యదీక్షకు దేవతలు ప్రసన్నులగుటయు కావ్యములలో వర్ణింపబడినవి. దీనిని బట్టి వేదములయందలి కథ కావ్యములయందు మిక్కిలి మార్పులు చెందినదని చెప్పవచ్చును. కావ్యములందలి ఈ కథ, నాయకరపాదులపై ఆధారపడి యుండెను. అందుచే కావ్య రచనకు అనుకూలముగా కొన్ని మార్పులు చేయబడుచుండెను. కొన్ని పురాణముల యందు మార్పులతో చెప్పబడిన హరిశ్చంద్రోపాఖ్యానము కావ్యములకు మూలమని చెప్పవచ్చును. తెలుగున మొదట హరిశ్చంద్రోపాఖ్యానమును ద్విపద యందు రచించిన గౌరన పురాణ హరిశ్చంద్రునే అనుసరించెను. తరువాతి తెలుగు కవులందరు దీనినే అనుసరించిరి. హరిశ్చంద్ర కథలోని భేదములను తెలుపుటకే 'వేదహరిశ్చంద్ర - కావ్య హరిశ్చంద్రులు' అని శ్రీ వి. విశ్వనాథ సత్యనారాయణ గారు పేర్కొనిరి[1]. కావ్యహరిశ్చంద్రుని మార్కండేయమున[2]

---

1. వేదహరిశ్చంద్ర-కావ్యహరిశ్చంద్ర (విశ్వనాథ-లేఖలు ...)
2. మార్కండేయ పురాణము-సప్తమాశ్వాసము.

సంపలి హరిశ్చంద్రో పాఖ్యానమును స్కాందపురాణమునందలి[3] హరిశ్చంద్రో పాఖ్యానమును ముఖ్యాధారములని చెప్పవచ్చును. కాని దేవీ భాగవతమునందు వేదపురాణ కథలకు సంబంధము కల్పించబడినది. మొదట హరిశ్చంద్రుడు సంతానమును పొందిన విధమును తరువాత ఇంద్రసభలోని సంభాషణమును పురస్కరించుకొని జరిగిన మిగిలిన కథయు దేవీభాగవతములో వర్ణితము అనగా నిందలి మొదటి భాగము ఐతరేయముకథను రెండవ భాగము మార్కండేయ గాథను పోలియున్నది. ఏది యెట్లున్నను మార్కండేయ పురాణాంతర్గత కథయే కావ్యహరిశ్చంద్రమునకు ఆధారమైనదని చెప్పవచ్చును.

ఐతరేయ బ్రాహ్మణమునందు వెలసిన హరిశ్చంద్రుని కథకు మూలాధారములు ఋగ్వేదమునందలి మంత్రములు[4] అజీగర్తుని కుమారుడైన శునశ్శేపుడు యూప స్తంభమునకు బంధింపబడినపుడు అతడు వరుసగా దేవతలను వేడుకొనిన మంత్రములే ఋగ్వేదమునందు చెప్పబడినవి. ఈ శునశ్శేపుని వృత్తాంతమును అతని తండ్రియగు అజీగర్తుని నామమును ప్రథమముగా ఋగ్వేద ప్రథమాధ్యాయమున చెప్పబడెను. ఋగ్వేదము మంత్ర ప్రాధాన్యమగుటచే శునశ్శేపుడు యాగపశువుగా బంధింపబడినపుడు అతడు దేవతలను ప్రార్థించిన మంత్రములే ఇందు పేర్కొనబడినవి. ఇరువదినాల్గవ సూక్తమునందు సూర్యుడు మొదలగు దేవతలను ఈ విధముగా నతడు ప్రార్థించినట్లు చెప్పబడెను:-[5]

> కస్యనూనం కతమస్యామృతానాం మనామహే చారుదేవస్యనామః
> కోనోమహ్యా అదితయే పునర్దాతపితరంచ దృశేయం మాతరంచ.

---

3. స్కాందపురాణము-హరిశ్చంద్రోపాఖ్యానము.
4. ఋగ్వేద ప్రథమ మండలము-24 నుండి 30వ సూక్తము వరకు.
5. సూత్రే అభిహితమ్. సంస్థితే మరుత్వతీయే దక్షిణేత అహవనీయస్య హిరణ్యకశిపావాసీనో కభిషిక్తాయ పుత్రామాత్య పరివృతాయ రాజ్ఞే శౌనశ్శేప మాచష్టేతి (అశ్వ-3) ఇతి !
   బ్రాహ్మణం చ భవతి తదేతత్పర గాథాని శౌనశ్శేప మాఖ్యానాం (ఐ.బ్రా 9) ఇతి

"నేను ఏ దేవతయొక్క సుందరనామమును ఉచ్చారణ చేయవలెను? ఎవరు నాకు బంధవిముక్తి చేయుదురు? ఏ విధముగా నా తల్లిదండ్రులను చూడగలను? అని వేడుకొనుచు 'ఓ సూర్యభగవానుడా! నిత్యానిత్య ద్వేష రహితా! నేను నీ సేవ చేయువాడను. ఓ ఐశ్వర్యశాలీ! సూర్యా! నీవు నన్ను రక్షింపుము" అని శునశ్శేపుడు ఒక్కొక్క దేవతనే ప్రార్థించిన మంత్రములు కలవు. ఇట్లే అతడు వరుసగా అగ్ని, సూర్య, వరుణేంద్ర గాయత్ర్యాది దేవతలనుకూడ వేడుకొనినట్లు వర్ణింపబడినది.

ఇచ్చట శునశ్శేపుని (యూపస్తంభమునకు) బంధించిన వ్యక్తి హరిశ్చంద్రుడనియే చెప్పవలయును. కాని ఈ సూక్తమునందు కథాసందర్భమునకుగాని కథకుగాని ప్రాధాన్యము లేదు. మంత్రములే ఇందు ప్రాధాన్యమును వహించినవి. ఈ మంత్రములు రాజసూయాది యాగములయందు పఠింపబడు చుండెడివి.

రాజసూయ యాగము చేయునపుడు అభిషేకానంతరము [illegible] క్రియ పరిసమాప్తమైన పిమ్మట మహారాజు పుత్రదారాదులచే పరివేష్టింపబడి యున్నప్పుడు హోత యీ యేడు సూక్తములను చదివి వారికి వినిపింపవలయును. ఈ విషయము ఐతరేయాదులుకూడ పేర్కొనినవి.

ఇట్లు ఈ మంత్రములు ఒక ప్రయోజనమును పురస్కరించుకొని ఇచ్చట చెప్పబడినవి కథాసందర్భముతోగాని పాత్రప్రయోగముతోగాని యిందు సంబంధములేదు. ఇవి ఒక 'శాసనము' వంటివి. అందుచేతనే ఈ మంత్రములు ఒకానొక ముఖ్యప్రయోజనములో వెలసినవనుట స్పష్టము.

వేదకాలమునందు ఎన్నో సంఘటనలలో పంచభూతములను దిక్పాలకలను ఎక్కువగా సేవించుచున్నట్లు కానవచ్చును. అందుచేతనే ఇచ్చటకూడ శునశ్శేపుడు సూర్య, చంద్ర, ఇంద్రాగ్ని వరుణాది దేవతలను రక్షింపుడని వేడికొనినటుల చెప్పబడినవి.

ఆ కాలమున యజ్ఞయాగాదులకు ప్రాధాన్యము. బ్రాహ్మణ బాలుడైన యీ శునశ్శేపుడు యాగపశువుగ బంధితుడైనట్లు చెప్పబడుటచే నాటి సాంఘిక వ్యవస్థలో నరపశుయాగములు జరుగుచుండెడివని తెలియుచున్నది.

రామాయణమునందుకూడ అంబరీషుడనురాజు నరపశుయాగము చేసినట్లు పేర్కొనబడెను.

మంత్రప్రాధాన్యమైన ఋగ్వేదమునందుకూడ అజీగర్తుని కుమారుడైన శునశ్శేపుడు యూపస్తంభమునకు బంధింపబడునటుల పేర్కొనబడుటచే ఈ హరిశ్చంద్రోపాఖ్యానము ఋగ్వేదకాలమునకు ముందే జరిగియుండవలయు ననుట స్పష్టము. ఇది శునశ్శేపోపాఖ్యానపు ప్రాచీనతను స్పష్టముగా తెలియపరచుచున్నది.

ఈ కథ ఐతరేయమున[6] వర్ణితమగుటయేగాక అనేకపురాణములయందు కూడ చెప్పబడినవి. అంతియేకాక ఇక్ష్వాకు వంశజుడైన హరిశ్చంద్రుని, అతని కుమారుడైన రోహితుని పేర్కొనని పురాణమే లేదని చెప్పవచ్చును. ఇంత ప్రఖ్యాతమైన యీకథ తెలుగుసాహిత్యమున కడుచిలువలు పలువలుగా వెలసెననుట యతిశయోక్తి కానేరదు. వేదములయందు మంత్రరూపముననున్న గాథలు బ్రాహ్మణాదుల యందు ఆఖ్యానోపాఖ్యాన రూపములుగ వెలసినవి యనుటకు ఈ హరిశ్చంద్రోపాఖ్యానము ప్రబల నిదర్శనము.

ఈ శునశ్శేపుడే చివరకు దేవతలచే రక్షింపబడుటవలన నీతనికి దేవ రాతుడను పేరు కలిగినదని తెలియనగును ఈతడు రక్షితుడైన పిదప విశ్వా మిత్రుడీతనిని ప్రథమపుత్రునిగ గ్రహించినటులగూడ తెలియనగుచున్నది[7]. ఈవిధముగ శునశ్శేపుడు వేదపురాణకావ్యాది సాహిత్యములయందు ప్రఖ్యాతి వహించియున్నాడు.

ఐతరేయ బ్రాహ్మణము–హరిశ్చంద్రోపాఖ్యానము

వేదకాల ప్రసిద్ధమై తెలుగు సాహిత్యమున వెలసిన ఉపాఖ్యానములలో హరిశ్చంద్రోపాఖ్యానము ముఖ్యముగా పేర్కొన దగియున్నది. తెలుగు సాహిత్యము' నందేకాక అనేకములైన ఇతర సాహిత్యములయందుకూడ వెలసి, వికసించిన ఈ యుపాఖ్యానము మొదటిసారిగా ఐతరేయ బ్రాహ్మణమునందు కానవచ్చు చున్నది. ఇందలి కథకును పురాణేతిహాసములయందు కానవచ్చు

6. ఐతరేయము – 8లవ అధ్యాయము.
7. వాయుపురాణోత్తరార్థము – అ – 29 – శ్లో 89

కథలకును, కావ్యకథలకును మిక్కిలి భేదము కాన్పించుటచే నీయుపాఖ్యానమును వైదిక హరిశ్చంద్రోపాఖ్యానమనియును పురాణ హరిశ్చంద్రోపాఖ్యానమనియు కావ్యహరిశ్చంద్రోపాఖ్యానమనియు త్రివిధీకరించి చెప్పవచ్చును. ఋగ్వేదమునందలి సాంఖ్యాయన శ్రౌత సూత్రమునందు కానవచ్చుమంత్రముల యొక్క వివరణమే ఐతరేయబ్రాహ్మణస్థమైన కథయని చెప్పగలము. ఈ కథయందు హరిశ్చంద్రుని కంటె శునశ్శేపున కెక్కువ ప్రాధాన్యమొసగుటచే నిది శునశ్శేపోపాఖ్యానముగనే చెప్పబడినది. ఈ కథననుసరించియే బ్రహ్మపురాణమునందును వాయుపురాణము నందును భాగవత దేవీభాగవత భారతములయందును కొలదిమార్పులతో హరిశ్చంద్రోపాఖ్యానము చెప్పబడినది. అందుచే వీనిని వైదిక కథానుసరణీయములని చెప్పవచ్చును. ఇందు హరిశ్చంద్రుడు సత్యసంధుడుగ గాక కేవలము స్వార్థమునకై బ్రాహ్మణబాలుని కొనితెచ్చి పురుషమేధము చేసిన వ్యక్తిగా చిత్రింపబడినాడు.

తదుపరి వెలసిన మార్కండేయ పురాణ దేవీభాగవత కథలలో పెక్కు మార్పులు కానవచ్చుచున్నవి. వీనియందు శునశ్శేపుని ప్రశంసయే కానరాదు. ఇచ్చట హరిశ్చంద్రుడు సత్యసంధుడు; మహాకీర్తిశాలి; సర్వస్వమును కోలుపోయి చివరకు అన్నమాట నిలబెట్టుకొనుటకై భార్యాపుత్రులను అమ్ముకొనిన సత్యవ్రతుడు. వీనియందలి కథ వైదిక గ్రంథములందు కానరాదు.

తెలుగున గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము ప్రత్యేక స్థానముగల ప్రసిద్ధ కృతి. ఈ కథ, పాత్ర చిత్రణము నందును రసస్థితియందును నూతన పాత్రల కల్పన యందును వర్ణనావైభవము నందును పతాక స్థానమునందున్నది. గౌరన యీ కృతి యందు మార్కండేయ పురాణ కథనే చేపట్టినను స్వతంత్ర కల్పనముతో కావ్యసృష్టిని గావించి సాహిత్యమునకే వన్నెతెచ్చెను.

ఈ సత్య హరిశ్చంద్రుని కరుణరసభరితమైన కథ మరి యే యితిహాసములగు నుపాఖ్యానములయందును కానరాదు. విశ్వదేవతలను కూడా కదిలింపజేసిన ఇందలి ఘట్టములు మానవమాత్రులను కరిగింపజేసినవి యనుట యతిశయోక్తి కానేరదు. అందుకే ఈ కథ అనేకపురాణముల యందేకాక కావ్యములయందును పలువురు కవులచే స్వతంత్రముగా కూర్చబడినది. అందును విశేషించి ద్విపద

ప్రబంధ ద్వ్యర్థికావ్య రూపములలోనిది వెలసినది. ఆధునిక కవుల చేతియందు నాటకము, వచన కావ్యము, హరికథ, రేడియో నాటికలు అచ్చతెనుగు కావ్యము సంగీతరూపకము మొదలగు సాహిత్యప్రక్రియలలో ఈకథ వెలసి ప్రసిద్ధమైనది.

ఇక్ష్వాకు వంశజుడైన హరిశ్చంద్రుడు తనకు నూర్గురు భార్యలున్నను సంతానవిహీనుడయ్యెను. ఒకపరి పర్వతనారదులు ఆతని గృహమునకు వచ్చి యతనిని సంతాన ప్రాప్తికై వరుణునిని ప్రార్థింపుమని తెలిపిరి. హరిశ్చంద్రుడు వరుణుని ప్రార్థించి రోహితుడను సుతునిపొందెను. సంతానము కలుగకనే కుమారుని యాగపశువుగజేసి యజ్ఞము నిర్వర్తించెదని మాటయిచ్చిన హరిశ్చంద్రుని వరుణుడు అనేక పర్యాయములు పుత్రునిమ్మని వచ్చి అడిగెను. హరిశ్చంద్రుడు ఏదో సాకు చెప్పుచు ఆతనిని తప్పించుకొనెను. చివరకు రోహితుడు తన తండ్రి యుద్దేశమును గ్రహించినవాడై యరణ్య మార్గములుపట్టెను. విసిగివిసిగి వరుణుడు హరిశ్చంద్రుని జలోదరవ్యాధిపీడితుడవు గమ్మని శపించి పోయెను. అరణ్యమునందలి రోహితుడు తనతండ్రి దుస్థితి తెలుసుకొని అజీగర్తుని కుమారుడైన శునశ్శేపుని యాగపశువుగా పిలిచికొని తెచ్చి తండ్రి కిచ్చెను. యూప స్తంభమునకు కట్టబడిన శునశ్శేపుడు ఇంద్రుని ప్రార్థింపగా నతడు వచ్చి ఈతనిని రక్షించును. హరిశ్చంద్రుడు రోగవిముక్తుడగును, తదుపరి కథయంతయు శునశ్శేపుని గూర్చియే వర్ణించుచున్నది. శునశ్శేపుని తమ జ్యేష్ఠ భ్రాతగ సంగీకరింపుడని విశ్వామిత్రుడు తన నూర్గురు కుమారులను కోరెను. అందు ఏబదిమంది దానికి నిరాకరించి తండ్రిచే శాపగ్రస్తులైరి. అంగీకరించిన విశ్వామిత్రపుత్రులేబది మందికిని శునశ్శేపుడు జ్యేష్ఠుడయ్యెను. ఈ యావద్వృత్తాంతము ఐతరేయమున వర్ణితము. ఋగ్వేదమునందు కొన్నింటు మంత్రముల గాథ యుత్తరార్థమై పూర్వార్థకథ యంతయు నైతరేయమున పెంచబడెను. ఈ ఐతరేయ బ్రాహ్మణ కథయందు మొదట పేర్కొనదగినది నారదోపదేశము.

గృహమునకు విచ్చేసిన నారదునిచూచి హరిశ్చంద్రుడు పుత్ర ప్రాప్తి వలన లాభమేమి? అని ప్రశ్నించెను. దానికి సమాధానముగ నారదుడు చేసిన

8. పంచమాం గాథామాహ:-

"అనంపాత్రిణః శరణంహ వాసోరూపం హిరణ్యం పశవోవివాహం"

యుపదేశము పదిగాథలలో[9] వర్ణితమైనది, ఇందు వివిధ విషయములు చెప్పబడి నవి:- పుత్రుడు లౌకికాలౌకికా సుఖదుఃఖములకు కారణభూతుడు. తండ్రికి ప్రతిరూపమే తనయుడు. నాలుగు ఆశ్రమములను పొందుట కంటెనుకూడ మానవుడు కోరదగిన కుమారప్రాప్తి. అతడేదోషమును అప్పుడు పొందడు: మరియు కుమారిత జన్మించుట తండ్రికి దుఃఖ భాజనమనికూడ నందు ప్రస్తావింప బడెను.

అంతియేగాక పశుపక్ష్యాదులు పుత్రసుఖానుభవమునకై తల్లినే కలయుననని కూడ తెలుపబడినది. ఈ యుపదేశము వేదశాస్త్ర సమ్మతమై ప్రస్తుత విషయమునకు ప్రధానమై యొప్పినది. అది వినగ సంతానవిహీనుడగు హరిశ్చంద్రుని మనస్సులో సంతానము లేదన్న బాధ యధికము కాజొచ్చెను. సంతానము కలిగిన పిదప హరిశ్చంద్రుని సమీపించి వరుణుడు 'రోహితుని యాగపశువుగా జేసి యాగము చేయుమ'ని పలికెను. ఇందు పది పర్యాయములు హరిశ్చంద్రుడు తన కూర్మి తనయునిపైగల ప్రేమచే స్వార్థపరుడై వరుణునకు చేసిన వాగ్దానము తప్పించుకొన జూచుట చక్కగా వర్ణింపబడెను. మొదటిసారి వరుణుడు వచ్చినపుడు పురిటి బాలుడు యాగపశువుగ ననర్హుడని చెప్పి హరిశ్చంద్రు డాతనిని పంపివేసెను. రెండవ పర్యాయము[10] అతడు వచ్చినపుడు దంతములు లేవని సాకు చెప్పెను. మూడవ పర్యాయము వచ్చినపుడు మొదట వచ్చిన దంతములు ఊడిపోయిననే యజ్ఞపశువు అగుటకు అతడు తగునని తెలిపెను. ఈ విధముగ వరుణుడు ఏడు మారులు వచ్చినట్లు చెప్పబడినది. ఇందు హరిశ్చంద్రుడు మహారాజైనను ధీరుడైనను సామాన్య మానవునివలెనే ప్రవర్తించి నాడు. వరుణుడుకూడ దేవతగాకాక యేడు పర్యాయములు వచ్చుట యాశ్చర్యముగ కాన్పించుచున్నది. హరిశ్చంద్రుడు తాను చేసిన వాగ్దానమును నిలబెట్టు కొనుటకు బదులుగ పుత్రవాత్సల్యముచే నెప్పటికప్పుడు వరుణుని బారినుండి తప్పించుకొనుటకై ప్రయత్నించెను. మార్కండేయపురాణ దేవీభాగవతముల యందు వర్ణింపబడిన సత్యహరిశ్చంద్రునకును ఈ అసత్య హరిశ్చంద్రు నకును పోలికయే కానరాదు.

---

9. దశమాం గాథా.
10. తత్రిప్రథమం పర్యాయం దర్శయతి.

ఇల్లు వెడలిన రోహితుడు సంవత్సరానంతరము తండ్రి రోగపీడితుడయ్యెనని యెఱిగినవాడై యింటిముఖము పట్టెను. ఇప్పుడు ఇంద్రుడు వచ్చి యా బాలుడు గృహమునకు పోకుండజేసెను. పైన వచించినవలెనే యింద్రుడు బ్రాహ్మణరూపమున ఏడు మారులు వచ్చి యా బాలుని గృహమునకు పోకుండ జూచెను. ఇచ్చట ఇంద్రునిచేతకు సరియైన కారణము కానరాదు. రోహితేంద్ర సంవాదము[11] యీ సందర్భంలో పేర్కొనబడియున్నది. ఇందు దేశాటనము వలన కలుగు లాభము ఉగ్గడింపబడెను. పై వచనని దాని ప్రయోజనకరమైనట్లు తోచును. కాని యింద్రాగమనము అట్టిది కాదు. రోగగ్రస్తుడైన తండ్రిని చూడబోవు తనయుని వారించుటలో నింద్రునకు స్వార్థమున్నటుల కానరాదు. రోహితునకు జ్ఞానబోధజేసి లోకజ్ఞానమును కలిగించుటయే యింద్రుని ఉద్దేశమని తెలియనగును. అందులకే వ్యాధితో బాధపడు తండ్రిని జూడబోవు నా బాలుడు ఇంద్రోపదేశముచే వయస్సుతోపాటు మనోబలమును పొందినవాడై తండ్రిని రోగమునుండి కాపాడుటకును తన ప్రాణములు కాపాడుకొనుటకును మరియొక బ్రాహ్మణబాలుని కొనుక్కొని యింటికేగెను. ఇచ్చట నింద్రోపదేశమునందు తీర్థయాత్రలు చేయువానికివలెనే దేశాటనము చేయువానికి విజ్ఞానము కలుగునని తెలుపబడినది. మరియు నిద్రను వదలి సంచారము చేయదలచిన మానవునకు నుత్తరోత్తరము శ్రేష్ఠత్వము కలుగునని చెప్పబడెను. ఈ ఉత్తరోత్తరశ్రేష్ఠత్వము, కలిద్వాపరత్రేతకృతయుగముల ప్రాధాన్యముతో బాటు పోల్చబడెను. ఇందు పేర్కొనదగిన మరియొక సంఘటన, అజీగర్తుడు తన కుమారుని చావు నెరిగినవాడైనను వంద గోవుల కాసపడి మధ్యమ కుమారుడైన శునశ్శేపుని యాగపశువుగ నమ్మివేయుట. పెద్ద కుమారుడు తనకు ప్రీతిపాత్రుడగుటచేతను చిన్న కుమారుడు భార్యకు ప్రీతిపాత్రుడగుటచేతను నెవరికిని కాని మధ్యమబాలుని తండ్రి అమ్మివేసెను. ఇందు మానవుల స్వార్థపరత్వమును పక్షపాత బుద్ధియు వ్యక్తమైనవి. ఇట్లు పిల్లలనమ్ముట ఆనాటి సాంఘిక వ్యవస్థలో నాచారమున్నట్లు ఎలుగెత్తి చాటబడెను. వెనుక విశ్వామిత్రుని భార్య తన రెండవకుమారుని అమ్ముటకు సిద్ధపడగా హరిశ్చంద్రుని తండ్రియగు

11. ఇంద్రాగమనము :-చతుర్థం పర్యాయం దర్శయతి.

త్రిశంకుడు ఆ బాలుని కాపాడెనని పురాణములు తెలుపుచున్నవి.[12] అటులనే హరిశ్చంద్రుడు భార్యాపుత్రులను విశ్వామిత్రునకమ్మెనని మార్కండేయ దేవీ భాగవతాది మహాపురాణములు తెలుపుచున్నవి. వీనినిబట్టి నేటి కాలమునవలెనే యానాటి సంఘంలోకూడ నజీగర్తునివంటి బ్రాహ్మణులకు భార్యాపుత్రాదులను పోషించుట కష్టమగుచుండెనని చెప్పవచ్చును. అనాటి సాంఘిక వ్యవస్థలో యాగపశువు గావింపబడిన వ్యక్తికి మోక్షము సిద్ధించుననను నమ్మకముకూడ కలదని యూహింపనగును.

రోహితుడు యాగపశువును తెచ్చిచూప హరిశ్చంద్రుడు వరుణుని అనుమతికై యాగముచేయ మొదలిడెను. ఆ యాగమునకు విశ్వామిత్రుడు హోత; జమదగ్ని అధ్వర్యుడు వసిష్ఠుడు బ్రహ్మ; ఆయాస్యుడుద్గాత. అంత అజీగర్తు నూరుగోవులను పొంది తనయుని తానే యూపస్తంభమున బంధించెను మరల నూరుగోవులను బొందగోరి కత్తి ఝళిపించుచు కుమారుని సమీపించెను. ఈ ఘట్టము కరుణరస భరితమై హృదయమును కరగించుచున్నది. ఆబాలుడు తన్ను రక్షించువాడు భగవంతుడని తలచి భోరున నేడ్చుచు నింద్ర, వరుణ ప్రజాపతి ప్రభృతి దేవతలను శరణువేడెను. ఇచ్చట నాబాలుని వివేకము కొనియాడదగియున్నది. తుద కింద్రుడు వచ్చి సువర్ణమయ దివ్యరథమును తెచ్చి శునశ్శేపునకిచ్చి యాతనిని కాపాడెను.[13] యాగఫలము హరిశ్చంద్రునకు దక్కెను. ఇంతటితో హరిశ్చంద్రోపాఖ్యానము పూర్తియయ్యెను. తదుపరి కథ యంతయు శునశ్శేపునకు సంబంధించియే యున్నది. ఈతడు దేవతలచే రక్షింపబడి దేవరాతుడయ్యెను. యూపస్తంభబంధమునుండి విడుదలబడిన శునశ్శేపుడు ఎవరికి చెందవలయునన్న ప్రశ్న సభలో జన్మించెను. నిర్ణయము బాలునకే వదలిరి. ఆబాలుడు వెళ్లి విశ్వామిత్రుని అంకముపై కూర్చుండెను. అందరునందుల కంగీకరించిరి. అట్టి సమయమున తనయుని ప్రాధాన్యము గుర్తించిన అజీగర్తుడు శునశ్శేపుని తన వెంటరమ్మని యడిగెను. దానికి ప్రతిసమాధాన మొసగిన యాబాలుని వాదపటిమ శాస్త్రధర్మదృష్టులు కొనియాడదగియున్నవి. అంతవరకు బలిపశువుగనుండిన యాపసివాని హృదయమునకు

12 దేవీభాగవతము. హరివంశము.

13 ఐతరేయబ్రాహ్మణ భాష్యే త్రయత్రింశోధ్యాయచతుర్థం ఖండః

అట్టి శక్తి దేవరాతుడగుటచే గలిగినదియేమో!, ఊహింపనున్నది. శునశ్శేపుడు "ఓ అంగీరసగోత్రసంజాతా! అజీగర్తా! నాకంటె నీవు మూడువందలగోవు లెక్కువైనవిగదా!" అని చెప్పుట బాలుని ధైర్యమును చాటుచున్నది. తదుపరి శునశ్శేపుడు విశ్వామిత్రునిచే పెద్దకుమారునిగా స్వీకరింపబడెను. అదివరకే నూర్గురుకొడుకులుగల విశ్వామిత్రుడు మనల నతనిని కుమారునిగను అందులో పెద్దకుమారునిగను స్వీకరించుటయు తన మాటను తిరస్కరించిన తన ఏబది మంది కుమారులను శపించి శునశ్శేపునకే ప్రాధాన్యమొసంగుటయు విశ్వామిత్రుని ఔదార్యమును వ్యక్తముచేయుచున్నవి. మధుచ్ఛందుడు మొదలగు నేబదిమంది పుత్రులను తండ్రియాజ్ఞను శిరసావహించి శునశ్శేపుని జ్యేష్ఠునిగా నంగీకరించిరి[14].

విశ్వామిత్రుడు తనయాజ్ఞకు లోబడని యేబదిమంది కుమారులను చండాలాది పంచవిధ నీచజాతివిశేషమైన అంధ్ర పుండ్ర శబర పుళింద మూతిబులు కమ్మని శపించెను. వీరే ఆర్యావర్తనమునువదలి దక్షిణాపథమును జేరిరి. మనభాషాశాస్త్రవేత్తలు పలువురు ఈవిషయమునంగీకరించిరి. ఈవిధముగ నైతరేయబ్రాహ్మణస్థకథ శునశ్శేపోపాఖ్యానమునకేగాక 'ఆంధ్ర' శబ్దోత్పత్తికిని కారణమగుచున్నది.

ఇందు హరిశ్చంద్రునికథకూడ మొదటిసారిగ వర్ణింపబడెను. వైదిక కావ్యమైన యిందు నాయకప్రాధాన్యమును రసపోషణమును తక్కువగ కాన్పించుచున్నవి. హరిశ్చంద్రుడిందే విషయమునను నాయకుడుగ ప్రకాశింపలేదు. అటులనే రసపోషణముకూడ కానరాదు. కాని యిందు నారదోపదేశము నింద్రోపదేశమును విపులముగా చెప్పబడినవి. మరియు యాగవిధానము విపులముగ వర్ణితము. శునశ్శేపుడు యాగపశువుగ గొనితేబడినది మొదలు యాగవిధానమంతయు విపులముగ చతుర్థ ఖండమంతటను వర్ణింపబడెను. ఇది యానాటి యాగప్రాధాన్యమును తెలుపుచున్నది.

"అజీగర్తశునశ్శేప, విశ్వామిత్రశునశ్శేప" సంవాదములయందు పెక్కు ధర్మశాస్త్రవిషయములు చర్చింపబడినవి.

---

14 ఐతరేయబ్రాహ్మణసప్తఖండము.

ఈ విధముగ నీకథ వేదములయందు యాగప్రాధాన్యమును వుపదేశ ప్రాధాన్యమును వహించియున్నది. తరువాత వెలుపడిన పురాణకథలలో హరిశ్చంద్రుని పాత్ర ఉత్తమముగను విశ్వామిత్రుని పాత్ర కడుక్రూరముగను చిత్రింపబడినవి. అట్టిక్రూరతను భరింపలేక నిందించిన విశ్వేదేవతలు ద్రౌపది యందు ఉపపాండవులై జన్మించిరని మార్కండేయము తెలుపుచున్నది. ఇట్లు ఈకథ ఒక మేలిమిబంగారుగనియై తదుపరి వెలసిన పురాణకావ్య హరిశ్చంద్ర కథలకు ఆధారమైనది.

బ్రహ్మపురాణము - హరిశ్చంద్రోపాఖ్యానము.

ఋషిసంవాదము[15] బ్రహ్మగౌతమీ తీర్థమాహాత్మ్యమును తెలుపుచు హరిశ్చంద్రోపాఖ్యాన ప్రాధాన్యమును వర్ణించెను.

హరిశ్చంద్రోపాఖ్యానము నందలి సంఘటన లన్నియు గౌతమీతీరమునందే జరిగినటుల తెలుపబడినవి. ఒకనాడు సంతానహీనుడైన హరిశ్చంద్రుని గృహమునకు పర్వతనారదులు విచ్చేసిరి. వారు అతనికి పుత్రునియావశ్యకమును తెలిపి గౌతమీతీరము చేరి వరుణుని ప్రార్థింపుమనిరి. అత దట్లే యొనరించి పుత్రుని పొందెను. స్వీయప్రాణ రక్షణకై అడవులకు పోవు రోహితుడు కూడ గంగాతీరమునకే చేరెను. అది పుణ్యఋషుల కాలవాలమైనది. అచ్చటనే అజీగర్తుడు భార్యాపుత్రులతో నుండెను. శునశ్శేపునికొని రోహితుడు తెచ్చెను. హరిశ్చంద్రుడు పురుషమేధముచేయ నుద్యోగించెను. అశరీరవాణి గౌతమీ తీరమున యాగము చేయుమని తెలిపినది. హరిశ్చంద్రుడట్లే చేసెను. శునశ్శేపు డందే స్నానమాచరించి సర్వదేవతలను తృప్తిపరిచి శుచి యయ్యెను. తదుపరి విశ్వామిత్రునిచే రక్షింపబడి యాతనిచే ప్రథమపుత్రునిగ స్వీకరింపబడెను.

హరిశ్చంద్రుడు యజ్ఞభంగము జరిగినను దేవతలచేతను, మునులచేతను తీర్థమాహాత్మ్యముచేతను యాగఫలము పొందినాడు.

'తేమ స్నానంచ దానంచ నరమేధ ఫలప్రదమ్'. - అని బ్రహ్మయే ఫలశ్రుతి చెప్పెను. ఈ కథ ఐతరేయబ్రాహ్మణకథను' అనుసరించి చెప్పబడినది.

---

15. బ్రహ్మపురాణము - తృతీయభాగము, - అధ్యా 104 - శ్లో.89.

భాగవతమహాపురాణము - హరిశ్చంద్రోపాఖ్యానము.

ఐతరేయ బ్రాహ్మణస్థ కథయే భాగవతము నందు సంగ్రహముగా వర్ణింపబడినది. కన్నకొడుకును యాగపశువుగ చేసి యాగము చేయ వలసినట్లు, వరుణుడు వచ్చి చెప్పిన విషయమంతయు మూడు శ్లోకములతో వర్ణితము.

హరిశ్చంద్రుడిది యంతయు పుత్రానురాగముచే చేసెనని సమర్థింపబడెను. తన తండ్రి రోగముచే పీడింపబడ రోహితుడది విని గృహోన్ముఖము పట్టగ ఇంద్రుడు వచ్చి యాతనిని ఇంటికి వెళ్ళనీయకచేసెను. ఇట్లు ఒక పర్యాయము కాదు, ఐదు పర్యాయములు. ఈ వివరమంతయు రెండు శ్లోకములలో వర్ణితమైనది.

ఇదే విధముగ కథ యంతయు సాగును. యాగముచే రోగవిముక్తుడైన హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని సేవించినాడు. అతడు సంప్రీతుడై జ్ఞానోపదేశ మొనరించెను. ఆ జ్ఞానముచే హరిశ్చంద్రుడు సంసారహేతువైన ప్రకృతిని భస్మముచేసి సకల బంధ విముక్తుడై అవాఙ్మనస గోచరుడైన స్థిర రూపముతో ప్రకాశించెను.

ఈ జ్ఞాన వర్తనమే భాగవతమునందలి హరిశ్చంద్రోపాఖ్యాన ప్రధానోద్దేశము. పరీక్షిత్తునకు సంసారబంధవిముక్తిని కలిగించి మోక్షము సంపాదించుటయే యిక్కడ పరమార్థము. దానిని భాగవతకర్త కథారూపమున వివరించెను. పుత్రుని కొరకై స్వార్థపరుడైన హరిశ్చంద్రునకు మోక్షసాధకమైన జ్ఞానసంపద యెట్లు కలిగినదియు వర్ణించి జ్ఞానసంపదను పరీక్షిత్తుని మనమున ప్రవేశింపజేసెను.

1. ఐతరేయ బ్రాహ్మణస్థ కథ ననుసరించి విష్ణు పురాణ దేవీభాగవత కథల యందు కొలది మార్పులు కాన్పించు చున్నవి.

2. ఐతరేయ బ్రాహ్మణ కథయందు పర్వత నారదులు వచ్చినట్లు తెలుపబడినది. కాని అందు నారదోపదేశమే కాని పర్వతుని రాకకు ప్రాధాన్యము కానరానందున తదుపరి కథల యందు పర్వతుని నామము పేర్కొనబడలేదు. ఒక్క బ్రహ్మపురాణమునందే కాన్పించు చున్నది.

3. స్థల తీర్థ శక్తి ప్రాధాన్యములను బట్టి ప్రసంగోక్తిగ హరిశ్చంద్రుని కథ ప్రస్తావించబడినది.

4. ఐతరేయ బ్రాహ్మణ కథయందు వర్ణింపబడిన నారాయోపదేశమును ఇంద్రోపదేశమును విశ్వామిత్రాజీగర్తాది సంవాదములను కూడ తదుపరి కథలలో వదిలివేయబడినవి.

5. మరియు ఐతరేయ బ్రాహ్మణ కథలో విశ్వామిత్రుడు తన సంతాన మును శపించిన విధము కూడా తెలుపబడినది. హరిశ్చంద్రోపాఖ్యాన కథకు అవి ప్రధానములు కాకపోవుటచే తదుపరి కథలలో వానిని వదలినను కథాప్రాద్యమున కెట్టి భంగమును కలుగలేదు.

ఈ విధముగ అప్రధానములైన కొలది మార్పులు ఐతరేయ బ్రాహ్మణ కథ ననుసరించిన బ్రహ్మపురాణ కథలయందు కానవచ్చు చున్నవి.

సంస్కృత మహాభారతము–హరిశ్చంద్రోపాఖ్యానము

పై వైదిక హరిశ్చంద్రోపాఖ్యాన కథకును తదుపరి వెలసిన సత్యహరి శ్చంద్రుని కథలకును ఎక్కువ సంబంధము లేదు. హరిశ్చంద్రుడు కేవలము అశ్వ మేధాది యాగములు చేసి స్వర్గము నలంకరించెనని మాత్రమే సంస్కృత మహా భారతము నందున్నది. అందు సభాపర్వములో హరిశ్చంద్రుని ప్రశంస కాన నగును:-

నారదుడు స్వర్గమునుండి తిరిగివచ్చి ధర్మరాజుకు సర్వలోక సభా భవన ముల విశేషములను తెలిపినాడు. ఇంద్రభవనములో హరిశ్చంద్రుడు [illegible] యుండుటకు కారణమదియే. ధర్మజుడు తెలియగోరెను. నారదుని అగపున కారణ మదియే ధర్మరాజుచే అశ్వమేధయాగము చేయింపవలెను. దానికై యాతని మనస్సులో స్థిరముగా నా భావము నాటింపబడవలయును. అందులకై హరిశ్చంద్రుని వృత్తాంతము చెప్పబడినది.

"సరజా బలవా నానేతో సమ్రాట్ సర్వమహీక్షితాం
తస్య సర్వే మహీపాలాః శాసనావనతాః స్థితాః"

ఆ హరిశ్చంద్రుడు బాహుపరాక్రమములచే త్రిలోక ఖ్యాతిని పొంది ఈ భూమండలమును జయించి రాజులను తన సామంతులుగ చేసికొనెను. అది రాజు లందరకు తగినదే. కాని హరిశ్చంద్రునిలో ఒక విశేషము కలదు. అందులకే యిచ్చట నాతని వృత్తాంతము నారదుడు చెప్పుచుండెను. హరిశ్చంద్రుడు క్షాత్ర రథ మధిష్టించి సప్తద్వీపములలో దిగ్విజయ యాత్ర సాగించి రాజసూయ యాగము చేసెను. సామంతులు తెచ్చిన ధన ధాన్యములను దానధర్మములకు వెచ్చించినాడు. బ్రాహ్మణులకు కోరిన దానములిచ్చి సత్కరించి వారి యోగక్షేమ ముతో అందరిని చేతోహరముగ పరిపాలించగా. హరిశ్చంద్రుడు అనేక పర్యాయ ములు రాజసూయ యాగము చేసెను. ఇంద్రుడు ప్రీతితో తన పై ఆసనమునిచ్చి హరిశ్చంద్రుని సత్కరించెను. ఈ విషయమును తెలుపుచు నారదుడు యుద్ధ భూమిలో శత్రువులకు వెనుదీయక పరాక్రమించి పోరాడువారును తీవ్ర తపస్సుతో శరీరత్యాగము చేసినవారును ఇంద్రలోకమున సుఖభోగముల ననుభవింతు రని చెప్పెను. ఇచ్చట నారదోపదేశము ప్రధానము. ధర్మజునకు నన్ని విధముల రాజసూయయాగము చేయుటకు ఊర్ధ్వలోకము ప్రాప్తించునని చెప్పెను. అతనికి పాండురాజు పంపిన సందేశము అందజేసెను. ఈ శ్లోకములో నారదుడు మీరు కూడ రాజసూయ యాగము చేసినచో హరిశ్చంద్రునివలె స్వర్గభోగముల ననుభవింతురనియు, ఈ విషయమును మీ తండ్రి తెలుపుమనెననియు ధర్మజునకు చెప్పెను. అందువలనే నిండు హరిశ్చంద్రుని శౌర్య ఔదార్య దానశీలాది గుణములను అతడు అనుభవించు స్వర్గలోక వైభవమును ప్రసిద్ధికెక్కినవి జరిగెను. ఈ పరి అనుశాసనిక పర్వమునందు వేద హరిశ్చంద్రోపాఖ్యానమును తెలుపు కొన్ని శ్లోకములు కానవచ్చుచున్నవి. ఇవ్వియు ధర్మజునకు విశ్వామిత్రుని జన్మప్రకారమును నాతని బ్రాహ్మణత్వప్రాప్తిని తెలుపును. హరిశ్చంద్రుడు పురుషమేధయాగము చేయుచు శునశ్శేపుని యజ్ఞపశువుగ బంధింప విశ్వామిత్రుడు వానిని రక్షించిన వృత్తాంతమును చెప్పెను.

విశ్వామిత్రుడు దేవరాతుని తన పుత్రునిగా స్వీకరించి అంగీకరించని తన యాభైమంది కుమారులను శపించినాడు. ఇచ్చట శునశ్శేపునకు దేవరాతుడను పేరుగూడ నున్నట్లు తెలియుచున్నది. ఇచ్చట విశ్వామిత్రుని పాత్రకు ప్రాధాన్యమొసంగబడినట్లు చూపుటకే కల్పించబడిన

శునశ్శేపుని వృత్తాంతము చెప్పనయ్యెను. తదుపరి విశ్వామిత్రుడు త్రిశంకుని రక్షించు వృత్తాంతమునిచ్చట వర్ణింపబడినది. అదియేగాక ప్రసంగవశమున నెన్నియో పర్యాయములు భారతమునందు హరిశ్చంద్రుడు ఉదాహరింపబడినాడు. త్రయోదశాధ్యాయమునందు యుధిష్ఠిరుడు రాజసూయ యాగమును చేయ నిశ్చయించిన పిమ్మటకూడ హరిశ్చంద్రుని వృత్తాంతము పేర్కొనబడినది.

> హరిశ్చంద్రం చ రాజర్షి రోచమానం విశేషతః ।
> యజ్వానం యజ్ఞ మాహర్షు రాజసూయ యేషసః ॥

అటులనే స్వర్గారోహణ పర్వమునందు ధర్మజునితో నింద్రుడు మాంధాత భగీరథాది మహాచక్రవర్తులలో హరిశ్చంద్రుడు మొదటివాడని తెలుపును. ఈ విధముగా మహాభారత వర్ణనను బట్టి హరిశ్చంద్రుడు శునశ్శేపుని యాగపశువుగ జేసి నరమేధముదీసి అశ్వమేధాది యాగములొనరించి మాంధాతృ భగీరథులతో సమానుడై యింద్రభోగములనుభవించెనని తెలియుచున్నది.

రామాయణము - శునశ్శేపోపాఖ్యానము

రామాయణమునందలి కథని శునఃశ్శేపోపాఖ్యానమునియే చెప్పవలెను. ఇచ్చట హరిశ్చంద్రునకు బదులుగా అంబరీషుడు ప్రతిఫలమిచ్చి శునశ్శేపుని కొనుక్కొని అతనిని యాగపశువుగాచేసి యాగము చేసెను. అందుచే నిచ్చట కూడ శునశ్శేపునకే ప్రాధాన్యము కన్పించుచున్నది.

అంబరీషుడు ఇక్ష్వాకు వంశజుండనియు హరిశ్చంద్రునకు పూర్వుడనియు అనేక పురాణములు తెల్పుచున్నవి. అంబరీషుడు అశ్వమేధ యాగముజేసి తురగమును వదలగ ఇంద్రుడు దానిని అపహరించెను. పలువురు శాస్త్రవేత్తలు తురగమునకు బదులు బ్రాహ్మణ బాలుని యాగపశువుగజేసి యాగము కావించినచో దోషము పోవునని తెలిపిరి. పలువురు మంత్రులు పలుదిక్కులకు బ్రాహ్మణ బాలుని కొనుటకై వెళ్ళిరి. చివరకు ఋచీకుని కుమారుడైన శునశ్శేపుని వారు కొనితెచ్చిరి. అంబరీషుడు యాగము కావించుచుండ ఇంద్రుడు ప్రత్యక్షమై అశ్వమునిచ్చి శునశ్శేపుని విడిపించి అతనిని రక్షించెను. హరిశ్చంద్రుడుకూడ అంబరీషునివలెనే నరమేధయాగము చేసెను. కాని విశేషమేమన రామాయణమునందలి శునశ్శేపుడు ఋచీకుని కుమారుడు. భారతమునందు

హరిశ్చంద్రుడు కొనితెచ్చిన శునశ్శేపుని కూడ ఋచీకుని కుమారునిగనే పేర్కొనినాడు.[15ఎ]

ఋచీక స్యాత్మజస్తత్ర శునశ్శేపో మహాతపాః ।
నిహాషితో మహాసత్రాత్తు పశుతాముపాగతః ॥

కాని హరిశ్చంద్రుడు యాగపశువుగ చేసిన బాలుడు అజీగర్తుని కుమారుడని ఐతరేయ బ్రాహ్మణాదులయందు చెప్పబడెను. అందుచే అంబరీషుడు యాగపశువుగ కొనుక్కొనిన బాలుడు శునశ్శేపుడను నామమున్నను అతడు ఋచీకుని కుమారుడే కావలయును. ఇచ్చట హరిశ్చంద్రుని కింతమాత్రమును సంబంధము కానరాదు.

మార్కండేయ పురాణము - హరిశ్చంద్రోపాఖ్యానము

తెలుగు హరిశ్చంద్ర కావ్యమునకు వస్తువైన సత్య హరిశ్చంద్రుని కథ మార్కండేయ పురాణమున విపులముగా గలదు.[16] వేదములలోని హరిశ్చంద్రుని కథకును మార్కండేయ పురాణమునందలి కథకును సంబంధము కానరాదు. మార్కండేయ పురాణము తరువాత వచ్చిన దేవీ భాగవతాది గ్రంథములయందు సత్యహరిశ్చంద్రుని కథయే కొలది మార్పులతో చెప్పబడెను. ఇంకను మరికొన్ని మార్పులతో కావ్యముల యందు ఈ సత్యహరిశ్చంద్రుని కథ వెలసినది.[17] ఇది పురాణ సృష్టి యగుటచే దీనిని పౌరాణిక హరిశ్చంద్రుని కథగా పేర్కొనవచ్చును. ప్రథమమున సత్యహరిశ్చంద్రుని కథను వర్ణించినది మార్కండేయము అగుటచే నా గౌరవము దానికే దక్కినది. ఇందు హరిశ్చంద్రుని కథతో పాటు ఉప పాండవుల జనన వృత్తాంతము కూడ వర్ణింపబడుటచే నిందలి కథ మిక్కిలి ప్రధానమును ప్రయోజనకారియును బడసెను.

ద్రౌపదేయుల జనన వృత్తాంతము:- ఈ మార్కండేయ పురాణమునందు ఉప పాండవులగు ద్రౌపదేయుల జనన వృత్తాంతము ప్రయోజనకరముగానున్నది.

15ఎ. భారతము అనుశాసనిక. అధ్యా-4.

16. మార్కం-సప్త-అ.

17. ముందు వివరింపబడును.

ఈ పురాణమున సత్య హరిశ్చంద్రుని కథా సందర్భముతో నా వృత్తాంతము ముడివేయబడెను. ఈ అంశమును తదితర పురాణములు చెప్పియుండలేదు. ఇందు ద్రౌపదేయుల జనన వృత్తాంతమిట్లు గలదు :-

వ్యాసశిష్యుడైన జైమిని తాను మార్కండేయ మహర్షిని సమీపించి పురుషోత్తముడు మానవజన్మ మెత్తుటకు గల కారణమును మహాపతివ్రతకు ద్రౌపది అగ్రమహిషియైన విధమును మహాబలుడైన బలభద్రునకు తీర్థయాత్రల యందు బ్రహ్మహత్యా దోషము వాటిల్లిన విధమును పాండవేయులైన ద్రౌపదేయుల వివాహితులుగనే మరణించుటకు గల కారణమును తెలిసికొన గోరెను. దానికి మార్కండేయ మహర్షి వింధ్య గిరి శిఖరము పైన నున్న ధర్మపక్షులను జైమిని సేవించినచో నవి ఆ సందేహ నివృత్తి చేయునని తెలిపెను. పిదప జైమినికి ఆ పక్షులు నాలుగు ప్రశ్నలకు సమాధాన మిచ్చుచు ద్రౌపదేయుల జనన వృత్తాంతము నిట్లు తెలిపినవి:-

తొల్లి త్రేతాయుగములో కీర్తిమంతుడగు హరిశ్చంద్రుడు అయోధ్య రాజధానిగా సమస్త భూమండలమును పాలించుచుండెను. అతడు మృగయావినోదియై యొక్కనాడరణ్యమున కేగి రక్షింపుము. రక్షింపుము అను ఆడు మాటను పదింబదిగా వినెను. ఆర్తజనపాలకుడైన హరిశ్చంద్రుడు వేటను మాని ఆర్తుని రక్షించెదనని తలచి తత్ శబ్దము ననుసరించి పోవుచుండెను. అచ్చట నొకచో, విశ్వామిత్రుడు సకలవిద్యాసాధనకై తీవ్ర చిత్తముతో తపస్సాచరించుచుండ విద్యలలజడిచెంది స్త్రీ కంఠముతో నాక్రోశించు చుండెను. విశ్వామిత్రునకు కోపము కలిగించిన విద్య లడిగి పోవునని తలచి సలక్రపర్తిని కలి ఆవేశించి నటుల సర్వకార్య విఘ్నాధిపతియైన విఘ్న నాయకుడు హరిశ్చంద్రుని ఆవేశించెను. అంతట హరిశ్చంద్రుడు వినాయక ప్రభావముచే మిక్కిలి దుర్బుద్ధి నా పరిభావమెరుగక బాధించు నా మూఢాత్ముని సంహరించెదనని యెలుగెత్తి విశ్వామిత్రుని దెసగా పోవుచుండెను. అచ్చట తపో నిష్ఠలో నున్న విశ్వామిత్రుని చెవులకు వాడి ములుకులై యీ పలుకులు వినబడెను. విశ్వామిత్రునకు పట్టరాని కోపము వచ్చెను. అంతట విఘ్ననాయకుని కోరికపరిణామము విద్య లడిగిపోయెను. కాని హరిశ్చంద్రుని శని పట్టుకొనెను. రాజు తూయిడు అంగనలను బదులగ్ని సదృశుడైన విశ్వామిత్రుని గాంచెను రాజును గాంచిన ముని ఓరీ! పాపాత్మా

ఏమిటు వచ్చితివని నిజపుముని పలికెను. రాజు తన అభిమతమును సువ్వింపుమని
ప్రార్థింపగా ముని అందులకు బదులుగా తనకు రాజసూయ యాగ దక్షిణకై
వలయు ధనము నిమ్మని కోరెను. ఇందలి మోసము నెరుగలేని రాజు పునర్జన్మ
మెత్తినట్లు తలచి ముని అంత మాత్రము కోరినందుకు సంతసించి అంగీకరించెను.
ఇంకను సువర్ణ రత్న పుత్ర స్త్రీ రాజ్య ధనాదులలో నేని కావలెనో చెప్పుమనెను.
తన వలెనో రాజుతో తేలికగా పలికినందులకు ముని సంతసించి భార్యా పుత్ర
హరిశ్చంద్రుల శరీరములు తప్ప అతని సర్వస్వ సామ్రాజ్యమును తనకిమ్మని కోరెను.
దానికి రాజు ప్రసన్న చిత్తముతో నిచ్చితినని హస్తము చాపి సర్వస్వ
మును దానము చేసెను. వెంటనే ముని రాజుతో నగరమునకు వచ్చి సమస్త
మును గ్రహించి హరిశ్చంద్రుని నార చీరలతో నగరమును వదిలి పొమ్మనెను.
రాజు భార్యాపుత్రులను వెంటనిడుకొని రాజమార్గము పట్టి పోవుచుండెను. దారి
మార్గమున కష్టము నిలిచి ముని రాజసూయ దక్షిణ ధనము నీయకయే పోవుచుంటి
వని యడిగెను. రాజు చేయునది లేక ఒక్క మాసము గడువు నిమ్మని కోరెను.
అంతట అయోధ్యావాసులు భార్యాపుత్రులతో నిట్టి ప్రస్థానమున దుఃఖించుచు
రాజు వెంటనంటి పోవుచుండిరి. అనేక విపత్తులనుండి కాపాడిన నీవు మమ్ము ఏ
కారణమున విడుచుచుంటివి. నీవు ఎక్కడనుండువో అక్కడనే మేముండుము అనుచు
వారు పరి పరి విధముల విలపించుచు పోవుచుండిరి. రాజు వారి శోకమాలకించుచుండ
విశ్వామిత్రుడు వచ్చి "తిరిగి రాజ్యమును పొందవలెనని తలచుచుంటివా" యని
గద్దించెను. రాజు పోవుచుంటినని వణకుచు కంపించు శరీరముతో కదలెను.
అంతట విశ్వామిత్రుడు కోపముచే మండిపడుచు శైబ్యను తన దండముతో
మోదెను. రాజు చూచి మిక్కిలి దుఃఖించి ప్రత్యుత్తర మీయకయే "పోవు
చుంటి"నని మాత్రము పలుక గలిగెను. ఈ సంఘటనను చూచిన లోకపాలు
రైన విశ్వేదేవతలైదుగురును గాంచి ఈ పాపాత్ముడైన విశ్వామిత్రుడు
హరిశ్చంద్రుని ఈ విధముగ బాధించును ఇతనికి నాకలోకము ప్రాప్తించునని
దేవతలతో పలికిరి.

విశ్వామిత్రుడా పలుకులు విని మిక్కిలి కోపించి మీరు మనుష్య
పక్షపాతముచే నిట్లు పలికితిరి కావున మీరు మనుష్యులు కండని శపించెను.
వారు మిక్కిలి దుఃఖించి మునిని ప్రార్థింప ప్రసన్నుడై యాతడు మీరు మానవ
జన్మమెత్తినను వివాహసంబంధాదికము లేక కామక్రోధాది గుణములు లేకయే

మరణించెదరని తెలిపెను. తదనంతరము వారైదుగురును ద్రౌపది గర్భమున నుపపాండవులై జన్మించిరి. బాల్యదశలో నశ్వత్థామ హస్తమున హతులైరి. అని ధర్మపక్షులు జైమినికి చెప్పెను.

ఈ వృత్తాంతము మార్కండేయ పురాణమున ప్రాధాన్యము వహించుచున్నది. జైమిని మహర్షియొక్క సందేహము నివృత్తియైనది. కాని యీ అంశముపై హరిశ్చంద్రుని వృత్తాంతమంతయును చెప్పవలసి వచ్చును. తాను అతి కుతూహలముగా వినుచు జైమిని హరిశ్చంద్రుని వృత్తాంతమును వివరముగా తెలుపుమని పక్షులను ప్రార్థించెను. ధర్మపక్షులు మిగిలిన కథాభాగమును తెలిపెను.

వైదిక హరిశ్చంద్రుని కథయందు యాగపశువుగ త్రాటిచే బంధింపబడిన శునశ్శేపునియెడ కొందరకు జాలి కలుగగా హరిశ్చంద్రునియెడ సర్వమానవ దేవతాహృదయములును జాలితో నిండును. అచ్చట శునశ్శేపుని కాపాడిన విశ్వామిత్రుడే యిచ్చట హరిశ్చంద్రుని సర్వవిధముల బాధించుట విచారకరము; కాని చివరకు అది అతనికే వన్నెతెచ్చినది.

హరిశ్చంద్రుడు తాను విశ్వామిత్రునకు ముందు రాజసూయ యాగ దక్షిణకొరకై ధనమొసంగెదనని వాగ్దానము చేసెను. తదుపరి అతనికి తన రాజ్యమునుకూడ ధారవోసెను. కాని రాజును బంధింపదలచి విశ్వామిత్రుడు తాను రాజ్యమును పొందిన పిదప వల్కలాజినధారియై భార్యాసుతులను వెంట నిడుకొని పోవుచున్న హరిశ్చంద్రుని అతడు వాగ్దానము చేసిన ప్రకారము యాగదక్షిణధనమును యిమ్మని అడిగెను. హరిశ్చంద్రుడు నిర్వికారచిత్తుడై యా ధనమును సంపాదించి యిచ్చుటకు నెల గడువు కోరెను.

భార్యాపుత్రులతో గూడి రాజ్యమును విడిచి వెడలుచున్న హరిశ్చంద్రుని యొద్ద శరీరము ప్రాణములు తప్ప వేరేమియు లేవు. కావున నతడు తమకతనికి దేహములు మాత్రమే మిగిలినవని తెలిపెను. అందుచే దేహముల నమ్మియేని ఋణము తీర్చెదనన్న యాతని సూచన యిచ్చట కాన్పించుచున్నది. ఇచ్చట నుండియే విశ్వామిత్రుని క్రౌర్యము ప్రారంభమాయెను. కట్టుగుడ్డలతో కదలుచున్న హరిశ్చంద్రుని విశ్వామిత్రుడేమియు చేయజాలకపోయెను. భార్యను

మోదినను చలించని దృఢచిత్తుని హరిశ్చంద్రుని చూచి విశ్వామిత్రుడు మరింత క్రోపము ప్రకటించినాడు ఇక్కడ హరిశ్చంద్రుని శీలమనెడి వజ్రము విశ్వామిత్రుని కోపమనెడి సానపై రాపిడినొంది మరింత ప్రకాశించినది.

కాశికి చేరిన హరిశ్చంద్రుని విశ్వామిత్రుడు వెన్నంటెను. నెల నిండినది; సొమ్ము తెమ్మని వేధించెను. "ఇవి నా ప్రాణములు. ఇదిగో నా భార్యాపుత్రులు, మీకేది గావలయునో కోరుకొనుమని హరిశ్చంద్రుడు విశ్వామిత్రునితో పల్కెను. ఇక్కడ హరిశ్చంద్రునకు కోపము రాదు సరిగదా నిందింప తలపుకూడ లేదు. అతని సహనము మాత్రమే ప్రకటితము. అవధికి ఇంక అర్ధదినమున్నది కదా అంతలో సంపాదించి యిచ్చెదనని హరిశ్చంద్రుడు తెలుపగా ముని అందుల కంగీకరించి మరల వచ్చెదను, ధనమియ్యనిచో శపించెదనని చెప్పి వెడలెను. వైదిక కథయందు కూడ వరుణుడు తనకు హరిశ్చంద్రుడు చేసిన వాగ్దాన పాలనమునకై పలుమారడిగ వచ్చి శపించెదనని యతని భయపెట్టెను. కాని అచ్చట హరిశ్చంద్రుడాడినమాట నిలబెట్టుకొనుటకు ప్రయత్నించుటయే లేదు. ఇచ్చట హరిశ్చంద్రుడు చేసిన వాగ్దానము నిలబెట్టుకొనుటకై పలు పరి విధముల చింతించెను. చివరకు భార్య హరిశ్చంద్రునితో తనను అమ్మి ఋణము తీర్చుమని పలికెను. ఎంతో ధనవంతురాలైన స్త్రీగాని ఇట్లు పలుక జాలదు. ఆ మాటలకు ఏకపత్నీ వ్రతుడైన హరిశ్చంద్రుడు అతి దుఃఖముతో కుమిలి నేలగూలెను. మహా పతివ్రతయైన చంద్రమతి భర్త కష్టములను చూడలేకపోయెను. అనేక విధముల విలపించుచు మూర్ఛిల్లి నేలకూలెను. బాలుడైన లోహితుడు ఆకలి బాధకు తాళలేక అమ్మా! అమ్మా! తండ్రీ! అన్నము పెట్టమని ఏడ్వసాగినాడు. ఈ దృశ్యమును చూచిన ఏ పాషాణపు హృదయము కరుగదు! చివరకు పక్షులు కూడ విలవిలలాడిపోవును. కౌశికుని మనసు మాత్రము మారలేదు. అతడు ధనము కొరకై వచ్చెను. ఏడ్చుచు పడిన ఆ దంపతులను జూచినాడు. [illegible] వారిని ఏది ధనము ఇమ్మని కోరెను. మరియు సత్యమును గూర్చి ఇట్లు పలికెను.[18]

18 మార్కండేయ-అష్టమాధ్యాయము శ్లో॥ 42, 48.

సత్యేనార్కః ప్రతపతి సత్యే తిష్ఠతిమేదినీ॥
సత్యం చోక్తం పరోధర్మం స్వర్గః సత్యే ప్రతిష్ఠితః॥
అశ్వమేధ సహస్రంచ సత్యంచ తులయాధృతమ్॥
అశ్వమేధ సహస్రాద్ధి సత్యమేవ విశిష్యతే॥42॥

అని సత్యమును గూర్చి తెలుపుచు

అథవా కిం మమైతేనసామ్న ప్రోక్తేన కారణమ్॥
అనార్యే పాపసంకల్పే క్రూరే ఋన్నతవాదిని॥48॥

అని ఎంతో ఆపేక్షగలవానివలె విశ్వామిత్రుడు తన దక్షిణ ధనమీయమని కోరెను. హరిశ్చంద్రుడు ధనమునిచ్చు స్థితిలో లేడని తెలిసికొనెను. కాని వానిని బాధించినచో చేయునదిలేక ఆడినమాట తప్పునేమోయని విశ్వామిత్రుడు తలంచెను.

పై ఉపదేశము హరిశ్చంద్రునకు నిజముగా ఉపదేశముయ్యెనది. అతడు సత్యమునకై దృఢవ్రతుడై నిలచెను. భార్య తనను అమ్మమని కోరినంత నేల గూలిన హరిశ్చంద్రుడు గుండె దిట్టము చేసుకొని భార్యను అమ్ముటకు సిద్ధపడి నాడు.

ఇచ్చట 'అశ్వమేధ సహస్రంచ'[19] అను నలుబది రెండవ శ్లోకమునకు అనువాదముగ నన్నయ భారతము[20]నందలి కంద పద్యమొక్కటి దుష్యంతో పాఖ్యానమున కలదు:-

క॥ వెలయంగ నశ్వమేధం
బులు వేయును నొక్క సత్యమును నిరుగడలం
దుల నిడి తూపగా సత్యము
వలనన ములు సూపు గౌరవంబు పెర్మిన్।

ఈ యుపదేశము శకుంతల దుష్యంతునకు చేసినది. ఈ యుపాఖ్యానమునందలి

19 మార్కం - సప్త - అ 42 శ్లో ॥
20 మహాభారత ఆది. ప.చ.అ.96వ

ఎన్నో విషయములు ప్రబంధములుగా సంతరింపబడుటయేగాక, యిట్టి శ్లోకముల భావముచ్చటచ్చట కన్పించుటచే మార్కండేయ పురాణ ప్రాధాన్యము ద్యోతక మగుచున్నది.

విశ్వామిత్రుడు ఇంకను అతనిని భయపెట్టుటకై బ్రహ్మహత్యా పాప భయమును చూపెను. రాజు నిజముగనే భయపడినాడు. ఇట్లు విశ్వామిత్రుడు పదిఃబదిగా వచ్చి హరిశ్చంద్రుని బాధించుట వైదిక కథయందలి పరుజులు రాకనే తెలుపుచున్నది. విశ్వామిత్రుడే బ్రాహ్మణ వేషమున వచ్చి శైబ్యను దాసిగ కొనెను. ఆ ధనము బాలనందున హరిశ్చంద్రుడు కాటికాపరికి తా నమ్ముడు పోయి విశ్వామిత్రుని ఋణము తీర్చినాడు.

అంతటితో తృప్తిచెందని ముని హరిశ్చంద్రుని బాగవల వేధింపసాగెను. లోకంలో అప్పుల బాధపడుటకంటె చనిపోవుట మేలనునది యిచ్చట నుండి పుట్టినదేమో !

హరిశ్చంద్రుడు శ్మశానమున పదరాని బాధలను పడెను. భూతప్రేత పిశాచ రాక్షసగణములచే నా శ్మశానము ప్రళయకాలమునందున్నట్లుగా నుండెను. అనేకుల ఆక్రందనములతో సృగాలాది పక్షిగృధ్రములతో నా శ్మశానము భయంకరమై యున్నది.

హరిశ్చంద్రుని ధీరత్వమును పరీక్షించుటకై యిట్టి సన్నివేశములు కల్పింపబడినవి. భార్యాపుత్రుల యందమిత ప్రేమ వాత్సల్యములుగల రాజు వారిని తలచి మనమున విచారించెను. కాని కర్తవ్యమును మరువలేదు. అట్టి సమయమున స్వప్నమున నాతడొక కల గాంచెను. అందు తన సంతానము మృత్యుగతుడగుననియు, తాననేకములగు కష్టముల పొందిన పిదప పరము నంద మగుననియు దుఃఖశేషముగనుప మనుష్యలోకమునకు వచ్చుననియు యముడు త్రోయించిన హరిశ్చంద్రుడు మేల్కాంచి మిక్కిలి భయపడి యీ యుదుములు కంటెను ఇట్టిదమైన దశయేది కలుగునో యని విచారించి తన కుమారుని కాపాడుమని వేల్పులను వేడుకొనెను.

అంత ఒక్కనాడు ఉరగముచే చనిపోయిన కుమారుని గొని శైబ్య శ్మశానము ప్రవేశించి బహువిధముల విలపింప దొడగెను. ఆ యేడ్పు వినిన

రాజు ఆమెను సమీపించి సర్వ శుభ లక్షణలక్షితుడైన బాలుని చూచుట జరిగినది. ఆ బాలుడెవరో నరేంద్రకులము వాడే యని యతడు తలంచి తన కుమారుడు కాడు కదా యనియు భావించెను. శైబ్య "హా నాథా రాజా! యెక్కడ ఉంటివి ఒక ప్రక్క రాజ్యనాశనము మరియొక ప్రక్క భార్యా పుత్రుల వియోగము ఓ విధాతా! రాజర్షియైన హరిశ్చంద్రున కెట్టి కష్టములు కల్పించి సర్వనాశనము చేసితి" వని పరి పరి విధముల శోకించెను. హరిశ్చంద్రుని గుండె కరిగి పోయెను. ఈమె నాభార్య కాదు కదా! ఈ బాలుడు నా బాలుడేనా యని పరి పరి విధముల విచారించి యతడు మూర్ఛితుడై నేల గూలెను. రాణి శైబ్య, అవాంతరముగా వచ్చిన రాజును చూచి దానును మూర్ఛపోయినది. రాజు తెలివినొంది పుత్రుని కొరకై పరి పరి విధముల విలపించెను. ఎంతటి ధీమనకైనను కడుపు శోకమటువంటిది కదా! తన కల నిజమైన దని యతడు కుమిలి పోయెను. చివరకు చేయునది లేక చితి పేర్చి అందు మృతుడైన కుమారునితో పాటు భార్యాభర్తలు తాముకూడ చనిపోవుటకు సిద్ధపడిరి. ఇచ్చటనే ఈ కథ పతాక స్థానము నందికొనినది. లోకములో నన్ని కష్టములు ఏ మానవులును భరించి యుండరు. ప్రాణముల త్యజించుటకైనను సిద్ధపడెను గాని హరిశ్చంద్రుడు సత్యమును త్యజింపలేదు. పరమాత్ముడు ఈశుడు, వాసుదేవుడు సర్వేశ్వరుడు నైన నారాయణునకు చేతులు జోడించి భార్యాభర్తలు ప్రార్థించిరి.

అప్పుడు ఆసత్యమూర్తియైన మానవుని హరిశ్చంద్రుని రక్షించుటకు బ్రహ్మ దేవతలతోడను యముని తోడను సిద్ధ, సాధ్య గణములతోడను కూడి వచ్చినాడు.

విశ్వామిత్రుడు కూడ వచ్చెను. యముడు తానే చండాలుడననియు అతని సత్య వాక్పరిపాలన నిరూపణకై యిది యంతయు కల్పింపబడినదనియు తెలిపెను. పిదప అమృత వర్షముచే బాలుడు రోహితుడు బ్రతికినాడు.

రాజు సకలాభరణ భూషితుడై భార్యాపుత్రులతో వెలుగొందెను. కథ కింతటితో సమాప్తి కలిగినను కొదవలేదు. కాని యింద్రుడు వారిని స్వర్గమున కాహ్వానించెను. మరల నిడ హరిశ్చంద్రుని కిల సంపదకు గీటు రాయి అయెను.

హరిశ్చంద్రుడు తాను చండాలుడననియు చండాలపతి యాజ్ఞ లేనిదే ఎచటను రాజాలననియు తన కొరకై కోసల నగరవాసులు దుఃఖములో మునిగియుండు రనియు వారిని వదిలి రాజాల ననియు పలికెను[21].

బ్రహ్మ హత్య సురాపానం గోవధ స్త్రీవధ స్త్రియా ॥
తుల్య మేభి ర్మహత్పాపం భక్తత్యాగా దుదాహృతమ్ ॥60॥
భజంతం భక్తి మత్యాజ్యం త్యజతః స్యాత్కుతం సుఖమ్ ।
తైర్వినా న ప్రయాస్యామి తస్మాచ్ఛక్ర దివం ప్రభో ॥61॥

అని పలికెను. దానికి సురేంద్రుడు పుణ్యాపాపములను స్వర్గ నరకములు ప్రాప్తించును. అని పలుక రాజు "ఓ యింద్రా ! రాజు జనుల సంపత్తి వైభవము లచే నిండిన రాజ్యము ననుభవించును. యజ్ఞముల నొనర్చును. కావున ఉప కారులైన జనుల విడువ నొల్ల నని పలికెను. ఇట్లు హరిశ్చంద్రుడు ఇంద్రాది దేవతల సందేహనివృత్తి చేసెను. అందువలన నిస్వార్థియు ధర్మ పరాయణు డును సత్య వాక్పరిపాలకుడునైన యీ హరిశ్చంద్ర మహారాజు నగరములోని సర్వజనులతోడను విమానమున నాక లోకము చేరగలిగెను.

ఈ విధముగా మార్కండేయ పురాణమునందలి హరిశ్చంద్రుని కథ సత్య సంధుడైన హరిశ్చంద్రుని వృత్తాంతమును తెలుపుచు ఆ చంద్రార్కముగ అతని కీర్తి నిలుచునట్లు చేసినది.

ఆడిబక యుద్ధము:-

ఈ మార్కండేయ పురాణ కథ యందు పేర్కొనదగినది ఆడిబక యుద్ధమొకటి[22].

హరిశ్చంద్రుని స్వర్గగమన వృత్తాంతము తరువాత నిది పేర్కొనబడినది. ఈ కథ కంత ప్రాధాన్యమొసగక పోయినను వసిష్ఠ విశ్వామిత్రుల చరిత్రమును తెలుపుచున్నది. హరిశ్చంద్రుడు నగరవాసులతో గూడి స్వర్గమున కేగిన పిమ్మట వాని పురోహితుడైన వశిష్ఠుడు ద్వాదశ వత్సరంబులు జలమున

21 మార్కండేయము. 22. మార్కండేయము - నవమాధ్యాయము.

తపస్సాచరించి తిరిగి వచ్చెను. పరమ ధార్మికుడైన హరిశ్చంద్రునకు విశ్వామిత్రుడొనరించిన యుపకార మెరిగి మిక్కిలి విచారించెను. విశ్వామిత్రుని దెస పట్టరాని కోపము వచ్చెను. అప్పుడతనిని సమీపించి:-

"మమ పుత్రశతం తేన విశ్వామిత్రేణ ఘాతితమ్ !
తత్రాపి నాభవత్క్రోధ స్తాదృశో యాదృశోఽద్యమే ॥"[28]

అని పలికెను. వసిష్ఠునకు తన సంతానము పెడ కడతేరెను సత్య సంధుడును ధర్మపరాయణుడును నైన హరిశ్చంద్రుని యెడ నభిమానము పొండు. ఉత్తముల కెప్పుడును స్వార్థముండదు. లోక కల్యాణమే వారి యభిమతము. వసిష్ఠుడు హరిశ్చంద్రుని గుణగణములను కీర్తించెను. పట్టరాని కోపముతో విశ్వామిత్రుని బకమై పొమ్మని శపించెను. అపుడు విశ్వామిత్రుడు ఆడేలు గమ్మని వసిష్ఠునకు ప్రతిశాపమిచ్చెను. అంతట వసిష్ఠ విశ్వామిత్రులు మూడు వేల రెండువందలయారు యోజనముల పొడవగు బకమును రెండువేల యోజనముల పొడవైన ఆడేలునై తమతమ పూర్వవైరము వలన భీకరముగ పోరాడుచుండిరి జగములు వణకిపోయెను; ధరణీ ధరములు గూలసాగెను ప్రాణులెల్లను క్షయము నొందినవి. అంతట బ్రహ్మ, దేవతా కోటితో నేతెంచి వారి తగవు తీర్చెను తపో విఘ్నమూలమైన రోషము విడువుడని బ్రహ్మాదులు వారికి తెలిపి అంతర్థానమైరి.

ఈ ఆడి బక యుద్ధకథనమే కావ్య హరిశ్చంద్రమున నింద్ర సభలో జరిగిన వసిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదనలకు మూలమైనదని ఊహింప వచ్చును. ఆదియునుగాక వైదిక కథ యందు హరిశ్చంద్రుని యాగానంతరము చెప్పబడిన శునశ్శేపుని వృత్తాంతము వలెనే ఇచ్చట ఈ గాథయు తెలుపబడినది. ఈ గాథ వసిష్ఠునికి హరిశ్చంద్రుని యెడ గల ప్రేమాతిశయమును తెలుపుటయే గాక హరిశ్చంద్రుని పాత్రకు ప్రాధాన్యమొసగుచున్నది.

వేదపురాణ హరిశ్చంద్రుని కథలు

పై విధముగా మార్కండేయ పురాణమున సత్య హరిశ్చంద్రుని కథ వర్ణితమైనది. ఐతరేయ బ్రాహ్మణకథయందు రోహిత జననము మాత్రమే చెప్ప

28. మార్కం-నవి. అ. 6 శ్లో ॥

బడెను. మార్కండేయమున రోహిత జననానంతర కథ తెలుపబడినది. అందుచే వైదిక కథను పూర్వ హరిశ్చంద్ర కథగను దీని యుత్తరహరిశ్చంద్ర కథగను పేర్కొనవచ్చును. వైదిక కథకును దీనికి వస్తునాయక రసములలో నెట్టి సంబంధమును కానరాదు. రెండు కథలును ఉత్తర దక్షిణ ధ్రువములు వలె నున్నవి.

వైదిక కథయందు హరిశ్చంద్రుని పాత్రకెట్టి ప్రాధాన్యమును కానరాదు. గుణశీలములచే నాతడు స్వార్థపరుడుగను వంచకుడుగను చిత్రింపబడెను. హరిశ్చంద్రుడు తాను వరుణునకు చేసిన వాగ్దానము నిలబెట్టుకొనలేక రోగ గ్రస్తుడై చివరకు శునశ్శేపుని తెచ్చి యాగముచేసి యాగఫలము తాను పొంది తనయుడగు రోహితుని కాపాడుట ఐతరేయ బ్రాహ్మణములోని కథయొక్క ప్రధానోద్దేశ్యమై యున్నది. కాని కథ యంతటిలో నాయక శునశ్శేపుడు దేవరాతుడుగా పరిగణింపబడుటయు విశ్వామిత్రునిచే పెద్ద కుమారునిగా పరిగణింపబడుటయు నింపలను వ్యతిరేకించిన పుత్రులను విశ్వామిత్రుడు శపించుటయు మొదలగు విషయములు గల కథయంతయు తెలుపబడినది. కథ హరిశ్చంద్రుని తోడనే ప్రారంభమైనను శునశ్శేపునకు ప్రాధాన్యమిచ్చి ముగింపబడుటచే నిది శునశ్శేపోపాఖ్యానమన బడినది.

మార్కండేయము నందు హరిశ్చంద్రునకే ప్రాధాన్యమియ్యబడి మొదటి నుండి తుదివరకును కథ నడుప బడెను. దీనివలన వైదిక కథయందు కానరాని కథా పటుత్వ మిందు కానబడుచున్నది.

వైదిక కథలో పర్వత నారదులు హరిశ్చంద్రుని గృహమునకు విచ్చేసి ఆశ్రమ ధర్మములను సంతాన ప్రాప్తి వలన కలుగు ఫలితములను పేర్కొనిరి. మరియు కుమార్తె జన్మించుటచే తండ్రికి కలుగు కష్టములు వివరింపబడినవి. అన్నిటికంటె మానవుడు కోరదగినది పుత్ర సంతానమని పది గాథలలో మునులు ఉపదేశించిరి.

తరువాత అరణ్యమున తిరుగుచున్న రోహితుని జూచి యింద్రుడు లోక సంచారముల వలన కలుగు జ్ఞానము నాతనికి బోధించెను.

మార్కండేయ కథలో నిట్టి ఉపదేశములకు తావులేదు. హరిశ్చంద్రుని

కథయే అడుగడుగునను ఒక ఉపదేశముగా వర్ణించి చెప్పబడినది. వైదిక కథ యందు క్రతు విధానమంతయు వివరింపబడెను. నరమేధ వివరణము జరిగినది. విశ్వామిత్రుడు హోతగ జమదగ్ని ఆధ్వర్యుడుగ వసిష్ఠుడు బ్రహ్మగ, ఆయ స్యవు ఉద్గాతగా నేర్పరుపబడినదాధిగా బాలుని యాగపశువుగా బంధించుట మొదలుగాగల వృత్తాంత మంతయు వర్ణింపబడెను.

మార్కండేయ కథయందు ఇట్టి యజ్ఞయాగాది క్రతువుల విషయములేదు. అందు హరిశ్చంద్రుడు విష్ణువును ప్రార్థించినటుల పేర్కొనబడినది. మరియు విశ్వామిత్రుడు ధనమునే కోరినాడు. వైదిక కథ యందు ధనమునకు బదులుగా గోవులనిచ్చుటయు శునశ్శేపుడు వరుణేంద్ర సూర్య చంద్రాది దేవతలను ప్రార్థించుటయు వైదిక కథా ప్రాచీనతను తెలుపగలదు.

మార్కండేయ పురాణమందలి హరిశ్చంద్రుని కథయంతయు విశ్వామిత్రుని కోపమును హరిశ్చంద్రుని సత్య నియతిని ప్రధానముగా గలది. అందుచే వైదిక కథయందు కానరాని మాయమర్మము లిందు కానవచ్చుచున్నవి. ఇది కథకు అనుకూలముగా మలచబడుటచే వస్తుప్రాధాన్యము కలదై యున్నది. అటులనే హరిశ్చంద్రుని పాత్రతో పాటుగ అతని భార్యయగు శైబ్య పాత్ర కూడ మార్కండేయమున ప్రాధాన్యము వహించెను. ఐతరేయ బ్రాహ్మణమున హరిశ్చంద్రునకు నూర్గురు భార్యలని పేర్కొనబడెను. కాని అందే స్త్రీ పాత్రకును ప్రాధాన్యము లేదు. కాని మార్కండేయములో హరిశ్చంద్రునకు మహారాణిగా శైబ్యాదేవి తీర్చి దిద్దబడినది. భర్తకు సర్వ విధముల చేదోడుగను మహాపతివ్రతగను నామె యొప్పి యున్నది. కార్యేషు దాసీ కరణేషు మంత్రి యను నట్లుగ నామెతన భర్త శోకుని ఋణబాధ పడలేక విలపించుచుండగా నేత్రముల యందు కన్నీరు నింపి గద్గద స్వరముతో నిట్లుతని నాశ్వాసింపుటకు ప్రయత్నించె.[24]

తేజః చింతాం మహారాజ స్వసత్య మనుపాలయ।
కానవ ద్వర్జనీయో నరః సత్య బహిష్కృతః॥
నాతః పరతరం ధర్మం వద న్తీతి పురుష స్యతు॥
యాదృశం పురుష వ్యాఘ్ర స్వసత్య పరిపాలనమ్॥

24. మా॥ పు. అష్ట. మా. అ 16,17,18,19, 20 శ్లో॥

ఐహిక సుఖములుగోరు భార్య ఇట్టు పలుకజాలదు. కామ క్రోధ లోభాది అరిషడ్వర్గమును జయించినదియై, సకల ధర్మ శాస్త్రములను నెరింగిన మహా పతివ్రత యగుటచేతనే శైబ్య కాలకౌశికుడు తన్ను దండముచే బాదినను నోరు మెదపక భర్తనే యనుసరించినది. భర్తను ఋణ విముక్తుని చేయుటకై హాలాహలమువంటి బాధను సహించి దాసిగా నమ్ముడుపోయినది.

వృద్ధ బ్రాహ్మణుని వెంట వదలు భార్యా పుత్రులను చూచి హరిశ్చంద్రుడు సూర్య చంద్ర వాయువులకైనగాని పరపురుషుని కంటబడని నా భార్య దాసిగా వెడలుచున్నదని పరి పరి విధముల విలపించుట చూడగా నా స్త్రీ భర్త మనస్సు నెంతగ దోచుకున్నదో తెలియుచున్నది. చివరకు బాలుని శవముతో పాటు భర్తతో చితిపైకి ప్రాణములు త్యజించుటకు కూడ సిద్ధపడినది. ఈ విధముగ శైబ్యపాత్ర ఈ కథయందు ప్రాధాన్యము వహించి పరిపుష్టి నొందెను.

ఇందు ప్రతి నాయకుడు కౌశికుడు. అకారణముగా నితడు హరిశ్చంద్రుని యెడ కోపము పెంచుకొనెను. ఆ కోపములో హరిశ్చంద్రుడు కంటబడగనే నీ వెవ్వరికి దానము చేసెదవు? ఎవరిని రక్షించెదవు? ఎవరితో యుద్ధమొనరించెదవు? అని మూడు ప్రశ్నలడిగెను. ఆ మూడు ప్రశ్నలతోడనే రాజును మోసము చేయుటకు ప్రారంభించి కోపము నధికముగా పెంచుకొనుచు దక్షిణ కొరకు ధనము కోరి తనకు రాజ్యమునంతయు వదలిపెట్టుటయే గాక యనేక విధముల హింసించెను. చివరకు అతడు సత్యవ్రతుని కాటి కాపరిగా చేర్చి మాయా శ్మశానము వృద్ధ బ్రాహ్మణ లోహిత మరణములను కల్పించినాడు. అందుచే సర్వ దేవతలు విశ్వామిత్రునితో సహకరించిరని తెలియుచున్నది. రాజ దంపతులు ప్రాణములు త్యజించుటకు సిద్ధపడగా విశ్వామిత్రుడు వారిని సర్వవిధముల కాపాడెను.

బ్రహ్మాది దేవతా సన్నిధిని గాక స్వర్గ ప్రాప్తిని కూడ గలుగజేసెను. కాని హరిశ్చంద్రుని విశ్వామిత్రుడు ఏర్పుటకు పరీక్షించుటకు ప్రయత్నించెనన్న మాత్రము తెలదు. కేవలము హరిశ్చంద్రుడు తన కోపపు వలలో చిక్కించి త్రాడుపాముపలె ఋష్యుల కొట్టుచు నానా బాధలు పెట్టుటచే నతడు మానవుల వలననే గాక విశ్వ దేవతల వలన కూడ నింద పొందెను. ఈ కావ్యమునందు అతని కోపము పరాకాష్ఠనందు కొనినది. ఈ విశ్వామిత్రుని క్రోధము మాయయు గౌరనాదుల హరిశ్చంద్ర కావ్యములయందు తిర్చి చెప్పబడినవి.

హరిశ్చంద్రుని పాత్ర:-

ఈ యుపాఖ్యానము నందు నాయకుడు హరిశ్చంద్రుడు ప్రతి నాయకుడు విశ్వామిత్రుడు. హరిశ్చంద్రునకు వ్యతిరేక గుణములు కలవాడు విశ్వామిత్రుడు,

హరిశ్చంద్రుడు ధీరోదాత్తుడు, సూర్యవంశ చక్రవర్తియై అయోధ్యాధిపతిగా వాసిగాంచెను. ఇతడు ఆత్మస్తుతి లేక క్షమావంతుడై అతి గంభీరుడై మెలగెను.

సత్యవాక్పరిపాలకుడై మొదటినుండి తుదివరకు తన గుణశీలములను కాపాడు కొనెను. భార్యను కౌశికుడు మోదినను పల్లెత్తుమాట పలుకలేదు చివరకు రాజ్యమును దానము చేయునపుడు కూడ కించిత్తైనను చలింపని దృఢవ్రతుడు. ఆకలి బాధను ఋణ బాధను పడలేక పోయినను విశ్వామిత్రునితో నతడు చేలగా పలుకలేదు. భార్యా పుత్రుల కష్టములను చూచి విచారించెనే కాని తన స్థితికి కొంచెమైనను విచారింపలేదు. గంభీరుడే కాక హరిశ్చంద్రుడు దానశీలి కూడ. విశ్వామిత్రునకు రాజసూయ యాగ దక్షిణ ధనమొసగునపుడును చివరకు రాజ్య దానము చేయునపుడును కించిత్తైనను చలింపలేదు. సత్యవాక్పరిపాలకుడై ప్రాణములైనను త్యజించుటకు నిచ్చగించెను, ధర్మ పరాయణుడై ఆడు కూయిని వినినంతనే వేట విసర్జించి స్త్రీని రక్షించుటకు బయలుదేరెను. ఈ విధముగా ఇందు హరిశ్చంద్రుని పాత్ర పోషింపబడినది.

రసము:-

హరిశ్చంద్రుడు ధీరోదాత్తుడు, వీరశృంగారములలో నొకటి అంగిరసముగా గల కావ్యమునకు నాయకుడు. ఈ ఉపాఖ్యానము నందు వీరము అంగిరసముగా అస్వాద్యమాన మగును. 'వీరరసము ధర్మ రక్షకత్వమూలమున లోక కల్యాణ హేతువగును. వీరులలో స్వార్థ త్యాగము ధర్మ పరతంత్రతయు ముఖ్యములు. వీరులగు శ్రీరామ యుధిష్ఠిరాదుల స్వార్థ త్యాగ ధర్మ నిష్ఠతను వివరింప పనిలేదు గదా! అని కావ్యాలంకార సంగ్రహము తెలుపుచున్నది.

వీరమునకు ఉత్సాహము స్థాయి భావము. లోకోత్తర కావ్యముల సాధింప జేయ దృఢమైన ప్రయత్నమే ఉత్సాహమగును. దాన ధర్మ దయాయుద్ధాదుల యందు చూపు ఉత్సాహమే వీర రసమునకు స్థాయి యగును.

ఈ యుపాఖ్యానమునందు ధర్మవీర మంగిరసమైనది. అది సత్యముచే పోషింపబడినది. హరిశ్చంద్రుడు ఆర్తనాదము వినిన తోడనే వేటమాని ఆర్తుని రక్షించుటకు ప్రయత్నించుట ధర్మవీరముగను, రాజ్యదానము దానవీరముగను శోభిల్లుచున్నది. ఈ యుత్సాహమునకు ఆలంబనము హరిశ్చంద్రుడు. చివర కతడు మరణమునైనను కోరెను గాని సత్యమును విడలేదు. అందుకే యాతనికి స్వర్గప్రాప్తి కలిగినది. ఆ మహనీయుని అండనుండిన జనులకు కూడ స్వర్గము లభించినది. అంతియేగాక యెంతటి ఘోర తపస్సు చేసినను సాక్షాత్కారము గాని బ్రహ్మాది దేవతల దర్శనము నొంది యతడు శాశ్వత కీర్తిని పొందెను. ధర్మవీరమునకు తోడుగ నిండు కరుణము నిలిచినది. వీరమునకును, కరుణమునకు నెట్టి సంబంధము లేకపోయినను నిచట యీ రెండును పుష్టినొందినవి. తన పాలితులు శోకమున మునిగిపోవు సమయములో కూడ హరిశ్చంద్రుని హృదయము చలింపక ధర్మమును వైపునకే మొగ్గెను. అటువంటి కఠిన పరీక్షకైనను నిలబడు శక్తి పొందెను. విశ్వామిత్రులనే కరిగింపజేసిన యాకరుణము మానవమాత్రులనే కరిగింప జేయుట యేమంత గొప్పదనము!

ఈ కరుణమే సత్యహరిశ్చంద్రుని కథలో పాఠకులకు తరగని ముద్ర వేసినది. అది విశ్వామిత్రుని మాయవలన నేర్పడి యుండెను. కాని మాయలు పెరిగిన కొలదియు హరిశ్చంద్రుని కష్టదశ పెరిగినది. అది పాఠకుల మనసములను కరగింపజేసి హరిశ్చంద్రుని యెడలను, లోహితుని యెడలను శైబ్య యెడలను ఎనలేని సానుభూతి కలుగ జేయును.

తుదకు విశ్వామిత్రుని ప్రవర్తనములో [illegible] తాండవించినది. కాని అంతటి రౌద్రమును [illegible]లేదు. ఈ కథ యందు కోపము తెచ్చిపెట్టుకొన్నదిగా గాక, సహజముగా నున్నట్లుగనే గోచరించును. హరిశ్చంద్రుని తండ్రియగు త్రిశంకుని కాపాడిన విశ్వామిత్రుడే యిప్పుడు పుత్రుడగు హరిశ్చంద్రుని వేధించుట విచిత్రము. విశ్వామిత్ర వసిష్ఠుల వైరము పురాతనమైనది. త్రిశంకుని యింటినుండి వెడల గొట్టిన వసిష్ఠుడు యిప్పుడు హరిశ్చంద్రుని సర్వవిధముల కాపాడుటకు ప్రయత్నించెను. దాని ఫలితమే అది ఒక యుద్ధము.

వేటమాని వచ్చిన హరిశ్చంద్రుని పలుకులు తపస్సులో నున్న విశ్వామిత్రు చెవులకు వాడిములుకులై సోకి ఛీ! మూర్ఖా! అగుమని పలుకుట తోడనే యితని రౌద్రము స్ఫుటమైనది. అకారణముగా క్రౌర్యము పొందునపుడును ఋణము తీర్చుమని హరిశ్చంద్రుని వేధించు నపుడును రౌద్రమున్నది. ఇది కరుణముతో సాగినది. ఇందు అంతము వరకు విశ్వామిత్రుని కోపము చల్లారలేదు. దీనికి తోడు యముడు చండాల వేషమున విశ్వామిత్రునితో సహకరించెను. ఇట్లు కొంత వరకు రౌద్రము పోషింపబడినది.

అద్భుతరసము:-ఈ యుపాఖ్యానము నందు చితిలో పడి మరణించుటకు సిద్ధపడిన హరిశ్చంద్రునకు బ్రహ్మాదిదేవతలు కన్పించుట అద్భుతము అటులనే మృతుడైన బాలకుని అమృత వర్షముచే బ్రతికించు ఘట్టమున కిందు కూడ అద్భుత అనుభూత మగును.

మొత్తము మీద నీ యుపాఖ్యానము నందు రస పోషణమును నాయక పోషణమును చక్కగా జరిగినదని చెప్పవచ్చును. ఇందు వేద కథలో కానరాని కావ్య సృష్టి కలదు. కాని ధీరుడును వీరుడునునైన హరిశ్చంద్రుడు అడుగడుగునకు మూర్ఛపోవుట కొంతవరకు ధీర నాయక లక్షణమునకు లోపము జనను ఇది పురాణము నందలి ఉపాఖ్యానముగాని కావ్యము నందలిది కాదను విషయము మరవరాదు. ఈ నాయక లక్షణ లోపములు కావ్య హరిశ్చంద్రుని కథలో సవరింపబడెను. ఇటులనే విశ్వామిత్రుడు అకారణముగా కోపము తెచ్చి పెట్టుకొనినను చివరకు హరిశ్చంద్రుని పరీక్షించుటకు తెచ్చిపెట్టుకొని నటుల కథ యంతమైనది. అప్పుడు విశ్వామిత్రుడు విశ్వాఖ్యదేవతలను శపించుటకు గల కారణము తెలియము కాలేదు అందుచేతనే దేవీభాగవతము ద్రౌపదేయుల గాథను వదలినను విశ్వామిత్రుని కోప కారణమును చెప్పుటకు ప్రయత్నించినది. దానినే గౌరనాది కవులు చేపట్టిరి. ఈ విధముగ మార్కండేయము నందు వర్ణింపబడిన సత్య హరిశ్చంద్రుని కథ సవరింపబడుటచే నది స్వతంత్ర కావ్యమగుటకు హేతువయ్యెను. ఇందు ముఖ్యముగా పేర్కొనదగినది మూల కథను పెంచుటకు జరిగిన ప్రయత్నము కాని మూలకథ విడువబడలేదు. అందలి రసములకును నాయకునకును మెరుగులు దిద్దబడినది. అందలి వర్ణనలే గౌరనాదుల కల్పనలకు ఆలంబనమైన వనుటలో ఇంచుకైనను సందేహము లేదు.

దీనిని [illegible] దా [illegible] గారితో [illegible] మార్కండేయపురాణమనుసరించిన [illegible] పురాణము [illegible] [illegible] [illegible] వ్యయత్నించి [illegible] కల్పన [illegible] గలిగియున్నది.

కథ [illegible]ముగా విస్తృత [illegible] [illegible] ధర్మ [illegible] రూపమైన పురాణ కథా తాత్పర్యము [illegible] [illegible] [illegible] తెల్లము మార్కండేయము [illegible] [illegible].

[illegible] — [illegible] [illegible] [illegible] వహించి యున్నది [illegible] [illegible] [illegible] [illegible] పెట్టినట్లు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని [illegible] [illegible] [illegible] [illegible] శపించెను. [illegible] [illegible] [illegible] [illegible] ములలో [illegible] [illegible]ముగ [illegible] [illegible] [illegible] [illegible] చూచి యిట్లు [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] హరిశ్చంద్రుని [illegible], [illegible] [illegible] [illegible] [illegible] కలిగి నది. విశ్వామిత్రుడు [illegible] [illegible] [illegible] [illegible] జేసెను.

రాజ్యమిట్లు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దగుటచే [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] తప్పించి [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

అంతియే గాక సత్య [illegible] హరిశ్చంద్రుడు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాదని [illegible] సకల దేవతల [illegible] [illegible] గాని [illegible] [illegible] [illegible]లతో [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] విశ్వామిత్రుని చేతను కీర్తింపబడెను.

వేటమాని వచ్చిన హరిశ్చంద్రుని పలుకులు తపస్సులో నున్న విశ్వామిత్రు చెవులకు వాడిములుకులై సోకి ఛీ! మూర్ఖా ! ఆగుమని పలుకుట తోడనే యితని రౌద్రము స్ఫుటమైనది. అకారణముగా శౌల్యాను పొందునపుడును ఋణము తీర్చుమని హరిశ్చంద్రుని వేధించు నపుడును రౌద్రమున్నది. ఇది కరుణముతో సాగినది. ఇందు అంతము వరకు విశ్వామిత్రుని కోపము చల్లార లేదు. దీనికి తోడు యముడు చండాల వేషమున విశ్వామిత్రునితో సహకరించెను. ఇట్లు కొంత వరకు రౌద్రము పోషింపబడినది.

అద్భుతరసము:-ఈ యుపాఖ్యానము నందు చితిలో పడి మరణించుటకు సిద్ధపడిన హరిశ్చంద్రునకు బ్రహ్మాదిదేవతలు కన్పించుట అద్భుతము అటులనే మృతుడైన బాలకుని అమృత వర్షముచే బ్రతికించు ఘట్టమున కిందు కూడ అద్భుత అనూభూత మగును.

మొత్తము మీద నీ యుపాఖ్యానము నందు రస పోషణమును నాయక పోషణమును చక్కగా జరిగినదని చెప్పవచ్చును. ఇందు వేద కథలో కాన రాని కావ్య సృష్టి కలదు. కాని ధీరుడును వీరుడునైన హరిశ్చంద్రుడు అడుగడుగునకు మూర్ఛపోవుట కొంతవరకు ధీర నాయక లక్షణమునకు లోపము ఐనను ఇది పురాణము నందలి ఉపాఖ్యానముగాని కావ్యము నందలిది కాదను విషయము మరవరాదు. ఈ నాయక లక్షణ లోపములు కావ్య హరిశ్చంద్రుని కథలో సవరింపబడెను. ఇటులనే విశ్వామిత్రుడు అకారణముగా కోపము తెచ్చి పెట్టుకొనినను చివరకు హరిశ్చంద్రుని పరీక్షించుటకు తెచ్చిపెట్టుకొని నటుల కథ యంతమైనది. అప్పుడు విశ్వామిత్రుడు విశ్వాఖ్యదేవతలను శపించుటకు గల కారణము బలీయము కాలేదు అందుచేతనే దేవీభాగవతము ద్రౌపదేయుల గాథను వదలినను విశ్వామిత్రుని కోప కారణమును చెప్పుటకు ప్రయత్నించినది. దానినే గౌరనాది కవులు చేపట్టిరి. ఈ విధముగ మార్కండేయము నందు వర్ణింపబడిన సత్య హరిశ్చంద్రుని కథ సవరింపబడుటచే నది స్వతంత్ర కావ్యమగుటకు హేతువయ్యెను. ఇందు ముఖ్యముగా పేర్కొనదగినది మూల కథను పెంచుటకు జరిగిన ప్రయత్నము కాని మూలకథ విడువబడలేదు. అందలి రసములకును నాయకునకును మెరుగులు దిద్దబడినది. అందలి వర్ణనలే గౌరనాదుల కల్పనలకు ఆలంబనమైన వనుటలో ఇంచుకైనను సందేహము లేదు.

దీనిని గూర్చి డా॥ శ్రీ. పి. సుబ్రహ్మణ్యశాస్త్రి గారిట్లు వ్రాసిరి: మార్కండేయమును అనుసరించిన తరువాత పురాణము [illegible] సర్వాంగ [illegible] మును పునర్యత్నించి విపులత్వ కల్పన [illegible] గలిగించినది.

కథ క్రమముగా విస్తృతమై పెరిగినను దొలుత గల సత్యవ్రత ప్రధాన రూపమైన పురాణ కథా తాత్పర్యము పరిపుష్టమగుచు [illegible] సందర్భములు [illegible] మార్కండేయము మూల కథ [illegible] నుగుచున్నది.

[illegible]:— [illegible] ఉపాఖ్యానములయందు [illegible] ప్రాధాన్యము వహించి యున్నది. [illegible] హరిశ్చంద్రుని [illegible] పెట్టినట్లు [illegible] విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని [illegible] విశ్వామిత్రుడు [illegible] ములలో [illegible] బ్రాహ్మణుని సూచి యిట్లు [illegible] హరిశ్చంద్రుని రాజ్యము [illegible] విశ్వామిత్రుడు రాజునకు [illegible] స్వర్గప్రాప్తి కలుగ జేసెను.

రాజ్యపాలన [illegible] హరిశ్చంద్రుని [illegible] స్వర్గప్రాప్తి [illegible]. కావున విశ్వామిత్రుడు దానిని తప్పించి [illegible] స్వర్గప్రాప్తి కలుగ జేసినాడు.

అంతియేగాక సత్య [illegible] హరిశ్చంద్రుడు [illegible] బ్రహ్మాది సకల దేవతల దర్శనమును పొందుటయే గాక [illegible] స్వర్గ [illegible] లతో కూడ [illegible]. ఈ సత్య [illegible] చేతను విశ్వామిత్రుని చేతను కీర్తింపబడినది.

---

25. ప్రథమాంధ్రమహాపురాణము - సిద్ధాంత వ్యాసము. ([illegible] ప్రతి) సుబ్రహ్మణ్యము - పుట [illegible].

వేటమాని వచ్చిన హరిశ్చంద్రుని పలుకులు తపస్సులో నున్న విశ్వామిత్రు చెవులకు వాడిములుకులై సోకి ఛీ! మూర్ఖా! ఆగుమని పలుకుట తోడనే యతని రౌద్రము స్ఫుటమైనది. అకారణముగా శౌర్యము చూపునపుడును ఋణము తీర్చుమని హరిశ్చంద్రుని వేధించు నపుడును రౌద్రమున్నది. ఇది కరుణముతో సాగినది. ఇందు అంతము వరకు విశ్వామిత్రుని కోపము చల్లారలేదు. దీనికి తోడు యముడు చండాల వేషమున విశ్వామిత్రునితో సహకరించెను. ఇట్లు కొంత వరకు రౌద్రము పోషింపబడినది.

అద్భుతరసము:- ఈ యుపాఖ్యానము నందు చితిలో పడి మరణించుటకు సిద్ధపడిన హరిశ్చంద్రునకు బ్రహ్మాదిదేవతలు కన్పించుట అద్భుతము అటులనే మృతుడైన బాలకుని అమృత వర్షముచే బ్రతికించుట మున్నగునవి కూడ అద్భుత అనుభూత మగును.

మొత్తము మీద నీ యుపాఖ్యానము నందు రస పోషణమును నాయక పోషణమును చక్కగా జరిగినదని చెప్పవచ్చును. ఇందు వేద కథలో కానరాని కావ్య సృష్టి కలదు. కాని ధీరుడును వీరుడునైన హరిశ్చంద్రుడు అడుగడుగునకు మూర్ఛపోవుట కొంతవరకు ధీర నాయక లక్షణమునకు లోపమైనను ఇది పురాణము నందలి ఉపాఖ్యానముగాని కావ్యము నందలిది కాదను విషయము మరపరాదు. ఈ నాయక లక్షణ లోపములు కావ్య హరిశ్చంద్రుని కథలో సవరింపబడెను. ఇటులనే విశ్వామిత్రుడు అకారణముగా కోపము తెచ్చిపెట్టుకొనినను చివరకు హరిశ్చంద్రుని పరీక్షించుటకు తెచ్చిపెట్టుకొని నటుల కథ యంతమైనది. అప్పుడు విశ్వామిత్రుడు విశ్వేదేవతలను శపించుటకు గల కారణము బలీయము కాలేదు అందుచేతనే దేవీభాగవతము ద్రౌపదేయుల గాథను వదలినను విశ్వామిత్రుని కోప కారణమును చెప్పుటకు ప్రయత్నించినది. దానినే గౌరనాది కవులు చేపట్టిరి. ఈ విధముగ మార్కండేయము నందు వర్ణింపబడిన సత్య హరిశ్చంద్రుని కథ సవరింపబడుటచే నది స్వతంత్ర కావ్యమగుటకు హేతువయ్యెను. ఇందు ముఖ్యముగా పేర్కొనదగినది మూల కథను పెంచుటకు జరిగిన ప్రయత్నము కాని మూలకథ విడువబడలేదు. అందలి రసములకును నాయకునకును మెరుగులు దిద్దబడినది. అందలి వర్ణనలే గౌరనాదుల కల్పనలకు ఆలంబనమైన వనుటలో ఇంచుకైనను సందేహము లేదు.

దీనిని గూర్చి డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం గారిట్లు [illegible] మార్కండేయమునుసరించిన అనువాద పురాణము [illegible] సరిగా [illegible] మూలార్థ్యమునకు విరోధ్ధ కల్పన [illegible] గలిగియున్నది.

కథ ప్రధానముగా విస్తృతికి [illegible] సత్యవ్రత [illegible] రూపమైన పురాణ కథా తాత్పర్యము పరిపుష్టముగా [illegible] తెల్లని మార్కండేయము మూల [illegible] మగుచున్నది.

[illegible] — [illegible] ప్రాధాన్యము వహించి యున్నది [illegible] సత్యవ్రతము [illegible] పైని హరిశ్చంద్రుని [illegible] పెట్టినట్లు [illegible] విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని [illegible] శపించెను. విశ్వామిత్రుడు [illegible] ములలో [illegible] దానమముగ [illegible] చూచి యిట్లు [illegible] హరిశ్చంద్రుని రా [illegible] కలిగి నది. విశ్వామిత్రుడు రాజును [illegible] చేసెను

రాజ్యమంతా [illegible] నడిపించి, [illegible] హరిశ్చంద్రుడు [illegible] నాలు దగుటచే [illegible] ప్రతిష్ఠ [illegible] విశ్వామిత్రుడు [illegible] తప్పించి [illegible] ప్రతిష్ఠ [illegible]

[illegible] సత్య [illegible] హరిశ్చంద్రుడు [illegible] సకల దేవతల [illegible] సత్య [illegible] మిత్రుని చేతను కీర్తింపబడెను.

25. ప్రతి: ఆంధ్రమహాపురాణము - సిద్ధాంత వ్యాసము. (ఆం. ప్ర. వి) సుబ్రహ్మణ్యము - పుట 660.

"సత్యే నార్కః ప్రతపతి సత్యే తిష్టతి మేదినీ
సత్యం చోక్తం పరోధర్మః స్వర్గః సత్యే ప్రతిష్ఠతి॥ 41॥
అశ్వమేధ సహస్రంచ సత్యంచ తులయధృతమ్।
అశ్వమేధ సహస్రాధి సత్యమేవ విశిష్యతే॥42॥

ఇందు సత్యమే సర్వ ప్రకృతికి నిలయమని తెలుపబడినది. అంతియే గాక విధిగాక విధి ప్రేరణచే వినాయక విఘ్నముకూడ ఇందు చెప్పబడుచున్నది. అటులనే ఫలశ్రుతి కూడ పురాణ లక్షణమై కావ్యముల పలుసినపిగి చెప్పు చున్నది. ఈ హరిశ్చంద్రోపాఖ్యానంతమున కూడ ఫలశ్రుతి కలదు.

ఫలశ్రుతి:- హరిశ్చంద్రుని స్వర్గ ప్రయాణానంతరమున ఒక ఫలశ్రుతియు అదికాక యుద్ధానంతరమున మరియొక ఫలశ్రుతియు కలవు. ఉపాఖ్యానమునకు ప్రాధాన్యమొసగుటకై యట్లు ఫలశ్రుతి పేర్కొనబడును. ఇది పురాణ ధర్మము.

హరిశ్చంద్రుని స్వర్గ ప్రయాణానంతరము కథ ముగిసినది. అతని స్వర్గ ప్రయాణమును అతని భోగములను చూచి శుక్రాచార్యుడు కూడ సంత సించి యీ కథను పఠించిన సర్వ శుభములు కలుగునని కీర్తించెను.

ఈ విధముగ హరిశ్చంద్రుని కథ పఠించినను వినినను కూడ ఫలము కలదని యీ యుపాఖ్యానము చెప్పును. ఇదియే మన తెలుగు కవులకు ఆధార మైనది. అంతటి ధీరుడును సత్యవాక్పరిపాలకుడును నైన హరిశ్చంద్రుని పుణ్య జీవితమును తలచుట పుణ్యమేగదా!

ఇంతటి ప్రాధాన్యముగల యీ కథ తరువాతివారి నాకర్షించుటలో ఆశ్చ ర్యము లేదు. ఈ కథ కావ్యరూపములో శాశ్వత కీర్తిని పొందినది.

శ్రీమద్దేవీ భాగవతాంతర్గత హరిశ్చంద్రోపాఖ్యానము

వేద హరిశ్చంద్రుని కథకును, పురాణ హరిశ్చంద్రుని కథకును (సత్య హరిశ్చంద్రుని కథ) సంబంధమును చేకూర్చి చెప్పిన సంపుటము దేవీ భాగ వతము నందే కానవచ్చుచున్నది. వైదిక హరిశ్చంద్రుని కథలో హరిశ్చంద్రుడు

సంతానము లేని వరుణుని ప్రార్థించి రోహితుని కనిన పిమ్మట చేసిన వాగ్దానము ననుసరించి, కొడుకును యాగపశువుగ చేసి వరుణునకు యాగము చేయలేక పోవును వరుణుడు విసుగుచెంది అసత్యవాదియైన హరిశ్చంద్రుని జలోదర వ్యాధి పీడితుడగునని శపించి వెడలి పోవును. అరణ్యమునకు పారిపోయిన రోహితునకు బదులుగ హరిశ్చంద్రుడు శునశ్శేపుడను బ్రాహ్మణ బాలుని యాగ పశువుగ చేసి యాగమునరించి ఫలితము నందును. ఇది ఐతరేయ బ్రాహ్మణమునందలి హరిశ్చంద్రుని వృత్తాంతము. తరువాత దీనికి సంబంధము కల్పించి మార్కండేయ పురాణమున వర్ణింపబడినది. సూర్యవంశ చక్రవర్తియైన త్రిశంకుని కుమారునిగా హరిశ్చంద్రుడు రెండు కథల యందును కీర్తింపబడి నాడు. కాని మొదటి కథలో అసత్యవాది, కథలో సత్య సంధతకు సత్య సంపదలు కోల్పోయెను. దారాపుత్రులనమ్మి తాను చండాలునకమ్ముడు పోయి చివరకు ప్రాణ త్యాగమునకైనను సిద్ధపడిన దృఢ నిశ్చయము గల కథల రెండింటికి సంబంధము. దేవీభాగవతము వర్ణించినది. మార్కండేయ పురాణము నందలి కథ హరిశ్చంద్రుని విషయమున కొన్ని మార్పులు దేవీ భాగవతమున కానవచ్చుచున్నవి. మార్కండేయ పురాణమునకు దేవీ భాగవత మర్వాచీనమని చెప్పవచ్చును. అష్టాదశ పురాణములలో ప్రాచీనమైనది మార్కండేయము. దేవీ భాగవతము మత ప్రాధాన్యము గలది, దేవీ మహత్త్వమును కేవలము విపులీకరించుటకు ఈ పురాణము వెలసినది. అట్టి దేవీ మహత్త్వము తెలుపుటకే హరిశ్చంద్రోపాఖ్యానము కూడ వర్ణింపబడినది. ఇందు హరిశ్చంద్రుని రెండు కథలను జోడించుటకు సమన్వయము చేయుటకు కూడ అవకాశము కలదు. కాని ఐతరేయ బ్రాహ్మణ కథయందే గాక అనేక పురాణముల యందును సూర్యవంశ చక్రవర్తి త్రిశంకు కుమారుడు అయోధ్యాధిపతి, హరిశ్చంద్రుడని చెప్పబడినాడు. మార్కండేయ పురాణము కూడ ఆ విషయమును తెలుపుటచే వేదమునందు, పురాణములయందు చెప్పబడిన హరిశ్చంద్రుడొక్కడే యన్న అభిప్రాయము కలుగుచున్నది. ఇట్టి దేవీ భాగవతమునందు రెండు కథల సమన్వయమునకు దోహదమైనదని చెప్పవచ్చును. ముందు కథ రోహిత జననమును. రెండవ కథ తరువాతి కథను తెలుపుచున్నది. ఈ కథలను పునస్సంధించుకొనియే మొదటి కథ తరువాత రెండవ కథ కలిగినట్లు తెలియుచున్నది. కాని మొదటి కథలోని నాయకునకును రెండవ కథలోని నాయకు

నకును శీలమున నెట్టి పోలికయు కానరాక పూర్తిగ వ్యతిరేక భావములు చెప్ప బడుటచేత ఒకే వ్యక్తియందిట్టి పరిణామము అసంభవమనితలచుట కవకాశము కలదు. కాని నరమేధము తరువాత హరిశ్చంద్రుడు వరుణ నారదేంద్రోపదేశము లచే మహా జ్ఞాని యయ్యెనని భాగవతాది గ్రంథములు చాటుచున్నవి. భారతాది గ్రంథములు కూడ నీతడు రాజసూయాదికములగు పలు యాగములనొనరించి కీర్తిమంతు డయ్యెనని పేర్కొన్నవి. అందుచే హరిశ్చంద్రుడు నరమేధానంత రము మహా జ్ఞానియై; సత్యధర్మ నిష్ఠాగరిష్ఠు డయ్యెనని చెప్పవచ్చును. వాల్మీకి యంతటి మహర్షి చరిత్రము కూడ నిందులకు నిదర్శనము.

అటులనే మొదటి కథ యందును, రెండవ కథ యందును రోహితుడు ఎప్పటికిని బాలుడు కాజాలడు. మొదటి కథనే పరికించినచో నాతడు సంపూర్ణ జ్ఞానోదయమును పొంది అరణ్యమునుండి తిరిగి వచ్చినటుల తెలియును. రెండవ కథలో కూడా రోహితుడు బాలుడుగనే వర్ణింపబడినాడు. కాని అతని వయసు పేర్కొనబడలేదు. అందుచే రెండు కథల సమన్వయమునకు ఇది ఆటంకము కాజాలదు. దేవీభాగవతమునందు హరిశ్చంద్రుడి వృత్తాంతమునకు పూర్వము సూర్యవంశ చక్రవర్తుల వంశ వర్ణనయు త్రిశంకుని వృత్తాంతమును విపులముగా వర్ణింపబడినది. కాని హరిశ్చంద్రుని వృత్తాంతములో మార్కండేయ పురాణము నందు కానరాని కొన్ని నూతన కల్పనలు కానవచ్చు చున్నవి. ఈ నూతన కల్పనలు గౌరనాదుల కావ్యములకు నాధారమైనవి కాని కొన్ని కల్పనలు వ్యర్థ ముగ చేయ బడినటుల తోచును.

ఇంద్రసభలో జరిగిన వశిష్ట విశ్వామిత్రుల వాదోపవాదములును నరమేధ యాగము తరువాత హరిశ్చంద్రుడు రాజసూయ యాగమొనరించి వసిష్ఠుని ఘనముగా సత్కరించుటయు పిదప నాతడింద్ర లోక మేగుటయు అచ్చటకు విశ్వామిత్రుడు కూడ వచ్చుటయు వసిష్ఠుడు నూతనోత్సాహముతో నుండుటకు గల కారణము నింద్రుడడుగుటయు నంతట వశిష్ఠుడు హరిశ్చంద్రుని వైభవమును కీర్తించి తను నాతడు సత్కరించినవిషయమును తెలుపుటయేగాక విశ్వామిత్రున చెవులకు ములుకులై సోకునటుల నాతడు సత్యసంధుడు, ధర్మపరుడు, దాత, శౌర్యవంతుడు, వీరుడు, దృఢ వ్రతుడునని తెలుపుటయు నట్టి వ్యక్తి ముల్లో కముల యందును పుట్టడు, పుట్టబోడు, పుట్టలేదని వచించుటయు కూడ గలదు.

ఇది మార్కండేయమున కానరాదు. ఈ విషయము [illegible] బడుటయే గాక సర్వాంధ్రహరిశ్చంద్రోపాఖ్యానములకు [illegible] వెలసినది ముందు వైదిక హరిశ్చంద్రుని కథను [illegible] హరిశ్చంద్రుని శీల మెరిగిన విశ్వామిత్రుడు వసిష్ఠునితో హరిశ్చంద్రుని [illegible] సంఘతను గూర్చి వాదమునకు దిగుట మిక్కిలి స[illegible]గా [illegible].

2. హరిశ్చంద్రుడు వేటకు వెడలుటయు అక్కడ విశ్వామిత్రుని [illegible] టయు మార్కండేయమునందు కానవచ్చు చున్నను, విశ్వామిత్రుడు [illegible] రాజ్యమును గ్రహించుటలో కొంత భేదము కలదు.

o—o

దేవీ భాగవతము

మార్కండేయ పురాణము.

గౌరవాదుల కావ్యమునందు హరిశ్చంద్రుడు ప్రజలను హింసించు క్రూర మృగములను వేటాడుటకై భార్యాసమేతుడై అరణ్యమున కేగినట్లు కలదు. కాని మార్కండేయ పురాణము ననుసరించి హరిశ్చంద్రుడు నెపమేమియులేకయే బయలుదేరినట్లు కలదు. అచ్చట హరిశ్చంద్రుడొక స్త్రీ యార్తనాదము విని సమీపించి ఆమె దుఃఖమునకు కారణమడుగును. ఆమె తన పైట చెంగుతో కన్నీరొత్తుకొనుచు "మహారాజా! నా నిమిత్తమై విశ్వామిత్రుడు ఘోరతప మాచరించుచున్నాడు. ఆ వేడి నన్ను దహించివేయుచున్నది. నే నాతని సమీపింప నోల్లను. నా దుఃఖమును పోగొట్ట గలిగినచో నిలుపుము. లేనిచో వెడలుము" అనెను. ఆ ప్రాంతముననే తపస్సు చేయుచున్న విశ్వామిత్రుని సమీపించి 'మహాత్మా! మీ తపస్సు వేడిమికి లోకములు దహింపబడుచున్నవి. పర పీడనము పుణ్యమును పురుషార్థమును కాదు. మీరు కోరినధన మిచ్చెదను తపము మానుడు' అని పలికెను. అందులకు విశ్వామిత్రుడు తపస్సు మాని వెడలి పోవును.

ఈ భాగము మార్కండేయము ననుసరించి చెప్పబడినను మార్కండేయమునందలి యౌచిత్య మిచ్చట కానరాకపోవుటయే గాక కథ వ్యర్థముగా పెంచబడినది. తపస్సు భంగము చేయుటచే విశ్వామిత్రుడు కోపింపగా హరిశ్చంద్రు డాతనికి సర్వ రాజ్యమును దానము చేసినటుల మార్కండేయమున కలదు. కాని దేవీ భాగవతము నందు హరిశ్చంద్రుని స్త్రీ దుఃఖమును పోగొట్టుటకై విశ్వామిత్రుని తపస్సు భంగము చేయవలసి యుండుటచే ధనమును ఎరగా చూపి తపస్సు మానిపించినటుల చెప్పబడినది. ఇట్టి సంఘటనము మునీశ్వరునకు తగినదిగా కానరాదు. అంతియే గాక ఇంద్రసభలో అతి తీవ్రముగా శపథము చేసిన విశ్వామిత్రుడు తనను సమీపించిన హరిశ్చంద్రుని శిక్షింపకయే వదలి వేయుటకు తగిన కారణము కానరాదు.

మాయా సూకర సంఘటనము.

ఇది మార్కండేయమున కానరాని సంఘటనము. [illegible] శ్చంద్రుని సత్యసంధతను పరీక్షింపదలెనని [illegible] అధికమైన యొక రాక్షసుని సూకరముగా నొనరించి [illegible] పంపును. అది ఉద్యానవనమున ప్రవేశించి [illegible] నాశనము చేయుచుండెను. అచ్చటివారు భయంకరా[illegible] వలెనున్న ఆ పందిని చూచి బల్లెములు [illegible] పట్టుకొనుటకు ప్రయత్నింప అది వారిపైకి [illegible] పడుచు రాజును సమీపించి యాతనికి [illegible] మాటలకు కోపించిన హరిశ్చంద్రుడు దశ్వము [illegible] టకు బయలుదేరెను. ఈ సంఘటనము మార్[illegible] ఇది విశ్వామిత్రుడనేక క్రూరమృగములను [illegible] పైకి పంపినట్లు కల్పించుటకే కాక [illegible] ఆధారమైనదని చెప్పవచ్చును. కాని పిమ్మట [illegible] పటుత్వము కానరాదు. హరిశ్చంద్రుడు [illegible] బాణమేయగా నది అరచుచు పరుగిడెను. దానిని [illegible] దాహముకాగా నతడు సమీపంలోనున్న [illegible] విశ్రమింపజేసెను. కాని యడవిమీద పంది కానరాక [illegible] హరిశ్చంద్రునకు మార్గముకూడ కానరాక పోయెను. అట్టి [illegible] ముసలి బ్రాహ్మణవేషము ధరించి యచ్చట ప్రత్యక్షమయ్యెను. [illegible] వానికి నమస్కరించి ధన [illegible] ఆ మాటలకు కపటబ్రాహ్మణుడు లోలోన నవ్వుకొని [illegible] సంధ్యావందనాదులు నెరవేర్చుకొనివచ్చి ధ్యానము [illegible] చూపెదననెను. హరిశ్చంద్రుడట్లు స్నానము [illegible] బ్రాహ్మ[illegible] బాలికను బాలుని సృష్టించి వారికి [illegible] వివాహ[illegible] రించి వాని సాయముతో గృహమున కేతెంచెను. ఆ బ్రాహ్మ[illegible] గ్రహింపకయే వెడలిపోవును. ఇది కూడ మార్కండేయమున కానరాని సంఘటనము. ఇందు బ్రాహ్మణుడు బాలుని బాలికను సృష్టించుటయేగాని వారికి వివాహము

చేయించుటకు గాని తగిన కారణమును ప్రాధాన్యమును కానరాదు. ఇచ్చట కథ అసంబద్ధముగా నున్నదనియే చెప్పవచ్చును.

సర్వస్వ దానము:-

కొన్ని దినములకు విశ్వామిత్రుడు హరిశ్చంద్రుడు దగ్ని కార్యము చేయుచున్నప్పుడాతని గృహము ప్రవేశించి నీ విచ్చెదనన్న ధనము నిమ్మని కోరును. అందులకు హరిశ్చంద్రుడు నీ కోరిక చాల నల్పముగ నున్నది ధనము శాశ్వతము కాదు. కీర్తియే శాశ్వతము ఐనను నీకు కావలసినది కోరుకొనుమని పలికెను. దానికాఋషి నీ సకల సామ్రాజ్యమును ధారపోయుమనెను. హరిశ్చంద్రుడట్లు చేయగ దక్షిణలేని దానము దానము కాదు. దక్షిణ యిమ్మని కోరెను అందులకు సిద్ధపడిన హరిశ్చంద్రుడేది కావలయునో కోరుకొను మనెను. హేమమును భారద్వయాము నిమ్మని విశ్వామిత్రుడు కోరగ రాజు అంగీకరించి వెడలిపోవును, తదుపరి వేటకు వెళ్ళిన పరిజనము తిరిగివచ్చి తన్ను పొగడు చుండ రాజు వారి మాటలను లక్ష్య పెట్టక అంతఃపురము ప్రవేశించి దాన విష యము, స్మరించుచు తన తెలివితక్కువకు విచారించుచుండెను. భార్య వచ్చి కారణ మడిగినను చెప్పక ఆ రాత్రి తగిన నిద్రకూడ లేక తదేక ధ్యానములో నుండిపోవును. దానవిషయము మార్కండేయమునుండి గ్రహించి దేవీ భాగవత కర్త వృద్ధ బ్రాహ్మణ వేషమును సృష్టించి కథాగమనమును కుంటు పరచినాడు. అంతియేగాక దానము చేయునపుడు సత్య సంధుడుగా ధీరుడుగ నిస్వార్థపరు డుగ ధర్మ పరాయుడుగ నిరూపింపబడిన హరిశ్చంద్రుడు దానము చేసిన పిదప భీరువువలెను స్వార్థపరుని వలెను రాత్రి నిద్రకూడ లేక విచారించుచున్నట్లు చిత్రింపబడుట అతని పాత్ర పోషణకే లోపము నాపాదించు చున్నది.

రాజ్యము వదలి వెడలుట:-

తెల్లవారిన పిదప తిరిగి విశ్వామిత్రుడేతెంచి రాజ్యము వదలి పొమ్మను టయే గాక తనకు దక్షిణగా వాగ్దానము చేసిన ధనముకూడ నిచ్చివేయుమని బాధింపజొచ్చెను. రాజు తన ధనము పిమ్మట నిచ్చెదనని తెలిపి సర్వమును వదలి భార్యా పుత్రులతో నడివీధిని పోవుచుండెను. ముఖములు వంచుకొని కట్టు బట్టములతో కదలి పోవుచున్న రాజ కుటుంబమును చూసి జనులు గోడుగోడున

ఏడ్చుచు రాజు చేసిన అపరాధమేదియో తెలియక [illegible]
రాజు వారి సందరిని నోదార్చుచు సాకేత నగరము [illegible]
ద్దేతెంచి తన దక్షిణ నిచ్చి మరియు వెడలు మనియు [illegible]
వలదనియు కోపముతో పలికెను అపలుకులకు రాజు [illegible]
వంశమున జన్మించిన నేను అసత్యమాడజాలను. [illegible]
శరీరములు మాత్రమే నా అధీనములో నున్నవి, వానిని [illegible]
తీర్చెదను అనెను. ఈ ఘట్టము మార్కండేయము [illegible]
మార్కండేయమునందు వలెనే ఇదియు సంభాషణా [illegible]
ముందు జరుగబోవు కథకు నాందియై [illegible]
సూచించుచున్నది.

కాశికేగిన వృత్తాంతము

అయోధ్యా నగరంలో సతీ పుత్రులతో గూడిన [illegible]
బయలుదేరినట్లుల చెప్పబడెను. కాని మార్కండేయ [illegible]
రాశి యగుటచే కాశికి హరిశ్చంద్రుడు [illegible]
కథల యందును హరిశ్చంద్రుడు కాననములలో పడిన [illegible]
బడలేదు. భార్యా పుత్రులతో పయనమైవెడలిన హరిశ్చంద్రుడు [illegible]
విశ్వేశ్వరులకు నిలయమైన కాశీక్షేత్రమును చేరి [illegible]
నమస్కరించిరి. ఇచ్చట వారివెంట [illegible] బ్రాహ్మణుడు [illegible]
ఈ బ్రాహ్మణ పాత్రయే క్రమముగా [illegible]
కావ్య హరిశ్చంద్రోపాఖ్యాన కథలకు [illegible]
హరిశ్చంద్రుడు శివునిచే పరిరక్షితమైన ఈ నగరము [illegible]
యుందురు, ఎవరో యొకరు తప్పక [illegible] బ్రాహ్మణుని [illegible]
ఒక్కరిని అమ్మి [illegible] ధనము గ్రహింపుమని పలికెను. [illegible]
ఆకలిబాధతో తిరుగుచుండగా ఒక బ్రాహ్మణుడు [illegible] బ్రాహ్మణులో [illegible]
చుండగా చూచి చంద్రమతి వారిని [illegible] హరి
శ్చంద్రుడు క్షత్రియులట్టిపని చేయరాదని పలికెను. ఈ విషయము మార్కం
దేయమున కానరాదు. క్షత్రియ ధర్మ పాలనమును [illegible]

చేయించుటకు గాని తగిన కారణమును ప్రాధాన్యమును కానరాదు. ఇచ్చట కథ అసంబద్ధముగా నున్నదనియే చెప్పవచ్చును.

సర్వస్వ దానము:-

కొన్ని దినములకు విశ్వామిత్రుడు హరిశ్చంద్రుడు డగ్ని కార్యము చేయుచున్నప్పుడాతని గృహము ప్రవేశించి నీ విచ్చెదనన్న ధనము నిమ్మని కోరును. అందులకు హరిశ్చంద్రుడు నీ కోరిక చాల నల్పముగ నున్నది ధనము శాశ్వతము కాదు. కీర్తియే శాశ్వతము ఐనను నీకు కావలసినది కోరుకొనమని పలికెను. దానికాఋషి నీ సకల సామ్రాజ్యమును ధారపోయుమనెను. హరిశ్చంద్రుడట్లు చేయగ దక్షిణలేని దానము దానము కాదు. దక్షిణ యిమ్మని కోరెను అందులకు సిద్ధపడిన హరిశ్చంద్రుడేది కావలయునో కోరుకొను మనును. హేమమును భారద్వయాము నిమ్మని విశ్వామిత్రుడు కోరగ రాజు అంగీకరించి వెడలిపోవును, తదుపరి వేటకు వెళ్ళిన పరిజనము తిరిగివచ్చి తన్ను పొగడు చుండ రాజు వారి మాటలను లక్ష్య పెట్టక అంతఃపురము ప్రవేశించి దాన విషయము, స్మరించుచు తన తెలివితక్కువకు విచారించుచుండెను. భార్య వచ్చి కారణ మడిగినను చెప్పక ఆ రాత్రి తగిన నిద్రకూడ లేక తదేక ధ్యానములో నుండిపోవును. దానవిషయము మార్కండేయమునుండి గ్రహించి దేవీ భాగవత కర్త వృద్ధ బ్రాహ్మణ వేషమును సృష్టించి కథాగమనమును కుంటు పరచినాడు. అంతియేగాక దానము చేయునపుడు సత్య సంధుడుగా ధీరుడుగ నిస్వార్థపరుడుగ ధర్మ పరాయుడుగ నిరూపింపబడిన హరిశ్చంద్రుడు దానము చేసిన పిదప భీరువువలెను స్వార్థపరుని వలెను రాత్రి నిద్రకూడ లేక విచారించుచున్నట్లు చిత్రింపబడుట అతని పాత్ర పోషణకే లోపము నాపాదించు చున్నది.

రాజ్యము వదలి వెడలుట:-

తెల్లవారిన పిదప తిరిగి విశ్వామిత్రుడేతెంచి రాజ్యము వదలి పొమ్మనుటయే గాక తనకు దక్షిణగా వాగ్దానము చేసిన ధనముకూడ నిచ్చివేయుమని బాధింపజొచ్చెను. రాజు తన ధనము పిమ్మట నిచ్చెదనని తెలిపి సర్వమును వదలి భార్యా పుత్రులతో నడివీధిని పోవుచుండెను. ముఖములు వంచుకొని కట్టు పుట్టములతో కదలి పోవుచున్న రాజ కుటుంబమును చూసి జనులు గోడుగోడున

ఏడ్చుచు రాజు చేసిన అపరాధమేదియో తెలియక విచారింపుచుండిరి. అప్పుడు రాజు వారి నందరిని నోదార్చుచు సాకేత నగరము దాటుచుండ విశ్వామిత్రు డ్డేతెంచి తన దక్షిణ నిచ్చి మరియు వెడలు మనియు లేనిచో తనకు రాజ్యమే వలదనియు కోపముతో పలికెను అపలుకులకు రాజు మిక్కిలి విచారించి సూర్య వంశమున జన్మించిన నేను అసత్యమాడజాలను. ఆరోగ్యవంతములైన మూడు శరీరములు మాత్రమే నా అధీనములో నున్నవి, వానినమ్మియైన నీ ఋణము తీర్చెదను అనెను. ఈ ఘట్టము మార్కండేయము ననుసరించియే చెప్పబడినది. మార్కండేయమునందు వలెనే ఇదియు సంభాషణా చాతుర్యముతో నిండియుండి ముందు జరుగబోవు కథకు నాందియై వారమ్ముడు పోవుదురన్న విషయమును సూచించుచున్నది.

కాశికేగిన వృత్తాంతము

అయోధ్యా నగరంలో సతీ పుత్రులతో గూడిన హరిశ్చంద్రుడు కాశి బయలుదేరినటుల చెప్పబడెను. కాని మార్కండేయ పురాణమునందు మహాపుణ్య రాశి యగుటచే కాశికి హరిశ్చంద్రుడు ప్రయాణమైనటుల చెప్పబడినది ఈ రెండు కథల యందును హరిశ్చంద్రుడు కాననములలో పడిన కష్టములు పేర్కొన బడలేదు. భార్య పుత్రులతో పయనమైవెడలిన హరిశ్చంద్రుడు అన్నపూర్ణా విశ్వేశ్వరులకు నిలయమైన కాశీక్షేత్రమును చేరిన ఆపురాణదంపతులకు వారు నమస్కరించిరి. ఇచ్చట వారివెంట నొక బ్రాహ్మణుడు వచ్చినటుల చెప్పబడినది. ఈ బ్రాహ్మణ పాత్రయే క్రమముగా నక్షత్రక పాత్రగా తీర్చిదిద్దబడి కావ్య హరిశ్చంద్రోపాఖ్యాన కథలకు మకుటాయమానమై వెలసినది. అప్పుడు హరిశ్చంద్రుడు శివునిచే పరిరక్షితమైన ఈ నగరమున తన్నెవ్వగని-వారెందరో యుందురు, ఎవరో యొకరు తప్పక కొనెదరని బ్రాహ్మణుని పిలిచి తమలో ఒక్కరిని అమ్మి ఋణధనము గ్రహింపుమని పలికెను. వారు కాశీ నగరములో ఆకలిబాధతో తిరుగుచుండగా ఒక బ్రాహ్మణు డనేక బ్రాహ్మణులతో వచ్చు చుండగా చూచి చంద్రమతి వారిని యాచింపవచ్చునా యని ప్రశ్నింప హరి శ్చంద్రుడు క్షత్రియులట్టిపని చేయరాదని పలికెను. ఈ విషయము మార్కం డేయమున కానరాదు. క్షత్రియ ధర్మ పాలనమును పౌరుషమును సత్య సంధ

గొని వచ్చెద'నని సమాధానమిచ్చినాడు. వెంటనే యమధర్మరాజు నిజస్థితి నొంది తన రాకకు గల కారణ మెరింగించెను. హరిశ్చంద్రుడు తాను స్వర్గమున కేగిన తన పురవాసులు దుఃఖింతురని సమాధానమిచ్చుట యుక్తముగ నున్నది. ప్రజలకు పూర్వ జన్మ సుకృతముల ననుసరించి స్వర్గలోకవాసము కలుగును. కాని అందరిని గొనిపోవుట తగదనగా రాజు ఒక్క దినము మాత్రము వారు తనతో స్వర్గ సుఖములు ననుభవించునటుల వరమిమ్మనెను. అందులకు ఇంద్రు డంగీకరించెను. వెంటనే దేవతా గణ సమేతుడై హరిశ్చంద్రుడు నగరమున కేతెంచి తనయునకు పట్టాభిషేకమొనరించి ప్రజలతో స్వర్గమున కేగెను. ఈ విధముగా వ్యాసుడు పరీక్షిత్తున కీ కథను చెప్పుచున్నట్లు కలదు. శతాక్షి మహిమా ప్రాధ్యానముతో నీకథ దేవీ భాగవతము నందు వర్ణించబడినవి. ఈ కథ యంతయు మార్కండేయమును వర్ణింపబడినను ఇందలి వర్ణనములు కావ్యము హరిశ్చంద్ర కథకు దోహదమైనవి. అందు శైబ్య, రోహిత శబ్దములు మార్కండేయములనే గాక వేద హరిశ్చంద్రుని కథను కూడ చంద్రమతి ననుసరించియే యున్నది. మార్కండేయము కంటె గౌరవాదుల కావ్య వర్ణనకు నధికముగ తోడ్పడెనని చెప్పుట యుక్తము. ఇట్టి దేవీ భాగవతమును పెక్కురు పద్య కావ్యముగా తీర్చి దిద్దుట తెలుగు వారి అదృష్టము.

స్కాంధ (పురాణ) తీర్థ ఖండస్థ హరిశ్చంద్రోపాఖ్యానము[26]

ఇది బ్రహ్మ నారద సంవాదము. ఇందు ఐతరేయ బ్రాహ్మణము నందలి అసత్య హరిశ్చంద్రుని కథ గాక, సత్యహరిశ్చంద్రుని కథ చెప్పబడి యున్నది. మార్కండేయ పురాణమునందలి సత్యహరిశ్చంద్రుని కథకును దీనికిని భేదము కానవచ్చును ఐతరేయ బ్రాహ్మణమునందలి హరిశ్చంద్రుని వృత్తాంత మంతయు అతని సత్య సంధతకు ప్రాధన్యము నీయక అతని నరమేధ వృత్తాంతమునకు ప్రాధాన్యము నిచ్చినది.

ఈ ఐతరేయ బ్రాహ్మణము నందలి కథయే బ్రాహ్మ పురాణమునందును[3] భాగవతము నందును[27] కానవచ్చును. కాని మార్కండేయ పూరాణము[28] నందు వర్ణింపబడిన హరిశ్చంద్రోపాఖ్యానమునకు నీకథకు యెట్టి సంబంధము కానరాదు. మార్కండేయ పురాణమునందు ఐతరేయ బ్రాహ్మణ కథయందువలె హరిశ్చంద్రుని నరమేధ వృత్తాంతమునకు ప్రాధాన్యమీయబడక సత్య సంధతకు మాత్రమే ప్రాధాన్య మీయబడి వర్ణింపబడినది. కాని ఐతరేయ బ్రాహ్మణమే గాక మార్కండేయ పురాణముతో బాటు సర్వ పురాణములును హరిశ్చంద్రుని సూర్యవంశ చక్రవర్తిగను త్రిశంకునికుమారునిగను పేర్కొనినవి. అట్టి యెడ వేదకాలమునాటి కథ పురాణకాలము నాటికి ఇట్టి మార్పు చెందుచు వచ్చినది. కాని దేవీభాగవతమున[29] రెండు కథలకు సన్నిహితత్వము కల్పించి వర్ణించినది. త్రిశంకుని కుమారుడైన హరిశ్చంద్రుడు సంతాన విహీనుడగుటచే వరుణుని ప్రార్థించి రోహితుడను పుత్రుని పొందును. వరుణునకు చేసిన వాగ్దానమునకై హరిశ్చంద్రుడు తన పుత్రుని యాగపశువుగ చేయుటకు బదులు శునశ్శేపుడను బ్రాహ్మణ బాలుని కొనితెచ్చి నరమేధ యాగము చేయు చుండ విశ్వామిత్రుడేతెంచి ఆ బాలుని కాపాడును. అంతట వరుణుడు హరిశ్చంద్రునకు యాగఫలము ప్రసాదించును. తదుపరి నా హరిశ్చంద్రుని సత్యవ్రత కథ వర్ణింపబడినది.[30]

కాని ఈ కథకును మార్కండేయమునందలి సత్య హరిశ్చంద్రుని వృత్తాంతమునకు కొన్ని వ్యత్యాసములు కానవచ్చుచున్నవి. పురాణకథలో లేని ఇంద్రుని సభా వర్ణనమును సభలో వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదముల వంటి బహు

1. ఇందు అచ్చు తప్పులు కొన్ని కానవచ్చుచున్నవి. అధ్యాయము 1-61 ఇందు మార్కండేయ పూరణ హరిశ్చంద్రోపాఖ్యానము తెలుగులో కలదు. స్కాంద తీర్థ ఖండస్థ హరిశ్చంద్రోపాఖ్యానము అని మాత్రమే వ్రాయ బడి కథా ప్రారంభము చేయబడినది. బ్రౌను ప్రతి 22-8/4, జూన్ 1853 ఇదియే లండను నందలి ఇండియా ఆఫీసులో కలదు

3. బ్రహ్మపురాణము ద్వి.భా. పే. 104 అధ్యాయము

27. భాగవతము నవమస్కందము సప్తమ అధ్యాయము

28. మార్కండేయ పురాణము ప్రథమాధ్యాయము.

29. దేవీభాగవతము స్కంధ 7, అధ్యా. 12-27.

30. ముందు వివరింపబడును.

పురాతనమైన మార్కండేయ పురాణము నందు కంటె తదుపరి వెలసిన దేవీ భాగవతమునందిట్టి మార్పులుండుట సహజమే కదా!

అట్టియెడ స్కాందపురాణాంతర్గత హరిశ్చంద్రోపాఖ్యాన కథయందు పూర్వ కథలయందు కానరాని మార్పులే గాక విశ్వామిత్రు మాయా మర్మములు అధికముగా కానవచ్చుచున్నవి, అంతియే గాక సత్య హరిశ్చంద్ర చంద్రమతీ విశ్వామిత్రాది పాత్రలకు విశిష్ట స్థానము నాపాదింపబడినది. ఈకథ సర్వలక్షణ సమన్విత మగుట చేతనే గౌరనాదుల కావ్య హరిశ్చంద్రోపాఖ్యాన కథలకు ఆధారమైన దేమోయని తలపవలసి వచ్చుచున్నది. కాని ఇది ప్రక్షిప్త మని కొందరి మతము... ప్రసిద్ధమైన స్కాంధ పురాణపు[31] ప్రతులలో నీ కథ కానరాక పోవుటచే ప్రక్షిప్తమని [32] తలంచుటకు అవకాశము లేకపోలేదు. కాని స్కాంద పురాణము బహు విస్తృతమైనది. అట్టి యెడ మార్కండేయ పూరణకథ కంటెను, దేవీ భాగవతము కంటెను నవీన మైన అంశములిందు కానవచ్చుటచే నా కథలు వెలిసిన పిమ్మట స్కాంద పురాణము నందీ కథ ప్రవేశ పెట్టబడుటకును అవకాశము కలదు. పురాణములం దెన్నియో అంశములు పిమ్మట చేరినవి కలవు. కాని గౌరన హరిశ్చంద్రో పాఖ్యాన కథకును కన్నడ రాఘవాంక కవిదైన హరిశ్చంద్రోపాఖ్యానము కథకును4 చాల దగ్గర సంబంధము కానవచ్చుటచే రాఘవాంకుని గౌరన గాని గౌరనను రాఘవాంకుడు గాని అనుసరించి యుండవచ్చుననుటకు అవకాశము లేదు. లేదా ఇరువురకును ఆధారమైనదీ స్కాందమునందలి కథయైన కావలసి యున్నది. అటులగాక ఇరువురు కవులు ఒకే విధముగా కల్పనలు కావించి రనుట అసంభవము. అందుచేతనేగాక ఆకల్పనలును ఆ అంశములును కూడ కార్యాపర్యముల యందెట్టి భేదములు లేక సాగిపోవుటచే వీరిరువురకు నాధార మైనది యీస్కాందము నందలి కథయే యని తలపవలసి వచ్చుచున్నది. అంతియేగాక ఈ కథ స్కాందపురాణమునందలి తీర్థ ఖండమునందు వర్ణింపబడుట చేతను అందున పంచక్రోశమాహాత్మ్యమని పేర్కొనబడినది. ఈ కథ కాశీ

31 హరిశ్చంద్రోపాఖ్యాన పీఠిక వజ్ఝల చినసీతరామశాస్త్రి పు 48-50.

32 కన్నడ రాఘవాంక విరచిత హరిశ్చంద్ర కావ్యం శారదామందిర రామయ్య రోరస్తె మైసూరు 4 1969.

క్షేత్రమునందు నివసించుటయే గాక, యమధర్మరాజే వీరబాహుని రూపమున కాశీక్షేత్ర శ్మశాన వాటికలో వసించుట చేతను హరిశ్చంద్రుడు నచ్చటనే పార్వతీ సమేతుడైన శివుని దర్శించుట చేతను పంచక్రోశ మాహాత్మ్యము నందు హరిశ్చంద్రుని కథ వర్ణించుట కవకాశము కలిగినది.

ఈ స్కాందము నందలి కథ యిట్లు చెప్పబడినది: - వైవస్వతమను వంశమున జన్మించిన చక్రవర్తి త్రిశంకుడు. ఈతనినే సత్యవ్రతుడని పురాణ ములు పేర్కొనుచున్నవి, అతని కుమారుడే సత్య హరిశ్చంద్రుడు అని కథా ప్రారంభము చేయబడినది. ఈతని రాజధాని అయోధ్యా నగరము. ఇచ్చట నగరవర్ణనము కావింపబడినది.

1. స్కాంద ప్ర. అ శ్లో.॥ బ్రహ్మనారద.
"వైవసత్యమనోర్వంశే। సంజాతో నృపసత్తమః ।
త్రిశంకురితి విఖ్యాతో విశ్వామిత్రా వశానుగతః॥"

2. "చరితం సర్వపాపఘ్నం త్రిలోకేషు విశ్రుతమ్।
తస్య పుత్రో హరిశ్చంద్రో స్సత్య వ్రత పరాయణః
స్కాంద ప్ర.అ 12 శ్లో.

3. "అయోధ్యా సుమహత్పుణ్యో రాజధానీ బభూవహమాన
వేంద్రేణమను నా నిర్మితాయా మహాపురీ"
సరయ్యా దక్షిణే తీరే విచిత్ర తరు శోభితే
తత్రసా నగరీ హేమ ప్రాకార శోభితా
అగాధ తోయ పరిఘా విచిత్ర మణి గోపురా
చిత్ర ధ్వజ పతాకాభిసోరణై రుపశోభితా
స్కాంద ప్ర.అ శ్లో. 17, 18, 19.

అది సరయూ నదీ తీరము. హేమ నిర్మిత ప్రాకారములతో విచిత్రమణి గోపురములతో ప్రకాశించుచుండెను. అట్టి నగరమున హరిశ్చంద్రుడు నాలుగు వర్ణముల ప్రజలను సమానముగా పాలించు చుండెనట. తదుపరి ఇంద్ర సభా వర్ణనము కావింపబడినది. సిద్ధచారణ గంధర్వులే గాక వసిష్ఠవామదేవ విశ్వా

మిత్రాది మహాముని గణములను తన్ను పరివేష్టించి యుండుటయు ఇంద్రు డప్పుడు మునీశ్వరులను చూచి తన సందేహము నడుగుటయు పిదప వసిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదములును జరిగినవి. తదుపరి కథలో వసంత కాలాగమన వర్ణనమున్నది హరిశ్చంద్రుడు మహాయజ్ఞము చేయుచుండ విశ్వామిత్రు డచ్చటకు వేంచేయును. హరిశ్చంద్రుడు ఎదురేగి యామునిని తోడి తెచ్చెను. అంతట విశ్వామిత్రుడు తను చేయబోవు యజ్ఞమును పరిసమాప్తము చేయుటకు ధనము నిమ్మని రాజును కోరెను. హరిశ్చంద్రుడు వల్లె యనును. విశ్వామిత్రు డాశ్చర్యపడి ధన మచ్చటనే యుంచి వెడలిపోవును. తదుపరి దుర్భిక్ష వర్ణనము గావింపబడెను. విశ్వామిత్రుడనేక పక్షి మృగతతులను సృష్టించి నగరముపైకి వెడల నడిపించినట్లు పిమ్మటగలదు. అప్పుడు హరిశ్చంద్రుడు భార్య చంద్రమతితో వేటకు బయలుదేరెను అంతట వసిష్ఠుడు సమీపించి విశ్వామిత్రుని కంట పడకుండ వెడలిపొమ్మని చెప్పును. అది యెఱిగిన విశ్వామిత్రుడు మాయా మృగిని పంపును. ఈకథలో మాయా మృగితోపాటు మాతంగ కన్యల వర్ణనము కూడ జరిగినది. అంతట విశ్వామిత్రునకు రాజ్యదానము జరుగును. ముందు వాగ్దానము చేయబడిన ధనమునకై విశ్వామిత్రుడు తన ప్రియతమ శిష్యుడైన నక్షత్రకుని హరిశ్చంద్రుని వెంటపంపును. హరిశ్చంద్రుడు రాజ్యము వదలి అడవుల పాలగును. అంతట అడవులలో వారు పడిన కష్టములును దంతఘతకుడను రాక్షసుని వృత్తాంతమును భేతాళుని వృత్తాంతమును మహాగ్ని వ్యాప్తియు వంటి సంఘటనములు జరిగినవి. చివరకు వారు కాశీ చేరుదురు. అందు తాను తన భార్యా పుత్రులను కాలకౌశికునకు అమ్మినను ఋణవిముక్తుడు కాకపోవుటచే హరిశ్చంద్రుడు చండాలున కమ్ముడు పోయి కౌశిక ఋణవిముక్తు డగును. తదుపరి కాలకౌశికుని గృహమున చంద్రమతీ లోహితాస్యులు పడినబాధలు వర్ణింపబడినవి. లోహితాస్యుడు పాముకాటుచే అరణ్యమున మరణించెను. చంద్రమతి యాతని శవమును శ్మశానమునకు మోసికొని పోవును. ఆశ్మశానమునకు హరిశ్చంద్రుడే కావలి యుండును. అతడు తన భార్యా పుత్రులను చూచినను గుర్తింపలేక తనయుని దహన సంస్కారమునకై యామె గళమునందలి మంగళ సూత్రమును అమ్మి ధనమును తెమ్మని పలుకును. అప్పుడు చంద్రమతి తన గళమునందలి సూత్రము భర్తకు తప్ప అన్యులెవరికిని కన్పింపరాదు గావున అతడు హరిశ్చంద్రుడని నిశ్చయించు

కొని పలుకరించును. ఈ విధముగా వారు మరల కలిసికొందురు. ఈ కథ తక్కెళ్ళ పాటి లింగమాత్యుని ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమునందు వర్ణింపబడినది.[33] తదుపరి కర్తవ్య పరాయణుడైన హరిశ్చంద్రుడు తన భార్యాపుత్రులను గుర్తించినను నెట్టి వ్యామోహమును చూపింపక తనయుని దహనమునకై యొక మాడను పాత బట్టను తెమ్మని కాలకౌశికుని గృహమునకు పంపును. మార్గమధ్యము నందు విశ్వామిత్రుని మాయవలన చంద్రమతి కాశీ రాజు కుమారుని చంపి వాని నగలు దొంగిలించె నను నేరమారోపింపబడుటచే మరణశిక్ష విధింపబడి వీరబాహుని చెంతకు తోడ్కొని రాబడును వీరబాహుడామె శిరచ్ఛేదమును చేయుటకు నిర్ణయించును.

భార్య నిర్దోషియని తెలిసినను హరిశ్చంద్రు డామెను వధ్య శిలపైనుంచి ఆమె కంఠమును ఖండించుటకు కరవాలము నెత్తి వ్రేటు వేయును. ఆ దెబ్బ కంఠహారమై ఆమె శిరమున నిలుచును. మరల నతడు కత్తి నెత్త పార్వతీ సమేతుడైన శివుడు ప్రత్యక్షమగును. ఇంద్రుడు హరిశ్చంద్రుని భద్ర పీఠమున నుంచి పట్టాభిషేకము చేయును.[34] హరిశ్చంద్రుడు తిరిగి రాజ్యపాలనము చేయ గలడు ఈ విధముగా నీ కథ చెప్పబడినది. కథాంతమందు:-

"తస్మాత్పుణ్యతరం ప్రోక్తం పంచక్రోశం మహత్తరమ్।
తత్ప్రభావో విశేషణ వర్ణితుం సమయాక్షమః

అనెడి శ్లోకముగాక గద్యమందు:-

"ఇతి శ్రీ స్కాందే తీర్థఖండే పంచక్రోశ మాహాత్మ్యే
హరిశ్చంద్రోపాఖ్యానే బ్రహ్మ నారద సంవాదే ఏక షష్టితమోధ్యాయః
అని వ్రాయబడి యున్నది.

---

33. చంద్రమతి జన్మ వృత్తాంతము నందు చెప్పబడినది ఈమె యమునీ ఆశ్రమమున పెంచబడిన దనియు రక్షణా నా యముడు ఇట్టి స్తోత్ర వరప్రసాద మిచ్చెననియు చెప్పబడినది.

34. స్కాం తీర్థఖం. పంచకోశ - ఏకషష్టి తమోధ్యాయము-శ్లో.

మార్కండేయ పురాణము నందలి సత్య హరిశ్చంద్రుని కథకును దేవీ భాగవత కథకును తరువాత ఈ కథ స్కాంద మహా పురాణమున చేరెనని కథ లోని నూతనత్వమును బట్టి ఊహింపవలసి యున్నది. ఋగ్వేదమునందలి శున శ్శేపుని విషయమే కావ్య రూపము నందుట కెట్టి మార్పులు చెందినదో యీ కథను బట్టి స్పష్టముగా తెలియనగును:

భద్ర పీఠోపనిన్యస్త రాజానం భార్యయా సహ।
పట్టాభిషేకం కృతవాన్ హరిశ్చంద్రస్య వాసవః

కాని ఈ కథ ప్రక్షిప్తమని కొందరి మతము.[35] మార్కండేయాది పురాణముల యందలి హరిశ్చంద్రోపాఖ్యాన కథవలె స్కాంద పురాణమునందలి హరిశ్చంద్రోపాఖ్యానము అన్ని (స్కాందపురాణ) ప్రతులయందును కానరాకుండు టచే నిది ప్రక్షిప్త మనుటకు తగిన కారణము కనిపించుచున్నది. అంతియేగాక మార్కండేయ దేవీ భాగవత కథలకు ఎక్కువ సంబంధము కానవచ్చుచున్నది. ఈ కథలకంటె ఇందలి కథ కావ్యహరిశ్చంద్రోపాఖ్యాన కథకు చేరువగా నుండుటచే గౌరనాది కవుల కావ్యములు వెలువడిన పిమ్మట నీ కథ నెవరో వ్రాసి స్కాందపురాణ కథగా పేర్కొనిరని తలచుట కవకాశము కలుగు చున్నది. ఐనను నిది స్కాందము నందలిదని చెప్పుటకును బ్రహ్మ పురాణాది థలలో ఆయా సంఘటనములయందిది వర్ణింపబడుటకు బలమైన కారణము అగ డుచుండుటచేతను గౌరనాది కవులతో నిది సంబంధము కలిగియుండుటచేతను విశేషముగా పేర్కొనదగి యున్నది. అందులకే నీ కథ నిచ్చట వర్ణించుట జరిగెను.

---

35. ఇది ప్రక్షిప్తమని కొందరి మతము. బహు గాథా భరితమైన స్కాంద మునందు కాలక్రమమున నిది చేరియుండుటకును అవకాశము కలదు. కాని పంచకోశ క్షేత్రమనగా కాశీక్షేత్ర మగుటచే దాని ఘనత నీ కథ యినుమడింప జేయుటచే నిది ప్రసిద్ధమని చెప్పుట కవకాశము కలుగు చున్నది.

త్రిశంకుని వృత్తాంతము:—

హరిశ్చంద్రుని గురించి విపులముగా వర్ణింపక పోయినను అనేక పురాణములు[36] త్రిశంకుని కథను వివరించినవి. ఇతడు ఇక్ష్వాకు వంశజుడైన త్రిబంధనుని కుమారుడనియు కేకయవంశజయైన సత్యవ్రత యాతని భార్య యనియు తెలియుచున్నది.

ఈతడు సత్యవ్రతుడను నామము దాల్చినను తండ్రిని తిరస్కరించుటయు బ్రాహ్మణ కన్యను నపహరించుటయు వశిష్ఠుని గోవును వధించుటయు మూడు దోషము లాచరించుటచే త్రిశంకుడయ్యెనని పురాణములు తెలుపుచున్నవి. ఇతడు బ్రాహ్మణ కన్యను అపహరించుటవలన తండ్రి చేతను గురుని చేతను తిరస్కరి పబడి అడవుల పాలయ్యెను. కాని సప్తపదికి పూర్వము కన్య నపహరించిన వానికి దోషము కలుగదని పురాణములు తెలుపుచున్నవి. ఈ విషయమును వశిష్ఠుడు తన తండ్రికి నచ్చచెప్పక పోవుటచే త్రిశంకుడు వశిష్ఠుని యెడ నధిక కోపము పెంచుకొనినాడు. సత్యవ్రతు డరణ్యమున సంచరెంచుచు విశ్వామిత్రుడు తన భార్యా సుతులను అరణ్యమున వదిలి గంగా తీరమునకు తపస్సునకై పోవగా అనావృష్టిచే ఆహారములేక అలమటించునట్టి విశ్వామిత్రుని కుటుంబము గాంచెను. అట్టి దీనస్థితిలో నున్నవారికి తగిన ఆహారమిడుచుండ ఒకానొక దిన మచ్చట నాహారము లభింపకపోవుటచే వశిష్ఠుని గోవును త్రిశంకుడు వధించి తాను కొంత భుజించి మిగిలిన దానిని వారి కాహారముగా నిడ వశిష్ఠుడది యెరిగి కోపించి చండాలుడవు కమ్మని శపించెను. తపస్సు ముగించుకొని వచ్చిన విశ్వామిత్రుడు ఆపరిస్థితిని గాంచి తన భార్యా పుత్రులకు త్రిశంకుడు చేసిన యుపకారము తలచి వానిని కరుణించి వాని చండాలత్వమును పోగొట్టి

---

౩౬. 1. బ్రహ్మ పురాణము తృతీయ భాగ. అ. 104 2. బ్రహ్మాండ పురాణ. అ. 62 3. లింగ పురాణ అ. 66 4. వాయు-మొదటి భాగం. అ. 88 5. పద్మ- అ. 8 శ్లో 144 6. శివ-సప్త త్రింశాధ్యాయము, ఉమా సంహితమను వంశ వర్ణన. 7. విష్ణు-ద్వితీయ భాగ- చతుర్థాం శకి. అ. (8) భాగవత నవమస్కంధము అ. 6-7. 9. భారత సభాప. వనపర్వ 6-12, (10) దేవీ భాగవత సప్తమస్కం అ. 11 11. హరివంశ, హరివంశపర్వ అ. 9 10.

యింటికి పంపివేసెను. అప్పుడు పట్టాభిషిక్తుడైన త్రిశంకుడు అనేక యజ్ఞ యాగాది క్రతువు లాచరించి బొందితో స్వర్గమునకు పోవ నుద్యోగించి వసిష్ఠుని వేడుకొనగా నాతడంగీకరింపక పోయెను. దానికి త్రిశంకుడు వసిష్ఠుని నిందించి నాడు. అప్పుడు తిరిగి చండాలుడవు కమ్మని వశిష్ఠుడు శపించెను. తదుపరి విశ్వామిత్రుని త్రిశంకుడు ప్రార్థింపగా నాతడు తన తపఃప్రభావమున త్రిశంకుని స్వర్గము కనిపెను. చండాలత్వమందవి యీతడు స్వర్గవాసార్హుడు కాడని యాతని నింద్రుడు క్రిందికి నెట్టివేయ విశ్వామిత్రుడు గాంచి భూమ్యాకసముల మధ్య ప్రదేశమున నింకొక స్వర్గమును నిర్మించి త్రిశంకు నందుంచుటచే నిది త్రిశంకు స్వర్గమని పేరు గాంచినటుల తెలియుచున్నది.

దేవీభాగవతము:- చండాలుడై అరణ్యమున తిరుగు త్రిశంకుడు దేవి మంత్రోపదేశమును పొంది తప మాచరించి దేవిచే కటాక్షింపబడి స్వర్గమునకు పోవుచు, ఇంద్రునిచే తిరస్కరింపబడగా విశ్వామిత్రుడేతెంచి వేరు స్వర్గము నిర్మించెదనని తెలుప ఇంద్రుడు భయపడి స్వర్గమున తావిచ్చినటులను తెలియును.

ఈ కథ యందు త్రిశంకుడు తండ్రిచే తిరస్కరింపబడి అరణ్యముల పాలగుటకు కొంతవరకు వశిష్ఠుడే కారణమని తెలియుచుండుటచే త్రిశంకుడు కేవలము దోషములచే కాక విధి బలీయమగుటచే కూడ కష్టములనుభవింప వలసి వచ్చెనని వ్యక్తమగు చున్నది. ఈతడు రాజ్యాధి కారము చేపట్టి యనేక యజ్ఞ యాగాది క్రతువు లొనరించి దానపరుడై బొందితో స్వర్గమున కేగెనన్న కీర్తిని సంపాదించినాడు. అట్టి లోకోత్తర చారిత్రుని గర్భమందు జన్మించిన వాడగుటచే హరిశ్చంద్రుడు మహా యశశ్శాలియై త్రిశంకు పుత్రుడనని సగర్వముగ చెప్పుకొనెను.[37]

ఇక్ష్వాకు వంశ వర్ణనము:- హరిశ్చంద్రుడు సూర్య వంశమునందు జన్మించిన ఇరువది యెనిమిదవ రాజని తెలుపబడెను.[38] ఈతనికి పూర్వమును తర్వాతను కూడ ఎందరో మహానుభావులు జన్మించిరి. అట్టి లోకోత్తరులలో

37. దేవీ భాగవతము-ద్వాదశాధ్యాయము:-

38. శబ్ద కల్పద్రుమము భాగము 5 పుట 520- హరిశ్చంద్రః-నృపవిశేషః త్రేతాయుగమునందు సూర్యవంశమున నిరువది యెనిమిదవ రాజు.

తే॥ నొందఁ గోటీర హారకేయూర కంక
ణాది మణి భూషణోత్కర మపనయించి
యొప్పు పొలివోయి దీనత నుండె బంధు
జనుల చూడ్కులు కమర నజ్జన విభుండు

ఇచ్చట కేయూర హార కంకణాది మణి భూషణములను విసర్జించిన హరిశ్చంద్రుని రూప వైభవము చిన్నవోయినది. సహజ వైభవోపేతుడైన హరిశ్చంద్రుని కిరణ విస్ఫురణము డించిన సూర్య భగవానుని తోడను కుసుమ సంపద సన్నగిల్ల రూపు చెడిన మహీరూహము తోడను పోల్చుట, హరిశ్చంద్రుని సహజ వైభవమును జాటుచున్నది. ఇట్టి వర్ణనలు హరిశ్చంద్రుని యెడగల జనుల సానుభూతిని చాటుచు హృదయమును కలచివేయుచు కరుణరసాను భూతికి తోడ్పడుచున్నవి. అందులకే యా మహనీయుడు సమస్తమును విడిచి వెడలుచుండ పురజనులు గోడు, గోడున విలపించుచు వెంటనరుగ జొచ్చిరి. ఇచ్చట మారనార్యుని వర్ణన, మూలము కంటె నెక్కుడుగ కరుణ రసాను భూతిని, కలుగజేయగలదు. సకల సుగుణములకు నాలవాలమైన హరిశ్చంద్రుడు ఆ కారణముగ సమస్త రాజ్యమును నిర్వికారచిత్తుడై ధారవోసి తరు వల్కములు ధరించి కాననముల కేగు చుండ నే మానవ మాత్రుని హృదయము కరుగదు.? కఠిన శిలలను కరిగించు దృశ్యమది, అందును నా మహారాజు పాలనలో పెరుగు జనులు జారచోర భయోన్మాద జ్వర వ్యాధు లెరగని వారు. అట్టి జనుల విలాపము వర్ణనాతీతము. మారన వారి దుఃఖమును వర్ణించెను. వారు పదింబదిగా హరిశ్చంద్రుని పూర్వవైభవము కీర్తించిరి. నాడు కష్టముల పాలు చేసిన దైవమును నిందించిరి. వెడలిపోవురాజే తమయేలుగడ యని వారు వెంట నడచిరి. ఇది విశ్వామిత్రునకు కంటకమయ్యెను. చివర కితడు శైబ్యను మోదెను. ఈ వర్ణనలు కరుణ రసాను భూతికి పట్టులై యొప్పుచున్నవి.

కాశి కేగిన హరిశ్చంద్రునుని కౌశికుడు తన ఋణము తీర్చుమని వేధించెను. పుత్ర సంతానలబ్ధికే పుణ్యపురుషులు భార్యను పొందెదరు. అట్టి పుత్రుడు తమకు లభించెను. కనుక తనను అమ్మి ఋణవిముక్తులగుడని శైబ్య తన భర్తను వేడుకొనెను. ఏక పత్నీ వ్రతుడును స్త్రీ రక్షకుడు నైన హరిశ్చంద్రు డామాటలను వినలేక మూర్ఛితుడయ్యెను. అప్పుడు శైబ్య భర్తను జూచి

చ॥ వెలుగు మహాప్రతాప శిఖుడిమి దిక్కులు నించుచున్న నా
కొలది యెఱుంగ కెవ్వఁడొకొ ఘోరవృత్తిచ్చిటు చీరగట్టెడి
శలభక యిట్టి దుర్క్రమ నఘర్మ పరు స్థరి తాత్మజండవో:
కలిత ధనుర్విముక్త పటుకాండ నిఖండితగాత్రు జేసెదన్.

ఐదు సంస్కృత భూయిష్ఠ సమాసములు హరిశ్చంద్రుని కోపమును ధ్వనింప జేయుచున్నవి. మూలమునలేని గాంభీర్య మిందు కానవచ్చు చున్నది. హరిశ్చంద్రునిలో సాత్త్విక భావమేగాని కోపము నహంకారము నెచ్చటను గాన రాదు. ఇచ్చట సమయ మాసన్నమైనది. ధీరుడు పీకుడునైన హరిశ్చంద్రుని మాటలలో విశ్వామిత్రునకు కోపము రావలెను. ఆ కోపమే హరిశ్చంద్రునకగ్ని పరీక్ష. విధి ప్రేరితుడైన విఘ్నరాజు ప్రవేశించుటచేతనే నిగర్వియైన హరిశ్చంద్రునిలో నహంకారము తలయెత్తినది. ఆ హరిశ్చంద్రుని అహంకారపు పలుకులు విశ్వామిత్రునకు కోపము కలిగించు తీరును మారన సమయోచితముగ వర్ణించి మూలమునకు వన్నె తెచ్చెను.

ఒక్కొక్కచో మారన తేట తెనుగు మాటలలో పద్యము నల్లుచు కథను నడిపించును[7].

తే॥ ఎవ్వరికి నిత్తుగాతు పీ వెట్టివారి
రాజు యెవ్వరితో ఒవరంటు సేయు॥

ఇచ్చట ఒక బాలుని గురువు ప్రశ్నించినట్లుగ మారన వర్ణించెను.

హరిశ్చంద్రుడు సమస్తమును పరిత్యజించి యేగునపుడు మారన చేసిన వర్ణన ప్రబంధఛాయలతో విలసిల్లెను. ఇందలి యుపమానములు ఉన్నతములై సాటిలేనివియై యొప్పినవి. మూలమున లేని భావమిందు తలయెత్తినది.

సీ॥ సురచిర కిరణ విస్ఫురణంబు డిందియెం
తయు మాగువడిన మార్తాండు పగిది
భాసుర రత్న నక్షత్రభలు వాసన విన్ననౌ
రోహణ కిలోచ్చయంబు మాడ్కి
విలసిత తారక విభవంబు చెడి కడుఁ
బాడటి యున్న నభంబు కరణి
ప్రవితుల కుసుమ సంపద యెల్ల మిడివోయి
రూపుదక్కిన మహీరుహము భంగి

7. మారన మార్కండేయ. ప్ర. ఆ. ప. 159

దురు. నీవు వగవబనిలేదు. రాజసూయాగాశ్వమేధాద్య ధ్వరము లొనరించిన పుణ్యము మిచ్చట అనుభవింపుము మహాపుణ్యాత్ములైన మాంధాత్ర నల హరిశ్చంద్ర దిలీప దుష్యంత భరత చక్రవర్తుల వలె కీర్తి గాంచుమని[1] ధర్మజునకు తెలిపెను[5].

ఈ విధముగా భారతమునందు అనేక చోట్ల హరిశ్చంద్రుని ప్రశంస కలదు.

అనువాదము

మారన మార్కండేయపురాణము-

హరిశ్చంద్రోపాఖ్యానము

మారన మార్కండేయ పురాణమునందలి హరిశ్చంద్రోపాఖ్యానము సంస్కృత మార్కండేయ పురాణాంతర్గత హరిశ్చంద్రోపాఖ్యాన కథకు అనువాదం అయినను మూలకథకు మెరుగులు దిద్దినదని చెప్పవచ్చును. మూలము నందలి కథతో పాటు ప్రతి శ్లోకమును తెనుగునకు ననువదించుటలో మారన తన కవితా ప్రతిభను ప్రకటించెను. తెలుగు నుడి కారములోను, పద్యపు టెత్తుగడలోను, భావప్రకటనలోను, మారన కావ్యము స్వతంత్రకావ్య ప్రతిపత్తికి నాందియై గౌరనాదుల కావ్యములకు మార్గదర్శకమైనదని చెప్పవచ్చును. మూలమునందలి హరిశ్చంద్రుని దర్మపరాయణతకు మారన పదింపదిగా సత్య నిష్ఠను చేర్చి పేర్కొనెను. ఈ సత్య సంధుడైన హరిశ్చంద్రుడే తెలుగు కవుల నాకర్షించి వివిధ ప్రక్రియలలో తెలుగున హరిశ్చంద్ర కావ్యములు వెలువడుటకు హేతువైనాడని తలప వచ్చును. కథలోనుండు హరిశ్చంద్రుని పాత్ర ప్రాధాన్యమంతయు మారన మొదటి సీసములో చిత్రించినాడు. ఇది సామాన్య కవులకు గగనకుసుమము.

హరిశ్చంద్రుడు వేటకేగునపుడు ఆడు కూయి విని రక్షించుటకు సిద్ధపడి పోవుచుండ విఘ్నరాజు అతని యందు ప్రవేశించెను. రాజునకు కోపమధిక మయ్యెను. అహంకారముతో నిట్లు పలికెను[6].

---

5. ఆంధ్ర మహాభారత స్వర్గారోహణ పర్వము ఏకాశ్వాసము సీసము 45.

6. మార్కండేయ. ప్ర. ఆ. 152

హరిశ్చంద్రుని రాజ్యపాలనా దక్షతను అతడు రాజసూయ యాగమొనరించిన విధమును నిందు వర్ణితమైనది.

పిదప నారదుడు హరిశ్చంద్రుని విషయమెరిగిన పాండు రాజు తనతో తన తనయులు రాజసూయ యాగ మొనరింపవలె ననియు దానిచే పితృ పితామహులు తరించుటయేగాక శక్రు సభలో కోరిన కోరికలు వారు పొందుచుందు రనియు చెప్పెనని ధర్మజునకు తెలిపినాడు.

తండ్రి కోరికనెరిగిన ధర్మజుడు నారదోపదేశముచే హరిశ్చంద్రునివలె తానును రాజసూయయాగ మొనరించుటకు సంసిద్ధు డయ్యెను. ఈ విధముగా సభాపర్వములో హరిశ్చంద్రుని ప్రసంగము కలదు. ఇది సంస్కృత భారతానుసరణమే యైనను నన్నయ తన రచనా చమత్కృతితో తెనుగుతన ముట్టిపడునటుల నీవర్ణనగావించినాడు.

ఆంధ్ర భారతమున అనుశాసనిక పర్వములో కూడ హరిశ్చంద్రుని ప్రసంగము కలదు. ఇందు సువర్ణదాన విషయమున హరిశ్చంద్రు డొసంగిన సందేశము ప్రసంగవశమున చెప్పబడినది. శరతల్పగతుడైన భీష్ముడు ధర్మరాజుతో సకల దానమహిమలను తెలుపుచుండెను. అందు కనకము దానము చేయుటవలన దాతకు ఆయువు అభివృద్ధి చెందు ననియు భావశుద్ధి కలుగు ననియు హరిశ్చంద్రుడు తెలిపినట్లు భీష్ముడు చెప్పెను.

తే॥ కనక మాయుః ప్రవర్ధంబు పావనము భావ
శుద్ధి నొనరించు దాతకు సువ్రతమున
వేడ్కతో దాని నిచ్చుట వేఱ పొగడ
నేల ? యనియె హరిశ్చంద్రు డిద్ధతేజ[4].

అని హరిశ్చంద్రుడే హిరణ్య దానమహిమను గూర్చి చెప్పినట్లు కలదు. భారత స్వర్గారోహణ పర్వమునందు కూడ హరిశ్చంద్రుని ప్రసంగము కలదు స్వర్గమున కేతెంచిన ధర్మజుడు తన తమ్ములు నరకమున నుండుటకు విచారించుచుండెను. అప్పుడు ఇంద్రుడు అల్పపుణ్యులు మొదట స్వర్గమును పిమ్మట నరకమును చేరుదురు. మహాపుణ్యులు స్వల్పకాలము నరకముననుభవించి స్వర్గమును చేరు

4. ఆ2-ప 382.

మీయబడక హరిశ్చంద్రుని దానశీలమునకును రాజసూయాది క్రతువులకును ప్రాధాన్య మీయబడి వర్ణింపబడినది.

ఆంధ్ర భారత సభాపర్వములో నారదుడు ధర్మజునితో హరిశ్చంద్రుని రాజసూయయాగ మహిమను వర్ణించి చెప్పెను[1].

సందర్భము:–నాకలోకమునుండి వచ్చిన నారదునకు ధర్మజుడు మయ నిర్మితమైన తన సభను చూపి అట్టి సభ త్రిలోకముల యందెచ్చటనైన చూచి తివా ? యని ప్రశ్నించును. అప్పుడు నారదుడు అట్టి సభను ఎచ్చటను చూడ లేదని తెలిపి:–

క॥. సురపతి యమవరుణ ధనే
శ్వరకమలాసనుల దివ్య సభలెల్లనరే
శ్వర। చూచితి నవి దేనికి
సరిగా వత్యంత విభవ సౌందర్యములన్॥ [2].

సురపతి యమ వరుణ ధనేశ్వర కమలాసనాది సభలను వర్ణించి చెప్పెను. అట్టి సందర్భమున ఇంద్రసభా వర్ణనము చేయుచు శుక్ర బృహస్పత్యాదులతో రాజర్షి యగు హరిశ్చంద్రుడును ఇంద్ర సభలో కలడని చెప్పెను. ఆ పలుకులు విని ధర్మజుడు తన తండ్రి యగు పాండురాజుతో పాటు రాజులనేకులు యమలోకము నందుండగ హరిశ్చంద్రుడు ఇంద్ర సభలో నుండగల్గుటకు గల కారణమడిగెను. అప్పుడు నారదుడు హరిశ్చంద్రుని సత్యసంధతను ధర్మపరాయణత్వమును కీర్తించెను:–

ఉ॥ దీపిత సత్యసంధుడు ధృతి స్మృతి ధర్మపరాయణండయో
ధ్యాపురనాయకుండు జలజాప్తకులైక విభూషణుండువి
ద్యాపరమార్థ వేది శరదభ్ర సముజ్జ్వల కీర్తి చంద్రికా
స్నాపిత సర్వలోకుడు నాద్రి శంకు నరేంద్ర పుత్రు డున్నతిన్[3]

---

1. ప్రథమాశ్వాసము.
2. ఆంధ్ర మహాభారతము సభాపర్వము ప్రథమాశ్వాసము. ప 59 వావిళ్ళ
3. నన్నయ భారతము, సభా, ఆ 1–పద్య 84.

హరిశ్చంద్రోపాఖ్యానము

తెలుగు కవుల అనువాద దృష్టి

తెలుగు సాహిత్యము ఒక విధముగ అనువాదముతో ప్రారంభింపబడినదని చెప్పవచ్చును. నన్నయాదులు సంస్కృతమునందలి భారతమును చేపట్టి మత ధర్మోపదేశమును దృష్టియందుంచుకొని కథా సంవిధానము చెడకుండ తమ పాండిత్య ప్రభావమును కవితా చమత్కృతిని చిందించుచు తెలుగు భారతమును సృష్టించిరి. తదుపరి వెలసిన కవులలో కూడ నీఛాయలు ప్రస్ఫుటముగా కాన వచ్చు చున్నవి. ఆనాటి ప్రజలలో వైదిక వాఙ్మయము నందును పురాణేతి హాస ముల యందును గల గౌరవ భక్తి భావములచే తెనుగు కవులు సామాన్యుల కందుబాటులో లేని సంస్కృత వాఙ్మయ సంపదను తెనుగు ప్రజలకు పంచవలె నను దృష్టితో పురాణేతిహాసములను తెనిగించిరని చెప్పవచ్చును. అందుచేతనే సంస్కృత వాఙ్మయ ప్రభావకాంతి తెలుగు సాహిత్యముపైన ప్రసరించినది. రతమునందు హరిశ్చంద్రుని కథా ప్రసంగమేగాని కథా ప్రాధాన్యము కాన దు. తెలుగు కవులలో మొదట మార్కండేయ పురాణమును తెనిగించిన వారన తెలుగు సాహిత్యములో ప్రథమముగా హరిశ్చంద్రోపాఖ్యానము వెల యింప జేసెను. తదుపరి పోతన భాగవతము నందలి హరిశ్చంద్రోపాఖ్యాన మని చెప్పవచ్చును. ఈ రెంటి యందును సంస్కృత పురాణమునందలి యితి వృత్త మెట్టి మార్పును లేక గైకొన బడినది. వర్ణనా పాత్ర పోషణా సంభాష ణాది ప్రసంగములలో కవితా చమత్కృతిని వెలయింప జేసియు వానిని అను వాదములుగానే సృష్టించిరి.

ఆంధ్ర మహాభారతము-హరిశ్చంద్రుని ప్రసంగము

సంస్కృత మహాభారతము నందెచ్చట హరిశ్చంద్రుని ప్రసంగముకలదో అదే సందర్భమున ఆంధ్ర మహాభారతము నందును హరిశ్చంద్రుని ప్రసంగము కలదు. ఇందు హరిశ్చంద్రుని పూర్వ కథకుగాని సత్య సంధతకుగాని ప్రాధాన్య

తృతీయ ప్రకరణము

హరిశ్చంద్రోపాఖ్యానము-
తెలుగు కవుల యనువాద దృష్టి

1. ఆంధ్ర మహాభారతము - హరిశ్చంద్రుని ప్రసంగము

2. మారన మార్కండేయ పురాణము - హరిశ్చంద్రోపాఖ్యానము

3. పోతన భాగవతము - హరిశ్చంద్రోపాఖ్యానము

4. సంస్కృత సాహిత్యము - హరిశ్చంద్రోపాఖ్యానము

5. కన్నడ సాహిత్యము - హరిశ్చంద్రోపాఖ్యానము

ఈతని తరువాత వెలసిన ప్రముఖులలో త్రిబంధనునకు సత్యవ్రతుడు జన్మించి త్రిశంకుడని ప్రఖ్యాతి గాంచెను. ఈతనికి హరిశ్చంద్రుడు నతనికిరోహితుడు నతనికి హరితుడు వానికి సుదేవుడు క్రమముగా జన్మించిరి సుదేవుని తరువాత వెలసిన వారిలో సగర చక్రవర్తి పేర్కొనదగి యున్నాడు. ఈతని చరిత్రయుఈతని మనుమడైన భగీరథుని వృత్తాంతమును దెలియని వారుండరు. గంగానదిని తలవగనే భగీరథుడు గుర్తునకు వచ్చును. సగరుడు యాగము చేసి అశ్వమును వదలుటయు అతని పుత్రులు దానిని వెదకుటకేగి బూడిదరాసులగుటయు మనుమడు ప్రయత్నించి విఫలుడు[40] కాగా భగీరథుడు యాగాశ్వమునే గాక గంగను కూడా భూలోకమునకు తెచ్చుటయు లోక విదితము. భాగవతమునందలి గంగావతరణ వర్ణనము మరువరానిది. ఈతని తరువాత తరములో జన్మించిన ఋతుపర్ణుడు పేర్కొనదగినవాడు. ఈతడు నిషధ దేశాధిపతితో స్నేహముచేసి యక్ష హృదయ విద్య నాతనికిచ్చి యశ్వ విద్య నాతని నుండి గ్రహించెనని తెలియుచున్నది. అట్టి ఋతుపర్ణునకు సుదాసుడు జన్మింప నాతనికి శాపవశమున సంతానము లేక పోయెను. అందుచే వశిష్ఠుని ప్రార్థింప నాతడుయు సుదాసుని భార్యయగు మదవతి యందు యాత్మకుడను కుమారుని గనెను. వానికి మూలకుడు జన్మింప నాతడు పరశురాముని ఘోర కుఠారమునకు వెరగొంది నారీ జనంబులచే పరిరక్షింతుండగుటచే నారీ కవచుండన బరగి నిర్మూల నంబయిన రవి కులంబునకు మూలంబగుటచే మూలకుడనియు ప్రఖ్యాతి వహించెను. తరువాత వెలసిన వారితో రఘు మహారాజును వాని కుమారుడు బృధుశ్రమడును వానికి అజుడును పుట్టి ప్రఖ్యాతి గాంచిరి. ఆ యజుని కుమారుడే దశరథ మహారాజు. వాని కుమారులు శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు. ఈ విధముగా హరిశ్చంద్రుని తరువాత వెలసిన ఇరువది యారవ రాజుగా శ్రీరాముడు పేర్కొనబడి యుండెను.[41] దీనిని బట్టి హరిశ్చంద్రుడు అతి ప్రఖ్యాతమైన ఇక్ష్వాకు వంశమునందు జన్మించి అనేక యజ్ఞ యాగాది క్రతువులొనరించి దేవేంద్రుని సభనే అలంకరించి హైందవ సాహిత్యమునందేగాక పండిత పామర భేదము లేక సర్వజనుల హృదయముల యందును నిల్చి కొనియాడబడుచుశాశ్వతమైన యశస్సు నార్జించినాడు.

---

40. పోతన భాగవతః నవస్కంధ–ఆ. 7.

41. హరివంశము.

పరమ పావన మూర్తియు అవతార పురుషుడును నగు శ్రీరాముడు జన్మించి ఇక్ష్వాకు కులమునకే వన్నె తెచ్చెను. హరిశ్చంద్రుడు శ్రీరామునకు పూర్వు డగుటచే అతని తరువాత ఇరువది ఆరవ చక్రవర్తి శ్రీరాముడని భాగవతాది గ్రంధముల వలన తెలియుచున్నది.[39]

ఈ వంశమును గూర్చి అనేక పురాణములు ప్రసంగించుచున్నవి. వానిని పరిశీలించినచో కీర్తిశాలియు పావనుడు నైన మనువు యొక్క ఘ్రాణ వివరము వెంట వచ్చిన ప్రకటితయశుడైన యిక్ష్వాకువు వీరికి మూలపురుషుడని తెలియుచున్నది. అతని కుమారులలో కీర్తిశాలియైన వికుక్షిని శశాదుడని ప్రజలు నుతింప నతడనేక యాగము లొనరించి ప్రీతితో హరిని గూర్చి తపంబు జేసి పుత్రుని గనెను. అతడు ఇంద్ర ప్రేరితుడై రాక్షసుల పురములు జయిం చిన కతమున పురంజయుడును వృషభ రూపుడై యింద్రునకు వాహన మగుట జేసి యింద్ర వాహనుడనియును తనని ఏపెక్కి యింద్రుడు రణంబు జేసిన కతమునకకుత్స్థుడనియు వాసి కెక్కెను. ఈతని వలననే శ్రీరామునకు కాకుత్స్థ వంశజ్ఞుడని పేరు గలిగినది.

అతని తరువాతజన్మించిన తరములో కువలయాశ్వుడు మిక్కిలి ప్రసిద్ధుడై దుందుభిని జంపి దుందుమారుడని వన్నె గాంచెను. తదుపరి వెలసినవారిలో మరల పదునేడవ రాజైన యువనాశ్వుడు మిక్కిలి ప్రఖ్యాతుడై యుండెను. అతనికి నూర్గురు భార్యలున్నను సంతానము కలుగనందున ఋషుల ప్రేరణచే ఇంద్ర యాగంబుచేసి ప్రమాద వశమున యజ్ఞశాలయందుంచిన మంత్రజలము త్రావ నాతని యుదరము వ్రక్కలు చేసికొని యొకబాలుడుద్భవించి యాకలిచే నేడ్చు చుండ నింద్రుడువచ్చి మాంధాతయని తన తర్జనిని బాలుని నోటనిడి నామకరణం బొనరించెను. మాంధాత కడుపున ప్రసిద్ధుడై అనేక బ్రాహ్మణుల బ్రోచి పురుకుత్సుడు నంబరీషుడు ముచికుందుడు నను ముగ్గురు కుమారులను గనెను. అందు పురుకుత్సుడు తాను నాగలోకమునకు గొనిపోబడగా నందు నర్మదయను నాగకన్యను వివాహమాడి యనేక గంధర్వుల సంహరించి తన నాగలోక సంచా రమును తలంచువానికి నరక భయము లేకుండ వరము వడలి తిరిగి వచ్చెను,

---

39. మహాభాగవత నవమస్కంధ-అధ్యా 7.

"చతురంభోధి పరీత భూభువన భాస్వద్బాహు ఖడ్గాగ్రచూ
ర్ణిత వీరారి శరీర భూషిత ధరిత్రీభాగహా ! వల్లభా !

అని విలపించినది. చనిపోయిన పుత్రుని చూచి భార్యాభర్తలు విలపించు విలాపము నిర్దై హృదయములను పిండుచున్నది. ఈవర్ణనలు రసభావభరితములై యున్నవి. ఇవి గౌరనాదుల నాకర్షించె ననుటలో సందేహము లేదు.

ఎన్ని కష్టములు పడినను హరిశ్చంద్రుడు ధైర్యమును త్యజింపలేదు. ముందునకు ధీరుడై ఉత్సాహముతో సాగుచునే యుండెను. అడుగడుగునను కలుగు కష్టములకు మానవ మాత్రుడు గనుక విచారించినను ధీరుడు. కనుక నిలద్రొక్కుకొనెను, స్వార్థమునకై విచారము లేక భార్యా పుత్రుల కొరకై విచారించెను. తన ప్రజలను కన్న బిడ్డల కంటె మిన్నగా తలచెను. రాజు ప్రజల సంబంధమటువంటిది. కాననములకేగు హరిశ్చంద్రుని తోడిదే లోకమని ప్రజలు వెంబడింప స్వర్గమున కాహ్వానిం న యా చక్రవర్తి తన ప్రజల తోడిదే లోకమనెను. చివరకు ఇంద్రాదులను సహితము కరగింపజేసి తను పట్టిన పట్టు నెగ్గించుకొనెను. చనిపోయిన పుత్రుని బ్రతికించుకొనెను. ఈ విధముగ హరిశ్చంద్రుడు సత్య హరిశ్చంద్రుడై కావ్యనాయకుడై ఫలభోక్త యగుట మూలమునందు కంటె మారన కావ్యమునందధికముగ ఫలించినది. మారన కథా ప్రారంభమునందే నిత్య సత్యవర్తి హరిశ్చంద్ర చక్రవర్తి యని తెలిపి నాంది పలికెను.

సత్యవ్రత గరిష్ఠుడును ధర్మకర్మపరిష్ఠుడును నైన యారాజర్షి ప్రజాపాలనము సేయుచు నొక్కనాడరణ్యమున కరిగి మృగయా వినోదంబునం దగిలి చనిచని ముందట నొక్కయెడ "యని మూలమున లేని భావమును మారన ప్రవేశపెట్టెను. సత్య పరీక్షకై ఏగు హరిశ్చంద్రుడు ధర్మ కర్మ విధిష్ఠుడు గనుకనే ఆడుకూయి వినగనే స్త్రీని రక్షించుటకు సమకట్టె నన్నమాట. ఇది హరిశ్చంద్రుని శీలమునకు గీటు రాయి. దీని బట్టియే ముందు కథ యంతయు సాగు చున్నది. వేటకేగిన యా మహారాజు శిష్టదయాళుత్వంబును దుష్ట దమన కుతుకంబు నడర యని మారన మూలమున లేని రెండు సమాసములను నర్థవంతములు ప్రయోగించెను, అడుగడుగునను రాజు పతితల మనముల నాకట్టు కొనుచుండు నటుల మారన చిత్రించినాడు.

మూలమున హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని రత్న పుత్ర స్త్రీ శరీర ప్రాణ రాజ్య ధనములలో నేది కావలయునో కోరుకొను మని అడిగినట్లు కలదు. కాని మారనః-

చ॥. వినుము మునీంద్ర దక్షిణకు విత్తము చాలినంత మున్నయి
చ్చిన యదిగా నెఱంగు మెద శ్రీయను రాజ్యము ధాత్రియుం బురం
బును ధనరాసులు న్సతియు బుత్రడు ధర్మచయంబు నేను నీ
ధనము లె యిందు నీ యధీమంతంబగు నెయ్యది వేడు నావుడున్

హరిశ్చంద్రుడు రాజ్య ధాత్రీ పుర ధన రాసులను సతీ పుత్రులను తనతోపాటు ధర్మ చయమును కూడ పేర్కొనెను. దానికి విశ్వామిత్రుడు „ధర్మము, న్నీవు, న్భార్యయు బుత్రకుండు వెలిగా నీ సర్వ సామ్రాజ్యలక్ష్మీ వాల్లభ్యము మాకు నిమ్మనిన" నిచ్చెనిర్వికారాననః శ్రీవిభ్రాజిత మూర్తియై సమ ఖిక్ర్రపేతి స్థరిశ్చంద్రుడున్॥

అని కలదు. ఇచ్చట మారన ధర్మ చయమును పేర్కొనినాడు. హరిశ్చంద్రునకు తోడై నిలచినది ధర్మచయము మాత్రమే. దానిని విశ్వామిత్రుడు కోరలేదు. అందుచే నా హరిశ్చంద్రుడు సత్యోక్తి నిశ్చయమున సమస్తమును పరిత్యజించి కాననములకేగు చుండెను.

జనులు పురపుర పొక్కు దుఃఖముతో రాజువెంట నడచి రాగా నిందాలోపణము చేయుచు విశ్వామిత్రుడు శైబ్యను మోనెను. హరిశ్చంద్రుని మాట తప్పింప ప్రయత్నించిన ముని అది సాధ్యముకాక అనాడు వారిని రక్షించు రాజు తన భార్యను మోదినచో చలించునని తలచి ఆమెను మోదెను. ధర్మ వీరుడైన హరిశ్చంద్రుడు అది తాత్కాలికమని తలచి శాశ్వత కీర్తికై నిలిచెను. హరిశ్చంద్రుని యీ స్థితియే విశ్వాఖ్య దేవతలను కరగించి వేసినది.

విశ్వామిత్రుడు యజ్ఞము చేయువారిలో శ్రేష్ఠుడైన హరిశ్చంద్రుని రాజ్యము నుండి వెడల గొట్టెను. వీనికే లోకము ప్రాప్తింపను, అని మూలమున నుండి మారన "ఇంకెక్కడి పుణ్యలోకముల కేగెడు నిమ్మునిః సత్య నిష్ఠ బెంపెక్కిన యన్నరేశ్వరుని నేమిటి కిమ్మయి గాని పెట్టెడిన్?."

---

౨ మారన మా-పద్య. 161

అని సత్యమునకే ప్రాధాన్యమిచ్చి పలికినటుల వ్రాసెను. హరిశ్చంద్రుని సత్య సంధునిగా మాటి మాటిగా పేర్కొనుచున్న మారన యిట్లు చేపట్టుట కథా పటుత్వమునకు దోహదము చేయుచున్నది. కాని వైదిక పురాణాది గ్రంథము లన్నియు హరిశ్చంద్రుని యజ్ఞ యాగాదులను గూర్చి ప్రసంగించుచున్నవి. మార్కండేయము కూడ నట్లు చెప్పుట పురాణ ధర్మమని చెప్పవలెను. మారన చేసిన మార్పును కావ్య ధర్మమని పేర్కొనవచ్చును. అందుకొరకే హరిశ్చంద్రుడు తొలగని సత్య ధర్మములు తోడుగ దాలిమి యాది దుఃఖము మనులనిది గూడుచున్ వివిధ ప్రదేశములు దాటెనని మారన వర్ణించినాడు. ఈ పద్యము చావునకు కూడ తెగించిన హరిశ్చంద్రుని శీలమును చాటుచున్నది. చివరకు హరిశ్చంద్రుడు తనంతట తానేన గియును నెందున బొంకు పలుక నాకిదియ నిశ్చయంబు అని చెప్పను. హరిశ్చంద్రునిలో నంతటి యాత్మ విశ్వాసము గూడు కట్టుకొని యున్నది. ఇంకొక పుట్టుకలోనైన బంటునై చండాలునకు దాస్యమొనరించెదనని ధైర్యముగా పలికెను. అతనిలోని ధీరత్వమిచ్చట స్పష్టముగా తెలియుచున్నది.

అందులకే హరిశ్చంద్రుడు అమరేంద్రునిచే నిట్లు కీర్తింప బడెను

"నరుల కగమ్యమై వెలుగు నాకము నీకభిగమ్యమయ్యె నీ
నిరుపమ సత్యధర్మ మహనీయత శాశ్వత దివ్య భోగముల్
దొరకొనియెన్నరేశ్వరా. సుతుండును భార్యయు నీవు నుత్న
రత్నరుచిర సద్విమానము ముదమ్మున నెక్కుడు రండు నావుడున్."

అని ఇంద్రుడు కీర్తించుటచే నింద్రలోకమునకూడ కానరాని సత్య ధర్మ నియతి ఈ భూలోకమందలి రాజులో కాన్పించినది. ఇట్టి హరిశ్చంద్రుడు రాజర్షి.

మారన తన కావ్యములో సత్య ధర్మ నియతికి ప్రాధాన్యమిచ్చి మూలమునకు మెరుగు దిద్దెనని చెప్పవచ్చును. అంతియేగాక కొన్నిచోట్ల మూలార్థము చెడిపోకుండ కాపాడుచు తరువాతి హరిశ్చంద్ర కావ్యములకు మార్గ దర్శకుడు కూడ నయ్యెననుట స్పష్టము.

—o o—

పోతన భాగవతము—
హరిశ్చంద్రోపాఖ్యానము

భారతమునందు వలెనే భాగవతము నందును సందర్భ వశమున హరిశ్చంద్రుని ప్రసంగమేగాక శునశ్శేపుని ప్రసంగముకూడ కలదు. భాగవత ప్రహ్లాద చరిత్రలో[1] శునశ్శేపుని గూర్చి చెప్పబడినది. ప్రహ్లాదుడు రాక్షసుడగు తండ్రి గుణగణములను పొందక విష్ణుభక్తుడై అతనికి కడు విరోధిగ మారజొచ్చెను. అప్పుడు తండ్రి నానావిధముల తనయుని హింసించినను వాని మనముతోపాటు శరీరమును నొవ్వకపోవుటచే విసిగి వేసరి తనలో తాను శునశ్శేపుని తలంచెను. మిక్కిలి పరితపించుచున్న యాతని మనమునకు ఈ సంఘటన జ్ఞప్తికి వచ్చినది. ఇచ్చట ప్రసంగవశమున వచ్చినకథ నవమస్కంధములో[2] విపులీకరింపబడినది.

సంస్కృత భాగవతమున ఐతరేయ బ్రాహ్మణ కథ మాత్రమే వర్ణింపబడినది. కాని పోతన మార్కండేయ పురాణమునందలి సత్యహరిశ్చంద్రుని ప్రసంగమునుజేసి తదుపరి యైతరేయ బ్రాహ్మణకథ వర్ణించెను. దేవీ భాగవత కథ నీతడు తారుమారు చేసినాడు. అందు మొదట ఐతరేయ బ్రాహ్మణమునందలి కథయు తర్వాత మార్కండేయ పురాణమునందలి సత్య హరిశ్చంద్రుని కథయు వర్ణింప బడినవి.

భాగవతములో మొదట ఇక్ష్వాకువంశ వర్ణనమును పిదప త్రిశంకుని వృత్తాంతమును చెప్పబడినవి. ఆ త్రిశంకుని కుమారుడైన హరిశ్చంద్రుని నుండి కౌశికుడు యాగదక్షిణ మిషతో నఖిల ధనమును కొల్లగొని కులహీనుని దగ్గఱ

---

1. ప్రహ్లాద చరిత్ర "అదియునుగాక తొల్లి శునశ్శేపుండను ముని కుమారుండు తండ్రి దనకు నపకారియని తలంపక బ్రతికిన చందంబున."
   పోతన భాగ సప్త[illegible] పుట 31.
2. భాగ నవ్య. స్కం. సప్త అధ్యాయము.
   ప్రచురణ ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి. 1964.

కొలువునకు బెట్టెను. కాని హరిశ్చంద్రుడు బొంకుట కలజడి చెందెను. ఈ విధముగ హరిశ్చంద్రుడు కౌశికునిచే బాధింపబడుచుండెనని యెరిగి వశిష్ఠుడు విశ్వామిత్రుని గృధ్రముకమ్మని శపించెను. విశ్వామిత్రుడును వశిష్ఠుని బకముకమ్మని శపించెను. పక్షిరూపులయ్యును ఆ యిరువురు యుద్ధంబు సేయుచునే యుండిరి. అంత బ్రహ్మ యేతెంచి వారిని సమాధానపఱచి నిజాకృతుల నొందించెను. ఈ రీతిగ మార్కండేయ పురాణ సత్యహరిశ్చంద్రుని కథ సూక్ష్మముగ చెప్పిన పిదప పోతన హరిశ్చంద్రునకు సంతాన హీనత్వమంటగట్టెను. నారదుని పదేశమున వరుణోపాసన నతి భక్తితో జేసి సంతానము పొంది యాగ పశువుగ సుతుని నిచ్చెనదన్న విషయమును కప్పిపుచ్చిన హరిశ్చంద్రుని కథ యిందు కలదు. ఇది పూర్వకథ ననుసరించినను ఇందు పోతన తెనుగుతనము కవితా చమత్కృతియు కానవచ్చుచున్నవి.

హరిశ్చంద్రుడు ప్రత్యక్షమైన వరుణునకు మ్రొక్కి:-

"వరుణదేవ! నాకు వరవీర గుణముల
గొడుకు పుట్టెనేని గొడుకుబట్టి
పశువు జేసి నీవు పరిణమింపగ వేల్తు
గొడుకు నీగదయ్య కొసరులేక." [3]

అని చక్కని తేట తెలుగులో వర్ణించెను. ఇచ్చట రాజు, వరుణుడు సంతాన వరమొసగుటకు ముందు తానే ప్రతిఫలమును సూచించుట వింతగానున్నది. భక్తికి లంచమునకు మెచ్చిన వరుణుడు 'వల్లె' యనెను. తదుపరి తాకపోక లన్నియు నొక పద్యమున వర్ణింపబడినవి:-

పురిటిలోపల వచ్చి పుత్రు వేలుపు మన్న
    బురుడు వెళ్ళనగాని పొసగదనియె
బలురాకమును వచ్చి బాలు వేలుపు మన్న
    బండ్లులేకున్న నభావ్యుడనియె
బండ్లు రాజూచి డింభకుని వేలుపుమన్న
    బడిపండ్లు రాయె నభావ్యుడనియె
బడిపండ్లు పొడమిన గొడుకు వేలుపుమన్న
    బోరుల కాదనక పొసగదనియె
దొడరి యిట్లు కొడుకుతోడి మోహంబున
    బ్రొద్దు గడపుచుండె భూవరుండు
దండ్రి తలపునొంది దనలోన చింతించి
    యింటనుండ కడవికేగె గొడుకు

1, పోతన భాగవతము, నవమస్కంధము. అధ్యాయము 7. పద్య 195

చేరి కులపతి మహర్షిచే సత్కరింపబడును. ఇంతలో హరిణము మరణించుటచే శోకించు కూతురువలన కులపతి మహర్షి విషయము గ్రహించును. తన బాలికచే పెంచబడిన హరిణము హరిశ్చంద్రుని బాణముచే మరణించుట చూచి యతడు మిక్కిలి కోపించి సర్వస్వదానమువలననే యీ పాప ముపశమించు నని రాజునకు చెప్పును. వెంటనే రాజు సర్వమును కులపతి మహర్షికిచ్చివేయును. తరువాత ఆ వనమునందు భయంకరసూకర మొక్కటి బీభత్సము చేయుచున్నదని కుల పతి తెలుపును. దానిని భేదించుటకు హరిశ్చంద్రుడు బయలుదేరును. పిమ్మట కథయంతయు మార్కండేయ పురాణ హరిశ్చంద్రోపాఖ్యానమును బోలియున్నది. ఇందు మొదటి అంకమున మాత్రము కొలది శృంగారరసము ప్రవేశపెట్టుటకు కవి ప్రయత్నము చేసెను. గాని, అది నెరవేరలేదనియే చెప్పవచ్చును. అంతియేగాక యిందు వసిష్ఠుడు దివ్యచక్షువుతో హరిశ్చంద్రుని స్థితిని గ్రహించి అతనిచే పూజలు, జాగరణములు చేయించుటయు మొదలగు విషయములు వర్ణింప బడినవి. హరిశ్చంద్రుడు వేటకేగినప్పు డచ్చట వశిష్ఠుడు కనిపించి విశ్వామిత్రా శ్రమమును ప్రవేశింపరాదని తెలిపినట్లు కల్పింప బడినది. ప్రథమాంకకథ కేవలము క్షేమేశ్వరుని సృష్టియని చెప్పవచ్చును. తరువాత వెలసిన ప్రధానము లగు హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యముల యందెచ్చటను నీ సంఘటన కానరాదు.

దీని ననుసరించి హిందీలో వెలసిన భారతేందుని హరిశ్చంద్ర కావ్యము[2] ఇంద్రసభతోడనే ప్రారంభము చేయబడినది. కాని తదుపరి కథ యంతయు నీ కావ్యమును బోలి యున్నది. చండకౌశిక నాటకమునందు మార్కండేయము ననుసరించి హరిశ్చంద్రుని భార్య శైబ్యయనియు తనయుడు లోహితుడనియు పేర్కొనబడిరి. పురాణ హరిశ్చంద్ర కథల తరువాత సంస్కృత సాహిత్యమున వెలసిన కావ్యములలో నిదియే ప్రప్రథమమని చెప్పవచ్చును. ఈ నాటకము నందలి కథననుసరించి ఆధునిక యుగములో కావ్యములు, నాటకములు, వచన ములు కూడ వెలసినవి.

---

2. హరిదాసు-సంస్కృత గ్రంథమాల-
సత్యహరిశ్చంద్ర నాటక సమాలోచన్,
మరియు టిప్పణీ సహిత్.

లక్ష్మీ శంకర వ్యాస్.

సంస్కృతమున కానవగు హరిశ్చంద్ర కావ్యములు.

1. హరిశ్చంద్ర చరిత్ర[3] ఇది చంపూ కావ్యము. దీనికర్త కాశ్యపగోత్రుడైన గురురాముడు అని తెలియుచున్నది. ఈ కావ్యము తాటియాకులపై వ్రాయబడియున్నది. కథ గౌరన కథను బోలియున్నది.

2. హరిశ్చంద్ర చంపువు [4]:-

దీని రచయిత నారాయణ, ఈతడు గంట గోత్రీయుడు. ఇందు కథావస్తువు కంటెను వర్ణనమునకే ప్రాధాన్య మధికము.

3. కావ్య సముదయము:-

దీని రచయిత వెంకట రమణయ్య. 1944.

ఇందు మూడుకథలు గలవు. దీని కర్త బెంగుళూరు వాస్తవ్యుడు.

1. హరిశ్చంద్రము[5].

2. నాభా నేదిష్ట కథ[6].

3. విశ్వామిత్ర దంత కావ్యము[7].

ఇందు హరిశ్చంద్రుని కథ ఐతరేయ బ్రాహ్మణకథ ననుసరించి వ్రాయబడినది. హరిశ్చంద్రుడు వరుణునిచే వరముపొంది సుతునిగనుటయు పిదప శునశ్శేపుడను బ్రాహ్మణ బాలుని పిలిచి యాగపశువుగా జేసి యాగము జేయుటయు మొదలగు వృత్తాంతములు వ్రాయబడినవి. ఇందు చెప్పుకొన దగిన నూతనత్వము కానరాకపోయినను 1944 సంవత్సరములో సంస్కృతమున నీకావ్యము వెలువడుట విశేషము.

---

3. R.no. 2083 (a) Harichandra Chempu. This is a palm-leaf manuscript in grantha script and contains 128 pages of 2,000 granthas, Government oriental Manuscripts library, Madras.
4. R,No. 6867 Palmleaf Telugu script 70 pages folioes 1-35. 1,200 granthas.
5. S. 2885 G.O.M. Library, M A D R A S.
6. (కాగితముపై వ్రాయబడి యున్నది) by
వెంకట రమణయ్య,
చెన్నరాయ పట్నమ్.
7. 944 by M/s. B.B. Subbaiah & Sons, Press.

కన్నడ సాహిత్యము-
హరిశ్చంద్రోపాఖ్యానము

కన్నడ సాహిత్యమునందు రాఘవాంకుని 'హరిశ్చంద్ర కావ్యము' హరిశ్చంద్ర కావ్య సృష్టికి మకుటాయ మానమని చెప్పవచ్చును. ఇందలి రచనా చమత్కారము, పాత్ర పోషణ, సన్నివేశ సౌరభ్యము, సంభాషణా చాతుర్యము, వర్ణనానిపుణత పేర్కొనదగినవి. ఇతని రచనకు పూర్వము పదియవ శతాబ్దిలో ఆదిపంపని భారతము నందు నారదుడు పాండుపుత్రులకు అశ్వమేధాది యాగ మహిమను తెలుపుచు కృతయుగమునందు హరిశ్చంద్ర చక్రవర్తి నూరు యజ్ఞములు చేసి యావత్తు భూభాగమును పరిపాలించి ఇంద్రునిచే పూజింపబడి నట్లు పేర్కొనెను. ఇది సంస్కృత భారత సభాపర్వ కథకు అనువాదము.

రాఘవాంకుని తరువాత వెలసిన హరిశ్చంద్రకావ్యములన్నియు రాఘవాంకుని కథానుసరణీయములనియె చెప్పవచ్చును. అందు పదునైదవ శతాబ్దమునందలి కుమారవ్యాసుని భారత 'వనపర్వము నందును పదునైదవ, శతాబ్దము నందలి కుమార వాల్మీకి' కన్నడ రామాయణ అరణ్య పర్వమునందును హరిశ్చంద్రుని కథ కన్పించు చున్నది. తదుపరి ఆధునిక ప్రక్రియలలో మహాలింక దేశకేంద్ర కవిచే రచింపబడిన హరిశ్చంద్ర మహారాయన చరిత్ర యక్షగానమును, నంజణ్ణ భాగవత కవిచే రచింపబడిన 'హరిశ్చంద్రోపాఖ్యాన' యక్షగానమును పేర్కొనదగినవి. పైన గద్య గ్రంథములలో 'హరిశ్చంద్రని చరిత్ర', హరిశ్చంద్ర రాయనకథ వాసి గాంచినవి.

గుజరాతీ భాషయందు కూడ క్రీస్తు శకము 1510 ప్రాంతమున రచింపబడిన ధర్మవేదన 'హరిశ్చంద్రరాస' కావ్యము ప్రసిద్ధి వహించినటుల తెలియు చున్నది.[1]

---

1. ప్రథమ స్థలం 15 వ పద్యం.

రాఘవాంకుడు వీరశైవుడు. హంపియందు జన్మించి విరూపాక్షుని భక్తుడయ్యెను 'హరిశ్చంద్రకావ్య'[2] మునందీతడు చతురకవిరాయ హంపియ హరీశ్వరుని వరశుతుడనని విశేషముగా చెప్పుకొనెను. మామయగు మహాదేవుని శిష్యుడు[3]. పంపావిరూపాక్షుని పూజించుచు గురువుని సేవించి నీతడు నాల్గు వేదముల పదునారు శాస్త్రముల పారంగతుడయ్యెను. అఖిలలౌకిక వైదిక విద్యలందారి తేరి కావ్యరచన కుపక్రమించెను.

కాలము:- ఈతని కాలమునుగూర్చి పలువురు పలువిధముల పేర్కొనిరి.

కర్ణాటక కవి చరిత్రకారులు[4] క్రీస్తు శకము 1165 ప్రాంతముగా పేర్కొనిరి.

డా॥ వేంకటసుబ్బయ్యగారు[5] క్రీస్తు శకము 1300గా చెప్పిరి.

డి.ఎల్. నరసింహాచార్యులుగారు క్రీస్తు శకము 1240 గా పేర్కొనిరి.[6]

హరిశ్చంద్ర కావ్య సంగ్రహమునందు క్రీస్తు శకము 1280[7] ప్రాంతముగా వ్రాకుచ్చిరి.

ఇవిగాక పలువురు క్రీస్తు శకము 1165గా [8]పేర్కొనిరి.

ఇందు వెంకట సుబ్బయ్యగారి వాదము పలువు రంగీకరించిరి.

ఎస్. బసవారాధ్య, పండిత ఎస్. బసప్ప[9] గారలు.

---

2. ప్రథమ స్థలం 11 వ పద్యము.
3. కన్నడ రాఘవాంకుని గూర్చి వ్రాయుటకు డా॥ జి. రామచంద్రరావు గారు (రీడరు కన్నడ డిపార్టుమెంటు ఉస్మానియా) ఎంతగానో సహకరించిరి.
4. కర్ణాటక కవి చరిత్ర భాగవతము 1పుట 165.
5. కెలవు కన్నడ కవి గళ జీవనకాల విచారవు పె. 260 మరియు 278.
6. సిద్ధరామ చరిత. పీఠిక (XV-XXII.)
7. హరిశ్చంద్ర కావ్య సంగ్రహ పీఠిక పుట XIII-XIV
8. కర్ణాటక కవి చరిత్ర కారులు.
9. హరిశ్చంద్రకావ్య పీఠిక పేజీ 8. 1969 ముద్రణ

ఈతడు క్రీస్తు శకము 1225 ప్రాంతమున జన్మించి క్రీస్తు శకము 1300 వరకు జీవించి యుండవచ్చునని తెలిపిరి.

పై అంశములను పరిశీలించిన పిమ్మట నీతడు క్రీ.శ. 13వ శతాబ్ది వాడని చెప్పుట తగినదిగా కాన్పించుచున్నది.

హరిశ్చంద్ర కావ్యమే కాక నీతడు సిద్ధరామపురాణ, సోమనాథ చరిత, వీరేశ్వర చరిత, శరభ చారిత[10]. హరిహరమహాత్వ్యయను కావ్యములను సంతరించెను.

ఈతడు రాఘవ, రఘువాంక రాఘవాంకపండితుడని పిలువబడెను. తాను "ఉభయకవి కమలరవి రాఘవాంక పండితుడ" నని చెప్పుకొనెను.

విరూపాక్ష పండితుడు 'చెన్నబసవ పురాణ'ము నందు ఉభయకవి శరభ భేరుండ నెంబ బిరుదాంకితుడ రాఘవాంకుడ! అని చెప్పెను.

రామవాంకుడు 'హరిశ్చంద్ర కావ్యమును సంతరించి హంపీ విరూపాక్షున కంకిత మొనర్చెను. దేవరాజ సభయందు దీనిని పఠించి 'కవిశరభ భేరుండ'ను బిరుదమును నానారత్న భూషణములను బొంది గౌరవముల నందెను[11].

"కృతిగెనామం హరిశ్చంద్ర చారిత్ర"[12] యని పేర్కొనినాడు. [13]ఈ కావ్యమంతయు పదునాలుగు స్థలములుగా విభజింపబడినది. స్థలారంభమునందు మన ఆశ్వాసాది పద్యములవలె గాక 'సూచన' అను పేరుతో 'అస్థల' మందలి గాథ తెలుపబడినది. ఆశ్వాసాంత గద్యములు కూడ నిందు గానరావు. ఇందు వచనము కానరాదు. దేశి ఛందస్సైన 'వార్ధక షట్పది' లోనన్ని పద్యములు శ్రుతి పేయముగ కూర్పబడినవి. ఐదు మాత్రలుగల గణములతో నిండి ప్రాస నియమము కలిగియున్నది.

---

10. ప్రథమ స్థలం 11 పద్య.

10.ఎ. విరూపాక్ష పండిత క్రీస్తు శకము 1584.

11. రాఘవాంక చరిత. సంధి 2 పద్య 24.

12. ప్రథమ 15 ప.

13. రాఘవాంక విరచిత హరిశ్చంద్ర కావ్య సంపాదకుడు. ఎదా. బసవారాధ్య.ఎం ఎ. పండితలనో బసప్ప.

కథావస్తువు:-

మార్కండేయ పురాణ దేవీ భాగవతమునందలి కథా వస్తువును స్వీకరించెను. ఈ కావ్యము తెలుగు సాహిత్యమున వెలసిన గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కృతితో పోల్పదగియున్నది[14]. ఇరువురును శైవకవులె. ఇరువురి కావ్యచమత్కారములును అక్క చెల్లెండ్రవలె సామ్యములై యున్నవి.అ[15]

కావ్య ప్రారంభము:

కావ్యారంభమున కృతిపతియగు పంపా విరూపాక్షుని స్తుతించిన తీరు పేర్కొనదగి యున్నది. ఇందు ఈతని కవితా చాతుర్యము అద్దములోని ప్రతిబింబమువలె స్పష్టముగా కాన్పించుచున్నది. శ్రీపతి సొబగు నుడుపతి కాంతి వాణీపతి చాతుర్యము, దివస్పతి ప్రతాపము సురపతి భోగము, రతిపతి మూడు లోకాతిశయ రూపము, సరిత్పతి గంభీరత స్వాహాపతి తేజము కలిగిన పంపా విరూపాక్షుని వేడుకొనినట్లు కలదు. ఈ స్తుతి పద్యములు ఈతని కవితా చమత్కృతికి ఒక్కొక్క మచ్చుతునకయని చెప్పవచ్చును.

తదుపరి తన గురువగు హంపియ మహాదేవుడు కామక్రోధాది అరిషడ్వర్గమును జయించిన వ్యక్తియని కీర్తించెను [16].

పూర్వకవి స్తుతిలో ఉద్భట, మయూర, కాళిదాస, హలాయుధ, కేశిరాజ, మలహణ, బాణ. భోజ, భల్లట, భారవి మొదలగు వారిని పేర్కొనెను.

ఈతడు మొదట అయోధ్యాపుర వర్ణన చేయుటలో అద్వితీయమైన ప్రతిభను చూపెను. అది భారము వహించుటయందు అమరావతి, సొబగున అలకాపురి, సిరియందు మధురాపురము. దర్పమున అలకాపురము, జవమున యమపురము, రౌద్రమున వురగేంద్రపురము, రచనమున నింద్ర ప్రస్థము అని వర్ణించెను.

---

14. ముందు చర్చించబడును. శారదా మందిర రామయ్యచిరస్తి మైసూరు-4. మొదల నెయముద్రణ 1955. ఎరడ నెయ ముద్రణ 1969.

15. హరిశ్చంద్ర చరిత్ర- ప్రథమ స్థలం పద్య 1.

16. ప్రథమ — — 11.

17. — — పద్యం 14.

[18] ఈ విధముగ పురము వెలుగుచుండ హరిశ్చంద్రుడు సురపతి భోగము, అగ్ని తేజము, రత్నాకరునిగాంభీర్యము, అనిలుని బలము, రుద్రుని వుగ్రత, సూర్యుని ప్రభ, భూమి ధైర్యము, చంద్రుని శాంతి కలిసి రూపొంది శత్రు గణములకు పంచాస్యుడై యొప్పుచుండెనట.[19].

తదుపరి రెండవ స్థలము యింద్రసభా వర్ణనతో ప్రారంభమైనది. వశిష్ఠ కౌశిక వాదోపవాదములలో కౌశికుడు వశిష్ఠునుద్దేశించి పూర్వము హరిశ్చంద్రుడు జలోధర వ్యాధిచే పీడింపబడిన విధము, వరుణుని సంప్రీతుని జేయుటకై తన కుమారునికి బదులుగ శునశ్శేఫుని యజ్ఞ పశువుగ జేసి యాగము చేసిన విధము తెలిపి అట్టి పాతకుని ప్రశంసించుట తగదని పలికెను. [20] ఇచ్చట హరిశ్చంద్రుని పూర్వ వృత్తాంతము కౌశికుని సంభాషణచే సూచింపబడినది. ఒక్క దేవీ భాగ వతమునందు మాత్రమే హరిశ్చంద్రుడు శునశ్శేఫుని కొనితెచ్చి యాగము జేసిన విధము తెలిపి తదుపరి జ్ఞానవంతుడై సత్యనిష్ఠాపరుడై కౌశికునిచే సత్యవాక్పాల నమునకై యిడుమలు పడిన విధము వర్ణింప బడినది. అందుచే రాఘవాంకుడు. దేవీ భాగవత కథను దృష్టియందుంచుకొని దీనిని వర్ణించెనని చెప్పవచ్చును.

తృతీయ స్థలము:-

ఇందు తెలుగు హరిశ్చంద్రోపాఖ్యాన కథవలెనే కథ చెప్పబడినది. హరి శ్చంద్రుడు వేట నెపమున అరణ్యమున కేగుట అచ్చట వసంత వర్ణన - సరో వర వర్ణన [21] జలక్రీడా వర్ణనము మన్మథ పూజా విశేషముగ వర్ణింప బడి నది ఇందు విశేషముగ పేర్కొనబడిన శివపూజ ఈ వర్ణన రాఘవాంకుని శివభక్తిని వ్యక్తము చేయుచున్నది.

షష్ఠశ స్థలమునందు కౌశికునిచే పంపబడిన మాయా వరాహ వర్ణనము దాని తీవ్రతతోపాటు కౌశికుని కోపాగ్నిని వ్యక్తము చేయుచున్నది. [22] తదుపరి చేసిన నాశ్రమ వర్ణనము నన్నయాది కవుల యాశ్రమ వర్ణనను పోలియున్నది.

18. ప్రథమ 39 ప.
19. ప్రథమ 40 ప.
20, ద్వితీయ- 19 ప.
21. చతుర్థం 57 ప. పంచమం-18 ప.
22. షష్టస్థలం పద్య 8, 6, 10- "అడవినడుగలు దెనెగలో డియఘుడి ఘుడిసుత్తలోడ సార్దు పడియకెడ హుత్తబరికోప దిం.

[23]కృష్ణాజినాది దర్శనములు, సింహ శార్దూలాది మైత్రి, విదిత వేద ఘోష పురాణ ప్రసంగములు, తర్క, తంత్ర ఆగమాది విషయ వాదములు వర్ణింప బడినవి.

అచ్చటనుండి కౌశికుని కోపాగ్ని జ్వాలలు విజృంభించినవి. ఏ యగ్నికైనను పవిత్రతయే ధ్యేయమగుటచే కౌశికుని కోపాగ్నిలో హరిశ్చంద్రుని భౌతిక పాపములు కడుగబడి యెన్నియో జన్మముల తపస్సునకుగాని ప్రత్యక్షముగాని ఆది దంపతులగు శివ పార్వతుల దర్శనమైనదికదా! అందులకే సత్య పాలనము మించిన తపస్సు లేదని చెప్పవచ్చును.

నవమస్థలమునందు హరిశ్చంద్రుడు తన పురమునకేతెంచి విశ్వామిత్రునకు తన సర్వమును చూపించుచు యాతనికి యొసంగిన విధము యత్యద్భుతముగ చేయబడినది[24].

అంతటి కఠినుడైన విశ్వామిత్రుని కట్టి గండ, పాపి, నిష్కరుణ, నిర్దయ, మూర్ఖ, నీచ, నీరస, నిర్గుణ యనుచు జనులు పరి పరి విధముల నిందించినారని చెప్పబడినది. దశవాస్థలమునందు క్షుధానములచే మండి వారి కెదురుగ భుగ భుగ వ్యాపించుచు దావాగ్ని యెదురైనది. [25] ఇది సత్యకాంతారమును దహించుటకు వచ్చినదని చెప్పుట రాఘవాంకుని కవితా చమత్కృతికి నిదర్శనము.

చంద్రమతి దావాగ్నిలో ప్రవేశింప నది చల్లారిపోయినది. ముందు ఆమె స్థితికి జాలినొందిన దేవతలు యీామె పాతివ్రత్యమునకు అబ్బురపడి పుష్ప వృష్టిని గురిపించిరి.

హరిశ్చంద్రుడు భార్యా పుత్రులను అమ్ముటకై కాశీపట్టణ పురవీధుల దిరుగుచుండ ఆ పరమసాధ్విని కొనుటకు అగ్నియే బ్రాహ్మణ వేషధారియై

---

23. షష్ఠ ప 35 - 43.

24. నవమస్థలం 3 ప "ఇందు రత్నభాండార విదుహేమ భాండారం
విదుసునాహ వర్గ విదుపట్టి కర్మకుల
విదు బెళ్ళియు గ్రాణవిదు కండెముద్రాణ.
నిదు సర్వశాస్త్రశాలి." — — —

25. దశమ ప. 9 భుగి భుగిలో భుగి భుగితో ధిఠిధిఠితో
ధిటెఢిటిలో

వచ్చెను. కాలకౌశికుడు "వీడు బాలుడగుటచే పనికి నుపయోగింపడు ఈమె వయస్సు మళ్ళినదగుటచే కొనిన ఫలమేమి" యని నిరసించుచునే ధనమిచ్చి గొని పోయెను.

హరిశ్చంద్రుడు ఆత్మ గౌరవమును జాత్యాభిమానమును వదిలి కాటికాపరిగా వెళ్ళుటకు సిద్ధపడెనట. ఆ పరమ పవిత్ర మూర్తిని గొనుటకు యమధర్మ రాజే కాటికాపరిగా వచ్చెను. ఇది హరిశ్చంద్రుని కీర్తిని రెట్టింపు చేయుచున్నది. చంద్రమతి దుస్థితిని తెలుపుటకు "యింటి యజమాని మిక్కిలి గోపిష్టి భార్య మహా మూర్ఖురాలు. కొడుకు ధూర్తుడు. కోడలధిక నిష్ఠురాలు. ఇరుగు పొరుగు వారు మిథ్యావాదులు దుర్జనులు.[26]" అని వర్ణించుట తగియున్నది. ఆ తల్లి కొడుకులు ఆ యింట చచ్చి పుట్టుచుండిరని వర్ణించుట కవి లోకజ్ఞతను చాటుచున్నది. ఇట్టి సామెతలు యెన్నియో యిందు సమయోచితముగ చెప్పబడినవి.

కొడుకరణ్యమున పాముకాటుచే మరణించెనన్న వార్తవిని యామె తన 'రత్నాలద్దము పగిలినదని' వాపోయెను. అచ్చట యింటి యజమానిని పాత్ర లోకములో ఎంతటి క్రూర యజమానులుందురో వారికి మచ్చుతునకయని చెప్ప వచ్చును. దుఃఖముబికి వచ్చుచుండ చెట్టంత కొడుకును పొట్టన పెట్టుకున్న విధిని నిందించలేక తన గతికి విచారించలేక యింటిపని జక్కపెట్టి వారిని తృప్తి పరచి యిల్లు వదలి అరణ్య మార్గము పట్టినది. అర్ధరాత్రి గాఢాంధకారములో ఘల్లూక, జంబుక ఘోర నృకములచే భయంకరమైన అరణ్యములో హరిశ్చంద్రుని పట్టపురాణి యేకాకియై తనయుని శవము వెదకి భుజమున నిడి రోదించుచు స్మశానము చేరినదట. ఇచ్చట నీమెపాత్ర పరాకాష్ఠమునందినది. తన పెన్నిధానమైన భర్త కనబడినచో పుత్రునిగూర్చి యేమని తెలుపవలెనో తెలియక వగచినది. కడుపుతీపి కన్నతల్లికే తెలియునుకదా! ఇచ్చట నామె దుఃఖమును మందానిలరగళిలో వర్ణింపబడెను. 'ఇది ఈతని వర్ణనా నైపుణ్యమునకు పాండిత్య ప్రతిభకు గీటురాయి.[27]. ఆమె శోకమున మన కన్నులయెదుట ప్రత్యక్షము చేయించి గుండె కరగించినాడు. విధి అంతటితో ఆగలేదు. రాజ

---

26. ద్వాదశ స్థ. 20 ప తరువాత 158 పాదములతో వర్ణింపబడినది,

27. ద్వాదశ స్థలము. ప. 3 "బెడియని ఆకోపలేందతి మహా ఃవార్థముగ కడుధూర్త సోసె యాదదధిక నిష్ఠురమనెయ.

కుమారుని చంపెనన్న మిషతో నామెకు మరణదండన విధించబడినది. హరిశ్చంద్రునికే రాజాజ్ఞ, భార్య నిష్కల్మషయని యెరింగినను విధి కెదురీదలేక బంధములన్నియు మాయయని తలచి వీనిని త్రెంచుకొని శివలోకమును చేరు ధ్యాసలో "శివ శివ మహాదేవ" యనుచు కత్తినెత్తి ఆమె కంఠముపై వ్రేసెను.

ఆ శివభక్తుడగు రాఘవాంకుని హృదయమంతయు శివమయమే. ఆ హృదయమున శివుని రూపమును ప్రత్యక్షము చేయించినాడు. పరమ ధార్మికుడు, సత్యమూర్తియైన హరిశ్చంద్రుని తపస్సు ఫలింపజేసినాడు. కెంజెడలతో శశికళాధరుడై సురనదితో ఫలకుండలములతో హృదయమున గిరిజతో పులి చర్మధారియై కాశీ రమణుడు ప్రత్యక్షమాయెను.

హరిశ్చంద్రుడు యెన్నియో విధముల వారిని స్తుతించెను. విశ్వామిత్రుడు తన తప్పు క్షమింపమని వేడుకొనెను. శివుడిట్లు హరిశ్చంద్రునను తెలిపెను. ఆ చండాల వేషమే పవిత్ర వేషము. వాని సేవే గురుసేవ. శవతల బియ్యము తినుట పవిత్రమైన చాంద్రాయణ వ్రతము. శవ దహనమే యజ్ఞము. భార్యను చంపుట ప్రపంచ మాయను జయించుట. [28], భార్యాపుత్రులు తిరిగి చైతన్యవంతులైరి. తిరిగి రాజ్యప్రాప్తి జరిగినది. హర సత్యమేనని నిరూపించుటకే యీ కథ వర్ణింపబడినది. ఆ కథయందు శివభక్తిని ప్రవేశింపజేయుట, హరిశ్చంద్రుని శివభక్తునిగా తీర్చిదిద్దుట రాఘవాంకుని ముఖ్యోద్దేశముగా కాన్పించుచున్నది. కాని పురాణములలో కూడ హరిశ్చంద్రుడు కాశికేగినటులనే చెప్పబడుట చేతను అచ్చట విశ్వేశ్వరుని హరిశ్చంద్రుడు ధ్యానము చేయుట చేతను రాఘవాంకుని శివభక్తి వర్ణన కడు యొప్పిదమైనది.

శివభక్తి వర్ణనతోపాటు ఈతని నగర, అరణ్యవేట, స్మశాన వర్ణనములు కడు ప్రసిద్ధములై యొప్పినవి.

చంద్రమతి, హరిశ్చంద్రుని. కాలకౌశికుని నక్షత్రకాది పాత్రలు తీర్చిదిద్దెను.

విశ్వామిత్రుని కోపము తగు విధముగ వర్ణింపబడినది.

మరియు రచనాశైలి అలంకారయుక్తమై వర్ణనా ప్రాధాన్యమై చక్కని సామెతలతో నిండినను కథాగమనము కుంటుపడక సాగినది.

---

28. చతుర్దశ ప. 7.

చతుర్థ ప్రకరణము

ఆంధ్ర సాహిత్యము_స్వాతంత్ర కావ్య ప్రతిపత్తి

1 గౌరన

2 తెలుగులో గౌరన - కన్నడములో రాఘవాంకుడు

3. శంకరకవి.

4. కంచిపీర శరభకవి.

5. రామ రాజ భూషణుడు

6. అడిదము సూరకవి.

7. హరిశ్చంద్ర కథ - చంద్రమౌళి కవి.

గౌరన కాలము

సాధారణముగా ప్రాచీనాంధ్ర కవుల కాలమును నిర్ణయించుట కష్ట సాధ్యము. ఏ కొద్దిమందినో తప్ప ఇతర కవుల కాలనిర్ణయము అనేకములైన) అభిప్రాయ భేదములకు తానక మగుచుండును. అట్టివారిలో గౌరన యొకడు.

తన గ్రంథ రచనాకాలము స్పష్టముగా క్రీ. శ. 1656 అని చెప్పిన అప్పకవి, గౌరన హరిశ్చంద్ర కథ యందలి ద్విపద పాదములను తన గ్రంథ మున (3-75, 25) నుదాహరించుటచే గౌరన క్రి. శ. 1656 నకు ముందువాడని తెలియుచున్నది. క్రీ. శ. 1556 ప్రాంతము వాడైన చిత్రకవి పెద్దన[1] గౌరన పుత్రుడైన భైరవుని పేర్కొనుటచే నీ తండ్రి కుమారు లిద్దరును క్రీ.శ. 1556కు ముందు వారని తెలియుచున్నది. గౌరన పుత్రుడైన భైరవుని శ్రీరంగ మహా త్మ్యము రని గజాంకుశము రత్నపరీక్షయు నను మూడు కృతులును కవికాల నిర్ణయమున కంతగా తోడ్పడవు. ఇక క్రీ. శ. 1500కు ముందుగా వెలసిన గౌరన నవ[2]నాథ హరిశ్చంద్ర[3] చరిత్రలే మనకు ప్రధానాధారము లగుచున్నవి. నవనాథ చరిత్రయందు :-

"సింగయ మాధవ క్షితి పాల మంత్రి
పుంగవుండై యొప్పు పోతరాజునకు
ననుజాతుడగు నయ్యలామాత్యు కూర్మి
తనయు డుత్తముడు గౌతమ గోత్రజుండు
భ్రమరాంబికా వర ప్రాప్త విచిత్ర
విమల సాహిత్య ప్రవీణాధికుండు
ననఘ చిత్తుడు గౌరనాహ్వయఖ్యాతు"

(గౌర నరనాథ చరిత్ర 5, 6 పుట

---

1. లక్షణ సార సంగ్రహము- 1-3.
2. నవనాథ చరిత్ర - మద్రాసు విశ్వ విద్యాలయము వారిచే ముద్రితము ప్రతి. 1937.
3. హరిశ్చంద్రోపాఖ్యానము. ఆం. ప్ర. సా. అకాడమి 1967.

హరిశ్చంద్ర కథయందుః-

"సింగన మాధవ క్షితి పాల మణికి
మంగళ మూర్తికి మంత్రియై జగతి
బొగడొందు పెద్దన పోతరాజునకు
దగిన తమ్ముడు యశోధను డెల్లమంత్రి
చెట్టిబట్టంగ నోచిన భాగ్యవతికిఁ
జుట్టాల సురభికి సుందరీ మణికి
ఘనుఁడు వల్లభ మంత్రి గంగాంబ గోరి
కనిన పోచాంబకు గారాబు సుతుడు
ధరణి నమాత్య రత్నంబనఁబరంగు
ధరణి మంత్రికి గూర్మి తమ్ముడ ఘనుడ
భూత నాయకపాదపు జాభి రతుడ
గౌతమ గోత్రుడ గౌరనాహ్వయుండ
సరస సాహిత్య లక్షణ విచక్షణుడ
బిరుద విఖ్యాతిచేఁ బెంపొందు వాఁడ" పుట 40

గౌరన తనపై గ్రంథములో తెల్పుకొన్న ఆత్మకథ అంతము సంస్కృతమున లక్షణ శిరోమణి యను గ్రంథము గౌరన పేరిట వెలయుచున్నది. అది అముద్రితము దాని గద్య ఇట్లున్నదిః-

"ఇతి కవినుత వితరణ విజిత పారిజాత పోతనామాత్య సహజాత చాతుర్య గుణాభిరామ శ్రీమదయ్యలు మంత్రి శేఖర గర్భ రత్నాకర శ్రీ గౌరనార్య విరచితాయాం లక్షణ దీపికాయాం ప్రథమ పరిచ్ఛేదః"[4]

గ్రంథావ తారికలోః

అస్తి ప్రశస్తావనిపాలమౌళీ రత్నావతే రంజిత పాదపీఠః
రేచర్ల వంశార్ణవ పూర్ణచంద్రో మహాబల స్సింగయ మాధవేంద్రః
ఆసే తస్య మహామాత్యః స్వామి కార్య దురంధరః
మన్త్రిమి ? (పో)తరాజు ఇతి ఖ్యాతః రాజనీతి యుగన్ధరః[2]

పైన నుదాహరించిన గౌరన స్వవిషయ వృత్తాంతమును బట్టి చూడగా రేచర్ల

4. నవనాథ చరిత్ర పీఠిక x^2 అవియే పుట X1

వంశమున జన్మించిన మహాబలుడైన మాధవుడు గలడు. అతని తండ్రి సింగ భూపాలుడు. ఈ సింగయమాధవ భూపాలుని మహామాత్యుడు పోతరాజు. ఇతని తమ్ముడు అయ్యలామాత్యుడు. వీరితండ్రి పెద్దరాజు, అయ్యలామాత్యునికి గంగాంబ (పోచాంబ)యందు ధరణి మంత్రియు గౌరన మంత్రియునను నిరుపుప పుత్రులుదయించిరి. వారిలో రెండవవాడైన గౌరన సరస సాహిత్య లక్షణ విచక్షణుడు. గౌతమ గోత్రుడు, శ్రీశైల భ్రమరాంబికాదేవి దయవలన సాహిత్య విద్యను బడసిన వాడు.

పై పంక్తులలో సూచితుడైన రేచర్ల సింగయ మాధవునితో గౌరనకాలము ముడివడి యున్నది. పోతరాజును మంత్రిగా నేలుకొన్న సింగయ భూపాలుని శాసన మొకటి యున్నది. అద్దానిని పోతరాజే వ్రాసినాడు. దానిపేరు మాదా నాయని ఉమామహేశ్వర శాసనము "కాలము శక.సం॥ 1298 క్రీ.శ. 1376, ఇందీతడు సింగ భూపతి కుమారుడు. ఇతని యొద్ద గౌరన పెద్దతండ్రి అయ్యలామాత్యు డుండెను.[1] అతని తమ్ముడైన అయ్యలామాత్యుడును నాకాలమున నుండెననుట స్పష్టము. క్రీ.శ. 1400 నాటికి గౌరన జన్మించినను అతడు క్రీ.శ. 1400-1460 నడుమ విలసిల్లెనని చెప్పవచ్చును.

నవనాథ చరిత్ర రచనకు ప్రోత్సాహకుడైన శాంత భిక్షావృత్తి శా.క. 1371 వాడని తెలియుచున్నది. అనగా నీ భిక్షావృత్తి క్రీ.శ. 1449నాటు కావున గౌరన కాలము క్రీ.శ. 1400-1460, 70 నడిమి కాలమని నిశ్చయముగా చెప్పవచ్చును.

—o o—

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము.

గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము తెలుగున వెలసిన మొదటి హరి శ్చంద్రోపాఖ్యాన కావ్యము. తదుపరి తెలుగున వెలసిన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యములన్నియు గౌరన కావ్యానుసరణములే యగుటచేత నాకావ్యమున కంతటి ఘనత కలిగినది. రసము నందుకాని పాత్ర పోషణము నందుగాని, నూతన పాత్రల సృష్టియందుగాని సంభాషణా చాతుర్యము నందుగాని సన్నివేశ సౌల భ్యము నందుగాని నూతనత తదుపరి వెలసిన కావ్యములయందు కాన రానందున దీనిని తెలుగు సాహిత్యమున వెలసిన మొదటి హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము గానే షోడశ కళలు నిండుకొనిన చంద్రబింబమని చెప్పవచ్చును.

వేదకాలము నుండి హరిశ్చంద్రుని కథ ప్రసిద్ధి వహించియున్నను మార్కండేయ పురాణము నందలి సత్య హరిశ్చంద్రుని కథ కావ్యపోషణమునకు తగిన లక్షణములు గల వస్తువైయున్నది. ఈ కథయే కొలది మార్పులతో దేవీ భాగవత పురాణము నందు కలదు. కాని అందు ఐతరేయ బ్రాహ్మణస్థ హరి శ్చంద్ర కథయు నీ సత్యహరిశ్చంద్ర కథయు ముడివేయబడి రెండింటికి సంబం దము సాధింపబడియున్నది. స్కాంద పురాణాంతర్గత కథయని ప్రసిద్ధి వహిం చిన కథ గౌరన కావ్యమున కాధారము. ఈ కథలన్నియు మార్కండేయ పూరణకథాను సరణములై ఆకథకు మెరుగులు దిద్దినవి. కొలది మార్పులు కలిగినను హరిశ్చంద్రుని సత్య సంధతను నిరూపించుటలో మాత్రము ఐక్యము కలిగియున్నవి.[1]

గౌరన చేపట్టిన కథ:- ఒకనాడు సభ తీర్చియుండి ఇంద్రుడు సమస్త ఋషిలోకమును చూచి:-

> "మూడు లోకంబుల మునుమిడి మీరు
> చూడని యట్టి రాజులు మఱి లేరు
> వారకమును చన్నవారిలో నున్న
> వారిలో బుట్టెడివారి లోపలను
> బలికి బొంకని మహీపాలుండు గలడె?"[2]

1. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి సన్మాన సంచిక-పుటలు 48-49
2. గౌరన హ. ప్ర. ఖా. ద్వి 113-117.

అని ప్రశ్నించెను. మునులందరు ఒకరిముఖము లొకరు జూచుకొనుచు సమాధానము చెప్పజాలకుండిరి. అట్టియెడ వశిష్ఠుడు లేచి యీ భువిలో హరిశ్చంద్రునివంటి సత్య సంధుని పొడగానమని పలుక అతనికి ప్రత్యర్థియైన విశ్వామిత్రుడు లేచి:-

"జనపతు లేయూరు? సత్యమే యూరు?
వీనగూడదీమాట విడువుము చాలు"

అని పలికినాడు. ఐతరేయ బ్రాహ్మణ కథయందు వశిష్ఠుడు హరిశ్చంద్రునిచే యాగము చేయించుచుండ విశ్వామిత్రుడు అతనికి వ్యతిరేకముగా శునశ్శేపుని బ్రతికించినాడు. అటులనే హరిశ్చంద్రుని తండ్రియగు త్రిశంకుని కాపాడుటయే గాక తన తపశ్శక్తిని ధారవోసి అతనిని స్వర్గమున కంపినాడు. ఈ కథయందున వశిష్ఠుడు ఆడిన పలుకులకు విశ్వామిత్రుడు వ్యతిరేకించి హరిశ్చంద్రుని సత్యసంధునిగా అంగీకరింపలేదు. అంతియేగాని విశ్వామిత్రునకు హరిశ్చంద్రునిపై నెట్టి కక్షయు నుండినటుల కానరాదు. కాని యీ విషయము పౌరాణిక దృష్టితో చూచిన యెడల హరిశ్చంద్ర మహారాజు సత్యసంధతను లోకమున చాటుటకై విశ్వామిత్రుడట్టి కోపమును ప్రదర్శించెనని తలపు కలుగును. పై విధముగా వశిష్ఠ విశ్వామిత్రులు వాదోపవాదములు గావించుకొని చివరకు తీవ్ర శపథములు బూనిరి. దరుపరి విశ్వామిత్రుడు హరిశ్చంద్రునిపై లేని పగ బూని ఆతనిని ఏవిధముగానైనను బొంకింపవలెనని బయలుదేరి తగని కోరికగా ధనమును కోరినాడు. అయినను వశిష్ఠుని పలుకులకు అనుగుణమగు శీలముగల హరిశ్చంద్రుడు విశ్వామిత్రుడు అర్ఘ్యమునుండి తేరుకొని అవసరము వచ్చినపుడు ధనమును గొనిపోయెదనని పల్కి వెడలిపోయెను అంతట విశ్వామిత్రుడు క్రూర పక్షి మృగజాలములను సృష్టించి హరిశ్చంద్రుని నగరమునకు పంపగా జనులు హరిశ్చంద్రునితో మొర పెట్టుకొనిరి. హరిశ్చంద్రుడు భార్యాపుత్ర మంత్రి పరివార సమేతుడై బయలుదేరి వేటకేగెను. అట్లు వేటకు బయలుదేరిన హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని మాయలో చిక్కి సర్వ రాజ్యమును దానముగా నిచ్చెను. అంతకు ముందే జేసిన యాగ దక్షిణకై హరిశ్చంద్రుడు ఆలు బిడ్డలతో అడవుల పాలగును. ఒక నెల దినములు గడువు కోరిన హరిశ్చంద్రుని వెంట విశ్వామిత్రుడు నక్షత్రకుడను శిష్యుని బంపును. హరిశ్చంద్రుడు కానసములయందు విశ్వామిత్రునిచే కల్పితములైన పడరాని కష్టములు పడి

చివరకు పుణ్యరాశియైన కాశికేగినాడు. అచట భార్యా పుత్రులనమ్మి తాను చండాలునకు అమ్ముడువోయి ఋణ విముక్తుడగును. తదుపరి తన సుతుడు మరణింప చంద్రమతి యాతనిని హరిశ్చంద్రుడు కావలి కాయుచున్న శ్మశానమునకు తెచ్చినది. అచ్చట భార్యాభర్తలిరువురు నొకరి నొకరు గుర్తించు కొందురు. భార్యా పుత్రులను గుర్తించినను హరిశ్చంద్రుడు తన కర్తవ్యము నెఱింగి తనయుని శవ దహనమునకై వలయు మాడయు పాత వస్త్రమును తెమ్మని భార్యను కాలకౌశికుని గృహమునకంపెను. అచ్చట విశ్వామిత్రుని మాయయందు చిక్కుకొనిన చంద్రమతి మరణశిక్ష విధింపబడి హరిశ్చంద్రుని చెంగటకు కొనిరాబడినది. తన భార్య యెట్టిదో యెఱిగిన హరిశ్చంద్రుడు సమయమునకు కర్తవ్యమునకు కట్టుబడినవాడై భార్యను చంపుటకు ఉద్యుక్తుడయ్యెను. సర్వ విధముల నోటమి గాంచిన విశ్వామిత్రుడు తుది ప్రయత్నముగా హరిశ్చంద్రుడు ఖడ్గము నెత్తినపుడాతనిని నివారించుటకై ఎన్నియో ప్రయత్నములు చేయును. కాని హరిశ్చంద్రుడు పట్టిన పట్టు విడువక తన ఖడ్గముచే నామె కంఠనాళము తెగవేయ ఆ వ్రేటు పూదండయై ఆమె కంఠమున వెలుగొందును. ఆశ్చర్య చకితుడైన హరిశ్చంద్రుడు మరల ఖడ్గమునెత్తి వేయబోగా పరమేశ్వరుడు ప్రత్యక్షమై వారిని కాపాడును.

ఈ కథా భాగమును చేపట్టిన గౌరన, తన కవితా చమత్కృతి గాంచి కవులందరును హర్షించి శిరః కంపంబు సేయ వర్ణనా కల్పనా చమత్కృతులతో కావ్య సృష్టిని గావించెను. ఇది యపూర్వము. ఇందలి పాత్రలు సన్నివేశములు సజీవములు. శివకవి యైన గౌరనార్యుని హరిశ్చంద్రోపాఖ్యానము దేశీయచ్ఛందమైన ద్విపదలో రచింప బడినది. ద్విపద కవి చక్రవర్తియు శివ కవియు నైన పాల్కురికి సోమనాథుని తరువాత వెలసిన గౌరన యాతని ననుసరించి హరిశ్చంద్ర కావ్యమును ద్విపద కావ్యముగా తీర్చి దిద్దినాడు. ద్విపద రంగనాథ రామాయణము వలెనే యిదియు ప్రజల మనంబుల చూరగొన్నది. ద్విపద రచనకంటె చంపూకావ్య రచనమే ప్రౌఢమైనదనియు మిన్నయైనదనియు తలచు వారు గౌరన కావ్యమును చూచిన అట్లు పలుకజాలరు. ద్విపద కావ్యము పాండిత్య ప్రతిభలకు విలువ నీయరాదనువారుండినను గౌరన కడు సాహసముతోడనే అపూర్వ కావ్యసృష్టిని చేసి ద్విపద కావ్యమునకు శాశ్వతకీర్తి నాపాదించినాడు. ఈ ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానమును గూర్చి శ్రీమతి డా॥ యశోదారెడ్డిగారిట్లు

వ్రాసి రి. ఇందలి రచన సరళమయ్యు నతి ప్రౌఢమును సుందరము నైనది ద్విపద గౌరన కనుసన్నల మెలగి నడయాడుచుండును. సూత్రధారుడాడింప బెక్కు జాడలనాడు బొమ్మ పగిది దిరుగుచుండును. ఇందలి పాత్రలు సజీవములై తమ తమ బహిరంగ స్వరూపములను ప్రదర్శించుచుండును. ఇతనికి దేశీయమైన తెలుగు రచనపైగల యధికార మింతింతయనరాదు. ఈతని రచన యొకప్పుడావేశ పూరితమై పాల్కురికి సోముని దలపింప జేయుచు మఱొకప్పుడు గంభీరమై లోతు తెలియనీయక సాగి వేరొకప్పుడలంకార శోభితమై కులుకుచుండును.[2]"

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము రెండు భాగములుగ విభజింప బడినది. ప్రథమ భాగమునందు 2448 ద్విపదలును ద్వితీయి భాగమునందు 3024 ద్విపదలును[2] గలవు. ఇది దైవ ప్రార్థనతో ప్రారంభింపబడి ఫలశ్రుతితో నంతమైనది. ఇందు హరిశ్చంద్రుడు సమస్త రాజ్యమును దానము చేసి కాశికి చేరు వరకు మొదటి భాగమునందును మిగిలిన కథ ద్వితీయ భాగము నందును చర్చింప బడినది.

గౌరనకృతులు:- గౌరన శివకవియైనను వీరశైవుడు కాక ద్విపద హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమునే గాక నవనాథ చరిత్రమును గూడ వ్రాసెను. ఈతడే ద్విపద కావ్యములనుగాక లక్షణ దీపికయగు గ్రంథమును గూడ రచించి నట్లు తెలియుచున్నది. ఈ లక్షణ దీపిక ననుసరించియే యాతనికి సాహిత్య లక్షణ చక్రవర్తియను బిరుదము కలిగెనని పలువురి తలపు కాని హరిశ్చంద్రోపాఖ్యానమునందు గౌరన

"పరమ సాహిత్య లక్షణ విచక్షుడ
బిరుద విఖ్యాతిచే బెంపొందువాడ"

నని మాత్రమే పేర్కొనినాడు. ఇందతని రచనలను పేర్కొనలేదు హరిశ్చంద్రోపాఖ్యాన ద్విపద కావ్యము వ్రాసిన పిదప నాకావ్యములను వ్రాసి యుండవచ్చును. అంతియే గాక ఇందు కావ్యాంత గద్యము కానరాదు. ద్విపద చ్ఛందమునందే రచన సర్వము కొనసాగినది.

నవనాద చరిత్రము శ్రీశైల మల్లికార్జున దేవునికి అంకితము చేయబడినది. ఇది కేవలము శివభక్తుల నిరిత్రయే యనియు శివ మాహాత్మ్యమును తెలుపు

2. ద్విపద వాఙ్మయము, డా. పి. యశోదారెడ్డి - కళాస్రవంతి ప్రచురణ- 1972.

గ్రంథమనియు చెప్పవచ్చును. కాని ఇందు సందర్భవశమున రామాయణ కథ కూడ చెప్పబడియున్నది. అందుచేతనే గౌరన వీరశైవుడు కాదని తెలియవచ్చును. ఈ నవనాథ చరిత్రము చంపూ కావ్యముగా గౌరనకు పూర్వుడైన శ్రీగిరి కవి వ్రాసినట్లు తెలియుచున్నది. దీనిని గూర్చి ఆరుద్రగారి గ్రంథమున ఇట్లు పేర్కొన బడినది.[1].

ఈ నవనాథుల చర్యలకు ప్రధాన రంగము మహారాష్ట్రముగా గనపడు చున్నది అని కోరాడ రామకృష్ణయ్యగారు వ్రాసిరి. ఈ నవనాథ చరిత్ర యందు ఆదినాథుడు శివుడు. మీననాథుని ప్రథమ శిష్యుడు చౌరంగి. ఈతడు మాళవ దేశాధిపతియైన రాజరాజనరేంద్రుని కుమారుడగు సారంగధరుడు. అతడు సవతి తల్లియగు చిత్రాంగి మాయలో చిక్కగా నతని కాళ్ళను, చేతు లను నఱుకబడును. అట్టి సమయమున మీననాథుడు వచ్చి అతనిని కాపాడి, సిద్ధునిగా మార్చును. ఈతడే చౌరంగి. ఈ సారంగధరుని చరిత్ర తెలుగు దేశమున మిక్కిలి ప్రసిద్ధి వహించి యున్నది. కాని ఈ కథలోని రాజరాజ నరేంద్రుడు రాజమహేంద్రవరమును పరిపాలించు చోళరాజు. అదే భేద మున్నది. కాని తదుపరి కథలో నెట్టిభేదమును కానరాదు. నేటికిని రాజమహేంద్ర వరమున సారంగధరునిమెట్టయని పిలువబడు నొక కొండ గలదు. అచట సారంగధరునకు శిక్ష విధింపబడి కాలుసేతులు నరుక బడినవని యచటివారు చెప్పుదురు. కాని నవనాథుని చరిత్రయందు మాళవ దేశాధిపతియని పేర్కొన బడు కారణమూహింపరానిది. చౌరంగి కాకుండ మీననాథునకు మరియొక ఆరు గురు శిష్యులు కూడనుందురు. వీరి కథయే నవనాథుల చరిత్ర.

కావ్యారంభము:- గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము దైవప్రార్థనతో ఆరంభము చేయబడినది. ఈతడు శివకవి యగుటచే నా శివ ప్రార్థనతోడనే కావ్యారంభము చేసెను. శివదర్శనముతోనే కావ్యాంతము చేసెను.

"శ్రీ గిరిజా ధీశ శ్రీగిరి నాథ
నాగ చర్మాంబరు నాగ కేయూరు
బాణ వత్సలుఁబంచబాణ సంహారు
వాణీశ వినుతు గీర్వాణేశ వంద్యు ?
గంధర్వ కిన్నర గాంధర్వలోలు"[3]

ఇది యాతని కావ్యారంభ ప్రార్థన. పూర్వకవి స్తుతిలో కాళిదాసుని ద్విపద కావ్య చక్రవర్తియైన పాల్కురికి సోమనాథుని ఇందు పేర్కొనక పోవు టకు గల కారణము తెలియరాదు. ఇందు

"చెలగి ఋగ్వేద ప్రసిద్ధుడై జగతి
వెలయ హరిశ్చంద్ర విభు పుణ్యచరిత[2]

యని పేర్కొనినాడు. ఈతడు చేపట్టిన కథ మార్కండేయ పురాణ ప్రసిద్ధ మైన దైనను వేద ప్రసిద్ధుడుగదా హరిశ్చంద్రుడు! ఈతడు సూర్య వంశ చక్రవర్తి త్రిశంకు నందనుడు, ఋగ్వేదమును ఐతరేయ బ్రాహ్మణమును సర్వ పురాణములును ఈ విషయమును అంగీకరించుచున్నవి. ఐతరేయ బ్రాహ్మణస కథలో హరిశ్చంద్రుని సత్య సంధునిగా చెప్పక పోయినను ఈతడు సూర్యవంశ చక్రవర్తి త్రిశంకునందనుడు. గౌరన చేపట్టిన కథానాయకుడును హరిశ్చంద్రుడు. సూర్యవంశ చక్రవర్తి, త్రిశంకు నందనుడు. అట్టి ప్రసిద్ధుడగు హరిశ్చంద్రుని చరిత్ర ఋగ్వేద ప్రసిద్ధమైనదని గౌరన పేర్కొనుటలో గౌరన నిశిత పరిశీల నత్వము తెలియుచున్నది. ఇటులనే ఈతడు

"కవితా చమత్కృతి గాంచి హర్షించి
కవులందరును శిరః కంపంబు సేయ
బచరించి వీనుల పండువు గాగ"

కావ్యరచన గావించెదనని మహాధైర్యముతో పేర్కొనినాడు. తన కాలమందు ద్విపద కావ్యమునకు పాండిత్య ప్రతిభలక్కఱలేదని వాదోపవాదములుండ వచ్చును. అట్టియెడ శివకవియైన గౌరన దేశీయచ్ఛందమైన ద్విపదలో హరిశ్చంద్ర కావ్య రచన గావించెను. కావున దానిని నిరసించు పెద్దలు తన కవితా

3. గౌ. హరి. ద్వి. ప్ర. ఖా. ద్వి. 29-30.
2. గౌ.ర.హ. కావ్యాహరంబు

చమత్కృతి జూచి హర్షించి తప్పక హరిశ్చంద్రోపాఖ్యానమును మెత్తురన్న భావమందు కానవచ్చుచున్నవి. కవులు తమ కావ్యమును మెచ్చి సంతసించి శిరఃకంపము సైయుదురని ఎంతో ధైర్యముతో బలికిన తథ్యవచస్కుడు మహాకవి గౌరన.

కావ్యసందర్భము:- ద్వైతవనములో నున్న ధర్మజునితో మార్కండేయ మహర్షి యీ కథ చెప్పుచున్నట్లు కలదు. ఇట్టి సందర్భ మితర పురాణ హరిశ్చంద్రోపాఖ్యాన కథలయందెచ్చటను కానరాదు. మార్కండేయ పురాణము నందు జైమిన్యాది మహర్షులకు ధర్మ పక్షులీ కథ చెప్పుతున్నట్లు కలదు. కాని మహాభారతమున అరణ్యపర్వమునందు ద్వైత వనమునందున్న ధర్మరాజాదులతో బృహదశ్వుడు ఈ కథను చెప్పినట్లు కలదు[4] కాని యెచటనో ఒక భారతపు ప్రతియందు నలకథతో బాటు హరిశ్చంద్రోపాఖ్యానము గూడ చెప్పి ధర్మరాజు నూరార్చినట్లు కలదని నలోపాఖ్యాన పీఠికలో వజ్ఝల చిన సీతారామశాస్త్రిగారు పేర్కొనిరి. కాని వారే అది ప్రక్షిప్త భాగమై యుండ వచ్చునని కొందఱభిప్రాయ పడుచున్నట్లు కూడ వ్రాసిరి.[5] ఆ కథా సందర్భము నకును గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమునకు నెట్టిసంబంధము కానరాదు. అంతియే గాక మహాభారతారణ్యపర్వ చతుర్థాశ్వాసము నందు కామ్యక వనములో నున్న ధర్మరాజాదుల యొద్దకు మార్కండేయుడు వచ్చి దుఃఖోపశమనము గావించి నట్లు కలదు. దీనిని బట్టియే గౌరన

"కామ్యక వనములో నున్న ధర్మజునితో బృహదశ్వుడు హరిశ్చంద్ర నల కథలను జెప్పినట్లు కొన్ని సంస్కృత భారతపు ప్రతులయం దగుపడుచున్నది. ఒక్క నలకథ మాత్రమే చెప్పబడినట్లనేకములగు భారతపు ప్రతులయందు గలదు. ఆంధ్ర భారతము నందును నా సందర్భమున నొక్క నలకథయే యగ పడుచున్నది. మరియు నెల్ల ప్రతుల యందును నిక్కథ యగపడు కుండుటచే-తన ఉన్న సంస్కృత భారతపు ప్రతులయందు కూడ ఈ కథ పూర్తిగా లేక యతి సంక్షిప్తముగా నుండుటచేతను నిది యందు ప్రక్షిప్తమని కొందరభిప్రాయ పడుచున్నారు.

---

4. ఆంధ్ర మ. భా. అర. ద్వి. అ. 49 (వావిళ్ళ ప్రింటు)
5. హరిశ్చంద్రోపాఖ్యానము. పీఠిక పుట 53-5 వజ్ఝలచిన సీతారామ శాస్త్రిగారు

"పునరావతు వక్ష్యామి యస్త్వతో దుఃఖతో నృపః
తం శ్రుణుష్వ మహారాజ సర్వ దుఃఖాపనుత్తమే॥

మహాభారతము నలోపాఖ్యానము
పర్వ-77 అధ్యా. బొంబాయి
నాగరప్రతి 1908.

ద్వైత వనమున నున్న ధర్మరాజుతో మార్కండేయ మహర్షి ఈ కథను చెప్పుచున్నట్లు కల్పన కావించెనని తలంపవచ్చును.

వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదములు :-

గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమునందు కథాప్రారంభమున ఇంద్ర సభలో వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదములను కథాంతమందు ఆడిబక రూపములో వారి యుద్ధమును వర్ణింపబడియున్నది. మార్కండేయ పురాణము నందు ఇంద్ర సభయు అందు వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదములును వర్ణింప బడక అరణ్యమున తపము చేయుచున్న విశ్వామిత్రుని కోపమునకు హరిశ్చంద్రుడు గురియై సర్వమును దానము చేయుట మాత్రము వర్ణింపబడినది. కాని సత్య హరిశ్చంద్రుని కథను వర్ణించిన సకల హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యముల యందును కౌశికుడు తనకోపముచే హరిశ్చంద్రుని రాజ్యముగాని అడవులపాలు చేయుటయు తదుపరి హరిశ్చంద్రుడు కాశి చేరుటయు అచ్చట భార్యాపుత్రులను బ్రాహ్మణున కమ్మి తాను చండాలున కమ్ముడు పోవుటయు చివరకు దైవసాక్షాత్కారము పొందుటయు వర్ణింపబడినది. ఈ కథావస్తువు నంతటిని మార్కండేయ పురాణము నుండియే సకల కావ్యములును గ్రహించెనని చెప్పక తప్పదు. కాని తదుపరి వెలసిన కథలలో కౌశికుని మాయలధికమై యవి హరిశ్చంద్రుని సత్యసంధతను ప్రకాశింపజేసినవి. అందుచే మార్కండేయమునందలికథ మేలిమి బంగారమనియుదానిని దేవీభాగవతాది పురాణములు చేపట్టి గౌరనాది కవుల కాధారములుగా నందించెననియు చెప్పుట యుక్తము. ఇంద్రసభయందు వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదము దేవీ భాగవతమునందు కానవచ్చుచున్నది. తదుపరి స్కాందపురాణ తీర్థ ఖండస్థమని పేర్కొనబడిన కథలో కూడ నీ సంఘటనము వర్ణింపబడియున్నది. దానిని చేపట్టి గౌరన ఈ సంఘటనములకు మెరుగులు దిద్ది

నాడు. ఇంద్రుడు చింతామణి భద్రపీఠమునందు ఆసీనుడై యుండెను. దిక్పాలకులు కిన్నెర గంధర్వాదులు, సకల మునివరులును అతనిని కొలుచుచుండిరి. అట్టియెడ ఇంద్రుడు నమ్మునులను కని "ప్రసంగోక్తి నపుడొక్క మాట" పలికినాడు.[6] అనగా ముందు రాబోవు పరిణామ మాతనికి తెలియదు. అందునను విశ్వామిత్రుడంత తీవ్రముగా పట్టించుకొనునని తలపలేదు. మాటల సందర్భమున మునులను చూచినప్పు డాతని కేదో తలపు కలిగినది. అందులకే మునులతో పలికినాడు. నమ్మునులు త్రిలోక సంచారులు. తపోబల సంపన్నులు. సర్వ విషయజ్ఞులు. అందులకే వారితో పలికినాడు. ఆ అడుగుటలో కూడ ఇంద్రుడెంతయో నేర్పరితనము చూపెను:-

"మూడు లోకంబుల మునుమిడి మీరు
చూడని యట్టి రాజులు మరి లేరు
వారక మును చన్న వారిలో నున్న
వారిలోఁ బుట్టెడి వారిలోపలను
బలికి బొంకని మహీపాలుండు గలడె?
తలపోసి చెప్పుడిందఱు నట్టివాని".[7]

మునీశ్వరులు త్రిలోక సంచారులు. అందుచే వారు చూడనియట్టి రాజులు మరి లేరు. అని రాజుల సంగతిని మాత్రమే ప్రశ్నించినాడు. యజ్ఞ యాగాదులు చేయించుటయే గాక లోక కల్యాణము నాకాంక్షించువారు మునీశ్వరులు. చక్రవర్తులకు కుల గురువులు మునీశ్వరులు. అందులో వశిష్ఠుడు సూర్యవంశ చక్రవర్తులకు గురువు. అందులకే రాజులకును వారికిని సంబంధము. అట్టియెడ మున్ను పాలించిన చక్రవర్తులలోగాని నేడున్నవారిలోగాని ముందు రాబోవు వారిలోగాని పలికి బొంకని రాజు కలడేని పేర్కొనుడని యింద్రుని సంప్రశ్నము. అనగా వాగ్దానము చేసి మరిచిన రాజున్నచో తెలుపుడనినాడు. ఐతరేయ బ్రాహ్మ కథలో హరిశ్చంద్రుడు పలికి బొంకిన చక్రవర్తి దానికి వ్యతిరేకముగా కల్పింపబడినది. ఈ పలికి బొంకిన మహీపాలుండు అను దానిపైననే ముందు వర్ణింప

6. గౌరన ద్వి. ప్ర. ఖా. ద్వి 112
7. గౌరన హ. ద్వి. 113-118

బడిన హరిశ్చంద్రుని సత్యసంధత యాధారపడియున్నది. అంతియేగాక ఇంద్రుడు "తలపోసి చెప్పుడిందరు నట్టివాని" అని అడిగినాడు. అప్పుడు మునీశ్వరులందరు ఒకరి ముఖము లొకరు చూచుకొనిరి. ఇచ్చట గౌరన కల్పన అత్యద్భుతమై యున్నది. నాటకములోవలె పాత్రలను మన కన్నుల యెదుట నాట్య మాడించినాడు.

"వినియు విననట్లు విస్మయం బంది
చ్యవను డూరకయుండె, శార్ఙ్గవుండు
నవుడు కొఱికెను, నీళ్లు నమలెఁగశ్యపుడు
వామదేవుఁడు నేల వ్రాసె, మరీచి
సోమరియై మీదు సూచుచు నుండె
గౌతము డత్రికి గనుగీటె నతడు
శాతాత్యకుని బల్కు సన్నఁగావించె
నాతడగస్త్యుని నల్లన గోఁకె
నాఁతడు జమదగ్ని నదిమె హస్తమున".

ఇందు విషయ ప్రాధాన్యము వర్ణింపబడెను. ఇంద్రుని ప్రశ్నలోగల విషయ సమస్య మునీశ్వరుల చేష్టలను బట్టి అర్థమగుచున్నది. అనగా మునీశ్వరులకే గాని యితరులకు నావిషయము తెలియదు. అయినను వారికి నది విషమ సమస్య యైనది. అందు వసిష్ఠుడు మాత్రమే ఆ సమస్యకు సమాధాన మిచ్చుటచే నాతని ప్రాధాన్యము సూచింపబడెను. ఆప్రశ్నను వినినను చ్యవనుడు విననట్లు నటించెనట. శార్ఙ్గవుడు పెదవి కొఱికికొనెను. కశ్యపుడు నీళ్ళు నమలెను. వామదేవుడు వేలితో నేలవ్రాసినాడు. మరీచి సోమరియై మీదు సూచుచు నుండెను. ఈ విధముగా నీ వర్ణన పాఠమునప్పచెప్పలేని విద్యార్థి పరిస్థితిని తలపించుచు సహజసుందరమై యొప్పినది. అప్పుడు సభలో మిక్కుటమైన కలకలము చెలరేగెను. వశిష్ఠుడు తన వారిని చేతినెత్తి వారించి పలికిబొంకని చక్రవర్తిగా హరిశ్చంద్రుని పేర్కొనినాడు. ఆ పేర్కొనుటలోను విశేష మున్నది. ఎన్ని విధముల హరిశ్చంద్రుని స్తుతింపవలెనో ఆముని అన్ని విధముల స్తుతించినాడు. మహా విక్రమోన్నతుడును, షోడశ మహాదానవినోదియు, వినయ భూషణుడును, వివేక సంపన్నుడును, అపూర్వ చక్రవర్తులలో మున్నెన్నదగు

చక్రవర్తియు, త్రిశంకుని కుమారుడు. సూర్యవంశ చక్రవర్తి యనుటలో హరిశ్చంద్రుని ప్రాధాన్య మంతయు కీర్తింప బడినది. ఇట్టి కీర్తిమంతుడు హరిశ్చంద్రు డగుటచేతనే ఋగ్వేదకాలము నుండి నేటి వరకు కీర్తింపబడుచున్నాడు. "అంబుజ ధ్వనికి గనలి సింహము మాటు గర్జించినట్లు" విశ్వామిత్రుడు గర్జించినాడు. హరిశ్చంద్రుని తండ్రియగు త్రిశంకుని కథలో వశిష్ఠునకు విశ్వామిత్రుడు వ్యతిరిక్తుడు. అందు త్రిశంకుని కులగురువైన వశిష్ఠుడు త్రిశంకుని తప్పిదములకు శపించుచుండ విశ్వామిత్రు డాదుకొనినాడు. సత్యవ్రతుడే మూడు శంకలు కలిగి యుండుటచే త్రిశంకుడయ్యెనట[8] అంతియేగాక ఐతరేయ బ్రాహ్మణ హరిశ్చంద్రుని కథయందును వశిష్ఠుడు హరిశ్చంద్రునిచే చేయించు యాగమునకు వ్యతిరేకముగా శునశ్శేపుని కాపాడినాడు. అంతియేగాక విశ్వామిత్రుడు తన కోపముచే వశిష్ఠుని నూర్గురు పుత్రులను చంపిన విషయము పురాణ విదితమే. అట్టియెడ ఒకే సభలో నిరువురు నుండ విశ్వామిత్రుడు వశిష్ఠుని పలుకులను ఖండించుట సహజమే కదా! విశ్వామిత్రుడు హరిశ్చంద్రు నొక సామాన్య రాజుగా లెక్కించినాడు. క్షత్రియులు మాంస భక్షకులై మత్తులై వర్తిల్లుట సహజమే! అందుచేతనే విశ్వామిత్రుని మనము అంతకంటె ఆలోచింపలేకపోయినది.

"మత్తులై వర్తిల్లు మానవేశ్వరులు
సత్తుగా బొంకుట సత్య మెయ్యదను
జనపతులేయూరు ? సత్యమేయూరు ?
వినగూడ దీమాట విడువుము చాలు".[9]

అని విశ్వామిత్రుని పలుకు. జనపతులకును సత్యమునకును చాల దూరమని యాతని యూహ. అంతియేగాక సూర్యవంశరాజులకు పురోహితుడవు గాన వారి తిండితిని నీవు వారింటనుండి యిట్లు పలికినాడవని విశ్వామిత్రుడు వశిష్ఠుని పలుకులను కొట్టివేసినాడు. ఈవిధముగా వారిరువురి వాదోపవాదములును పెరిగినవి. చివరకు తీవ్రరూపముదాల్చినవి. తుదకు తనవాదమును బలపరచుకొనుటకై వశిష్ఠుడు విశ్వామిత్రుని వంటి మునులు వేయిమంది కలసి మాయలు పన్ని

8. భాగవతము. పోతన. స్కం. 9. అధ్యా. 7. ప. 191

9. గౌరన ద్వి. ప్ర.భా. 150-162

యిడుమల పాలుజేసినను హరిశ్చంద్రుడు చెలింపడని పలికినాడు. ఈ మాటతో కథా పటుత్వము పేర్కొనబడినది:-

"మనసున వాక్కున మది చేతలందు
గలలో నైనను గలవిరింతలను
మెలకువ వచ్చిన నవ్వులకైన
గులపతి బాసిన గొడుకు వోయినను
దలమీదవచ్చిన దాలిమి దూలి
మఱచి తానాడిన మాట బొంకినను"[10].

అని ముందు రాబోవు కథాగమనము ననుసరించి ముఖ్యవిషయములు గౌరన సూచించినాడు. ఈ విషయములపైననే సత్యహరిశ్చంద్రుని కథ అల్లబడినది. హరిశ్చంద్రుడు మనసునను వాక్కునను చేతలయందును చివరకు కలలోనైనను నవ్వులాటకైనను బొంకడు. అంతియేగాక ధనము పోయినను కులసతిని, కొడుకును బాసినను సత్యము తప్పడని ఆతనిని గూర్చి చెప్పుట జరిగెను. అదియే సత్యహరిశ్చంద్రుని శీలము. అట్లు చేయక హరిశ్చంద్రుడు పలికి బొంకినచో వశిష్ఠుడు తానేమి చేయునో ప్రతిజ్ఞచేసినాడు. హరిశ్చంద్రుని యెడల వశిష్ఠున కెంత విశ్వాసము కలదో ఇచ్చట తెలియనగుచున్నది. సకల మునులును నవ్వ బ్రాహ్మణ్యమును వదలి తపమును వేదశాస్త్రములను మరచి నెన్నుదుట పవిత్రమైనట్టి పంకము దాల్చి గార్ధభము నెక్కి దక్షిణాభిముఖుడనై పోయెద వశిష్ఠుని ప్రతిన:-

"మఱి నీవు నవ్వ బ్రాహ్మణ్యమునకు దొలగి
తపమును వేదశాస్త్రములును మఱచి
యుపవీత సూత్రంబు లాగి బుచ్చివైచి
జపమును సంధ్యాది సత్క్రియ లుడిగి
వపనమై యధ్యాత్మ వాసన మాని
విపుల వల్కలములు విడిచి నెన్నుదుట
నపవిత్రమైనట్టి యంకంబు దాల్చి
ఘన గార్ధభము నెక్కి కష్టమానవుని

10. గౌరన ద్వి.ప్ర.భా. 270-275.

పునుకలో మద్యంబు బోసి త్రావుచును
జనులెల్ల నేవగింపగ దలవాంచి
కొని దక్షిణాముఖుండనై చనుడు"[11]

అని వశిష్ఠుడు మునిభావము వదలి సామాన్య మానవుని వలె పలికి నాడు. ఇందు గౌరన కాలము నాటి సాంఘికాచారములు వర్ణింపబడినవి. గార్దభము నెక్కుటయు పునుకలో మద్యంబు ద్రావుటయును గాక దక్షిణాభిముఖుడై పోవుట నింద్యమన్న మాట. దక్షిణాభిముఖముగ చనుట అశుభ సూచకము. రంగ నాథ రామాయణము నందు త్రిజట స్వప్నములో రావణుడు గార్దభము నెక్కి దక్షిణాభిముఖుడై పోవుచున్నట్లు గాంచెనని వర్ణింపబడెను. ఇచట వశిష్ఠుని ప్రతిజ్ఞకు కౌశికుని కోపము పట్టరానంతయైనది. తన ఆధిక్యము నిరూపించు కొనుటకై విశ్వామిత్రుడు కూడ అంతకంటె తీవ్రమైన ప్రతిజ్ఞ చేసినాడు:-

సాధించి యీ హరిశ్చంద్రుభూవిభుని
గ్రోధ కౌశికి బారి గోటియగాఁజేసి
పలుకుపంతము చెల్లుబడిగాగ నతనిఁ
జలపట్టి బొంకింపజాలక యున్న
సిద్ధ వారణముని సేవితంబైన
సిద్ధాశ్రమంబున శివుని నేఁగూర్చి
గాలి యాహారంబుగా గ్రోలి యొక్క
కాలూది యూర్ధ్వ ముఖంబుగా నిలిచి
రెండు చేతులు నెత్తి ఱెప్పలు విచ్చి
చండాంశుపై దృష్టి చక్కగా నిలిపి
యెన్నంగాఁబెక్కు వేలేండ్లు తపంబు
మున్ను నేజేసిన పుణ్యంబు లోన
సగమిచ్చి భువన ప్రశస్తంబు గాఁగ
యుగములు నాలుగునొగి పదునాల్గు
వరుసలు వర్తింప వసుధ నేలింతు

11. గౌరన ద్వి. ప్ర. ఖా ద్వి. 275-286.

మఱి చతుర్దశ మహామన్వంతరమున
నింద్రుని సరిగద్దె నీ స్వర్గమందుఁ
జంద్ర కళా మౌళి సాక్షిగా నునుతు"[12].

ఇది విశ్వామిత్రుని ప్రతిన. వీరిరువురి ప్రతిజ్ఞలను పరిశీలించినచో హరిశ్చంద్రుని అభిమానియైన వశిష్ఠుని ప్రతిజ్ఞకంటె విశ్వామిత్రుని ప్రతిజ్ఞ హరిశ్చంద్రునకు కీర్తికలిగించునదిగా నున్నది. వశిష్ఠుని ప్రతిజ్ఞ కేవలము తనకు మాత్రమే సంబంధించియుండి హరిశ్చంద్రున కెట్టి సంబంధములేక యున్నది. అంతియేగాక తన్బ్రాహ్మణ్యమును తపశ్శక్తియు వ్యర్థముగా వదలెదనని యతడు చెప్పినాడు. కాని విశ్వామిత్రుడు తన ఘోరమైన తపశ్శక్తిని హరిశ్చంద్రునకు ధారవోసి యతనిని ఇంద్రుని గద్దెపై నుంచెదనని వాగ్దానము చేసినాడు. ఈతని ప్రతిజ్ఞ హరిశ్చంద్రుని పాత్రకు ప్రయోజనకరమై యొప్పినది ఇట్టి ప్రయోజనకరమైన పరీక్షవలననే హరిశ్చంద్రుని కీర్తి శాశ్వతముగా నిలుచుచున్నది. ఇది దైవ సంకల్పము. విశ్వామిత్రుని ఆనతికై యమధర్మరాజువంటి దిక్పాలకులే భూలోకవాసులుగా నేతెంచిరి. సత్యహరిశ్చంద్రుని కథ కనుగుణముగ నీ ప్రతిజ్ఞలు జరుగుటయేగాక కఠినుడైన విశ్వామిత్రుని పరీక్షలచేత హరిశ్చంద్రుడు "పులుకడిగిన ముత్యము" వలె ప్రకాశించినాడు.

ఆడిబక యుద్ధము:-

మార్కండేయ పురాణము ననుసరించి గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమునందు ఆడిబక యుద్ధము వర్ణింపబడినది దేవీభాగవతాది హరిశ్చంద్రోపాఖ్యానములయందిది కానరాదు. మార్కండేయ పురాణమునందలి కథలో హరిశ్చంద్రుడు కాశీనుండి తిరిగి అయోధ్యకు వచ్చి సర్వజనులతో స్వర్గము చేరెనని ప్రథమాశ్వాసములో చెప్పబడినపిమ్మట ద్వితీయాశ్వాసములో ఆడిబక యుద్ధము వర్ణింపబడినది. కాని యది గౌరన కావ్యమునందు హరిశ్చంద్రుడు కాశినుండి తిరిగి అయోధ్యానగరమునకు రాకముసుపే వర్ణింపబడినది[13]. హరిశ్చంద్రుని సర్వబాధలకు గురిచేసిన విశ్వామిత్రుని వశిష్ఠుడే మొదట బకమై

12. గౌరన ద్వి.ప్ర భా.291-309. మారన. మా॥పు.ద్వి.ఆ.

13. గౌరన ద్వి.భా.2876-2923.

యుండుమని శాపమిచ్చెను తిరిగి విశ్వామిత్రుడు అడేలవగుమని ప్రతిశాప మిచ్చెను. ఆ క్షణమునందే వారు ఆయా రూపములు దాల్చిరి. మూడువేల యోజనముల వెడల్పును పదునాలుగువేల యోజనముల నిడివియు కల బకముగా విశ్వామిత్రుడును మూడు యోజనముల పొడవుగల ఆడేలుగ వశిష్ఠుడును మారిరి. అంతట భాగీరథీ తీరంబున నా రెండును భీకరముగ పోరుచుండ ఆ భీకర దృశ్యమునకు లోకములు వెరచెను. అది కని అజుడు సురలతో వేంచేసి వారిరువురను సమాధానపరచి నిజరూపములు కల్పించెను. ఈ విధముగా జరిగిన పిమ్మట హరిశ్చంద్రుడయోధ్యకు ప్రయాణమయ్యెను. నారదుడీ విషయము సత్యకీర్తి కెరిగింపగా నాతడు బ్రహ్మానంద భరితుడై హరిశ్చంద్రుని ఎదుర్కొని తెచ్చు సన్నాహమొనరించెను. ఇట్లు కథా ప్రారంభములో వశిష్ఠ విశ్వామిత్రులు తీవ్రకోపములతో యుద్ధము చేయుటయు కథాంతమందు మాయ రూపములతో యుద్ధము చేయుటయు వర్ణింపబడెను. మునిలోకమునకే యివి అపకీర్తి నాపాదించినవి.[14] తపోబల సంపన్నులును శాంత మూర్తులును ఇంద్రియ నిగ్రహశక్తి గలవారును నిరాసక్తులునగు మునీశ్వరు లట్లుద్రేకముతో ప్రతిజ్ఞలు చేయుటయే అపహాస్యముగా కాన్పించుచుండ కథాంతమందలి ఆడిబక యుద్ధము మునిమర్యాదల నతిక్రమించి యున్నది. కాని ఈ యుద్ధ ప్రసంగము భాగవతమునందు సూచనగా మాత్రమే కాన్పించుచున్నది.[15] కాని పురాణ ధర్మముగా నది సహజమట్లు కానిపించినను కావ్య వర్ణనమున కిది యుపకరించుట లేదు. పైగా దీనిని వదలినను కథకు భంగము వాటిల్లదు. కొన్ని ప్రతుల యందది కుండలీకరణములలో పెట్టబడి ప్రక్షిప్త భాగముగా పేర్కొనబడినది.[16]

---

14. సమగ్ర ఆంధ్ర సాహిత్యం 5. ఆరుద్రగారిట్లు వ్రాసినారు. "అతి హృద్యమయిన యీతని గ్రంథమందు రెండు తావుల గొప్ప పొరపాట్లు సంభవించినవి. అవి ఎవ్వియన గ్రంథారంభ ఘట్టమునందును ఉపసంహారమందును వశిష్ఠవిశ్వామిత్రులు నీచులవలె జగడమాడుట, ఆదిలో నరమూర్తులుగాను అంతములో పక్షిమూర్తులుగాను ఈ దోషములును హిందూమతద్వేషములు మిక్కిలి ప్రాకట్యమునకు దెచ్చి తను గ్రంథములందు విస్తరించి మన పెద్దలను తిరస్కారణీయులుగాను పరిహాసణీయులుగాను కావించుచున్నారు".
15. భాగవతము పోతన స్కం.9 అ.7, వ.192
16. గౌరన పీఠిక పుట 477. 1951 ఇట్లు వ్రాయబడి యున్నది. "ఈ కుండలీకరణములోనిది పెక్కు ప్రతులయందు కానరాదు. మరియు నిందు లక్షణ దోషములును దక్కిన భాగమున లేనివి గనుపట్టుచున్నవి. కాన నిది ప్రక్షిప్తమే.

విశ్వామిత్రుడు కోరిన ధనము:

ఇంద్రసభలో వశిష్ఠవిశ్వామిత్రులు తీవ్ర ప్రతిజ్ఞ లొనరించిరి. హరిశ్చంద్రునెట్లైన నసత్యవాదిగా నిరూపింపవలెనని విశ్వామిత్రుని ప్రయత్నము. అందులకై వేచియున్న యాతనికి సమయము చిక్కినది. హరిశ్చంద్రుడు మహా యాగము మొనరించుచుండెను. అది వినిన విశ్వామిత్రుడదే సమయమని బయలు దేరెను. సకల మర్యాదలు నా రాజుచే నొందిన విమ్మట విశ్వామిత్రుడు తనకు యాగము చేయవలెననెడి సంకల్పము కలిగినదనియు ధనము కావలెననియు కోరెను. అది అంతులేని ధనరాశి. అంతటి ధనరాశి సామాన్య మానవు డీయ జాలడు. అందులకే కోరినాడు. ఒక ఏనుగుపై మానవుడెక్కి శరీరము నిక్కించి శక్తికొలది నవరత్నమును ఎగురవేయ నది యెంతఎత్తు యెగురునో అంత ధనము కోరినాడు.

> "పురుష డేనుగు నెక్కి పొడువుగా నిక్కి
> నవరత్న మెగసి పోవైచిన పొడవు
> ధనము రాశిగ బోసి దానమిచ్చినను
> జననాధ కొడవలేక సాగు నాయజ్ఞ
> మనిన.........................[17]

ఇంతధనము హరిశ్చంద్రుడీయజాలడని కౌశికుని నమ్మిక. అతడు చేజిక్కినాడని ఇతడు మురిసిపోవుచుండెను. కాని హరిశ్చంద్రుడు వల్లె యనెను. కౌశికుని ముఖము ముడుచుకొనెను. తన ప్రయత్నము నెరవేరలేదు. క్రొత్త యెత్తు వేసి ధనమచ్చటనే యుంచి వెడలెను. ఈ సంఘటన మార్కండేయ పురాణ హరిశ్చంద్రోపాఖ్యానము నందు రాజసూయాధ్వరమునకు చాలినంత ధనముమాత్రమే యతడు కోరినట్లు కలదు[18]. ఆ ధనము నింతయని నిర్దేశములేదు. కాని గౌరన తన కావ్యమున అధ్వరం బిపుడు మితంబుగా జేయ వేడుక పుట్టె [19] అని అనెను గాని యది ఏ అధ్వరమో పేర్కొనలేదు. కాని మారన హరిశ్చంద్రోపాఖ్యానమున "రాజసూయాధ్వరమని" స్పష్టముగా విశ్వామిత్రుడు చెప్పియున్నాడు. దేవి

17. గౌరన హరి. పా. ప్ర. ఖా. ద్వి 365-366.
18. మారన మార్కండేయ పురాణము ఆశ్వా. ప. 160
19. గౌరన హరి॥. ప్ర. ఖా. ద్వి. 363-64

భాగవతము నందు కోరిన ధనమెంతయో విపులముగా కానరాదు. స్కాందపురాణ తీర్థ ఖండ స్థ మందలి కథయందు గౌరన కావ్యమునందు వలెనే యది కానవచ్చు చున్నది.

అటులనే మాయలేడి ప్రసంగము మార్కండేయ పురాణమునందు కానరాదు. హరిశ్చంద్రుడు మృగయావినోదపరుడై యేగినట్లు కలదు.[20] కాని దేవీ భాగవతమున విశ్వామిత్రుడొకరాక్షసుని సూకరముగా జేసి పంపినట్లుయున్నది. స్కాందపురాణ తీర్థఖండస్థములో మాయలేడి ప్రసంగమును మాతంగ కన్యల ప్రసంగమును కలవు.[21] మార్కండేయ పురాణ దేవీభాగవత కథలలో మాతంగ కన్యల సృష్టి కానరాదు. కాని మాతంగ కన్యలదియు మాయలేడిదియు వర్ణనలు గౌరన కావ్యమున అత్యద్భుతముగా సాగినవి. ఇక హరిశ్చంద్రుడు సర్వమును దానముచేసి అరణ్యమునుండి పోవుచున్నప్పటి సంఘటనములన్నియు మార్కండేయ పురాణ దేవీ భాగవతముల యందు కానరావు, అందు నక్షత్రక పాత్రకాని చంద్రమతి నామముకాని కానరాదు. మార్కండేయ పురాణమున హరిశ్చంద్రుని భార్య శైబ్య అని మాత్రమే వర్ణింపబడినది. పురాణకాలములో చంద్రమతి 'శైబ్య'గా పేర్కొనబడినది. కాలకౌశికుని పాత్రకూడ మార్కండేయ దేవీ భాగవత కథలలో లేదు. కాని స్కాందపురాణ కథలో కానవచ్చుచున్నది. హరిశ్చంద్రుడు సర్వజనులతో స్వర్గమునకేగినట్లు మార్కండేయ పురాణ కథలో పేర్కొనబడినది. దేవీ భాగవతమున హరిశ్చంద్రుడు స్వర్గమున కేగినట్లు చెప్పబడినది. కాని గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమున హరిశ్చంద్రుడు నగరమునకు వచ్చి తిరిగి పరిపాలన గావించినట్లు వర్ణింపబడెను.

"పురము ప్రవేశించి భూప్రజలెల్ల
బరువడి జయపెట్టఁ బార్థివేశ్వరుడు
ననుమతి నిజరాజ్య వైభవ లీల
యొనఁగఁగఁ జిరకాలమేలుచునుండె"[22].

---

20. మారన మా॥. పు. ఆ. 1 వ. 145.
21. స్కాంద తీర్థ ఖండస్థము హ॥. పంచమోధ్యాయము. 48 శ్లో॥.
22. గౌరన. హ. ద్వి. భా. ద్వి 3003- 3006.

"పురాణములలో హరిశ్చంద్రుడును సురముని గణంబులతోడ లోహితాస్యు కుమారున కభిషేక మొనరించిన పిదప సమస్త జనంబులం దోడ్కొని దివంబున కరిగెనని వర్ణింపబడిరి.

కావ్యము లౌకిక ధర్మ ప్రధానమగుటచేత దైవ సాక్షాత్కార మందిన రాజు తిరిగి రాజ్యమునకు వచ్చి ప్రజలను పాలించినట్లు కలదు. కాని పురాణములు పరమార్థ ధర్మ ప్రధానములగుటచే వానిలో రాజు మోక్షమంది స్వర్గమునకు వెడలినట్లు వర్ణింపబడెను.

గౌరన కావ్యమున హరిశ్చంద్రుడు శ్మశానమున భార్యాపుత్రులను కలియుట బహు చిత్రముగా చూపబడినది. పాముకాటుచే మరణించిన సుతుని శవమును భుజమున నిడుకొని చంద్రమతి శ్మశానమున ప్రవేశించును. పిదప కొఱవి పెట్టుటకు చేతులాడక పట్టరాని దుఃఖమునొందును. ఆ నాదము విన్న హరిశ్చంద్రుడాశ్చర్యపడినాడు. అతనికి ఆశ్చర్యము కలిగించినది ఆమె ఆర్త నాదము కాదు. తన యేలుబడిలోనున్న శ్మశానమునం దొరులు ప్రవేశించుట. ఆ యార్తనాదము స్త్రీదని తెలిసినను తన ధర్మము నాతడు నెరవేర్చుకొన వలయును. అందులకే-

"కులగిరిపై నుండి కుంభినీ మీఁదఁ
కసమున నురుకు సింహంబు చందమున
మసలక యారాజు మంచపైనుండి
మేదినిఁజడదాఁటి మెల్లన వచ్చి" [25].

ఆమెను సమీపించినాడు. కర్తవ్య నిర్వహణకై సింహమువలె దర్పముతో మంచపైనుండి భూమికురికినాడు. నలుపైపుల శ్మశాన భూమి కానుపించుటకై ఎత్తైన మంచపై కూర్చుండినాడన్నమాట. అదియేసింహాసనమారాజునకు. హరిశ్చంద్రుని తన భర్తగా గుర్తించిన పిమ్మట చంద్రమతి అట్లే పలికినది:-

"ఓ సార్వభౌమ! నీవున్న యీ మంచ
భాసుర రత్న సభా మంటపంబె.
పటు భూత భేతాళ పంక్తులు వీర
భట పరివారక ప్రకరంబె నీకుఁ
బెనుపొందు చితి వహ్ని భీకర శిఖలు
ఘనతర కరదీపికా సహస్రములె?

శూల కీలిత నరస్థూల శిరోజ
జాలంబు లాఘట సమయ చామరలె ?
కరమర్థి నరశిరః కఠిన పాత్రములు
సరసత మంగళాచారకుంభములె ?
జ్వాల ప్రదేశ న్నివ్యజనములు
దళ దళమను చిత్పతాళ వృతములె ? [23]

ఇందు శ్మశానమునందలి సర్వ విషయములను హరిశ్చంద్రుని రాజ్య భోగములతో పోల్చబడినవి. ధీరోదాత్తుడు హరిశ్చంద్రుడు, అన్ని కష్టములు మరచి కర్తవ్యమును దృష్టియందుంచుకొని మసలుచున్నాడు. చంద్రమతి పలికినట్లుగానే మంచపై సింహాసనమందుపలె నధివసించినాడు. భూత బేతాళములే యతనిని వీరభటులుగా కొలిచినవి.

శవదహన భీకరజ్వాలలే యతనికి కరదీపికా సహస్రములు. ఇచ్చట వీరబాహుని సేవించుచుండ నతడు నిజరాజ్యమున భగవంతునే సేవించినాడు. అట్టి పవిత్రమూర్తి కనుకనే యమధర్మరాజు వీరబాహుని రూపము నెత్తవలసి వచ్చినది. గంభీరమూర్తియైన హరిశ్చంద్రుడు చంద్రమతిని సమీపించునపుడు 'మెల్లన వచ్చి' అని గౌరన వర్ణించెను. ఆర్తజనోద్ధరుడు హరిశ్చంద్రుడు అందులకే దిగుటలో సింహమును బోలినను సమీపించుటలో మెల్లన ప్రవేశించినాడు. ఆమెను చూచి "వెఱవకు మీవయో వెలంది యిచ్చోట"[24] అని అభయమిచ్చినాడు. కాని అర్ధరాత్రమున నొంటిగ అందునను శ్మశానము ప్రవేశించిన స్త్రీకి భయ మెందులకో యని ఎత్తి పొడిచినాడు:-

"నెఱసిన చీకటి నిట్లొంటి నున్న
నెఱసాహసివి మఱి నీకేటి వెఱపు ?[25]

మఱుగుపెట్టక సమస్తము తెలుపుమని కోరినాడు. చంద్రమతి తన పూర్వ వృత్తాంతము తెలుపక తా నమ్ముడు పోయిన పిమ్మట జరిగిన కథ మాత్రమే

23. గౌరన-హ.ద్వి.భా. ద్వి. 209-2201.
24. గౌరన హ ద్వి. 2097.
25. గౌరన-హద్వి.2098-99.

తెలిపినది. గృహిణి తన గుట్టు పరులతో తెలుపదు. చంద్రమతి మానిని అందు లకే తాను హంసనారిగా విప్రపత్ని యింటనున్న సంగతియు తనయుడు కట్టె లకై అరణ్యమున కేగి పాముకాటుచే మరణించిన సంగతియు తెలిపినది. ఏద్దైన మందు నొసగి తన ప్రియపుత్రుని కాపాడుమని వేడుకొనినది. ఆ మాట లాల కించిన హరిశ్చంద్రు డామె ప్రియవాక్య సరణి కచ్చెరువంది తన ప్రియురాలే యని తలచినాడు:-

"........ ... ...దాని
సన్నుత ప్రియవాక్యసరణిచే దనమ
కులసతి యవుట నిక్కవముగా నాత్మ
దెలియక చంద్రమతీ దేవి కనియె".[26]

తన భార్యయని నిర్ధారణ చేసికొనుటకు తగిన ఆధారమింకను లేదు. అందులకే అట్లు తలపోసినాడు. కర్తవ్యము గుర్తించిన యాతడు సూదలేనిచే దహనము చేయుట కవకాశము లేదని పలికినాడు. అభిమానవతి చంద్రమతి. కాని చేతిలో చిల్లగవ్వలేదని యా దాసికి శోకము మించి శరణ్యములేదు. అందులో తాను చక్రవర్తి భార్య యువరాజు తన తనయుడు. అందుచేత్రే పూర్వస్థితిని తలపోసి బోరున ఏడ్చినది.

"సకల దీవుల నేలు జనపతి పుత్రు
డకట చేరెడు నేల కర్యుండు గాడె ?
నీవేమి సేతు పన్నిన మునిమాయ
నావెంట దతిగాని నిలచి పోనీక
పట్టి యీగతి నేలపై నిడికాలఁ
బెట్టి ప్రాము బుస వెట్టు చుండగ
నని యిట్లు చాయగా నాడిన మాట
విని హరిశ్చంద్ర భూవిభుదంతఁగలఁగి.
తన విచారించి యీ తరుణినాపత్ని
యగు ....".[27]

26. గౌరన హ.ద్వి.భాగ.ద్వి.2125-2127.
27. 2158-2167.

చంద్రమతి చాయగానాడిన మాటలు హరిశ్చంద్రునకు భార్యాపుత్రులను తలపునకు తెచ్చినవి. అది తన కథవలెనే కనిపించినది. అందులకే ఈ తరుణి నాపత్ని యగునని ఊహించినాడు. కాని

"గట్టిగా నెఱుగ కీగతి దలంపేల
పుట్టే విశ్వేశ ! బుద్ధిలో నను"[28]

తలపోసినాడు. చంద్రమతి తన కథను పూర్తిగా తెలుపలేదు, తన వృత్తాంతము సూచన మాత్రముగా తెలిపినది. కాని ఆ కథ హరిశ్చంద్రునకు తెలియును. కనుకనే యాతడు మనమున కలత చెందినాడు. స్పష్టముగా తెలియక పరస్త్రీని తన భార్యగా తలచుటయేరికిని తగినదికాదు. అందుచే అట్టి తలపేల కలిగినదో యని తలచినాడు. హరిశ్చంద్రుడు కారణజన్ముడు. పవిత్రుడు పుణ్యపురుషుడు. ఆతడివరలో అరణ్యమున గాంచిన కల నిజమైనది. నేడిట్టి తలపు కలిగినది. అందులకే యతడు భగవంతునిపై భారము వేసెను. కాని తన మదిలో మెదిలిన తలపు యొక్క నిజము తెలిసి కొనవలెను. అందులకే:-

చోద్యంపు మాటలాడెదవు
నట్టేడు దీవుల నడుమెల్ల నేలు
పట్టభద్రుని కూర్మి పట్టపు బాలు
డా మహీశుని దేవివట నీకు విత్త
మేమియు లేదన్న నెటు నమ్మవచ్చు[29]

అని అడిగినాడు. పట్టభద్రుని భార్యకు ధనమున కేంతులకు లోటుకలిగినదో ఆమె నోటి వెంట వచ్చినచో వినుటకు సిద్ధముగా నున్నవాడు హరిశ్చంద్రుడు. కాని ముందు హంసనాటిగా నామె తన చరిత్రము తెలిపి పిదప చక్రవర్తి భార్యనని చెప్పుటచే నాతనికి లోపల వారిని గూర్చి తన భార్యా పుత్రులనెడి నమ్మకము కలగినను పరస్త్రీల నట్లు ప్రశ్నించుట పురుషలక్షణము కాకుండుటచే నిట్లు ప్రశ్నించినాడు. అంతటితో నాగక యామె గళమందలి మంగళసూత్రమును తనకు మాడగా నిమ్మని కోరినాడు. అదియే వారి ఎడబాటునకు అంతిమ క్షణము.

---

28. 2.2169–2170.
29. 2172–2176.

"పాటల గంధి నీ పలుకియ్య నొసగఁ
గాటికాపరి కేల కరుణ నీమీద
లేకున్న నా కిచ్చు లెక్కకుఁజెల్లు
గై కొందు నిమ్ము నీకట్టిన మినుకు"[30]

అని మంగళసూత్రమును కోరినాడు. తాను కాటికాపరి యగుటచే దయచూప వలసిన విధి లేదు, తాను కాటికి అధికారి అందలి న్యాయము తాను పాటింప వలెను. అది వృత్తిధర్మము. అందులకే అట్లు పలికినాడు. ధనము లేదని యేడ్చు చున్నది. కాని ఆమెకుపాయము తెలుపుటకును తన ధనము రాబట్టుకొనుటకును నట్లు తెలిపెను. ఆ మాటలకు చంద్రమతి ఉలికిపడినది. ఉలికిపడుట తన మంగళసూత్రము కోరినందులకు కాదు. అది పవిత్రమైనది. భర్తకు తప్ప నిది యితరులకు కానరాదు. ఆతని మాటలు అంతటి శక్తి కలిగి నవి. అందుకే యామె ఉలికిపడినది.

తన భర్తను గుర్తించినది. భర్తకుతప్ప యది కానరాక పోవుటకు గల కారణమిందు గౌరన తెలుపలేదు. కాని తక్కెళ్ళపాటి లింగామాత్యుడు తన ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమున నీ వృత్తాంతము తెలిపినాడు ఆమెను పెంచిన తండ్రియగు మయునిచే నా సూత్రము నిర్మితమైనది. ఆతడిచ్చిన వర మిది. అట్టి సూత్రము గుర్తించిన పురుషుడు తన భర్తయే కావలయును. ఆతనిని తన భర్తగా గుర్తింపక మునుపే యామె:-

అనఘ మీరెవ్వరిట్లనుకంపరి మీఁకఁ
దనశోక ముడుపఁజిత్తమునఁదలచి
విచ్చేసినట్టి యా విశ్వనాథుఁడవో!
నిచ్చలుః బహుభూతనివహంబు గొలువ
నిచ్చలుఁబ్రియ మార నీరుద్ర భూమి
నచ్చుగా విహరించు నాభూతపతివో[31]

అని సంబోధించినది. తాను భర్తను శ్మశానమున కలియుటయే యూ తత్తరపాటునకు కారణము. భర్త పాదములపైబడి బోరున ఏడ్చినది. కన్నీ టిచే పాదము లభిషేకము చేసినది.

---

30. గౌరన ద్వి. హా. ద్వి. 21కా-2184.

31. మారన. మార్కం. పు. ప్ర ఆ. పద్యము. 248

కాని మార్కండేయ పురాణమునందు కొంత మార్పు కనిపించుచున్నది. శవమును భుజమున నిడుకొని శ్మశానమున కేతెంచి దుఃఖించుచున్న శైబ్యను ఆ శవమును హరిశ్చంద్రుడు చూచెను. ఆబాలుని శుభలక్షణాదుల కాతడు అచ్చెరువు నొందినాడు.[32].

తనబాలు డదే వయసువాడగుటచే నతడేమోయని భయపడెను. అంతకు ముందే శ్మశానమున హరిశ్చంద్రుడు కలగాంచును. అంతలో నాస్త్రీ తన పుత్రుని శవముతో ప్రత్యక్షమగుటయే అతనికి భయ హేతువైనది. చంద్రమతి మిక్కిలి వగచుచు హరిశ్చంద్రుని నామము పేర్కొనెను. అది విని హరిశ్చంద్రుడు తన భార్యాపుత్రులను గుర్తించి నేలకొరిగినాడు. అంతట చంద్రమతి కడు దుఃఖ భారముచే చేష్టదక్కి మూర్ఛిల్లినట్లు మారన తెలిపినాడు. ఈ విధముగా నతడు భార్యా భర్తలను కలిపెను. ఇందు బాలుని చూచినతోడనే లక్షణములను వయసును బట్టి యాతడు తన పుత్రుడని యూహించుట సహజమే. కాని శైబ్య తన భర్తను పేర్కొనుట కొంత యనుచితముగా నున్నది. పురాణకాలములో స్త్రీలు పురుషులను నామములతో పిలుచుట కానరాదు. అందున పతివ్రతలట్లొనరించుట పురాణ లక్షణము కాదు. ఇప్పట్టున గౌరన కావ్యమునందలి కారణములు బలవత్తరముగా కానవచ్చుచున్నవి. అటులనే శైబ్య హరిశ్చంద్రునితో "పుత్ర మరణ ప్రకారంబెల్ల నేర్పడవిని నిట్టూర్పులు నిగుడ"[33] అని పేర్కొనుటచే మార్కండేయ పురాణ హరిశ్చంద్రోపాఖ్యానమున పేర్కొనబడిన కథ కలదని తెలియుచున్నది. పుత్రుని మరణ వృత్తాంతమేదియో మనకు తెలియదు. మార్కం ఆమె తెలిపిన వృత్తాంత మేదియోమనకు తెలియదు. డేయమున తెలుపలేదు. అందుచే ఇందలి కథ సూక్ష్మముగా తెలుపబడినదనియు విపులమైన కథ కలదనియు ననుట కవకాశమేర్పడుచున్నది. మనకు కానవచ్చు దేవీభాగవత కథయందును ఎక్కువ విపులముగా నీకథ లేకపోవుటచే స్కాంద పురాణ కథతలపునకు వచ్చుచున్నది. మార్కండేయ పురాణ కథాంతమున హరిశ్చంద్రుడు భార్యా సమేతుడై బాలుని శవముతోబాటు చితిపై మరణించుటకుద్యుక్తుడు కాగా ధర్ముడు మొదలగు దిక్పతులును వాసవాది గీర్వాణులును కమల భవు

32. మారన మా॥. వ. 266. ప్ర. ఆ.

33. గౌరన హ. ద్వి. 2595 – 3001

ముఖ్య జ్ఞానోపదేశము చేయగా నతడు రాజర్షియై సకల బంధ విముక్తుడయ్యెనని భాగవతము కీర్తించినది.[36] దీనిని పరిశీలించినచో స్వార్థపరుడై నరమేధము చేసిన హరిశ్చంద్రుడు వరుణునిచే యజ్ఞ ఫలము నొంది విశ్వామిత్రునిచే మహా జ్ఞానియై వెలిగెననుట సుస్పష్టము. అట్టి తేజోవంతుడైన హరిశ్చంద్రుని కీర్తి దశదిశల వ్యాపింపజేయుటకు మరల విశ్వామిత్రుడే కారకుడయ్యెను. కాని ఇందు విశ్వామిత్రుడు చండతర కోపముచే హరిశ్చంద్రుని సాధించెను. దీనిని బట్టి నర మేధయాగ కథ హరిశ్చంద్రుని పూర్వకథగాను మార్కండేయము నందలి సత్య హరిశ్చంద్రుని వృత్తాంతము ఉత్తరకథగాను తలపవచ్చును. దేవీ భాగవతము రెండు కథలను చెప్పుట కూడ గౌరనకు బలమైన కారణమని చెప్పవచ్చును. కాని తదుపరి వెలసిన తక్కెళ్ళపాటి లింగానామాత్యుని కావ్యమొకటి ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానముగా పేర్కొనబడినది ఇందు హరిశ్చంద్రోపాఖ్యానము నందలి ప్రసిద్ధ పాత్రల పూర్వజన్మ వృత్తాంతములు తెలియనగును. ఉత్తర రామాయణము "ఉత్తర హరివంశము" మొదలగు కావ్యముల ననుసరించి లింగ నామాత్యుని కావ్యము వెలయుట కవకాశము కలదు. కాని హరిశ్చంద్రాది పాత్రల పూర్వజన్మ వృత్తాంతములకును గౌరన సత్యహరిశ్చంద్రుని కథను ఉత్తర కథగా పేర్కొనుటకును సంబంధమేమియు కానరాదు.

గౌరన హరిశ్చంద్ర ద్విపద కావ్యమున కాధారమైన కథ యేదియను విషయమున కూడ కొన్ని భిన్నాభిప్రాయము లున్నవి. సత్యహరిశ్చంద్రుని వృత్తాంతమును తొలిసారిగా తెలిపినది. మార్కండేయ పురాణ మనియే చెప్ప వచ్చును. గౌరన కథకును ఆ కథకును కథానిర్మాణ విషయమున భేదము కానవచ్చు చున్నది. తదుపరి వెలసిన దేవీ భాగవతమునందు మార్కండేయ పురాణ కథయే యగపడినను దేవీ భాగవతము నందలి కథలో మార్కండేయ మున కానరాని కొన్ని మార్పులు కలిగియది గౌరన కథకు కొంచెము చేరువగా

36. భాగవతము-పోతన నవమస్కంధము అ 7 న. 29
శునశ్శేపుని ప్రభావంబు వెనుక వివరించెద- అంత భార్యా సహితుండైన హరిశ్చంద్రుదలనంత్రీతుండై విశ్వామిత్రుండతనికి ముఖ్య జ్ఞానంబు కృప చేసిన ....సకల బంధ విముక్తుండై హరిశ్చంద్రుండ హాజ్ఞన సగోచరంబైన నిజరూపంబుతో వెలుగుచుండె".

నున్నది. అనగా దేవీ భాగవతమున కానరాని నూతన కల్పనలు గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమున కలవు. అందుచే గౌరన కావ్యమునకును దేవీ భాగవత కథకును మధ్య మరియొక పురాణకథ యుండి ఉండవలయును. దీనిని పలువు రంగీకరించిరి. (గౌరన కల్పనలే కన్నడ రాఘవాంకుని హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము రాఘవాంక కవిగాని, రఘువాంకుని కావ్యమును గౌరన కవిగాని చూచి యుండవలయును.) లేదా ఇరువుర కాధారమైన కథ ఒకటియై ఉండవలెను. అట్లు పరిశీలించినచో ఈతని కావ్యమున కాధారమైన గ్రంథమదియను విషయమున అనేక భేదాభిప్రాయములు కలవు. స్కాందపురాణ తీర్థ ఖండస్థము నందలి కథలో గౌరన కావ్యమును బోలి కథయంతయు కానవచ్చు చున్నది.[39] అందలి నామములు కూడ గౌరన కావ్యమునకు తగియున్నవి. కొందరు ఈ కథ ప్రక్షిప్తమని తలచినను నిట్టి కథయే గౌరన కావ్యమునకు ఆధారమైనదని మాత్రము చెప్పవలయును

గౌరన రాఘవాంకుల కథా కల్పన లన్నియు ఒకే విధముగా నుండుటచే నవి రాఘవాంకుని కల్పనలే యని కన్నడ సాహిత్యవేత్తలును గౌరన కల్పనలే యని మనమును చెప్పుట కంటె వీని కాధారమైన గ్రంథ మొక్కటి యుండవలయునని చెప్పుట యుక్తము లేనిచో నొకే విధమగు కల్పనను నామమును కవులు కూర్చు టసాధ్యము.

గౌరన కల్పనా వైభవము:

గౌరన పురాణముల నుండి హరిశ్చంద్రోపాఖ్యాన కథను గ్రహించి మూలమును విస్తృతపరచుటయేగాక నూతన సంఘటనములను కల్పించి కథా భాగమును పెంచెను. ఆ సంఘటనలతో బాటు నూతన పాత్రల సృష్టికూడ జరిగినది. అంతియేగాక మూలమునందు గానరాని నూతన సంభాషణలును సన్నివేశములును కల్పింప బడినవి. మూలమునందలి హరిశ్చంద్రాది పాత్రలు ఎన్నియో విధముల పోషింపబడెను. చంద్రమతి మొదలగు పాత్రలకు మూలమున లేని ప్రాధాన్యము కల్పింపబడెను. అంతియేగాక కావ్యమునందు నెన్నియో రసములు ప్రకరణానుకూలమున పోషింపబడుటచే నిది స్వతంత్ర కావ్య ప్రతిపత్తిని పొందగలిగినది.

37. స్కా. పు. తీర్థ ఖండము. పంచకోశమాహాత్మ్యము.

ఈ విధముగా గౌరన కల్పించిన నూతన కల్పనములలో పేర్కొనదగి నవి:- 1. హరిశ్చంద్రుడు వేటకు వెళ్ళినప్పటి సంఘటనములును 2. హరిశ్చంద్రుడు ఆడినమాటకై సమస్తమును విశ్వామిత్రునకు దానముచేసి అరణ్యమార్గము నంటిపోవు నప్పటి సంఘటనములును ప్రఖ్యాతములై యున్నవి. ఇట్టి కల్పనలు మరి యేకావ్యములందును కానరావు.

1. హరిశ్చంద్రుడు వేటకు వెడలినపుడు అరణ్యమున జరిగిన సంఘటనములు:- వశిష్ఠ దర్శనము:-

దేవేంద్రుని కొలువులో హరిశ్చంద్రుని సత్య సంధతకై వశిష్ఠ విశ్వామిత్రులు వాదోపవాదములు చేసుకొని తీవ్ర ప్రతిజ్ఞలు చేసిరి. విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని సత్యసంధతను పరీక్షించి భంగించెదనని బయలుదేరెను. ఎన్నియో భీకర పక్షి మృగతతులను కల్పించి వానిని హరిశ్చంద్రుని రాజ్యమున ప్రవేశపెట్టెను వాటిని వధించుటకై రాజు భార్యాపుత్రులతో మంత్రి సేనా సమేతుడై బయలుదేరి అరణ్యమున వశిష్ఠుని యాశ్రమముగాంచి యాతనిని సమీపించి నమస్కరించినట్లు కల్పించెను. అంతియేగాక వశిష్ఠుడు వారిని జూచి "ఓ రాజా! ఎవరికైనను సతి వ్యసనము చనదు. క్రూరమృగ వ్యాఘ్ర భీకరంబైన యరణ్య భూములయందు కులకాంతతో సంచరించుట తగదని పలికి విశ్వామిత్రుని కుటిల భావము కూడ వ్యక్తీకరించినట్లు చెప్పబడినది. ఈ కల్పన ఇంద్రసభలో జరిగిన సంఘటనకు బలమొసంగుచున్నది.

ఆ మాయలేడి కల్పన:-

వశిష్ఠాదేశానుసారము హరిశ్చంద్రుడు వేటనుడిగి గృహోన్ముఖుడగుచుండెను. అది యెరిగిన విశ్వామిత్రుడు రాజును తన యాశ్రమమునకు మరలించుటకై జగమున లేని తళుకు బెళుకుల బంగరు లేడిని సృష్టించి పంపెను. ఆ మృగ సౌందర్యమునకు ముచ్చటపడిన రాజు దాని నెట్టులైన పట్టి తన పట్టికీయవలెనని సంకల్పించి రథముపై దానిని వెన్నంటి తరుమజొచ్చెను. మాయావినియైన యామృగము హరిశ్చంద్రుని విశ్వామిత్రునాశ్రమమునకు మరలించుకొని పోవుచు వివిధ గతులలో నడచుచుండెను. ఎప్పటికిని పట్టుబడని యా మృగముపైకి నిలిపి దానిని తెగవేయుటకు రాజు బాణమును సంధించి వదలెను. ఆ

బాణము తగిలి నెత్తుట దడసి యామృగము కౌశికుని సమీపించి అదృశ్య మయ్యెను. హరిశ్చంద్రుని విశ్వామిత్రాశ్రమమును సమీపింపజేయుటయే దాని ప్రధానోద్దేశ్యము. తనపని నెరవేర్చుకొని యది అదృశ్యమైనది. ధీరుడైన రాజు మనంబు నాకర్షించుటకై ఇట్టి లేడి కల్పన గావించుట మిక్కిలి సహజమై అద్భుతమై యున్నది. ఈ మాయలేడి కల్పనము రామాయణమునందలి మాయలేడి సంఘటనమును బోలియున్నది. దానిని దృష్టియందుంచుకొని గౌరన దీనిని కల్పించెనని తలపవచ్చును. అచ్చట రావణప్రేరితుడై మారీచుడు మాయ లేడి వేషమున వచ్చి శ్రీరాముని వంచించి దూరమునకు తరలించుకొని పోయెను. ఇచ్చట విశ్వామిత్ర ప్రేరితుడైన రాక్షసుడిట్లు వచ్చెను.

ఇ। మాతంగ కన్యలు:-

కౌశికాశ్రమమును జొచ్చిన రాజు మునిబాలునిచే నది విశ్వామిత్రాశ్రమమని యెరింగి పరి పరి విధములు విచారించెను. అచ్చట కమలాకర సమీపమున భార్య తొడపై విశ్రమించిన రాజు భావి సంఘటనా సూచికమో యనునట్లు పీడకల గనును. దానికి రాజు కుమిలి కుమిలి విచారించుచుండెను. అట్టి సమయమున విశ్వామిత్రుడు వాని నెట్లైన బొంకింపవలెనని తలచి బ్రహ్మసృష్టికి మించిన సుందరాకారుల నిరువుర కన్యలను సృష్టించి:-

"మేరు విభ్రమములు మెఱయంగ నేఁగి
సారవర్తను హరిశ్చంద్రునిఁగాంచి
యాటలఁబాటల నమృతంబు లొలుకు
మాటలఁదేటల మరిపి మెప్పించి
యూరాని వస్తువు లేమైన వేఁడి
కారించి తాలిమిఁగలచి బొంకించి
చనుదెండు—————————"[38].

అని యాదేశించి పంపెను. వారు పలుపులొలుకు వయ్యారపు నడకలతో గదిసి

---

38. గౌరన ద్వి. ప. 810-417

"దిక్కులవారెల్ల దేవర కీర్తి
వెక్కసంబుగ జెప్ప విని చూడ గోరి
వచ్చితిమని.................[39].

బొంకిరి. తమ గానము ప్రదర్శించిరి. వారి గాన మాధుర్యమునకు రాజు ముగ్ధుడై పలుమారులు మెచ్చుకొనుచు వారికి తగిన కానుకల నిచ్చి పొమ్మనెను. రాజు మెచ్చుకోలునకు వారు నుప్పొంగి వలలో పడెనని సంతసించిరి. అంతలో బహుమానములు చూచి నిరాశ చెందిరి. తమ వగలాతని నాకర్షింపలేవనియు నాతని నెట్లైన బొంకించవలెననియు ఎంచి యడుగరాని కోరికగా వెల్ల గొడుగు నిచ్చి రక్షింపుమనిరి. ఈయరాని వస్తువులు కోరరాదని చెప్పి రాజు తన నెల్ల గొడుగు దక్క వేరేదైన కోరుమనెను. దానికి వారు కౌగిటి పొందు కోరిరి దానికి రాజు క్రుద్ధుడై మరలనట్లు పలికినవారి నాలుకలు చీలికలు చేసెదనని బెద రించెను. రాజు బెదరింపును లక్ష్య పెట్టక వారు మరింత రెచ్చి:-

"వెలలేని సుఖములు వేడ్కగై కొనుడి
యీతడ వేటికి? సీతీగెయింటి
కేతేర నిది వేళ యేలరావనుచు [40].

నాతని చేయి పట్టుటకు ప్రయత్నించి రాజు వారి మాటలకును చేతలకును మితి మీరిన కోపముతో పసిడి కీలు సమ్మెటచే వారి శరీరములు జర్జరితములు గావింప గడ సుమంత్రుడు రాజును యథాస్థితికి తెచ్చెను. ఇంతలో నాకు టిలకన్య లేడ్చుచు బోయి కౌశికుని శరణు జొచ్చిరి. తరుణమునకై వేచియున్న విశ్వామిత్రు డదె మిషగా గొని ప్రళయకాల రుద్రునివలె విజృంభించి రాజును సమీపించెను. తన్ను పూజించిన హరిశ్చంద్రుని కాలదన్నెను. మాతంగకన్య నతడు వివాహ మాడిన నాతనిని క్షమింతుననెను. రాజ్యమైన వదలుకొనెదను కాని కులము వదల నని రాజు నిశ్చయముగ బలికెను. వెంటనే విశ్వామిత్రుడు రాజ్యము పాలింప వలె ననెడి తన చిరకాల వాంఛితము నేడు నెరవేరినదనుచు రాజ ముద్రిక

39. గౌరన ద్వి. ప్ర. 845-46.
40. గ్ర. హ. ప్ర. 972-75

గ్రహించెను. రాజు బంగారు కలశముతో జలము తెప్పించి "దేవ భూదేవ మాన్యములు తప్ప సమస్త భూమండలమును విశ్వామిత్రునకు ధారవోసెను.

ఈ విధముగా విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని రాజ్యమును గ్రహించెను గాని యాతని నిశ్చయమునుండి మరలింపలేక పోయెను. ఈ మాతంగ కన్యల సృష్టి రామాయణమునందలి శూర్పణఖ సృష్టిని బోలియున్నది [41]. సత్యసంధుడు ఏక పత్నీవ్రతుడు పితృవాక్పరిపాలకుడు నైన శ్రీరాముడు భార్యా, సోదర సమేతుడై యరణ్యవాసము చేయుచుండ శూర్పణఖ శ్రీరాముని జూచి యాతని యతిలోక సౌందర్యమునకు మోహితురాలై తనను వివాహమాడుమని కోరెను. చివరకు లక్ష్మణుడు ప్రత్యేకముగా ముక్కు చెవులు గోసి దాని నంపెను. అది రావణుని సమీపించి, యాతడు సీతను ఎత్తుకొని పోవుటకును రామరావణ యుద్ధమునకును దారి తీసినది. అటులనే యిచ్చట విశ్వామిత్ర ప్రేరితులైన యీ కన్యలు హరిశ్చంద్రుని వివాహమాడుమని కోరుటయు రాజు వారిని మోదుటయు తదుపరి రాజు అనేక బాధలు పొందుటయు సంభవించినవి. రాజును బొంకింపుటయే కౌశికుని ప్రయత్నము. ఆతడు బొంకడని మనమున గాఢమైన నమ్మిక గలవాడగుటచేతనే యిట్టి లోకాతీత సౌందర్యవతులను సృష్టించి పంపెను. ఇట్టి కల్పనలు మరియే కావ్యమునందును కానరాకున్నవి.

శ్రీరాముని వంశమున నాతనికి ముందే జన్మించిన హరిశ్చంద్రుని కథలో నిట్టి రామాయణ సంఘటనలను కల్పించి వ్రాయుట గౌరన కల్పనా పాండిత్య గరిమను చాటుచున్నది.

అటులనే హరిశ్చంద్రుడు రాజ్యదానమును చేయునప్పుడు ఆకాశమున పూలవానలు కురిసెననియు దుందుభులు మ్రోగెననియు తెలుపుటలో గౌరన యెంతయో మెలకువ చూపెను.

"ధారవోసిన జలధారకు మున్నె
తొరిగెంబువ్వులవాన తోడనె మ్రోసె
సురదుందుభులు ముని స్తుతులుఁజెలంగె
గెలిచె వసిష్ఠుడంకిలి లే దటంచు
వలనొప్ప నాకాశవాణి భావించె"

---

41. వాల్మీకి రామాయణము అరణ్యకాండము. సప్తదశ : సర్గ :

నని గౌరన వర్ణించెను. ఈ కల్పనా చమత్కారమును గౌరన కడు జాగరూక తతో గావించెను. పూర్వకావ్యములయందు కానరాని యీ కల్పనచేహరిశ్చంద్రుడు సమస్త రాజ్యమును దానము చేయుటతో గౌరన తన కావ్యమునకు శాశ్వత్వము నాపాదించెను.

2. హరిశ్చంద్రుడు సమస్తరాజ్యమును దానముచేసి భార్యాసుతసమేతుడై కాశి కేగునపుడరణ్యమున జరిగిన సంఘటనలు:-

పురాణములయందు హరిశ్చంద్రుడు కాశి కేగినట్లు మాత్రమే చెప్పబడి యుండ గౌరన తన హరిశ్చంద్రుడు కాననములలో విశ్వామిత్ర ప్రేరితమైన యెన్నియో కష్టములు పడెనని కూడ వర్ణించెను. అవి కౌశికుని కోపాగ్నిచే కల్పింపబడిన మాయలు. తన మాయలచే నాతని నెట్టులైన నొప్పించి లొంకింప వలెనని విశ్వామిత్రుని తాపత్రయము. అతని పట్టుదల పెరిగిన కొలదియు మాయలును, కష్టములును పెరుగజొచ్చెను. సానబెట్టిన వజ్రము వలె హరిశ్చంద్రుని కీర్తి మరింత ప్రకాశించెను. గౌరన కల్పనలు కరుణమును పోషించు నవియై యొప్పినవి. ఇందు మొదటి కల్పన నక్షత్రకుని పాత్ర.

1. నక్షత్రకుడు:- రాజ్యదానము చేసిన హరిశ్చంద్రుడంతకు ముందే యాగదక్షిణకై జరిగిన వాగ్దాన ప్రకారము ధనమిమ్మని వేధించెను. హరిశ్చంద్రుడు నెల గడువుకోరినాడు. దానికి సమ్మతించిన విశ్వామిత్రుడు తన శిష్య గణములో తనకంటె మూర్ఖుడును కుటిలుడునైన నక్షత్రకుని ధనము తెమ్మని తోడుపంపెను. నక్షత్రకుని పిలిచి యేదో విధమున హరిశ్చంద్రుని బాధింపుమని తెలిపెను. ఈతడడుగడుగునను హరిశ్చంద్రునెన్నియో విధముల బాధించుటయే గాక పరి పరి విధముల నిందించెను. దీనివలన అరణ్యమున హరిశ్చంద్రుడు మరింత బాధపడెను. చివరకు రాజు భార్యాపుత్రుల నమ్మిన ధనమును నక్షత్రకుడు తన దారి బత్తెమున కని గ్రహించి రాజును కాటికాపరి కమ్మెను. ఈ విధముగా విశ్వామిత్రుని కల్పనలో నక్షత్రకునిసృష్టి హరిశ్చంద్రుడు కాననమున నిడుములు పడుటకు కారణభూతమయ్యెను.

2. విశ్వామిత్రుడు దారియందు కంటకములుకల్పించుట:- సమస్త రాజ్యమును దానముగా గ్రహించిన విశ్వామిత్రుడు మంత్రివరులకు రాజ్యభారమును

వదలి యదృశ్యుడై రాజును వెన్నంటి పోవుచు నిడుమలు పాలు జేసెను. మార్గ మధ్యమున ననేకములగు శిలలును కంటకములును పుట్టలును మొదలగువానిని విశ్వామిత్రుడు కల్పించెను. సూర్యునకు వేడిమి గరపెను. వాయువును స్తంభింప జేసెను. ఆకటి వేళా రాజు భుజించు పదార్థములను వేదు గావించెను. దప్పిక పుట్టించెను. ఈ మాయలలో చిక్కి హరిశ్చంద్రుడు భార్యాసుతులతో నిడుమల పాలయ్యెను.

అంతఃపుర కాంతయు సుకుమారియునైన చంద్రమతి తట తట లాడెను. పుత్రుని తన మూపుపై నిడుకొని నడువలేక నడువలేక హరిశ్చంద్రుడు కానన ములు దాటిపోవుచుండెను.

2. దంత ఘాతకుడను రాక్షస సృష్టి:—

నక్షత్రకుని దాహము తీర్చుటకై హరిశ్చంద్రుడు నీటిని వెదకుటకు బయలుదేరెను. అంతవరకు అదృశ్యరూపమున వెన్నంటి వచ్చుచున్న విశ్వా మిత్రుడు దంతఘాతకుడను రాక్షసుని బుట్టించి రాజును మాపటివరకు యాతడు నిలిపి యేదో విధముగా బేతాళవట వృక్షము క్రింద నారాత్రి యాతడు నిద్రించు నట్లు చేయవలెనని బోధించెను. కౌశికుని ఉపదేశానుసారము వాడు హరిశ్చంద్రుడు వచ్చు మార్గమున పద్మాసనుండై జపమాల త్రిప్పుచు నుండెను. వానిని జూచిన రాజు సాష్టాంగ ప్రణామమాచరించి:-

.... ఓ ముని చంద్ర వేడి

వెదజల్లుచున్న యీ వేసవి యెండఁ

బరితాపమొందు నాపైఁగృపామృతము

గురియ నీ చూపు నిగుడ్పవే "యనెను" గౌ. హ. ద్వి 1680-82

అలౌకిక విషయముల యందు నిమగ్నులైన మునుల దృష్టులు బాహ్య విషయములయందు దగుల్కొనవు కాన కపట మునియు రాజు పలుకరించిన కొంత తడవునకు మాత్రమే తలయెత్తి జూచెను. రాజునకు నమ్మిక కలిగించు టకై యాతనిని జీవిత సంఘటనములను ముని పేర్కొనెను. వాని మహిమకు

రాజు మరింతగ నాశ్చర్యపోయెను. అంతతడవు నచ్చటనే నిల్చుండిన రాజు నక్షత్రకుని దాహము తీర్చుటకై ముని కమండలములోని నీరిమ్మని కోరెను. దానికి మాయాముని యిట్లు ప్రత్యుత్తర మిచ్చుచున్నాడు

"ఏకాకివై తగు లేమిటివలన
లేక, కారడవుల లీల నిట్లున్న
నేనేల నీవేల నెలతుక యేల
పూని తపోవిఘ్నమున కిది త్రోవ"

యని వేదాంతమును పలుక నారంభించెను. విశ్వామిత్రుని యాదేశానుసారము నా కపట ముని హరిశ్చంద్రునకు నచ్చట సమీపముననే యొక కమలాకరము కలదనియు తత్తటమున నివాసయోగ్యమైన మహావటవృక్షము కలదనియు తెలిపెను. వాని యాదేశానుసారము రాజచ్చటకు చేరెను. ఈ విధముగా బేతాళ వృక్షము క్రింద నారాత్రి హరిశ్చంద్రుడు విశ్రమించుటకై గౌరన ఈ కపట మునిని కల్పించెను. ఈతడు నేటి కపట సన్యాసులనుబోలి సహజముగా నొప్పి యుండెను. బ్రాహ్మణ మునిభక్తుడైన హరిశ్చంద్రుని మాయ చేయుటకై కపట ముని కల్పన ఎంతయో సహజముగా నున్నది.

2. మాయావశిష్ట మునీశ్వరుని కల్పన[42] - హరిశ్చంద్రుని నెట్లైనను కలంచి కొంకింపవలెనని యెంచి విశ్వామిత్ర ప్రేరితుడైన మాయారాక్షసుడు వశిష్టముని రూపములో వచ్చి విశ్వామిత్రుని కపట సృష్టిని భస్మము చేసి తిరిగిరాజ్య ప్రాప్తి కలుగ జేసెదనని తెలిపెను. దానికి రాజు అంగీకరింపలేదు. అంత నాతడు తనవెంట నాశ్రమమునకు వచ్చి సుఖింపుమని కోరెను. ధీరుడైన రాజు మనసు మార్చుకోలేదు. పతిమనసు కనిపెట్టి మసలుకొను చంద్రమతి వాడు మాయా వశిష్ఠుడని గ్రహించి వధింపుమని భర్తకాదేశించెను. కపటముని అదృశ్యుడయ్యెను హరిశ్చంద్రుని మనము భ్రమింపజేయుటకై నిచ్చట నీకల్పనము గావింపబడినది.

---

42. ఈ కల్పనలు కొన్ని ప్రతులయందులేవని వావిళ్ళవారి ప్రచురణమందును ఏకాడమీ ప్రచురణము నందును తెలుపబడినది. పుటలు 1780 నుండి 1885 వరకు

3. వృశ్చిక పన్నగాది భీకరమ్ముగ కల్పన:- ఆ కపటముని యదృశ్యుడై తన మాయ పెంపుచే వృశ్చిక పన్నగములను కుప్పలు తిప్పలుగా పుట్టించి చంద్రమతి హరిశ్చంద్రులను వేధించెను. ధీరుడైన రాజు వారిని సంహరించుచు ముందుకు పోయి కమలాకరమును చేరి సంధ్యాది విధులు నెరవేర్చుకొనెను.

4, భేతాళ వృక్షము:- అంతట రాజ నక్షత్రక సహితముగ కొఱవి దయ్యము వలె కాన్పించు నాచటవృక్షమును చేరెను. వారిని బెదిరించుటకై యెన్నియో దయ్యములును పిశాచములును కొమ్మలనంటి దిగవచ్చెను. రాజు తన మొలనున్న కత్తి తీసి వాని ముక్కులను చెవులును గోసి వానిని వధింప నుద్యోగించెను. చివరకు బేతాళరాజు దిగిరాగా హరిశ్చంద్రుడు వానిని కూడ యమపురి కంపెను. ఈ విధముగా నీకల్పనలు హరిశ్చంద్రుని వేధించుటకై కల్పింపబడినను నవి వాని ధైర్య సాహసములను ప్రకటించు చున్నవి. కౌశికుడు కూడ వాని పరాక్రమమునకు అచ్చెరువొంది యిట్లు వితర్కించెను:-

"మనుజ నాధుని ధైర్యమహిమకు గాధి
తనయుండు వెఱుగంది తనలోనఁగుంది
మలఁగక నాపన్ను మాయలన్నియును
గొలువవు వీనిపై గ్రొవ్వి నే నకట
ఘోర ప్రతిజ్ఞఁగై కొని బేల నైతి
ప్రల్లదంబున నిట్టి భంగంబు నొందె
జెల్లు గాకింక వశిష్ఠుని పూన్కి"

విశ్వామిత్రుడీగతి పరి పరి విధముల బాధపడినట్లు గౌరన వర్ణించెను. విశ్వామిత్రునకు తా చేసిన ప్రతిజ్ఞ నెరవేర్చుకొనుట బహు కష్టమయ్యెను. చివరకాతడు హరిశ్చంద్రాదులను దహింపజేయుటకై భీకరాగ్నిని పుట్టించెను.

5. మహాగ్ని కల్పన:- ఆ మహాగ్ని భీకరముగ జెలరేగి వనమంతటను దహించుచు వారిని సమీపింప జొచ్చెను. మహా సాధ్వియైన చంద్రమతి తన భర్త యనుమతితో నందు ప్రవేశించెను. అది చల్లారి వారికి దారి నిచ్చెను. ఈ సంఘటన మానవానుభవాతీతమైనది. ఇది యింతవరకు విశ్వామిత్రునిచే

కల్పింపబడిన భౌతిక సంబంధమైన సంఘటన గాక అతీంద్రియమైన కీర్తిని ప్రదర్శించునదిగా నున్నది, రామాయణమునందలి సీత అగ్నిహోత్రమున జొచ్చి చెక్కు చెదరక నిలిచిన సంఘటన దృష్టికి వచ్చుచున్నది. పరమేశ్వర దర్శనము నొందిన యా పవిత్ర దంపతుల బాహ్య శరీరములకు పవిత్రత నాపాదించుటకై యిట్టి సంఘటన కల్పించుట మిక్కిలి సమంజసముగా నున్నది.

6. నక్షత్రకుడు చంద్రమతి మనస్సును మార్చుటకు ప్రయత్నించుట:- అగ్ని బారినుండి తప్పి ప్రకాశించిన యా దేవేరిని ఎట్లైనను నక్షత్రకుడు వంచింపవలెననియు భయపెట్టి భార్యాభర్తలకు భేదములు కల్పింపవలె ననియు తలచినాడు. విశ్వామిత్రుడు వచ్చి వారు ధనమీయనందున తప్పక యదలించు ననియు దానికి రాజు భయపడి భార్యా సుతులను తప్పక యమ్మి ఋణము తీర్చుననియు తెలిపెను. కాని మహా పతివ్రతయైన చంద్రమతి:-

పతిలేని రాజ్యసంపద లవి యేల?
పతి లేని సుతులేల? బంధువులేల?
పతిలేని హితులేల? ప్రాణంబులేల?

అని తన దృఢనిశ్చయము తెలిపి తన భర్త సత్యవ్రతనియతితో తిరిగి సప్తద్వీపములను నేలగలడని నిశ్చయముగా పలికెను. అంతట నిది తథ్యమని యశరీరవాణి వినువీధినుండి భాషించెను. అది వినిన నక్షత్రకుడు మనంబున నాశ్చర్యపడి యూరకుండెను. ఈ విధముగ పూర్వ కావ్యంబులందు కానరాని సంఘటనములను గౌరన కడు మెలకువతో కల్పించెను. ఇవి చమత్కారయుతమై యొప్పినవి.

7. చంద్రమతిని గొనిపోవు కాల కౌశికుని జనులు నిందించుట:- ద్వితీయ భాగమునందు ఈ సంఘటన కల్పింపబడినది. పూర్వ కావ్యములయందు మాయా బ్రాహ్మణుడు చంద్రమతిని లోహితాస్యుని ధనమిచ్చికొని యింటికి గొనిపోయెనని మాత్రమే చెప్పబడినది. కాని గౌరన కావ్యమునందు చంద్రమతి లోహితుని జూచిన జనుల మనోభావములను వెల్లడించు తీరున ననేకసంఘటనములు కల్పింపబడినవి. కాశీనగర సువాసినులు సుకుమారియైన చంద్రమతిని

బాలుని జూచి వారి కష్టములకు వగచి కాలకౌశికుని పరి పరి విధముల నిందించిరి బాలకులు కాలకౌశికుని జందెంబు త్రెంచివైచి వాని పుస్తకము గొడుగు మొదలగునవి లాగికొని వానిని చావమోది పరి పరి విధముల బాధించినట్లు గౌరన కల్పించి చెప్పెను. తదుపరి ధూర్తుడైన యొక వటుని కాలకౌశికుడు తన భార్యయొద్దకు రాయబారిగా పంపిన సంఘటనను కాలకౌశికుని గృహమున దాసిగా పడిన బాధలను గౌరనార్యుడు అద్భుతముగా చిత్రించెను. కాలకౌశికుడు బాలురచే అవమానము పొందిన పిమ్మట నొక ధూర్తుడైన శిష్యుని పిలుచును. అతని చేష్టాదులు 'ధూర్త' శబ్దము వలననే ప్రకటిత మగుచున్నవి. కాలకౌశికుడు వానిని పిల్చి తాను చంద్రమతిని గొని తెచ్చుకొనిన విషయ మెఱిగించి:-

"నా వధూమణికి సంతసము పుట్టించి
వేవేగ నాలోని వెఱపెల్ల మార్చు [43]

మని కోరుకొని తన గయ్యాళి భార్య యొద్దకు పంపినాడు. కాలకౌశికునకు తన భార్య కోపము బాగుగ తెలియును. అదివరకెన్నియోమారులామె చేత చావు దెబ్బలు తినియున్నాడు. అందులకే ముందుగా రాయబార మంపదలచినాడు. ఆ ధూర్తవటుని పంపుటలోనే విశేషమున్నది. సామాన్యముగా రాయబార మంపుట ఉపశాంతి కొరకు. అందులకై సాధువుని ప్రజ్ఞాశాలిని పంపవలయును. కాని ఇచ్చట ధూర్తుని పంపినాడు. అనగా గొడవ మరి హెచ్చవలయుననియే కదా!

అంతట నాధూర్త శిష్యుడు కలహప్రియుడు గాన చేజిక్కిన అవకాశము వినియోగించుకొనదలప మనమున వేరొక్క విధమున యోజించి వారిరువురకు విరోధము పుట్టించి వారు మొగంబుల పగులగ మొత్తులాడుచుండ చూడవలయు నని తలచినాడు. అందులకే గురువు చెప్పిన విషయములు తారుమారు చేసి

"రూపింప వికృతంపు రూపు నీరూపు
నాపత్ని కటుగాన నాకిట మీద
కమనీయ రూపురేఖలు గల కాంత
నమర నొక్కతె వివాహము గావలయు"

43 గౌరన. హ. పా. ద్వి. భా. 3.29 వావిళ్ళ. ద్వి. 1021.

నని గురువు కూడబెట్టిన ధనమంతయు వెచ్చించి యొక చక్కని రాచకూతును గాని చెప్పుచున్నాడని తెలిపినాడు. అంతటితో నాపాత్ర ప్రయోజనము నెరవేరినది. వాడనుకొనిన దానికి పదిరెట్లుగా పరిణమించినది. ఇకనామె స్థితిని మనమూహింపగలము. ఎంతటి సుగుణవతియైనను భర్త అట్లు చేసిన హర్షింపగలదా? ఇక కోపనయగు స్త్రీసంగతి వేరున చెప్పనక్కరలేదు. ఆమె ముఖము జేవురింప పండ్లు పట పటకొరుకుచు చేతగుడ్డుపట్టి ఎదుర్కొనినది. ఇచ్చట వీరిరువురి కలహము వర్ణనాతీతము. లోకములో మూర్ఖదంపతుల కిది చక్కని నిదర్శనము. పతితో సమానముగా నెదిరించుచు అతనిని కొట్టుచున్న కలహకంఠిని జూచి చంద్రమతి వారింపబోయినది. కలహకంఠి ఆమెను కూడ నిందించి కొట్టబోయెను. ఇట్టి కల్పనములు లోకోత్తరములు. అట్టి కల్పనా గౌరవము గౌరనకే దక్కినది. ఇక చంద్రమతిని ఆ యిల్లాలు ఆదరింపునని యెవ్వరను కొందురు? ఆ తల్లిబిడ్డల గతి దైవమునకే యెఱుక!

......................నా పేరు తెలిసు

విన్న మృత్యువుకైన వెరవేకి వచ్చు [44].

నని మొదటనే తెలియజెప్పినది. నానాబాధలు పెట్టజొచ్చినది. ఇట్టి బాధలు పూర్వకాలములో అచ్చటచ్చట అత్తల చేతి క్రింది కోడండ్రు పడుచుండెడివారు. చివరకు కలహకంఠి చంద్రమతి కుమారుని కూడ బాధింపజొచ్చినది. చివరకొకనాడు చేతులు బుగ్గలు నెర్రరగ కందువారనులిమి అరణ్యమున కంపనది. యునది లేక చంద్రమతి గుండెలు పగులునట్లు కుమిలిపోయెను. ఆ విషయ రిగిన విశ్వామిత్రుడు తక్షకునిపిలిచి లోహితుని కాటువేయుమని ఆజ్ఞాపించెను. తక్షక సంఘటనముతో "ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానమును" నందలి నలకూబరశాప వృత్తాంతమునకు సంబంధము కల్పింపబడినది. అంతట కౌశికుడు తక్షక కార్యమునకు అనుకూల్యము కల్పించుటకై ప్రీతితో తన శిష్యులను బిలిచి.

"ముని కుమారులకు లార ముదమున మీరు
చని లోహితాస్యుని సంగడి గూడి
వనములో జరియించు వాని ప్రేరేచి
కొని పోయి తక్షకు ఘోర విషాగ్ని
బడద్రోచి రండని [45]

44 గౌ. హ. పా. ద్వి. భా. పుట 343 ద్వికథ. 1190
45 పుట 390 ద్వి. 1777–1781.

ఆజ్ఞాపించెను.

వారు వెంటనే తమ కర్తవ్యము నెరవేర్చిరి. కాలకౌశికుని కపట వృత్తికి యుక్తమగు అనేక కపట కృత్యములు కల్పింపబడినవి. ఇచ్చట కూడ కపట స్నేహితులగుట చేతనే వారు లోహితుని ఆ పుట్టవరకు తీసికొని పోయిరి. కానిచో అట్టి అవకాశము లేకపోవుటచే కవి యీ సంఘటన కల్పించెను. కౌశికుని కోరిక నెరవేరినది. తక్షకుని కాటుచే బాలుడు నేలకూలెను. ఆ విషయమునక ఆ వృక్షము భస్మీపటల మయ్యెను. ఆ బాలుడు చనిపోయినట్లుగా కాక జాగ్రత్తగా నేలకూలినట్లు మాత్రమే కవి వర్ణించెను, అది చూచి తోటి కపట బాలురు ఆశ్చర్యపడి చంద్రమతి కాసంగతి నెరింగించిరి. కడుపుకోతచే నామె పడిన బాధ కిచ్చట పతాక స్థానమ నందుకొనినవి. ఈ మాట వినినంతనే ఆమె మొదట హా పుత్రా! యనుచు గుండె పగుల మూర్ఛపోయెను. కొంచెము సేపటికి తెలివి నొందిః-

"నేలలు పడుకుచు నిగిడిన వగల
వాలుగన్నుల నీరు వరదలై పాఱ
సకటా యో! లోహితాస్య నాకింక
దిక్కెవ్వరిట మేదఁదెరువేది ? బ్రతుకు
కీ దుఃఖ వార్ధి నేనే తప్ప గడవ
నీఁదుచు నీ విధి కేమని వగతు
బతి బాసియును నిన్ను బట్టి
నాపట్టి మతిని నే దిగులును మఱచి వర్తింప
నెక్కడ నుండి నేఁడిటు వెంటనంటి
తెక్కలి దైవంబు ద్రెక్కొనె నిన్ను [46]

అనుచు వలవల యేడ్చినది. ఈ సంఘటనము రసపోషణకై కల్పింపబడినది. అంతట ఆమె దుఃఖమును చూచి విప్రవనిత కోపించిః-

ఓసి! యమాంగల్య మొదవ నేడ్చెద్చెదవె ?
యీ సంధ్య ప్రొద్దు మా యింటి ముందటను

....

46 గౌరన హ. పా ద్వి. ఖా. పుట 396 ద్వి. 1847-54.

అని యేదో ఒక వంకతో నింటి ముందంజ నేడ్చుచుంటివనియు పనిమాని వెడలిపో చూచుచుంటివనియు నిందించెను. పాపము చేయునదిలేక చంద్రమతి:-

"విసమెక్కి చచ్చెనో విపినంబు లోన
బాసగంగ గోల ప్రాణములనున్న వాడో
చొప్పడ నాపుత్రుఁజూచిరా నాకసి
నిప్పుడే పరపు వాడీల్గక మున్నె
మసలక తెప్పించి మందుబోయించి
పసనుగా నొనరింపు ప్రాణదానంబు" [47]

అనుచు బతిమాలినది. కాని ఆమె హృదయము కరుగలేదు ఇంటిపనులు చక్కబెట్టి యజమానురాలిని నిద్ర పుచ్చి కడుపులో హాలాహలము వంటి దుఃఖమును దాచుకొని చీకటిలో దనయుని వెదకుటకై చంద్రమతి బయలుదేరినది. వచ్చిన బాలురు చెప్పిన జాడలు పట్టుకొని వెదుకుచు బోయినది చలనము లేక కడు నిద్రావస్థలో పడినట్లున్న ఆ బాలుని చూచినది. శ్మశానమునకు మోసికొని పోయినది. అచ్చట హరిశ్చంద్రుని దుఃస్థితి వర్ణనాతీతము. అతని స్థితి నక్షత్ర ని సంభాషణములు అన్నియు గౌరన కల్పన లనియే చెప్పవలయును చంద్ర గళమునగల సూత్రమునుబట్టి చంద్రమతి తన భర్తను గుర్తించినది. ఈ ఘటనమే "ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము" నందు విశదమైనది. ఆమె తన ర్య అతడు తన కుమారుడు ఇది తెలిసియు హరిశ్చంద్రుడు బాలుని దహనము కై మాడ తెమ్మని యామె అడుగ నామె తన యజమాని ఇంటికి బయలు దేరినది. అప్పుడు విశ్వామిత్రుడు చోరునాకని పుట్టించి చంద్రమతి నెట్టులైనను చంపించు నుపాయము గరిపి పొమ్మనెను. అప్పుడు రాజకుమారు నెత్తుకొని వచ్చినదని ఆమెను పట్టించి చంపుటకై ఆమెను హరిశ్చంద్రునకు నప్పగించుటయు మొదలగు సంఘటనములు కవిచే కల్పింపబడినవి. హరిశ్చంద్రుదు వెందులకైన సిద్ధపడి కత్తి యెత్తెను. ఇంతలో కౌశికుడు పరుగున వచ్చినాడు. ఇచ్చట హరిశ్చంద్రుని సత్యసంధత తారాపనము నంటుకొన్నది. ఇట్టి కృత్యము చేయ వలదనుచు నతనిని విశ్వామిత్రుడు వారించెను:-

47 గౌరన. హ. పా. ద్వి. ఖా. పుట. 402 ద్విపద 1943-18.

"నామాటగై కొని నాకామకిత్తల
నామాల మగువల నర్థి వరింపు
నీ సుతు ప్రాణంబు నీ రాజ్య సుఖము
నీసతితో బొందు నీతోటిపెంపు
బడయ మీ వింక.... 48

అనుచు వారింపబోయును. ఇదియే విశ్వామిత్రుడు తుది ప్రయత్నము చేసి ఓడిపోవుట, అతడప్పుడెట్లుండెనో గౌరన చక్కగా చిత్రించెను.

"నావుడు వెఱగంది నరలోక నాథు
పావన సత్యసంపద కాత్మ నలరి
బొంకించు నాసలంబోపీడి మౌని
పాకంబు చెడి తలపోయుచు నుండె

అప్పుడు హరిశ్చంద్రుడు తన కర్తవ్యము విస్మరింపక కత్తి నెత్తి వ్రేయ అది పూలహారమై ఆమె మెడలో నిలిచెనట. మరల తన అసిధార నాతడు పరీక్షించుచుండ శ్రీ విశ్వనాధుడు ప్రత్యక్షమయ్యెను. హరిశ్చంద్రుని జన్మ తరించినది. కాలకౌశికుని మాయలు పటాపంచలయ్యెను. లోహితుడు లేచి కూర్చుండెను. కౌశికుడు హరిశ్చంద్రునకు తిరిగి రాజ్యప్రదానము చేసెను. భగవంతుని ఆజ్ఞానుసారముగ హరిశ్చంద్రుడు తిరిగి రాజ్యము నేలుటకు అయోధ్యకు వచ్చెను. ఈ విధముగ గౌరన అత్యద్భుతముగా తన కల్పనా చమత్కృతితో కథను పెంచెను. అతని కల్పనలు సంభాషణములందును పాత్ర పోషణమునందును రసపోషణమునందును సంఘటనములయందును వేయేల ప్రతి విషయమునందును కానవచ్చుచున్నవి. ఇవి సహజములై సరసవంతములై కూడ నొప్పెను.

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము వర్ణనా వైభవము.

ఈతని ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానము వస్తురసములతో పాటు వర్ణనా ప్రాధాన్యమును గూడ సంపాదించి స్వతంత్ర కావ్యత్వ ఘనతను సంతరించుకొన్నది. వర్ణనతోపాటు కధాగమనమును కుంటుపడక సాగెను. ఈ వర్ణనలు సహజ సుందరములై లలిత పదభూయిష్ఠములై అలంకారయుక్తములై

48 గౌ. హ. పా. 2560-64, 2. 2585-2590.

యున్నవి. శైవకవి సంప్రదాయానుసారముగ నీతని కవిత దేశీయతను చాటు చున్నది. పురాణమునందలి కథను చేపట్టి దానిని కావ్యముగ తీర్చిదిద్దిన మొదటి కవి గౌరనయే యని చెప్పవచ్చును. నన్నయాది కవులు యాశ్రమ వర్ణనలను చేపట్టి మనుచరిత్రాది ప్రబంధములకు నందించిన మేటికవి గౌరన. ప్రబంధము నందలి యష్టాదశ వర్ణనలవలె కల్పితములై బలవంతముగ ప్రవేశపెట్టబడక యాతని వర్ణనలు సందర్భ పాత్రోచితములుగా నుండుటయొక విశేషము మాయాలేడి వర్ణనయు మాతంగ కన్యల వర్ణనయు అయోధ్యానగర వర్ణనయు కాలకౌశికుని వర్ణనయు అత్యద్భుతములై యాతని ద్విపద కవితా ఘనతను చాటుచున్నవి.

గౌరవకాలమునాటికి సంస్కృత పురాణములను తెలుగులోనికి అనువదించుటయే గాక సంస్కృత కావ్యములను తెలుగున వ్రాయుటకు కూడా ప్రారంభించిరి. అట్లు వెలసిన పురాణములలో మారన మార్కండేయ పురాణము పేర్కొనదగినది. ఇందలి హరిశ్చంద్రోపాఖ్యానము గౌరవమునకు చూర గొనినది. అందులకే అందలి ఇతివృత్తము చేపట్టి యతడు దానిని కావ్యముగా తీర్చి దిద్దినాడు. పిమ్మట పురాణ కథను చేపట్టి ప్రబంధములుగా తీర్చిదిద్దిన మనుచరిత్ర పారిజాతాపహరణములవంటి ప్రబంధముల కిది నాందియైనది.

సంస్కృత మార్కండేయ పురాణమునందేగాక దేవీ భాగవత స్కాంద పురాణములయందు హరిశ్చంద్రోపాఖ్యానము కొలది మార్పులతో కన్పించు చున్నది. గౌరవ తెలుగులోని మార్కండేయ పురాణము నందలి కథను చేపట్టినను స్కాందము నందలి కథను దృష్టియం దుంచుకొని హరిశ్చంద్రో పాఖ్యాన కావ్యమును తీర్చిదిద్దినాడు. కాని మార్కండేయ పురాణము నందలి సత్యసంధుడగు హరిశ్చంద్రుని కథయే అన్నిటికిని మూలమనక తప్పదు.[49]

---

49. మార్కండేయ పురాణాంతర్గతమైన హరిశ్చంద్రోపాఖ్యానము గౌరన కావ్యమున నొక సంపూర్ణ స్వరూపమును సంతరించుకొనినది. తరువాత వచ్చిన కథలలో దానినిమించి యొనరించిన కల్పనలతి స్వల్పము. అట్లని మార్కండేయమునందలి కథ యసంపూర్ణమని కాదు. దాని యందుపాఖ్యాన సంబంధ ఔపాఖ్యానము మైన స్వయంసమగ్రత కలదు. కాని గౌరనకథయందున్న ప్రాబంధిక సర్వాంగపుష్టి లేదు. డా. జి.వి. సుబ్రహ్మణ్యము, సిద్ధాంతవ్యాసము ప్రథమాంధ్ర మహాపురాణము, వాణీ ప్రచురణము, పుట 563.

అట్టి సత్యసంధుడగు సత్య హరిశ్చంద్రుని కథను చేపట్టి గౌరవ కావ్యము తీర్చిదిద్దుటలో తన ప్రజ్ఞాపాటవమును వెల్లడించినాడు. ఈతని యామృగమాతఀగకన్యల సృష్టులేగాక తత్తద్వర్ణనలును అత్యద్భుతములైనవి. అంతియేగాక కవి ప్రతి విషయమును నాటక రంగముపై ప్రదర్శించు నట్లుగా మనకన్నులకు సాక్షాత్కరింప జేసినాడు.[49] అంతియేగాక యితడు తన కాలము నాటి సాంఘికాచారముల నెన్నిటిలో ఈ కావ్యమునందు వర్ణించుట విశేషము. ఇందు కాలకౌశికుని సంభాషణ యందు వడ్డీలకిచ్చి ధనార్జన చేయు విధమును కాటికాపరితనము నుండి రాజు సమస్త వ్యవహారముల వఱకును చక్కగా వర్ణించి నాడు. అంతియేగాక గయ్యాళి భార్య చేయు అగడములను మరియు చమత్కరించినాడని చెప్పవచ్చును. శ్రీ ఆరుద్రగారు గౌరవ వర్ణనలనుగూర్చి ఎంతో ప్రశంసించిరి.[50]

గౌరవ చైత్ర చన వర్ణనముతో కథా ప్రారంభము చేసినాడు. ఇతని వర్ణనములు సహజములై వస్తువర్ణనమును, పాత్రపోషణమును, రసపోషణ మును గూడ గావించుటయొక విశేషము, ప్రతి విషయమును వర్ణనము తోడనే ప్రవేశపెట్టుట యాతని ప్రత్యేకత.

"గురుతపోజల సబాంకుశముల మౌది
దురిత మత్తేభ సందోమంబు నడచి
పొలుచు సన్మని సింహములకు నసింప
వలనైన యాచైత్రవనములోబ్రిబలి"[51]

---

49 ఎ. నాటకాలు వ్రాయక పోయినా ఇపుడు సృష్టించిన పాత్రలే ఇటీవల స్టేజీ నాటకాలకు పనికి వచ్చాయి. ఇతడు కల్పించిన సన్నివేశాలనే అనంతర రచయితలు వాడుకొన్నారు".

50. తన కాలంనాటి సంఘంలో సామ్రాజ్యాన్ని ఏలే మహారాజు దగ్గర నుండి శ్మశానాన్ని గుత్తకు పట్టే కటిక వాడిదాకా ఎవరెవరు ఎలా మాట్లాడే వారో ఎలా ప్రవర్తించేవారు వాళ్ళ కట్టుబాట్లు, హావభావ చేష్టలా ఎలా ఉండేవో నిశితంగా పరిశీలించి సూక్ష్మవిషయాలుకూడా గుర్తించి పాత్ర లను సూటిగా చిత్రించిన మహాకవి గౌరన.

51. గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము. అవతారిక. ద్వి. 1-3

అని ద్వైతవన ప్రాధాన్యమును ఎంతో గాంభీర్యముగా మూడు ద్విపదలో పేర్కొనినాడు. ఈ భావము లందలి మునుల అత్యుత్తమ ప్రభావమును చెప్పకయే చెప్పుచున్నది. అట్టి ద్వైతవనములోనున్న ధర్మరాజువద్దకు మార్కండేయుడు వచ్చెను. ఆ మార్కండేయుని వర్ణనము ఎంతో సహజమై యొప్పినది.

"కురుచ కంజెడలు బాగుగా నెత్తి చుట్టి
మెఱవడిగా భూతి మెయి నిండ నలది
వారు రుద్రాక్షభూషణములు దాల్చి
సారంగచర్మంబు జాబుగా గప్పి
పరుచిరస్ఫటి కాక్షసూత్రాంబు బుణ్య
సరిదంబు పూరితోజ్జ్వల కమండలువు
గరముల విలసిల్ల గణ్యకుత్సాదిఁ
వరమువేశ్వరు లిరుపంకల గొలువ
జనుదెంచు దీపవైశ్వానరతేజు
ననఘు మార్కండేయ డను ముని చంద్రుఁడు[52]

ఆ వనమునందు ఎందరో మహానుభావులగు మునులు గలరు. వారు దురిత మత్తేభ సందోహంబు నడచి పొలుచు సన్మునులు కాని వారికంటె ఆమోఘ మహిమగల మార్కండేయునిచే సత్యహరిశ్చంద్రుని కథ వర్ణింపబడవలసి యున్నది. అందుచే మార్కండేయుని వర్ణనము అత్యద్భుతముగ జేసి అతని మహిమాతిశయమును వర్ణించుటయేగాక అతనిని ప్రత్యేకముగ మన కన్నుల యెదుట శివునివలె నిల్పినాడు. వర్ణనములందు ముఖ్యముగా పేర్కొనదగినది, అయోధ్యాపుర వర్ణనము. అయోధ్యయొక్క ఉనికిని, దాని ప్రాధాన్యమును గౌరన ఎంతో రమ్యముగా వర్ణించినాడు. ఈ నగర వర్ణనము కడు ప్రసిద్ధమై తదుపరి కవులకు నాదర్శమైనది. ఈ వర్ణన అతిశయోక్తి స్వభావోక్త్యాద్యలంకారములతో నిండి మృదు మధురమైనది.

---

52. గౌరన. హరి. అవతారిక. ద్వి. 13-22.

"శివుని కెంజెడలతో జెలగు జాహ్నవికి
సవతు సేయగ దగు సరయువు పొంత
ధరణీ దేవికి ముఖ దర్పణం బనగ
బరుల కసాధ్యమై పరగునయోధ్య
చెలువొందు ....[53].

అని మొదట అయోధ్య ఉనికిని దాని పవిత్రతను పేర్కొనినాడు. పవిత్రతతో పాటుగ నారాజధానిని శత్రువుల కసాధ్యమైనదిగా చెప్పినాడు. రాజధానికి ప్రాధాన్యము రక్షణ సామర్థ్యమునుబట్టియే కదా. అట్టి అయోధ్యా నగరములో–:

"..................... అందుల చిగురుమావులును
గలయ బెంపెసగు చెంగల్వ బావులును
సోమరి గాలిచే సుడియుతావులును
ప్రేమ గాముకులు చరించు తావులును
దారుణ ప్రవాళలతా విధానములు
బంభీంబుసారస బహువిలాసములు
జెన్ను మించిన మంచి చెఱుకు దోటలును
మిన్నులతోరాయు మేటి కోటలును
గమనీయ వజ్రసంగత కవాటములు
గొమరారు ముత్యాల కొలువు కూటములు
రాజతింటగు గృహరాజి మేడలును
భూజనంబులు మెచ్చి పొగడు వాడలును
వేడుక మది కొదవించు వీధులును
నిడలు దోచు మాణిక్యవేదులును
గనకచిత్రిత పతాకా వితానములు
జెనుపొందు మాధ బృందగానములు
బహువిధ దేవతా ప్రాసాదములును
"మహనీయ తూర్యసమ్మర్ద నినాదములు
బరతత్త్వ విధులైన బ్రాహ్మణోత్తములు

53. గౌరన హ. ప్రథమ భాగ కథారంభం. 1-5. ద్వి.

పురుహూతు బురడించు భూపసత్తములు
నలకాధిపతికి జోడైన వర్తకులు
నలఘు నృత్యప్రౌఢి నలరు నర్తకులు"
మందారముల బోలియను మహీజములు
నెందు బోదల్చిన నేగెడు వేరు
లవరళ మదగంధులగు వారణములు
దట్టించి కరినైన దఱుముమల్లులును
గలుగు నప్పుర మేలు కమనీయ మూర్తి [54].

ఈ విధముగా నీ అయోధ్యా వర్ణనము తరవాత కవులకు నాదర్శప్రాయమై అత్యంత ప్రాధాన్యమును వహించినది. అంతియేగాక అంత్యాక్షరములగు 'ల' ను లతో అంతమగునట్లుగా నలుబదీ రెండు ద్విపదలలో చక్కని తెలుగు పదములతో నీ వర్ణనము అయోధ్యానగరమునందలి సమస్త వస్తుజాలమును కనులకు గట్టించిచున్నది.

తదుపరి పేర్కొనదగినది ఇంద్రుని కొలువుకూట వర్ణనము. ఈ వర్ణనము దేవీ భాగవత 'స్కాంద పురాణము' ల యందును కలదు. దానిని గౌరన గ్రహించి మెరుగులు దిద్దెనని చెప్పవచ్చును. ఈ వర్ణన ఇంద్రుని వైభవాతిశయమునకు తోడుగా వర్ణింపబడినది:-

పరమ సమ్మదమున బాకశాసనుడు
హరిచందనము మేన నలవడ నలది
సరిలేని రత్న భూషణములు దాల్చి
సరస మందార పుష్పంబులు దురిమి
యొసరి దివ్యాంబరంబులు లీల గట్టి
యసమాన శృంగారమలవడ జేసి [55].

కొలువు కూటమునకు బయనమై వెళ్ళినాడు. అతడు హరిచందనము మేన పూనికొనినాడు. రత్నభూషణములు దాల్చినాడు. దివ్యాంబరములు ధరించినాడు సరసమందార పుష్పంబులు దురిమికొనినాడు. అంతకంటె ఆతని వైభవము

54. గౌరన. హరి. ప్ర. ద్వి. 1-42
55. గౌరన ప్ర. భా. ద్వి 71-76

ఇనుమడింప జేయు వస్తువులు కానరావు. కాని వానిని వర్ణించుటలో గౌరవ ప్రతిభ సాటిలేనిది హరిచందనము మేన అలుకడ అలదికొనినాడు. అనగా శరీరమునకు అది సరిపడునట్లు పూసు కొనినాడు. సరిలేని రత్నభూషణములను దాల్చినాడు. అనగా వానికి తోడు మరియేవియు లేవని భావము. అంతియేగాక సరసమందార పుష్పంబులు దురిమికొనినాడు. అని వర్ణించుటయందు సరస మనగా సువాసనా పూరితమైన పుష్పములని భావము. పుష్పములకు వాసనయే కదా ప్రాధాన్యము అంత వైభవోపేతుడైన ఇంద్రుడు ప్రవేశించు కొలువు కూటమును అంతకంటె వైభవముగా గౌరన వర్ణించెను:—

"తళ తళ మను పైడి తళుకులు మించు
నెలరాలతిన్నెలు సీడలు దోచు
నేలాలకంబాలు నిర్మలస్ఫటిక
సాలభంజికలు బచ్చలగ — వాక్షములును
బగడంపువాచూర్లు బద్మరాగములు
మొగడులు వైడూర్యముల మందిరములు
సలలితశశికాంత చంద్రశాలలును
వెలది ముత్యంబులు వెలయు వాకిళ్ళు
బ్రవిమలవజ్ర సోపానమార్గములు
గలిగి నానాభూపగంధబంధురము
ఋలుపొండ యవనికా భోగభాసురము
గర్పూరచందన కాశ్మీర మళిత
దర్పసారంబు సిక్త ప్రదేశంబు
పైడి శావలి బర్వ నతులితప్రభల
దేదీప్యమానమై తిరముగా మెరయు
నిరుపమ నిజసభానిలయంబు నందు
బరగు చింతామణిభద్ర పీఠమున
దనర నాసీనుడై తగు దగు ప్రియంబెసగ

ఇంద్రుడు కొలువుకూటమునందలి చింతామణి భద్రపీఠను నధిష్ఠించినాడు. తదా స్థానమండప వైభవము వర్ణించుట జరిగినది. ఇంద్రుడు సింహాసన మధిష్టించిన పిమ్మట వర్ణన మార్చినాడు. ఇంద్రుడు వసించిన కొలువు వర్ణించినాడు. అది

ప్రజ్ఞతో కూడిన వర్ణన. ఇవి కవి మెళుకువలని చెప్పవచ్చును. తదుపరి ఆ ఇంద్రుని:-

"అనల కృతాంతాదులైన దిక్పతులు
గిన్నర గంధర్వ గీర్వాణ యక్ష
పన్నగ సన్ముని ప్రవరులు గొలువ
రవల కంకణముల రవము లెసంగ
సవర నచ్చరులు వింజామర విడగ
నారద రణిత వీణా నినాదాను
కారియై తుంబురుగాన మింపెసగ
వినుత రంభానృత్యవిభ్రమగతులు
కను దమ్ములకును వికాసంబు నెరప
పారిజాతోద్భవ ప్రసవమంజరుల
సౌరభంబులు వెదజల్లుచు బాలయు
బాలానిలంబుచే బలుమాఱు గదలు
నీలాలకంబులు నెరీని నంటింప
జతుర విద్యాధర సన్నుతు లెసగ
నతు లితంబులైన మహావైభవమున
నానరంగ గొలువున నుండి.........." ప్ర. ఖా. ద్వి. 96 - 111

అనుచు గౌరన సభావర్ణనము గావించినాడు. ఇందు అసల కృతాంతాదులైన దిక్పతులును కిన్నర గంధర్వ గీర్వాణాదులును పన్నగ నెమ్మని ప్రవరులును ఇంద్రుని గొలుచుచుండిరి. అచ్చరులు వీవనలు వీచుచుండిరి. నారద తుంబురులు వీణాగాన మొనరించుచుండిరి. పారిజాత సుమపరిళములు వెదజల్లుచున్నవి. అట్టియెడు మహావైభవముగా ఇంద్రుడు కొలువున నుండెనని వర్ణించినాడు.

ఈ వర్ణన ఇంద్రుని మహాభోగము అభివర్ణింపబడినది. అట్టియెడ ఇంద్రుడు ప్రసంగోక్తిగా త్రిలోకసంచారులైన మునులను జూచి:-

మూడు లోకంబులు మునుమిడి మీరు
చూడని యట్టి రాజులు మరిలేరు
వారక మును చన్నవారిలో నున్న

వారిలో బుట్టెడివారి లోపలను
బలికి బొంకని మహీపాలుండు గలడె
తలపోసిచెప్పు డిందరు నట్టివాని" -ద్వి.ప్ర.ద్వి. 112-118.

అని అడిగినాడు అప్పుడు మునులందురు ఒకరిముఖము లొకరు చూసు కొనిరి అట్టియెడ వారిస్థితిని గౌరన అత్యద్భుతముగా వర్ణించెను. అది యీతని నాటకీయతను చాటుచున్నది.

"వినియును విననట్లు విస్మయం బంది
చ్యవను డూరక యుండె శార్ధరవుండు
నవుడుంకొట్టెడు నేల్వ్రాసె మరీచి
సోమరియై మీరు చూచుచునుండె
గౌతము దత్రికి గనుగీడె నతడు
శాతాత్మకుని బల్కుసన్న గావించె
నాత డగస్త్యుని న్నన గొకె
నాతడు జమదగ్ని నదిమెహస్తమున"

ఇట్టి సన్నివేశము మరి యే కావ్యమునందును కానరాదు. తెలియని విషయమును తేల్చలేని విషయసమస్యయు నేర్పడినప్పుడు మానవుడు చేయు చేష్టలు సహజముగా నిందు వర్ణింపబడినవి. గౌరన మూలమున లేని వర్ణనల నిట్లు తీర్చిదిద్దినాడు.

మధు మాస వర్ణనము :- తదుపరి పేర్కొనదగిన దీతని మధుమాసవర్ణన:-

"వెలగిదియ్యని విల్లువెస నెక్కుపెట్టి
మెలగెకంతుడు నుబ్బి మీటి నల్లడల
జెలంగి కోయిలల్ చెలగె ఝుమ్మనుచు
మ్రోసెదుమ్మెదలు గుంపుగట్టి జంతు
జేసె రాచిలుకలు చెలువగ్గలముగ
గాల్రిలె జక్కవలు చెంగల్వ దీర్ఘికల
వ్రాలెనంచలుం ముద్దు వగ్రగాత్ర నవలు
దోచెబొన్నలు దటిలో నట మున్నె
పూచె మోదుగు వృక్షములు విఱ్ఱవీగం

గాచె జూతంబుల కమ్మనై మఱసి
నీచె సోమరి గాలి విరహులు బెదర
బొలుచు నమ్మధు మాసమున-ద్వి. ప్ర. భా. ద్వి. 330-340

దేశీయ చ్ఛందమైన ద్విపదయందు కూడ సమస్త విషయములను అత్యద్భుతముగా వర్ణించిన మేటి కవి గౌరన. ఈతని వర్ణనలే ప్రబంధములకు మార్గదర్శకములని చెప్పవచ్చును.

తదుపరి పేర్కొనదగిన పీతని వేట వర్ణనములు ఇవి అత్యద్భుతములై సంస్కృత పదభూయిష్ఠమై ప్రౌఢమై యొప్పినవి. ద్విపద చ్ఛందమును తేట-తెనుగు పదములతోడనే గాక కఠినమైన తెలుగుపదములతో కూడ నడిపింపగల డనుటకీ వర్ణనమే ఉదాహరణము:-

"కోరమీసలు జంబుగొప్పలు బిరుసు [56]
బారెడు చెవులును బరడు పిక్కలును [57]
జేవ విండ్లును నెజ్జ పెరల గన్నులును
జేవురు బొట్లును జిల్లకోలలును
మొల నీలికాసెలు మోటకత్తులును
తుల ముళ్లు బదసికిదండకడెంబు
గలిగి భయంకరాకార కింకరుల
పొలుపున గర్జించు పాలపర్లు గలసి
కాదమసింగము బోలు కుక్కలఁదెల్చి
కుదియించి బంగారు గొలుసుల బట్టి-13
వారు వేటకు పయనమై వెళ్ళినారు.

మోటువారైన వేటకాండ్రకు పెద్ద మీసములుండుట సహజమగుటచే నిచ్చట కోరమీసము లనుటయు సమంజసముగా నున్నది. అటులనే బరడు

56. వేసలును జంబురు గొప్ప బరుసు బారెడు చెవులును
57. వాఱడు వేనులు జరుడు పిక్కలును పాఠాంతరము. వావిళ్ళ 195 గౌరన. హ. ఉ కోరమీసులు- పెద్దమీసలు. జ. జుగొప్పలు-చింపిరి కొప్పలు. పాఠాంతరమును బట్టి. చోఱమీసలు-చోఱ చేపవంటి సన్నని నిడుద మీసలుని అర్థము.

పిక్కలు బొబ్బరవలె గుఱకలైన పిక్కలనుటయేన విషయము కానందున కొన్ని గ్రంథముల యందు మార్చబడినది. [58] తదుపరి హరిశ్చంద్రుని వేటవర్ణన అద్భుతమై సాగినది. ధీరోదాత్తుడగు నారాజున కీవర్ణనము తగియున్నది.

"మురువున శింజని మ్రోయించి విభుడు
పిడుగుల కంటెను బెడిదంబులైన
వెడద వాతలు గల్గు వివిధబాణముల
మెఱుగుల గన్నుల మిఱుమిట్లు గానగ
గదిగది గఱవ నొక్కట వేయుటయును
బగులు బరహుముల్ పడుశరభములు
దెగు సింహములు జిక్కి దిరుగు నేనుగులు
డూలు గండకముల డునియు బెబ్బులులుఁ
గూలు నెల్గులు దన్నుకాను మహిషములుఁ
బారలు దుప్పులు ధూళి బ్రుంగు న్రిరులును
దెరలు సూకరములుఁ దెళ్లు సివంగు
రాజగు నిరకలను బిజ్జారలు మస్చిళ్ళు
మరుగు గవయములు మడియు నేదులును
నడగు జంబుకములు వై యిట్ట పొట్టి
దాడడ మెడ బకికాలు దోరంపుఁజెవులు
గొరిసె వాలము మోరకొమ్ము లెమ్ములును
బకికించి చూడ నేర్పరపంగ రాక
కత్తులు పచ్చడిగాఁ జేసినట్లు

58 గౌరన హ. ద్వి. సాహిత్య ఎకాడమీ ప్రచురణము పి. యశోదారెడ్డి "కోరమీసలు జంబు గొప్పలు బిరుసు– బారెడు చెవులను బరుడు పిక్కలను" దీనికి పెద్ద వేసలు చింపిరి కొప్పులు బిగువై వెడల్పైన చెవులు అని అర్థము నిచ్చినారు. ఇది వేటకాండను వర్ణించు సందర్భములోనిది. సాధారణముగా చెవులు పెద్దవిగా నుండుట సౌభాగ్యలక్షణము. ఈ పట్టున అట్టి సౌభాగ్య లక్షణముల వర్ణించుటకు తావులేదు. వర్ణించినను చెవులు బారెడనుట సమంజసము కాదు. కావున "వారినవేనులు బరడు

తుత్తుములై రూపుదోపక కలసి
నెత్తురు మడుగల నెడి దేలియాడ
నత్తటి రోతయు సలసట వాడను
ఎటజాలించె యా ఏపులాధిపుండు"

గౌరన. ద్వి: ప్ర. 500-520

వేట చాలించినాడు. ఇరువది ద్విపద పంక్తులలో ఎడతెరపి లేక హరిశ్చంద్రుడు వేటాడినట్లుగని గౌరన తాను ఎట్టి వర్ణనయు గావించినాడు. కత్తుల పచ్చడిగా జేసినట్లు తుత్తుములైనట్లు చెప్పినాడు చివరకు ఆ నెత్తుటి మడుగులను పినుగు పెంటలను చూచి సహింపనేరక రోతచెందుటయే గాక కలసటయు చెంది వేట చాలించినాడు. ఈ విధముగా నీతని వర్ణన అత్యద్భుతమై సాగినది.

తదుపరి సృష్టిలో "నభూతోన భవిష్యతి అనదగినవి గౌరనార్యుని వర్ణనములు గలవు. అందు ముందు పేర్కొనదగినది' బంగారు లేడి వర్ణన రెండవది మాతంగ కన్యల వర్ణన. ఈ వర్ణనలలో అతని ప్రజ్ఞ ప్రౌఢమై పరిపక్వస్థితిని చెంది పతాకస్థాయి నందుకొనినది. అంతియేగాక తెలుగు ప్రబంధ వర్ణనలేవియు ఈ వర్ణనా సృష్టికి సరికావని కూడ పేర్కొనదగినట్లు సాగినది. భక్త్యావేశ వర్ణనమునందు వలె వస్తువర్ణనమునందు గౌరన సాటిలేని మేటికవి.

మాయాలేడి వర్ణనము:-

"మునిశిఖామణి జగంబుల లేనిదాని
ముత్తెంపు జిప్పల మురళించు మోము
గొత్త నీలపురంగు గుట్టకు కన్దోయి
పగడంబు నునుఁగెంపుఁ బచరించు చెవులు
దగదగ మను పైడి తళుకుల మేను
దళుచు వజ్రములతోఁ దడ బడు దొడలు
మెరుగు బచ్చల డాలు మీరు గోర్కులును
నొఱపు వెన్నెల గాయనుదరంబు గలిగి
వెఱచిన గతి దిశల్ వీక్షించి కానగఁ
జెలువును బలుపును జిగియును బిగియు
బలమును జలమును బటులంఘనములు

దత్తఱమును వేనిని తళుకును బెళుకు
ను త్తమ మదిరుచి లొప్పెడు పొడులు
మురువును బరువును ముదమును మదము
మురిపెంబునారుపును ముద్దును వింత
మురపెంబు నొరుపును ముద్దును చింత
ఖచరంబు నచరంబు గబ్బును గుబ్బు
బచరించు వన్నెలపైడి మృగంబు
నలవడ బుట్టించి ....ప్రథా. ద్వి. 570-587.

హరిశ్చంద్రుని సమీపింప బంపినాడు. హరిశ్చంద్రుడు ధీరోదాత్తుడు గావున నాతని నాకట్టుకొను మృగము అసామాన్యమై యొప్పవలెను. లేనిచో నాతని మనంబు నాకట్టు కొనజాలదు. ఇందలి పదములు సంద్రము నందలి తరగల వలె నాట్యము చేసినవి. పైడి మృగము తుళుకు బెళుకు చూపులకు పరిగి నెంచి పదజాలమును ప్రయోగించుట కవి చాతుర్యమును, కళానైపుణ్యమును చాటుచున్నది. అంతియేగాక బలము' 'జలము' 'తళుకు', బెళుకు' మొదలగు జంటపదములు అప్రయత్నకృతముగ అర్థవంతముగా కుదురు కొనినవి.

వనవర్ణనము:- తదుపరి పేర్కొనదగిన దీతని విశ్వామిత్ర వరతపోవనము ఈ వర్ణనమంతయు మహాభారతమునందలి శకుంతలోపాఖ్యాన కణ్వాశ్రమ వర్ణనమును తలపించుచున్నది.[59]

"చని చని ముందట జంపకంబులను
బనసల నిమ్మల బాటలంబులను
సురుగుల మారెళ్ళజూత పోతములఁ
గురువకంబుల గీదే గుల నశోకముల
బొగడల బొన్నల బోంక మ్రాకులను
గలయు గమ్మని యాజ్య గంధముల్ మేన
నొలయంగ వెదజల్లు హోమ ధూపములు
గలుగు విశ్వామిత్రు ఘనతపోవనము

59. ముందు చర్చింపబడును.

ఆ తపోవనమునందు హరిశ్చంద్రుడు ప్రవేశించినాడు. ఈతడు మొదట లతా తరుగుల్మములను పిమ్మట నచ్చటి క్రూర సాధుజంతు మైత్రిని తదుపరి జంతు సమూహమును వర్ణించినాడు. అట్టియెడల నీవర్ణనము గౌరన నిశిత దృష్టిని తెలుపుచున్నది. సింహ మాతంగ శార్దూలాది క్రూర మృగములను అచ్చట శుక పికాది పక్షులుండుటయే గాక విషజంతువులైన పన్నగాదులు కూడ నున్నవి. ఇందలి వర్ణన మద్భుతమై సాగినది. తదుపరి పేర్కొనవలగిన దీతని కొలను వర్ణనము.

కొలను వర్ణనము:- అట్టి వనమధ్యమున ప్రవేశించిన హరిశ్చంద్రుడు అచ్చట నొక కొలను గాంచినాడు. దీని వర్ణనము అలంకారయుక్తమైన సహజ సుందరమై యొప్పినది.

"వలనొప్ప జొచ్చి యా వనమధ్యమునను
గమనీయ విలసిత కమల కల్హార
కుముద నీలోత్పల కుసుమ సుగంధ
మధుతర సంగీత మహిత తరంగ
లలిత డోలా కేళి లాలస చక్ర
కలహంస బక బిస కంఠికా క్రౌంచ
సరస టిట్టిభమద సారస ప్రముఖ
వరజల ఖగకుల ధ్వనుల నింపెసగ
సారలా మజ్జక జలధ కర్పూర[60]
సౌరభ వాసిత సలిలమై చైత్ర
దర్పిత వనదేవతాకర స్ఫటిక
దర్పణంబును బోలెందనరారు చున్న
కొలను గనుంగొని..................[61]

వన వర్ణనమున వృక్షములను జంతువులను వర్ణింప కొలను తీరంబున కమల కల్హార కుముద నీలోత్పలాది కుసుమ సుగంధ మధుతరంగములను వాని యందు సంచరించు జలపక్షులగు క్రౌంచ సరస టిట్టిభ మధు సారస ప్రముఖ

60. గౌరన. హ. ప్ర. ఖా. 629-66.

61. గౌరన ద్వి. ప్ర. ఖా. 663-675.

జంతుజాలములను వర్ణించుటయేగాక ఆ కొలను వనదేవతల కరతల స్ఫటికవలె తనరారుచున్నదని వర్ణించినాడు. స్ఫటిక దర్పణము తెల్లనై జిగిజిగి కలిగి యున్నటులనే కొలను కూడ తన నీటిచే నందము కలదై యుండును గావున నీ వర్ణనము సామ్యమును మిక్కిలి సమంజసములుగా నొప్పినవి.

మాతంగ కన్యల వర్ణన:- ఈ వర్ణన ప్రబంధ వర్ణనకు తలమానికమై మరి మెచ్చుటను కానరాని అద్భుత విధముగా సాగినది. ఈ కన్యల సృష్టి యే బ్రహ్మకు తగిన విధముగా చెప్పబడినది. కాళిదాసుని మేఘ సందేశము నందలి వర్ణనము నిది అతిశయించెను:-

నెడి నందమై నల్పు నెఱసిన కురులు
గొజనెల యొఱపు గైకొన్న ఫాలములు
కెఱకు పింగిణి నిండ్లఁజెనకెడు బొమలు
బెడిస తళుకుల బెడఁగుఁకన్నులును
దాడిమీ బీజ సుందర దంతములును
నిరుపమ తిలపుష్ప నిభ నాసికలును
సురుచిర బింబ విస్ఫురి తాధరములు
మించు టద్దములలో మెఱయు చెక్కిళ్ళు
మంచి వెన్నెలవంటి మందహాసములు
సలలిత శ్రీకార సదృశ కర్ణములు
నలరు శంఖముల బాగలవడు మెడలు
బిసకాండముల దలపించు బాహువులు
కిసలయంబుల పెంపు గెలుచు హస్తములు
కరికుంభములు చెన్నుగల జన్నుగవలు
నరుదార బిడికిట నడఁగు మధ్యములు
సుడులకు దెరువులు [illegible]పు నాభులును
[illegible]గడగి సైకతముల [illegible]దచు పిఱుందు
ల న టి కంబముల [illegible]ర్కొంచు దొడలు
ననవిల్తు శరధుల న[illegible] జంఘలును
జయలు దామరల [illegible]ఱచు పాదములు

నయమార గల్గికొన్న నవిలుకొని
మరగించు మోహన మంత్ర దేవతల
మురువున త్రైలోక్య మోహినులైన
తరళ లోచనల మతంగ కన్యకల
నిరువురంబుట్టించి..............." ద్వి. 802-810

విశ్వామిత్రుడు పంపినాడు. వారికి నల్లగ మెరసెడి కురులు కలవు.

కొఱవెల యొరుపు గైకొన్న ఫాలములు-నాడు అర్ధచంద్రుని సౌందర్యములో నున్న ఫాలములు గల కన్నులు, చెఱకు సింగిణి నిండ్ల జెనకెడు బొమ్మలనగా వారిని మన్మథుని సింగాణి పిండ్లను ఎదిరించెడి కనుబొమ్మలు. బేడిస తళుకు బెడగు కన్నులనగా బేడిస చేపలవలె బెనకులు గల అందమైన కన్నులు వారు దాడి మీబిజ సుందర దంతములను తిల పుష్పమువంటి నాసికలును దొండ పండువంటి అధరములును అర్ధపు చెక్కిళ్ళును కలవారు. ఈ వర్ణనము పూర్వ కవి సంప్రదాయమే యైనను పదములను ప్రయోగించుటలో గౌరనార్యుడు నూతనత్వము చూపినాడు. అంత్యాను ప్రాసముతో లకారమును లాస్యము చేయించినాడు. అంతియేగాక:-

కడ గి సైకతముల గడచు పిఱుదులును వర్ణించినాడు. అనగా మాతంగ కన్యలకు వించిని పిరుదులు కలవు. ఇటులని లఫటికంబుముల గయ్యాళించు దొడలు" అని ప్రయోగించుటలో కూడ అతిశయోక్తి కలదు. అరటి కంబముల ధిక్కరించు అనుటకు గయ్యాళించు అను పదము క్రొత్త ప్రయోగమే గాక అర్థవంతము కూడ నై యొప్పు చున్నది.

ఇక నాకన్యలు హరిశ్చంద్రుని చేరినపుడు అతిశయోక్త్యుత్ప్రేక్షాద్యలంకారములతొ పదములను నాట్యము చేయించినాడు:-

"కలికి రాచిల్కలో కాయజు నల్ల
గలువ పూదోపులో, కనగూడి మెలగు
నీలంపు బొమ్మలో నెల తలై మించు
లాలిత లోపించలకలో యనగ
మందహంస గతులను మఱపించు నడల
గములు మట్టెల తాళగతులకు దాక

రతినాయకుని యాజ్ఞ రంతుగా నాటు
గతి సందియుబుగల్లు గల్లన మ్రోయ
మొలనూళ్ళ గజ్జలమ్రోతకు రత్న
కలితకంకణములు గమంబు జూప
దంతికుంభంబుల తళుకులు మెఱసి"
"ఛింతగ జెక్కుల వెన్నెలల్ గాయ
రాజిల్లునునుబట్టు అవికల మీద
చేజుమై నాణిముత్తెపు బేరు లమర
చెలి మోములఱలో పదిగిచిన గాని
జిలు గుముసుంగులో జెంగల్వ రేకు
లొసపరిగా దోపియున్న కల్హార
కుసుమగంధంబులాగబ్బుగానొలయు
మృదుల గోరోచన మృగనాభి సంకు
మద విమ్రిత వక్త్రిమలయజ తిలక
నవ ఘర్మకణముల నఖరాణకురముల
నివురుచు సాంజన నేత్రాంచలముల
సొలపున బోవుచు సోలి యంతంత
నిలుచుచు జనుదెంచి .... " 830–842.

వారు హరిశ్చంద్ర మహారాజును గాంచి సమీపించిరి. ఇందు వారి సౌందర్యమును అలంకారవైభవమును విలాసాదులును వర్ణింపబడినవి. వారు పట్టు రవికలు ధరించి ముత్యాల పేరులు తాల్చిరి, సగము తొల్చిన కావి జిలుగులలో ముఖములు ప్రకాశించుచుండ ధరించి కల్హార పుష్పముల సుగంధములు ఎక సక్కేము చేయుచుండగోరోచన మృగ నాభి మొదలగు సుగంధ ద్రవ్యముల దాల్చి యొయ్యారముగా తను నఖాంకురములచే స్వేద జలము మీటుకొనుచు నడచి వచ్చిరి. ఇట్టి వర్ణనములో నో త్తరము. సత్యసంధుడును ఏక పత్నీవ్రతుడు నైన హరిశ్చంద్ర మహారాజు చిత్తము నలవరించుటకై యిట్టి అపురూప సృష్టి గావించినాడు విశ్వామిత్రుడు. ఈ సన్నివేశము రామాయణమునందు శూర్పణఖ రామలక్ష్మణులను సందర్శించిన సన్నివేశమును తలపించుచున్నది.[62]

62. ముందు వివరింపబడినది.

మాయా ముని వర్ణనము:- విశ్వామిత్రుడు దంతఘాతకుడను దానవుని ఓలిచి కార్యము జక్కపెట్టు మన వాడు మునివేషము ధరించినాడు. ఈ వర్ణనము నేటికిని ఇట్టి రూపములు ధరించి తిరుగు మాయ సన్యాసుల వేషమును తలపించు చున్నది. గౌరన కాలమున కూడ నిట్టి సంఘటనములున్నవనుట కిదియే ఉదాహరణము:-

"తలవడంకెడు వృద్ధతాపస వేష
మలనడ ధరియించి యా మాయ లాడు
మెదిచి తెల్లని భూతి మేనిండ నలంది
పెద పెద రుద్రాక్ష పేరులు వేసి
వింతగా జడలెల్ల వ్రేలాడ విడచి
మునుకొని జపమాల పూస లెన్నుచును
నురునిష్ఠ నున్నట్టు లుండగా జూచి" 1663-1675

హరిశ్చంద్రుడు మునిని సమీపించెను. ఇందు ఆముని వేషధారణమే గాక వాని నటన కూడ చక్కగా వర్ణింపబడినది.

అతడు తలవడంకెడు వృద్ధతాపసవేషము ధరించినాడు. తెల్లని విభూతి మేనిండ నలముకొనినాడు, పెద్ద రుద్రాక్ష పేరులు వేసినాడు, జడలు వ్రేలాడ గట్టినాడు, దొంతి బుఱ్ఱలకాయ దొడలపై నునిచికొనినాడు, కనకమండలువును చెంగట పెట్టుకొనినాడు, దండంబును తరుపున జేర్చి కృష్ణాజినముపై పద్మాసనమున గూర్చిండినాడు. ఇది వాని వేష వర్ణనము. ఆకారముతో వాని చేష్టలెట్టి అనుమానమును కలిగింపకుండుటకై కొనముక్కుమీద జూపులు నిలిపి జపమాల పూసలెన్నుచు నిష్ఠలో నున్నట్లు హరిశ్చంద్రుని రాకకై ఎదురు చూచుచుండెను. ఇది సహజవర్ణనము. అట్టి మునిని కవి మన కన్నుల యెదుట సాక్షాత్కరింప జేసినాడు.

బేతాళవృక్ష వర్ణనము:-

"ఆకులతయుచును నట్టి పెన్నెఱులం
జీకటి మేన నిల్చిన నల్పుగాగం
గురు దీర్ఘ శాఖాగ్రకోటరఫణుల
గరళ వహ్నులు కొఱకచ్చులు గాగ

నఱలు జొంపముల వెల్వడు కీటమణులు
మెఱసి కన్నుల రాలు మిడుఁగుర్లు గాగ
నురు తరంబుగ వ్రేలు నూడలు వ్రేళ్ళ
విరియ బోసిన తల వెండ్రుకల్ గాఁగ
గులిశ దుస్సహఘూక హుంకృతి ధ్వనులు
పెలుచ హుమ్మని వెఱిపించుట గాగ
దుఱిమి మిన్నుల తుద దాక బిట్టె గసి
కొఱవి దయ్యము నెట్టుకొనియున్న కరణి
నున్న బేతాళ వటోర్వీరుహంబు
నన్నరేంద్రుడు గాంచి . . . . " 1897-1910

దానిని సమీపించినాడు. ఇందు కొఱవి దెయ్యమునకు ఆ బేతాళ వృక్షమునకు పోలిక చెప్పుచు కవి వర్ణించినాడు. అది అర్ధరాత్రము అందును గాఢాంధకారము అర్ధరాత్రమున భయమును కలిగించునది. కొఱవి దయ్యము మాత్రమే ! కావున ఈ వర్ణనము కడు సహజమై యొప్పినది.

బేతాళుని వర్ణనము

ఆట్టి భయంకర బేతాళ వృక్షము నందు నివసించు బేతాళుని వర్ణనము తగియున్నది:-

"భూత భయంకర స్ఫూర్తిమై బేర్చి
పొరిఁదారకలు మొలపూసలు గాగ
బెరిగి బ్రహ్మాండంబు భేదిల్ల నార్చి
భీకర ఢాకినీ ప్రేత బేతాళ
శాకినీ గణముల సంఖ్యముల్ గొలువఁ

ఈ విధముగా భయంకరుడైన రాక్షసుని ఆకారమునంతయు గోరన యిందు వర్ణించినాడు. ఈ వర్ణనము ప్రబంధముల యందలి రాక్షసవర్ణనమును మించి అతిశయించినది. పురాణమునందలి[63] ఆకారములను గ్రహించి కవులిట్లు వర్ణించిరి. రాక్షసుడే ముందు భీకరుడు. అందును భీకర శాకినీ ఢాకినీ గణముల

63. ముందువర్ణింపబడును మనుచరిత్రలో ఇందీ వరాక్ష రాక్షసుని వర్ణనము పోలియున్నది.

సంఖ్యాకములు గొలువ నింక ఆతని రూపము గుణముల కంటె మించి మిక్కిలి భయంకరమై యొప్పవలెను. అట్టి భీకరాకారుడు తన పాదఘట్టములచే సమీప ప్రదేశంబు లల్లాడుచుండ వచ్చుచున్నాడని వర్ణించుట మరియింత సమంజసముగా నున్నది.

యుద్ధవర్ణనము:- అట్లు జయలుదేరిన యారాక్షసుడు అట్టహాసము చేయుచు కోపాగ్నికణములు కన్నులనుండి రాల వేడిమంటలు నోటినుండి వెడలు చుండ వాడి కోఱలు దీడి వడినొ్న్నడు గఱచుచు, ఘుమ్మని ఘనగిరి గుహలు మ్రోయుచుండ హుమ్మని మ్రోయుచు రాజుతో నిట్లు పలికినాడు:-

"ఓరి నాముందఱ నోడక నిలిచి
ధీరత జీవగ దెగదెంపు జేసి
రజ్జు లాడెదవు నాకాయిడి గలిగి
ముజ్జగంబులు జెల్లు మురియుచునుండు
దేవతలకు నైన దృష్టింపరాని
నావట మూలంబునకు వచ్చు టెట్లు ?
వచ్చి యిమ్మావి కావలి భూతములను
జెచ్చెర ముకుసెవులు సెక్కుట యెట్లు ?
చెక్కి యంతటఁబోక చేరి నా యెదుట
బెక్కులు ప్రేలి దర్పించుట యెట్లు ?
కడగి మహా మారి కడుపు బొట్టేలు
వడి జొచ్చినట్లు నావనము జొచ్చితిని

చచ్చితిగా" అని తన ప్రతాపమును చూపించుచు హరిశ్చంద్రుని కించ పరచుచు పలికినాడు. 1,999-2011

దేవతలకు కూడ కానరాని తన వృక్షమును కాంచుటయే గాక పెను భూతములు ముక్కులు నెక్కుటెట్లని ప్రశ్నించినాడు. అంతియేగాక మహామారి యని దెలియక పొట్టేలు వడిగా దాని కడుపున ప్రవేశించినట్లుగా నావన మధ్యము చేరుట చచ్చుట కొరకే యని పలికి వంతవరకు మాటలతో సమాధాన మిచ్చిన రాక్షసుడు ఇక కోపము పట్టజాలక తన చేతి శూలమును వడిగా త్రిప్పుచు హరిశ్చంద్రునిపై వేసెను. అంతట దానిని దివ్యనేయ వాడొక వృక్షము పెకలించెను.

"వడిశూల మల్లార్చి వైచిన త్రవ్వవేసె
వెండియు వా డొక్క వృక్షంబు (బెఱికి
చండాంశుకులుని వక్షంబు బిట్టడిచె
దాన గంపింపక తరువుతో గూడ
వాని కరంబు భూవరుడు ఖండించె
మిగుల నొచ్చియు వాఁడు విడివోని కడిమి
బెగడొంద బెడచేత బెనురాల రువ్వె
నివి యెల్ల ఛిద్రుపలై యివనిపై రాల
దివిరి ఖడ్గము కీలఁద్రిప్పుచు గదిసి
వడి జేర్చి నీల పర్వత శిఖరఁబు
ఋడమి డొల్లంగ నేయు పురుహూతు లీల
భూతముల్ భయమంది పౌరి బొరి బఱవ
బేతాళు తల ద్రెవ్వ వేసె భూనాధుడు"-2013-2028

రాక్షసుడు చెట్టు నూడబెరికి వేయ హరిశ్చంద్రుడు తరువుతోగూడ వాని హస్తమును ఖండించివేసెను. వాడు పెడచేత బెనురాల రువ్వ హరిశ్చంద్రుడు వాని శిరస్సు ఖండించి వేసెను. ఈ విధముగా నీ కావ్యమునందు యుద్ధ వర్ణనము ప్రవేశ పెట్టబడినది.

మహాగ్ని వర్ణనము:- ఎట్టి పన్నాగములు పన్నినను హరిశ్చంద్రుడు తప్పించుకొని పోవుచుండ చేయునది లేక విశ్వామిత్రుడు మహాగ్ని జ్వాలలను ప్రేరేపించి వాయువును తోడుగ పంపెను. అంతటనగ్ని పెనుగాలితో చెంరేగెను.

"ఉరవడి విసరు మహోగ్ర వాయువుల
గర గర నొరయు శాఖల కొకఁబొడమి
నెరయఁగాలిన చిఱునిప్పులు నెరసి
పొరి బొరి గారకు బ్రోవులు పొగిలి
కుఱుచ మంటలు జీబుకొని యున్నకసవు
చుఱ భుఱమరంగ సురసుర పుట్టి
దరికొని పొదరిండ్లు దశముగా మండి

తరుపంక్తులకు నిక్కి దళములు మాడుగ
గమిరి పువ్వులు క్రమ్మండగా జివ్వరనుచు
దిమిడికాయలు నేలంజిట పాట రాల
నురుభూమతతుల దిట్టనీ చర లిడిప
పుడమియు దిశలు నభో మండలంబు
గప్పి మండుచు వచ్చు కార్చిచ్చు రాక
తప్పక వీక్షించి ధరిణి వల్లభుడు -2128-2150

ఈ విధముగా గౌరన యిందు పెనుమంటలు ఆలజడిని వర్ణించెను. అందలి వృక్షములు కాలిపోయి నేలపై కూలుచుండ కాయలు కొమ్మలు ఆకులు చిటపట కాలుచుండెను, పాములు మంటలలో పడిమడియు చుండెను. పక్షితతులు బిట్టు వాపోవుచుండ నెగుర రెక్కలు కాలి నేల కూలుచుండెను. సింహశరభ శార్దూలాది మృగపతులు మంటలలో చిక్కుకొని మడియుచుండెను. వార్ధి బలములను కూడ చుంయని నింక గ్రోలు నట్లుగ మంటలు నలుదిశలు మిన్నింట హరిశ్చంద్రుడు చూచెనట. ఈ విధమైన మహోభీరాగ్ని వర్ణనము భయంకరముగ సాగినది.

గంగానదీ వర్ణనము:- ఇందు గంగానదిని స్త్రీతో పోల్చి సర్వాత్రసామ్యము నాపాదించినాడు.

"ఆరుణార విందంబు లడుగులు గాఁగ
దరుల గ్రుమ్మరు వన దంతావళముల
యగు తర తుండంబు లురులు గాఁగ
సరస సైకత సీమ జఘనంబు గాఁగ
సురుచిరంబగు మేటిసుడి నాభి గాగ
వెను పొంద నెరసిన ఫేనంబు వెలువ
దనరాకుచున్న వందనచర్చ గాఁగఁ
గూలావనీరుహకుసుమపరాగ
జాలంబు చిత్ర వస్త్రంబుగా మెఱయ
జనలోక పావని జాహ్నవి గంగ
గను గొని——...గౌ. హ. ద్వి. ద్వి. భా. 19-40

హరిశ్చంద్రుడు హస్తములు మొగిచెను. ఇరువది యొకటి ద్విపద భాగములలో నీ వర్ణన మత్యద్భుతమై సాగినది. వేదాంతములయందు "గాగ" అను సనుప్రాసముతో నీ వర్ణన యొప్పెను. అరుణారవిందములే అడుగులుగాను, వనదంతావళముల ఉరుతర తొండంబులు ఊరులుగను, సైకతసీమలు జఘనము గను, మేటి సుడినాభిగాను, చిన్న తరగలు వళులుగను నాచు తేనూగారు గను, జక్కవలు పాలిండ్లుగాను, బిసములు సేతులుగను వెలిదమ్మి వదనార విందమ్ముగను, జః వేణి నెరవేణిగను, కుసుమ పరాగజాలములు చిత్ర వస్త్రములు గను, గంగానదియందు ఆరోపింపబడినవి. ఈ విధముగా నీవర్ణనము అంత్యాను ప్రాసాలంకారముతో అత్యద్భుతముగా సాగినది. ఇట్టి వర్ణనయందీతని కీతడే సాటియని చెప్పవచ్చును.

హరిశ్చంద్ర మహారాజు వర్ణనము:-

కాశీ ప్రజలు పురవీధులయందు భార్య నమ్ముటకై యేగు హరిశ్చంద్ర మహారాజును గాంచి యిట్లు తలపోసిరి:-

"రమణి నమ్ముటకునై రాజ మార్గమున
జనుదెంచు నప్పుడాజాను బాహులును
బెనుపొందు మూపులు బేనవక్షంబు
నురు తర స్కంధంబు నాజపగు మేను
నరసుత సింహాసన స్థితం భంగి
నురుదార జెప్ప లల్లార్పక చూచి" ద్వి. భా. ద్వి. 304-310

ఆశ్చర్యపడుచుండిరి. ఇది పూర్వకావ్యముల నుండి గ్రహింపబడినది' దుష్యంతుని వర్ణనము నందును నాగానందమునందలి జీమూతవాహనుని వర్ణనము నందును నాయక లక్షణములను రాజచిహ్నములు నతిశయించు చుండును. అటులనే హరిశ్చంద్రుని అవయవ సౌభాగ్యము కాశీపురవాసుల నాశ్చర్యచకితు లును జేసినది. వారిట్లు తలపోసిరి:-

ఈ చంద మీయంద మీరాజసంబు
నీ చూపు నీ యేపు నిట్టి తేజంబు

నీ పెంపు నీ సొంపు నీ ప్రతాపంబు
నీ ఠీవి నీవాడి నీ భుజబలము
నెందు నెవ్వరియందు నెన్నఁడుఁ గాన
మిందుకళా ధరుండితఁడగు నేని
నంది వాహనము పినాకంబు నేది ?
ఘను పద్ధ నిప్పక మాడ్కి నున్నాఁడు
పరగ నీ విభుపద పంక్తి జాడలను
పరికింపు డివె సార్వభౌమ చిహ్నములు" 311-335

హరిశ్చంద్ర చక్రవర్తి పద చిహ్నములచేత సార్వభౌముడని గుర్తించిన కాశీప్రజలు వారి రూప రేఖావిలాసములను పరికించి శివుడని తలచిరి. కాని శివుడు నందివాహనుఁడగుటచేతను పినాకధారణమును కదితోటసను ఫణి కంకణములును గలవాడగుటచేత నీతని కడనివి లేకుండటచేతను నీతడు కాడని తలచిరి. గౌరన శివభక్తుడు శివుని రూపము తలచినను నితడు పరమత సహనము గలవాడగుటచే హరిశ్చంద్రుని విష్ణువుతో గూడ పోల్చినాడు. గరుడుడు వాహనముగ లేకుండుట చేతను శంఖ చక్రాదులు లేకుండటచే తమ ప్రజలేతనిని కరిరాజు వదనుడు కాడనుకొనిరి. తదుపరి ఇంద్రుడేమోయని తలచిరి. కాని తెల్ల యేనుగును వేయి కన్నులును లేకుండుటచే నీతడు పురుహూతుడును కాడను కొనిరి. ఈ విధముగా వాని రూపురేఖయుఁజూచినంతనే జనులు అతడాక మహానుభావుడని గ్రహించుటయే గాక పదపంక్తి జాడలచే నీతడు చక్రవర్తి యగునని కూడా గ్రహింప గలిగిరి. ఇది నాగానందము నందలి మలయ పర్వత సమీపమున జీమూతవాహనుని దారి గుర్తులు పరికించిన తపస్వి యతడు చక్రవర్తి యగునని యూహించుటను [64]

64 నాగానందము - తెలుగు అనువాదము - ప్రథమాంకము. పుట 24-25.
తాపసుడు:- అన్నా? చూశి గదిరిని యీ నేలను స్పష్టముగా నున్న యడుగుల జాడ యెవ్వరిది ? చక్రవర్తి చిహ్నములు గానవచ్చుచున్నవి.
"పొటు పొకెందలు పొగ శీర్షముపయిన్ భూమధ్య మందూర్ణయన్
శ్రీ వేమూరి దివాకర అనువాదం 1954
(ప్రభాకర శాస్త్రిగారు - వెంకటావధానిగారు)

తలపోయుచున్నది తన రూపురేఖావిలాసములచే నాతడు శివుడుగాని విష్ణువుగాని యగునేమోయని తలచినను కాలిగుర్తులచే నాతడు తప్పక చక్రవర్తియేనని జనులు గుర్తించినట్లు వర్ణించుట గౌరహస్యని లోకాజ్ఞతను నిశితదృష్టిని వెల్లడి చేయుచున్నది.

చంద్రమతి వర్ణన: ఆట్టి మహారాజు వెంట నేగు మానినీమణిని ప్రజలు చూచిరి. లోకజ్ఞతగల కాశీ ప్రజలు ఆమె ఔన్నత్యమును అందమును ఇట్టే పోల్చుకొనిరి.

"మరి చూడమ్మ ఈ మానినీ మణిని
దెరవచ్చు నద్దంబుఁదెగడెడు మోము
జాతి నీలపు రంగు జడుపించు కురులు
లేత చందురు బిసాలించు నెన్నుదురు
మదచకోరములఁతో మలయు నేత్రములు
శరముగా దిది గతి నవరించు చిలుక
చిలుకగా దిది వికసించు చెంగల్వ
గలువ గా దిది చంద్రకళ వంటి చెలువ
చెలువ యీగతి విలసిల్ల గా వలయు
వలయు గొంతల కిటువలెఁ బుట్టుగలుగు - 337-338.

ఈ విధముగా ముప్పది యొకటి పాదములలో చంద్రమతీదేవి వర్ణన జరిగినది. ఇందు చంద్రమతి రూపురేఖా విలాస విభ్రమాదులు అత్యద్భుతము వర్ణింపబడి సహజ సుందరములై యొప్పినవి. మాతంగ కన్యల వర్ణనము విలాస విభ్రమ సంగీతాదులకు ప్రాధాన్య మిచ్చును సాగ నీ మానినీమణి వర్ణనము పాతివ్రత్య మహిమకును నామె సహజ సౌందర్యమునకు నామె సౌకుమార్యము నకును ప్రాధాన్యమిచ్చుచు సాగెను. ఈ వర్ణన యందు అత్యద్భుతముగా నుప మింపబడిన యంశములలో కొన్ని పేర్కొనదగియున్నవి

"జాతి నీలపు రంగునే జడిపించు కురలట అనగా జాతి నీలపురంగు నతిశయింపజేయు నీలపురంగు ఆమె కురులకు కలదు. అటులనే ఈమె రూపము ఉపమానము కంటెను ఆధిక్యముగా తీర్చిదిద్దబడినది.

"కొదమ లేళ్ళకు సిగ్గు గొలిపెడి చూపు"

అనగా నామె కొనమ లేళ్ళ కన్నులను జయించిన కన్నులు కలది అని భావము అటులనే "విరులవిండ్లకు నమ్మ వేసి గొనులు" అని వర్ణించుటలో కూడవిశేషము కన్పట్టుచున్నది.

"పులకుండ మొలికెడు బొమ్మంచు మోవి"
"కంతు సంకుకు బొమ్మ గట్టిన గళము"
"నన టి కంబముల గయ్యాళించు తొడలు"

ఇందు బొమ్మంచు మోవి "అనగా "ఎఱ్ఱని పెదవి" అని చెప్పుట బొమ్మంచు మోవి అని గౌరన నూతన ప్రయోగమా గావించినాడు. గళమును శంఖముతో పోల్చుట సహజము. అందును. చంద్రమతి అతిలోక సౌందర్యవతి యగుటచే నామె గళమును కంతుని సంకుతో పోల్చుట విశేషముకాని గౌరన "కంతు సంకుకు బొమ్మగట్టిన గళమనగా తిరస్కరించిన గళమని చంద్రమతిది [65] ఇట్టి ప్రయోగమపురూపమైనది. ఇటులనే అనటి కంబము లామె తొడలను పోల్చుటకు తగవని కాబోలు' అనటి కంబములు గయ్యాళించు తొడలు అని పేర్కొని నాడు. [66]. అనగా నవి అనటి కంబములను తిరస్కరించినవని అర్థము. ఈ విధముగా నీ కవి వినలేని పదజాలముతో అంత్యానుప్రాసములతో నీ వర్ణన సాగింది నూతన పదసృష్టి గావించినాడు.

కాలకౌశికు డనఁగాఁ బేరువడసి
కాతినఁజనుచు శీఘ్రముగ నింటింట
బాయక పంచాంగ పఠనంబు సేసి----" 469-491

---

65 ఈ ప్రయోగమపురూపమైనది, సాధారణముగా చక్కని కంఠమును శంఖముతో పోల్చుట పరిపాటి. కాని చంద్రమతి గళము మన్మథుని శంఖమునకే బొమ్మకట్టినదట. అనగా తిరస్కరించినదని భావము.
పి. యశోదారెడ్డి గౌ. హ. పీఠిక, సాహిత అకాడమి ప్రచురణము

66 ఇది క్రమవచక రూపకము. దీనిపై స్వేచ్ఛగా ఇంచుగ్రహిగనము చేర్చి విశేషణత్వము సిద్ధింపజేసి పై యర్థము పొందుపడునట్లుగా మార్చినాడు.
గౌ. హ. పీఠిక. పి. యశోదారెడ్డి, సాహిత్య ఎకాడమి ప్రచురణము

ఈ విధముగా కాలకౌశికుని గుణగణములు వర్ణింపబడినవి. అతడు వృద్ధ వ్యాపారస్తుడై కడు నీచముగ ప్రవర్తించువాడని వర్ణింపబడినాడు. అనగా గౌరన తన కాలమునాటి పద్ది బ్రతుకు నెడ తనకుగల యభిప్రాయము నిందు వెల్లడించి నాడు. తదుపరి కాలకౌశికుని రూపు రేఖలు వర్ణించబడినవి:—

"యాయవారమురెత్తి యతి వైన్యవృత్తి
నడిగిన ధాన్యంబు లవి వేఱువేఱ
ముడిచినబట్టలు మూపుపై వ్రేలఁ
దోలు నస్థులు జిక్కి తూగాడు మేను
పేలు రాలెడు సిగ పెడతల గణితి
పిల్లి కన్నులు గుఱుపేచు మీసములు
....
ముడివడ రాజు మోమును గలతన్ను
నడె వచ్చెనడ పీను గనుచు నంతంతఁ
గదియుచు మై పాస్తుకంపున కెడసి
తొలగుచు బురజనుల్ తప్పన నుమియ"

బయలుదేరి కాలకౌశికుడు వచ్చుచుండెను. అతడు యాయవారమురెత్తి యతి వైన్యవృత్తి నడిగి తెచ్చుకొనిన ధాన్యములను వేఱువేఱుగా ముడివేసికొనిన వస్త్రము మూపుపై వ్రేలాడదీసినాడు. తోలు నస్థులలో చిక్కి తూగాడు చున్న మేనుతో పేరాలు సిగతో, పెడతలయందు కణితితో పిల్లికన్నులు కుఱుపి మీసములతో నల్లి గడ్డముతో అత్యుగ్ర దృష్టితో నుండినాడు. బ్రాహ్మణ చిహ్నముగా పట్టెవర్ధనములు తీర్చి వ్రేళ్ళనుంచిన దర్భలతో నుదిటిపై బొరుసుతో, బిగిగిన నోరుతో, వెలికురికిన పండ్లతో కావిరంగు దోవతితో, చేతిలో పంచాంగముతో కరతిత్తి పత్రాల సంచితో బిరిగిన బాదుగుతో, నుసిరాలు కోలతోనా కాలకౌశికుడు జుగుప్సాకారుడై యుండి నడచుచుండ జనులందరు "నడె" వచ్చె నడపీనుగనుచు నిందించుచు నాతని శరీరపు కంపునకు తొలగి దూరము చను చుండిరట. అట్టి యేహ్యారూపముగల యాతడు చంద్రమతికి యజమానుడు కావలసియుండుటచే నామె పడుకష్టము నిందు సూచించినాడు.

పై వర్ణనమునందు కాలకౌశికున కెట్టి నీచాతినీచమైన భావములున్నవో కవి వర్ణించినాడు. ఇంతకంటె మానవునకు నీచపు పనులుండక పోవచ్చును. మానవులు రోదించుట వానిని ప్రీతి. శవములు వెనాసిన సంపాదన వానికిష్టము బొమ్మరాకాని భోజనములు వానికితృప్తినిచ్చును. శుష్కరోదనము వానిచెవులకు సుఖమునిచ్చును. ఇట్టి భయంకర వర్తనుడైన కాలకౌశికునకు హరిశ్చంద్రుడు తన భార్యను బేరము పెట్టుట కంటబడినది.

"వెదకబోయిన తీగ విస్మయం బొదవఁ
బదములఁ దగిలె నా భాగ్యంబు కతన

అని సంతసించినాడు. సత్యహరిశ్చంద్రుడు తన చేతచిక్కినట్లు తలపోసినాడు. కౌశికుని బాధలకు తట్టుకొనిన సత్యసంధుడు తనధాటికాగలేక పోవునని భావించి

"బెదరించి వీరల ఖేద మొందించి
యుదరి పోదోలుదు నుర్వీశు నొండె
మనసులో దయపుట్ట మాటలు వన్ని
పసివడ బోధించి భావంబు గలఁచి
యింతినమ్మక యుండ నిపుడె మాన్పింతు
నంతట మితి దప్పు నడఁగు సత్యంబు 539-544

వారలను తప్పక జయింతునని తలపోసి మూగిన ప్రజలను కొలచే కుత్తివారిని పారద్రోలుచు హరిశ్చంద్రునియెదుటనిలిచెను. తదుపరిహరిశ్చంద్రు నకు గీతోపదేశమువలె మంత్రపఠనము గావించి, కపటోపాయముచే సిగ్గుమాలి ధనము సంపాదించు నుపాయము బోధించినాడు.

"తన ధంబు దప్పక ధనికుల యిండ్ల
కనువు నంజని వారి కనురాగ మొదవ
రిత్త మ్రొక్కులు మ్రొక్కి ప్రియములు పలికి
నెత్తి జేతులు వెట్టి నిక్కముల్ నొడిపి
తెరలఁదియ్యని పండ్ల తీపుల మరపి

....

నెమ్మది దానుంట నేర్పది గాక
నిమ్మల నీరు నిల్లాలి నమ్మి
దీనతమై దలదెగి పడియప్పు
పూని దీర్చెద నంట బుద్ధి లోపంబె
పెట్టరేనని తొట్టుపెట్టి బొంకినను
గట్టవచ్చునె నన్ను గౌశిక మునికి"

ఈ విధముగ డబ్బు వడ్డీలకిచ్చి సంపాదించు విధమును అప్పుల నెగవేయు వెధమును కాలకౌశికుడిందు హరిశ్చంద్రుస కుపదేశించినాడు. మొత్తము వర్ణన యేబది ద్విపద పాదములకు మించి సాగినది. ఇందనేకములగు సామెతులను జాతీయములను దొర్లినవి. నాటి సాంఘిక పరిస్థితియేగాక యట్టి బ్రాహ్మణుల యనాచారములను అత్యాచారములను కూడ గౌరన యెత్తి చూపించినాడు.

కలహకంఠి వర్ణనము:— చంద్రమతి కాలకౌశికునితో దాసిగా తనయింట కాలిడినప్పుడు కలహకంఠి దానిని చూచిన తెరగింపు వర్ణితము.

"చిత్తంబు బల్లనఁ జడిముడిఁబడగ
మెదక పట్టిన తలం మెడ గండమాల
నుదటి మీఁదటి సుడి నులిగొన్న బొమలు
బుఱ్ఱముక్కును లొట్ట పోయిన గన్ను
వెఱ్ఱి చూపును దెగి వ్రేలాడు చెవులు
మిడిపండ్లు చెక్కిలి మీది పుల్పిరియు
బడివేఁలు చన్నులు, బడబాకి నోరు
రోటుపోయన చెయ్యి, తొమ్మి కంపరము
వాటు గాలును బోదు వలెనున్న నడుము
బద్దుపిక్కలునంట బలసిన తొడలు
మొద్దు పాదంబులు ముడిగిన వ్రేళ్ళు
గఱుకు నల్లన మేను గలిగి దయ్యంబు
మరిపింప దాగు మచ్చమల్లి చందమున
గనుగాన రోఁతైన కాలకౌశికుని
వనిత 1080–1093

చంద్రమతి జడిసినది. ఇంతకంటె రోతపుట్టించు వనిత మరెచ్చటను లేకపోవచ్చును. రూపురేఖావిలాసములే గాక ఈమె గుణగణములు సహితము కాలకౌశికునకు తగియున్నవి.

తదుపరి కాలకౌశిక దంపతుల కలహము వర్ణింపబడినది. 1120-1132 అతడు కరతిత్తినిగాని భార్యను వేయునది తిరిగి యాతనిని మోదెను. దానిని తలపట్టి వంచిన విప్రుని గడ్డము పట్టి ఊపివేసినదా వెలది. సుఖములతో నా ద్విజుడు వ్రేయ్యనిది తిరిగి యాతని ముక్కుగఱచెను. ఈ విధముగా కలహ కంఠి తన నామము సార్ధకము చేసికొనుచు భర్తతో సమానముగా పోరాడినట్లు వర్ణింపబడినది.

వీరబాహు వర్ణనము:-

"కుఱు వెంట్రుకల కొరకొప్పిడి కాని
యఱవుడు తల నిట్టునట్టును జుట్టి
ద్రాగిన రోజమత్తాగానియిన్ని
లొగుల నల్లనల్లన నృపుగదిసి
యోరువ రాక బిట్టోకిలం తాదువ
నోరు మధ్యము కంపు నూల్కొని పల్కె 1334-1400

ఈ వర్ణనము కడు సహజమై చండాలునకు నాటకమునందువలె వాని యాకారాది వర్ణనముచే నీ కవి వానిని మనకన్నుల యెదుట ప్రత్యక్షము గావించినాడు. చింపుల కావిగుడ్డచే జుట్లను ప్రక్కకి త్రిప్పి కట్టుకొని తెల్లన ఎముకనొకటి దానియందు నిలుపుకొనెను. కత్తిని నడుమునకు గట్టి కడుమెల పిలికను నడుమునకు గాసెగాబిగించి యెడమచేత పశుమాంస మేర్చిన గుదియను, కుడిచేత నినుప యుంగరముల గుదియను పట్టుకొని సగము ద్రావిన కల్లుకుండ చంకనిడుకొని దూలిపోవుచు హరిశ్చంద్రునే సమీపించినాడు. కాలకౌశిక వర్ణన మట్లుండ వీరబాహుని వర్ణన మిట్లు వన్నెకెక్కినది.

శ్మశానవర్ణనము: అట్టి వికృతాకారుడు నివసించు శ్మశాన వర్ణన మిక వినరానిది. ముందుగ వాని గృహమిట్లు వర్ణింపబడినది:-

పడియున్న ముడుసులు పసరంపుఁ దలలు
బడి క్రివేయగ నెండ బఱచిన తోళ్ళ
గఱచి కుక్కలు పీకగా బెనుకొమ్ము
లొఱగదీసిన రీతినున్న డొక్కలును
వఱదలై నెత్తురు వడియు కుత్తుకల
తఱిగిన గోవులు తఱుచైన పచ్చి
మురియలు సెదరిన మురికి నంజుళ్లు
సఱచుకాకులుఁ గల యామూలవాడ
వడిజొచ్చి ప్రేవులు వాటికేతర
నడరు దుర్గంధంబు కఱు మాత్రమైన

శంకింపక చండాలుని యింటి కేగినాడు. హరిశ్చంద్రుడు. చండాలుని గృహము వేరుగ వర్ణింపనవసరములేదు. పేనుగ పెంటలతో నెత్తుటి కాల్వలతో మూగిన యీగలతో వాసనగొట్టు తోళ్లతో, అస్థులతో రోతను కల్గించుచుండెను. అచ్చట హరిశ్చంద్రుడు కొంచెమైనను కేవగించుకొనక నివసించుచుండెను. ఈ విషయము-తదుపరి శ్మశాన వర్ణనము గావింపబడినది.

శ్మశాన వర్ణనము:- హరిశ్చంద్రుడ యజమాని యాజ్ఞానుసారము వీరదాసు నామాంకితుడై చేతిలో గుదియపట్టి శ్మశానమున ప్రవేశించినాడు. అతడు గాంచిన దృశ్యములు సామాన్యునకు జుగుప్స పుట్టించును. కాని ధీరోదాత్తుడు సత్యవ్రత పరాయణుడును నైన యాతని నవి కదలించ జాలక పోయినవి.

ఆ తఱిఁ గమురు కంపడరి దిక్కులను
మొత్తమై నిగుడు బ్రకాండాగులు నంతంత
మండు నొల్కులుఁ బేరి మానవ మాంస
ఖండంబు లొండొంక గసికిల గ్రుచ్చి
కమ్మగా గాల్చి చంకట బెట్టి మెసగి
నెమ్మది నృత్యంబు నెఱపు భూతములు
సగముగాలుచునున్న శవములఁబట్టి
తిరిగి గుంపులుగూడి తిను పిశాచములు
నెడనెడ జొక్కులు నిడిన బాలకుల

వెదలించి భక్షికను పేలాళ తతులుఁ
దలకాయలకు మూఁగి తనతమ వనుచు
గలహించు ఢాకినీ గణములు..... ......" 1919-1630

ఇందు మొదట పిశాచతతులు శ్మశానమును చేరి చేయు ఆగడములు వర్ణింపబడినవి. సగము కాలుచున్న శవములను చంకబో నిడకొని మెసగుచు నృత్యము సలుపు భూతములతోడను గుంపులుగా భుజించు పిశాచములతోడను బాలకుల తలలు నావి నావి యని కలహించువాని తోడను నానేల భీతిగొల్పు చుండెను. అంతియేగాక అందు:-

"వడి వధ్యశిలలపై వడిసి యందంద
నుడువులై పేరిన మనుజ రక్తములు
బురియల నటు క్రమించి పుల్రెతెపులదర
నఱగక పోరలాడి యఱచు రక్కసులు
సరిగూడి ఋగ్యజుస్సామ వేదములు
పరగ గుణించెడు బ్రహ్మరాక్షసులు
గ్రందుగా గలిగి వెక్కసమును వెఱపు
నందకుండ యొదవిందు నా రుద్రభూమి" 1631-1950

అందు హరిశ్చంద్ర మహారాజు ప్రవేశించెను. అది వెక్కసమును వెఱపును కలిగించుచుండెను. వధ్యశిల కూడ శ్మశానమునందే యుండినది. ఏందరో నరులకు కుత్తుకలను కత్తరాచుటంజేసి అచట రక్తము పారుటయే గాక పేరు కొని యుకడెను. జంబుకములయు తోడేళ్ళయు నందడి కూడనుండెను. ఇక పిశాచ గుణముల ఆగడములు వర్ణింపరానివి. అట్టి జుగుప్సాకరమైనదా శ్మశానము. గౌరన సహజ సిద్ధముగ నీవర్ణన గావించినాడు.

ఇంతియే గాక నీ కావ్యమునందలి సూర్యాస్తమయ సూర్యోదయ చంద్రోదయాది వర్ణనములు ప్రసిద్ధములై పేర్కొన దగినవి:-

అస్తమయ వర్ణనము:-

"భవచండ తాండవ భ్రమణ వేగమున
దివినుండి పడిన యందియనఁబోలి
కిరణ జాలంబుల కెంపు సొంపెసగ

నరుణ బింబము పశ్చిమాంబుధి గ్రుంకె." ప్ర. భా. 437-440

హరిశ్చంద్రుడు కొలువు చాలించెను. అంతట సూర్యాస్తమయమైనది. ఉపయోత్ప్రేక్షాలంకారములు పొందుపరుప బడినవి. శివుని సాయంసంధ్యా తాండవ భ్రమణ వేగమున దివినుండి పడిన యందియ యేమో యనునట్లు సూర్య బింబము పడుమటి సంద్రమున మునిగినది. ఇది మహోత్కృష్టమైన భావన.

చంద్రోదయము:- సూర్యుడస్తమించిన తరి నక్షత్రము లాతశముచె తలయెత్తినవి. సురరాజూదేవి ధరియించు కర్పూర తటాంక మనునట్లుగ చంద్రుడుదయించెను. ఇందు ఉత్ప్రేక్షాలంకారము నిబంధింప బడుటయేగాక అతిశయోక్తి కూడ కలదు. మన్మథుడైన మాయదొంగ జనులపై మంత్రింన చల్లినయట్టి మహా భస్మము వలె విరహదాయకమై తెల్ల వెన్నెలలు వ్యాపించి నట. 441-450. ఇట్లు సూర్యోదయ వర్ణనము ముగిసిన పిదప పదంపడి సూర్యోదయ వర్ణనము గావింపబడినది:-

"పదపడియుండు రాజుపై దినసాథుఁ
డదె వచ్చెనని చెప్ప నరుదెంచురీతి
వేగు వాఁడును బోలె వేగురు జుక్క
బాగుగా బొడిచిన బలవల నేగి
దఱుచు మెఱుగంగులు తళతళ మనగ
నెడి తూర్పుకొండపై నిలిచె నాదిత్యుఁడు 451-460

ఈ విధముగ మరల సూర్యోదయ వర్ణనము గావింపబడెను. ఇంతియే గాక మరల హరిశ్చంద్రుడు అరణ్యమున సంచరించు నపుడు కూడ సూర్యోదయ సూర్యాస్తమయ వర్ణనములు జరుపబడినవి. ఇట్లు కావ్యమున వర్ణింపబడక ప్రవేశపెట్టబడిన పాత్రగాని వస్తువుగాని దృశ్యముగాని సంభాషణముగాని లేదనియే చెప్పవచ్చును. అన్నియు సహజములై కృత్రిమాలంకారములతో నిండక యదార్థమాను తెలుపుచు తేట తెలుగు భాషలో వర్ణింపబడి సాధారణ వ్యక్తికికూడ అందుబాటులో నుండుట గౌరన వర్ణనలలో ప్రత్యేకత. ఈతని వర్ణన ఒక్కొక్కప్పుడు ఆవేశపూరితమై వేరొకప్పుడు తెలుగు నుడికారమునకు వన్నెలు తెచ్చునదియై శివకవులలో అగ్రగణ్యుడైన పాల్కురికి సోమనను తలపింప జేయుచున్నాడు.

పాత్రచిత్రణా వైభవము

హరిశ్చంద్రుడు:- గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమునందు మార్కండేయాది పురాణములయందు కానరాని నూతన పాత్రలను సృజించుటయే గాక హరిశ్చంద్రాదుల పాత్రలను కూడ తీర్చిదిద్దినాడు. ధీరోదాత్తుడైన హరిశ్చంద్రుని యందు సమస్త గుణములను వర్ణించి గౌరన యాతనిని ఆదర్శ పాత్రునిగచేసెను. మార్కండేయపురాణ, దేవీభాగవతముల యందలి హరిశ్చంద్రుడే కారణమును లేకయే వేటకై అరణ్యమున కేగినట్లు చెప్పబడియుండ గౌరన హరిశ్చంద్రుడు తన ప్రజలను క్రూరమృగముల బాటి నుండి కాపాడుటకే వేట కేగెను. ఇట్లు చెప్పుట ప్రజారక్షణయే తన నాయకుని లోని ప్రధానగుణమునుట హరిశ్చంద్రుని వేటవర్ణనము నందును బేతాళాది సంహార వర్ణనమునందును ధీరోదాత్తనాయకుని పరాక్రమాది గుణములు నిరూపితములు.

"మురుపున శింజిని మ్రోయించి విభుడు
పిడుగుల కంటెను బెడిదంబులైన
వెడద వాతుల గల్గు వివిధ బాణముల
బొంగుల గన్నులు మిఱుమిట్లు గొనగ
గడి గడి గఱవ నొక్కట వేయుటయును"

ఇట్లాతడు శింజిని మ్రోయించి బాణంబులు వేయ పేరుండ శరభ సింహ శార్దూల మాతంగ మహిషాది మృగంబులు తెగి ముక్కలుగ విరిగి చెదరుచుండ నాతడు వేటాడినట్లు వర్ణింపబడినది.

అటులనే అరణ్యమున మఱ్ఱి క్రింద అర్ధరాత్రమున హరిశ్చంద్రుడు భార్యాపుత్రులను నక్షత్రకుని శయనింపజేశి తాను వారికి కాపుండుట నిట్లు తెలిపినాడు.

భూమీశ్వరుండు తెంపున గాసె బిగిన
యురుతర భుజవిక్రమోన్నతి మెఱయ
గరవాలహస్తుడై కాపుండె నంత"

అట్లాతడు కాపుండుటయేగాక మహా భీకరాకారములతో పెల్లుబికి వచ్చిన బహుపిశాతతులను నేల కూల్చుటయేగాక బేతాళపతిని కడు సాహసముతో యుద్ధముచేసి చంపినట్లు వర్ణించినాడు. ఈ వర్ణనలయందు నాయకుని ధైర్య సాహస, పరాక్రమాది గుణములన్నియు ప్రకటితములైనవి.

కావ్యారంభమునందు చేసిన నగర వర్ణనము వలన నీతిని పరిపాలనా పాటకము చెప్పకయే తెలియుచున్నది. ఆ నగరము ధరణీ దేవికి ముఖదర్పణమై శత్రురాజుల కసాధ్యమై యొప్పుచు పుష్పవన శోభితమై బహువిధ దేవతా ప్రాసాదములతో, సద్బ్రాహ్మణులతో నిండియుండెను. అట్టి నగర పాలకుడైన రాజు దేవతాకోటికికూడ నచెలరువు గొలుపుచు నశ్వమేధాది యాగము లొనరిచ్చి యేడు దీవులందు విజయ స్తంభములు నాటెనని గౌరన చెప్పినాడు.

ఇంద్రసభలో వసిష్టునిచే నితని గుణగణములను కవి కీర్తింపజేసెను.

"వినుము సురేంద్ర యీ విశ్వంబునందు
వినుతి కెక్కిన మహా విక్రమోన్నతుడు
తనరు షోడశ మహాదాన వినోది
వినయ భూషణుడు వివేక సంపన్ను
డతుల సత్కీర్తి మహాభాగ్యశాలి
వితత ధనుర్వేద విద్యాధికుండు
కరుణాపయోనిధి గాంభీర్య ఘనుడు
నిరుపమ విజ్ఞాన విధ భానువంశ
శరధిచంద్రుడు హరిశ్చంద్రుడన్ రాజు"

అని అతని గుణగణములను పొగిడినాడు. ఇందు పేర్కొనిన అంశములన్నియు పూర్వకావ్యములయందు కానరాని అంశములే. అతడు షట్చక్రవర్తులలో నొక్కడేగాక మొదట పేర్కొనదగినవాడు. కాశీ నగర వాసులచే నీతని రూపరేఖా విలాసాదులను కవి వర్ణింప చేసినాడు.

"రమణి నమ్ముటకునై రాజమార్గమున
జనుదెంచు నప్పుడాజాను బాహులును
బెనుపొందు మూపులు బీన వక్షంబు

నుఱుతర స్కందము నొఱపగు మేను
నరుదార రెప్పలల్లార్పక జూచి"

అని కాశీ పురవాసు లాతనిని చిత్రముగ చూచుటయేగాక తమతో తామాతడు సర్వ దేవతలను మించి ప్రకాశించుచున్న వాడని చెప్పుకొనిరి.

అందు వారు సందేహపడుచు కుతూహలముతో చూచుచు శివ విష్ణువు రూపాదులతో పోల్చుచు మరుగుపడిన నిప్పుకవలె నున్నాడని గౌరవ వర్ణించెను. నాయకుడగు హరిశ్చంద్రుడు తాను కట్టుగుడ్డలతో భార్యాపుత్రుల వెంట నిడుకొని అరణ్యమున కేగునపుడు నగర వాసులందరు దుఃఖముతో నాతని వెంటనంటి వచ్చుచుండ నతడు వారినెంతో కూర్మితో వెనుకకు మరలింప జేసినాడు. మార్కండేయాది పురాణములయందు హరిశ్చంద్రుని భార్య విషయ మెచటను ప్రస్తావింపబడకపోగా గౌరన తన హరిశ్చంద్రోపాఖ్యానము నందు కథానాయకిగా నామె పాత్రను తీర్చిదిద్దినాడు. హరిశ్చంద్రు డామెను వెంట నిడుకొనియే వేటకేగెను. అచ్చట నామె తొడలపై తన తల నిడుకొని విశ్రమించినాడు, తాను పడు కష్టములను మరచి అరణ్యమున నామెను చూచి పరితపించినాడు, తానమ్ముడుపోవుటకు కూడ సిద్ధపడెను. కాని యామె నమ్ముటకు నిచ్చగింపలేదు. ఆమెపై గల యతని ప్రేమానురాగములు వెలలేనివి. అతడు పెక్కుపట్టుల నామె హితమును పాటించి గౌరవించినాడు. ఇట్టి హరిశ్చంద్రునకు బ్రాహ్మణుల యెడను, గురువుల యెడను గల భక్తి గౌరవములపారమైనవి. దానిని బట్టియే విశ్వామిత్రుడట్టి చర్యకుపక్రమించినాడు. వెలలేని ధన రాసులను కోరినాడు. విశ్వామిత్రుని స్వభావము తెలిసిన వాడైన హరిశ్చంద్రు డాతనిని మిక్కిలి గౌరవించి ధనమొసంగెను. నక్షత్రకుడెంత క్రూరముగా ప్రవర్తించినను పల్లెత్తు మాటయిన అనక ఆతని సేవలొనర్చి తన యోర్మిని ప్రదర్శించినాడు. అంతియేగాక ఇతడు కడు సమ్మదముతో చండాలున కమ్ముడుపోయి కౌశికుని ఋణమును సర్వమును తీర్చి నక్షత్రకు నాజ్ఞకు చండాలుని వెంటనేగి దేవతల మనంబులు సైతము చూరగొన్న మహావీరుడు మేటి హరిశ్చంద్రుడు. ఈతనిని మెచ్చిన దేవత లితనికి ఆకలి దప్పులు లేని దివ్య వరము లొసగిరి.

"దివి నుండి కనుగొని దివిజులు మెచ్చి
యవనీతలేశున కాకలి దప్పు
లొదవ కుండగ వరంబొసగి రా వేళ"

అనుచు గౌరవ తన హరిశ్చంద్రుని పాత్రను పోషించినాడు. చండాలుని గృహమున సూర్యవంశ చక్రవర్తి కెట్టి అపచారము జరుగకుండ కాపాడినాడు. గౌరన హరిశ్చంద్రునిలో నేకపత్నీవ్రతానిరూఢిని నిరూపించుటకేమాతంగ కన్య సృష్టియు అతని వీరత్వ ధీరత్వమును నిరూపించుటకే బేతాళాది పాత్రల సృష్టియు తగిన విధముగా జరిగినది. రాజ్యమునైన వదలుకొనెను గాని చండాల కన్యలను చేపట్టనని హరిశ్చంద్రుని శపథమగుటచేతనే విశ్వామిత్రు డాతని రాజ్యమును గ్రహించుటకు వీలు చిక్కినది. అతని కులాభిమానమును కాపాడుటకే యంతమందు మరల చండాలు నింటికేగుచున్న హరిశ్చంద్రునకు దేవతలు వరము లొసగినట్లు గౌరన చెప్పెను. ధీరోదాత్తుడైన హరిశ్చంద్రునిలో సేవాధర్మ నిర్వహణ విధి యమితముగా నిరూపితమైనది.

కొడుకు శవమును భుజమున నిడుకొని శ్మశానమునకేతెంచిన చంద్రమతిని గళమున గల మంగళసూత్రముచు శవదహన సుంకముగా నొసగుమని యాతడడుగ నప్పుడామె భర్తను గుర్తించినది. కాని అంతకు ముందే యామె చరితమును వినిన హరిశ్చంద్రుడు ధీరోధాత్తుడు గావున "ఈ తరుణి నా పత్ని యగు" నని నన మనమున చింతించినను సేవాధర్మము విడవక:-

"గట్టిగా నెఱుగ కీగతి దలం పేల
పుట్టె? విశ్వేశ నా బుద్ధిలో ననుచు"

తన తలపును మరల్చుకొనినాడు. అందులకే మనమామె యందున్నను సుంకము నడిగినాడు. అంతియేగాక అంతమందు వారు తన భార్యాపుత్రులని తెలిసినను పొంగివచ్చు దుఃఖము మనసునందే నిలిపికొని వీరబాహుని ఆజ్ఞానుసారముగ నామె తల ఖండించుటకు సిద్ధపడినాడు. మార్కండేయ పురాణమునందు తమ కుమారుని చితిపై నిడి చంద్రమతీ హరిశ్చంద్రులు చితిలోపడి మరణించుటకు సిద్ధపడిరి. ఇక దేవీభాగవతమునందు చంద్రమతి శిరస్సును ఖండించుటకు సిద్ధ పడిన హరిశ్చంద్రుడు విరక్తి చెంది మార్కండేయ పురాణమునందు వలెనే

భార్యాసమేతుండై మరణించుటకు ఆయత్తమై చితి పేర్చుకొని శతాక్షిని ప్రార్థింపగ నామె ప్రత్యక్షమై యతనిని కాపాడినట్లు కలదు. కాని గౌరన కావ్యమున ధీరోదాత్తుడైన హరిశ్చంద్రుడు సేవాధర్మము ననుసరించి తన యజమానుని ఆజ్ఞలేనిదే మరణింప సిద్ధపడక యెల్ల కష్టములను నెదుర్కొనుటకు సిద్ధపడినాడు. అప్పుడు కౌశికుడాటంకపరచి చేపట్టి నిలిపినను విడువక భార్యకంఠము తెగవేసి నట్టి ధీరుడు హరిశ్చంద్రుడు. మనంబున భార్యాపుత్రులపై నెంతటి యనురాగ మున్నను కర్తవ్యమే యాతనికి పట్టుకొమ్మ. అతడు సుతుని మరణమును భార్య మరణమును గూడ లెక్కింపని ధీరుడు. అట్టి లోకోత్తర గుణగణుడగుట చేత శివుడే సమస్త దేవతలతో నచ్చోటునకు విచ్చేసి యాచక్రవర్తికి సమస్త సుఖములతో పాటు శాశ్వత కీర్తిని కల్పించినాడు.

చంద్రమతి:-

హరిశ్చంద్రుని తరువాత పేర్కొనదగినది చంద్రమతి కథానాయికగా నీపాత్ర పోషింపబడినది. పురాణములయందంతటను హరిశ్చంద్రుని భార్య శైబ్యగా పేర్కొనబడినను నామెకెట్టి ప్రాధాన్యమును పురాణములయందు లభింపలేదు. గౌరన తన ద్విపద హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమునందు నాయికకు నాయకునితోపాటు తగిన ప్రాధాన్యమొసగుటయేగాక యొక్కొక్కచోట అతనికి మించిన దూరదృష్టియు ధైర్య సాహసములును గలదిగా నామెను తీర్చి దిద్దినాడు. పురాణకథలో నామ మాత్రముగా వెలసిన హరిశ్చంద్రుని పట్టపుదేవి గౌరన కావ్యమున నాయకునకు కుడి భుజమై నిలిచినది. హరిశ్చంద్రుడు వేటకేగునపుడాతని వెంట నరణ్యమున కేగి తన కర్తవ్యము నామె నిర్వహించినది. అటులనే సర్వమును విశ్వామిత్రునకు హరిశ్చంద్రుడు దానముచేయ భర్తను పల్లెత్తుమాటయనక అతని నింకను ప్రోత్సహించినది. అనేక పర్యాయములు తన కర్తవ్యము నిశ్చయించుకొనలేని హరిశ్చంద్రునకు కర్తవ్యోపదేశము చేసి యాతని సత్య సంధతకుతోడుపడినది. ఎంతటి ధీరురాలైనను నీమె మహా సుకుమారి. అరణ్యమున నీమె నడువలేక నడుచుచుండుట గుర్తించిన భర్త యామెను గూర్చి యానిట్లు తలచినాడు:-

"మును సౌధసోపానముల నెక్కలేని

వనజాక్షి యట్లెక్కి వసుస శైలములు
పటికంబు రాకట్టు పైనెక్క నలయు
కుటిల కుంతల యెట్లు గుట్టలు గడిచె
నను బ్రాంచ రత్నదేవాలి దాట నలుగు
ఘనకుచ యేరీతి గడచె ఘట్టములు
కేళివనంబుల గ్రీడింప బడలు
లోలాక్షి యడవులలో నెట్టు మెలగె
....
దళమైన కట్టెండ తాకుస వాడె"[67]

ఇట్లు చంద్రమతి మహాభోగిగా, మహా సుకుమారిగా, ప్రబంధ కన్యగా తీర్చి దిద్దబడినది. అటులనే కాశీపుర వీధులలో తిరుగుచున్న చంద్రమతిని గాంచి కాశీపురవాసులు చేసిన వర్ణనములో నీమె రూపురేఖావిలాసములు తెలియు చున్నది:-

"మరి చూడరమ్మ యీమానినీ మణిని
చెరపుచ్చు నద్దంబు దెగడెడు మోము
జాతి నీలపురంగు జడిపించు కురులు
లేత చందురు బిసాలించు నెన్నుదురు
మద చకోరములతో మలయు నేత్రములు
గొాదమలేళ్ళకు సిగ్గు గొలిపెడి చూపు
... ...
కెందామరల నేవగించు పాదములు"[68]

అద్దమును మించిన యామె ముఖసౌందర్యమును జాతి నీలపురంగును జడిపించు కురులనేగాక సర్వాంగములను పలువిధములుగా పొగిడిరి. అంతియేగాక:-

"సుందరి గాదిది సొబగు రాయంచ
యంచ గాదిది నడపారు కొలమించు
మించు గాదిది రాచ మెచ్చుల ప్రతిమ
ప్రతిమ గాదిది పచ్చి పగడంబు లతిక

67. గౌరన హ.ప్ర.ఖా.ద్వి. 1589-1606.

లతిక గాదిది నవలావణ్య సరసి
... ...
చిలుక గాదిది వికసించు చెంగల్వ
గలువ గాదిది చంద్రకళవంటి చెలువ
చెలువ యీగతి విలసిల్ల గావలయు
వలయు గాంతల కిటువనె బుట్టుగలుగ"

అని సొబగురాయంచల కంటెను పగడంపు లతిక కంటెను చంద్రకళ కంటెను మించి అతిశయించిన యామె రూప లావణ్యములను పొగడిరి. అట్టి సౌందర్య వతియైన చంద్రమతి భర్త కెన్నియో మారులు సందేహ నివృత్తి నొసగినది. వేటకై యరణ్యమున కేగిన హరిశ్చంద్రుడు అలసి యాతని తొడలపై నిద్రించి చెడుకల గాంచి భయపడుచుండ నామె తనచేతి కంకణ మూడ్చి యాతనికి రక్షగా కట్టినది. అంతియేగాక మాయలేడియు మాతంగ కన్యలయు సృష్టి నెఱుగ జాలని భర్తతో చంద్రమతి యిట్లు పలికినది:-

"ఇది యేమి నాథ నీహృదయంబు లోన
వెదకి కార్యంబు వివేకింపజూడ
నాపైడి మృగ మేడ యడియాస లేడ
యీ పుష్పవన మేడ యెలనాగ లేడ
కలుగనే మాతంగ కన్యల కిట్టి
లలిత నిభ్రమ లావణ్య మహిమలను
యయు పాయంబుల నిది నమ్మరాదు
మాయలేడి కౌశికు మాయగాబోలు
గురుని వాక్యము తలకూడెనో యేమొ
సొరది నూరక చూడ జూడ నెల్లెడల
బనుగాని బహుమహోత్పాతంబు లాదెవె .....

ధీరోదాత్తుడైన హరిశ్చంద్రుడు మాయలేడియు మాతంగ కన్యలయు జాడలను కౌశికుని మాయలుగా గ్రహింపలేక పోయెను. హరిశ్చంద్రుని కోపము

63. గౌ.హ.ద్వి.భా.ద్వి. 358-368.

నుపశమింపజేసిన మంత్రియు నది గ్రహింపలేక పోయెను. ఇంతకు ముందు వశిష్టదరణ్యమున కలసి కౌశికుని మాయోపాయములను దెల్పి తిరిగి వెడలి పొమ్మని హరిశ్చంద్రున కుపదేశించెను కాని విధినెదిరింపలేని రాజు ముందునకు సాగి కౌశికుని వలలో జిక్కియును నది కౌశికుని మాయగా గ్రహించు శక్తిని గోల్పోయెను. అట్టియెడ చంద్రమతి గురువగు వశిష్టుని మాటలను తలపింప జేయుచు మహావివేకవతియై అది యంతయు కౌశికుని మాయయేగానిచో నాలేడికి నాకన్యలకు నిట్టి లావణ్య విభ్రమ విలాసాదు లెచ్చటనుండి వచ్చునని వాదించి రాజును మంత్రిని మించిన వివేకమును ప్రదర్శించినది. అటులనే మహారణ్యమున మహాగ్ని యెదురు రాగా భర్తను పిల్లవానిని కాపాడుటకై అందు ప్రవేశించి కార్చిచ్చునే భయపెట్టినది. రాజు భార్యనమ్ముట కిష్టపడక తానే యమ్ముడు పోవుటకు సిద్ధపడ చంద్రమతి రాజును సమాధానపరచి తానే ముందమ్ముడు పోయినది. కావ్యాంతమందు భార్య కంఠమునే నరుకవలసివచ్చి చేతులురాని హరిశ్చంద్రుడు సుతుని మరణమునకు నేడ్చుచు భార్యకట్టి శిక్ష విధింపవలసి వచ్చెనని యశ్రువులు కార్చుచు మోమరవంచియుండ కర్తవ్యము గుర్తింపచేసిన సతి చంద్రమతి. ఇట్టి ధీరయైన చంద్రమతికి పుత్రునియెడ నెనలేని ప్రేమకలదు. అతని మరణమునకు పట్టరాని దుఃఖము ననుభవించినను ధీరగావున దహనము చేయవలెనని గుర్తించుటయే గాక తెల్లవారకమునుపే యజమానుడగు కాల కౌశికుని గృహమునకు పోవలెనని గుర్తించినది. ఈమె మహాపతివ్రత. భర్త చేతిలో మరణించుటయే మహా భాగ్యముగా తలచినది. ఒక మూల తన కంఠము నుత్తరింపనున్నారని తెలిసినను భర్త పాదములకు నమస్కరించి చిరునవ్వు చిందించుచు భర్తపై చూపులు నిలిపి వేవేల జన్మలకు నాతడే భర్త గావలయునని భగవంతుని వేడుకొనినది. ఈ విధముగా గౌరన కావ్యమున చంద్రమతి పాత్ర ప్రముఖ స్థానము నలంకరించినది.

నక్షత్రకుడు:_

తదుపరి గౌరన పోషించిన పాత్రలలో నక్షత్రకుడును కాలకౌశిక కలహ కంఠలును చెప్పదగినవారు. మార్కండేయాది పురాణ కథలయందు చండాలు

డగు వీరబాహుని వర్ణనాదులు కలవు. కాని కాలకౌశిక కలహకంఠుల పాత్రలు కానరావు, వానిని గౌరనయే పోషించెను.

నక్షత్రకుడు కౌశికుని శిష్యుడు. ఇతడు కాలకౌశికుని మాయలను నెర వేర్చుటకై హరిశ్చంద్రుని వెంటనంటిపోవును. గురువు మనసెరిగిన నక్షత్రకుడు హరిశ్చంద్రుని వెంట నడిచి సమయమెరిగి యాతనిని పరిపరి విధముల బాధించి నాడు. తెలుగుదేశమున నెవడైనను తన వెంటబడి బాధించువానిని నక్షత్రకుని వలె వెంటపడినాడనుట యీ నక్షత్రకుని పాత్రను బట్టియే యేర్పడినది. అరణ్యమునందాకలి బాధచే నడువలేక సుతుని మూపున నిడుకొని పోవుచున్న హరిశ్చంద్రునితో తాను నడువలేనని మొరపెట్టుకొని యాతనిని నక్షత్రకుడు బాధించినాడు. చివరకు హరిశ్చంద్రుని వీసమైతెనను చలింప జేయలేక మహా పతివ్రతయగు చంద్రమతి మనసు మార్చవలెనని యెంచి యామెను సమీపించి హరిశ్చంద్రుని విడిచి తనవెంట తిరిగి నగరమునకు వచ్చినచో లోహితునకు రాజ్యమొసగి పట్టాభిషేక మొనర్చెదనని నక్షత్రకుడు లోభపెట్టును. అట్లుకానిచో హరిశ్చంద్రుని వెంట నడచుచు ఋణము తీర్చలేని రాజు మునినాధునికోపాగ్నిలో నాశనమగుటయేగాక భార్యాపుత్రుల నమ్మివేయునని కూడ నక్షత్రకుడు బెది రించెను.

"లేదుపాయం బింక లేశ మాత్రంబు
వేదినీ పతి కిట మీద నూహింప
నొదవు వేరాకట నుదరి హుమ్మనుచు
గదియు బెబ్బులి వలె గౌశికు దలిగి
తదయక వచ్చి మానిధనము దెమ్మనుచు
నడిగి యద్దాని బిట్టదలించె నేని
కడువడి గర్వంబు గదలి కంపించి
సుడివడి నిన్ను సూతుని నక్కఱకు
బోయినందుకు నమ్మిపుచ్చు భూవిభుడు
తోయజానన నాకు దోచిన బుద్ధి"[69]

69. గౌరన. హరి. ప్రధమ. భాగం. ద్వి 2389-2398

అనుచు చంద్రమతికి నుపదేశించి చిరునవ్వు నవ్వ నామె సతికేడుగడయే పతియనియు నాతని తోడిదే లోకమనియు తెలియని యజ్ఞానిగ నక్షత్రకుని గుర్తించి తెలియజెప్పినది.

హరిశ్చంద్రు నేదో విధముగా బొంకింపవలయునను నదియే కౌశికు నుద్దేశము. అందులకై పడరాని కష్టముల లొనరించినను హరిశ్చంద్రుడు చలింప లేదు. చివరి కాతని నుండి భార్యాపుత్రులను వేరుచేసినచో నతడు చలించునను నుద్దేశముతో నక్షత్రకుడు తాను కాశికాపురి ప్రవేశించిన రాజును సమీపించి కోపముతో:-

"భూమీశ మాటల ప్రొద్దు బుచ్చెదవు
తామసంబేల ? నిత్తడి వెరవేది ?
తరుణి బాయగ లేక తల్లడించినను
మరి యుపాయము జెప్ప మాధనంబునకు
జాగు సేయక పత్ని జట్టిగా నిచ్చి
నా గురు నాధు దనంబు జెల్లింప
జచ్చెర లేచి వచ్చెదో! మౌని కడకు
వచ్చెదవో !....................."[70]

అనుచు భార్య నమ్ముటయే తన ఋణము తీర్చుట కుపాయమని తెలుపుచు నాతనిచే పట్టి లాగి లెమ్మనినాడు. నక్షత్రకుడు బొంకుట కిష్టపడని హరిశ్చంద్రుడు చివరకు భార్యా పుత్రుల నమ్మి చండాలునకు తా నమ్ముడు పోయి కౌశికు ఋణము తీర్చగా నక్షత్రకుడు వెడలినాడు. ఆతని పాత్ర కేవలము హరిశ్చంద్రుని కష్టముల పాలనరింప కరించి కావ్యమునందు ప్రధాన స్థానము నలంకరించినది. మార్కండేయ పురాణమునందు కౌశికునకు మాఱుగా విశ్వామిత్రుడే మాటిమాటికి వచ్చి ధనము నిమ్మని వేధించినట్లు కలదు. మారన దానికంటె గౌరనదే రసవత్తరమగు కల్పన.

70. గౌరన. హ. ద్వితీయ. భాగం: ద్వి 291-298.

కాలకౌశిక కలహకంఠుల పాత్రలు:-

కేవలము నాయికయగు చంద్రమతిని వేధించుటకై సృష్టింపబడిన పాత్రలివి. వీరి రూపురేఖాదులును వీరి సంభాషణలును హాస్యమును, కొంతరోతను కలిగించుచున్నవి.

చంద్రమతి నమ్ముటకు సిద్ధపడి హరిశ్చంద్రుని చూచిన కాలకౌశికుడు రంగమున ప్రవేశించినాడు. హరిశ్చంద్రుడు కాశీకానగరము ప్రవేశించుటకు, ముందే కౌశికు నాజ్ఞచే కలిపురుషుడు మాయావిప్రుని వేషముతో నగరములో నివసించినట్లు గౌరన కావ్యమున తెలుపబడినవి. ఈతడు ధనార్జనకై యనేకము లగు నిచపు పనులొనరించుచు జనులను ధనము కొందు కొండనుచు ముందు బతిమాలుచు నిచ్చిన తదుపరి వడ్డీపై వడ్డీ కట్టి వారిని పరిపరివిధముల వేధించు చుండ జనులీతనిని:-

"మటు మాయలాడు కంబళ పురేషంబు
పటికరింతల పిల్లి పట్టిన దాబ్బ
శుద్ధకష్టుండని చూపట చెగడ" 483-85.

కాలకౌశికుడుగా నా నగరమున ప్రసిద్ధి వహించెను. తానాచరించు విధము లన్నియు నీతడు హరిశ్చంద్రున కుపదేశించినాడు. ఇక ఈతని రూపురేఖాదులు రోతను కలిగించు చున్నవి.

"మాయ వారము లెత్తి యతి దైన్య వృత్తి
నడిగిన ధాన్యంబు లవి వేలు వేల
ముడిచిన బట్టలు మూపుపై వ్రేల
దోలు నస్థులు జిక్కి తూగాడు మేనుఁ
జేలు రాలెడు సిగ పెడతలఁగణితి
పిల్లి కన్నులుఁ గుబుపిచు మీసములు
నుల్లి గడ్డంబు నత్యుగ్ర దుష్టియును
దళమైన పట్టెవర్ధనములు వ్రేళ్ళ
నులిచిన దర్భలు నుదుటిపై బొరుసు
నొరుగు నోరును వెలికుబికిన పండ్లు

యరని దోవతియు పంచాంగఖుం ముష్టిఁ
బరగిన కరతిత్తి పత్రాల సంచి
యొరిగిన గొడుగును నుసిగాలు కోల" [69]

ను ధరించి వచ్చెడి యాతనిని చూచి జనులు 'నడపీనుగు వచ్చెన'ను మా నాతని శరీరపు కంపు భరింపలేక తుప్పున నుమియుచు దూరము జరిగిపోవుదురని చెప్పబడినది. ఎట్టకేలకు కౌశికుడు నక్షత్రకునకు సహాయుడుగా నిలిచి చంద్రమతిని లోహితాస్యుని తగిన ధనమిచ్చి కొనినాడు. చంద్రమతిని తన వెంట నడకొని పోవునప్పుడామె కురులు పట్టి లాగి యామెకు బాధ కలిగించుటయేగాక మోయలేని బరువుగల తన మూటను నామెకిచ్చి మోయించుచుంత కాశీపురవీధుల లోని స్త్రీలు చూచి పలు విధముల విచారించిరి. విప్రబాలురు కొందరు చెలరేగి కాలకౌశికుని జందెము త్రెంచి యాతని చేతికోల విరిచి వేసి పలువిధముల నాతనిని బాధించిరి అట్టి కాలకౌశికునకు తగిన భార్య, కలహకంఠి. రూపురేఖాదులందే భర్తను మించి నాను సార్థక్య మొనరించుకొనినది. మహా పతివ్రతయగు చంద్రమతికి వ్యతిరేకమైన గుణగణములు కలిగిన పాత్రగా కలహకంఠి పోషింపబడెను.

ఇక ఈమె రూపము దర్శింపగానిది.

"మెదుక పట్టిన తల మెడ గండమాల
నుదుటి మీదను సుడి నులిగొన్న బొమలు
బుట్టనుక్కను లొట్టపోయిన గన్ను
వెట్టి చూపును దెగి వ్రేలాడు చెవులు
విడిపండ్లు చెక్కిలి మీది పుల్పిరియు
బడి వ్రేలు చన్నులు బడబాకి నోరు
రోటుపోయిన చెయ్యి బొమ్మ కంపరము
వాటుగాలును బోలువలెనున్న నడుము
బద్దు పిక్కలు నంట బలిసిన తొడలు
మొద్దుపాదంబులు ముడిగిన వ్రేళ్ళ
గటుకు నల్లని మేను గలగి దయ్యంబు

69. గౌరన హ. ద్వి. భా. 492-504

మఱపింపదగు మచ్చిఎల్లి చంపమునఁ
గను గౌన రోత్రైన కాలకౌశికుని
వనిత...........................”70

అని లోకమునగల వికారమంతయు రూపొందినట్లుగా నామె చిత్రింప బడినది. ఇక భర్తను గ్రుద్దుచు నోటికి వచ్చినట్లు తిట్టినది. చంద్రమతిని బాలుని వేధించుటయే యీ సృష్టియందలి ప్రధానోద్దేశ్యము లోహితాస్యుని అరణ్యమున కంపి కౌశికుని కోరిక ఫలింపజేసి యూ బాలుకు పాముకాటుచే మరణించుటకీమె దోహదకారిణి యైనది. పుత్రశోకముచే కుమిలి కుమిలి యేడ్చుచున్న చంద్రమతిచే నింట నన్ని పనులు చేయించుకొని తనకు నిద్రవచ్చువరకు కాళ్ళు ఒత్తించుకొనినది. ఈమె సృష్టిచే చంద్రమతి కష్టములు తారాస్థాయి నందుకొనినవి. స్త్రీకి గర్భశోకమును మించిన శోకము మరియొకటి లేదుకదా!

70. గౌరన హ. ద్వితీయ భాగం.ద్వి. 1080-1091.

రసపోషణా వైభవము

గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము నందు ప్రబంధములలో వలె శృంగారముగాక వీరము ప్రధానరసమై యున్నది. ఈ వీరముకూడ యుద్ధవీరము గాక సత్యవీరము. ఇందు వీరమునకు ఆలంబనము హరిశ్చంద్రుడు. ఉద్దీపనము విశ్వామిత్రుడు. వీరమున కుత్సాహము స్థాయిభావము ధర్మరక్షణ సమర్థమగు వీరము లోక కల్యాణమునకు నాస్వాద్యమగును. వీరము ధర్మ ప్రధానమైనను క్షమ, ధృతి దయాది దశవిధ భేదములచే నొప్పియున్నది. అట్టి ధర్మమునకు సత్యము ప్రధానమైనదని సర్వశాస్త్రములును తెలుపుచున్నవి. సత్యవీరము ప్రధానరసముగా కలిగిన యీ కావ్యమునందు హరిశ్చంద్రుడు ధీరోదాత్తుడు. సత్యవీరమునకు దానదయాది గుణములు ఉత్సాహమును కలిగించి హరిశ్చంద్రుని వీర్యవంతునిగా నొనరించినవి. ఈతని భార్యయగు చంద్రమతి ధీరనాయికయై నాయకునితో సహకరించినది. ఈ కావ్యమునందలి వీరము కరుణ బీభత్స రౌద్రాద్భుత హాస్యాది రసములచే పోషింపబడి పరిపుష్టినందినది. వర్ణనావైభవ మెంతయున్నను, రసౌచిత్యము లేని కావ్యము చలనము లేని జీవివంటిది పురాణ హరిశ్చంద్రోపాఖ్యాన కథలయందు ఉపదేశమే ప్రధానమగుటచేత హరిశ్చంద్రుని సత్య నిష్టమాత్రమే నిరూపితము. అవి సత్యమునకు విజయము కలిగించుచు నాయకునకు భగవంతుని దర్శనమును మోక్షప్రాప్తిని కలిగించినది. నాయకుని భార్య యగు చంద్రమతి పాత్రకు వానిలో ప్రాధాన్యము కానరాదు కాని తెలుగున మొదటికావ్యముగా గౌరన వెలయించిన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యములో వర్ణనలతోపాటుగను పాత్రపోషణతోపాటుగను రసపోషణముకూడ జరిగి యది పరిపూర్ణ కావ్యముగా తీర్చిదిద్దబడెను. అనేకములగు సన్నివేశములును సందర్భములును సంభాషణములును వర్ణనలును పాత్రలును కూడ నే రస పోషణ కుపకరించినవి. హరిశ్చంద్రుడాడిన మాటను నిలబెట్టుకొనుటలో వీరమును విశ్వామిత్రుడు తనపంతమును నెగ్గించుకొనుటలో రౌద్రమును హరిశ్చంద్రుడు భార్యాపుత్రులతో పడిన బాధలలో కరుణమును పోషింపబడినవి

అకారణముగా హరిశ్చంద్రునియెడ పగబూని కౌశికు డాతనితోబాటు భార్యా పుత్రులను గూడా నానాబాధలకు గురిచేసినాడు. సత్యసంపన్నుడైన హరిశ్చంద్రుడు కలిమిలేములను కావడికుండలుగా భావించినాడు. విశ్వామిత్రుడు తనను అకారణముగా వేధించుచున్నాడని తెలిసియు బాధలను సంతోషముతో ననుభవించి విశ్వామిత్రుని పల్లెత్తు మాటయైన పలుకని మహానుభావుడు హరిశ్చంద్రుడు. అతనిని మించిన వారాతని భార్యయగు చంద్రమతియు మంత్రియగు సత్యకీర్తియు పేరు నిండుకుండలు. ఆ కారణములచేతనే కరుణమున కింత ప్రాధాన్య మీకావ్యమున కలిగెను. హరిశ్చంద్రాదులు పడు బాధలు చూచిన పాషాణహృదయ మైనను కరిగిపోవును అనేక సమయములయందు విశ్వామిత్రుడే దిగ్భ్రమ చెందినాడు.

సత్యసంధుడైన హరిశ్చంద్రుని భంగింపవలెనను సంకల్పముతో వానిని సర్వనాశనము చేయుటకై సంకల్పించి విశ్వామిత్రుడు మాయలేడిని కల్పించి హరిశ్చంద్రుని తన ఆశ్రమమునకు తెప్పించుకొనినాడు. మాతంగ కన్యలను సృష్టించి రాజును చేర పంపినాడు. కన్నెత్తియైన పరస్త్రీలను చూడని వాడును నేకపత్నీ వ్రతుడును అగు హరిశ్చంద్రుడు మాతంగకన్యల కోరిక తిరస్కరించు టచే కౌశికుని కోపమున కాస్కారము కలిగినది. మాతంగకన్యల శృంగార చేష్టాదులు మనుచరిత్రము నందలి వరూధినిని తలపించుచున్నవి ఇప్పట్టున మాత్రమే శృంగార రసాభాసమున కాస్కారమీ కావ్యమున కలదు. అది కూడ మనుచరిత్రమునందలి వరూధినీ ప్రవరాఖ్యుల శృంగారాభాసమును బోలి యున్నది. మరియెచ్చటను గౌరన కావ్యమున నిట్టి శృంగార వర్ణనము కానరాదు. మార్కండేయ పురాణ దేవీభాగవతముల యందు నీ మాతంగకన్యల సృష్టి కాన రాదు. స్కాందపురాణ తీర్థఖండస్థమని పేర్కొనబడిన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమునందే ప్రసక్తి కలదు కాని యింతటి విపులవర్ణనమందు కానరాదు. రసపోషణమునకై గౌరన కావించిన అపూర్వమైన కావ్యవర్ణన మిది.

ఈ కావ్యమునందు సత్యవీరమునకు తోడుగా కరుణరసము పోషింప బడుట విశేషము. విశ్వామిత్రుని క్రోధమధికమైన కొలదియు హరిశ్చంద్రునిలో సత్యసంధతయెడ నుత్సాహము పెరిగినది. మాతంగకన్యలను మాటిమాటికి వివాహమాడుమని హెచ్చరించు విశ్వామిత్రునకు హరిశ్చంద్రుడు "నేను పాలించు

రాజ్యమైన విడుతుగాని కులము విడువనని" సమాధానమిచ్చినాడు. సమయము నకై వేచియున్న విశ్వామిత్రునకు వెదుకబోయిన తీగ కాలికి తగిలినట్లయినది వెంటనే తథాస్తు మా కంతియేచాలు నని పలికినాడు. సంకోచమేమియులేని హరిశ్చంద్రుడు నిండు మనముతో దేవ భూదేవ మాన్యములుదక్క సమస్త రాజ్యమును అష్టైశ్వర్యములను విశ్వామిత్రునకు ధారాదత్తము చేసినాడు. ఇది అపూర్వమైన సంఘటనము. మాట పట్టింపునకై సమస్తమును ధారవోయువ్యక్తి ఉండుట అరుదు. అందును ముందువెనుకలాలోచింపక హరిశ్చంద్రుడు మాట వరుసకై అనిన మాటను విశ్వామిత్రుడు పట్టుకొనినాడు. సంతోషముతో తన మనమున లేశమైన సంకోచములేకయే హరిశ్చంద్రుడు రాజ్యమును ధారవోయుట విశేషము చంద్రమతి కూడ తగిన యిల్లాలు. రాజ్యప్రధానము మానవాళినేగాక దేవతాకోటిని గూడ చకితపరచిన సంఘటనము. అందులకే:-

"ధారవోసిన జలధారకు మున్నె
తొరగెం బువ్వుల వాన తోడనె మ్రోసె
సురదుందుభులు మునిస్తుతులుం జలంగె
గెలిచె వసిష్ఠుండంకలి లే దటంచు
నలనొప్పి నాకాశవాణి భాషించె"

నని వర్ణించినాడు. జలధారకు మున్నె పుష్పవృష్టి కురిసినది. సురదుందుభులు మ్రోగినవి. ఆకాశవాణి భాషించినది. ఇచ్చట అద్భుతరసము పోషింపబడినది.

మార్కండేయ పురాణమునందు హరిశ్చంద్రుడు రాజ్యము ధారవోయు విషయము పేర్కొనబడినది. కాని రాజ్యము కావలెనని విశ్వామిత్రుడు కోరిన పిమ్మట హరిశ్చంద్రుడు నిర్వికారముగా రాజ్యము ధారవోసినట్టు కలదు. అటు లనే దేవీభాగవతము నందును కలదు. కాని గౌరన కావ్యమునందలి రసౌచిత్యమున కందు తావు కానరాదు. స్కాందపురాణ హరిశ్చంద్రోపాఖ్యానమని పేర్కొన బడిన కథయందు మాత్రమే సంఘటనము పేర్కొనబడెను. ఇటులనే మాయా లేడి సృష్టియందును మాతంగకన్యల సృష్టియందును నద్భుతరసము పోషింప బడినది. ఇవియు మార్కండేయ పురాణ దేవీ భాగవతముల యందు కానరాని సంఘటనములే. అంతియేగాక అరణ్యమున కారుచిచ్చు క్రమ్ముకొనగా చంద్ర

మతి అందు అద్భుతముగా ప్రవేశింప అగ్నియే చల్లారిపోయినది. ఇదియు మహాద్భుతము మైన సంఘటనము, మార్కండేయ పురాణ దేవీభాగవతముల యందు కానరాదు. కావ్యాంతము నందలి దేవతా సాక్షాత్కారముకూడ అద్భుత వనమును పోషించినది. ఈ సంఘటనముమార్కండేయ పురాణ దేవీభాగవత ముల యందు కానవచ్చుచున్నను వానియందు లేని చమత్కారము గౌరన కావించి నాడు. పుత్రశోకము సహింపలేని యాదంపతులు తాము మరణించుటకై చితి పేర్చుకొని యందు ప్రవేశించుటకు సిద్ధపడ లక్ష్మీసమేతుడైన నారాయణుడు దేవతాకోటితో ప్రత్యక్షమయ్యెననియు అప్పట్టున ఇంద్రుడు అమృతవృష్టి కురి పించెననియు దేవదుందుభులు మ్రోగెననియు గౌరన వర్ణనము. దేవీ భాగవతము నందు హరిశ్చంద్రుడు చండాలున కమ్ముడువోయి త్రికరణ శుద్ధిగా సేవించెదనని పలికినపుడే ఆకాశవాణి అతనిని కీర్తించినట్టులును పుష్పవృష్టి కురిసి దేవదుందు భులు మ్రోగినట్లును వర్ణింపబడెను. అంతమున గౌరన కావ్యమునందు వలె చంద్ర మతి శిరస్సు హరిశ్చంద్రుడు ఖండింపవలసి రాగా నాతడు దానిని భరింపలేక లేక చితిలో దూకుటకు భార్యతో సిద్ధపడగా శతాక్షిణి ప్రార్థింప యమధర్మ రాజుతో గూడ ఇంద్రాది దేవతలును బ్రహ్మవిష్ణు పరమేశ్వరులును ప్రత్యక్షమై నట్లు చెప్పబడినది. గౌరన ఇప్పట్టున అద్భుతముగా వర్ణించినాడు. హరిశ్చంద్రు నకు భార్య నిరపరాధియని తెలియును ఏకైక పుత్రుడైన బాలుని శవమెదు రుగ నున్నది. తాలిమి తూలిని ధీరోదాత్తుడైన హరిశ్చంద్రుడు తనను చేయిపట్టి విశ్వామిత్రుడు వారించుచున్నను వినక సమస్త దేవతాకోటియు నాకాశంబున విమానములలో వీక్షించుచుండ ఖడ్గమెత్తి ఆమె కంఠానాళము తెగ వేసినాడు. ఆమె కంఠము తెగుటకు మారుగ పూలహారమై కంఠమున నిలిచెను. ఇది అత్య ద్భుతమైన సంఘటనము తన చేతిధార తప్పెనో లేక విశ్వామిత్రుని మాయయో తెలియజాలని హరిశ్చంద్రుడు తిరిగి ఖడ్గమెత్తి వ్రేయ నుంకింప గౌరీసమేతుండైన పరమేశ్వరుడు ప్రత్యక్షమైనట్లు వర్ణింపబడినది. గౌరవ శివకవి యగుటచేత శివ దర్శనము కావించినాడు. ఈ విధముగా అంతమందద్భుతరసము పురాణముల యందు కానరాని విధముగా గౌరవ వర్ణించినారు.

వశిష్ఠ విశ్వామిత్రు లింద్రసభలో ప్రతిజ్ఞలుచేయు సందర్భమున రౌద్ర రరము పోషింబడినది. మార్కండేయమున కానరాని సంఘటనమిది. దేవీ

భాగవతమునందు పేర్కొనబడినను గౌరన తన కావ్యములో నీ సంఘటనమును తీర్చిదిద్దినాడు. అటులనే అంతమందు ప్రక్షిప్తమని పేర్కొనబడిన ఆడిపక యుద్ధము నందును రౌద్రము కలదు. మాతంగ కన్యలను హరిశ్చంద్రుడు చావ మోది పంపగా విశ్వామిత్రునకు మిక్కిలి కోపమువచ్చినప్పటి వర్ణనమునందు రౌద్రము తగిన విధముగా పోషింపబడినది. దీనికి స్థాయిభావము కోపము. ఇది భాగవత మార్కండేయ పురాణములయందీ సంఘటనకానరాదు. మాతంగ కన్యలు విశ్వామిత్రుని యొద్దకు చేరి తమకు రాజుచే జరిగిన పరాభవము విన్న చెప్పుకొని విశ్వామిత్రుడు -

అలుకమై మిట్టి మీసై పడి కెరలి
వలచేతి జపమాల వసుధపై వైచి
పటు రౌద్ర రేఖ చొప్పడ మునిపీఠ
కుటిల జటానలి గునిసి తూగాడ
భ్రమిసి యచ్చటి మునిప్రవరులు వడకఁ
దిమిరి దండము కేల ద్రిప్పుచు లేచి
... ...
కాలరుద్రుఁడా! లయకారుడో యనఁగ
మూడగన్నులను మునిమూర్తి యైనట్లు"

వచ్చు కౌశికుని హరిశ్చంద్రుడు చూచినాడు. ఈవర్ణనము నందలి ప్రతి పాదము నను ప్రత్యేకతకలదు. కోపమునకు ప్రతీక కౌశికుడు కోపమున కింతకంటె నవధి యుండదని రీతిగ గౌరన వర్ణించినాడు. హరిశ్చంద్రుని వేట వర్ణనమునందును విశ్వామిత్రుని కోపవర్ణనమునందును నాతడు కాననములందు కలహకారులను కల్పించు పట్టులందును రౌద్రము పోషింపబడినది. ఇది వేపి భాగవత మార్క డేయాది పురాణములయందు కానరావు. స్కాందపురాణ ప్రక్షిప్తమని చెప్ప బడిన హరిశ్చంద్ర కథయందు ఈ సంఘటనములు పేర్కొనబడినను నీ వర్ణన ములు దానిలో కానరావు.

గౌరవ కావ్యము కలహకంఠి కాలకౌశికుల రూపరేఖావిలాస సంభాష ణాదులు హాస్యరసపోషకములు కాలకౌశికుడు వీరబాహునితో సంభాషించునే

చంద్రమతి తనబాలుని శవము కొనిపోవును. ఆ సన్నివేశమున కాలకౌశికుని జూచి పురవాసినులు:-

"అదె విప్రభల్లూక మరుదెంచె దల కి
పదపద మనుచు నప్పౌర కామినులు
పెట్లగా నొండొరు బిలుచుచు గలగి
జల్లున గమసిచ్చి సందులు దూఱి
పోవంగ ... ." 944-49.
ప్రక్కకు తొలగిపోవ బాలురిలో నాతసని
"కుదిచి యొక్కఁడు చేతి కోలదో వైచె
బెదరకొక్కఁడు శిఖ బెజికి రాదిగిచె
బొడిచె నొక్కఁడు తూటు వోవగ నెత్తి
విడిచె దోవతి కట్టు వెస నొక్కరుండు
నొక్కఁడు మేసంబులూడిరా బెజికె
నొక్కఁడు జందెంబులాగి త్రెంచి వైచె
నొక్కఁడు గొడుగు డాయుచు బట్టి విరిచె
నొక్కఁడు పుస్తకం బొడిసి కైకొనియె
... ...
... ...
ఒక్క చీబోడు లంపట పెట్టినట్లు"

ఇది బాలు లాతనిని పెట్టిన బాధ ఇప్పట్టున మనకు నవ్వు కలుగుచున్నది. విప్రుని నట్లు బాధించుట సాధారణ పరిస్థితిలో దోషమైనను సాత్వికూరాలైన చంద్రమతిని వధించిన తీరునకు పురస్త్రీలును బాలురను నట్లు చేయుట హాస్యమునకు తావకమైనది. ఇటులనే భార్యయగు కలహకంఠిచే కాలకౌశికుడు దెబ్బలుతిను సందర్భమునకు అతడామెకు భయపడు సమయమునలయందు హాస్యము పోషింపబడెను. వీనిని మార్కండేయ పురాణ దేవీ భాగవతములయందు కానరాని సంఘటనములని చెప్పవచ్చును. హాస్యముతోబాటు కలహకంఠి కాలకౌశిక వీర బాహుల రూపరేఖావర్ణనమునందును శ్మశాన వర్ణనమునందును జుగుప్స పోషింపబడినది.

కాలకౌశికుడుచంద్రమతిని కొనుటకై పోవు సమయమున నతని వర్ణనము కలదు. వాని ఆకారము మనకు వికారము కలిగించును. వాని గుణగణముల వర్ణన కూడ నిటులనే ఉన్నది. ఈతడు సమీపింప పురజనులు అదె వచ్చె నదపీనుగ యనుచు తొలగుచు అతని శరీరపు కంపు భరింపలేక తుప్పున నుమ్మి వేయుచుందురు. ఇంక నీతని కోరిక లాకారమును మించియున్నవి.

ఎవ్వడు మృతజాతుఁడెవ్వఁడు రుగ్ణుఁ
డెవ్వఁడు దుర్మృతుం డీపురిలోనఁ
బ్రేతవాహకునిగాఁబిలువ రెవ్వరును
బ్రాడిగా వెడలింప బడుఁగులు లేవు
బొమ్మ కాకానుల భోజనమ్ములకు
రమ్మని ప్రార్థింప రాఁకొక్కరుండు
పిండివంటలు నెయ్యి బెల్లంబు పప్పు
గండశాంతులఁ దృప్తిగాఁ దినలేదు
లేదా! మృత్యువు చంపలేఁడా! జముండు
కాదేని చావులు గలవాయె జగతి
నీకొట్టికకు వి పుడెట్లుఁ జేరెడిని
గైకొని బ్రతుక నేగతి గలదింక
మూఁకలై జమలు నిర్మూలమై చనిరో!
లేక నాపీనుల గదిసెనో చెపుడు
శ్రుతి సుఖంబుగ మాటి శుష్కరోదనము
నితంబుగ ముని నేడు వినరాదదేల?

అని తలపోయుచు నాహరిశ్చంద్రుని సమీపించి మానవాళి భయపడుచు వేనిని కోరుకొనదో ఆవిషయములు కాలకౌశికునకు మహానందము కలగించును. ఈతని భార్య యీతనిని మించిన మూర్తి. ఈమె వర్ణన మింతకు పూర్వముదాహృతము. అట్టి ఈమెను చంద్రమతి వీక్షించినది. కలహకంఠి యేహ్య భావమునకు మూర్తీభవము. రూపమునకు తగినదామె పేరు.

వీరబాహుని ఆకార వికారాదులు కూడ జుగుప్సాకరములు. మార్కండేయపురాణదేవీ భాగవతములయందు వీరబాహుని రూపమును శ్మశానమును వర్ణింపబడినది. అందు మారన మార్కండేయపురాణమున నొక వృత్తములో మాత్రమే యీవర్ణనము కావింపబడియుండ గౌరన దానిని విస్తృతము గావించి వీరబాహుని రూపమునకు తగిన విధముగా శ్మశానము కావించెను. అదియు నిందు ప్రతి సంఘటనమును హరిశ్చంద్రుని బొంకించుటకై కల్పింపబడినది. చండాలున కమ్ముడు వోయి ఆశ్మశానమున నివసించుటకు హరిశ్చంద్రుడు చూపిన ఉత్సాహములోనే సత్యవీరము పోషింపబడినది. ఆ సత్యవీరమున కాలంబనముగా కరుణ మిందు ప్రత్యక్ష మగుచున్నది. కట్టుగుడ్డలతో హరిశ్చంద్రుడు కాననముల కేగినప్పుడును అతడు నక్షత్రకుని వలననేగాక అరణ్యమున నాకలి దప్పులచేతను విశ్వామిత్రు కల్పిత కంటకాది విషయములచేతను బాధలు పడిన సమయములయందును గుండెలు పిండివేయ శోకము మనకు కలుగు చున్నది. అటులనే చంద్రమతి అగ్నియందు ప్రవేశించునపుడును హరిశ్చంద్రుడు భార్యా పుత్రులను అమ్మనపుడును చంద్రమతి కాలకౌశికుని గృహమున పడిన బాధపడు పట్టునను, బాలుని మరణ సంఘటనమందును, చంద్రమతి వానిని శ్మశానమునకు తెచ్చి అచ్చట భర్తను కలిసినపుడు, చివరకు చంద్రమతి శిరస్సును హరిశ్చంద్రుడు నరుకుటకు సిద్ధపడినపుడును, కరుణమునకు ప్రాధాన్యము కలిగినది. వీనినన్నిటిని ధైర్యముగా ఎదుర్కొనుచు అశాశ్వతమైన సుఖములను గోరక సత్యములనందే మనము నిలుపుటలోనే నేరమునకు స్థానమేర్పడెను. విశ్వామిత్రుడు తన చేయి పట్టి పిలిచినను తన పని నెరవేర్చుకొనుటకే హరిశ్చంద్రుడు నిశ్చయించుకొనుట వీరలక్షణము. అందుకే పరమేశ్వరుడు దిగివచ్చి అతనిని సమీపించి నివారింపవలసి వచ్చినది.

గౌరన అలంకార వైభవము

అలంకారములు - లోకోక్తులు - జాతీయములు

గౌరన రచనలో నొక ప్రత్యేకత కలదు. ప్రతి వాక్యమును ప్రతి పాత్రయు ప్రతి సంఘటనమును ప్రత్యేకమైనదై అర్థవంతమై సాగినది. అడుగడుగునను అలంకారములతో, లోకోక్తులతో, జాతీయములతో నిండి అతుకుల బొంతవలె గాక యొప్పినది. ఈ అలంకారములు అతని వర్ణనములకు పూసగ్రోని దారమువలె నొప్పి కావ్య శిల్పమును నినుమడింప జేసినది. "ఉపమా కాళిదాసస్య" అని లోకోక్తి ఈ సందర్భమున గౌరనను కాళిదాసుని పక్క చేర్చవచ్చును. దేవేంద్రుడు కొలువు కూటమున ముని గణ సేవితుడై పరివేష్టించియుండి, మునులను చిక్కు ప్రశ్న అడిగెను. అంతట మునులందరు ముందు వెనుకలకు చూచుచుండిరి అట్టియెడ వశిష్టుండు లేచి:-

"వరుస నార్వురు చక్రవర్తులలోన
ధరిమిడి మున్నెన్న దగు చక్రవర్తి"[1]

అందరు మునులును ఆశ్చర్యముతో చూచుచుండిరి. కోపమున దూర్వాస మహర్షికి తమ్ముడనదగినవాడును వశిష్టునకు వ్యతిరేకముగా సంచరించువాడును అగు విశ్వామిత్రున కామాటలు చెవులకు ములుకులై సోకినవి. అప్పుడు గౌరన:-

అనిన విశ్వామిత్రు డంబున ధ్వనికి
గనలి సింహము మాఱు గర్జించినట్లు"[2]

అని వర్ణించినాడు. ఇందలి ఉపమానము సాటిలేనిది. ఘనుడైన మేఘుని గర్జనలు వశిష్ఠుని పలుకులు, వానికి నిష్కారణముగా కోపించునది. పౌరుషము గల సింహము. తనకంటె ఘనులు లేరనుకొనుట దాని స్వభావము. అందులకే తనకంటె ఘనముగ వశిష్ఠుడు హరిశ్చంద్రుని పేర్కొనుటయు దోషముగా

1. సత్యసంధుడైన హరిశ్చంద్ర చక్రవర్తి అని నుడివెను.
2. గౌరన హ. ప్ర భా. ద్వి 153-154.

కనబడినది విశ్వామిత్రునకు. ఇచ్చట విశ్వామిత్రునకు హరిశ్చంద్రుని యెడ పగ యేమియు కానరాదు. వశిష్ఠుని పలుకులు బట్టియే వాగ్వివాదము బయలు దేరెనని చాల సమయోచితముగ గౌరన వర్ణించినాడు.

అటులనే విశ్వామిత్రుడును తన వాదమును సమర్థించుకొనుచు వశిష్ఠుని వాక్యములను తిరస్కరించుటకై :-

జనపతులేయూరు? సత్యమేయూరు?
ఏడ హరిశ్చంద్రుడు? డెక్కడి సత్య
మేడ నమ్మెడి దిది? యినవంశజులకు"

నని విషమాలంకారములో పలికినాడు.

రాజు లేయూరివారు? సత్యమేయూరిది? అనగా రాజులును సత్యసంధతయు ఉత్తర దక్షిణ ధ్రువము వంటిదని భావము. అంతేగాదు ఇనవంశజుడైన హరిశ్చంద్రునకును సత్య సంధతకును సంబంధమేమి? యని విశ్వామిత్రుడు పలికినట్లయ్యెను. ఇన వంశజుడైన త్రిశంకుడు కూడ మూడు దోషము లాచరించి త్రిశంకుడని పిలువబడుటచే నేడిట్లు పలికెను. పైగా గౌరన దీని నుత్తర కథగా పేర్కొనుటచే వైదిక వాఙ్మయమునందలి హరిశ్చంద్రుని వృత్తాంతమును పూర్వ కథగా తలపవలసి వచ్చుచున్నది. ఆకథలో హరిశ్చంద్రుడు తానాడిన మాటకు కట్టువడక పుత్ర వాత్సల్యముచే అజీగర్తుని ద్రాహ్మణబాలుని యాగపశువుగా నర్పించినాడు. వైదిక వాఙ్మయ కథలో నెచ్చటను హరిశ్చంద్రుడు తానాడిన మాటను నిలబెట్టుకొనుటకు ప్రయత్నింపడు. ఆవిషయమును దృష్టియందుంచుకొనియే గౌరన యిట్లు కూర్చెనేమో యనిపించుచున్నది.

పోగా విశ్వామిత్రుని పలుకులకు వశిష్ఠుడు కోపము పట్టజాలక:-
"అంతుగా నాబోతు ఱంకె వేసినను
గంతులు దక్కునే కంఠీరవంబు"[3]

కెల్ల జంజాటంబు కౌశిక యిక మానివేయుమని పలికినాడు. ఆబోతు గొప్పగా ఱంకె వేసినను సింహము తాను భయపడి గంతులు మానునా? అనగా కల్లబొల్లి

3. గౌరన. హ. ప్ర భా. ద్వి 171-172.

మాటలతో ఆంబోతువలె విశ్వామిత్రుడు అంకె వేసెననియు సింహమువంటి తాను భయపడననియు వశిష్ఠుని భావము. వశిష్ఠుని విజయమీ సూక్తియందు ప్రతిధ్వనించుచున్నది. ఇందు చక్కని దృష్టాంతాలంకారము కుదురుకొనెను

అంతటితో బోక వశిష్ఠుడు తన గాంభీర్యముతోపాటు హరిశ్చంద్రుని సత్య సంధతను ప్రకటించుటకై :-

"సురగ కంకణు తోడ నూరజోగులను
సరిచేసి యెన్నిన చందాన .....నీవు" [4]

హరిశ్చంద్రుని సామాన్యులతో పోల్చితివని చక్కని దృష్టాంత పూర్వకముగ విశ్వామిత్రునకు వశిష్ఠుడు సమాధానమిచ్చినాడు. ఇందుచే శివునివంటి ఉన్నత స్థితి కలవాడు హరిశ్చంద్రుడనునది స్పష్టముగా తెలియుచున్నది.

ఈ మాటలు విన్న కౌశికుడు కోపముచే ఉడికిపోయినాడు. అల్పునివలె నీ విశ్వామిత్రుడు వట్టి జజ్జరులకు బెదరువాడు కాడనుచు

"దంధడి డీకొని తగరు దాకిననుఁ
గొండలమందు నే కుల పర్వతంబు"? [5]

పలికి దృష్టాంతాలంకార పూర్వకముగా సమర్థించుకొనెను.

ఇట్టి వాదోపవాదనలు చేసినవారు హరిశ్చంద్రుని సత్య సంధతకై తీవ్ర ప్రతిజ్ఞలొనరించిరి. అప్పుడు ఆదిశేషుని పడగలు క్రుంగినవి. మిన్ను అదరినది. మేదిని గిరగిర తిరిగినది. జలధులు గలగెను నక్షత్రములు రాలినవి. దిక్కులు వక్కలయ్యెను. ప్రత్యక్ష భగవానుడైన సూర్యుడు పొందిన వికారమును గౌరన యిట్లు సూచించినాడు.

"పెల్లుగా గావిరి బెరసి యద్దంపు
బిళ్ళపోలికి రవి బింబంబు దోచె" [6]

అధికముగా నలుపు వ్యాపించిన అద్దపు బిళ్ళవలె సూర్యబింబము కనపించినదట. ఇచ్చట నీ యుపమానము అపూర్వమైనది. అద్దమనిన చాలును గాని

4. గౌరన.హ.ప్ర.భా.ద్వి. 171-1 2

5. గౌ. హ. ప్ర. భా. ద్వి. 193-194.

6. గౌరన.హరి.ప్రభా.ద్వి.315-316.

అద్దపు బిళ్ళవలె నుండుటచే సూర్యబింబపు గుండ్రదనము బాగుగా స్ఫురించును. నలుపు వ్యాపింపగా కాంతి విహీనమైన అద్దపు బిళ్ళవలె సూర్యబింబము కలదని గౌరన వర్ణన. తదుపరి నచ్చటి సభ వారందరు:-

"జున్ను రే చిని రీతి సురలెల్ల బెదరి"

ఎవరి గ్రోపల వాడేగిరి ఇచ్చట ఉపమాలంకారము సహజసుందరమై యొప్పినది. తేనెపట్టు చెదరినప్పుడు ఒక్కుమ్మడిగా తేనెటీగలన్నియు భయముతో ఏదో ఆపద కలిగినదన్న సందేహముతో చెల్లాచెదరగును. ఆ మునీశ్వరుల శపథములకు సభలోని సురలందరు భయపడి ఒక్కుమ్మడిగా చెల్లచెదరైరని తెలుపుటకు ఇంతకంటె మంచి ఉపమానము లేదనియే తలపవలెను.

వశిష్ఠునితో వాగ్వివాదమునకు దిగిన విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని సత్యసంధతను పరీక్షించుటకు సమయమునకై వేచియుండెను. అట్టియెడ వసంతాగమనము హరిశ్చంద్రుడు మహాక్రతు వొనరించి దానము లొనరించుచుండెను. కపట మనంబుతో విశ్వామిత్రుడు హరిశ్చంద్ర మహారాజును సమీపించి

"కల్పవృక్షముఁ జెరి కాయడ్గినట్టు
లల్పదానం బొక డడుగవచ్చితిమి"

అని చెప్పినాడు కల్పవృక్షమువంటి హరిశ్చంద్ర మహారాజును సమీపించి గొప్ప ఫలమును యాచింపక వెట్టివానివలె వ్యర్థమైన చిన్న కోరికను కోరుచున్నానని యతని భావము ఈ యుపమానము హరిశ్చంద్రుని గొప్పతనమును దానశీలమును ఉదారబుద్ధిని చెప్పకయే చెప్పుచున్నది. ఇంత చక్కని ఉపమానము హరిశ్చంద్రునకు నిజముగా తగియున్నది. ముని కోరిన కోరిక తీర్చుటకు హరిశ్చంద్రుడంగీకరించెను పాపము రాజునెదో చేయవలెనని ఆశించి ముని వచ్చినాడు:-

"ఒడుపు దప్పినయట్టి యురగంబు పోలెఁ
దడయక వచ్చిన తనపూన్కి దప్పి" [7]

ముని నిల్చెనని భావము. సర్పము కాటువేయనెంచి యది తప్పినచో ఎట్లు బుసలు కొట్టునో ఆవిధముగా విశ్వామిత్రుడు పగర చేయిదాటిపోగా క్రుద్ధుడై

7. గౌరన. హరి. ద్వి. ప్ర ఖా. ద్వి. 371-372

నాడని స్ఫూర్తి. ఇట్టి అర్థవంతములైన ఉపమానములు ఔచిత్యమెరిగి వాడుట లోనే గౌరన కవితావైభవము తెలియుచున్నది.

అట్టి కలహశీలి వెడలిపోగా హరిశ్చంద్రుడు గట్టిగా ఊపిరి పీల్చుకొని నాడు. ఎట్టి జగడమును రానందుకు మనమున సంతసించి

"వెసబాము జంపిపై వేసిన రీతి
మసలకపోయె నమ్మలకల తపసి"

అని రాజు తలపోసినాడు. పామును చంపి భయపెట్టుటకై మానవునిపై దానిని వేసిన విధముగా నీ మునీశ్వరుడు తన్ను భయపెట్ట జూచెను. కాని చచ్చిన పామువలె నతని పనులు తన్నేమియు చేయలేదని రాజుభావము. తదుపరి సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనమిట్లున్నది.

భవచండ తాండవ భ్రమణవేగమున
దివినుండి పడిన యందియ యన బోలి
కిరణ జాలంబుల కెంపు సొంపెసఁగ
నరుణబింబము పశ్చిమాంబుధి గ్రుంకె
గొనురారు నభమను కొలనులో విరియు
కుముద జాలంబు బాగుగఁ జుక్క లెసగె
సురుచిర లీలమై సురరాజు దేవి
ధరియించు కప్పూర తాటంక మనఁగ
మెల్లనై నన లొత్తు మించుల బొదలి
చల్లనై వ్రటివ చంద్రుడు వొడిచె

ఇదికూడ రమణీయముగా చమత్కారముగ చేసిన వర్ణనలు, శివుడు వేగముగా తాండవము చేయునపుడు దివినుండి జారిన యతని కాలి అందియయేమో అను నట్లుగా సూర్యబింబము కిరణజాలముల కెంపు అతిశయించుచుండ పశ్చిమాంబుధిని గ్రుంకినదని కవి ఉత్ప్రేక్షాలంకారములో ఊహించి చెప్పెను.

సూర్యాస్తమయానంతరము చుక్కలు ఆకాశమున వ్యాపించును. అప్పుడు:-

"కొమరారు నభమను కొలనులో విరియు
కుముదిజాలంబు బాగున జుక్కలెసగె"

'నని రూపకాలంకారములో కొలవనెడి ఆకాశంలో కుముదంబులనెడి చుక్కల వికాసమును గౌరన వర్ణించెను. ఇచ్చట అందమైన ఆకాశమునందు కొలనుయొక్క ఆకార గుణములను తారకలయందు కుముదత్వమును నిరూపించుట గౌరనకే తగినది.

తదుపరి చంద్రోదయమైనది. దానిని గౌరన ఉత్ప్రేక్షాలంకారములో వర్ణించెను. సురరాజగు దేవేంద్రుని పట్టమహిషియైన శచీదేవి ధరియించు తాటంకమో యనునట్లుగా చంద్రోదయమైనది. ఈ విధమున గౌరనార్యుని యలంకారిక రచనము సాగినది పరిశీలింపగా నీతని యలంకారములన్నియు హృద్యములు.

అలంకారములు:-
"చైత్ర దర్పిత వన దేవతా కరస్ఫటిక
దర్పణంబును బోలె దనరారుచున్నవి."
ఉపమాలంకారము

వినుత వస్తువులేడ? విద్యావారేడ? విషమాలంకారము
"మెఱుగు ముత్యంబుల మ్రింగు మీనమ్ము
లఱుగక వెస గ్రక్కునట్టి చందమున
బలుమాఱు గ్రమ్మెడి బాష్ప బిందువులు
వలద చన్నులమీద వానయై లారగ

ఇందున్నది అరుదైన ఉపమాలంకారము. మీనములు మెరియుచున్న ముత్యములను ఆశతో మ్రింగును. కాని అవి అరుగక పోవుటచే వెంటనే గ్రక్కివేయును. అదే విధముగా ముత్యములు వంటి కన్నీరు మీనముల వంటి ఆమె కంటి నుండి జారుచున్నవనిభావము. ఈ వర్ణన విశదమైనది. అలంకారము హృద్యమైనది. ఇందు ఉపమాలంకారమే గాక అతిశయోక్తి కూడ కానవచ్చుచున్నది. ఒకే వాక్యములో పెక్కు ఉపమానములుండుట యొక విశేషము:-

చెచ్చెర రాయంచ చెంగల్వకాలను
జొచ్చిన గతి చిచ్చు జొచ్చి యా నడుమ

గలయ బూచిన కింశుకంబుల లోన
జేలువారుచున్న రాచిలుక చందమున
సొబగొందు క్రొన్నెల సోగన బాగునను"[8]

చంద్రమతి పెనుమంటల నడుమ నిలువబడి వన్నె తరుగక మైత్రీగ వాడుక నిలిచినది. రాయంచ మిక్కిలి యానందముతో నొయ్యారముగ చెంగల్వ కొలనునందు ప్రవేశించును. అటులనే రాయంచ వంటి మహారాజ్ఞి మహాపతివ్రత యైన చంద్రమతి నిర్భయముగా మంటలలో ప్రవేశింపవచ్చెను. అట్టి ఉపమానముతో సంతృప్తి పడిన గౌరన ఆమెను కలయ బూచిన మోదుగు చెట్ల నడుమ నున్న రాచిలుకవలె మంటల నడుమ నున్నదని చెప్పినాడు. అంతియేగాక ప్రబల సంధ్యారుణ కాంతితో ప్రకాశించు వెన్నెలవలె నెఱ్ఱని సంధ్యా కాంతిలో నవ్వుచున్న చంద్ర రేఖవలె కాంతితరుగక సుఖమైనను వాడక చంద్రమతి కలదన్న యూహయిందు కానవచ్చుచున్నది. ఇట్టి యుపమానములు గౌరన కవితా చమత్కృతికిని పాండిత్యగరిమకును నిదర్శనములు. ఇచ్చట చంద్రమతి ధైర్య సాహసములు పరసీమనందుకొనినవి. ఇట్టివియేగాక ఈతని కావ్యమున నెన్నియో అలంకారములు గలవు.

మిసుగపేనుగు గవ్వ మీటిన యట్లు[10] ఉపమాలంకారము[9] ఇదియును అపురూపమైన గౌరన ప్రయోగమని చప్పవచ్చును. అనగా పెద్ద గవ్వ మీటినను ఏనుగువలె కదలకయున్నవని భావము.

నక్రంబు వట్టిననాడు గజేంద్రు
విక్రమంబున గాచి విడిపించినట్లు[11]

ఇందు ఉపమాలంకారము గలదు.

కౌశికుని వెంటనేగు చంద్రమతి భర్తతో పలుకుచున్నది. ఇచ్చట ఆమె లోకజ్ఞతయు దేవునియెడనామెకు గల నమ్మకమును స్పష్టముగా

8. గౌరన. హ.ద్వి.ప్ర. భాగం ద్వి. 227 - 5.

9. గౌరన ద్వి.ప్ర భాగము. ద్వి. 2334-35, పుట 224 వావిళ్ళ

10. గౌరన.హరి.ద్వి.భాగము. ద్వి.161.

11. " " " " " 860-61

తెలియుటయే గాక భర్తయైనను తప్పక సుఖించుననియు భగవంతునిచే తప్పక రక్షింపబడుననియు తెలియుచున్నది.

"సుడిగి కోఱలులేని యురగంబు పోలె"[12]

-ఉపమాలంకారము

"సివ్వంగి లేడి వీక్షించు చందమున"[13] -ఉపమాలంకారము

"గొలుసు దప్పిన యట్టి కోతి చందమున[14]

"చల్లగా నీడయైన చలివేంద్ర వోలె[15] -ఉపమాలంకారము

"కులగిరిపై నుండి కుంభిస మీది

కసమున నుఱుకు సింహంబు చందమున"[16] -ఉపమాలంకారము

ఈ విధముగా నీకావ్యమునందు పరిశీలించినచో అనేకములగు అర్థాలంకారములే గాక శబ్దాలంకారములు కూడ నచ్చటచ్చట వర్ణనలలో కానవచ్చుచున్నవి. అలంకారములతో బాటుగ నిందు ప్రాధాన్యము వహించినవి యీతనిలోకోక్తులును జాతీయములును అని చెప్పవచ్చును.

లోకోక్తులు:-అనేక కావ్యములలో లోకోక్తులు సందర్భవశమున వచ్చుచుండును. కాని గౌరన కావ్యమునందు కొన్ని వింత లోకోక్తులు కూడ కానవచ్చుచున్నవి. ద్విపదఛంధముతోబాటు నీలోకోక్తులును జాతీయములును గూడ తెనుగుదనము నుట్టి పడవేయుట యొక విశేషము.

తగిన మాటకు దగినయుత్తరము

నుడువక ప్రాజ్ఞండు నోరొత్తుకొనునే

అడిగిన మాటకు దగిన ప్రత్యుత్తరం మీయక తెలివిగల వాడు నోరు మూసుకొని యుండునా? అని అర్థము. 'నోరొత్తుకొనుట' యనగా నోరు మూసికొనుట తగిన సమాధానమీయకుండుట యని భావము. ఇచ్చ వచ్చిన

12. " " " " " 975

13. " " " " " 1996

14. " " " " " 1505

15. " " " " " 2068

16. " " " " " 229-3035 వావిళ్ళ 1951

కీర్తిని హరిశ్చంద్రుని సత్యనిష్ఠను గూర్చి హేళన చేయుచుండ వశిష్ఠుని పలుకులివి:- ఇదిఒక అపురూపమైన లోకోక్తి అని చెప్పవచ్చును:-

"నీరువట్టాఱునే నెయ్యిద్రావికొనిన
నింగితంబెఱుగనిదే జాణతనము" [17]

నీరుపట్టనగా దాహము దాహమధికముగా నున్నదని రుచిగా నుండెడు నేయి త్రాగిన ఆ దాహము తీరునా? తీరదని అర్థము. అటులనే ఇంగితంబు అనగా మొగము తీరు అది తెలియనిది ఏమి జాణతనమగునని కూడ మాతంగ కన్యలు పల్కిరి. వారి విద్యకు మెచ్చిన హరిశ్చంద్రుడు మాతంగ కన్యలకు రత్నభూషాదులను కానుకలుగా నొసంగెను.

ఆతని పొందునే వారు కోరిరి. దాహ మధికముగా నుండ నీరు వంటి పొందిచ్చుట యుక్తముగాని వేనివలని మా కోరిక నేరవేరునా? అని వారు పల్కిరి. మా ముఖవైరులను బట్టి మా మనసు తెలియని నీతెలివి ఏమి తెలివియని కూడ వారి భావము.

"మును సిరి వచ్చిన మోకాలి నొగ్గ [18]
నునుపున.................. ...... [19]
"అందని ఫలముల కఱ్ఱలు సాప" [20]
"కోరెడి వారికి గోఱత లెందుండు" [21]

ఈ పలుకులన్నియు హరిశ్చంద్ర మహారాజు తనపొందు కోరిన మాలెతలతో పలుకుచున్నాడు. సంపదల నొసగుచుండ మోకాలడ్డు పెట్టి అందని ఫలమైన నా పొందుకైన అఱ్ఱులు సాపుట తగదు. కోరెడు వారికి కొఱతలెందైన నుండును. గాన కోరరానికోరికలు కోరక ఇచ్చిన మెచ్చి

17. గౌరన హరి. ప్రథమ భాగ.ద్వి 894-95.
18. గౌరన.హరి. ప్ర. భా.ద్వి.894-95
19. గౌ.హరి.ప్ర.భా.909
20. గౌరన హరి.ప్ర.భా.ద్వి.942.
21. గౌ.హరి.ప్ర.భా.917

వెతలటని వెత్తగా వారిని మందలించినాడు. ఇందు అతని ఓర్పును లోకజ్ఞతయు వెల్లడియగుచున్నది.

"చలిచీమ కొఅవిపె జనుదెంచినట్లు"[22]

అన చలిచీమ కోఅవిపైకి రాగా సునాయాసముగా మరణించునని భావము.

"తువరేదు పీనుగుతోడి జాగరము"[23]

అనగా ఎంత కాలము నీవెంట తిరిగినను ధనము రాకున్నదని నక్షత్రకుడు హరిశ్చంద్రునితో పలికినాడు.

"పేదనేనని నోర ప్రేవులు జూడ
నోదురే ఋణము దెంపున గొనువారు"[24]

ఇది అపురూపమై అరుదుగా జేయు ప్రయోగము తెనుగుదనముట్టి పడుచు ద్విపద చంధనమునకు తగియున్నది. పేదవాతనని నోటిలోని ప్రేవులు చూపింప జాలితో ఋణము దెంపునగొనువారు వెనుతిరిగి వెడలువారుకారని హరిశ్చంద్రుని తో చంద్రమతి పలుకుచున్నది.

ఇట్లు పరిశీలించినచో అనేకములగు చక్కని సామెతలు కనిపించుచున్నవి

"గుడి చుట్టి వచ్చిన కాలది మే లాడవు"[25]
"దానవుండై నల్ల ద్రావుచున్నాడు"[26]
"కడగి పీనుగు మీద గంచంబు వెట్టి
కుడుచగా జూచు కక్కుర్తిగాడితడు"[27]
"కరి రొంపి జిక్కిన గ్రమ్మఱ నెత్త
కరి యోపు గాక సూకర మెట్టు లోపు"[28]

22. గౌరన.హరి.ప్ర.భా.ద్వి. 2212
23. గౌరన.హరి.ప్ర.భా.64.
24. 201-202 వావిళ్ల ప్రింటు 1951
25. గౌ.హరి.ద్వి.భా.654.ద్వి.
26. గౌరన.ద్వి.భా.744-45 ద్వి.
27. గౌ.హరి.ద్వి.భా.786-87
28. గౌరన.ద్వి.భా.888-89

"పరీకరితల పిల్లి పట్టిన దొబ్బ" [29]
"వెదకబోయిన తీగ విస్మయంబొదవ
పదముల దగిలె నా భాగ్యంబు కతన [30]
"ముదిసిన నాకొన్న ముట్ట జిక్కినను
బొవలు మానసము డించి పులు మేయ జనునే"
"వాపోవునే పిల్లి వతి దిన్న కోడి" [31]
"గూడు వడ్డికి నిచ్చి కూర్చెడు వారి
జాలి పిట్టనియె యాశ్చర్య మేటికిని [32]
"పన్నిన చీకటి బాసి వెల్లింప
సన్నంపు దీపంబు సాలదే తలంప" [33]
"కని బెండపువ్వులగతి రాసి వోసి
పొసగు నానాతన పొక్కు లెన్నితివి" 888-89
వెడగొడ్డు బులినాకి విడిచినట్లైన" 973
"బక్క చీపోతు లంపట జెట్టినట్లు" 965
ఇంటివారిని లేపి యావల దొంగ
బంటుకు జెయ్యిచ్చు పాపాత్ముదాలు" 984-85
ఉరసిన పుండ్లపై నుప్పును జల్లి" 1255
"తొడబడ జేతికి దొరికిన ధనము
విడిచి మీదట గాను వెంగలి గలడె" 1274-75
పరదేశులకు గుళ్ళు పంచలు గాక
యిరవైన సున్నపు టిండ్లెల గలుగు" 1291-92
"నూలి పోగున జిక్కను పలకున్నాడు" 1524
"చెడు నాకో? చీర రాచిన బాముకాటు" 2132

29. గౌ. హరి.ద్వి.భా. 973
30. గౌరన. ద్వి.భా. 962 ద్వి.
31. గౌరన ద్వి.భా. 1255 ద్వి.
32. గౌరన ద్వి.భా. 1291-92
33. గౌరన. ద్వి.భా. 1274-75

శ్మశానమున హరిశ్చంద్రుని చూచిన చంద్రమతి అతడేసిద్ధుడో యని భ్రమించి పలుక హరిశ్చంద్రుడు చీరతో రాసినంతమాత్రాన పాముకాటు పోవునా? అనగా తగిన మందు వేయక యది నశింపదని పలికినాడు. ఇది చక్కని చిక్కని సామెతయని చెప్పవచ్చును.

జాతీయములు:-

"శిరః కంపంబు సేయ" ప్రథమ భాగము 32

ఇచ్చట కవులందఱును శిరః కంపంబు సేయ అని ప్రయోగించినాడు. అనగా కవులందరును తన కావ్యము చూచి ఆనందముతో తలలూచునట్లు కావ్యము వ్రాయకరెంగెదనని చెప్పుటకిట్టి ప్రయోగము యుక్తముగా యున్నది.

"శివు డెఱింగెడు జూమీ చెప్పెడిదేమీ ప్ర. భా 188

"సీవునికే యెఱుక" అన్నదానిని శివభక్తుడగు గౌరన యిట్లు ప్రయోగించినాడు.

"పూయని పూత" ద్వి. 199

"నలిరేగి" "ఊరు జోగులు" ద్వి. 201

"అల రెండువేల జిహ్వల వానికైన" అనగా ఆదిశేషునకైన తరము కాదని భావము. ద్వి. 231

"కంతుడు నుబ్బు మీఱి నల్లడల" వ్యాపించెనని వర్ణన 331

"వసంతాగమనమైనదని తెలుపుటకిట్లు కన్పించెను.

"తలపువ్వు వాడక" 2287 ఈ జాతీయము తెలుగు దేశమున మొదటి నుండి వాడుకలో ఉన్నది. "పుట్టుభోగి" అన్నట్లుగానే యిది "అతి సుకుమ అను భావము వచ్చునట్లు వాడుకలో కలదు." "గూబ జంకెనల" ద్వి. భా 767 దేశాలి విద్య 768 ద్వి. భా.

"బడిత పాఠము" "దొంగ వదరులు"

"తలపుండు కడిగి రక్షించెనో", "కూరకు నేసి"

సుకవాసి పనిపంట చూపు గుఱ్ఱంబు

మామిడిక్రింద సోమరి మేదకుండు

భూమి తుంటరి యెనుపోతుపైవాన

మొండరి చల్లచప్పుడు గోడ చేర్చు
చండిపో......................"

గౌ.హ.ద్వి.ఖా. 1494 ద్వి.

ఈ జాతీయములు అత్యద్భుతములై యొప్పుచున్నది. సాధారణముగ నేకవి ప్రయోగముననులేని విందు కనబడుచున్నది.

సుకవాసి యనగా సుఖముగా జీవించువాడు[34]

పని పంద-సోమరి[35] పనులు చేయుటయందు అశ్రద్ధ కలవాడు.

చూపు గుజ్జంబు-పైచూపునకు దోచు బుచ్చెన గుజ్జము[36]

మామిడి క్రింద సోమరి-మామిడిచెట్టుక్రింద నుండియు ఫలములు కోసి కొనలేక యని తమకు దామై తన నోటబడిన నెంత బాగుగ నుండునో గదా యనుకొనువాడు.

మేదకుడు-చురుకుతనము లేనివాడు.[37]

శబ్దరత్నాకరము నందు ఈ ఉదాహరణములే యీయబడుటను బట్టి గౌరన ప్రయోగములు అపురూపమైనవే గాక అరుదైనవనియు నని చెప్పవచ్చును. భూమి తుంటరి - భూమిలో గలదుష్టుడు[38]

శబ్ద రత్నాకరమునందు 'తుంటరి' అను పదమునకు అర్థము వివరించుచు గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము నందలి 'తుంటరిజోగి' హరి. ద్విస్వార్థమున 'అరి' ఉదాహరణ మొసగబడినది.

ఎనుబోతుపై వాన - దున్నపోతుపై ఎంతవాన కురిసినను దానికి ఏమియు పట్టునట్లు అనగా చెప్పేడిది గ్రహింపలేక మొండితనము చూపువాడు.

---

34. గౌ. హ. 368 పుట వావిళ్ళ 1951 శబ్దరత్నాకరము 79 పుట 1969
35. గౌ. హ. 363 పుట వావిళ్ళ 1951
36. గౌ. హ. వ్యాఖ్యానము. వావిళ్ళ 1951
37. గౌ.హ. వాఖ్యానము వావిళ్ళ '1951.
38. గౌ.హ.పుట 369 శబ్దరత్నాకరము 694 పుట

మొండరి - మొండివాడు [39]
ఇందు మొండి శబ్దమునకు 'అరి' చేర్చి 'మొండరి' అని చిత్రముగా ప్రయోగించినాడు.

చల్ల చల్లప్పుడు - మజ్జిగ చిలుకనప్పటి చప్పుడు అనగా చల్ల చిలుకునప్పుడు శబ్దము గణగణమనకు మొద్దుగా వచ్చు చప్పుడువలె చురుకుతనము లేనివాడు.

గోడుచేర్చు సోమరి [40] అనగా గోడకు కూరుచుండి లేవక యుండు వాడు.

విప్ర వృశ్చికము - తేలువంటి బ్రాహ్మణుడు

ఇట్లు పరిశీలించినచో అనేకములగు చిత్రవిచిత్రములగు తెలుగు పలుకు బడులు గౌరన కావ్యమునందు కానవచ్చుచున్నవి. ద్విపదను చేపట్టి లాక్షణిక గ్రంథమును వ్రాసిన గౌరన సంఘటనములనే గాక పదములను కూడ కల్పించుకొనుట విశేషము. ఇట్టియేగాక మరికొన్ని ఇతని ప్రయోగములు యోగ్యములై యున్నవి.

దేశాలి విద్య - స్వదేశమునందు నేర్చిన విద్యలు [41]

అటులనే విద్యలవారు' అని తరచుగా వాడబడినది ఇదిగాక మొగలి రేపలి నీప్పు [42] తెలుగు దన ముట్టిపడు ప్రయోగము.

కాశీ క్షేత్రమునందు రాజుతోనరుగు చంద్రమతిని జూచి కాశీపుర సువాసినులు చేయు వర్ణనము నందలి పలుకుబడుట వింతయై ప్రౌఢమై మనోహరమై యొప్పుచున్నవి.

"తెరువుచ్చు నద్దంబు దెగడెడు మోము
జాతి నీలపు రంగు జడిపించు కురులు

39. గౌ.హ.వాఖ్యానము.ద్వి.వావిళ్ల 1951
40. గోడ మూలలయందు జేరపడియుండు మూఢుడు.గౌ.హ. చక్కని అర్థము పొసగుచున్నది.
41. గౌరన.హ.పుట 316 ద్వి. భా.876 ద్వి.
42. గౌరన హ.పుట 273 ద్వి భా 419 ద్వి.

లేత చంద్రుని బిసాళించు నెన్నుదురు
మదచకోరములతో మలయు నేత్రములు
గాదమ లేళ్లకు సిగ్గు గొలిపెడి చూపు
విరుల విండ్లకు నమ్మువేసిన బొమలు
సరస చంపకము మెచ్చని నాసికంబు
దెలి మొల్ల మొగ్గల దెగడు పల్వరుస" [43]

ఇందు ఆమె అవయములన్నియు ఉపమానములకంటె అధికములైనవని చెప్పుటకు ఇట్టి ప్రయోగములు కావించి వింత అందము చేకూర్చినాడు. ఇంత కంటెను విచిత్ర ప్రయోగములు కలవు.

"పులకండ మొలికెడు బొమ్మంచు మోవి" [44]

మోవి అనగా పెదవి. పుల్లరంగు గలఖండశర్కరను చిందించు ఎఱ్ఱని పెదవికి "బొమ్మంచు మోవి" అని చక్కని జాతీయమును సృష్టించినాడు.

"కంతు సంకుకు బొమ్మ గట్టిన గళము" [45]

పై ప్రయోగమునకు దీటైన మరియొక ప్రయోగమిది. మన్మథుని శంఖమును జయించిన[46] గళము అని అర్థము. గళమును శంఖముతో పోల్చుట కవి సమయము. అతిలోక సౌందర్యవతియైన చంద్రమతి గళమును కంతుని శంఖముతో పోల్చుట విశేషమే గాక ఆ శంఖమునకు బొమ్మగట్టినదని చిత్రించినాడు. అనగా దానిని కూడ జయించిన దన్న భావమును దెలుపగోరి యిట్టి అపురూపమైన ప్రయోగ సృష్టి గావింపబడినది. [47]

---

43. గౌరన.హ పుట ద్వి.భా. 338-345 ద్వి.
44. గౌరన హ.ద్వి భా. 346 ద్వి.
45. గౌ.హ ద్వి భా. 349
46. గౌ.హ వ్యాఖ్యానపు వావిళ్ళ 1951.
47. గౌ.హ. సాహిత్య ఎకాడమీ శ్రీమతి పి. యశోదరెడ్డి గారి పీఠిక "ఈ ప్రయోగ మపురాపమైన. సాధారణముగా చక్కని కంఠమును శంఖముతో పోల్చుట సరిపాటికాని చంద్రమతి గళమున మన్మథుని శంఖముకే బొమ్మ కట్టినదట. అనగా తిరస్కరించిన దని భావము. లోకమోహనుడైన మన్మథుని సుందర శంఖము కంటె నధికతర సుందరమైనది చంద్రమతి గళము.

"దంతి కుంభముల నదల్చు పాలిండ్లు" గౌరన ద్వి.350
"ఆనటి కంటముల గయ్యాళించు తొడలు" 352

అదల్చు గయ్యాళించు ప్రయోగములు చక్కని చిక్కని అర్థము కలిగి వింత గొలుపుచు చంద్రమతి సొగసును లోకాతిశయముగ తీర్చిదిద్దినవి. శివకవిత్రై దీశియచ్ఛందమైన ద్విపదను చేపట్టుటచే తేనెతొలుకు తెనుగునుడి కారమునకు గౌరన వింత సొగసును చేకూర్చినాడు. లోకమున చంద్రమతికి సాటియగు ఉపమానమే లేదని చెప్పుట కిట్టి పదవైభవము కల్పించుట గౌరనకే తగి యున్నది. శివకవియై మాటమాటకు తన భక్తిని ప్రకటించుచు కొనుచు మృదు పదములతో మధురముగ రచింపగలుగుట గౌరనాద్యునిలో నొక విశేషము.

గౌరనయెడ నన్నయాది కవుల ప్రభావము

ఇతర కవులయెడ గౌరన ప్రభావము

గౌరన ద్విపద కావ్యమును చేపట్టినను నీతని వర్ణన లత్యద్భుతములై నన్నయాది కవులను తలపించు చున్నవి. ప్రజలు విశ్వామిత్రునిచే కల్పిత ములైన మాయా భీకర మృగములవలన బాధింప బడుచుండ హరిశ్చంద్రుడు వేటకు బయలుదేరినాడు. అట్టి సందర్భమున గౌరన వర్ణించిన:-

> 1. కోర మీసలు జుంజు గొప్పలు బిరుసు
> 2. బారెడు చెవులును బరడు పిక్కలును
> చేవ విండ్లును నెట్టి సెరల గన్నులును
> జేవురు బొట్లును జిల్ల కోలలును
> మొల నీలి కొసెలు మోట కత్తులును"
> కలుగు విశ్వామిత్రు ఘన తపోవనము

అనెడి విధము నన్నయ భారతారణ్య పర్వ కిరాతార్జునీయ ఘట్టమున కాన్పించు టయే గాక శ్రీనాథుని కిరాతార్జునీయ ఘట్టమును కూడ తలపించుచున్నది.

> "వికట పాటల జటా మకుటి కా భారంబు
> కలుకైన జుంజురు నెఱులు గాగ

ఇచ్చట శివుడు కిరాత వేషము దాల్చి అర్జునుని ఆశ్రమ వనమ్మును సమీపించి సందర్భమునందలి వర్ణలోని ఛాయలు కాన్పించుచున్నవి. అటులనే భారతమున దుష్యంతుడు వేటకు వెడలి కణ్వాశ్రమమును గాంచెను. పిమ్మటనచ్చట ఆశ్రమ వర్ణనము కావింపబడినది. గౌరన కావ్యమున ముందు ఆశ్రమ వర్ణ నము కావింపబడిన పిమ్మట.

కలుగు విశ్వామిత్రు ఘన తపోవనము
వలనొప్ప జూచి ... ...[3]

అని వర్ణితము ఇచ్చటి ఆశ్రమ వర్ణన పూర్తిగా కాణ్వాశ్రమ వర్ణనమును పోలియున్నది. గౌరనయే గాక నన్నయానంతర కవులందరును నన్నయ ఆశ్రమ వర్ణనయే చేపట్టిరని చెప్పవచ్చును. అతడు కణ్వాశ్రమమున వృక్షములనే గాక వివిధ జంతువుల అన్యోన్యతను చక్కగా వర్ణించెను.

మాలిని "ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల నిమ్మగు తావుల జొంపముల[4]
సీ॥ "శ్రవణసుఖంబుగా సామ గానంబులు
చదివెడుః శుకముల చదువు దగిలి"[5]

మొదలగు వర్ణనమంతయు గౌరన కావ్యమున మిక్కిలి విపరముగా కాన్పించు చున్నది. హరిశ్చంద్రుడు సరస్సును గాంచినది. మొదలు గౌరన నార్యాతు నన్నపార్య ననుకరణమే.

"..........చల్లన నీటి కందున సరసి
చనిచని ముందట జంపంబులను
బనసల నిమ్మల బాటలంబులను
సురుగుల మారెళ్ళ జూరాత పోతముల
....
చల్లన నీడల జాతి వైరంబు
లెల్లను విడిచి పేరెలమితో బొదలి
కొదమ సింగములను గోరి దుండముల
ముదమున నొయ్యన బుడుకు నేనుగులు

1. కోలమీసములును జుంజురు గొప్ప బిరుసు పాఠాంతరముకలదు.
2. వాతెడు మేనులు బరుడు పిక్కలును.
3. గౌరన హరి. ద్వి. పుట 76, ద్వి. 661 వావిళ్ళ.
4. నన్నయ భారతము - ఆదిపర్వము - చతుర్థాశ్వాసము.
కణ్వాశ్రమ వర్ణన, 20ప - 23ప, సాహిత్యఅకాడమి 1970
5. గౌరన.హరి.ద్వి.పుట 72, ద్వి 628-695.

వాని చెక్కుల తోట వక్రనుబూలి
బూని గోకూచునున్న పులులును వాని
కూనలును జన్ను గుడిసెడి లేళ్ళు
వానితో జెరలాడవచ్చు రేచులును
వానితో గ్రీడించి వరలు ముంగిసలు
వానితో బ్రాకెడు వర పన్నగములు
వా సీడగా బ్రాలు నెమిళ్ళు"[6]

ఈ విధముగా నీవర్ణన సాగినది. నన్నయ శుకములు సామగానములు చదివెనని తెలుప నీతడు కోవెలలు వీనుల కింపుగా సామగానములు చదువు చున్నారని వర్ణించినాడు. చిలుకలు వేదములను గఱపుచున్నవని వర్ణించినాడు.

కావించి మినుకులఁగఱపు చిల్కలును
గలయ గమ్మని యాజ్య గంధముల్ మేనల్
నాలయంగ వెదజల్లు హోమధూమములు
గలుగు విశ్వామిత్రు ఘనతపోవనము"

అందు హరిశ్చంద్రుడు ప్రవేశించినాడు. హరిశ్చంద్రుడు సర్వమును విశ్వామిత్రునకు దానముచేసి భార్యాపుత్ర సమేతుడై అరణ్య మార్గమునంటి పోవు చుండెను. కన్నుమిన్ను కానని భీకరారణ్యములో నడువలేక చంద్రమతి.

తడుపుచు నున్నతస్తన భారమునకు
నడు మోర్వదను భీతి నడువదో యనగ
నడుగెత్తుకున్న ప్రియంగాన జూచి"[7]

హరిశ్చంద్రుడు మనసంతయు బాధతో మూలుగ నిట్లు తలపోసెను.

"ముసు సౌధ సోపానముల నెక్కలేని
వనజాక్షి యెట్లెక్కె వరుస శైలములు
పటికంపు రాకట్టుపై నెక్క వలయు

---

6. గౌరన హరి. ప్రథమ భాగము. ద్వి 628
7. గౌరన.హరి. ప్రథమ భాగము. ద్వి 1585-1588

కుటిల కుంతల యెట్లు గుట్టలు గడచె
నునుపొంద రత్నదేవాలి దాటి నలఁగు
ఘనకుచ యేరీతి గడిచె ఘట్టములు
శ్రేశి వనంబునఁ గ్రీడింప బడలు
లోలాక్షి యడవులలో నెట్లు మెలగె
జిలుక నక్కునఁబెట్టఁజెక్కు సేమర్చు
నెలనాగ నందును నెట్లెత్తి తెచ్చె"

చంద్రమతి అట్టి ప్రదేశముల కాలూని ఎఱుగదు. పైగా ఇప్పుడు కుమారుని చంక నిడుకొని నడువసాగినది. ఇచ్చట విశేషమది. ఈ చంద్రమతి వర్ణనము పోతన భాగవత దశమస్కంధము నందలి నరకాసుర వధ ఘట్టము లోని సత్యభామా వర్ణనమును పోలియున్నది. సత్యభామ శ్రీకృష్ణునితో నరకాసుర వధకై యుద్ధరంగమునకు బయలుదేరినది. అంతియేగాక వీరనారియై చేత విల్లునెక్కుపెట్టి ప్రత్యాలీఢపాదయై భర్తవెనుక గరుడుని పై లేచి నిలబడినపుడు పోతన అత్యద్భుతముగా వర్ణించెను:-

"బొమ్మ పెండ్లిండ్లకు బోనొల్ల నను బాల
రణరంగమున కెట్లు రాఁదలంచె
మగవారి గనినఁదా మఱుగు జేరెడు నింతి
పగవారి గెల్వ నేవగిది జూచె
బసిడి యుయ్యెల లెక్క భయమందు భీరువు
ఖగపతి స్కంధమే కడిది నెక్కె
సఖుల కోలాహల స్వనము లోర్వని కన్య
పటహభాంకృతుల కెట్లంగి నోర్చె
నీల కంఠములకు నృత్యంబు గఱపుచు
నలసి తలగి పోవు నలరుఁ బోడి
యే విధమున నుండె నెలమి నాలీఢాది
మానములను రిపుల మాన పడప

8. పోతన భాగవతము దసమ స్కంధము, ఉత్తరభాగము. అధ్యాయ 19 180-181 పద్య

అదియేగాక:-

వీణె జక్కఁగ బట్టి వెర వెఱుఁగని కొమ్మ
బాణాసనం బెట్టు పట్టనేర్చె
మ్రాకున దీగె గూర్పంగ నేరని లేమ
గుణము న్రెక్కియ ధనుఃకోటి గూర్చె
సరవి మత్స్యము గ్రువ్వ జాలని యబలయే
సొపుఃత సంధించె నిశిత శరము
జిలుకకు బద్యంబు సెప్ప నేర్వని తన్వి
యస్త్ర మంత్రము లెన్న నభ్యసించె"[9]

అనికూడ అత్యద్భుతముగా వర్ణించెను. దీని ననుసరించి గౌరన అరణ్యమున నడువజాలని మహారాజ్ఞియు నాజన్మభోగినియునగు చంద్రమతిని వర్ణించినాడు. ఇంతేగాదు పోతన భాగవత నవమ స్కంధము లోని అంబరీషోపాఖ్యానము నందలి:-

'పా లేటై ప్రవహింప' అను పద్యము,
"గోపులు పిదుకక గురియుచునుండు"[10]

నే పేళనైన బా లేఱులు గాక" ననెడి ద్విపదగా వెలసినది. శ్రీనాథుని తరువాత వెలసిన పోతనకు ఇంచుమించు సమకాలమున నున్న గౌరనలో నిట్టి ఛాయలు కానవచ్చుట సమంజసమేగాక పూర్వకవుల పైనను సమకాలికుల పైనను నాతనికి గల గౌరవమును పాండితీ గరిమను చాటుచున్నది.

ఇక తన తరువాత వెలసిన ప్రబంధకవుల మీద గౌరన ప్రభావముకూడ కన్పించుచున్నది. హరిశ్చంద్రుడు భేతాళవృక్షము క్రింద విశ్రమించి యుండ పిశాచ శాకినీ ఢాకినీ గణములు మీదికి వచ్చుచుండ హరిశ్చంద్రుడు వాని నన్నిటిని చెనకెను. అప్పుడు భీకరాకారుడైన భేతాళుడు బయలుదేరి వచ్చినాడు. అప్పటి యాతని రూపము అత్యద్భుతమై జుగుప్సను భయమునుకూడ కలిగించు చున్నది:-

9. పోతన భాగవత దశమ స్కంధము. ఉత్తరభాగము. అధ్యాయి 18 పద్య 180-182
10. భాగవతము నవమస్కంధము అ. 4 ప. 92 సాహిత్య ఎకాడమి, 1964

"భీకర ఢాకినీ ప్రేత బేతాళ
శాకినీ గణము లసంఖ్యముల్ గొలువ
బరుసమై పెరిగిన పల వెంట్రుకలు
గరువలిచే భయంకరముగా దూల
వడి ద్రాము జొమ్ముపై వరదలువాఱ
....
పటువజ్రనిష్ఠుర పానఘట్టనలు
లవలవలై కుతలంబు గ్రక్కదల [11]

ఈ వర్ణనము ముప్పది ద్విపదలలో కొనసాగెను. ఇట్టి వర్ణనము అల్లసాని పెద్దన మనుచరిత్రము నందలి ఇందీవారాక్షుడను రాక్షసుని వర్ణనము నను కానిపించుచున్నది. [12]

విసుమానములు గగ వసతోడ బెగవెట్టి
నెట్టెంబుగా బ్రేవు జుట్టినాడు

పై సీసమునందే గాక మహాస్రగ్ధరలో కూడ

"గళగర్భక్రోడ నిర్వర్త్యమాకమని నదోద్గద హాసం బుభూ భ్ర
ద్భిలముల్ మ్రోయిపగావంచిని గతిని బాగల్
పెంపెమిన్నల్ల మ్రెగా జలితాస్యక్రూర దంతక్షతరదవసన

ఇందు గౌరనార్యుని యాచార్యక మగపడుచున్న దనవచ్చును. పెద్దన ప్రబంధమును తీర్చి దిద్దుటలో మేటియైనను సృష్టియెడ గౌరన ఛాయలు కాన్పించుచున్నవి. ఆ రాక్షసుని ఆకారమందే గాక చేష్టలయందును గౌరనార్యుని అనుకరణము కలదనిపించుచున్నది. గౌరన వనమున సూర్యకపుల ఛాయలు కనిపించుటయే గాక అనంతర కవులపై గౌరన ప్రభావముకూడ ముద్రితము. ఇందు ముఖ్యముగా పేర్కొనదగినది తెలుగునాట మిక్కిలి ప్రసిద్ధి పొందిన:-

---

11. గౌరన హరి. ప్ర. భాగము. ద్వి. 415-416 పేజీ 50 వావిళ్ళ 1951.
12. గౌరన. హ. ప్ర. భా. ద్వి 1940-1968

"తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు
దివిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు"

ననెడి పద్యపు మూలమిందు చాల చక్కగా ద్విపదలో తెనుగు దన ముట్టిపడ గోచరమగుచున్నది:-

"వడినార గై కానవచ్చు చట్రాత
బడయగ వచ్చును భస్మతైలంబు
రసము సేయగ వచ్చు దాలు గరంగి
రాదు నీమనసు మార్దవము నొందింప
మేది నీనాథ యీ మేలంబులేల"?

భార్యాపుత్రుల నమ్మిన ధనము తాను గైకొనగా ముని ఋణము తీర్చుకోవలసిన దని హరిశ్చంద్రునితో నక్షత్రకుడు పలుకుచున్నాడు. ఇట్టిరచన గౌరన చాల చమత్కారముతో నిర్వహించెను.

1. గౌరన.హరి.ద్వితీయ భాగము.ద్వి. 1316-1319.

గౌరన రాఘవాంకుల హరిశ్చంద్రో పాఖ్యానములు

తెలుగున వెలసిన మొదటి హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము గౌరనచే రచింపబడి సాహిత్య జగత్తున శాశ్వత కీర్తిని సంపాదించు కొనినది. ఇందలి పాత్రలు సజీవములు. అందున చంద్రమతి హరిశ్చంద్ర కలహకంఠి కాలకౌశిక నక్షత్రకాదుల పాత్రలు పతాక స్థానము నందుకొనినది.

తెలుగున గౌరన కావ్యము వలెనే కన్నడమున రాఘవాంకుని హరిశ్చంద్ర కావ్యమును ప్రసిద్ధ వహించియున్నది. గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్య మును కన్నడ రాఘవాంకుని హరిశ్చంద్రోపాఖ్యానమును పరిశీలించినచో రెండును కవలవలె విరాజిల్లుచున్నవి. స్థూలముగా పరిశీలించిన ఈ రెండు కావ్యములకు నెట్టి భేదమును కానరాదు.

1. ఇరువురును శైవులే, తమ కావ్యములలో పలుచోట్ల తాము శైవుల మని పేర్కొనినారు.
2. గౌరన దేశీయ చ్ఛందమైన 'ద్విప' యందురచన కావింప రాఘ వాంకుడును కన్నడ దేశీయచ్ఛందమైన షట్పది చ్ఛందము నందు రచించినాడు.
3. కావ్యమునందలి పాత్రలగు చంద్రమతీ హరిశ్చంద్ర నక్షత్రక కాలకౌశిక దంతఘాతాది నామములన్నియు రెండు కావ్యముల యందును ఒకే విధముగా కానవచ్చు చున్నవి.
4. రసపోషణాల యందు ఒకేవిధము నిర్వహింపబడెను.
5. గౌరన మొదట గురువును తరువాత కాశీ దాసాదులను కీర్తించి నటులనే రాఘవాంకుడును హంపియందు తన గురువగు మహా దేవుని మొదటను తరువాత ఉద్భట మయూర కాళిదాస భారవి ప్రభృతులను కీర్తించెను.

6. రెండు కావ్యములయందును అయోధ్యానగర వర్ణనము కానవచ్చు చున్నది.

7. ఇంద్రసభావర్ణనమును తత్సభలో వశిష్ఠ విశ్వామిత్రుల వాదోప వాదములును రెండు కావ్యముల యందును గలవు.

8. గౌరన కావ్యమునందు వలనే రాఘవాంకుని కావ్యమునందును మృగయా వర్ణనమును తత్సందర్భముననే సరోవర జల క్రీడా వర్ణనములును కావింపబడినది. కన్నడ కావ్యమున నీ ప్రకరణ మున మన్మథపూజకూడ వర్ణింపబడినది. ఇది తెలుగున గౌరన కావ్యమునందు కానరాదు.

9. రెండు కావ్యములందును మాయలేడి విశ్వామిత్రునిచే పంపబడినది.

10. విశ్వామిత్రాశ్రమవర్ణనము రెండుకావ్యములయందు కానవచ్చుటయే గాక కృష్ణాజినాది దర్శనములును సింహశార్దూలాది మైత్రియు వివిత వేద ఘోషయు పురాణ ప్రసంగములును తర్క తంత్ర సంవాదాది విషయములును పెక్కు వీనిలో వర్ణింపబడినవి.

11. రెండు కావ్యములయందును హరిశ్చంద్రుడు కలగాంచుటయు మాతంగ కన్యల రాకయు వర్ణింపబడినవి.

12. హరిశ్చంద్రుడు తన సర్వమును విశ్వామిత్రునకు దానము చేసి యేగునపుడు ప్రజలు విశ్వామిత్రుని పరిపరివిధముల నిందించుట యుభయత్ర గాననగును.

13. తరువాత హరిశ్చంద్రుని కుటుంబము అరణ్యమున పడిన బాధలు సాటిలేనివి. అచ్చట విశ్వామిత్రునిచే కల్పింపబడిన అగ్నిలో చంద్రమతి ప్రవేశింపనది చల్లారిపోయినది. ఇది యుభయ కావ్యములలోను తుల్యమైన కల్పన.

14. కాశీక్షేత్రమున చంద్రమతి కాలకౌశికునిచే కొనబడెను. యమ ధర్మరాజే కాటికాపరిగా వచ్చి హరిశ్చంద్రుని కొనెను. ఈ విషయములు రెండు కావ్యములయందును సమముగా కానవచ్చు చున్నవి.

15. చంద్రమతి తన మరణించిన కుమారుని భుజమున నిడుకొని శ్మశానమున కేగును. అచ్చట నామె తన భర్తను కలిసి కొనును. రూకకై యజమాను కాలియింటి కేగుచున్న చంద్రమతి తాను రాజకుమారుని చంపెనను మిషపై రాజభటులచే పట్టుబడెను. ఇది తెలుగు కన్నడ కావ్యములయందొకే విధముగ వర్ణితము.

16. హరిశ్చంద్రుడు కత్తినెత్తి భార్య కంఠమును తెగ్రవేయును అది పూలహారమై ఆమె గళమున నిలుచును. ఇరువురును శివ కవులగుటచే శివుడే పార్వతీ సమేతుడై ప్రత్యక్షమైనట్లు వర్ణించిరి.

17. తిరిగి హరిశ్చంద్రుడు రాజ్యపాలనకు వచ్చెను. ఇట్టి విషయములే గాక రాఘవాంకుని కావ్యమునందు గౌరన కావ్యమునందు వలనే అనేకములగు కన్నడ జాతీయములును లోకోక్తులను కానవచ్చుచున్నవి.

స్థూలముగా పరిశీలించినచో నిరువురి కెట్టి భేదమును కానరాదు. హరిశ్చంద్రుడు భార్యాపుత్రులను కాశీక్షేత్రమున అమ్మినపుడు వారి నెత్తిన గట్టిపెట్టి త్రిప్పెనని కలదు. ఇది అమ్ముడుపోవు వారికి చిహ్నమట. ఇది గౌరన కావ్యమున కానరాదు. ఇవి సూక్ష్మమైన భేదములని చెప్పవచ్చును.

ఈ విధముగ రెండు కావ్యములును ఒకే తీరుకల్పనలతో తెలుగు కన్నడ సాహిత్యములయందు శాశ్వత కీర్తిని సంపాదించుకొని చిరస్థాయిగ నిలిచిపోయినవి.

హరిశ్చంద్రోపాఖ్యానము

—శంకరకవి

గౌరన ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానము తరువాత హరిశ్చంద్రోపాఖ్యానమును శంకరకవి ప్రథమ ప్రబంధముగా వెలయింప జేసి శాశ్వత కీర్తిని సాహిత్యరంగమున నిలుపుకొనినాడు. శంకరకవి కావ్యమునకు నెల్లూరి కావ్యమనియు ఈతని తరువాత వెలసిన కంచి వీరశరభకవి హరిశ్చంద్రోపాఖ్యాన ప్రభంధమునకు కంచి కావ్యమనియు ప్రసిద్ధి కలదు 1 కాని శరభకవి అవతారికలో నెచ్చటను నెల్లూరు శంకరకవి అని పేర్కొనలేదు. కంచి వీర శరభకవి గృహ నామమును బట్టి శరభకవి హరిశ్చంద్రోపాఖ్యానమునకు కంచి కావ్యమని పిలువ బడుట కవకాశము కలదు. కాని ప్రౌఢుదార 'శంకరకవి' నెల్లూరునివాసి యని తలచి అట్లు పేర్కొనినాడని తలంపవలసి వచ్చునుచున్నది. ఈ కావ్యము ప్రబంధరూపమున వెలసినను గౌరన కావ్యమును ననుసరించెను. శంకరకవి గౌరనార్యుని సన్నివేశములను కథాగమనమును గ్రహించి స్వకపోలకల్పనలతో

---

1. ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము పీఠిక–అముద్రిత గ్రంథ చింతామణి– పుండ్ల రామకృష్ణయ్య– పత్రికాధిపతులు నెల్లూరు 1-591
"పూర్వ హరిశ్చంద్రోపాఖ్యానమును శంకరకవి యైదాశ్వాసములు గల పద్య కావ్యముగా వ్రాసి యున్నాడు. ఇది నెల్లూరి కావ్యము అని వాడబడుచున్నట్టును దీనిని నెల్లూరు శంకరకవి వ్రాసినట్టును ప్రౌఢ్యము నందు వ్రాయబడి యున్నను అది గ్రంథమునందగపడదు. ఇందు సుమారు వేయి పద్యములకు పైగా నున్నవి. ఈ పూర్వ హరిశ్చంద్రోపాఖ్యానమునే వీర శరభేంద్రుడను మరియొక కవి యైదాశ్వాసములు గల వేరొక పద్య కావ్యముగా వ్రాసియున్నాడు. దీనిని కంచి శరభయ్య వ్రాసినట్లును ఇది కంచి కావ్యమని పిలువబడుచున్నట్టును ప్రౌఢ్యమునందు వ్రాయబడియున్నది."

వర్ణనా వైభవములతో మృదు మధురముగా తన కావ్యమును తీర్చి దిద్దినాడు. గౌరన కావ్యమునందు ప్రక్షిప్త భాగములుగా పేర్కొనబడిన ఆదిబక యుద్ధము కపట వశిష్ఠదర్శనమును విషజంతు సంహారమును పతివ్రత కథయు మొదలగు వృత్తాంతములను వదలివేసి తరువరి కవుల కాదర్శమై నిలిచినాడు. శంకరకవి ననుసరించిన హరిశ్చంద్ర నలోపాఖ్యానమును కంచి వీర శరభకవి హరిశ్చంద్రోపాఖ్యానమును మల్లారెడ్డి షట్చక్రవర్తుల చరిత్రము మొదలగు ప్రబంధములయందుకూడ నీ సంఘటనములు వదలివేయబడినవి. కాని గౌరన మాత్రము దేశీయచ్ఛందమైన ద్విపదలయందు కావ్యమును రచించియు దేశీయ పదములను పలుకుబడులను జాతీయములను తెలుగు లోకోక్తులను నిచ్చవచ్చిన రీతిగా నుపయోగించియు గాంభీర్యమును కోల్పోవని రీతిగా తన కావ్యమును తీర్చిదిద్దినాడు. శంకరకవి కావ్యమును పరిశీలించినచో ఛందముతోపాటు పదములను సమాసములును సంస్కృతమై యున్నవి. కొన్నిచోట్ల శంకరకవి గౌరనార్యుని కావ్యాంశమును తగ్గించుచు మరికొన్ని చోట్లు పెంచుచు కూడ తన రచన సాగించెను.

శంకరకవి యవతారిక వలనను ఆశ్వాసాంత గద్యమువలనను నతడు ...గి బ్రాహ్మణుడనియు ఆపస్తంబ సూత్రుడనియు కౌండిన్యస గోత్రుడనియు ...నామాత్యుని పుత్రుడనియు తెలియుచున్నది. 2 అంతియేగాక వినయ ...క విద్యాలంకారుడనని కూడ నతడు చెప్పుకొనినాడు. శంకరకవి ఐదాశ్వాసములు కలిగిన తన ప్రబంధమును పాచయ యెల్లయామాత్యున కంకితము చేసినాడు. కావ్య ప్రారంభమున నాందీ పద్యమునందు కాశీ విశ్వేశ్వరుడు ఎల్లయామాత్యుని రక్షించుగాక యని శంకరకవి యశాసనము.

---

2. ఇది శ్రీమదాపస్తంభ సూత్ర పవిత్ర కౌండిన్యముని చక్రవర్తి గోత్ర సకల సుకవి జనానేక మిత్ర దేచనామాత్య కుమార వినయ వివేక విద్యాలంకార శంకరకవి నామధేయ ప్రణీతంబైన హరిశ్చంద్రో-

"శ్రీవాణీవర వాసవాది విబుధ శ్రేణీ శిరోరత్న శో
భా విభ్రాజిత పాదపంకజుడు మాభామా మనోభర్త
కాశీ విశ్వేశ్వరుడిందు శేఖరుడు రక్షించు న్మహా పారవి
ద్యావర్ధష్టని బాచయ ప్రభుని నెల్లామాత్యా చూడమణిన్[1]

శంకరకవి పూర్వకవి స్తుతిలో సంస్కృత కవులగు వాల్మీకి వ్యాసాదులను బాణ మయూర మాఘ భార కాళిదాసుని కూడ కీర్తించినాడు. తదుపరి తెనుగు కవులలో కవిత్రయమును మాత్రమే కీర్తించినాడు[2] కాని గౌరన ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానమునే చేపట్టిన ఇతడు గౌరనను పూర్వకవి స్తుతిలో పేర్కొనక పోవుట చిత్రము[3] తన కృతిని ప్రబంధముగా తీర్చిదిద్ది యందు సంస్కృత వృత్తముల నన్నిటిని మక్కువతో ప్రయోగించుకొనిన శంకర కవికి దేశీయచ్ఛందమైన ద్విపదపైనను గౌరనార్యుని దేశీయ పదజాలముల పైనను సిరసన భావము కల్గ అట్లు చేసెనేమోయనిపించుచున్నది. ఈతడును గౌరన వలెనే శివభక్తుడు తాను 'శశాంక మౌళి' పద సేవాలబ్ధ సాహిత్య సద్గుణ డనని చెప్పుకొనెను.[4] అంతియేగాక గౌరన కొలువుచుండ ఇంద్రాది దేవతలు సేవించు చుండ పార్వతీ సమేతుండై శివుడు ప్రత్యక్షమైనట్లు వర్ణింపగా దాని ననుస రించియే శంకరకవియు శివుడు సమస్త దేవతాగణ సేవితుండై ప్రత్యక్షమైనట్లు చెప్పినాడు.

శా॥ పక్షీంద్ర ధ్వజ పద్మజ ప్రముఖు లొబరిపార్శ్వము ల్గాల్వగా
నుక్షాదీశ్వరు నెక్కి శైలతనయా యుక్తంబుగా భక్త సం

---

1. శంకరకవి హరి.ఆశ్వా॥. ప. 1.
2 దీనిని బట్టి శంకరకవి కాలము నాటికే నన్నయ తిక్కన ఎఱ్ఱనాదులు కవిత్రయమని పిలువబడుచున్నట్లు స్పష్టముగా తెలియుచున్నది.
3. "ఈ తప్పు ఒక పెద్దతప్పుకాదు. గాని తన కావ్యములో గౌరన ద్విపదలను అడుగడుగునా వాడుకుంటూ ఆపూర్వకవిని ఎక్కడా ఒక్కసారి పేర్కొనకపోవడం పెద్దదోషమే. సత్యం గొప్పదని చెప్పే కావ్యంలో ఇది కృతికర్త చేయదగిన పనికాదు.
4. శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యానము. ప్ర.ఆ.ప. 19

రక్షాదక్షుఁడు విశ్వనాథుడు సువర్ణ గ్రావ కోదండి తా
సాక్షాత్కారము బొందె సత్కృప హరిశ్చంద్ర క్షమాభర్తకున్[1]

ఇందలి సంస్కృత సమాసములు గమనింప దగినవి.

ఉపమావతి ఉమాసమేతుడై పక్షీంద్ర ధ్వజపద్మజ ప్రముఖులు కొలువ హరిశ్చంద్రునకు ప్రత్యక్షమైనట్లు శంకరకవి వర్ణించెను. అంతియేగాక ప్రత్యక్షమైన శివుని రూపమును భక్తి పారవశ్యముతో కడు మధురముగా వర్ణించినాడు.

సీ॥ • ఆకాశగంగలో నమృతాంశురేఖతోఁ
బల్లవారుణ జటాభరము తోడ
ఫాలలోచనముతో ఫణి కుండలముతోఁ
గాలకూట వినీల గళము తోడ
హరిణ డింభంబుతో నజగ వధనసుమతో
భసితాంగ రాగ విభ్రమము తోడ
దివిజ సందోహ రణిత వాదిత్ర శబ్ద
సహిత నారద పల్లకీ స్వనము తోడ
శివుడు గిరిరాజకన్యా కాథవుడు పాలిచె"[2]

ఇంతు శివునిరూపము వర్ణింపబడినది. ఆకాశగంగను చంద్రరేఖను ధరించి పల్లవారుణ జటాభారముతో ఫాలలోచలముతో త్రిశూలహస్తముతో గజచర్మధారియై భసితాంగరాగ విభ్రమముతో ఉమా-సమేతుడై హరిశ్చంద్రునకు ప్రత్యక్షమయ్యెను. ఇది మహాభక్తి పారవశ్యముతో పోతనవలె శివరూపము నంతరంగమున సందర్శించుచు వర్ణించెనాడు. ఇటు రామరాజు భూషణుడు కావ్యాంతమునందు హరిశ్చంద్రునకు సకల దేవతా పరివృతుడైన చంద్రశేఖరుడే ప్రత్యక్షమైనట్లువర్ణించెను. కానిశంకరకవి వర్ణనమందలి మాధుర్యము హరిశ్చంద్రోపాఖ్యానమున కానరాదు.

1. శంకరకవి హరి. ఆ 5 ప. 170
2. శంకరకవి హరి. ఆ 5, 171.

సీ॥ "పసమీఱు నేవేల్పుభాల సన్నుతహేతి
యురుబలమదనాశనోగ్రవృత్తి
ఘనదీప్తి కర్పురాకారమై యేవేల్పు
విల్లనంత శరాప్తి నుల్లసిల్లుఁ
నే వేల్పు నందన మహాక్రీడ చి
త్ర మహిమందార కాంతత వహించు
వరసర్వమంగళావాసమై యే వేల్పు
మూర్తి నానాభోగముల దనర్చు

నట్టి కలధౌతగిరికటకాభిరామ
సతనతరవర్తి సురలోక చక్రవర్తి
యఖిల ముని నిర్జరులు గొల్వ నా నృపాలు
నెదుర బ్రత్యక్షమై నిల్చియిట్లు పలికె"
హరి. సలో. ఆ. 5 ప 62

ఇందును శివుడు పార్వతీ సమేతుడై యఖిలముని గణమును నిర్జరులును గొలుచుచుండ ప్రత్యక్షమైనట్లు వర్ణింపబడినది. కాని యిందు రెండు కథలను జోడించుటచే వసుచరిత్రమునందలి శయ్యా సౌభాగ్యమును రామరాజభూషణుని చేకూర్చలేకపోయెను. నన్నయ ననుసరించి శంకరకవియు తన కృతిభర్తయగు యెల్లయామాత్యుడు నిండుకొలువును తనను సత్కరించి తాంబూల మొసగి కృతి యిమ్మని కోరినట్లు వర్ణించెను:-

మ॥ "నను గౌండిన్య మునీంద్ర గోత్రజు సుధాంధస్సింధు కల్లోలతు
ల్య నిరాఘాటవచో ధురంధరుని దేవామాత్య సత్పుత్రుఁబా
వన చారిత్రు శశాంక మౌళిపద సేవాలబ్ధ సాహిత్య స
ద్ధనుని న్బంధు విధేయు శంకరకవి న్దాక్షిణ్య పుణ్యాధికున్" 19ప

తే॥ "మమత రామించి యర్హాసనమున నునుచి
తత్పరత మేలు గంధాక్షతంబు లొది

1. శంకరకవి. హరి. ఆ 1. 19, 20, 21.

గాగఁగర్పూర తాంబూల కనక భూష
ణాంబరంబులు చనియు సందంద యొసఁగి

తే॥. "సప్తసంతానములలో యశస్కరంబు
కృతియె కావున నీ వొనరించు నట్టి
నిరుప మాన హరిశ్చంద్ర నృప చరిత్ర
మంకితముసేయు నాపేర ననఘ చరిత"

నిరుపమాన హరిశ్చంద్ర నృపచరిత్ర మంకితము సేయుమని ఈడూరి యెల్లయామాత్యుడు కోరినాడు. ఇందలి తేటగీతి పద్యమైన సప్త సంతానములలో యశస్కరము, అను శంకర కవి పద్యమును బోలి అల్లసానివారి మనుచరిత్రము-నందలి అవతారికలో నిదే సన్నివేశమున నీ క్రింది తేటగీతి కానవచ్చుచున్నది.

"సప్త సంతానములలో ప్రశస్తి గాంచి
ఖిలము గాకుండునది ధాత్రి గృతియ కాన
కృతి రచింపుము మాకు శిరీష కుసుమ
పేశలసుధా మయోక్తుల బెద్ద నార్య"!

(మనుచరిత్ర. 1-14)

ఇది యిచ్చట రాయలవారి కోరిక

గౌరన కావ్యము ననుసరించియే శంకరకవి తన కావ్యమునందు ద్వైత వనమున ధర్మరాజాదులతో మార్కండేయుడీ కథను తెలుపుచున్నట్లు చెప్పి యా ద్వైతవన వర్ణనము గావించినాడు.

ఉ॥. శ్రీతరుణీ మనోహర విరించి సమాన మహా తపోధన
వ్రాత నివాస యోగ్య మమర ద్రుమ తుల్య సమస్త పుణ్య భూ
జాతల తానికేతన వనస్పతిక ముఖ్యశకుంత మెంతయున్
ద్వైతవనంబు పొల్చు వసుధార మణీ వర నీల భూషయై [1]

అట్టి ద్వైతమున రసాల వృక్ష మొకటి యొప్పుచుండెను. ఆ వృక్షచ్ఛాయలో అనుజులు సేవించుచుండ ద్రౌపదిభుజింపగా ధర్మజుడు నానామౌనీంద్ర

1. శంకరకవి హరి. ఆ 1, ప 68.

ప్రసంగములు చేయుచుండెను. అట్టియెడ ముని శ్రేష్ఠుడైన మార్కండేయుడు నచ్చట ధర్మజుడు గాంచెను:-

సీ॥ "అరుగుదెంచుటయు దా నల్లంత దవ్వులఁ
బొడగాంచి యెదురుగా బోయి భక్తి
సౌభ్రాతృ సమేతుడై యందందు పెక్కు వం
దనములొనర్చి తోడ్కొనుచు వచ్చి
పావన సలిలార్ఘ్య పాద్యాది విధులఁబూ
జించి కుశాసనా సీనుఁజేసి
హస్తాబ్జములు మోడ్చి యంతరంగమ్మున
బ్రేమ ముప్పిరిగొన సేమ మడిగి
సమయి సముచిత మృదు వాక్య సరణి వెలయ
గోరి సుఖగోష్ఠి నడుపుచు గొంత ప్రొద్దు
జరిపి కుంతీ సుతాగ్రణీ సంయమీంద్రుఁ
బలికెనిట్లని వినయ సంపదలు పొదల" ప్ర. ఆ. 78 ప

ఇందలి భావమే గాక పదములును వాక్యములును కూడ గౌరన ద్విపద నుండి గ్రహించి శంకరకవి తన కావ్యమును తీర్చి దిద్దికొనినాడు.

"ననఘు మార్కండేయు డను ముని చంద్ర
బొడగాంచి తాను దమ్ములు నెదురేగి
పుడమి జాగిలి మ్రొక్కి పూజలొనర్చి
సమ్మోదనంబున సుఖాసనమున నునిచి
యమ్మునీశ్వరు సేమ మంతయు నడిగి
యుచిత సద్గోష్ఠియై యున్న యావేళ
సుచరిత్రుడగు ధర్మసూను డిట్లనియె" 1

ఇందలి సద్గోష్ఠిని సుఖగోష్ఠిగా మార్చి శంకరకవి వర్ణించినాడు. ధర్మజుడు సద్గోష్ఠి చేయుచు మార్కండేయ మునిని భూమండలము నేలుచున్న రాజు రాజ్యమును కోల్పోయి అడవుల పాలై తిరిగి రాజ్యము పొందిన వ్యక్తి కలడా?

1. గౌరన ద్వి. అవతారిక. 23 ద్వి - 28

యని ప్రశ్నించినాడు. ఇది యౌచిత్యమెరిగిన వర్ణన. ధర్మరాజుడు రాజ్యమును కోల్పోయి అరణ్యవాసము చేయుచున్నాడు. తిరిగి తాను రాజ్యము పొందగల్గుదునో లేదో తెలిసికొనుటకై యిట్టి అంశము కోరినాడు. ఔచిత్యమెరిగిన గౌరన వర్ణన ననుసరించి శంకరకవియు నట్లె వర్ణించినాడు.

"ముందు మీరెరిగిన భూతలాధీశు
లందు రాజ్యంబు పోనాడి క్రమ్మఱను
భుజ విక్రమంబున భూ చక్రమెల్ల
ప్రజలు సన్నుతి సేయ పాలించి నట్టి
మనుజేశ తిలకుని మహితచారిత్రు
ననురాగ మిగురొత్త నానతి వలయు" [1]

ఇది గౌరన కథనము దీని ననుసరించి శంకరకవి

"కావునందాల్లి మీ రరసి కాంచిన యట్టి నృపాలకోటిలో
నీ వసుధా స్థలిం దొలుతనే మది రాజ్యము కోలుపోయి మో
దావహ లీల గ్రమ్మఱ ప్రజాభినుతి న్ధర నేలినట్టి ధా
త్రీవరు నానతీ వలయు దేటపడం గృపతో మునీశ్వరా"

అని చెప్పినాడు. ప్రజల సన్నుతి నేయ పాంలిచినట్టి చక్రవర్తియని గౌరన పలుక శంకరకవి ప్రజాభినుతి న్ధర నేలినట్టి రాజునానతిమ్మని పలికినాడు.

గౌరన కావ్యము ననుసరించెయే శంకర కవి అయోధ్యా నగర వర్ణనము కూడ చేసెను.

"శివుని కెంజడలలో (జెలcగు జాహ్నవికి
సవతు సేయcగదగు సరయువు పొంత
ధరణీ దేవికి ముఖ దర్పణం బనcగc
బరుల కసాధ్యమై పరగుc నయోధ్య" [2]

అని గౌరన అయోధ్యనగరము ఉనికిని వర్ణింపగా శంకరకవి.

---

1. గౌరన ద్వి అవతారిక 35-40
2. గౌరన హ.ప్ర ఆ.ద్వి. 1..4

తే॥. ముక్తిదములైన పురములు మూడు నాల్గు
వానిలో నగ్రగణ్యయై వసుధ మీద
బరగు ధనదుని పుత్రికను ప్రాసమగుచు
నఖిల సిద్ధజనారాధ్యయగు నయోధ్య [1]

అని అయోధ్యా ప్రాధాన్యమును చెప్పినాడు. ఇట్టి ఘట్టములలో గౌరన ద్విపదము కంటె శంకరకవి పద్యములలో వర్ణన మధికమై పద్యములు సంఖ్య పెరిగినదని చెప్పవచ్చును. ఇట్లు అనేక విధములుగా అయోధ్యా నగరము వర్ణింప బడిన పిమ్మట దాని పాలకుడగు హరిశ్చంద్రుని వర్ణన సూక్ష్మముగా జరిగినది.

కలుగు నప్పుర మేలు కమనీయ మూర్తి
నలరు హరిశ్చంద్రుడను చక్రవర్తి
పరగ నేయుగములు పదునాల్గు వరుస
నరుగు నంతకు భూమి నంతయు నేల
హరిహర బ్రహ్మాదు లచ్చెరు వొంద
జరిపె నన్నుతి కెక్కు సత్యవ్రతంబు
నోజతో సమరముఖ్యులు పంపు సేయ
రాజసూయ మహాధ్వరం బొనరించె" [2]

హరిశ్చంద్రుడు హరిహర బ్రహ్మాదు లచ్చెరు వొందునట్లుగా రాజసూయ యాగమ నొనరించెనని గౌరన పలుకు. దీని ననుసరించిన శంకరకవి:-

"నిత్య సత్య వ్రతస్తుత్య చారిత్రుడై
గౌరీ మనోనాథు కరుణవడసె
సమద శాత్రవ లోక జయ రమాకాంతుడై
రాజసూయ మహాధ్వరం బొనర్చె [3]

అని వర్ణించుటయేగాక హరిశ్చంద్రుడు త్యాగధ్యాయుడై దారిద్ర్యము రూపుమాపెనని చెప్పెను. ఈ ప్రకరణమునకు ముందెచ్చటను గౌరన తన

1. శంకరకవి హరి.ఆ 1. ప 85
2. గౌరన ద్వి. 43-50
3. శంకరకవి హరి.ఆ.1 ప 109

కావ్యములో హరిశ్చంద్రుని వంశవర్ణన కావించపలేదు. యాతని వంశవర్ణనము కావించినాడు.

సీ॥. వాసవ నిభుడు వైవస్వంతుడును నిక
 క్షియును నిక్ష్వాకునృప కేసరియును
బాణుండుననరణ్య పార్థివుండును వైన్య
 దుందుమారులు పరిపంధి జయలలు
యవనాశ్వ మాంధాతృకువల యేశులు పురు
 కుత్సాహ్వయుండు కాకుత్స్థ విభుండు
నంబరీషుడు త్రిశంక్వావనీ రమణుండు
 సార పుణ్యుండు హరిశ్చంద్ర విభుండు
ప్రణుతి జెందిరి జలజాత బంధువంశ
 చూతవనచైత్యులత్యంత శుభ చరిత్రు
లహిత జైత్రులు సకలలోకైక మిత్రు
 లబ్ధి-వలయిత సర్వం సహాధిపతులు [1]

అని సూర్యవంశ చక్రవర్తులగు హరిశ్చంద్ర భూ విభుని పూర్వులను వర్ణించినాడు. శచికి ప్రతినిధియైన చంద్రమతి అతనిభార్య లోహితాస్యుడు వారి కుమారుడు.

పతిహితమతిగల సచివ
ప్రతతులలో మునుపు ధరణి ప్రణుతింప సు
న్నతి గన్న మంత్రి రత్నము
కృత పుణ్యుడు గలడు సత్యకీర్తి యనంగన్ [2]

రాజునకు తగిన సచివుడు సత్యకీర్తి

ఇక ఇంద్ర సభావర్ణనము కావింపబడినది:-

సీ॥. ప్రవిమల చంద్రికా ధవళ దుకూలాంబ
 రము పొందుగంగటి రమణంగట్టి

---

1. శంకరకవి ప్ర.ఆ.పద్యము 197
2. శంకరకవి.హ.ఆ.1 ప. 119.

నవరత్న మయ భూషణ వ్రాతములు గళ
శ్రవణ హస్తాదుల సరవి దాల్చి
మంజుల వాసనాపుంజ రంజితమైన
చందనంబున దేహము దలంది
తుమ్మెద గమికి విందులు సేయు మందార
కుసుమ దామము మౌళిఁగుదురు కొల్పి
ప్రఘల చింతామణి భద్రపీఠికాగ్ర
మున హుతాశన సమవర్తి దనుజ వరుణ
గంధ వాహకుబేర శంకరులు గొలువ
గరిమ విలసిల్లె ఁబేరోతగమున నుండి [1]

దేవేంద్రుడు చంద్రికా సంకాశ ధవళదుకూలములు కట్టి నవరత్న మణి భూషలు దాల్చి చందనంబు దేహమున కలుముకొని మందార కుసుమములు మృకని చుట్టి చింతామణి భద్రపీఠము నధిష్ఠించెను. రంభాది నిలింప వధూ మణులను బృందారక సందోహమును దేవమునులు నాతని సేవించుచుండిరి. అట్టియెడ ఇంద్రునకు సందేహము పొడమ మునులను జూచి యిట్లుపలికెను.

ఆవె. "మౌనులార స్వర్గ మర్త్య పాతళ లో
కముల యందు మీరు నన్గొనని న్నృ
పాళు రెందు లేరు పరికింపఁగావున
వలయు నడుగ నొక్క పలుకుమిమ్ము" [2]

మునీశ్వరులు ముల్లోక వాసులగు రాజుల చరితముల నెఱింగి యందురు. అందుచే వారి న్రాపశ్న వేసెను. ఈ భావము గౌరన నుండి శంకరకవి గ్రహించినాడు. గౌరన తన కావ్యమున:-

"మూఁడు లోకంబుల మునుమిడివి వేరు
చూడని యట్టి రాజులు మది లేరు"[3]

1. శంకరకవి హరి.ఆ. 1 ప. 126
2. గౌరన ద్వి. హరి.ప్ర.భా. 13-14.
3. గౌరన. హ.ప్ర ఆ.ద్వి. 13-14

అని పలికెను. శంకరకవి కావ్యములో ఇంద్రుడు:- క. త్రిభువనముల యందును భూతభవిష్యద్వర్తమాన ధరణీశులలో నభిమతసూనృత వాచా విభవ సమగ్రుండు గలడా వివరింపంగన్

అని ప్రశ్నించి అట్టి రాజు కలడేని నాకానదియవలెనని కోరినాడు. ఇదియు గౌరననుసరించియే వ్రాయబడినది.

"వారకమును చన్నవారిలో నున్న
వారిలోఁ బుట్టెడివారిలోపలను
బలికి బొంకని మహిపాలుండుఁ గలడె
తలపోసి చెప్పుడిందఱు నట్టివాని"[1]

అందరును కలసి ఆలోచించి మఱియు చెప్పుమని యింద్రుడు కోరినాడు. గౌరన కావ్యమున అట్టి రాజును తెలుపుటకు మునులు తమలో తాము పడిన బాధా వర్ణనము అనిర్వచనీయమైనది. గౌరననుసరించియే శంకర కవియు :-

ఉ॥ ఊరక మూరఁలో యనగ నుండె రగస్త్వపులస్త్య గౌతము
ల్ధారుణి వ్రాయుచుండె జమదగ్ని, పరాశరమౌని యేమియు
న్నోరు మెదల్పఁ డయ్యెఁజ్యవనుండు విచారము సిగ్గుఁబర్వఁగా
నేరక యుండె మార్కలుక, సింగిఁ గనుంగానుచుండె నత్రియున్

సీ॥ కశ్యపు వదనంబు కన్గొనె జాబాలి
యతడు నారదుని దేహంబు గోకె
నతడు శాండిల్యుని నమరేంద్రు మాటకు
నుత్తరం బిమ్మని యొత్తి పలికె
నతఁడు భరద్వాజు నల్లన యంగుళీ
సంజ్ఞను బలుమారు సన్న జెసె
నతడు మాండవ్య మహాముని ప్రవరుని
గనుగిటె నీ వెఱుంగవె యటంచు

నిర్విధంబున సకల ఋషీశ్వరులును

1. గౌరన. ద్వి. ప్రథమ భాగం. ద్వి 115-118.

నీవు నీవని ప్రతివాక్య నిర్ణయంబు
గాన కన్యోన్య వదన పంకజ సమీక్ష
ణములు సేయుచు నుండిరి భ్రమసినట్లు."[1]

అని కడు రమ్యముగా వర్ణించినాడు. తదుపరి వశిష్ఠుడు హరిశ్చంద్రుని గూర్చి పలికెను. విశ్వామిత్రుడు కోపించి వశిష్ఠునితో వాదునకు డిగినాడు. గౌరన ననుసరించియే శంకర కవి యీ వాదును కావించెను.

"ఆక్కజంబుగ నబ్ధి నాపోషణముగ
గ్రుక్కగొన్నట్టి యాకుంభజు డుండ
బిన్నగ ధరున కేర్పడ నరికాలి
గన్ను జూపిన యట్టి గౌతముడుండ
నలిననాభుని జగన్నాథు ముకుందు
నలిగి తన్నిన యట్టి యాభృగుడుండ
దృష్టించి బ్రహ్మాది దేవతలెఱుగ
సృష్టికి ప్రతి సృష్టిజేసిన యట్టి
యేనుండదక్కిన యీ మునులుండ[2]

నీవు హరిశ్చంద్రుని పెద్దగజేసి పలుకుచున్నావని విశ్వామిత్రుడు అధిక్షేపించెను. ఇదే వర్ణనమును భావమును కలిగిన శంకరకవి వర్ణనములో

"నీవు కాని హరిశ్చంద్రుని నే నెఱుగనే
యాతడే యూరు సత్యవాక్య ప్రశస్త
గరిమ యే యూరు నీమాట గట్టి పెట్టు
వాక్పరిభ్రాంతిబొందగ వలదు నీకు
సీ॥ ఎవ్వాడు వింధ్యా చలేంద్రంబు గర్వంబు
సర్వంబు నడచె నిర్జరులు మెచ్చ
నెవ్వాడు సక్రోధ హేతు వీక్షణ నంద్రు
నొడలెల్ల గన్నులై యుండజేసె

1. శంకరకవి హరిశ్చ॥. ప్ర. ఆ. ప 130-131
2. శంకరకవి హరి. అ. 1. ప. 152-153.

నెవ్వాడు వేదంబు లేర్పాటు గావించె
యన్నియు గ్రమ మొప్ప నచ్చికట్టె
నెవ్వాడు హైమవతీశుతో నెదిరించి
గర్వించి యఱకాలగన్నుఁజూపె
నట్టి కుంభజ గౌతమ వ్యాస భృగువు
లుండ బ్రహ్మభవించి యఖండ గరిమ
దనరు నేనుండ వెండియు దక్కినట్టి
యమ్మునీశ్వరులుండ నీకేల వెగ ?" [1]

అని గర్వించి కోపముతో విశ్వామిత్రుడు పలుక వశిష్ఠుడు హరిశ్చంద్రుని సత్య నిష్ఠను కీర్తించుచు-

కII. పరిహాసమునకు నైనను
మఱి కలలోనైన గాక మఱపున నైనన్
ధరణీ పయి హరిశ్చంద్రుడు
హరహర పలికింప నన్నృత మాడెడు వాడే?

మII. మదిరాపాన సమంబుగాఁదలచు నమ్మార్తండ వంశోత్తముం
డు దయాంభోనిధి పల్కి బొంకుటలు దుష్టంగూడి వర్తించుటల్
తుదిఁజండాలునితోడి సంగతిగఁజేతోవీధి భావించు సర్వ
దిగంత స్ఫుటకీర్తి మూలధనమై వర్తించు సుత్మన్నతిన్ [2]

అని హరిశ్చంద్రుని సత్య సంధతను గూర్చి పలికినాడు. ఎన్ని కష్టములు వచ్చినను హరిశ్చంద్రుడు సత్యవాక్పరిపాలనే తప్పడనెను. సత్య వాక్పరిపాలనను గురించి తెలుపుచు:-

మII. తన సామ్రాజ్యము వాసి నంగుల వధూత్తంసంబు వక్షించినం
దనయుం డిగ్గిన హీన కృత్యముల చేత స్ఫుర్దశం బొందినన్
వనటం గుందిన నానరేంద్రుడు మనో వాక్కాయ కర్మంబులం
దనృతం బాడిన నాప్రతిజ్ఞ విను విశ్వామిత్ర చిత్రంబుగన్ [3].

---

1. శంకర కవి.హరి.ఆ.1.162-163
2. శంకరకవి.హరి.ఆ.1 ప. 162-163
3. శంకరకవి.హరి.ఆ. 1 ప. 175.

ఇందు శంకరకవి కావ్యమందలి హరిశ్చంద్రుని కథా నిర్మాణ మంతయు తెలుపబడినది. సామ్రాజ్యము పోయినను భార్యను వర్జించినను తనయుడు మరణించినను తాను నీచ కర్మంబు లొనరించినను హరిశ్చంద్రుడు మాటతప్పడు. అట్లు తప్పినచో తన శపథమును తెలిపినాడు, వశిష్ఠుడు మేటి విప్రత్వమును వదలి జపతపాదులను వేదశాస్త్రాభ్యాస విధులను వదలి, నారచీరలు కట్టి జన్నిదంబులు త్రెంచి యపవిత్రమగు విభూతి మేన ఆలముకొని మనుజ కపాల పాంకియై ఖర వాహన మధిష్టించి యామ్యదిశగా పయననించెదని ప్రతిజ్ఞ యొనరించెను. దానిని వినిన విశ్వామిత్రుడలిగి.

సీ॥. బొంకింప లేకున్న భుజగ కంకణుఁగూర్చి
యనిల జలాహారి నగుచుఁదొల్లి
హిమవన్నగంబున నమిత హాయనములు
తపము చేసిన సుకృతంబు లోన
నర్ధాంశ మొసగి లోకైన విఖ్యాతిగాఁ
దగఁజతుర్దశ మహాయుగము లవని
బూణ్య సామ్రాజ్య విసూర్తుల బొందించి
తదనంతరంబ యాత్రిదివమునకు
రమణ బదునాల్గు మన్వంతరముల దాఁక
నముచిసూదను నర్ధాసనంబు నందు
నీరజారాతి కోటీర నీరజాక్షి
నీరజాసను లెఱుగంగ నిలుపువాఁడ [1]

అవి తీవ్రముగా విశ్వామిత్రుడు ప్రతిజ్ఞచేసెను.

ఇట్టి తీవ్రస్థితికి కుంభిని దిర్దిరరిగెను. రవి, చంద్రహారలు మహాద్భుతముగా తాలెను. ఈ వర్ణనమంతయు గౌరన నాధారముగా గ్రహించయే శంకరకవి గావించినాడు. తదుపరి సభాసదులందరు భయముతో సభవీడి పోవ వశిష్ఠ విశ్వామిత్రులు మహాక్రోధముతో తమతమ నివాసములు చేరిరి. కాని గౌరన వర్ణనా చమత్కారమిందు కానరాదు.

---

1. శంకరకవి.హరి.ఆ.ప 179.

ఇంతలో చైత్ర మాసారంభమయ్యెను. అంతట హరిశ్చంద్రమహారాజు మహాయజ్ఞ మొక్కటాచరించి భూరి దక్షిణలిచ్చుచున్నట్టి వార్తవిశ్వామిత్రుని చెవిని పడెను. కపట కృత్యనిత్యతా నిపుణుండగు నద్గాధినందనుడు హరిశ్చంద్రుని కొలువు ప్రవేశించెను. హరిశ్చంద్రుడు ఎదురేగి వినయ పూర్వక నమస్కారంబు బొనరించెను. అంతట విశ్వామిత్రుడు

"వేలుపుటావును గుమ్మెడు
పాలడిగెడు రీతి ధరణి పాల యశశ్శ్రీ
లోల యొక యల్పదానము
వాలాయముగాఁగ నడుగ వచ్చితి నిన్నున్ [1]
అని పలికినాడు గౌరన కావ్యములో
కల్పవృక్షము చేరి కాయడ్గినట్టు
లల్పదానం బొకఁడడుగ వచ్చితిమి" [2]

అని అహంకారముతో పలికినాడు. శంకర కవి ఇది మార్చి వేలుపుటావున గుమ్మెడు పాలడిగినట్లని ఎంతో చమత్కారముగా మార్చి మూలార్థభావము పోషించినాడు. తదుపరి విశ్వామిత్రుడు.

క॥ జనుడు కరినెక్కి దేహం
బవయము విక్కించి రత్నమంబరమునకై
చన విడిచి నంత ప్రోవిడు
ధనమిచ్చి నధ్వరము యధావిధి నడుచున్ ।

అని కోరినాడు. ఈ ధనము హరిశ్చంద్రుని శక్తికి మించినదని తలచి అతడు జంకునని విశ్వామిత్రుడు తలచినాడు. ఈ కోరికయు గౌరవకావ్యము ననుసరించియె శంకర కవి వర్ణించెను.

"బురుమ డేనుగు నెక్కి పొడవుగా నిక్కి
వరరత్న మెగసి పోవై చిన పొడదు

---

1. శంకరకవి హరి.పద్యము 199
2. గౌరన ద్వి. ప భా.ది॰ 361-62.

ధనము రాసిన బోసి దానమిచ్చినను
జననాధ కాదలేక సాగు నాయజ్ఞ
మనిన........................[2]

పురుషుడేనుగు నెక్కి అను పదమును జనుడు కరినెక్కెనని మాత్రమే శంకరకవి మార్చినాడు. అక్కజు యొదిపిన వేళ వచ్చి ధనము గొనిపోదు నని విశ్వామిత్రుడు వెడలిపోయెను. అంతట విశ్వామిత్రుని స్వభావ మెరిగిన హరిశ్చంద్రుడు ఎట్టి సమయమున వచ్చి నన్ముని ధనము కోరునో ఎట్టి యిక్కట్టులు సంభవించునో యని తలపోసెను. గౌరనకావ్యము ననుసరించెను శంకరకవి పాత్ర పోషణమును కూడ కావించినాడు.

తదుపరి విశ్వామిత్రుడనేక మృగ పక్షితతులను సృష్టించి నగరముపైకి పంపెను. అంతట జనులేతెంచి రాజుతో మొరపెట్టుకొన రాజు వారికభయమిచ్చి పంపెను. అంతట సుర్యాస్తమయ వర్ణనము కావించెను. తదుపరి తెల్లవారు సూచనగా కుక్కుటములు కూసెనని వర్ణించబడినది.

తే॥ కాముకేళి పరిశ్రాంతి (గన్ను మోడ్చి
వేడ్క నిద్రించు విటవిటతీతి బెదర(
గుక్కుటములు కుక్కురోకో యటంచు
గూయ జొచ్చె(గఠోర నిర్ఘోషణముల[2]

ఈ కుక్కుటములు కూసెనను కావ్యమున కానరాదు కాని శ్రీనాథ నైషధమునందు వర్ణింపబడినది. తదుపరి రామరాజ భూషణుడు తన హరిశ్చంద్ర నలోపాఖ్యానముననే కుక్కుట ధ్వనులను వర్ణించినాడు. గౌరనకావ్యమున మిక్కిలి చిత్ర విచిత్రముగ దాని రూపవైభవ విలాసముల కనువుగను వర్ణింపబడినది.[3]

కాని శంకరకవి ఒక్క సీసములో దానిని వర్ణించినాడు.

---

1. గౌరన హరి.ప్ర. ఖా.ద్వి.364-68
2. శంకరకవి హరిశ్చంద్రో.ఆశ్వా 1.పద్యం 282.
3. గౌ.హ.ప్ర.ఖా.ద్వి.570-596

సీ॥ "నవపేనవ చినవ్వు దవళానసనంబును
నల్లఁగల్వల గెల్చు నయనములును
బద్మరాగ ప్రభంబగుటు కర్ణంబులు
కాంచన దీధితిమించు తనువు
మౌక్తిక కాంతుల మరిపించు చాలు
తుహినంబు తోడుత దారయు కడుపు
మరకత దీప్తులఁ బురిడించు బురములు
పవనంబుఁ దలఁ కించు పటు జవంబు
గలిగి కేలా విహారంబు కారణముగ
నవనిఁజరియించు పంకరు హరియంక
మృగము గతి నుండుటయు సంయమేశ్వరుండు
దానిఁగన్గొని కడు సమ్మదంబుఁ బొందె"[4]

కాని గౌరవ శబ్దాలంకార వైభవముట్టిపడుచు వర్ణించినాడు. అటులనే మాతంగకన్యల వర్ణనము గౌరన కావ్యము ననుసరించియే వ్రాసినను గౌరవ కావ్య వైభవమందు కానరాదు. మాతంగకన్యలు హరిశ్చంద్రునిసమీపించి కోర రాని కోరిక కోరినారు.

ఉ॥ శీతల వస్తు సంతతుల చేతనగడంపగవచ్చు గొంత యీ
యాతపతాప ఖేదముధరాధిపమన్మధ బాణ ఘాతసం
జాత వియోగ తాపమునఁజాలగృశత్వము నొందు మమ్ము స
త్ప్రీతు కలిల సీ బిగువు గౌగిలుఁజేర్చురతి ప్రసంగతిన్[5]

తమకు కల్గిన మన్మధతాపము హరిశ్చంద్రుడు బిగువు కౌగిట చేర్చుకొనిన పోవునని పలికిరి. దానికి హరిశ్చంద్రుడు శివస్మరణంబు చేసినట్లు శంకరకవి పేర్కొనినాడు కాని శివకవి యైనను గౌరన హరిశ్చంద్రుడు శివుని స్మరించి నట్లిచ్చట పేర్కొనలేదు. తదుపరి కథయంతయు గౌరవ ననుసరించియె వర్ణింప బడినది. కాని గౌరన చమత్కారమిందు కానరాదు. హరిశ్చంద్రుడు వీరబాహు

4. శంకరకవి.హ.ద్వి.ఆ 42 ప.
5. శంకరకవి.ద్వి.ప 116.

నాజ్ఞచే వీరనామ ధేయుడై ప్రేతభూమిని ప్రవేశించినప్పుడచ్చటి దృశ్యమును గౌరన ఎంతో చమత్కారముగా వర్ణించినాడు. కాని శంకరకవి ఒకచిన్న వాక్యములో దానిని పేర్కొనినాడు.

వ.॥ అత్యంత భయంకరబగు పరేతికేతనంబు విలోకించి
కించిన్మాత్రంబును చిత్తంబున భీతిల్లక ప్రవేశించి
యమ్మహీ వల్లభుండు హీన ధైర్యంబున నిజ కృపాణ
ప్రధావిభా సమానుండై నానా భూత వ్రాతంబుల గూ
త లిడం బట్టి కొట్టి యుట్లనియె". [1]

అని శంకరకవి

"నానాభూత వ్రాతంబుల గూత లిడంబట్టి కొట్టి యుట్లనియె అని మాత్రమే వర్ణించ గౌరన 36 ద్విపదలలో నివర్ణన గావించినాడు. [2]

మాంస ఖండంబులు గసికిల గుచ్చి తేల్చి కమ్మగా భుజించు భూతములను, సగము కాలిన శవములను తిను పిశాచములను, బాలశవమును పైకి తీసి భక్షించు భేతాళతతులను, తలకాయలను తిను శాకినీ గణములను, శిలలపై నుండి కాలువలు గట్టి ప్రవహించు రక్తమును త్రాగుచున్న రక్కసులను పెంపుడు దయ్యములను, బుగ్యజుస్సామ వేదములను చదివెడి బ్రహ్మ రాక్షసులను చావమోది వాటిని తనకు అనుకూలము కావించుకొనెనని గౌరన చమత్కారముగా వర్ణించినాడు. కాని శంకరకవి కథా గమనమున కిది యంత ఆవశ్యకము కాకపోవుటచే వదలివేసినాడని తలంపవలసి వచ్చుచున్నది.

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము ననుసరించియే యిందును సకల దేవతా గణ సేవితుండై చంద్రశేఖరుడే ప్రత్యక్షమైనట్లు వర్ణించినాడు కథా విషయమునందెచ్చట నూతన సన్నివేశములను శంకరకవి కల్పింపక పోయినను గౌరన కావ్యమునే పూర్తిగా మార్చి ప్రబంధముగా మార్చినను శంకరకవి రసము చెడకుండ పాత్రపోషణమునకు భంగము వాటిల్లకుండ కథాగమనము కావించినాడు ప్రబంధయుగమున పూర్వమే వెలసిన ప్రబంధములకిది యొక మచ్చుతునకయై

1. శంకరకవి. హరి ప్ర ఆ వ 14
2. గౌరన హ.ద్వి భాగ ద్వి 1620-56.

చెప్పవచ్చును. ఈతడు పద్యముల నడుమ గద్యములనెంతో గాంభీర్యముగా భావము చెడకుండ కావించినాడు. ప్రథమాశ్వాసమునందలి దేవేంద్ర సభాస్థితిని వర్ణించిన వచనము పరిశీలించిన నది స్పష్టముగా తెలియును[1]

"నితాంత సంతోషంబు జెంది శతానంద నందనుడు
కోరార మిదాంగుళీనఖ శిఖాంకురంబుల గరంబుల గరంబు సంగీత
ప్రపంచ సారంగతుడై విపంచి వాయించుచుంగర్ణ
పుటంబులకు సుదీర్ఘ సౌఖ్యంబు సంపాదింప నత్యంత
సంరంభమున రంభాది నిలింప వక్షూపరంపరలు నానావిధ
మృందగ డిండిమాది ధ్వానానుకారి తాళ కాహళ వేణు
ప్రముఖ నిస్వనంబులంగల నిచరణ సరోజనుపు రారావంబుల
చెలంగ ననేక విధ నృత్య విశేషంబులు చూపు చునయనోత్సవ
క్రియాకలాపంబు లొనర్ప బృందారకసందోవంబులు
జలి పుటంబులు ఫాలభాగంబులంగేసించి కైవారంబులు
సంఘటింప ప్రియంబునంగదిసి సుపర్వనితంబినీజనం
బుల కరపంబుజసంజలిత కంకణ ఝుణ ఝుణ త్కారం
బులు తోరంబులై విజృంభింప బూని ... ...
... ...
నమ్మహా మునులంజూచి యింద్రుడిట్లనియె".

ఈ విధముగా నీవచనమునందింద్ర సభావర్ణనము కావింపబడినది, ఇంద్ర వైభవముతో బాటు నాటి సభకు ప్రత్యేకతగా వశిష్ఠ వామదేవ, వ్యాస, వాల్మీక, కౌశిక, కపిలాది మునులందరు వేంచేసిరని వర్ణించినాడు. ఇంతియేగాక, శంకరకవి గౌరన కావ్యమున రెండు భాగములుగ విభజింపబడిన ద్విపద కావ్యమును ఐదాశ్వాసములుగ తీర్చి దిద్దినాడు. ప్రథమాశ్వాసములో ప్రజలువచ్చి హరిశ్చంద్రునితో భీకరమృగ పక్షితతుల బాధల వర్ణించి చెప్ప రాజు వేటకు వచ్చెదనని వారికభయమిచ్చి పంపువరకు కథ నడుపబడినది. తదుపరి సూర్యాస్తమయ సూర్యోదయాది వర్ణనములు కావింపబడినవి. అంతటితో ఆ

1. శంకరకవి హరి. ప్ర. ఆ. వచనము 125.

ఆశ్వాసము ముగిసినది. రెండవ ఆశ్వాసములో రాజు వేటకు వెడలి విశ్వామిత్రునకు సమస్త రాజ్యము దానము చేయువరకు వర్ణింపబడినది. తృతీయాశ్వాసమునందు హరిశ్చంద్రుడు భార్యాపుత్రులతో సమస్త బాధలను అరణ్యమున ననుభవించి కాశీక్షేత్రము చేరువరకు వర్ణింపబడినది. చతుర్థాశ్వాసమునందు గంగానదిని గాంచుట మొదలు హరిశ్చంద్రుడు సతీసుతుల నమ్మి తాను వీరబాహున కమ్ముడు వోవుట, వీరబాహుడు ధనము తెచ్చి నక్షత్రకున కొసంగుట మొదలగు కథనడిచినది. పంచమాశ్వాసమునందు హరిశ్చంద్రుడు స్మశానమున జీవించిన విధము, చంద్రమతి కాలకౌశికుని గృహమున పడిన బాధలు, లోహితాస్యుడు సర్పముచే వనమున మరణించుట, చంద్రమతి స్మశానమునకు వాని తెచ్చుట, హరిశ్చంద్రుడు భార్యాపుత్రులను గుర్తించుట, కౌశిక ప్రేరణచే చంద్రమతి శిరంబు హరిశ్చంద్రుడు త్రతించుట, చంద్రశేఖర దర్శనము, హరిశ్చంద్రుడు అయోధ్యకు తిరిగి వచ్చుట మొదలగు కథయంతయు వర్ణింపబడినది. ఈవిధముగా శంకరకవి కథాగమనమున కనువుగా నెంతో చమత్కారముగా తీర్చిదిద్ది తదుపరి కవుల కాదర్శముగా తన కావ్యనిర్మాణము గావించినాడు.

గౌరన కావ్యము ననుసరించియే శంకరకవి తన పద్య గద్యములను నిర్మించినను వానిని వ్రాయుటలో నొక ప్రత్యేకత చూపినాడు. ఇందు సీసములు శ్రీనాథుని సీసములను తలపించు చున్నవి.

సీ॥. భసితత్రి పుండ్రాంక ఫాలభాగము తోడ
    రుద్రాక్ష మాలికా రుచులతోడఁ
బల్లి వారుణ జటాపటల భారము తోడ
    నవ్యపలాశదండంబు తోడు
నుత్తమ వ్యాఘ్ర్యాజినోత్తరీయము తోడ
    రమణీయదర్భాంకురము తోడ
నతి నిర్మల స్ఫటికాక్ష సూత్రము తోడ
    ధవళయజ్ఞోపవీతముల తోడ
బుణ్య కల్లోల వత్యంబు పూర్ణ ఘనక
    మండలపు తోడ వినయ సంపదలు పొదలఁ

గదిసి భజియించు వరశిష్యగణముల తోడ
గరిమ నేతెంచె బాంటవ్యాగ్రజుని కడకు" [1]

ఇందు అంత్యానుప్రాస నిబంధించి సభావోక్తిగా మార్కండేయ మహర్షిని వర్ణించినాడు. సీసములే గాక వృత్తములను గూడ నీతడు రసగుళికలు కావించినాడు.

శా॥. "ఏణీలోచన నా నిమిత్తమున నీకీపాటు వాటిల్లెనే
క్షోణీ నాథుల రాణివాసములు చక్షుః కౌతుకా పాదిసీ
శ్రేణీ లాలితహర్మ్య వాటికలలో క్రీడావిశేషంబులన్
ప్రాణేశాన్వితలై నిరంతర సుఖ ప్రాప్తిన్ వినోదింపగన్ [2]

తే॥. సకల రాజన్య కన్యకాజనములపుడు
నీకు బరిచర్యచేయుచు నెమ్మిగొలుతు
రుత్ప లేక్షణ యిపుడు నిన్నాకక్కరునికి
దాసిగా విక్రయింపగజేసె నజుడు.

మ॥ తను మధ్యన్ హరినీల వేణిబిస హస్తంబక్వ బింబోష్ఠిజం
దన గంధింబిక వాణి బీనకుచ గొంతామౌళి రత్నంబునా
కనుసన్నన్మెలగంగ నేర్పుగల రాకా చంద్ర బింబాననన్
నినుబాసెన్విధి నేటితోగలువకంటే నిర్దయ స్వాంతుడై" [3]

ఇందు హరిశ్చంద్రుడు చంద్రమతికై విలపించు విధమంతయు పేర్కొనుటయేగాక చంద్రమతి రూపలావణ్యాదులను సౌకుమార్యమును చక్కగా వర్ణించినాడు శిల్పి హస్తమున రాయి సౌందర్య చిహ్నముగ మార్పబడునటుల గౌరన ద్విపద పదవులతో బాటు భావములను శంకరకవి గద్యపద్యములుగా తీర్చిదిద్దినాడు. పలుచోట్ల సంస్కృత సమాసములతో ఉత్ప్రేక్షాలంకార నిబద్ధముగా శంకరకవి పద్యములను నడిపినాడు.

---

1. శంకరకవి హరి.ప్ర.ఆ.75 ప.
2. శంకరకవి.హరి.చతుర్థాశ్వాసము.58ప.
3. శంకరకవి. హరి చతుర్థాశ్వాసము.59, 60 ప.

శా॥ ఆకాశ స్పృగనే భూరి శిఖర వ్యాసక్త వైమానికా
నీకంబప్పురివప్రమొప్పెసగు వర్ణింపగ నిర్మాణలీ
లాకే తీరతి చక్ర వాళగిరిం బోల న్నేర్పు సంధిల్ల ధా
షాకాంతుండు సృజించి నిల్పిన ఆ శైలంబు చందంబునన్

శా॥ సాల స్థూల మనోజ్ఞ శృంగఘటిత సర్వార్థనీల ప్రభా
జాలంబుల్గలయంగ నంబరమునన్ సాంద్రంబుగా బర్వ నం
గాళిందీనది హేళిగన్గొనెడి వేడ్కన్వచ్చెనో కాకయం
చాలోకింపుచు సంశయంతురు సుధాహారేందు బింబాననల్ [4]

అనుచు ఉపమ, ఉత్ప్రేక్షాది అలంకారములో నెంతో చమత్కారముగా నీ వర్ణనము కావించినాడు.

గౌరన కావ్యమున జాతీయములు, లోకోక్తులు కుప్పలు తిప్పలుగా నుండ శంకరకవి సమయానుకూలముగా నచ్చటచ్చట మాత్రమే వాడినాడు.

క॥ కప్పురము పుట్టు తోడనె
యొప్పగు పరిమళము గూడ నురయించిన యా
చొప్పున నతడు జనించిన
యప్పుడె సత్యవ్రతంబు నంకురమయ్యెన్ [5]

క॥ వేలుపుటావును గుమ్మడు
పాలడుగెడు రీతి ధరణి పాల యశశ్శ్రీ
లోలయొక యల్పదానము
వాలయముగా గ నడుగ వచ్చితి నన్నున్ [6]

ఇందు కల్పవృక్షము చేరికాయయడ్గినరీతి అని గౌరన వర్ణింప నితడు వేలుపు బావును గుమ్మడు పాలని' మార్చినాడు.

---

4. శా॥. ప్ర. ఆ.ప 87,88
5. శంకరకవి ప్ర. ఆ.ప. 172
6. శంకరకవి ప్ర.ఆ ప.173.

పంచమాశ్వాసమున హరిశ్చంద్రుడు తన భార్యా పుత్రులను స్మశానమున కలియు ఘట్టమును శంకరకవి ఒక ప్రత్యేక ఘట్టముగా తీర్చి దిద్ది రసవంతము గావించినాడు. చంద్రమతి కాలకౌశికుని గృహమున పడిన బాధలు గుండెలను వ్రక్కలు చేయుచున్నవి. కాలకౌశికుని భార్య లోహితుని పిలిచి అరణ్యమున కేగి దర్భలు, సమిధలు తెమ్మని ఆజ్ఞాపించినది. అది వినిన చంద్రమతి గుండె నీరయిపోవ తనయుని అక్కునకు చేర్చుకుని విలపించినది.

చ॥ కనుగవ బాష్పబిందువులు గ్రిమ్మ బదంబుల మీద వ్రాలుచుం
దనుఁగిను కన్మహీసురు డదల్చిన భాషలెల్ల జె
ప్పిన విని యాత్మలోన గడుభీతి వహించుచు నార్తనాదమై
తనయుని జంకఁబెట్టుకొని తామర సానన చింత నొందుచున్.[7]

అడవిలో పాముకాటుచే తనయుడు మరణించినాడను వార్తవిని చంద్రమతి పట్టరాని దుఃఖముతో కంపించినది. కాని చేయునదిలేక యజమానురాలికి సకల కార్యంబులు చేకూర్చి అరణ్యమున చీకటిలో తనయుని శవమును గుర్తించినది. కాని హరిశ్చంద్రుని కుమారుని పరిమార్చుటకా విషసర్పమునకు మనసొప్పక మూర్ఛనొందునటుల మాత్రమే కావించినది.

చ॥ "నిజ నిష వహ్నిచే తన వసీదములై నను నీఱు సేయుగా
భుజగ విభుండు భూరమణు పుత్రుచి జంపగ నోపడయ్యెఁబం
కజ నయనా శిరోమణియుఁగల్మష దూరయునై ధరిత్రిపై
సుజనత గన్న తజ్జన విశుద్ధ పవిత్ర చరిత్ర మెట్టిదో.[8]

తనయుని గుర్తించిన చంద్రమతికి దుఃఖము కట్టలు త్రెంచుకొని ప్రవహించినది. బోరున విలపించసాగినది.

తే॥ అక్కటా లోహితాస్యబాలార్క తేజ
ఘోర శోకంబుచే నన్ను గుందు జేసి
లేమి జేయుదు నాకు దిక్కెవ్వరింక
నెటు నిను బాచె విధికృపయింత లేక.[9]

7. శం॥. హ.ప. ఆ.ప. 19.

8. శం॥. హ ప. ఆ.ప. 36.

9. ప. 42.

కం॥ భీకర ఫూత్కారంబున
నాకోకోదరము గవియు నప్పుడు మదిలో
నేకరణిఁదల్లడిల్లితో
రాకా నీహార కిరణ రమ్యశరీరా [10]

అని పలువిధముల విలపించుచు శ్మశానమున కెత్తుకొని పోయినది. అచ్చట చితిపై పేర్చి చేతులాడ పరిపరి విధముల విలపించసాగినది.

తే॥ ఇవ్వసుంధరలోపల నెన్నదగిన,
భాగ్య సౌభాగ్య వతులైన పడతులుండ
సకల దుర్లక్షణములకు సదనమైన
నాకు నేటికి బుట్టి తయోకుమార [11]

తన గర్భమున జన్మించుట వలననే లోహితుడన్ని బాధలకు గురికావలసి వచ్చెనని విలపించుచుండ హరిశ్చంద్రుడయ్యార్త రవమును విని ఆశ్చర్యపడుచు అచ్చటికి వెడలి ఆమెను చూసి నట్టనడిరేయి రుద్రభూమి ప్రవేశింప కారణ మేమని ప్రశ్నించినాడు. కాని చంద్రమతి తానుసనారిగనే తెలిపి సుతుని మర్త్య కారణమెరిగించి తనయుని బ్రతికింపుమని వేడుకొనినది. హరిశ్చంద్రుడా స్త్రీ ప్రియవశోవిశేషంబుల కచ్చెరువొంది తన ప్రియాంగనగా మనంబున తలపింప జేసినను సందేహించి చంద్రమతితో భూతపతినిను, సిద్ధుడనుగాను తనయుని బ్రతికింప నసమర్థుడనని సమాధానమిచ్చినాడు.

తే॥ పంకజానన నే భూతపతిని గాను
దురిత హరుడైన యట్టి సిద్ధుండ గాను
దగిన ప్రాణంబు మగిడింప జాలనేను [12]

మరియు తాను వీరదాసుడనని తెలిపి తనయుని దహనమునకై నొక మాడ తెచ్చి యీయవలయుననియు లేనిచో దహనముచేయ వీలులేదనియ తెలియ జెప్పెను.

10. శంకరకవి. హ. పంచమాశ్వాసము 44 ప.
11. శంకరకవి. హ. పంచమాశ్వాసము 67 ప

సీ॥ ఆడుదానవుగాన ననుకంప జనియింపఁ బరుషోక్తులను నేమిపలుకనోడి
యూరకయుంటి దక్కాఁగుని నెవ్వనినైన శిరము ఖండింతుఁగౌక్షేయకమున
సోదవేర్పంద సంతతి చోటికి నొకమాడ తెచ్చి నాకిత్తురు మచ్చెకంటి
యీచొప్పున తిప్పక యీయవలయును బొరకకయుండిన దొలఁగిపొమ్మ

మాటలింకేల యిచ్చోట మసలితేని
యంత్య జాగ్రణి మత్స్వామియైన వీర
బాహు పదముల యానయోభామయనిన
మిగుల శోకంబు నిగుడ నమ్మగువ పలికె [13]

తాను ధీరోదాత్తుడు గావున మనమున నామె తన భార్యయే మోనను అనుమానము కలిగినను గాంభీర్యముగా తన కర్తవ్యము గుర్తుంచుకొని చండాలదాసుడైనను యజమానిపై గౌరవముంచి స్త్రీలను రక్షించువాడు గావున నామెను మాటలతో మాత్రమే భయపెట్టినాడు. పరుడైనచో వాని శిరము ఖండించువాడనని పలికినాడు. ఈపద్యము హరిశ్చంద్రుని శీలమునకు గీటురాయి.

అప్పుడు చంద్రమతి సమస్త ధరిత్రినేలు చక్రవర్తి తనయుడు నడుగు రేలక పాత్రుండు గాకపోయెనా అని విలపించినది.

క॥ శ్రీలున్ దైవార జలధి
వేలా వలయిత ధరిత్రి విమలయశుండై
యేలు నృపసూతి యడుగేడు
నేలకుఁబాత్రుండు గాఁడె నీకిటు తగునే [14]

బాలుడు చక్రవర్తి తనయుడని స్పష్టముగా తెలియుచున్నది. అంతటితో నాగకామె.

మ॥ అకటా చేరెడు నేలకుందగడె సప్తాంభోధి వేష్టితభవ
త్సకల ద్వీప కలాపభూపమకుటాంచత్పద్మరాగోజ్జ్వల

---

12. శంకరకవి హరి. పం. ఆ. ప 80

13. శం. హరి. పం. ఆ. ప. 82

14. శంకరకవి. హరి. పం. ఆ 84 ప.

ప్రకటాసర్గళ నిర్గళత్కిరణ జృంభత్ప్రాదుర్దైనట్టి రా
జకుమారుండని యేడ్చె గన్నుగవ నశ్రుల్కాల్వలై పాఱంగన్ [15]
మరింత గట్టిగా విలపించినది.

కాని పైపద్యమునందలి భావమే పునరుక్తముచేసి శంకరకవి వర్ణించినాడు. అప్పుడు హరిశ్చంద్రుడామెను

చ॥ కుదురు మెఱుంగు నిబ్బరపు గుబ్బలపై నయనంబుపూరముల్
చెదరగ నేలయేడ్చెదపు చెల్వ దురంత విషాధవేదనా
విదళిత మాననంబునను వేమఱు నాయువు శాశ్వతంబె సం
పదలు స్థిరంబులే విధి విపాకము దాట దరంబె యేరికిన్ [16]

విధి విపాకము దాట నెవ్వరికిని సాధ్యము కాదని యోదార్చినాడు. అప్పుడు చంద్రమతి కౌశికుని మాయవలననే తనకా స్థితి వచ్చినదని వివరించుచు

మ॥ ఓ మహాత్మక మిమ్ము దూఱగ యుక్తమే వివరింప మీ
రేమి చేయుదురయ్య హాటికి హెచ్చి కౌశికమౌని మా
యామయంబయి వెంట నహర్నిశంబులుఁ బాయకు
ద్దామశక్తిని నాదుకరమ్ము దాయకై వడి నుండగన్ [17]

అని తన దీన స్థితిని నిందించుకొనినది. కాలకౌశికుని మాయచేత నిట్టి యిక్కట్టులు సంభవించెనని తెలుపుటచే నామె తన భార్యగా, నాబాలుడు తన తనయునిగా గుర్తింపగలిగినాడు. కాని నిశ్చయమెఱుగక యట్టి తలంపు కలుగుటకు పశ్చాత్తాపపడి దహనమునకు మాడనిచ్చుకొనలేనిచో నీదు కంఠ సూత్రముననున్న మినుకైన గొనియెదనని పలికినాడు.

అప్పుడు చంద్రమతి తన భర్తను గుర్తించినది. ఇంతవరకు చంద్రమతి కతడు భర్తయేమోనన్న అనుమానమెచ్చటను కలుగలేదు.

ఈ విధముగా నీసన్నివేశమును శంకరకవి అతి రమ్యముగా తీర్చి దిద్దినాడు. కాని యిందలి 87వ పద్యమగు,

---

15. " " " " 86 ప.
16. " " " " 87 ప.
17. శంకరకవి. హరి. పం. ఆ. 90 ప.

"కుదురు మెఱుంగు నిబ్బరపు గుబ్బలపై నయనాంబు
పూరముల్ చెదరంగ"

అన్న పద్యము రామరాజ భూషణుని హరిశ్చంద్ర నలోపాఖ్యాన కావ్యమునందును పంచమాశ్వాసములోనే కానవచ్చుచున్నది. కాని శంకరకవి రామరాజ భూషణునికంటె పూర్వుడగుటచే రామరాజ భూషణుని కావ్యమునుండి శంకరకవి గ్రహించుటకవకాశము లేదు. అటులనే అతి సమర్థుడైన రామరాజ భూషణుడు శంకరకవి కావ్యమునుండి పద్యము నపహరించి తన కావ్యమున నిలుపుట కవకాశము లేదు. దీని ముందు పద్యమగు 86 ప. "అకటా చేరెడు నేలకుం దగదె సప్తాంభోధి దేష్టిభవ" అనుపద్యము కూడ శంకరకవిది కాదనీ ఆంధ్ర కౌముదిలో గణపవరపు వెంకటకవి పేర్కొనినాడు [18]

"వరసపు మాటల జంద్రమౌళి కవిరచన ఘటించిన హరిశ్చంద్ర కథను ధోరణిగ నకటా చేరెడు నేలకు" ననెడి మత్తేభ నాల్గవ పాదమున

రాజకుమారుడు నాజల్లె జేతనమగు పదమునకు షష్ట్యర్థమునకు రహిగ నాదేశంబు రాక యీరీతుల గృతులందు జెల్లు నొక్కడలగనుక యెచట యే యర్థమందెట్లుండెనట్టులె రచియింపగావలె రసికులకిక

అని స్పష్టముగా పేర్కొనుటచేత "అకటా చేరెడు నేలకు" అన్న పద్యము శంకరకవి కావ్యమునందలిది కానది చంద్రమౌళికవి రచించిన హరిశ్చంద్ర కథయందలిదని స్పష్టముగా తెలియుచున్నది. అంతియేగాక ఈ పద్యము నాల్గవపాద ప్రారంభమున

"..............................రా

జకుమారుండని యేడ్చె కన్నుగవ నశ్రుల్కాల్వలై పాఱగన్"

అని ముద్రిత గ్రంథములో [19] కానవచ్చుచుండనని 'రాజకుమారుడని' ఆంధ్ర

18. ఆంధ్ర కౌముది గణపవరపు వెంకటకవి. 30 పేజి ఆంధ్ర సాహిత్య పరిషత్ ప్రచురణ

19. శంకరకవి. హరి. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ చెన్నపురి 1910

కౌముదిలో పేర్కొనినాడు. జక్కని ప్రబంధ రత్నాకరము అను తన సంక లన గ్రంధమునందు కూడ చంద్రమౌళికవి "హరిశ్చంద్ర కథ" లోనిదని ఒక పద్యము వ్రాసియున్నాడు [20]

అందుచే చంద్రమౌళి కవియొకడు హరిశ్చంద్ర కథను వ్రాసెనని జక్కనయు, గణపవరపు వెంకటకవియు వ్రాసియున్నారు. పైగా జక్కన దానిని ననుసరించి ఈ కవి 1550-60 సం॥ పూర్వుకుడని తెలియుచున్నది. శంకరకవి చంద్రమౌళికవి పేరు సామ్యమునుబట్టి ఒక్కరేయను అనుమానము కలిగినను జక్కన చంద్రమౌళి కావ్యమునందలిదని పేర్కొను పద్యము శంకర కవి కావ్యమున కానరాకపోవుటచే నీయిరువురు కవులు వేరని భావింపవలసి వచ్చు చున్నది. వీరిని బట్టియే కవి తరంగిణి కారుడును ఊహించినారు [21]

"శంకరకవి గ్రంధమున విలేఖులు చాల మార్పులు గావించి యుండి రనియు అకటా! చేరెడు నేలకుందగడె" యను పద్యము శంకరకవి రచించినది కాదనియు, చంద్రమౌళికవి చారిత్రమున వ్రాసియున్నాడను ఆపద్యమును దీసి వేసి పై పద్యములను జనుపుడు ఆపద్యము చంద్రమతి పల్కినది. దాని తరు వాత "కుదురు మెఱుగు" అను పద్యము హరిశ్చంద్రుడు చెప్పినది. ఈ రెండిం టికి నడుమ నొక చిన్న వచనమో పద్యమో యుండి తీరవలయును. లేకున్న నీ "కుదురు" పద్యముకూడ చంద్రమతి పలికినట్లే యగును. "అకటా చేరెడు" అను పద్యమును దీసివేయక యచ్చటనుంచినను నీయన్వయ దోషము పోదు కావున నీ 'అకటా చేరెడు' అను పద్యమును గ్రంధమునుండి తొలగింపుడు.

ఈ పద్యము శంకరకవి రచనమా? రామరాజ భూషణ రచనమా? యను ప్రశ్నకు ఈ యిరువురి రచనము కూడ కాదు. చంద్రమౌళి కవిదని ప్రత్యు త్తర మిచ్చుట, 'ఆసత్యేన తపసా? వపసా? అను ప్రశ్నకు రెండును గాదు. 'ఆసత్యేన రజసా' అని యుత్తరమిచ్చినట్లున్నది 'అకటా చేరెడు నేలకుం'

20. ప్రబంధ రత్నావళి వేటూరి ప్రభాకరశాస్త్రి పరిష్కృతము 1918. 136 పేజి.

21. కవి తరంగిణి 9వ సంపుటము. పేజీ 203-204.

అన్న పద్యముతోబాటు 'కుదురు మెరుంగు' అను పద్యముకూడ శంకరకవిది కాదని అవి చంద్రమౌళికవి కావ్యమునందలివని పేర్కొనిరారు. అంతియే గాక శంకరకవి కావ్యమునందు 'కుదురు మెరుంగు' అను పద్యమునకు క్రింది భాగమునకున్న 96వ పద్యమగు

చ॥ "సరసిజ నేత్ర జీవితము సత్యముగాదు శరీర ధారికిన్
మరణము నిశ్చయంబు పలుమాఱగు మారుని జూచి యేడ్చిన
న్మరలునె వీని ప్రాణములు మంగళసూత్ర సువర్ణమిచ్చి నీ
వరసుతునింక్రహించు మగువా యన మూర్ఛిల్లి శోకమగ్నయై"॥

అను దానిలో 'కుదురు మెరుంగు అను పద్యభావమే కానవచ్చుటచే ఒకే భావము పునరుక్తి చేయుట శంకరకవికి తగదని నిది తప్పక చంద్రమౌళి కవి దని కవి తరంగిణికారులు భావించిరి. హరిశ్చంద్ర నళోపాఖ్యాన పీఠికలో చిన సీతారామస్వామిగారు శంకరకవికంటె రామరాజ భూషణుడే పూర్వీకుడని తలచి హరిశ్చంద్ర నళోపాఖ్యానమునుండియే శంకరకవిగాని మరి యెవరుగాని గ్రహించి యుందురని వ్రాసిరి. అంతియేగాక ఆ సందర్భమున నీపద్యభావము శంకర కవి కావ్యమున తగదని వ్రాసిరి.[22]

ఏడ్చుచున్న యామె చంద్రమతియని తెలిసిన పిదప హరిశ్చంద్రుడీ పద్యార్థమును పలికినట్లు రామరాజ భూషణుడు సందర్భపరచి యున్నాడు. ఏడ్చుచున్న యామె చంద్రమతియని తెలియక మునుపు హరిశ్చంద్రుడిట్లామెతో బలికెనని శంకరకవి సందర్భపరచియున్నాడు. కావున హరిశ్చంద్రునివంటి మహాపురుషుడామె తన భార్యయని గ్రహించినపుడు

"కుదురు మెఱుగు నిబ్బరపు గుబ్బలపై నయనాంబు పూరముల్
చెదరంగ——————"

అని యిట్లామెతో బల్కెనని చెప్పుట యనుచితముగాన పద్యము రామ రాజ భూషణుని గ్రంధమునుండియే శంకరకవిగాని వేరొకరు గాని సంగ్ర హించి యుండదగునని తోచుచున్నది. మఱియు

మ॥ "అకటా చేరెడు నేలకుందగడె సప్తాంబోధి వేష్టితవ"

22. కవి తరంగిణి 9వ సంపుటము. పేజీ 203-204.

అని దాని వెనుకనున్న పయినుదాహరించిన 'కుదురు మెరుగు' అను పద్యమునందు 'ఆయువు శాశ్వతంబె' అను వాక్యమునకు శంకరకవి గ్రంథము నందు ప్రసక్తి యగపడదు. కావుననీ సందర్భమున నలకథా పక్షమున దీనికి సందర్భముంటుటచే నిది రాజ భూషణుని కావ్యమునందలిదని వారి అభిప్రాయము అంతియేగాక చంద్రమతి ఎవరో తెలియకపూర్వము హరిశ్చంద్రుడు చంద్రమతితో,

"కుదురు మెఱుంగు నిబ్బరపు గుబ్బలపై నయనాంబు పూరముల్
చెదరగ నేల యేడ్చెదవు చెల్వ................"

అనిపలుకుట శంకరకవి కావ్యమున సమంజసముగా లేదని హరిశ్చంద్రుడు భార్యయని దెలిసిన పిమ్మట హరిశ్చంద్రుడు చంద్రమతితో పల్కినట్లు రాము రాజ భూషణుని కావ్యమున నుండుటచే నిది సమంజసమని వారి అభిప్రాయము.

కాని ముందుగా శంకరకవి కావ్యమునందలి 86వ పద్యమగు "అకటా! చేరెడు నేలకుండగడె" అను పద్యమును పరిశీలింపవలసి యున్నది. గౌరన కావ్యమునందలి ద్విపదలను గ్రహించి శంకరకవి పద్యములను రచించెనన్న అంశ మును అంగీకరించిరి. అట్టియెడ గౌరన కావ్యములోని సందర్భమున

"సకల దీవుల నేలు జనపతి పుత్రు
డకట చేరెడు నేల కర్హుండు గాడె" [23]

అను ద్విపదలు కలవు. ఎన్నో ద్విపదలను పద్యరూపమున సంత రించిన శంకరకవి యీ సందర్భములోని

"అకట చేరెడు నేల కర్హుండు గాడె" అను ద్విపద పాఠముతో తన పద్యము రచించెననుట సమంజసముగా కానుపించుచున్నది. అంతియేగాక ముందు పై పద్యమున 84వ కందము "శ్రీలున్ శైవాల జలధి, వేల వలయిత ధరిత్రి విమల యశుండె"

అను పద్య భావనలే యిందును కానవచ్చుచున్నను ఎన్నియో సందర్భ ములందు నిట్లు శంకరకవి భావమును పునరుక్తి చేయుటచే నీసందర్భమున నిది సమంజసముగానే కానుపించుచున్నది.

23. గౌరన ద్వితీయభాగం. ద్వి. 2159-60

ద్వితీయాశ్వాసమునందలి 81వ పద్యములో

"గుప్త పారావార సంవేష్టి తక్ష్మాచక్ర సంరక్షావిచక్షణుడివు
నిత్యసత్యవ్రత స్తుత్య నిరుపమాన సార గంభీర వాచవిశారదుడవు

అని శంకరకవి వర్ణించుటచేతను, పంచమాశ్వాసమునందే బాలుని ఆరణ్యమునకు పంపుటకై చంద్రమతి విలపించు సందర్భమున [24]

చ॥ "అకటకటా! విహీన దయనర్భకనిన్నును జూచి కాలకౌ
శికులకు రోషభంగిఁబని చెప్పంగ నేగతి జిహ్వయాండెఁగాఁ
నకు నివుకీవు పోయిన మనంబున ధైర్యము నిల్ప నేర్తువే
నికచప యోజ తుల్యముఖ విభ్రమ భాను సమప్రభానిదే"

అనుపద్యము నీభావము కలిగి యుండుటచే నిది శంకరకవి పద్యమనియే తలంపవలసి వచ్చుచున్నది. తదుపరి నెలకొన్న "కుదురు మెఱుంగు నిబ్బరపు" అను పద్యము పరిశీలించినచో దీనికి మూలమే సందర్భములో గౌరన ద్విపదలలో కానరాదు. గౌరన కావ్యమున

"అకట చేరెడు నేల కర్హుండుగాడె" అను ద్విపద తరువాత
"నేనేమి సేతు పన్నిన ముని మాయ
నావెంట దతికొని తలచి పోనీక
పట్టి యీగతి నేలపై నిడి కాల
బెట్టి ప్రాముచు బుసపెట్టు చుండగ" [25]

అని వర్ణించబడినది. శంకరకవి కావ్యమున "కుదురు మెఱుంగు అను పద్యమును తీసివేసినచో తదుపరి వెలసిన నీ పద్యము

"ఓ మహాత్మక మిమ్ముదూరగయుక్తమే వివరింప మీ
రేమి చేయుదురయ్య మాటికి హెచ్చి కౌశిక మౌని మా
యా మయంబయి వెంట వెంట నహర్నిశంబులు బాయకు
ద్దామ శక్తిని నాదు కర్మము దాయకై వడినుండగన్" [26]

---

24. శం. హరిశ్చంద్ర నలోపాఖ్యానము పం ఆ. 20 ప.
25. గౌరన హరి. ద్వి. ద్వి. భా. 2160-64.
26. శంకరకవి వా. ప్ర. ఆ. 90 ప.

పైపద్యము గౌరన ద్విపదకనుగుణమే. కాని "కుదురు మెఱుంగు" పద్యభావము కాని, శైలి కాని శంకరకవికి క్రొత్త కాదు. అంతకంటెను గంభీరములైన పద్యముల నతడు రచించి యున్నాడు కావున పద్య శైలిని బట్టి శంకరకవిది కాదనుట సమంజసము కాదు. సందర్భమును బట్టి కూడ నిది సమంజసముగనేయున్నది. హంసనాళి తన భార్యయని తెలియక మునుపే హరిశ్చంద్రుడు పరాయి స్త్రీని చూచి, "కుదురు మెఱుంగు నిబ్బరపు గుబ్బలపై నయనాంబు పూరముల్ చెదురుచున్నవని ఏకపత్నీవ్రతుడును, సత్యసంధుడైన హరిశ్చంద్రుడు పరాయిస్త్రీని చూచి యట్లు పలుకుట సమంజసముకాదని తలంచినను క్రింది పద్యమునందును "గంధగజేంద్ర సమానగామినీ" అని పలుకుటచేతనే నా భావముననుసరించినిది అసమంజసమనుట కవకాశము లేదు. రామరాజ భూషణుని కావ్యమునందు కూడ నీపద్యము కానవచ్చుటచేనిది రామరాజ భూషణుననుసరించి శంకరకవి కావ్యమున ప్రమాదవశమున ప్రవేశపెట్టబడెనేమో ననిపించుచున్నది.

మొత్తము మీద శంకరకవి కావ్యము మిక్కిలి ప్రౌఢమై రసమయమై, గౌరనకనువాదకావ్యమైనను తన రచనా నైపుణ్యములో మొదటి పద్యకావ్యముగా తెలుగు సాహిత్యమున హరిశ్చంద్రుని కావ్యమును తీర్చిదిద్దిన ఘనతను దక్కించుకొనినాడు. ఆరుద్రగారు సమగ్రాంధ్ర సాహిత్యములో శంకరకవి కావ్య సరళిని ఈ క్రింది విధముగ ప్రశంసించిరి.[27]

"శంకరకవి కవిత్వములో నిజంగా పదాలు వాటంతటవే వచ్చిపడినట్లుటాయి. పద్యం నీటి ధారలాగ పారుకుంటూ పోతుంది. ఇతడు వ్రాసిన వెయ్యి పైచిలుకు పద్యాలలో ఏ ఒక్కటీ కుంటదు. కథ ఎక్కడా ఆగదు. మహాకావ్య లక్షణాలు తెచ్చిపెట్టుకొందుకు అష్టాదశ వర్ణనలు గుప్పించాలనే తాపత్రయము శంకరకవికి లేదు. అయితే యిందులో శంకరకవి ప్రయోజకత్వం కొంచెం తక్కువ. గౌరన ద్విపదకావ్యాన్నే అతడు ముక్కుసూటిగా అనుసరించినాడు. ద్విపదకావ్యంలో లేని భావాలు స్వల్పమే"

ఈ విధముగా పరిశీలించినచో శంకరకవి కావ్యము గౌరన కావ్యానుసరణీయమైన రసపోషణలో, వర్ణనలో స్వతంత్రశక్తిని నిలుపు ప్రబంధ రూపమున వెలసిన దనుటతిశయోక్తి కానేరదు.

---

27. సమగ్రాంధ్ర సాహిత్యం 8 ఆరుద్ర పేజీ 70.

హరిశ్చంద్రోపాఖ్యానము

—కంచివీర శరభకవి

శంకరకవి 'హరిశ్చంద్రోపాఖ్యాన' ప్రబంధము తర్వాత పేర్కొనదగిన హరిశ్చంద్రోపాఖ్యాన ప్రబంధము కంచివీరశరభకవి హరిశ్చంద్రోపాఖ్యాన ప్రబంధమని చెప్పవచ్చును. కథాగమనమందును నీ రెండు కావ్యములు కవలల వలె విరాజిల్లుచున్నవి. శంకరకవి కావ్యమందలి పద్యభాగములను, సమాసములను గూడ గ్రహించి శంకరకవి కావ్యమునకు ప్రతి రూపమువలె తీర్చిదిద్దినాడు. అంతియేగాక గౌరనతోపాటు నీయిరువురును శైవులగుట విశేషము.

ఈతని హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యవతారిక ననుసరించి ఇతడు కాశ్యపస గోత్రుడు, ఆపస్తంబసూత్రుడు[1] తిమ్మయామాత్యుడీవంశమునకు మూలపురుషుడు[2] శోభగాద్రీశుడీతని తండ్రి[3]

---

1. కలచి వీరశరభకవి ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరి, మద్రాసు.
2. చ॥. వనజ భవోపమాన పటువై భవ దివ్యతపః ప్రభావస
   ద్గుణనిధియై సమస్తముని కుంజరుడై కరుణా సమగ్రుడై
   ఘన బలుడై జగజ్జనకారణుడై తగు కాశ్యపాఖ్యాన స
   మ్మని పతి గోత్ర కర్త యన మోదము జెందు శుభాన్వయంబులన్ 30

   క॥. వెలయ దదీయ క్రమమున
   సలలిత గతి చెందివంససన్మణియనగా
   గలిగె జగద్హితంబై
   కవితాపస్తంబ సూత్రకల్పన యనగన్

   ఉ॥. సత్యసమాన లోలుడతి సాదుసుహృద్గణ బందుమిత్రసాం
   గత్య విహార చారుతర కౌతుక భూరి దయావిశాలుడై
   మాత్య వరణ్యుడారాజ్య నమాన్యుడ గణ్యవదాన్యవైభిరిన్
   చిత్య కథావినోద పరిశీలుడనం చెలువందుతిమ్మయా
3. కంచివీరశరభకవి హ. అవతారిక ప. 36,37.

శ్రీపతి పండితారాధ్య వంశరత్నమగు వీరనారాధ్యుని పుత్రికయగు గురువమాంబ ఈతని తల్లి. వీరభద్రుడు, సూర్యమంత్రి, అయ్యన మంత్రి అని యీతనికి మువ్వురు సోదరులు[4] ఇవటూరి పర్వతారాధ్యుడీతని కులగురువని ఈ క్రింది పద్యములో పేర్కొనినాడు.[5]

తే॥. "పరమ శైవ ప్రభావ సంపన్నులగుచు
ధరణి జెలువొందు మత్కుల గురువరేణ్యు
లన ఘవివటూరి పర్వతారాధ్య ముఖ్య
జనుల సేవింతు సద్భక్తి ననుదినంబు"[6]

అంతియేగాక పూర్వక విస్తుతిలో శ్రీపతి పండితారాధ్యవంశ శ్రేష్ఠుడైన తన మాతామహుండగు వీరనారాధ్యుని గూడ ప్రణతింతునని పేర్కొనుట విశేషము. వీరశైవుడైన యీ మహాకవి యైదాశ్వాసములు కలిగిన తన కావ్యమును

శా॥. "వాలాయంబరి షట్కయుక్తై కుటిల వ్యాపార మూహించెదు
ష్కాల క్షేపము జేయుకంటె తన శక్యంబైన చందంబు వీ
వేలారులో గణియించునట్లు జగతిన్ విఖ్యాతి వాటిల్లగా
మేలిసేరెడు భవ్యకావ్యమిది నిర్మింతుం బ్రమోదంబునన్"[7]

అని సంతోషముగా రచించి శ్రీశైల మల్లికార్జునస్వామి కంకితము చేసినాడు[8]

పూర్వకవిస్తుతిలో నందరివలెనే సంస్కృత కవులగు వ్యాసవాల్మీకి కాళిదాసులను మాఘభవభూతులను ప్రస్తుతించి ఆంధ్రకవిత్వ సాహిత్య కళాధురీణులగు నన్నయ తిక్కన, యెఱ్ఱన భాస్కర సోమ, భీమ, శ్రీనాథులను ప్రణుతించెను. కాని అందు గౌరనను గాని శంకరకవిని గాని యెచ్చట పేర్కొనలేదు. కాని అందు

4. అవతారిక ప.89.
5. వీరహ అవతారిక 13 ప.
6. " " 15 ప.
7. " " 17 ప.
8. " " 27 ప.

క॥. "నానావిధ విద్యానిధి
శ్రీనాథ కవీంద్రుఁ మున్ను సేవింపుచు స
న్మానంబున ధర గల్గిన
వీనకవి శ్రేణి గొల్పి వేడ్కవహింపన్" [9]

అని శ్రీనాథుని పిమ్మట పోతనను కూడ పేర్కొనక తదుపరి కవులను నవీన కవులని పేర్కొనినాడు. అందుచే శ్రీనాథుని తరువాత వెలసిన కవులందరాతని కాలమున నవీన కవులని తలంచిరని భావింపవలసి వచ్చుచున్నది. గౌరనాదులు కూడ నవీనులే అంతియేగాక తన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యరచనకు కడంగుచు నీకవి తాను విద్వదను గ్రహంబు గ్రహించి పూర్వము ప్రబంధముగా హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమును నిర్మించిన కవులకంటె మెరుంగు పెట్టినట్లు రచించెనని ఈ క్రింది వచనములో పేర్కొనినాడు.

"విద్వదను గ్రహంబు గైకొని మున్ను ధరిత్రీ మండలంబున పుండరీకాక్షుండు సాక్షాత్కరించిన విధంబున భానువంశపయోధి సుధాకరుండగు హరిశ్చంద్ర మహా సార్వభౌము సద్గుణ సంఘాతంబు లెక్కింప విధాతకైన శక్యంబు గాదని మనంబున గణితుంచి యందంధ కొందరి కవిజనోత్తముల నందంబు వాటిల్లి రూపించి తన యోపిన విధంబుతోడ నన పద్య గద్య పద్యాధిక ప్రబంధ బంధురంబుగా రచియించిన తెరంగు కంటె మెరంగు వెట్టినట్లు భవ్యంబగు నిమ్మహా కావ్యంబు నిర్విఘ్న కరంబుగా".

ఇందు గద్య పద్యాత్మకముగా ప్రబంధరీతిని హరిశ్చంద్రోపాఖ్యానమును రచించి కవి 'శంకరకవియే' కాని శంకరకవి కథాంతమందు హరిశ్చంద్రునకు పుండరీకాక్ష యుక్తుండైన శివుడే ప్రత్యక్షమైనట్లు పేర్కొనెను. కాని కేవలము పుండరీకాక్షుడు ప్రత్యక్షమైనట్లు వర్ణింపలేదు. [10] మారన మార్కండేయపు నందు మాత్రము విష్ణువును ధ్యానించుచున్న నా రాజుకు సకలదేవతలు ప్రత్యక్షమైనట్లు వర్ణించెను. [11] వీరికంటెను అన్యులెవరు శంకరకవి ముందుగా నీ కథను చేపట్టినట్లు కానరాదు. కాని మల్లారెడ్డి శాట్చక్రవర్తి చరితము హరి

9. కంచివీరశరభ కవి హరి. అవతారిక ప 12.
కంచివీర శరభకవి హరి. అవతారిక వ 22.
10. శంకరకవి హరి.పం.ఆ.ప 170 పక్షీంద్రదధ్వజ పద్మజ ప్రముఖ

శ్చంద్రనలోపాఖ్యాన కావ్యములున్నను నీకవి తగిన విధముగా పేర్కొనక పోవుటచే ఆకావ్యమునందలి కథలనుటకవకాశములేదు. అంతియేగాక ద్విపద హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యకర్తయగు గౌరన నెచ్చటను శంకరకవి వలెనే కీర్తింపక పోవుట విచిత్రము. అందుచే గద్యపద్య ప్రబంధములను బహువచనము వాడుటచే శంకరకవి కావ్యముతో బాటు మారన మార్కండేయ పురాణకథను కూడ తలంచుట కవకాశము కలదు. అందుచే శంకరకవి కంటె శరభకవి నవీనుడు, పూర్వకవి కావ్యములకంటెను మెరుంగు పెట్టినట్లు తన కావ్యరచనము కావించెదనని చెప్పిన కావ్యమును మనోహరముగా రచించెను. కాని శంకరకవి కావ్యముతో పోల్చిచూచిన దానికి ప్రతిరూపము వలె కానవచ్చుచున్నది. కాని దానికంటె రమ్యతరముగా కానరాదు. కాని శంకరకవి కావ్యము కంటెను సంస్కృత సమాసములతో ప్రౌఢముగా కానవచ్చుచున్నది. ఆశ్వాసాంత గద్యమువలన కూడ నీతని గూర్చి తెలుసుకొనుటకు వీలులేక "ఇది శ్రీమత్సాంబ శివ కరుణా కటాక్ష లబ్ధ కవితావిధేయ వీరశరభ నామధేయ ప్రణీతంబైన హరిశ్చంద్రోపాఖ్యానంబునందు ప్రథమాశ్వాసము[12] అను మాత్రమే వ్రాసియున్నది. ఈతడెచ్చటను కంచివీర శరభ కవినని కావ్యములో పేర్కొనలేదు. కాని ఆతని నివాసస్థానమేదియో కూడ తెలియరాదు. అందుచే 'కంచి' ఆతని గ్రామమేమోయని తలచినచో కంచి వీర శరభకవి అయ్యెనని ఊహింపవలసి వచ్చుచున్నది. బ్రౌనుదొర అట్లు పేర్కొనుటచేతనే పూండ్ల రామకృష్ణయ్యగారంగీకరించిరని పేర్కొనిరి.[13]

గౌరన శంకరకవి కావ్యములననుసరించి యీతడు నైమిశవనమందు విశాల రసాల చ్ఛాయలో విశ్రమించియున్న ధర్మరాజాదులతో మార్కండేయమహర్షి ఈ కథను చెప్పుచున్నట్లు వర్ణించినాడు. ప్రవేశించుచున్న మార్కండేయ మహర్షిని తగినవిధముగా వర్ణించుటయేగాక తన శివభక్తిని ప్రదర్శించుచు శివ స్మరణ చేయుచున్నట్లు వర్ణించినాడు.

సీ॥ కమనీయ పటు జటా గరిమంబు శోభిల్లి
భసితాంగ రాగ సంపద వహింప

12. కవితరంగణి కృష్ణమయ్య సంపుటము
13. శరభకవి హరి. ప్ర ఆ. గద్యము.

న సమానరుద్రాక్ష హారావళి పెనంగ
కుశ పవిత్ర నిరూఢి కొమరు మిగుల
లాలితస్ఫటికాక్ష మాలిక వెలయంగ
వరమృగాజిన మొక్క వలన మెరయ
దండకమండలు దండ వైఖరి చెల్వు
చతురత్వమున శవిస్మరణ మీద
కన్నుగవ కెల్లనుదయ భాస్కరుడనంగ
రూఢి జెన్నొందు నభినవ రుద్రమూర్తి
యనుచు వారల సందియంబంద జేయు
మునుల మఱ్ఱాత యగునొక్క ముసలి తపసి [14]

జటధారియైన ఆ ముసలి తపసి రూపురేఖా రూపమును వర్ణించి మునుల మఱ్ఱాతయగు ముసలి తపసియని పేర్కొనుటచే అంతముసలి యగుటచేతనే సమస్త విషయములను ఎఱింగిన వాడగుటయేగాక ఆతని చిరకాల తపోమహిమను వెల్లడి చేసినాడు. ఈ పద్య భావము శంకరకవి కావ్యమందెచ్చట గలదో అచ్చటే వర్ణించినను వర్ణనలో కొంత భేదము కానవచ్చుచున్నది. శంకరకవి కావ్యమున కూడ సీస పద్యమే కలదు.

సీ॥ భసిత త్రిపుండ్రాంక ఫాల భాగము తోడ
రుద్రాక్ష మాలిరుచుల తోడఁ
బల్లవారుణ జటా సటల భారము తోడ
నవ్య ఫలాశ దండంబు తోడ
నుత్తమ వ్యాఘ్రాజి నోత్తరీయము తోడ
రమణీయ దర్భాంకురంబు తోడ
నతి నిర్మల స్ఫటికాక్ష సూత్రముతోడ
ధవళ యజ్ఞోపవీతముల తోడఁ
బుణ్య కల్లోల సత్యంబు పూర్ణ ఘనక
మండలువు తోడ వినయ సంపదలు పొదలఁ

14. శరభకవి హరి.ప్ర.ఆ. 6 పద్యం.

గదిసి భజియించు వర శిష్య గణము తోడ
గరిమ నేతెంచె బాండ వాగ్రజుని కడకు" [15]

అని శంకర కవి వ్రాసిన పద్య భావమునే మార్చి 'ముదుసలి' అని కల్పించి శరభకవి తన రచన కావించినాడు. ఈ విధముగా పరిశీలించినచో నీ రెండు కావ్యములకు భేదము కానరాదు. కథాగమనమందును శరభకవి శంకర కవిని పూర్తిగా అనుకరించుటచే శంకరకవి కావ్యములో నెచ్చట ఏది వర్ణింప బడెనో శరభకవి కావ్యమున అదే కలదు. అట్లు ఏతెంచిన మార్కండేయ మహర్షిని జూచి యెదురేగి సత్కరించిన పిమ్మట ధర్మతనూభవుడా మహాత్మునితో.

చ॥. "పురుష వరేణ్య మున్ను చనిపోయిన మానవ నాధకోటిలో
గురుతర రాజ్యసంపదలు గోల్పడి ఘోర విపత్పరంపరన్
దిరిగి జగంబెరుంగ ఘనదీనత లారడి బోవ జేసి క్ర
మ్మర ధరయేలినట్టి జనమాన్యుడొకండు గలండె తెల్పుమా [16]

అని పలికెను. గౌరన కావ్యము ననుసరించి శంకరకవి తన కావ్యములో

ఉ॥. కావున దొల్లి మీరరసి కాంచిన యట్టి నృపాల కోటిలో
నీవసుధా స్థలిం దొలుతనే మఱి రాజ్యము కోలుపోయి మో
దావహ లీలనగ్రమ్యుఁ బ్రజాభినుతి ధర నేలినట్టి ధా
త్రీవరునాన తీవలయు దేట పడం గృపతో మునీశ్వరా [17]

అని వ్రాయబడియున్నది. పైరెండు పద్యములును వృత్తములే. ఒకటి చంపకమాల రెండవది ఉత్పలమాల. రెండిటి భావములు పదములు కూడ నొక్కటిగనే యున్నవి. ఇట్టి పోలికగా శరభకవి తన రచనను కావించినను తదుపరి అయోధ్యానగర వర్ణనములో శంకరకవి కావ్యమున కానరాని విధముగా ముక్తపద గ్రస్తాలంకారముతో సీసమును మనోహరముగా నడిపించినాడు.

సీ॥. మోక్ష దాయకము న్నిన్న దగువీడు
వీడని చెలువంపు వేగు చుక్క
చుక్కల దొర మేనసోకు మేడల తీరు

---

15. శంకరకవి. హరి. ప్ర.ఆ.75 ప.
16. శరభకవి. హరి.ఆ.1. 19.
17. శంకరకవి హరి.ఆ.1.81.

తీరన బహురత్న దీప సమితి
మితిలేని సంపత్సమేతంబు గలపట్టి
పట్టి చూడంగ పెంపైన వాడు
వాడని పూవుల వసిస తోటల చాలు
చాలని సిరిలేని జాలి మంద
మందమతులెందు లేని ధర్మార్థ సిద్ధి
సిద్ధమే ప్రొద్దు యాచక శ్రేణి దండ
దండనాయక శతకోటి దనరు కావు
కాపురంబునకు దనరయోధ్యా పురంబు"[18]

ఈ విధముగా నచ్చటచ్చట వర్ణనా భేదము మాత్రమే శరభకవిలో వేరుగా కానవచ్చుచున్నది. ఆ వర్ణన మైనను అర్థవంతమై, ప్రౌఢమై ప్రబంధ రీతిని కొనసాగినది. ఒక కవిని బోలి మరొక కవి రచించుట దుర్లభము శంకర కవి ననుసరించి శరభకవి తన కావ్యరచనను సాగించినను రచనలో నొక ప్రత్యే కత కానవచ్చుటలేదనే శరభకవి కావ్యమంతటి స్థానము సంపాదించినది.

అయోధ్యానగరవాసినులను చక్కని ఉత్ప్రేక్షాలంకార యుక్తముగా వర్ణించినాడు.

తే॥ ధాతతనదు పంజెల్ల ధారవోసి
పాదల శృంగార వనరాశి పోగు జేసి
పంచశరుడెచ్చరింప నిర్మించె ననగ
తీరు జూపట్టె పురపు రంధ్రీ జనంబు"[19]

ఇందు పంచశరుడు హెచ్చరించుట చేత బ్రహ్మయిట్లు నిర్మించెనని వ్రాయుటలో నూతనత్వము కానవచ్చుచున్నది.

ఇటులనే హరిశ్చంద్ర, చంద్రమతి ఆది వర్ణనలు, ఇంద్ర సభాది వర్ణనములు కొనసాగినవి. ఇంద్రసభలో కొలువు దీరి యింద్రుడుమునులను జూచి.

క॥ అనయంబు జగత్త్రయమున
మునుకొని వరుసం నృపాల ముఖ్యులలోనన్

18. శరభకవి హరి.ఆ 1.23 శరభకవి హరి. ఆ 1 30ప.
19. శరభకవి. హరి.ఆ.1.30 ప.

వినుతింప పలికి బొంకని

జన నాథుండా కడుగలడె సన్మునులారా"[20]

అని పలికిబొంకని జననాథుడు కలడేని పేర్కొనమని అడిగెను. అప్పుడు మునీశ్వరులందరు తమలో తామె మూకలై కొంత తడువు చింతించి,

"మనసుగలంగ బారనను మానము మీర నూరకుండిన

ప్పని దెలియంగ లేక తెరపై తెరపై తగు బొమ్మలోయనన్[21]

మిన్నకుండిరి. గౌరన కావ్యమందలి రమ్యత వేరుగనుండగ శరభకవి వేరుగను నిట్లు వర్ణించినాడు. చెప్పవలసినదంతయు నారెండు పద్యపదములలోనే కలదు. ఇంద్రుడడిగిన ప్రశ్నకు సమాధానమీయవలసిన బాధ్యత మునీశ్వరులపై కలదు. అందులకే బాగుగా ఆలోచించిరి. కాని విసుగు వచ్చి సమాధానము చెప్పజాలక తెరపైన బొమ్మల వలె నుండిరని రమ్యముగా వర్ణించినాడు. మూలమందలి వర్ణన మార్చినను అర్థగాంభీర్యముతో వర్ణించుట శరభకవి ప్రత్యేకత.

ఇటులనే వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదములందును పూర్వ కావ్యాను సరణీయమే గాక పద్యములను ముందువెనుకలకు మార్చినాడు. అంతియేగాక వాదోపవాదనలు వశిష్ట విశ్వామిత్రుల శపథములు కూడ శంకరకవి కావ్యము ననుసరించి వర్ణింపబడినవి. విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని కొలువు ప్రవేశించి వెలలేని ధనము కోరదలచి

సీ॥ హర్షించి మేఘనాకర్షించి మది నెంచి

వెసవారి బిందువు వేడినట్లు

యిచ్చ మెచ్చగ కోర్కె నిచ్చు వేలుపుటావు జేరి

గుమ్మెడు పాలుకోరినట్లు

తరి వోని నెరికల్ప తరువాటి కడకేగి

పసిగాయ కాంక్షించి కొసరినట్లు

మెండైన తగుపైడి కొండ దండన జేరి

వడితోడ నాక పీసమడిగి నట్లు

---

20. శరభకవి.హరి.హరి. ప్ర.ఆ.ప 63 ప.64.

21. శరభకవి హరి.ప్ర.ఆ 137,138.

భూరి గుణ సాంద్ర నీవంటి భూత లేంద్రు
నల్పదానంబు వేడెనవ ధరింపు
కోరి నే జేయ యాగంబు కొరతదీర
ధనము నేడిమ్ము వివరింపు దాని విధము.

ఉ॥ ఏనుగు నెక్కి మానవు డహీన జనంబున నిక్కి చక్కనౌ
మాణిగమంగుళీయుగ సమస్థితిగా నెగమీటినంత వెం
పైనా పదారు వన్నెగల బంగరుతో దగురాసి చేసి యీ
దాన మొసంగి తేని క్రతు తంత్రము ధీరు ధరావతోత్తమా"

పై సీసపాదమందలి "వేలుపు టావు జేరిగుమ్మెడుపాలు కోరినట్లు" [22] అనుపాదము శంకరకవి కావ్యమునుండి "కల్పతరువాటికడకేగి పసిగాయ కాంక్షించినట్లు" అనుపాదమును గౌరన కావ్యము [23] నుండి గ్రహించి మిగిలిన పాదములను తాను కల్పించి వర్ణన కావించినాడు కోరిన దానములో పదారు వన్నెగల బంగరు రాసి దానము చేయవలసినని శంకరకవి కావ్యమున పేర్కొనలేదు. దీనిని శరభకవి కల్పించి శంకరకవి కావ్యమున కందపద్యములో వర్ణించిన దానిని ఉత్పలమాల పద్యములో కూర్చినాడు. ఈవిధముగా జూచినచో కొన్నిచోట్ల శంకరకవి భాగములనే గాక గౌరన ద్విపదనుండి కూడ గ్రహించెనని చెప్పవచ్చును.

పాత్రపోషణము నందును పూర్వకావ్యానుసరణీయముగనే సాగించినాడు. కోరిన విశ్వామిత్రుడు ధనమును రాజుకడ వదలి వెడలిపోవ హరిశ్చంద్రుడు కౌశికుని కోపమునకు వెరచుచుండినట్లు గౌరన కావ్యమున వర్ణింపబడియుండ శంకరకవియు శరభకవియు కూడ నట్లే వర్ణించి అరణ్యమునకు వేటకేగి అచట వశిష్ఠుని ప్రేరణచే గాధేయుని తపోవనంబును ప్రవేశింపరాదని తలంచియు మాయలేడి కల్పనచే విశ్వామిత్రాశ్రమము చేరి అచ్చట బోనులోపడిన పులివలె విచారించుచుండ నీతి కుశలుడైన మంత్రి రాజునకు ధైర్యముపదేశించినాడు.

---

22. శంకరకవి హరి. ప్ర. ఆ. 199. తే॥ వేలుపుటావును గుమ్మెడు పాలడిగెడు రీతి

23. గౌరన ద్వి. ప్ర భా. 231 ద్వి "కల్పవృక్షము జేచి కాయడినట్లు".

తే॥ లలితఫలమూల దళజాలానిలము లెసగ
నసుభవింపుచు నిజ గాత్ర యాత్ర నడపి
మోదమును డెందు తాపసముఖులైన
వారికేటికి మనతోటి వైరమనఘ [24]

అని సర్వసంగ పరిత్యాగులైన మునులకు మనతోడి వైరమెందులకని తెల్పి హరిశ్చంద్రుని తండ్రియగు త్రిశంకుని విశ్వామిత్రుడు కాపాడిన విషయము మరల జ్ఞప్తికి తెచ్చెను. ఈ విధముగా మంత్రి పాత్ర రాజునకనుగుణముగా తీర్చి దిద్దబడుటయేగాక చంద్రమతి పాత్రయు తీర్చిదిద్దబడినట్టి గౌరన శంకరకవి యాది పూర్వకవుల ననుసరించి యథాతథముగా నిందు శరభకవి వర్ణించినాడు. కలచే కలత చెందిన రాజునకామె చేతి కడియమూడ్చి రక్షగా కట్టుటయేగాక ఆతని మించిన నిశిత దృష్టిని ధీరత్వమును నామె యందు పోషించినాడు. కలలోని సర్వవిషయము లెరింగించి విచారించుచున్న రాజుతో తాను అంతరంగమున కౌశికు మాయ భయపడుచున్నను అది తెల్పినచో మరింత కలత చెందునని పైకి ధైర్యముగా పలికినది.

చ॥ అనుటయు మానసీ మణి మహాశసవీనుల సోకినట్లు నె
మ్మనము గలంగబార ననుమానము జెందిన మానవేంద్రుడే
మని భయమందు నోయని నిజానన మల్లన వాంచి ధైర్య సం
జనిత వచః ప్రభావ నిలసద్గతిచే వివరించి నేర్పునన్ [25]

అట్టి నేర్పుతో నామె కలయంతయు కౌశికుని మాయయని వివరించిన అట్టి సమయమున రాజును మంత్రిని మించిన ప్రతిభ ఆమెలో ప్రకాశించుచున్నది. అటులనే మాతంగ కన్యల మాయలో మునిగిన రాజునకు వారి మాయావేషము వివరించి హరిశ్చంద్రునకు కర్తవ్యము గుర్తింపజేసినది.

పాత్రపోషణముతో పాటు శరభకవియు వర్ణనలో నూతనత్వము చూపించినాడు. మాతంగకన్యల మాయా సృష్టిని వర్ణించుటలో తన ప్రావీణ్యము చూపినాడు.

---

24. శరభకవి. హరి ద్వి ఆ. ప. 114.
25. శర॥ హ. ద్వి. ఆ. 129 ప.

సీ॥ కరమొప్పు కురులందు కౌటిల్య భావంబువారక బొమలందు వక్రతయు
తెలియ నాపల్యంబు దెగడు గన్నులయందు ఘనుఘనరాగంబు
మోవులందు
వరుసకౌటిల్యంబు వక్షోజముల యదు వెలుచ నెన్నడు మందు బీద
తనము
పటుసమున్నత గర్వభావంబు కటియందు మానితగతి యందు మంద
గుణము.

తే॥ "చక్క మేనెల్ల నొచ్చె మింతయును లేక
మహా జగన్మోహనాకార మహిమతోడ
నలరు విలుకాని జిగి మావులను మతంగ
కన్యలిరువుర బుట్టించె గాధి సుతుడు [26]

ఇందు వారి అందిముతో బాటు వారిలోని కుటిల వక్రతను కూడ వర్ణించినాడు. కురులలో కౌటిల్యమనగా వంకర కురులు కలిగియుండుట, కనుబొమలలో వక్రత వారి అందమునే తెలుపు చున్నను, వారికౌటిల్యము కురులయందు వారి వక్ర బుద్ధి కనుబొమల యందును వర్ణించి వారి కపట తనము నెత్తి చూపినాడు. ఇటులనే కధాంతమందు చంద్రమతి తనయుని శవమును భుజమున నిడుకొని శ్మశానమున కేగి విలపించుచుండ హరిశ్చంద్రుడు మబ్బు దెస జిక్కిన మేలగు చంద్రకళ తెరంగున" నుండిన చంద్రమతిని సమీపించెను. అప్పుడు చంద్ర మతి కలవరపాటును శరభకవి అత్యద్భుతముగా వర్ణించినాడు.

చ॥ "నిలచిన తేరిచూచి తరుణీమణి నివ్వెరపాటు దోపగా
కళవళ మంది మేను వణకంగజను దోయి జలంబు జారగా
తొలగు పయిట దిద్దుకొను తొయ్యలితోడ నరేంద్రుడాడెనో
అలన భయంబు మాని నిజ లక్షణమంతయు దెల్పునీవనన్"

26. శరభకవి హ, ద్వి. ఆ. ప. 145

ఆ॥ శిరము గదియవంచి చెక్కిట చేయిబూని
కన్నుదోయి నశ్రుకణము లొలుక
మొలసి నేలయడుగు వెను వ్రేల వ్రాయుచు
దయ జనింప బల్కె తరళ నయన" 27

భర్తను గుర్తింపక పోయినను అతని తమా విలాసమునకు నివ్వెరపాటు చెందుచు అతని ప్రశ్నకు తన దుఃఖస్థితినెట్లు చెప్పవలయునో తెలియని యామె శిరము వంచి చెక్కిట చెయిబూని, కన్నుదోయి నశ్రుకణములొలుక పలికినది. పరపురుషుడగుటచే తలవంచినది తన దీన స్థితికే కంటనీరు బెట్టి తనస్థితి చెప్పజాలక పెన్వ్రేల నేల్వ్రాయుచు నిలువబడినది.

ఇట్టి వర్ణనలు పూర్వకావ్యములందు కానవచ్చుచున్నను శరభకవి వానికి మెరుగులు దిద్ది సహజ సుందరముగ వర్ణించినాడు.

ఇటులనే ప్రథమాశ్వాసాంతము నందలి సూర్యాస్తమయ, చంద్రోదయ సూర్యోదయాది వర్ణనము లత్యద్భుతముగా వర్ణింపబడినవి

సీ॥ "అపర దిగ్భామినికై ప్రాగ్దిశాకన్య బంపెడునును గెంపు పళ్ళెమనగ
హరి తండవార్భటినందరి జారిన దిగ్విభాసురంబగు మేని పతకమనగ
రూపింప వలరాజు తూపులు మొన గూర్పచాయదిద్దిన ఘనసారమనగ
గగనాంగనాకర గ్రస్త నిస్తుల రత్న సావర్ణ ముద్రికా చక్రమనగ"

తే॥ "అలకి చదలేరు జలరాసికై తలంచి
కాన్కగా బంపు సౌగంధి కంబనంగ
కోరికెలు నిండ పడమటి కొండదండ
మెండుకొని యుండె తీవ్రాంశు మండలంబు" 28


అని చక్కని ఉత్ప్రేక్షలతో సూర్యాస్తమయమును వర్ణించినాడు. తదుపరి చీకటిని వర్ణించుచు హరిశ్చంద్రుని సత్య కళారూప వైఖరిని కను వేడ్కతో దేవకామినులు నివ్వెరపడి చూచుచుండ వారి నేత్రకనీని కలచే చీకటి వ్యాపించినదని వర్ణించినాడు.

---

27. శరభకవి. హ. ద్వి. ద్వి. ఆ. ప. 145.
28. శరభకవి. హ. ద్వి. ఆ. ప. 19, 22

చ॥ పరగ త్రిశంకు నందనుని భాసుర సత్య కళాపరూపమై
ఖరి గనువేడ్కతోడ సురకామినుల-ద్భిపదంబు నందు ని
వ్వెరపడి చూచు చుండ నతి విశ్రుత నేత్ర కనీని కారుచుల్
ధరణీతలంబునిండెనన దట్టము గాగను పట్టె చీకటుల్

ఈ వర్ణనము శంకరకవి కావ్యమున కానరాదు. అంతియేగాక ప్రథమా శ్వాసాంతమందు శంకరకవి సూర్యాస్తమయాది వర్ణన చేయ శరభకవి ద్వితీయా శ్వాస ప్రారంభమునందీ వర్ణన కావించినాడు. కథాంతమందును శంకరకవి ననుసరించియే ఈతడు సకలదేవతా గణములతో శివదర్శనము కావించి అయో ధ్యకు రప్పించి రాజ్య పట్టాభిషేకము కావించినాడు. శంకరకవి కావ్యానుసర ణీయమైనను శరభకవి వర్ణనలో నొక ప్రత్యేకత కానవచ్చుచున్నది.



హరిశ్చంద్ర నలోపాఖ్యానము

ద్వ్యర్థి కావ్యము

—రామరాజ భూషణుడు

ప్రబంధ యుగమున వెలసిన నూతన సాహిత్య ప్రక్రియలలో ద్వ్యర్థి కావ్యము విశిష్టస్థానము నందుకొనినది. ఇది వర్ణనాయుతమై రసమయమై మహా ప్రబంధమగుటయే గాక రెండు కథలను జోడించి తీర్చిదిద్దబడుట విశేషము. పింగళి సూరనామాత్యుడు తన ద్వ్యర్థికావ్యమైన 'రాఘవ పాండవీయము' నందు శాంతరస ప్రధానమైన రామాయణ భారత కథలను జోడింప రామరాజ భూషణుడు తన హరిశ్చంద్ర నలోపాఖ్యాన కావ్యమునందు వీర, శృంగార రస ప్రధానములైన హరిశ్చంద్ర నల కథలను జోడించి తన ప్రజ్ఞా పాటవము ప్రదర్శించినాడు.

తన ద్వ్యర్థి కావ్యమును రామరాజ భూషణుడు 'హరిశ్చంద్రనలోపాఖ్యానము' అని పేర్కొనుటయేగాక ఆశ్వాసాంత గద్యములందును "ఇవ్విధంబున నభీష్ట వరప్రధాన నిస్తంద్రుండగు శ్రీరామచంద్రున కంకితంబుగా జేయబూనిన హరిశ్చంద్రనలోపాఖ్యానంబను మహా ప్రబంధమునందు"[1] అని తన కావ్యమును 'హరిశ్చంద్రనలోపాఖ్యానము'గానే పేర్కొనినాడు. కానికొందరు నల హరిశ్చంద్రోపాఖ్యానము' కవి ప్రయుక్తమని తలచిరని అది కవి అభిప్రాయము కాదని వఝల చిన సీతారామ శాస్త్రి హరిశ్చంద్రనలోపాఖ్యానపీఠికలో నిట్లు పేర్కొనిరి.

"అల్పాచ్తరం పూర్వమ్" అనునియమును తెలుప కొందఱు 'నల హరిశ్చంద్రోపాఖ్యాన' మనునది కవి ప్రయుక్తమై యుండునని తలంచుచున్నారు. అట్లయినను నీ ప్రబంధమున వర్ణింపబడిన చరిత్రలను బట్టి నలునికంటె హరిశ్చంద్రుడే యభ్యర్హితుండని చెప్పనొప్పును గాన "అభ్యర్హితం పూర్వమ్" అను

1. హరిశ్చంద్ర నలోపాఖ్యానము. అవతారినంతర గద్యము.

నియమము చొప్పున హరిశ్చంద్రనలోపాఖ్యాన మనుటయే సమంజసము. కాల మున బట్టియు ఋగ్వేద ప్రసిద్ధుడగుటచే హరిశ్చంద్రుడిదే పురాతనుడని యెన్న దగియున్నది." 2

అంతియేగాక రామరాజ భూషణుడు తన కావ్యములో పలుచోట్ల హరిశ్చంద్రునే మొదట కీర్తించినాడు. ఇది యైదాశ్వాసముల ప్రబంధము. ఈ ప్రబంధము నీతడు శ్రీరామచంద్రున కంకితము చేసినాడు. అవతారికలో శ్రీ రామలక్ష్మణ భరత శత్రుఘ్నాదులను కీర్తించుటయే గాక భరతుని కీర్తించిన లక్ష్మణుని కీర్తించుటలో 'నిర్నిద్రతావృత్తిలో రామునకు సహకరించె నని పేర్కొనినాడు.

మ॥ నిజ నిద్రాలసతావి గాన మెదలన్ నిర్నిద్రావృత్తి బూ
ని జగత్ప్రాణ హృతి ప్రవాదముడుగన్ విశ్వావనోత్సాహియై
యజ రారాతివి ఘతికిన్ వన విహారాధరమై పోల్చి సూ
రజన ప్రస్తుత శేషభావ నిరతన్ శ్రీ లక్ష్మణున్ గొల్చెదన్"3

అంతియేగాక ఆశ్వాసాంత గద్యములలో తాను పవన నందనుని కటాక్షము కలవాడననియు చతుర్విధ కవితా నిర్వాహక సాహిత్య రసపోషణు డనియు పేర్కొనినాడు.

"ఇది శ్రీరామచంద్ర చరణారవింద వందన పవన నందన ప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్ర భాషా సామ్రాజ్య సర్వంకష చతుర్విధ కవితా నిర్వాహక సాహిత్య రసపోషణ రామరాజ భూషణ ప్రణీతంబైన హరిశ్చంద్ర నలోపాఖ్యానంబను మహా ప్రబంధంబునందు ప్రథమాశ్వాసము."

ఈ విధముగా సీతడు సంస్కృతాంధ్ర భాషా సామ్రాజ్య సర్వంకష చక్రవర్తియగుటచేతనే వసుచరిత్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానములవంటి మహా ప్రబంధ రాజ్యములను సృష్టించి తన పాటవము ప్రదర్శింపగలిగినాడు.

విపులముగా పరిశీలించినచో నీ కావ్యము నందలి హరిశ్చంద్రోపాఖ్యానము

---

2. హరిశ్చంద్ర నలోపాఖ్యాన పీఠిక. వఝ్ఝల చిన సీతారామశాస్త్రి 1953 పేజీ 25

3. హరి నలో అవతారిక పద్యము 4

'గౌరన' ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానాను సరణియనియే [illegible] కథను కూడ జోడించుటచే కథాగమనమునందు కొలది [illegible] మాత్రమే చేసినటుల కానుపించుచున్నవి కాని హరిశ్చ [illegible] ప్రధానమగుటచేతను నలుని కథ శృంగార [illegible] రెండు కథలను జోడించి వ్రాయుటలో నీ కవి తన [illegible] నాడు. ఇందలి నాయకులగు హరిశ్చంద్ర నలమహారాజు [illegible] దాత్తులై నాయకురాండ్రగు చంద్రమతి, [illegible] నాయకురాండ్రై భర్తలకు సహకరించిరి. అంతియేగాక హరిశ్చ [illegible] వాక్పరిపాలకుడై సర్వమును విశ్వామిత్రునకు [illegible] బహు కష్టముల ననుభవించి కాశీ పురము చేరి [illegible] తానమ్ముడు పోయి దేవతాదర్శనము గాంచి చివరకు [illegible] నగరము చేరినాడు. అటులనే నలమహారాజు జూదమాద [illegible] భార్యా సమేతుడై అడవుల పాలైనాడు. అందు భార్య [illegible] పర్ణాశ్రయించి చివరకు రాజ్యమును భార్యాపుత్రులను [illegible] హరిశ్చంద్రుడు అయోధ్యను పాలించుచుండ నలుడు నిషధ [illegible] చుండెను. ఇరువురును రాజ్యములను గోల్పోయిరి. హరిశ్చంద్రుడు [illegible] లందు కష్టములనుభవింప నలుడును ననుభవించినాడు. హరిశ్చంద్రుడు భార్యా పుత్రుల నమ్మివేయ నలుడు తనభార్యను [illegible] కౌశికుని గృహము చేరినది. దమయంతి తండ్రి గృహము [illegible] హరిశ్చంద్రుడు కాలకౌశికుని కమ్ముడు పోయి వా[illegible] గృహమున [illegible] కొలువుండెను. సుతుని మరణముచే చంద్రమతి [illegible] వర నెపముతో భర్తను పిలిపించి చివరకు భర్తను [illegible] తిరిగి రాజ్యము పొందుట కవకాశము కల్గినది.

ఈ విధముగా నీ ఉపాఖ్యానముల రెండింటికిని [illegible] డుటచేతనే నీ ద్వ్యర్థికావ్యము వ్రాయుట కవకాశము కలిగినది [illegible] కౌశికు నింటను హరిశ్చంద్రుడు చండాలుని గృహమునను [illegible] వించిరి. కాని నలదమయంతులు మానసిక బాధలను మాత్రమే [illegible]

హరిశ్చంద్రుడు భార్యాపుత్రులతో పడరానిపాట్లు పడుటచే హరిశ్చంద్రుని కథలో కరుణమునకెక్కువ ప్రాధాన్యమగుపడుచున్నది

గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కథననుసరించి అయోధ్యానగర వర్ణనము మొదలు అంతమువరకును రామరాజభూషణుడు గ్రహించెననియే చెప్పవలెను. కాని కొన్ని సంఘటనములందు మాత్రమే స్వల్ప భేదము కానవచ్చుచున్నది. హరిశ్చంద్రుని కథలో నలకథను కూడ జోడించుటచే నలకథాను గుణమైనకై రామరాజు భూషణుడట్లు చేసెనని చెప్పవచ్చును

నలునిచే అరణ్యమధ్యమున వదలబడిన దమయంతి తన గ్రామవాసులతో పయనించెనని చెప్పుటకై హరిశ్చంద్రాదులును కాశికి వెడలు యాత్రికులతో కాశీ నగరము వెడలినట్లు వర్ణింపబడినది.

క॥. "ఆ నరపతి దేవేరియు దానున్నగ సరణింజనుచు తగ నొక్కెడ గ్రం
ధై నడచు నద్వనీనజనానీకము గాంచి యెచటి కరిగెద
రనినన్[4]

హరిశ్చంద్రుడును చంద్రమతియు బాటసారులను గాంచి యెచ్చటకేగుచున్నారని ప్రశ్నింపవారు రాజశేఖర నివాస స్థలమైన కాశీక్షేత్రమున కేగుచున్నామని సెలవిచ్చిరి.

శా॥. వారీ చెంతటు రాజశేఖరుడు విశ్వజ్మాధృతి స్ఫారకే
యూర ప్రాజి సుబాహుడున్న నెల వన్యూనస్థిరామోదధా
మారామద్రుమ మంజరీ మధు ఝరీ ప్రౌఢోర్మికాశీ తలం
బారమ్యంబని రాజు మొందెదము నిర్వ్యాజ ప్రయాణంబునన్"
హరిశ్చం. న తృ. ఆ. ప 62.

హరిశ్చంద్ర కథా పక్షములో నిట్లు చెప్పబడినది.

"వారు హరిశ్చంద్రులయు నీ చెంతటి విశ్వజ్మాభృతి స్ఫారములచే ప్రకాంచు కేయూరములుగల సుబాహునిలయమగు కాశీక్షేత్రమున కేగుచుంటిమని సమాధానమిచ్చిరి.

---

4. హరి నలో తృతీయాశ్వాసము. 61 పద్యము.

నలకథలో సుబాహుండను రాజు నగరమున కేగుచుంటిమని సమాధాన మిచ్చినట్లు వర్ణింపబడినది. ఇది గౌరన కావ్యమునకానరాదు. కేవలము నల కథను పోషించుటకై యిట్టి కల్పన గావింపబడినది ఇటులనే నలకథలో సమస్త మును గోల్పోయిన నలమహారాజు భార్యాసమేతుండై నగరమును వదలి వెడలు చుండ జనులు దుంఖించుచు వెంబడింప దమయంతి వారిని వోదార్చినట్లు కలదు. గౌరన కావ్యమునందు నగరమును వీడి భార్యాసమేతుండై వెడలుచున్న హరి శ్చంద్ర మహారాజును వదలలేక జనులు వెంటనంటివచ్చిను. దుఃఖించుచుండ రాజే వారిని ఓదార్చి వెనకకు మరలించెననికలదు. కాని, రామరాజ భూష ణుడు నలోపాఖ్యానము ననుసరించి హరిశ్చంద్రునకు బదులుగా చంద్రమతియే జనుల నోదార్చెనని కల్పించెను. అంతియేగాక విశ్వామిత్రుని చే నియోగింప బడిన దంతఘాతుడను రాక్షసుడు దొంగవేషమును ధరించి కాశీరాజ పుత్రుని చంపి నగల నపహరించి చంద్రమతిని మోసగించుటకై ఆమె యొద్దవదలి వెడ లును కాని గౌరన కావ్యమునందు వీని పేరు కానరాదు. రామరాజభూషణుడు వానికి 'పుష్కరుడ'ని నామమిడెను. ఇది యితర కావ్యములందు కానరాకుండచే నిది తగియున్నది.

సీ॥ "అపుడు ధర్మ పరిగ్రహ గురుని యొద్ద ద
త్సంతతినుది యద్యక్ష హృదయ
మర్మబోధ సమగ్ర మతి నల సన్నాకి
సనమును మున్నఁదజ్ఞసపదేశు
పరమాక్రమించి తత్ప్రీజ నొంచి కొలవెల
జూలగా గొనిన దస్యుడు ప్రతీప
గాదేయ కాబరి సాధనాఢ్యుడు పుష్క
రాభిఖ్యఁడెదిరించి యా నృపాలు
నువిదలో బడనట్లు కై తవ మొనర్చి
తా గొనిన యంతపట్టు నత్తఱి నొసంగి
చనినఁదద్వసుమతి రాజశాసనైక
పాత్రమై చెందె దద్వీర బాహు వసతి" [5]

---

5. హరి.నలో. పంచ ఆ.60 పద్యము.

ఇందు విశ్వామిత్రుని శాంబరి విద్యచే నేర్పరియైన పుష్కర నామధేయుడైన దొంగ కాశీరాజ పుత్రుని చంపి చంద్రమతి పోవు మార్గము ననుసరించి ఆమెను మోసగించెనని గౌరన కావ్యవిషయమును మార్చి వ్రాసెను

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము నందలి సంఘటనముల కల్పించుటయే గాక కొన్ని విషయములు 'హరిశ్చంద్ర నలోపాఖ్యానకావ్యము' నందు వదలి వేయబడినవి. హరిశ్చంద్రుడు సర్వమును విశ్వామిత్రునకు దానముచేసి అరణ్యములకు పోవుచు ననేక బాధలకు గురియయ్యెను అట్టి సమయమున దంతఘాతండను రాక్షసుడు మాయాముని వేషము ధరించి హరిశ్చంద్రుని భేతాళ వృక్షము క్రింద నారాత్రి విశ్రమించునట్లు చేసి మాయమయ్యెను హరిశ్చంద్రుడటు బోధితుడై నావృక్షము సమీపించెను ఇంతలో కౌశిక వేషము ధరించి వాడే యేతెంచినట్లు గౌరన కావ్యమునందు కలదు. కాని యిది ప్రక్షిప్త భాగమనియే పలువురి తలంపు

"వసుమతీ నాథు భావంబు గలంప
ననువు విచారించి యప్పటి మాయ
దనుజుండు తన వక్రతపు రూపు మాని
యెలమి వశిష్ఠ మునీశ్వరాకార
మలవడ గైకొని యధిపు కట్టెదుర
నిలిచి దీవించినను నీరజ మిత్ర
దౌడల బాపి యుందంస్ట్రంబు లెల్ల
నూటిరా బెటికియు నుగ్రఖడ్గమున
నరికియు బొడిచియు నాలుగు దెసల
బఱసియు నీరీతి బరిమార్చి చుట్టు
బన్నిన బహు విఘ్న ఘటలంబు లడచి" [6]

ఇందు చంద్రమతి మాయాకౌశిక వేషధారి పలుకు విని అతడు ప్రచ్ఛన్న వేషుడని గుర్తించి దెగటార్చుమని భర్తకు తెలప వెంటనే ఆ వేషధారి అదృశ్యుడై పోయెను. ఇంతలో అచ్చట మూడు నాల్గు వాలములుగల వృశ్చికంబులు బడిన

---

6. గౌరన హ. ద్వి. ప్ర. భాగం. ది. 1758–1785 ఇది ప్రక్షిప్త భాగమనియే ఇందు పేర్కొనబడినది.

వని పన్నగములు చెలరేగెనని వానిని హరిశ్చంద్రుడు సంహరించెనని కలదు. కాని అది ప్రక్షిప్త భాగముగా వావిళ్ళవారి ప్రతులందును సాహిత్య అకాడమీ ప్రతులందును చెప్పబడుటయేగాక అది పూర్వకావ్యములందెచ్చటను కానరాదని పేర్కొనుటచేత రామరాజభూషణుడీ భాగము వదలివేయుట మిక్కిలి సమంజసముగా కన్పట్టుచున్నది. రామరాజభూషణుని కాలమునాటికిది గౌరన కావ్యమున కన్పట్టకపోయి యుండవచ్చును.

అంతియేగాక కాలకౌశికుడు చంద్రమతిని లోహితాస్యుని కాశీపుర వీధి నుండి తీసుకొని పోవుచుండ నచ్చటి విప్రబాలురు కాలకౌశికుని పరిపరివిధముల బాధించ చంద్రమతియే వారిని వారించెనని గౌరన తన ద్విపద కావ్యములో వర్ణించెను. కాని యీ భాగము నలకథా పక్షమున కనుకూలము కాక పోవుటచే వదలివేయబడెనని తలంపవచ్చును. కాని ఆ భాగము గౌరన కావ్యమున హాస్యరసపోషణమై మిక్కిలి ప్రాధాన్యము వహించియున్నది.

ఇటులనే కాలకౌశికుడు చంద్రమతిని గొనితెచ్చుచు తన రాక్షసిభార్యయగు కలహకంఠికి తెలిపెను. వాడు కాలకౌశికుడు తెలిపినదానికి వ్యతిరేకముగా స్వామెకు తెలిపి ఆమె మిక్కిలి కోపించునట్లు చేసి వారి కలహమునకు దోహదము చేసెను[7]

ఈ సంఘటనము రామరాజభూషణుని కావ్యమున నలకథా గమనమునకై వదలివేయబడినది.

ఇట్లు కొన్ని కొన్ని సంఘటనములు వదలివేసినను రామరాజభూషణుడు గౌరన వర్ణనాదుల భావములు కొన్ని తన కావ్యమున వెలుగొంద జేసినాడు. అరణ్యమున నతికష్టముగ చరించు భార్యను జూచి రాజు మిక్కిలి విచారించెనని గౌరన వర్ణించెను. కాని రామరాజభూషణుడు తన కావ్యమున సుకుమారవతియైన చంద్రమతిని చూచి వన్యదేవతలే పొగిడిరని వర్ణించెను.

సీ॥ "కట్టెండ తాకునంగనలడే యీలేమ
నెరులు ఘనంబులై నెఱయకున్న

7, గౌరన. హ. ద్వి. ద్వితీయా. భా. ద్వి. 1037-1043

గడలేని దప్పి గీడ్పడవే యీయతి వయా
　　స్యము సుధామూర్తి యై యడర కున్న
సురగాలి తిరువుల నరుగవే యీతన్వి
　　యచలంబులై చన్నుల వరకున్న
గారగ్గి నెగలకు గందదే యీబాల
　　మేలిమియై మేను మించకున్న
ననుచు వనచక్ర చంక్రమాయాసమును స
నాసముజ్జ్వల సహజ సౌందర్య రసవి
కాసమును వన్యదేవతలే గాంచి పొగడ
నధిపు కై దండ నరిగె వేదండ గమన"[8]

ఈ పద్యమునందు రెండు కథలకును సమాన భావమే ద్యోతక మగు చున్నది. ఇందు సుకుమారవతియగు చంద్రమతి, దమయంతులిరువురును భర్తలతో నరణ్యమున పయనించుటచే నిరువురకు సమాన వర్ణన కావింపబడె నది. అట్లు వారు పయనించుచుండ వృక్షములు వారికి ఉపచారములు గావించె నని మహోద్భుతముగా రామరాజభూషణుడు వర్ణించినాడు. ద్విపద కావ్య మగు గౌరన కావ్యమున కానరాని అద్భుత వర్ణనము రామరాజభూషణుడు వర్ణించి మహా ప్రబంధముగా తీర్చిదిద్దినాడు.

"బాలికపడలి కెంగల నూదిన మావి
　　తావి పూరెమ్మ కై దండ యొసగుఁ
బల్లవాధరి తోట్రుపడ యంఘ్రి సోకింపఁ
　　గంకేళి యలరు చెంగావి బోదువు
శుకవాణి యని యుస్సురన వావిలి యెండ
　　దాబుగాఁగఁబరాగ శాటి యొత్తు
దేలన పెగ్గలి చూచ దీకంబు భృంగ రవం
　　కారోక్తి నీడకు జేర బిలుచు
నతివ యత్యంత వివశయై యలమ గ్రోవి
తేట తేనియ తెలినీట దెలివి దెచ్చు

8. హరి: నలో తృ. 34 ప.

నకట యప్పటి చెలి చూడ నతి కఠోర
గీతురులైకై నచ్ఛేదకరము గాదె"

అయితేవ స్థితిని చూచి జాలి నొందిన వృక్షములు తమకు చేతనగు విధముగా నామెను (చంద్రమతి దమయంతి) సేవించినవి. ఇది అతిశయోక్తి చలనము లేని కఠోర వృక్షములట్లు చలించుట విశేషము. అందులకే కవి

"అకట! యప్పటి చెలి జూడ నతి కఠోర
తరుల కైన రసోద్వేతకరము గాదె"

అని సమర్థించి తన ప్రజ్ఞాపాటవమును నెఱపినాడు.

అట్టి తన యింతిని జూచిన రాజు (హరిశ్చంద్రుడు, నలుడు) మిక్కిలి వగచెను. అట్టియెడ రామరాజ భూషణుని వర్ణన ప్రబంధ కన్యల వర్ణనను బోలి సహజస్థితిని తెలుపుచున్నది.

శా॥ కట్టెండన్ వదనంబు వాడ నలుగుల్లందన్ గురుల్ వేడ జ
జేన్మిట్టల్ రాయగ బొదకౌనులియ గసేరుబట్టి ఘర్మాంబుషల్
మెట్టల్ షట్టడవింజరించు నతి నాలోకించు భూజానికిన్
బుట్టెన్ టట్టగతాని శోకము హృదం బోజంబు నందయ్యెడన్

ఈ పద్యభావము గౌరన ద్విపద కావ్యము నందు కానవచ్చు చున్నది.

"మెఱుగు ముత్యంబుల మ్రింగు మీనమ్ము
లఱుగక వెన గ్రక్కునట్టి చందమున
బలుమారులు గ్రమ్మెడి బాష్ప బిందువులు
వలు ద చన్నుల మీద వానయై తొరుగ
నుడిబడి తూగాడుచున్న సారంగి
కరణి జాఱిన వీని గదియ డాకేల
నొదువుచు నందను నొక చేత బట్టి
పదవింకి బీటలు వాఱు కేమ్మోవి
దడుపుచు నున్నత స్తన భారమునకు
నడుమోర్వదను భీతి నడువదోయనగు
నడుగెత్తకున్న ప్రియాంగన జూచి" [9]

---

9. గౌరన హ. ద్వి ప్రథమ ద్విపద 1577-1589

హరిశ్చంద్రుడు మనంబున మిక్కిలి విచారించెను. సుకుమారవతి యైన చంద్రమతి అరణ్యమున నడువజాలక అలసటచెంది అడుగు తీసి అడుగు వేయజాలక కుమారుని నొకచేత పట్టి ఉస్సురని స్తనభారమునకు నడుమో ర్వదో యనునట్లున్న భార్యను జూచిన రాజు మనంబున కలత చెందినదని గౌరన వర్ణింప రామరాజభూషణుడు దానినే గ్రహించినాడు. కాని గౌరన కావ్యముగా అట్టి సులెవి గనిన రాజు సుకుమారవతియైన భార్యను జూచి సౌధసోపానములెక్కలేని కాంత కఠిన శిలాతలముల నెట్లెక్కునో అనియు ఉద్యానవనంబులందు విహరింపవలయు కాంత భీకరారణ్యములనెట్లు సంచరించెనో యని విచారించి నట్లు వర్ణించియుండ రామరాజభూషణుడు తన కావ్యములో వనదేవతలట్లు తలంచిరని ముందే వర్ణించెను. ఈ విధముగా పలుచోట్ల గౌరన కవి ననుసరించెను. అంతేగాక పలుచోట్ల సూర్యోదయ సూర్యాస్తమయ చంద్రోదయాది వర్ణనలు ప్రబంధాను గుణముగా వర్ణించినాడు. శృంగార నైషధమునందు శృంగార శాకుంతలమునందు, మను చరిత్రము, వసుచరిత్రము నందును కోడికూత వర్ణింపబడినది.

శృంగార నైషధము నందు,[10]

"మనోభవుండు కోదండం బెక్కుడించి సంగ్రామ విరామసూచకంబుగా నెక్కటి కంఠకాహళంబులు పట్టించె అప్పుడు వైతాళికులుంగేళి ప్రాసాదు పర్యంత భాగంబున నుండి యుచ్చైస్స్వరంబున నిట్లనిరి"

రాత్రి జరాభారము నందుటచే మన్మథుడు తాను కాముకులపై జరుపు పోరు మానినందులకై సూచనగా కోడి కూతలను కహళముల పూరించెనని వర్ణింపబడినది. అప్పుడు నలదమయంతులు కోడికూతచే వేళనెఱింగిరను భావము ద్యోతకమగుచున్నది.

అటుపిమ్మట మనుచరిత్రలో [11]

మ॥ సకలాశాంతర నిర్మలోపనిరతి శ్రౌతక్రియారంభకాత్మక వర్ణత్ర
యికిన్ మదుచ్చరిత శబ్ద జ్ఞానమే మూలమింతకు బోలన్ విపు
డంచు దెల్పుగతి జెంతన్ గొండపై పల్లైలన్ గృకవాకుల్

10. శ్రీనాథుడు 7 ఆశ్వాసము. 198 వచనము.
11. మనుచరిత్ర 3వ ఆశ్వాసము 55వ పద్యము.

ఘోర సెన్ గృహ పర్విది భంగిన్ ఘన్న కంఠధ్వనిన్

రాత్రి భాగమున సమస్త జనులును విశ్రాంతినొందియుందురు. అట్టి యెడ కోడికూత వివిధ వ్యాపారజనులకును తెల్లవారుచున్నదని హెచ్చరిక చేయుట సహజము. కాని, సకలవిద్యావేది, సకల శాస్త్ర నిపుణుడు, నిష్ఠాపరుడైన అల్లసాని పెద్దన ధర్మార్థ కామపురుషార్థ వ్యాపారీణులగు వారికి హెచ్చరిక కలిగించుటకై సమీపమందలి పల్లెలలో నిండ్లపై నెక్కి కోళ్ళు మున్నగు పక్షులు కూసెనని వర్ణించుట విశేషము. ఇందు ఉత్ప్రేక్ష, అతిశయోక్తి అలంకారములు నిబంధింపబడినవి.

పిమ్మట వెలసిన వసుచరిత్రలో 12

మ॥ తరణిందత్సమయ ప్రతీక్షణ వినిద్ర ప్రౌఢి మెప్పించి త
ద్వర ర్ధారుణ దీప్తి ... గొని తత్త్రైలోక్య రక్షార్థ యా
పరిణామ త్రిగుణత్వ వైభవము దోపన్ సారె గీర్తించు వై
ఖరి ప్రోవెన్ జరణాయుధంబులు త్రిరేఖాభుగ్న కంఠార్భటిన్

అని రామరాజ భూషణుడు నలోపాఖ్యానము నందును త్రిరేఖా భుగ్న కంఠార్భటినే ప్రస్తుతించెను.

ఈ విధముగా శ్రీనాథుని నైషధమువంటి ప్రసిద్ధ కావ్య వర్ణనములు ప్రబంధములకు నందింపబడి ప్రసిద్ధ ప్రబంధకావ్యములుగా వెలయుట కాధారమైనవని నీవర్ణనములు తెలుపుచున్నవి. అంతియేగాక అనేక వర్ణనములు నిట్టివనియే చెప్పవచ్చును

గౌరన కావ్యము ననుసరించి రామరాజ భూషణుడు హరిశ్చంద్ర నల కథలను జోడించిన విధము:-

గౌరన కావ్యమున మొదట నగరవర్ణనము కావింపబడినది. దాని ననుసరించి హరిశ్చంద్ర నలోపాఖ్యానమున అయోధ్యానగర వర్ణన-హరిశ్చంద్రుడు అయోధ్యా నగరమునకు రాజు.

నలుడు నిషధ దేశమునకు రాజు

"అలరు మణి నప్ప విజివ హేమాద్రి నిషద
నగర మవ తంసమఖిల భూనగరములకు
లలిత జయ సంపదల బోల్పు నిలుపయోధ్య
లఘు గభీరాంబు పరిఖా కలాపమగుచు"

హరిశ్చ. నలో ప్ర. అ. 6వ

12. వసుచరిత్ర 4వ ఆశ్వాసము 126 పద్యము.

అని అయోధ్యను, నిషధ నగరమును వర్ణించెను.

2 తదుపరి చక్రవర్తులను వర్ణించుచు

"భువన సంత్రాణ కీర్తితో బుధ గణీయ
సత్కళారాజితో హరిశ్చంద్ర యనుచు
దేవతా వర్గములు వినుతింప నీలస
ముఖ్యదగు సార్వభౌమైక ముఖుడలరు" ప 15

భువన సంత్రాణ కీర్తిచే దేవతలు హరిః చంద్రుడని కీర్తించుటచేతనే హరి శ్చంద్రుడయ్యెనని కవి చమత్కారముగా పేర్కొనినాడు. అటులనే భువన సంత్రాణ కీర్తిచే దేవతలు విష్ణువని, చంద్రుడని కీర్తించుటచే నలుడయ్యెనని వర్ణించినాడు వర్ణనలో విషయ భేదము తప్ప గౌరనకు నీకవికి నెట్టి భేదము కానరాదు. అతడు చక్రవర్తులందాది వినుతుడై విశ్రుతబలుడై త్రిశంకునంద నుడై ఆత్మ త్రిశక్తులను జయించి కలనైన కల్లలాడని వాడై యొప్పియుండెను. అతని మంత్రి సత్యకీర్తి.

అటులనే నలుడు చక్రవర్తుల యందేకాక అడివియందు కూడా కీర్తింప బడుచు శివుని అండను పొంది వీరసేనతనూభావుడై చంద్రవంశజుడై రాజ్యమేలు చుండెను.

ఇట్లు వర్ణించుచు ఇంద్రసభా సంఘటనమును దమయంతి స్వయంవరవర్ణన ముతో జోడించెను. అంతట వసంత వర్ణనము గావింపబడి హరిశ్చంద్రుడు యాగము చేయ నారంభించుట విశ్వామిత్రుడు తనకు వాగ్దానముచేసిన ధనము కోరుట వర్ణింపబడినది. నలకథలో నలుడు విరహతాపము భరించలేక దమ యంతి తండ్రియగు భీమునకు రాయభారమంప నుద్యోగించెను.

తదుపరి విశ్వామిత్రుడు క్రూరమృగములను సృజించి రాజ్యముపైకి పంప సేనాధిపతులు రాజునకావిషయము నెఱింగించిరి. నలకథా పక్షమున నలుడు దమయంతిని వశపరచు కొనుటకై గొప్ప సౌధములను కట్ట నుంకింప వన పాలుడు వచ్చి యుద్యాన వనవర్ణనము గావించిరి.

మృగముల బాధ నడంచుటకై హరిశ్చంద్రుడు భార్యాపుత్ర సమేతుడై వేటకు బయలుదేరెను. నలుడు ద్యానవన విహారమునకై బయలుదేరెను.

తదుపరి రెండు కథలకు సమానార్థముగా సైనికుల వర్ణనము, అడవి వర్ణనము కావింపబడినది.

హరిశ్చంద్రుడు కూరిరమ్యగ పక్షితతులను వేటాడి అలసి వశిష్ఠముని ఆశ్రమము చేరెను. నలుడు నానావిధ వృక్ష సంతతులను తిలకించి నొక సరోవరమును సమీపించెను.

తదుపరి హరిశ్చంద్ర కథాపక్షమున వశిష్ఠాశ్రమ వర్ణనము, ఋషుల వర్ణనము కావింపబడ నలకథా పక్షమున వర్ణనము, హంస వర్ణనము కావించెను.

వశిష్ఠుని సమీపించి నమస్కరించెను. హరిశ్చంద్రుని కనగొని దీవించి విశ్వామిత్రుని కంటపడకుండగనే నగరమునకు తిరిగి పొమ్మని వశిష్ఠుడు ఆజ్ఞాపించెను. అటులనే నలకథలో హంస తప్పక దమయంతిని కూర్చెదనని పలికినది.

తదుపరి కథలో గౌరన కావ్యము ననుసరించియే హరిశ్చంద్రుడు రాజ్యము దానముచేయుట భార్యాపుత్ర సమేతుండై అడవి పాలగుట అచ్చట కష్టముల ననుభవించుట మొదలగు విషయములు రెండింటను సమానముగనే వర్ణింపబడినది.

హరిశ్చంద్రుడు వనమున దంతఘాతుడను రాక్షసుని మాయచే తప్పుదారి బట్టి బేతాళవృక్షము చేరుట అచ్చట విశ్రమించుట చెప్పబడినది. నలుడు కవి ప్రేరణముచే తప్పుదారి పట్టి తాళవనము చేరి నీరు త్రాగి విశ్రమించెను.

దావాగ్ని యెదురుకాగా చంద్రమతి అందు ప్రవేశించి, సురక్షితముగా తిరిగివచ్చుట జరిగినది. భర్తచే వదలివేయబడిన దమయంతి పాము కాటునకు వెరచి మొరపెట్ట నొక బోయవాడామెను మోసముచే రక్షింపవచ్చి ఆమె కోపాగ్నికి దగ్ధమై పోయెను.

తదుపరి కథలో మార్గస్థులతో హరిశ్చంద్రుడు కాశీచేర దమయంతి సుబాహుపురంజేరెను. కాశీక్షేత్రమునందు పురజనులు చంద్రమతిని సుబాహుపురవాసులు దమయంతిని వర్ణించిరి.

చ॥ పురము పురంధ్రులయ్యెడ నపూర్వము గాఁగని సన్నుతించిరా
కరి వరయాన గంబునిభకంధర యింధరవీణ యింజజి

త్కరఁగనకాంగి గంతు శర కషు కటాక్ష గళేశలేశధి
క్కర మనేయ ఫాలతలఁగై తిక కాంతి కపోల పాలికన్

సీ॥. కలికి క్రొవ్వెద తృణ గ్రామలఁగ్రుపఁజూచు
గోఱ రాజుఁగై కొను కొమ్మ నుదురు
తురుణి మాపులు నెల త్రావ డంబులఁ ద్రోచు
నివురు ఛాయల నెన్న డింతి మోవి
ముదిత గుబ్బలు నీరు మోపరుల గణింపు
పప్పు బుట్టుపు గాచు నతివ కేలు
చెలి రోమలత పుట్టి చేర్పుల మన్నించు
వాపుల గరుణించు వనిత నాభి
సరుకు సేయదు తిరుగండ్ల జామ పిఱుదు
జడ తరుల బటి గొన చన్న తొడలు మనుచు
మొగ పిఱికి గాంత ప్రపదముల్ దగుల బోవు
జాతి మొగ విప్పుదళములా సతి నఖములు

ఇందు దూరమునుంచి చూచు పురస్త్రీలు చేసిన వర్ణనమిది, నుదురును మోవిని, రోమలతను, వనిత నాభిని కూడ వర్ణించి గౌరన కావ్యము ననుసరించి యిది యిచ్చట ప్రవేశపెట్టబడినవి. కాని గౌరన వర్ణనములో ఉపమానములే ఉత్తమములై ప్రౌఢములై, గాంభీర్యములై, అర్థవంతములై యున్నవి. రామ రాజ భూషణుడు వానిని అనుకరించి అంత ప్రౌఢముగా వర్ణించలేక పోయెనని చెప్పవచ్చును. గౌరన ద్విపద కావ్యములో

"మరి చూడరమ్మ యీ మానినీ మణిని" అని తమలో తాము సంభాషించు కొనుట సహజసుందరమై యొప్పినది.

ఈ విధముగా పూర్వకవుల కావ్యరీతుల ననుసరించి కథా వస్తువునందు వర్ణనములందు, శిల్పములందు నూతనత్వము కానరాక పోవుటచేతను గౌరన ద్విపద కావ్యమునకు కలిగిన ఘనత రామరాజ భూషణుని హరిశ్చంద్రనలో పాఖ్యానమునకు కలుగులేదనియే చెప్పవచ్చును.

తదుపరి కథలో హరిశ్చంద్రుని కొనుటకై వీరబాహుడు ప్రవేశించి నీవెవ్వడనని ప్రశ్నించుటయునాతడు కోరినధనమిచ్చి, హరిశ్చంద్రుని కొనుటయు

మొదలగు కథలో నలుడు ఋతుపర్ణని సమీపింప నాతడెవ్వడవని ప్రశ్నించి తన యెద్ద ఉంచుకొనుట మొదలగు కథనకుపబడినది. హరిశ్చంద్రుడు స్మశానమున ప్రియా వియోగమునకు దుఃఖించుచుండ నలుడు ఋతుపర్ణు నశ్వశాలయందు భార్యా వియోగమునకు దుంఖించుచుండెను.

తదుపరి కథలో చంద్రమతి తన బాలుడరణ్యమున కేగెనని విచారించు చుండ దమయంతి పినతల్లియగు రాజమాత దుఃఖించుట జరిగినది.

అరణ్యవర్ణనమునకు సరిగా కుండిన పురవర్ణనము గావింపబడినది.

బాలుడు సర్పద్రష్టుడయ్యెనన్న వార్తవిని చంద్రమతి దుఃఖించినను కలహకంఠి వెడలుట కనుజ్ఞనీయక పోవుట వర్ణించబడ అటు దమయంతిని జూచిన తల్లిదండ్రులు దుఃఖించుట జరిగినది. భీముడు కూతురు దుఃఖమును చూడజాలక పర్ణాదుడను విప్రుని నలుని అన్వేషించుటకై పంపి, "భార్యను నట్టడవిలో విడిచిన యభాగ్యుడు" అను వాక్యమున కుత్తర మొసంగువానింగని రమ్మని పంపెను. అతను పోయి అయోధ్యా నగరమునచేరి అచ్చట అశ్వశాల లోని బాహుకుని సమీపించి నారీతిని బలుక నాతడు

"రాజ్యభ్రష్టుడై మతి చెడి యుండువాని నిట్లు పీడించుట కుల
కాంతకు గీర్తికరమగునా ?"

అని ప్రత్యుత్తరమీయ ఆ బ్రాహ్మణుడు తిరిగివచ్చి తెలుపును.

తదుపరి చంద్రమతి కుమారుని సమీపించి దుఃఖించి స్మశానమునకు గొని పోవుట అచ్చట భర్తను కలసుకొనుట జరిగినది. నలుని కథయందును దమ యంతి స్వయంవరము చాటుట నలుడు ప్రవేశించి నామెను కలియుట భార్యను చంపుటకు సిద్ధపడిన హరిశ్చంద్రునకు సకల దేవతా గణములతో హరిశ్చం ద్రుడు శివస్తుతి చేయును.

దమయంతిని పొందిన నలుడు నొక యజ్ఞము చేయగా, నింద్రుడు దేవతా గణములతో సాక్షాత్కరించ రాజ్యపాలనా వైభమునందిన నలుడు ఇంద్ర స్తుతి చేయుట వర్ణింపబడినది.

ఈ విధముగా ధర్మ, వీర, శృంగార రసములు ప్రధానములుగా గల రెండు ప్రఖ్యాత కథలను జోడించి రామరాజ భూషణుడు నీకావ్యమును తీర్చి దిద్దినాడు.

కవిజనరంజనము

—అడిదము సూరకవి ప్రణీతము

ప్రబంధ యుగానంతరము వెలసిన కావ్యములకు సూరకవి ప్రణీతం బైన కవిజనరంజనమొక మచ్చుతునక. [1] ఈతడు పదునెనిమిదవ శతాబ్దము వాడు. ఈతడు శుద్ధాంధ్రరామాయణ రచయితయగు బాలభాస్కరకవి తనూభవుడనని యాశ్వాసాంత గద్యమున పేర్కొనెను. [2] ఈతడు సమకాలీనుల చేతను కవుల చేతనుకూడ కీర్తింపబడెను. ఈతని కావ్యమగు కవిజనరంజనము పిల్లవసు చరిత్రమని పేరు గాంచెను.

"కవితా తత్వంబు సూరకవియే తెలియున్॥ అనియు
కాంతా సుమబాణసూరకవి నెరజాణా'' ॥ యనియు
సమకాలీనులచే పొగడబడినట్లు తెలియుచున్నది.

[3] మంత్రిప్రగడ సూర్యప్రకాశ కవి తన కృష్ణార్జున చరిత్రమున యుర్వీశులచే గడు మన్ననగాని యన్నెంబడు సూరకవీంద్రు దలతు బటు

---

1. కవిజనరంజనము. అడిదము సూరకవి ప్రణీతము. చెన్నపురి వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారిచే ప్రకటితము 1950.
2. గద్యము. ఇది శ్రీమదశేష మనీషి హృతయంగమ కృదపదసీరంధ్ర శుద్ధాంధ్రరామాయణ ఘటనా మైదు శీధురంధరాడిదము బాలభాస్కర కవి తనూసవనరభకవిత్వవైభవ సౌజన్య విధాన సూరయాభిధానప్రణీతం బైన కవిజనరంజనంబను మహాప్రబంధమునందు కవిజనరంజనము. ఆశ్వాసాంత గద్యము.
3. కవిజనరంజనము. పీఠిక, భోగరాజు నారాయణమూర్తి

గుణసాంద్రున్ అని పేర్కొనుట సమంజసము. సూర్యప్రకాశకవి మాడు గుల సంస్థానాధీశ్వరుడగు శ్రీకృష్ణభూపతి యాస్థానకవి [4]

ఈతడు తిట్టుకవిత్వమున కూడ దిట్ట "సూరకవి తిట్టు కంసాలి సుత్తె పెట్టు అనునది లోకోక్తియైనది తనకు నెవ్వరు తిట్టుకవిత్వమున సాటిలేని వారని యాతడే చెప్పుకొనెను ఈతని చాటువులు కూడ మిక్కిలి ప్రపత్తి వహించినవి. నిత్యవ్యవహార సంభాషణలయందును సూరన తఱచుగ పద్యములతోడనే ప్రసంగించుచుండు వాడని వాడుక భాషయే పద్యములందుప యోగించినట్లు ఈతని చాటువులే తెల్పుచున్నవి.

ఆ.వె॥ మోటుముండ కొడుకు మాటచెల్లిననాడు
నన్ను లక్ష్యపెట్టినాడు కాడు
తెలిసియిపుడు నన్ను దీవించ మంటాడు
పడ్డ చన్నులెత్త బ్రహ్మవశమె॥

ఇందు వాడుక భాషను తిట్టుకవితను మోటు శృంగారమును కూడ నుపయో గించినాడు. తిట్టుల కవిత్వమునందేకాక ఈతడు శాపానుగ్రహ సమర్థత్వ మందు కూడ దిట్టనని చెప్పుకొనెను.

చ॥ గడియకు నూరు పద్యములు గంటములేక రచింతు దిట్టగా
దొడగితినా పతాలుమని దూలు మహాకులశైలరాజముల్
విడవకనుగ్రహించి ధనాధిపతుల్యు జేతునే
నదిదము వాడ సూరన సమాఖ్యుడ నాకాకరుండు సాటియే॥

ఈతని శాపానుగ్రహ సమర్థత్వంబు విశాఖపట్టణమండలమున జనులు నేటికిని చెప్పుకొనుచుందురు. కవిజనరంజనము మూడాశ్వాసముల పద్య ప్రబంధము. చంద్రమతీ హరిశ్చంద్రుల వివాహమిందు వర్ణింపబడినది.

---

4. మంత్రిప్రగడ సూర్యప్రకాశకవి కృష్ణార్జున చరిత్రము. కవిస్తుతి
క. అడిదము వంశాంబుధి రాముడు పతియన ధరణినివెలసి
గడునున్నదిగొని యన్నంబడు సూరకవీంద్రు యుగ్వీశులచే
బటుగుణ సాంద్రున్.

కంఠకాలుఁడగు శివున కంకితమొనంగ బడినది శివస్తుతి రెండు కందములలో ముగించి ఈతడు కథా ప్రారంభము జేసెను. ప్రథమాశ్వాసమునందయోధ్యా పురవర్ణనము హరిశ్చంద్రవర్ణనము. విజయాస్పదపురవర్ణనము చంద్రమతీ వర్ణనము గావింపబడినది. రెండవయాశ్వాసములో వసంతవర్ణనము నృపతి చిత్రఫలకము జూచిన చంద్రమతి విరహము దృఢవ్రతుడు రాయబారియై యయోధ్యకు వచ్చుట మొదలగు విషయములిందు చంద్రమతీ హరిశ్చంద్రుల వివాహము వర్ణింపబడినది ఈ కావ్యము వర్ణనా ప్రాధాన్యము కలిగినది. ఇందయోధ్యాపురవర్ణనము, విజయాస్పదపురవర్ణనములతి ప్రౌఢములై ప్రబంధ వైచిత్ర్యముతో తులదూగినవి.

ఇందయోధ్యాపుర వర్ణనము చేయుచు

క॥ నూపురము భూపురంధ్రికి
గాపురము జయేందిరకును గగనతల స్పృ
గ్గోపురము బాసిలు నయో
ధ్యాపుర మినవంశ భూధ నాధారంబై [5]

అని వర్ణించెను. హరిశ్చంద్రుని పరిపాలనా సమర్ధవంబును తెలుపుచు

"ఆపదలొందకుండ, రుజలందకయుండ, మనుష్యకోటికిం
బాపము చెందకుండ, నాకపట్టను లేములు సోకకుండగా!
నేపదిపోవ శాత్రవములేల త్రిశతభుజా డానవద్వామ
ద్వీపములిద్ధకీర్తిరుచి దిగ్విపరంబు సమాక్రమింపగన్ [6]

అని త్రిశంకునందనుని సమర్ధత్వమునేగాక సత్యమును గూర్చికూడ పేర్కొనెను.

గీ॥ ఇందిరాసుందరీ కేళిమందిరంబు
భూవధూటికి మాణిక్యభూషణంబు

---

5. కవిజనరంజనము- పేజీ 1 ఆశ్వాసము 1
6. ,, ,,- 932 ,,- 35, ,, - 1

సకలసౌభాగ్య రాశికి జననసీమ
పులుసు విజయాస్పదంబను పురవరంబు [7]

అని చమత్కారముగా వర్ణించెను. చంద్రమతి జననమును వర్ణించుచు

గీ॥ కలశవారిశయందునుగల్పవల్లి
పూడ్కి నాకరమును యందు మణికలాశ
వైఖరి నాన్నృపాలక నరుని యందు
చంద్రమతి యను కన్యక జననమొందె [8]

అని చక్కగా వర్ణించుటయేగాక యిందు చంద్రమతి యంగాంగ వర్ణనము కూడ కావించినాడు.

ఈవర్ణనలన్నియు ప్రబంధకవుల పోకడలనియే చెప్పవచ్చును. ఈ యంగాంగ వర్ణనలో ఏహ్యశృంగారము కానరాకున్నను తృతీయాశ్వాసములో శృంగారవర్ణన మితిమీరినదని చెప్పవచ్చును. చంద్రమతీ హరిశ్చంద్రుల వివాహానంతరము ఎనుబదిమూడవపద్యము మొదలు నూటతొమ్మిదవ పద్యము వరకు నీవర్ణన గావింపబడినది. ఇది పదునెనిమిదవ శతాబ్దపు కవులు ప్రాయికముగ నొనరించిన వర్ణనయని జెప్పవచ్చును. ధృఢవృతుడు విజయాస్పదమునుండి వివాహసంఘటనము గావించుటకై వచ్చెను. హరిశ్చంద్రుని సమీపించి అతడు గావించిన ఆశీర్వాదమును

సౌ॥ వదనం తే విప్రవల్లభాదిమ సార్వ
భౌమ తుభ్యం సదా భద్రనుస్తు
అత్రోపవిశ భవదాగమ్యం కుతో?
విజయాస్పదపురా ద్వివేక ధర్య
తవనామ కింద్విజోత్తమః ధృఢవృతయితి
ప్రాహుర్మనేషణః పార్థివేంద్ర
యుష్మదాగమన ప్రయాజనం కించిత్ప్ర
రహసివక్ష్యే ధరారమణ వర్య

---

7. కవిజన రంజనము వద్యం - 36 ,, - 1
8. ,, ,, 10 ,, - 40 ,, - 1

యనుచు నన్యోన్య పరభాషలాడి పిదప
సముఖమందున్న యాశ్రిత జనులనెల్ల
వేఱొక నెపంబు గల్పించి వీడుకొల్పి
మతంనంబుండె వసుమతీకాంతుడపుడు[9]

హరిశ్చంద్రుని ప్రశ్నయు దానికి ధృఢవ్రతుని ప్రతియుక్తియు నిందు నిబంధింపబడి యతి ప్రౌఢముగ వర్ణింపబడినది.

సూరకవి పాండిత్య విశేషమున కిది గీటురాయి. తదుపరి చంద్రమతీ హరిశ్చంద్రుల వివాహము విపులముగా వర్ణింపబడి చేమకూర వేంకటకవి విజయవిలాస మందలి సుభద్రా ధనంజయుల వివాహ వర్ణనమును తలంపునకు దెచ్చుచున్నది.

క॥ వనితామణి పాదాబ్జము
తన హస్తాబ్జముల బట్టి దరహాసరుచుల్
కనుఱెప్పలలో డాచుచు
ననికల్ ద్రొక్కించె రాజు జవ్వనిచేతన్[10]

ఈ విధముగా నీ కావ్యము చంద్రమతి హరిశ్చంద్రుల వివాహము వర్ణించుచు వర్ణనా ప్రాధాన్యముగా కావ్యమును సూరకవి సృష్టించెను. అనాటి కవుల యభిరుచి కనుగుణముగా నిందు సర్వ విషయములను వర్ణించి మూడా శ్వాసములలో చిన్న కృతిగ నొనరించి కవిజనరంజన, నామమును సార్థకము గావించెను. వర్ణనలో ప్రౌఢిమ కలిగి అతని పాండిత్యము ప్రకర్షను చాటుచు నీ కావ్యము, వస్తువిషయమున నూతనత్వము కలిగియున్నది.

---

9. కవి. రం. ఆ. 2. పద్యం 45 పేజీ 30
10. మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్ర హరిశ్చంద్రోపాఖ్యానము ఆశ్వా. 2 ప. 68

పంచమ ప్రకరణము

షట్చక్రవర్తుల చరిత్ర ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము

1) షట్చక్రవర్తి చరిత్ర - మల్లారెడ్డి

2) —do— - రామచంద్రకవి

3) సకల కథాసార సంగ్రహము. రామభద్రకవి.

4) ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము-
తక్కెళ్లపాటి లింగనామాత్యుడు

5) ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము-ప్రబంధము.
జూపూడి సంజీవరాయామాత్యుడు

6) ఉత్తర హరిశ్చంద్ర చరిత్ర-చంద్రశేఖరకవి. ద్విపద.

హరిశ్చంద్ర కథ - చంద్రమౌళి కవి

చంద్రమౌళికవి హరిశ్చంద్రోపాఖ్యానము రచించినట్లుగా తెలియు చున్నది. ఆ కవిని గురించిన వివరములు కాని అతని కావ్యమును గురించిన వివరములు గాని లభింపక పోయినను జక్కన 'ప్రబంధరత్నాకరము' అను తన సంకలన గ్రంథమున చంద్రమౌళికవి కావ్యమునందలి పద్యమును పేర్కొనినటుల ప్రబంధరత్నావళిలో చెప్పబడినది.[1]

చ॥ "అలసత క్రొంకు నాస్తికతయాయత చింత యాయుక్తికారితా
కలనము దీప్త సూత్రము వికాసము పొందమి దుర్వ్యయంబుపె
ల్లలుక నిరర్థకావ్యరుచి యర్థమతచ్యుతి మంత్రహరి ప్రౌద్ధు
ద్ధుల వెచిశాంత సౌమ్యకృతి శూన్య తనానివింరాజదోషముల్"

ఈ కావ్యములన్నియు 1550-60 ప్రాంతమునకు ముందు రచింపబడిన కావ్యములని ప్రబంధరత్నావళిలో వ్రాయబడి యుండుటచే నీ కవి శంకర కవి కంటె ముందువాడని చెప్పవలసి వచ్చుచున్నది. అంతియేగాక గణపవరపు వెంకటకవి ఆంధ్రకౌముది యందు చంద్రమౌళి కవి హరిశ్చంద్ర కావ్యము నందలిదని శంకరకవి.

హరిశ్చంద్రోపాఖ్యాన 'పంచమాశ్వాసము నందలి యెబనుది ఆరవ పద్యమును హపియున్నాడు.'[2]

సరసపు మాటల జంద్రమౌళి కవి రచన ఘటించిన
హరిశ్చంద్రకథనం
దొరణగ నకటా చేరెడు నేలకు ననెడి మత్తేభ
నాల్గవపాదమున

1. ప్రబంధరత్నావళి - వేటూరి ప్రభాకరశాస్త్రిగారి పరిష్కృతము 1918 పేజీ-136
2. ఆంధ్రకౌముది గణపవరము వెం క ట క వి. ఆంధ్రసాహిత్య ప్రచురణ 1933 పేజీ 30

రాజకుమారు నాజిల్లె జేతనయగు పదమునకు
షష్ఠ్యర్థమునకు
రహిగ నానేకంబురాక యీతతుల గ్పతులందు
జెల్లునౌక్కెడలగనుక
యెచనే యర్థమందెట్లండెనట్లు నెరచియింప
గావేలెరసికులకిక

పై పద్యములో శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యానమునందలి పద్యమే చంద్రమౌళి కవి హరిశ్చంద్రకథ యందలిదని పేర్కొనబడినది.

శ్రీ చాంగటిశేషయ్యగారు ఆంధ్రకవితరంగిణిలో ఈకవి శంకరకవికి పూర్వీకుడినియె నిరూపించుటయేగాక "ఆకటాచేరెడు నేలకుందగడె" అను పద్యము కూడ చంద్రమౌళిదని చెప్పిరి. అంతియేగాక శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యానమునందును రామరాజభూషణుని హరిశ్చంద్ర నలోపాఖ్యానమునందును ఒకే సందర్భమున నీక్రింది పద్యము కానవచ్చుచున్నది.

"కుదురు మెఱుంగు నిబ్బరపు గుబ్బలపై నయనాంబు
పూరముల్
చెదరగనేల యేడ్చెదవు చెల్వ దురంతవిషాద వేదనా
విదళిత మానంబునను వేమఱునాయువు శాశ్వతంబెసం
పడలు స్థిరంబు లేవిధివిపాకముదాట దరంబెయేరికిన్[3]

ఈ పద్యమును తీసివేసినను రెండుకావ్యములందును అర్థము నొసగుటచే నీ పద్యము చంద్రమౌళి కవిదని కవి తరంగిణిలో పేర్కొనిరి.

హరిశ్చంద్ర కథ - దేవరాజుభట్టు

దేవరాజు భట్టును కవి హరిశ్చంద్రోపాఖ్యానము నందలివని రెండు పద్యములు ప్రబంధరత్నావళి అను సంకలనగ్రంథములో పేర్కొనబడినవి. ఈకవి చంద్రమౌళి కవివలెనే శ్రీ.శ. 1550-60 ప్రాంతమువాడనియు, కాని ఈకావ్యము కానరానందున జక్కన ప్రబంధరత్నాకరమై దీనికి ఆధారమగుచున్నదనియు ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిరి. [4]

3. ఆంధ్రకవి తరంగణి సంపుటము తొమ్మిది 1 పేజీ - 203.
4. ప్రబంధరత్నావళి, వేటూరి ప్రభాకరశాస్త్రి పద్యము 180-181.

ఉ॥. అంబుధులు అలవాలము దిగంతము లాకులుకుమ్మర్మశేషవ
ర్ష్మత్రంబుకందమూలములు చక్రపుకొండలు కోటనాగవార్ప
ంబున విష్ణువిగ్రహకు చంబున జుట్టి పెనంగి విన్నుపు
ష్పంబుగ లబ్దభాండమను పండును పండుధరిత్రివల్లియై

చ॥. సురని చయంబు ద్రోచి సమాషండటువేలకయున్న రాక్షసుల్
వరుసల్ వచ్చి చూరగాని వాసపు పెట్టికిబట్ట కున్న శ
ర్వరి గనుమూయగన్నది దివంబను నారడి అల్పజీవమై
యురువక భూమి యున్న అమరావతి యీడగు అయోధ్య"

షట్చక్రవర్తి చరిత్ర

-మల్లారెడ్డి

మల్లారెడ్డి రాచర్ల గోత్రుడు బిక్కన వోలిపట్టణమేలిన కాచభూపాలుని పుత్రుడు సిద్ధరామేశ్వర వరప్రసాదుడు. ఈతని ఆశ్వాసాంత గద్యములో నిట్లు పేర్కొనబడినది. "ఇది శ్రీమద్బిక్కనివోలి పట్టణ ప్రసిద్ధి సిద్ధ సరస్వతీ వల్లభ సాంబసిద్ధ రామేశ్వర వరప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్ర భాషా కవితా రసపోషణ విశేషతాచమత్కార గురుభక్తి విహార రాచర్ల గోత్ర పవిత్ర కాచభూపాల పుత్ర బుధజన విధేయ మల్లారెడ్డి నామధేయ ప్రణీతంబయిన షట్చక్రవర్తి చరిత్రంబను మహా ప్రబంధంబు నందు ప్రథమాశ్వాసము.

సంస్థానాధీశ్వరుడై యుండి మహాకవిగా మల్లారెడ్డి కీర్తిగాంచుట విశేషము. ఈతడనేక కావ్యములు రచించెనని తెలియుచున్నను షట్చక్రవర్తి చరిత్రము, శివధర్మోత్తరము, పద్మపురాణము మాత్రమే ముద్రితములై యున్నవి. ఈతడు బిక్కని వోలి పట్టణమందలి సిద్ధరామేశ్వర భక్తుడగుటచేత సిద్ధరామేశ్వర స్వామికే నీమూడు గ్రంథములను అంకితము చేసెను. ఈతడు మొదట షట్చక్ర వర్తి చరిత్రమును పిదప శివధర్మోత్తరమును తుదిని పద్మపురాణమును రచించి నట్లు తెలియుచున్నది. శివధర్మోత్తరము నందు శివలింగార్చన విధానము శివ ప్రభావము తెలిపెడి కథలు ధర్మశాస్త్రాది విషయములు వర్ణింపబడినవి. ఇందు ఎనిమిది ఆశ్వాసములు కలవు. ఇక పద్మపురాణము సంస్కృత పద్మపురాణ మందలి యొక భాగమున కనువాదమని చెప్పవచ్చును. ఇందు శంభు భట్టారకు డను విప్రునిగా శివుడయోధ్యకేతెంచి శ్రీరామచంద్రునకు పురాణకథలను తెలిపి నటుల కలదు. పై మూడు కావ్యములలోను శివధర్మోత్తరమే ప్రౌఢమైనది. దీనిని గూర్చి ఆరుద్ర గారిట్లు వ్రాసిరి. "మల్లారెడ్డికి శ్లేషకవిత్వము మీదను శబ్దాలం కార చిత్రరచన మీదను దృష్టియధికము. ఈతని శ్లేష కవనము నతి కఠినమై చక్కని కల్పనలు కల్గియున్నది. ఈతడు మంచి సంస్కృతాంధ్ర పాండిత్యము

కలవాడు. తన శబ్దశాస్త్ర పరిచితిని చూపించుటకై వ్యాకరణ పదములను, అలంకారములను, రీతులను కూడ శ్లేషలలో కూర్చి పద్యములు రచించెను [1] మల్లారెడ్డి తాను శ్లేషకవినని సగర్వంగా తన గ్రంథంలోక దాంట్లో ఇలా చెప్పించుకొన్నాడు.

"శ్లేషకవి వీవు, భాషా-శేషాహివి నీవు చంద్రశేఖర పూజా
భూషణుడ నీవు కవుల-న్వేషించిన సగతునీకు నెరీ ధాత్రిన్"

ఈ విధముగా కీర్తింపబడిన మల్లారెడ్డి కావ్యమందు షట్చక్రవర్తి చరిత్రము షష్ఠ్యంతములతో మాత్రమే కానవచ్చుచున్న అవతారిక లభ్యము కాలేదని పీఠికలో వ్రాయబడియున్నది. [2] ఇందు అవతారిక లేకపోవుటచే నీ కావ్యమును బట్టి కవిని గురించి తెలియుట కవకాశములేదు. కాని ఆశ్వాసాంత గద్యము వలెనే పద్యములవలన సిద్ధరామమహేశ్వర భక్తుడని అతనికి కావ్యమంకిత మిచ్చెనని మాత్రమే తెలియుచున్నది. [3]

క॥. శ్రీ గౌరీ పరిణయ వేళా గురుకుచ శైల నిర్గళమ్మకాధా
రాగణిత జన్యను తాగాత్మహరేశ సిద్ధరామ మహేశా॥
హరిశ్చంద్ర నలో రాజా పురుకుత్స పురూరవాః
సగరః కార్తవీర్యశ్చషడేతో చక్రవర్తి సః॥

---

1. సమగ్రాంధ్ర సాహిత్యం 9. పేజీ-217 ఆరుద్ర.
2. షట్చక్రవర్తి చరిత్ర పీఠిక పేజీ 5
ఈ షట్చక్రవర్తి చరిత్రమును మహాప్రబంధము యొక్క యవతరణిక భాగమంతయు శిథిలమయినందున ప్రత్యంతరము లభింప నందున నవతారిక లేకయే షష్ట్యంతముల నుండి ముద్రింపబడియె। ప్రత్యంతరము లభించినచో బునర్ముద్రణము నవతరణిక బొందు పరచెదము.

ఇట్లు

పెద్దమందడి వెంకట కృష్ణకవి.

ఉమాభాగ్ నాంపల్లి సమస్థానము దోమకొండ.

అంతియేగాక ఈ పీఠికలో శ్రీ రాజామల్లారెడ్డిగారి శివధర్మోత్తమును రాజ సదాశివరావుగారును. షట్చక్రవర్తి చరిత్రమును శ్రీరాజరాజేశ్వరరావు బహదురుగారును ముద్రించినట్లు పేర్కొనిరి.

3. షట్చక్రవర్తి చరిత్ర మల్లారెడ్డి. ద్వి ఆ.ప.1.

అను శ్లోకము ననుసరించి షట్చక్రవర్తులలో హరిశ్చంద్రుడొకడగుటయే గాక వారిలో మొదటి వాడుగా కీర్తింపబడినాడు. ఈ శ్లోకమునందలి వరుస ననుసరించియే మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్రములో వరుసగా హరిశ్చంద్ర, నల, పురుకుత్స, పురూరవ, సగర, కార్తవీర్యుల చరిత్రమును వర్ణించినాడు గౌరన హరిశ్చంద్ర కావ్యము ననుసరించి స్వల్ప భేదములతో తన కావ్యమును తీర్చిదిద్దినాడు. శివధర్మోత్తరమందలి అవతారికను పరిశీలించినచో ఈతని గూర్చి కొన్ని విషయములు మనకు తెలియుచున్నవి. అందు తన గురువగు లింగనార్యుని గూర్చి వర్ణించు సందర్భమున గౌరనను కూడ కీర్తించినట్లు తలంపవలసి వచ్చుచున్నది.

సీ॥. మానిత వరధరామర కులతిలకంబు
గౌతమ గోత్రాబ్ధి కల్పశాఖి
మల్లికార్జున పండితోల్ల సద్భృత్యుండు
గౌరనారాధ్య శేఖరసుతుండు
శ్రీమల్లమా గర్భసింధు శీత కరుండు
గంగమాంబ మనః కంజహేళి
సకలాగమ జ్ఞాన సారధేరేయుండు
పరవాది దుర్మత భంజనుండు

తే॥. సంగగురు దక్షిణామూర్తి సద్గురులును
గౌరనాహ్వాయ దేశికుఁగన్న తండ్రి
బ్రబవి మలాస్మత్కులో ద్భవాశాఖ్యు బుధ్యో
రమ్య గుణ సాధ్యలింగ నారాధ్యు దలతు[4]

ఇందు పేర్కొనబడిన ఇరువురు గౌరనలతో హరిశ్చంద్రోపాఖ్యానకర్త యగు గౌరన ఒకడు. అందలిదే యగు వేరొక పద్యమున శంకరకవి మొదలగు కవులను వరుసగా కీర్తించినాడు.

మల్లారెడ్డి హరిశ్చంద్ర చరిత్రమును మూడాశ్వాసములతో మాత్రమే వర్ణించి గౌరన కావ్యమందలి వర్ణనలను చాలభాగము తగ్గించి కథను వేగ

4. శివధర్మో మల్లారెడ్డి అవతారిక కవితరంగిణి చాగంటిశేషయ్య సంపుటీక పే. 88

ముగా నడిపించినాడు. అంతియేగాక కథా సందర్భ విషయమున కొంత భేదము కూడ కానవచ్చుచున్నది. గౌరన కావ్యమునను సరించిన శంకరకవి, రామరాజ భూషణుడు, కంచి వీరశరభకవియు కూడ ద్వైతవనమందున్న ధర్మ రాజాదులతో మార్కండేయమహర్షి యీ కథను చెప్పుచున్నట్లు ప్రారంభము చేయగా మల్లారెడ్డి నైమిశారణ్యమున సూతుడు శౌనకాది మహర్షులతో నీకథను చెప్పుచున్నట్లు కల్పించినాడు. అయోధ్యా వర్ణనము, ఇంద్రసభా వర్ణనముకూడ కొంత తగ్గింపబడినది. అటులనే ఇంద్రసభలో వశిష్ఠవిశ్వామిత్రుల ఘోర ప్రతిజ్ఞలు కూడ చాలభాగము తగ్గింపబడినను హరిశ్చంద్రుడు సత్యసంధుడని పలికిన వశిష్ఠుని పలుకులకు కోపించిన గాధేయుని కోపమును మిక్కిలి ప్రౌఢముగా వర్ణించినాడు.[5]

వ॥ అని యివ్విధంబున నుత్తర ప్రత్యుత్తరంబుల నిష్ఠుర రోషంబులు
జనింప నరుణీ భూత నేత్రకుండలంబులం బావక విస్ఫులింగంబు లురుల
దిగ్గునలేచి కటంబు లదర నిటలతటంబులం బొమలు ముడివడ బునః పునః కంపమాన
మస్తకపాటవంబున విస్తశంబులై జటాపటలంబులు శాతకుంభ స్తంభంబుల వగిది

గదా ఘాతంబుల చెప్పనఁజప్పుళ్ళప్పరం బెగయ హరి హర్య క్షంబుల విధంబునిందంతి దంతావళంబుల తెఱుగునఁగిటి వరాహంబుల చాడ్పునంగదిసి పిఱుతినియక పోరుచుండు నట్టియెడ ద్రాఘిష్ఠ నిష్ఠా గరిష్ఠు లగు వశిష్ఠ గాధేయుల పరస్పర కలహ భీషణభాషణంబులు దీర్ఘకర్ణ పుటా కోటరంబుల కనర్గళ మార్గంబులై ఛేదింప ముని సందోహంబులు పురంద రాది బృందంబుల మందగతినిజనికాయంబులకు జనిరట్టియెడ-అని ఆతని కోపమును విపులీకరించి వారి వాదప్రతివాదనలను వారి ఘోరప్రతిజ్ఞలను వర్ణింపకవిడిచి ఒక గీతపద్యములో

---

5. మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్ర ద్వి॰ఆ.16వ

గీ॥ అద్ధ రాధీశుడతుల సత్యాఢ్యు డని ప్ర
తిష్టగా బల్కినిచ్చె వసిష్ఠమౌని
రాజుసన్మార్గమరసి విభ్రాంతు జేసి
విడుతునని పల్కెరాజ వంగడపు(దపని

క॥ నిలిచి వినరాని శపధం
బులు తమలో బలుకుకొనిన యుజ్జ్వల మహిమ
ల్వెల యంగ దత్తద్రాశ్రమ
ములకు జనిరమర వరులు మునులు నెఱుంగన్

అని వర్ణించి అందు వారుచేసిన ఘోరప్రతిజ్ఞలెట్టివో తెల్పక రాజు సన్మార్గ మరసి విభ్రాంతుజేసి విడుతునని మాత్రమే విశ్వామిత్రుడు పల్కినట్లు తెలిపి నాడు. పూర్వకవి స్తుతిలో గౌరన, శంకరకవులను పేర్కొనుట చేత హరి శ్చంద్రుని పూర్తికధ జనులకు తెలిసియుండునని మల్లారెడ్డి తలంచియుండ వలయును. అంతియేగాక మల్లారెడ్డి కావ్యము కేవలము హరిశ్చంద్రోపాఖ్యా నము గాక షట్చక్రవర్తుల కధలను చెప్పుట ప్రాధాన్యమై యుండుటచే నిట్టి వర్ణనలు విడువబడినవి.

గౌరన కావ్యమునందు ఇంద్రసభలో జరిగిన సంఘటన పిదప వసంత వర్ణనము వర్ణింపబడియుండ ఈతడు విడిచిపెట్టి హరిశ్చంద్రుడు బన్నము చేసినట్లు మాత్రమే తెలిపి హరిశ్చంద్రుడు వేటకు వెళ్ళిన ఘట్టమును మాత్రము పెంచి దానికి ప్రాదాన్యము కల్పించినాడు. వేటకాండ్రు వచ్చి హరిశ్చం ద్రుని వేటకు ప్రోత్సహించు సమయమున భాషను కూడ బోయలకు తగినట్లు మార్చివ్రాయుట విశేషము.

క॥ సామీ యేమని సెప్పెద
మాముకానన్మంద మందలై సోద్దెముగా
భూములమ మెకము లెగసిన
నేమి వగం బోవు నిచ్చనెఱుఁగము జియ్యా

ఆ॥ సామిదర మరాజ సంపన్న భూవుల
మాసినాడు కమస్సిగాడు
పోసి గాడు గూడి పోయిరి రేతిరి

క॥ సామి ద్రోవము గాదే
గామంబులు సొచ్చి సంపెగంపెండు లచ్చల్
గామిడి మెకములు మనుజుల
బూమలు రచ్చింపవయ్య పున్నెపురాజా [6]

అని వారు రాజుతో విన్నవించినట్లుగా వర్ణించినాడు. తదుపరి బోయ దొర తమ వేట నైపుణిని వర్ణించుచు అందు 'తుపాకి' ప్రాధాన్యమును వర్ణించి నాడు.

సీ॥ దీని పేరు తుపాకి దేవ సింగము నైన
బోనీక యడు గిటిలోనఁబట్టు
సుడిగాలి యిది జెయ్య కెడసి యాగలిఁగొన్న
గబ్బి జెబ్బులి నైన గజిబి విడుచు
జలి పిడుగిది సామి చెలగి యామెనుగు
నైన మళ్ళించి యిట్టట్టు సేయు
నిది వెండి గండును ఈపాల పసి మాసి
యే యేకలమునె నెత్తి వేసు
గీ॥ గడమ వానిని నెదురెంచఁగలిమె జగతి
మే మెయుని కొల్పినను జండ మామ లోని
మృగము నైనను జింగున నెగసి బట్టు
వట్టి విదళించ వచ్చు నీపాదమాన [7]

బహుశః మల్లారెడ్డిరాజు అగుటచేత వేటయందెక్కువ అభిరుచి, అభ్యాసము కలిగియుండవచ్చును. అంతియేగాక ఆకాలమునాటికి 'తుపాకి' కొత్తగా వాడుకలోనికి వచ్చుటచే నీతడు దాని ప్రయోజనము వర్ణించుటకుత్సహించి యుండును. తదుపరి కథలో కూడ వేట చాలించిన పిదప బోయలు ఇష్ట దేవతలను ప్రార్థించుట కూడ మల్లారెడ్డి అనుభవములోనిదై యుండును. బోయలు తమ యిష్టదేవతలను ప్రార్థించిన విధమతి రమ్యముగను సహజముగను కనబట్టుచున్నది. అందువారు వివిధ దేవతలను ప్రార్థించిరి.

6. మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్ర హరిశ్చంద్ర కథ ఆ.2 పద్య 55-57.
7. మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్ర హరిశ్చంద్ర కథ. అశ్వా.2 ప66.

సీ॥ వేట సాగింపు మీ వేగంబెడుఁదను
గానుక పెట్టేము కాటపేడ
మాకు దో డై రమ్మని కెక్కఁడెత్తేదము
గరుడాల మంతుని గంబయ్య
మెకములలో జేయ మీసంగమును నీకు
దొలుతగా నిచ్చేము దుర్గదేవి
జయమిమ్ము పోతాసె జాతర ల్జేసేము
మాహాపేలును గొట్టి మలలతల్లి
గీ॥ "యనుచుఁదమ వేల్పులకు మొక్కి యధింపు చక్కఁ
బలిమి వాసి బెలంగ దర్పంబు మిగుల
గానరా బంతముల్ హెచ్చి కాన జొచ్చి
బోయ మూకలు వేటాడబోయె నెలమి"

అని వివిధ దేవతలను ప్రార్థించియొక లేడిని చంపి వచ్చి నెత్తురు భూమి మీద నొలుకుచుండ తెచ్చి "భూపతికిని సురాలించి వైచె" నని దెలిపి పిదప రాజు వేటకు బయలుదేరినట్లు వర్ణింపబడినది. ఇవి పూర్వకావ్యము లందు కానరాని కల్పనలు. కధకు నూతనత్వమును కల్పించుటకై కొన్ని వర్ణనలు తగ్గించి కొన్నిటిని కల్పించి వర్ణించినాడు. ఇందు పోట్టేలు, సింహము, మృగము మొదలగు జంతువులను దేవతలకు బలియిచ్చుట కూడ వర్ణింపబడినది. ఇట్టి ప్రజాజీవితమును వర్ణించుట యందేగాక మల్లారెడ్డి మాతంగకన్యలు నెఱపిన సంగీతమును వర్ణించుటలో తన సంగీత పాండిత్యము ప్రదర్శించినాడు.

సీ॥. జీవాళి నొందించి జిగిజేసి తుంత్రులు
శ్రుతులను రణనసంగతిగ గూర్చి
వేళలు పరికించి యాలాపములకును
జాలుసా సారెలు మేళవించి
ముప్పది రెండ్రాగములు వాని మిశ్రములీతద్భే
దములు సమస్తము నెరింగి
సరిగమ పదనియన్సంజ్ఞాస్వరంబుల
జంత్ర గాత్రములొక్క చాయ దనర

గీ॥ "బహుళ సూళాది గీత ప్రబంధ తతులు
నఖ శిఖాంకుర ముఖరీతి నైపుణముల
రంగులే నంగరాలుగ రంగవట్టి
మ్రాకులి గురివఁబాడిరి మ్మగు వలపుడు"[8]

ఇందు ముప్పది రెండు రాగములను వీణపై పలికించు విధమును మాధుర్యముగా వర్ణించి తనసంగీత నైపుణ్యమును ప్రదర్శించినాడు. హరిశ్చంద్రుడు సర్వమును విశ్వామిత్రునకు దానముచేసి తాను వల్కలములు దాల్చి భార్యాపుత్ర సమేతుండై నక్షత్రకుడు తోడురాగా అరణ్యమార్గమున పయనించు సమయమున పడిన బాధలు గౌరనాదులు గుండెలవియునట్లు వర్ణించిరి. కాని మల్లారెడ్డి తన కావ్యములో ఆవర్ణనలన్నిటిని విడిచి కథాగమనమున సూచనము గావించినాడు. ఇచ్చట మల్లారెడ్డి సూరాస్తమరరు సమయమును చంద్రోదయ వర్ణనములందు ప్రకృతి సిద్ధమైన మానవ జీవితమును వర్ణించి తన ప్రతిభా సామర్థ్యమును ప్రదర్శించినాడు.

సూర్యుడస్తమించినాడు చక్రవాకములు చీకటిలో శబ్దముచేయ అణగి యుండుటను కుకవి కావ్యముతో పోల్చి వర్ణించినాడు.

గీ॥. పదములెగయంగ వర్ణనము ల్మోదలి కేగ
శబ్ద మడగ నలంకార సరణిఁబాసి
ఛందమటుదప్ప నప్పుడొక్క గొంది గుకవి
కావ్యముల బోలి చక్రవాకము లడంగె[9]

ఛందముపై నీతనికి గల అభిమానము తెలుపుటయే గాక కుకవులపై నీతనికి గల అభిప్రాయము వెల్లడి చేసినాడు.

రామరాజభూషణుని కావ్యమునందువలెనె యిందును మల్లారెడ్డి చంద్రమతిని కొని గొంపోవుచున్న సమయమున కాలకౌశికుని విప్రబాలురు చేసిన అల్లరిని, చంద్రమతి కలహకంఠిచే పడిన బాధలను విడిచినాడు. లోహితాస్యుడు అడవికి వెళ్ళిన సంఘటనము అచ్చట దర్భలు కోయుట మొదలగు

8. య.ష హ. ఆ.2.ప.131.
9. మల్లారెడ్డి షట్చ.చరిత్ర.హరి.ఆ 3.45 ప.

వృత్తాంతము విడిచి ఒక గీతములో బాలుని మరణ వృత్తాంతము మాత్రము వర్ణించినాడు.

గీ॥. "ముని సుతుల గూడి యొకనాడు వనికి నరిగి
దైవ యత్నంబునను సర్పదష్టు డగుచు
నుర్విపైఁ బ్రెళ్ళి మూర్చిల్లి యున్నఁజూచి
మాణవకు లేగి యాచంద్రమతికి దెలుప"[10]

బాలుడరణ్యమున కేగి పాముకాటుచే మరణించిన విషయము, తోటి బాలురు వచ్చి చంద్రమతితో దెలిపిన విషయమంతయు నొక్క గీతములో వర్ణింప బడినవి. తదుపరి చంద్రమతి హరిశ్చంద్రులు స్మశానమున కలియుటయు కథవలె వర్ణనములు వదలి నడచినది. ఈ కథా గమన విషయమున రామరాజ భూషణుని విధము మనమున నిడుకొని కావించినాడు. అంతమందు శంకరకవి కావ్యమును గురించి గౌరన కావ్యమున ప్రక్షిప్త భాగములుగ పేర్కొనిన ఆడి బక యుద్ధ వృత్తాంతాదులనెల్ల వదలి వేసినాడు. అంతియేగాక పద్యమును చెప్పుటయందేగాక కొన్ని సమాసములను శంకరకవి కావ్యము ననుసరించియే మల్లారెడ్డి కావ్యమును సంతరించినాడు.

సీ॥. జీర్ణమై భూత సంకీర్ణ మైన గృహంబు
రత్న సౌధమె నీకు రాజవదన
ఘోరమై బహు మృగాకరమౌ విపినంబు
కేళి వనమె నీకు గినల యోష్టి
తపమై శర్కరా హ్యాప్త మౌ క్షితలంబు
కసుమ తల్పమే నీకుఁ గుందరదన
భారమై వాతాను సార మౌ పెన్దూళి
కుంకుమ రజమెనీకు సులతాంగి

గీ॥. పొందు పడనట్టి యీవన్య భోజనములు
పటు సుధాహార మోనీకు బద్మ గంధి
నాకతంబున బ్రాపించె నీకు నకట
యిట్టి దురవస్థ లెల్ల మదేభయాన[11]

10. మల్లారెడ్డి షట్చ.చరిత్ర ఆ.3.171 ప.

అని వర్ణించు పట్ల శంకరకవి కావ్యమునందలి మూడాశ్వాసము నందలి 38, 39 పద్యముల బోలియున్నది.

సీ॥ భాసురమణిమయ ప్రాసాదనిశ్రేణు లెక్కంగ మోవదీయిందు వదన" [12]

అన్న పద్యమందలి ఎత్తుగడతో పాదాంత్యభాగములగు 'యిందువదన మొదలగు పదములను గ్రహించి 39వ పద్యాంతమందలి

"తరళ నేత్రకు నానిమిత్తమున నకట
యవిరళంబైన యాయాన మావహిల్లె"

అను పద్యాంతముతో సీసమును అంతము చేసినాడు. విశ్వామిత్రుడు సుఖార్థమై హరిశ్చంద్రుని ధనము కోరినప్పుడు శంకరకవి కావ్యములో

క॥. జనుడు కరిణెక్కి దేహం
బనయము నిక్కించి రత్నమంబరమునకై
చన విడిచినంత ప్రోవిడు
ధనమిచ్చిన నధ్వరము యథావిధి నడుచున్[13]

అని కంద పద్యములో వర్ణించ మల్లారెడ్డి తన కావ్యములో కందములోనే సీపద్యము రచించినాడు.

క॥ కరిణెక్కి నిక్కి పురుషుడు
వర రత్నము పూని యెగుర వైచిన పాదవుం
ధర ధనము రాశి పోసిన
హరి కర్పణ మగుచు సాగున న్మఖమున్ [14]

---

11. మల్లారెడ్డి షట్చ.చరిత్ర హరిశ్చ ఆ 3 29ప.
12. శంకరకవి హరి ఆశ్వా.3 వ 38-39
13. " " " ప.202
14. మల్లారెడ్డి షట్చ.హరికథ ఆశ్వా.2.వ 30.

అటులనే గౌరన కావ్యద్విపదలననుసరించినాడు. ఇంద్రుడు సభలోని ముని పుంగవులను జూచి

మూడు లోకముల మునుమిడి మీరు
చూడని యట్టి రాజులు మఱిలేరు
వారకమును చన్న వారిలో నున్న
వారిలో బుట్టెడి వారిలోపలను
బలికి బొంకని మహీపాలుండు గలడె" [15]

ఈ ద్విపద భాగములె గ్రహించి మల్లారెడ్డి ఆటవెలది పద్యముగా రూపొందించినాడు [16]

ఆ॥. చన్నవారిలోన జనియింపగలవారి
లోననున్న వారిలోన దెలియ
సకల లోకములను సత్యవాచారూఢి
వెలసి నట్టిరాజు గలఁడె యెందు

ఈ విధముగా పరిశీలించినచో అనేక పద్యములు శంకరకవివేగాక గౌరన ద్విపదలను వాని భావముననుసరించి మల్లారెడ్డి తన కావ్యమును తీర్చి దిద్దినాడు. అంతియేగాక కథాగమన మంతయు పూర్వకవులననుసరించి హరిశ్చంద్రునకు దర్శనము గావించి చివరకు అయోధ్యకు వచ్చి రాజ్యపాలనము చేసినట్లే కథాంతము చేసినాడు. ఈతడు సంగీత కళానైపుణ్యముతో బాటు వ్యాకరణ ప్రౌఢిమను కూడ తన కావ్యములో ప్రదర్శించినాడు. అయోధ్యా నగరమును హరిశ్చంద్రుడు పాలించుపట్ల వాని గుణములను కీర్తించుటతో నిట్టి వర్ణన గావింపబడినది.

సీ॥. ప్రౌఢిసదాదేశ పద విభక్తు లెఱింగి
సంధి విగ్రహములు సరణి దెలసి
వివిధాగమాంగముల్వేడ్క బ్రతిష్ఠించి
పరరూప వినిపాత భంగులరసి

15. మల్లారెడ్డి షట్చ.హరిశ్చంద్రకథ ఆ.1 ప 45
16. మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్ర.హరి.కథ ఆ. 1.38ప.

యనురక్తి గుణ వృద్ధుల లరంగ బోషించి
ప్రకృతి ప్రత్యయ లీల బయలు పఱచి.
ఘన సూత్ర వృత్తులు గణక సంఖ్యలు నేర్చి
యవ్యయ భవ్య వాక్యములు పలికి

తే॥. ప్రకృతి భావంబు పూర్వరూపంబను గాంచి
యుర్వి నేలుచునుండు నభ్యుదయ మహిమ
మానవేంద్రులలోనన హీనరాజ
శబ్దవిస్ఫూర్తినా హరిశ్చంద్ర నృపతి

అంతియేగాక అయోధ్యానగరమును వర్ణించుచు అచ్చటి ధాన్యరాసులను వర్ణించు సందర్భములో నుత్తర దక్షిణాయణములుగా నూహించి వర్ణించినాడు.

ఆ. ధాన్యరాసులచ్చట దన ద్రోవ యురికట్ట
రవియు దక్షిణోత్తరము కొరంగి
యరుగు తన దక్షిణాయ నంబనుత్త
రాయణంబనగ నమరె జగతి [17]

ఇట్టి శాస్త్ర పరణియ గాక శబ్దాలంకార వైభముతో తన పద్యములను నడిపించినాడు.

సీ॥. గోపుర గోపుర గోపుర ప్రతిమంబు
కల్పద్రు కల్పద్రు గౌరవంబు
మానవ మానవ మానవాధి శయంబు
మణిజాల మణిజాల మంజిమంబు
సారంగ సారంగ సారంగ నయనంబు
సుమనోబ్జ సుమనోబ్జ శోభితంబు
బహుదామ బహుదామ బహుదామ చిత్రంబు
ఘనసార ఘనసార గంధిలంబు

17. మల్లారెడ్డి షట్చ.హరి.ఆ 1.35 ప.

తే॥. భవ్యకాసార కాసారక బంధురంబు
జవన సైంధవ సైందవ సంకులంబు
బహుళ కేతన భస్థలంబు
నైవిజృంభించె సిరినయోధ్యాపురంబు

ఇందు మొదటి పాదములో మూడు పర్యాయములు రెండవ పాదమున రెండు పర్యాయములు నాపదము వాడబడినది. అయోధ్యానగరమునందు సంపద వ్యాపించిన విషయమిందభివర్ణింపబడినది. ఈతనికి చంద్రమతిపై ప్రీతిమెండని కుకవులను నిందించినట్లే వివిధ గతుల కందములను వృత్తిము లను వ్రాసి చంధోగతిలో తన ప్రతిభను చూపినాడు మూడవ ఆశ్వాస మధ్య భాగములో నిరోష్ఠ్యకందము ఏకాక్షర కందము, ద్వ్యక్షరికందము, అచల జీహ్వాకందము, అర్థయమక గీతము, చతుర్విధ కందము, తలకట్ల కందము, ఏకత్వముల కందము, గుళ్ళ కందము మొదలగు తొమ్మిది రకముల కందము లనే గాక ఖడ్గబంధోత్సాహవృత్తము, దండకము మొదలగు వానినన్నింటిని వ్రాసి హరిశ్చంద్రకావ్యమునకు నూతనత్వము కలిగించినాడు,

o—o—o

షట్చక్రవర్తి చరిత్ర-రామచంద్రకవి

ఈ గ్రంథము శిథిలమగుటచే మొదటి చక్రవర్తియగు హరిశ్చంద్రుని చరిత్రము పూర్తిగా నష్టమైనది. నల చరిత్రమునుండి మాత్రమే నేడు మిగిలినది. అంతియేగాక గ్రంథపాతములనేకము లచ్చటచ్చట గ్రంథము నందంతట కలవు. ఈతడు ఒక్కొక్క కథను పరుసగా నొకొక్క ఆశ్వాసములో వర్ణించియున్నాడు కాని అవతారిక నశించుటచే కవిని గురించిన వివరములు గ్రంథమందు తెలియకున్నవి. నలకథాంతమందు మాత్రమే ఆశ్వాసాంతగద్యము కానవచ్చుచున్నది. దీనిని బట్టి యీతడు కాశ్యపస గోత్రుడని కోదండరామ తనూభవుడని మాత్రము తెలియుచున్నది.

గద్య॥ "ఇది శ్రీమన్నారాయణ కరుణాకటాక్షలబ్ధకవితా
విచిత్ర కాశ్యపసగోత్రపవిత్ర భవత్కథానంధాను
భవవైభవాని ఘట కోదండ రామతనూభవ
సకలసుకవి జన విధేయ రామచంద్ర నామధేయ
ప్రణీతంబైన షట్చక్రవర్తి చరిత్రంబను మహా
ప్రబంధంబునందు నలోపాఖ్యానము సంపూర్ణము" [1]

ఈ ఆశ్వాసాంత గద్యము మిగిలిన కథాంతములందు కానవచ్చుట లేదు. ఈ గ్రంథము నక్కని శైలిలో వ్రాయబడియున్నది. నలకథకూడ ప్రారంభమునుండి లేక కొంతనష్టమైనది నలుడు కుండినపురమునకు చను చున్నప్పటినుండి కలదు.

న———————————వై కుండినపుర మార్గంబున జనుచున్న సమయంబున——— ———.

---

1. షట్చక్రవర్తి చరిత్ర-రామచంద్రకవి నెం. 85 గవర్నమెంటు మాన్యు స్క్రిప్ట్ లైబ్రరి, మద్రాసు. ఈ కావ్యము కాగితముపై వ్రాయబడి యున్నది. ఇందు 260 పేజీలు కలవు. వ్రాత తప్పులు కొన్ని కాన వచ్చుచున్నవి.

తే॥ వినుము ఆదిత్యగణములో విష్ణుబోలి
సరస నక్షత్ర గణములో జంద్రు బోలి
సకల రాజులలో నలచక్రవర్తి
జనగఁ గాంచిరి దిక్పాలసమితి యపుడు.

గీ॥ శ్రీవిద్యాలలితాభిధానములచేఁ జెన్నొందు కాంతామణీ
భావంబుజము సంతసింపగ హరిబ్రహ్మేశ్వరాకరముల్
దేవిందాల చెవిష్టపుల సృష్టి ప్రాభవాయనీవా
దేవీ శాయయ ఉన్న భక్తుల గృపందెల్చి విధుంగొల్చెదన్.

వ॥ అనుటయు నమహత్ముంలకు హర్షోత్కర్షతరంగితాంతరంగుడగుచు
హరికథాసుధాన్మాదగా మోదవిధేయుండగు శుక యోగీంద్రుండు
పరీక్షన్మ నారాజేంద్రునకుం జెప్పినట్లుపరమమహర్షులైన ఋషులకు
జతురవాక్య విశారదవిఖ్యాంతుండగు సూతుండిట్లనియె.

ఈ విధముగ మృదుమధురమైన శైలితో నంకథావర్ణనము గావింపబడిన తదుపరి వరుసగా మిగిలిన కథలు వర్ణింపబడినవి.

కథాంతమందు

తే॥ అతులితంబైన కార్తవీర్యార్జునా
చరిత మెవ్వరు సద్భక్తి జదువవ్రాయ
విను గోరిన వారికి వివిధ చోర
బాధలెల్లను బాయును బరముగల్గు.

అని ఫలశ్రుతి కూడ చెప్పబడినది.

సకల కథాసార సంగ్రహము

—రామభద్రకవి[1]

ఈతడు కాశ్యపస గోత్రుడు. ఆపస్తంబ సూత్రుడు. ఆశ్వాసాంత గద్యములో తండ్రిపేరుగాని యీతనిని గురించిన మరియే యితర వివరములు గాని లేవు[2]. ఈ గ్రంథ మొక స్వతంత్ర గ్రంథముకాక అనేక కవుల గ్రంథములనుండి గ్రహించిన పద్యములతో కూర్చబడినదని పలువురి అభిప్రాయము. ఈ గ్రంథమునుగూర్చి సి. పి. బ్రౌనుగారు కూడ అట్లే అభిప్రాయపడినట్లు సకలకథాసార సంగ్రహ గ్రంథమునందే పేర్కొనబడియున్నది.[3]

---

1. నెం. 855 గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరి మద్రాస్. ఈ గ్రంథము కాగితములపై వ్రాయబడియున్నది. ఎనిమిది ఆశ్వాసములవరకు పూర్తికథయు తొమ్మిదవ ఆశ్వాసములో కొంత కథమాత్రమె కానవచ్చుచున్నది. వ్రాతతప్పులుకలవు.

2. ఇది శ్రీమద్రామభద్ర ప్రసాదలబ్ధకవిత్వ విశారదసత్కవిమిత్రయాపస్తంబ సూత్ర కాశ్యపసగోత్ర పవిత్ర రామభద్ర ప్రణీతంబైన సకల కథాసార సంగ్రహము.

3. "This is an illeterate poem of no merit, whatever Parts are superior are stolen from Latter 'authors' July 1843 (sd) C. P. Brown"

అంతియేగాక 1840 అక్టోబరునెల ప్రాంతములందు బ్రౌనుదొరగారు మెకంజీ లైబ్రరినుండి వ్రాయించిరని తెలియుచున్నది.

రామభద్రకవి తనను కృష్ణదేవరాయలు పిలిచి "సకలకథాసార సంగ్రహమును వ్రాయుమని కోరినట్లుగా తన గ్రంథములో పేర్కొనినాడు.[4]

ఇందు రాయలు సకల పురాణేతిహాస ప్రబంధరచనాధ్యక్షుడవని రామభద్ర కవిని పొగడినట్లుండుటచే నీకవి యితర కావ్యములెన్నియో రచించి యుండవలయును. కాని ఈతడా కావ్యములేవియో యెచ్చటను పేర్కొనడు.

అంతియేగాక యీరామభద్రకవి తనకు శ్రీకృష్ణుడు స్వప్నమున సాక్షాత్కరించి సకలకథాసారసంగ్రహమును రచింపుమని కోరినట్లును, రాయలకావిషయము తెలుపగా సంతసించి వారికి కావ్యము నంకితము చేయుమని తెలిపినట్లుగా వచనమున పేర్కొనినాడు.

వ॥ మదీయ భాగ్యవశంబున స్వప్నకాలంబు నందు ప్రసన్నుండై
వరమ మంత్రోపదేశంబుజేసి యంతర్హితుండైన
నేనంతట మేలుకాంచి————కర్నాట మహీమండలా
ఖండలుండును ప్రచండ పరాక్రమ వరరాజే
మండాలకంఠీరవుండును నగు నర కంఠీరవరాయడు
ప్రేరిత సకల కథాసార సంగ్రహనామక ప్రబంధంబు
రచియింప జాలుటకునిప్పుడు గదాసమర్థుండనైతినని

వర్ణించెను. కాని యిందు కవి కృష్ణరాయల నామము పేర్కొనక కర్నాట మహీమండలాఖండలుండగు నరకంఠీరవరాయుడని పేర్కొనినాడు.

4. ఇట్లు కీర్తి విస్తార ధురంధరుండగు కృష్ణరాయ నరపాలుండొకనాడు నను బిలిచి శ్రీమత్సీతారమణ చరణకమల పరిచరణాయత్తమతి [illegible] సుండవు బహువిధ కవితా చమత్కార ధుర్యుండవు నానా పురాణేతిహాస ప్రబంధ కవితారచనాధ్యక్షుండవు. మన్మనోరథ [illegible] కుండవగుటంజేసి పురాతన మహాకవి విరచిత ప్రబంధంబు [illegible] భగవద్భక్తి నిష్ఠాగరిష్ఠులగు రాజశ్రేష్ఠుల వృత్తాంతము [illegible] లగునట్లుగా ప్రశస్త కథలు విన్యాసంబుగా వినవలయునని [illegible] మరియునిట్లనియె.

రెండు గద్యములందలి కృష్ణరాయలనామము ననుసరించి యీకవియే "రామాభ్యుదయ రచయితయగు అయ్యలరాజు రామభద్రకవి యని తలంచుచున్నారు. కాని సకల కథాసార సంగ్రహకర్త యింటిపేరు "పుత్తేటి" వారని సకల కథాసార సంగ్రహమునందే పేర్కొనబడుటయేగాక యీతడు కృష్ణదేవరాయ ఆస్థానములో కలడని పేర్కొనబడినది కాని పై గద్యములో "ఎలకూచి సాహిత్య లక్షణ చిత్రకవిత్వప్రభావంబులొక్కచోటం గనుపడ రచియింపవలయునని' వ్రాయబడినది. ఎలకూచియనగా యెలకూచి బాలసరస్వతని తలంచినచో యీ కవి కృష్ణరాయల కాలమునకు తరువాతవాడని స్పష్టముగా తెలియుచున్నది.

ఈ సకల కథాసార సంగ్రహమునందు షట్చక్రవర్తుల చరిత్రముతో పాటు ఇతర చక్రవర్తుల చరిత్రముకూడా వర్ణింపబడినది. ఇందు మొదట హరిశ్చంద్రోపాఖ్యానకథ వర్ణింపబడినది. శ్రీకృష్ణున కంకితము చేయబడినది. కావ్యాంతమందును కృష్ణప్రార్థన కావింపబడినది.

చ॥ కడు వచియింపరాని ఘనకష్టములెల్లను గృష్ణసత్కృపన్
గడచితిమింక మీదనస్తుటి రాజ్యదామభివృద్ధి చొ
ప్పడు నని మీవు గోరుటలు బాపురె వ్యర్థములాయెనింకనే
నుడుగనేల మృత్యు వెదనరాల్కొని కానగవచ్చు చోటులన్.

గౌరనాదుల హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యములందు ధర్మరాజాదులతో మార్కండేయ మహర్షి యీకథ చెప్పుచున్నట్లు కలదు. కాని యీ కావ్యమునందు శుకుడు పరీక్షిత్తునకు నీకథ చెప్పుచున్నట్లు సూతుడు మునులతో చెప్పుచుండెను. భాగవత మహాపురాణము శుకమహర్షి పరీక్షిత్తునకు చెప్పుచున్నట్లు కలదు. దానిననుసరించి యీ కవి అట్లు కల్పించియుండవలయును. తదుపరికథ గౌరన, శంకరకవి, మొదలగువారి కావ్యములననుసరించి తన కథను నడిపించినాడు. ఇందు మొదట సాకేతపురవర్ణనము గావింపబడినది.

తే॥ ధరణీ కాంతకు ముక్తా
ధరణంబన తేజమొసగి బహుతర దివ్యా
భరణంబులు గల దంతులు
పురమున చెలయింప గలిగి పొలుపొందు ధరన్

అని వర్ణించిన విధమ ఆ నగర చక్రవర్తియైన హరిశ్చంద్రుని [illegible]
గావింపబడినది.

శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యాన పంచమాశ్వాసము [illegible]
"అకటా! చేరెడు నేలయుండగదె"

అన్న పద్యమును కొలది మార్పుతో నీ గ్రంథమున [illegible]
మున రాసుచున్నాడు.

మ॥ అకటా చేరెడుచోటు నుండగదె సప్తాంభోధిపర్యంత కా
జ పులాగ్రేసుకతప్త హేమ మకుటాంబ్రప్రత్యు [illegible]
ప్రకర భ్రాజిత పాదపంకజ మహారాజేంద్ర [illegible]
వికలత్వాక్రాంతతనేడ్పు నేత్రయముగ [illegible]

ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము

—తక్కెళ్ళపాటి లింగనామాత్యుడు

నాలుగాశ్వాసములు గలిగిన ఈ కావ్యములో గౌరనాదుల హరిశ్చంద్ర కావ్యమునందలి పాత్రల పూర్వజన్మవృత్తాంతములు వర్ణింపబడినవి. శ్రీనాథు ననుకరించుచు నీతడు తను వ్రాసిన కృతులను ఇట్లొక సీసములో పేర్కొనినాడు.

సీ॥ తగ రచించితిని మదన మోహినీ విలాసంబు
మెప్పుగ యౌవనమునందు
భక్తి సూర్యతనయా పరిణయంబనెడు
ప్రబంధంబు జెప్పితి ప్రౌఢిమమున
నానెన్క విద్యుత్ప్రభా విలాసము నేర్క
ఘటియించితి యక్షగాన గీతి
నవపది యేండ్ల ప్రాయమున నుత్తర హరిశ్చంద్ర
కథ మొనర్చ సారమతని
వేంకటేశ్వర శ్రీరామ విభుల కెలమి
నంకితంబుగ మును జెప్పినట్టి కృతుల
కితనిది గృష్ణునకు సమర్పించి యుపుశు
యిలను ధన్యుడనైతి నార్యులు స్తుతింప[1]

తొంబది సంవత్సరముల ప్రాయమున ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము వ్రాసినాడు. ఈతడు వ్రాసిన కావ్యములలో విద్యుత్ప్రభావిలాసము తక్క తక్కిన గ్రంథములు లభ్యములగుచున్నవని పూండ్ల రామకృష్ణయ్యగారు ఈ కావ్య పీఠికలో పేర్కొనిరి[2]

1. ఉత్తర. హరి. తక్కెళ్ళపాటి. అవతారిక పద్యం.16
2. ఉత్త. హరి. తక్కెళ్ళపాటి పీఠిక. బడయరు వీరనాగయ్య, పూండ్ల రామకృష్ణయ్య శ్రీ అముద్రిత గ్రంథచింతామణి, పత్రికాధిపతులు. 1-5-1891 నెల్లూరు.

ఈ కావ్యమును వెన్నుండగు శ్రీకృష్ణున కంకిత మొసంగినాడు.

అవతారిక:- అవతారికలో నంకిత మొసంగిన వృష్టికులవంశ [illegible] శ్రీకృష్ణు నికే గాక రుక్మిణీసతిని, శివపార్వతులను, సుద్దులకైనట్టి [illegible] విఘ్నరాజేశ్వరుని వరుసగా ప్రార్థించెను. ఈ కవి [illegible] పేర్కొనక "సుకవి బృందముల నృదిని నెంచి మ్రొక్కెదన్" [illegible] వందనములు నొసంగెను. తదుపరి కుకవి నింద గూడ గావించి [illegible] దుష్కవులను వారిని పేర్కొనెను[3]

గర్భితక నరచి నా సం
దర్భంబులు తెలియలేక తగుకార్యములన్
నిర్భాగ్యపు దుష్కవులకు నియమము గలదే[4]

అనుచు వ్రాసి అంతటితో వదలక వారినొక ఉపమానముతో [illegible]

నవరస భవ్య కావ్యము ఘనంబుగ వ్రాసి తాను [illegible]
ర్థవితతి మెచ్చ జేయుచో నీకాంతి విలాస మనోహరాం[illegible]
యుసతి వయో విభూతి సొబగొందెడు గాంత [illegible]
ప్రవిమల రీతి బాలు మది రంజిల్లగా ఘటియింప నేర్చునే[5]

తన కావ్యము రసిక కవులచే తప్పక నాదరింపబడునని [illegible] వతి విలాస వైభవములు బాలకులానందింపలేనట్లు, [illegible] అర్థము చేసుకొనజాలరని సమాధానపరచుకొనినాడు. [illegible] ఇతరులచే విమర్శింపబడు విషయము నీతని మనోధైర్యము [illegible] తెలిపినాడు. ఏకాలమైనను మానవులొక్కటే గదా! విమర్శ[illegible] భోజనము. పొరుగుపచ్చ కంటకమై పోవును. ఎట్టి [illegible] చేయ సాహసించెదరు.

3. అవతారిక పద్యం 8.

4. త. కె. పా. ఉ. హరి. అవతారిక పద్యం 9.

5. అవతారిక పద్యం 10.

ఆశ్వాసాంతమందు షష్ఠ్యంతములలో కందపద్యమునే[6] గాక స్వాగత వృత్తము[7] వసంతతిలకము[8] ఇంద్రవజ్రవృత్తము[9] మందాక్రాంతము, మొదలగు వివిధ గతుల ఛందముల నుపయోగించినాడు. ఆశ్వాసాంతగద్యము ననుసరించి శృంగార కవిత్వ వైభవుడైన తక్కెళ్ళపాటి వెంకటపతి తనూభవుడని సరస పాండిత్యుడని తెలియుచున్నది.

“ఇది శ్రీ మద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధ సారస్వత విచిత్ర హరిత సగోత్రాపస్తంబ సూత్ర శృంగార కవిత్వ వైభవ తక్కెళ్ళపాటి వెంకటపతి తనూభవ సరస పాండిత్య లింగనామాత్య ప్రణీతంబైన ఉత్తర హరిశ్చంద్ర కథయను మహా ప్రబంధమునందు” దీనిననుసరించి వేంకటేశుని భక్తుడుగ ఆతని వరప్రసాదముచే నీ కావ్యము వ్రాసినట్లు పేర్కొనినాడు.

సందర్భము :- గౌరనాడుల హరిశ్చంద్ర కావ్యములో వలెనే యిందును ధర్మరాజాదులతో మార్కండేయ మహర్షి యీ కథ చెప్పుచున్నట్లు కలదు. ఇది ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కథ యగుటచే నిందు ధర్మరాజు “ఇంద్ర సభలో విశ్వామిత్రుడు వశిష్ఠు వయినీసున వాదు ఘటియించినది మొదలుగల కథ చెప్పితివి తదుపరి కథ చెప్పుమని వేడుకొని” నట్లు మార్చబడినది. అందులకు సంతసించి మార్కండేయుడు హరిశ్చంద్రునకు భగవంతుని దర్శనానంతరము జరిగిన కథ చెప్ప మొదలిడెను.

ప్రథమాంకము:- హరిశ్చంద్రుడు సత్యసంధతకై రాజ్యభ్రష్టుడై సర్వమును గోల్పోయి కాననము నందు పడరాని పాట్లు పడి చివరకు కాశిచేరినాడు. అచ్చట ముని ఋణధనమునకై భార్యాపుత్రుల నమ్ముటయేగాక తానుకూడ నమ్ముడుపోయి ప్రాణత్యాగము చేయనున్న హరిశ్చంద్రునకు శ్రీలక్ష్మీ సమేతుండై శ్రీహరి ప్రత్యక్షమయ్యెను. అచ్చటనుండి ప్రథమాశ్వాసకథ ప్రారంభము గావింపబడినది. ఇందు విశ్వామిత్రుడు తాను వశిష్ఠునితో వాదము

6. ఉ. హ. ప్ర. ఆ. షష్ఠ్యంతములు
7. ఉ. హ. వ్ర. ఆ. షష్ఠ్య
8. ఉ. హ. ద్వి. ఆ. షష్ఠ్య
9. ఉ. హ. తృ. ఆ. షష్ఠ

నందు పలికిన మాటలన్నింటిని నిలుపుకొనిన విషయము వివరింపబడినది విశ్వామిత్రునిచే తిరిగి రాజ్యము పొందిన హరిశ్చంద్రుడు తన రాజధానికి తిరిగి వచ్చునపుడు జనులు కడు సంతసముతో ఎదుర్కొనిన విషయము, హరిశ్చంద్రుడు భార్యాపుత్ర సమేతుండై పురి ప్రవేశించిన విషయము కడు విశదముగను, రమ్యముగను వర్ణింపబడినది. తదుపరి సాయంతన వర్ణనము, ప్రాతఃకాలవర్ణనము గావింపబడి ప్రథమాంక కథ ముగిసినది.

ఈ కథయందు లింగనామాత్యుని ప్రతిభ కొనియాడ దగినది. మార్కండేయుని ధర్మరాజు ప్రశ్నించుటలోనే చమత్కారము కాన్పించుచున్నది.[10]

"నృపు బొందెం పగ లేకా
తపసియుఁడు మోసపోవు తత్కథలెల్లన్
నిపుణత గా వినుపించితి
రెపుడవ్వల నేమి నడచె నెఱిగింపు దగన్"[11]

అనుటకు మార్కండేయుడు కడు ముదమునంది ఉత్తర కథను ప్రారంభము గావించెను.

శ్రీలక్ష్మితోనున్న శ్రీహరిని సమీపించిన గాధి తనయుడు తన ప్రతిజ్ఞ నను సరించి సురనాథుచెంత సరిగద్దెపై హరిశ్చంద్రుని నుంచవలయునని చెప్ప భూచక్రము నేలుటకై హరిచక్రము హరిశ్చంద్రుని కీయ ప్రార్థించెను. అందులకు శ్రీహరినవ్వుచు హరిశ్చంద్రున కవసర సమయములందు చక్ర సహాయము లభింపగలదని చెప్పి హరిశ్చంద్రుని దీవించి చనెను. విశ్వామిత్రుడు తన పుణ్యములో సగభాగమిచ్చి తిరిగి రాజ్యమునొసంగి తన శిష్యుడగు సుయజ్ఞునకు వడిగ వ్రాసి లేఖపంపెను. అంతట కాశికాధిపతి సమస్త కాన్క లిచ్చుటయే గాక తాను వెంట అయోధ్య కేగినట్లు కూడ చెప్పబడినది.

"అంత రథాశ్వ కుంజర భటావళితో జనుదెంచి కౌశికా
కాంతుడు కాన్కలిచ్చి పొడగాంచిన మెచ్చుచు నాదరించి య

10. ఉత్తర. హరి. ప్ర. ఆ. ప 3.
11. ఉత్తర. హరి. ప్ర. ఆ. ప 19.

తన్నింతి భామా సమేతుడయి యాతడు వెంబడి భక్తి గొల్చిరా
నింతి సుతుండు దాను రథ మెక్కె నృపాగ్రణి వైభవంబునన్[12]

కాశికాధిపతియే గాక నగర సదుమ రాజులందరు భూరి కానుకలిచ్చి సత్కరించుచుండ హరిశ్చంద్రుడు నగరమునకేతెంచు వార్తలెరింగి జనులందరు కడు సంతసమున నుప్పొంగిరి. గురునానతి పొందిన సుయజ్ఞుడు పట్టణమంతయు నలంకరించుటకై యాజ్ఞయొసంగి మంత్రి సామంతాదులు వెంటరాగా సైన్య సమేతుడై హరిశ్చంద్రునెదుర్కొనెను. హరిశ్చంద్రుని సర్వవిధముల స్తుతించి, నగరమునకు తోడ్కొనిపోయెను. ఇచ్చట లింగనామాత్యుడు సుదీర్ఘవచనమును వ్రాసెను. ఈ వచనము ప్రౌఢమై సంస్కృత సమాస భూయిష్ఠమై అలంకారయుక్తమై ప్రబంధకవుల రచనకు సాటియగుచున్నది. ఈ వచనమునందు నగర అలంకారము హరిశ్చంద్రుడేతెంచు నప్పటి ఆర్భాటము వర్ణింపబడినవి.

"అని బహువిధంబుల ప్రస్తుతించుచు సర్వాంగ సువర్ణ ప్రభాభాసురంబై సుమేరు సన్నిభంబగు నత్యున్నత సౌధాగ్ర రాజాకారంబుగా నెంచి కాంచన రథంబుం దధిరోహించి కహళ భంభా పటహ ఢక్కా కాహళ మృదంగ సంగీత వాద్య ప్రఘోషంబులున్నత్తేజ వేదమంత్ర ధ్వానంబులు గగనంబున జెలంగ నని మిష ప్రసూన వర్షంబులు హర్షంబెసంగింప పవిరత్నకలిత గౌరవ యూథ పన సుమ బహువర్ణాకార విస్ఫురిత కనక కేతన వ్రాతంబుల నిబిడంబుగా మహా వైభవసాంద్రుండై హరిశ్చంద్రుడు ధరాతలేంద్రుడు నిజాగమనంబాకాంక్షించుచు నత్యుత్సాహంబున నుండి సుయజ్ఞకోటుం జనుదెంచినయాప్త సామంత పురోహితామాత్య బాంధవ పౌరజనపరివారిత శ్రీమచ్చిత్రగత కటాక్ష వీక్షణామృత ధారాభిషిక్తుం జేసి మధుర వివిధ నాదింపుచు సర్వవిశేషంబుల శోభితంబగు నయోధ్యాపురంబుజొచ్చి పురమధ్య వసుపున సంకుమద కుంకుమ మృగ మదోపేత బహువిధ కుసుమ పరిమళామిళితాభిరామంబై భృంగ సంగీత వాద్యంబులతో దోడ్కొని వచ్చుటకై నెదుర్కొను లీల నెలయు మంద మంద మలయ పవమానము కాలాగరుధూపంబులకానందంబందుచు రాజమార్గంబునం జనుదెంచు సమయంబున[13]

12. ప్రీ. ఆ. వచనము. 25
13. ఉ. హరి. ప్రీ. ఆ. వ. 27.

ఈ విధముగా నీవర్ణన మంతయు అఖండ వాక్యముగా పలుకబడి గాంభీర్యముగా సుదీర్ఘ వర్ణనముతో నిండియున్నది. ఇంత సుదీర్ఘ వచనమే మీ కావ్యమందు మరి యెచ్చటను కానరాదు.

సుగంధ సుమ మిళిత పరిమళములతో భృంగనృత్య సంగీత వాద్యం బులతో పదంబులతో ముదంబందుచు హరిశ్చంద్రుడు రాజమార్గంబు నంటి వచ్చుచుండెను. గృహిణులందరు తమ గృహ ప్రాంగణంబుల నిలువంబడి కడు సంరంభముతో నేతెంచు నా సత్యసంధుని జూచి పలువిధముల వితర్కిం చిరి.

సీ॥ ఈ చక్కదనము మార మేశాల కాద్యక్ష
వర సూనులకు దలంపు గాదె
యీవితరణ మాబ్జశావల్ల భామేయ
చింతామణుల కెల్ల సిగ్గుగాదె
యీశౌర్యమాయుమాధీశ షణ్ముఖ
విక్రమాటోపముల కన్న మేటి గాదె
ఈ వైభవంబు దేవేంద్ర ధనాధిప
విశ్రుతశ్రీలకు వెగటు గాదె
యిట్టి సన్నుత చారిత్రునిట్టి ఘనుని
నిట్టి నిత్య సత్య వ్రతునిట్టి రాజ
సార్వభౌమ హరిశ్చంద్ర చక్రవర్తి
సాటిగలరె జూడ ముజ్జగము లోన[14]

అని అతనిని కీర్తించుటయేగాక విశ్వామిత్రుని నిందించిరి. ఇంతలో హరిశ్చంద్రుని వెలన రథమెక్కి వచ్చుచున్న చంద్రమతి వారికంటబడినది. ఆమె జగన్మోహనాకారము వారిని ఆశ్చర్య చకితులను జేయ నిట్లుపలికిరి.

ఉ॥ ఇక్కడ చూడ రమ్య రథమెక్కి నృపాగ్రిణి దాసి వచ్చునే
చక్కదనాల వెంకి నవసార సుగంధ పువెంకి చొక్కపున్
జక్కెర విల్తు చేరి నెఱ చాయల వంకి సురల్ దొలంకు నీ
చిక్కని నిక్కు జక్కవల చిన్నెల చన్నుల పొంకి మెచ్చగన్

14 ఉ. హ. వ్రి. ఆ. ప. 18.

మొదట రథముపై గాంభీర్యముగా నున్న హరిశ్చంద్రుడు వారి కంట బడుట తదుపరి అతని ప్రక్క ఒదిగి కూర్చున్న చంద్రమతిని వారు చూచుట సమంజసము. అట్లు వ్రాయుట కవి ప్రతిభను తెలుపు చున్నది. "శృంగార కవిత్వ వైభవుడనని" కీర్తింపబడిన ఇతడిట్లు తన ప్రతిభను చాటినాడు.

ఆస్త్రీలు అంతటితో నామెను వదలలేదు. ఆమె సౌందర్యాభి వర్ణనము గావించిరి. రాజుకు తగిన రాణిగా వర్ణించిరి.

సీ॥ ఆననాబ్జము మందహాసరోచులు చంద్ర
చంద్రికా న్యాయ విశ్రాంతి నెసగ
సుధ జిందు మోవిపై సుడియు తేనియు పల్కు
క్షీరోదక న్యాయ సాత మొనయ
దంతకోరక పఙ్క్తి తాంబూల సురప్రాప్తి
రత్నకాంతి న్యాయ రంజితముగ
గోమలాంగంబు కుంకుమ గంధ గంధమై
సుమ సౌరభ్య న్యాయ సమద నొంద

ఇట్లు పురజనులు కీర్తించుచుండ నాచక్రవర్తి రాజవదన లొసంగు నీరాజనములు గైకొని రాజసదనంబు ప్రవేశించెను.

తదుపరి లింగనామాత్యుడు చేసిన సాయంతన ప్రాతః కాల వర్ణనములు కడు సహజములై చమత్కార యుతములై యొప్పునవి.

"సాయంకాల మైనది. సూర్యబింబము పశ్చిమాద్రి నిలిచినది. హరిశ్చంద్రుడు తిరిగి భూభారము వహించినాడు. అందుచే అంతవరకు భూభారము వహించిన ఆదిశేషువు తన భార మితడు చేకొనియెను కదా యని రాజును చూడరాగా నాపడగ మీద మణిప్రభో యనునట్లు సూర్యబింబము పశ్చిమాద్రిపై నిలిచినదని కవి ఉత్ప్రేక్షాలంకార యుక్తముగ వర్ణించినాడు.

గీ॥ తనదు భూభారమితడు చేకొనియె భళిరె
చూతమంచు హరిశ్చంద్రు జూడవచ్చు
ఫణిత ఫణి రాట్ఫణామణి ప్రభ యనంగ
నపరగిరి నిల్చె నినుడప్పు డరుణ రుచుల [15]

15. ఉ. హ. ప్ర. ఆ. వ. 39.

తుదుపరి సూర్యుడపరాంబుధిని మునిగినాడు. తమస్సంతయు జగాన నాక్రమించెను. ఇంతలో చక్కని చుక్కలు చిక్కగా వినువీధిని వెలసినవి. కవి ఈ సమయమును నెంతో రమ్యముగా వర్ణించినాడు.

చ. నిరుపమ మిత్ర పంశకరు నిర్మల మానసదుగ్ధ వార్ధినే
పురకల కౌశికుండనెడు మందర మాగి మథింపు చుండ భూ
సురులకు దృప్తి గొల్పెడు యశోమృతమున్ జనియింప దుంపురుల్
జెరసిన రీతి యంతగ నుపించెను తారలు దొరతన్ దివిన్ [16]

తదుపరి చంద్రోదయమైనది తెల్లనికాంతి అంత జగాన వ్యాపించినది.

చ॥. రవికుల వర్యుడెవ్వడో తిరంబుగ నన్నడకించు కీర్తిచే
భువి దనరారె నంచలుక బొందుచు రోషకషాయ ధీధితిన్
దివి తలయెత్తి చూచి యది తేకువతో గని వెల్లనౌగతిన్
ధవళి మతో నొనంగె శశి తదహితోదయ కాంతిసంతటన్ [17]

మొదట చంద్ర బింబము కొంచెము ఎరుపుగా నుండి పిదప తెల్లనై పైకెగయును. ఈ వర్ణనలన్నియు హరిశ్చంద్రుని కాపాడించుట ఇందు విశేషము.

భోజనము కావించిన రాజు పండు వెన్నెలలో సుఖోపవిష్టుడై కాశీరాజుతో ముచ్చటించిన పిమ్మట అతనికి సెలవొసంగి విడిదికి పంపెను. తదుపరి తాను విశ్రమించెను. ఇచ్చట రాజు అతిథి మర్యాదలలో నేమరుపాటు లేక వర్తించినాడను విషయము లింగన పేర్కొనినాడు.

అంతలో ప్రాతః కాలమైనది. కవి యీసమయమున కూడ నెంతో చమత్కారముగా వర్ణించెను. మొదట కుక్కుటములు మానవులను మేల్కొలుపును. తదుపరి దీపముల కాంతి వెలవెలబోవును. లోకము మేల్కొని సర్వకార్యములకు చేతనత్వము కలిగించును. దీనిని కవి ఎంతో సహజముగా వర్ణించినాడు.

చ॥. సదమల దివ్యతేజు రవి సత్కుల పావన సార్వభౌము న
భ్యుదయము గోరి సర్వజనులుర్వి మనోంబురుహాళి రంజిల్లన్

16. ఉ. హ. ప్ర. ఆ. వ. 43.
17. ఉ. హ. ప్ర. ఆ. వ. 44.

ముదము వెలుంగ వైభవ సమున్నతులై వికసించె పద్మముల్
మదముడంగి తద్విభుల మాత్సర్యని హల్లకముల్ ముడుంగఁగన్

సూర్యుని కాంతి అంతట వ్యాపించినది. పద్మములు సంతసముతో వికసింప కలువలు మదముడంగినవి. హరిశ్చంద్రుడు సూర్యవంశ చక్రవర్తి యగుటచే నాతని అభ్యుదయము గోరు పద్మములు వికసించినవని కలువలు భయపడి ముకుళించినవని తెలిపినాడు.

రాజు వందిమాగధులు కీర్తింప శయ్యపై నుండి దిగినాడు. ఛత్రచామర ఖడ్గాదులు చేపట్టి వెంట భామినులు నడుచుచుండ కనకరత్న పాదుకలు తొడిగి రాజు పయనమై సభాభవనము చేరినాడు. అట్టియెడ నా సభాభవనము అసమానమై యొప్పినది. వివిధములగు మణులతో ముత్యాలతో నిండిన సభా భవనమున పగలు రేయి నేర్పరుప రానట్లుగా నుండెనట. వివిధజనులతో నిండిన నాసభలో బ్రహ్మవైభవిని రాజు పొందెనట.

అంతట సత్యకీర్తికి చిరకాలమునకు రాజును గాంచిన సంతోషము తోడను హరిశ్చంద్రుడు పడిన కష్టములకును కన్నులు చెమర్చెను. హరిశ్చంద్రుడు తన వివేక వచనామృతముతో నాతని పరితాపమును తీర్చెను. తరువాత అంతవరకు గురునానతిచే అచ్చట నివసించుచున్న సుయజ్ఞుడు వెడల ననుజ్ఞ వేడెను. కొన్ని దినములట్లే నివసింపవలయునని రాజు ప్రాధేయపడుటచే నాతడాగిపోయెను. సభాసదులందరు రాజును వీక్షించి తమ హర్షము ప్రకటించుచు నిట్లు పలికిరి.

క॥ ఉంటిమి మీ పాదంబులు
గంటిమి యిన్నాళ్ళకేము కడు ధన్యులమై
మంటిమి మా పాపనిచే
నంటిన యాపదయుఁ బాసె నభయంబధిపా! [18]

అని రాజును పొగడుచు సుయజ్ఞుని నిందించిరి.

---

18. ఉ. హ. ప్ర. ఆ. ప. ౭౯.

ఈ పద్యము బమ్మెర పోతనామాత్యుని భాగవతము నందలి నరకాసుర వధాఘట్టమునందలి పద్యమును తలపించుచున్నది. నరకుడు శ్రీహరిచే నేలకూలగా దేవతలందరిట్లు సంతసించిరి.

క॥ కంటిమి నరకుని వధగా
వింటిమి నేడనుచు వేగ మర్త్యులు మునులున్
మింటం బువ్వులు గురియుచు
బంటింపక పొగడి రోలి బద్మదళాక్షున్ [19]

ఈ విధముగా హరిశ్చంద్రుడు ప్రజలను కాపాడుచు ధరాతల మెల్లను పాలించెను. ఇంతటితో ప్రథమాశ్వాసము ముగిసినది. ఈ విపుల కథావర్ణనము పురాణ హరిశ్చంద్రునియందు గాని గౌరన, శంకర, శరభ కవుల కావ్యము లందు గాని కానరాదు. ఈ కథ ఆధునికులగు కొందరు కవుల కొరవడిన నాటకాదులు వచన కావ్యములు వెలయుట కాధారమైనది.

ద్వితీయాశ్వాసము:- ఈ ఆశ్వాసమునందు చెప్పబడిన కథలు కళాపూర్ణోదయమునందలి కథలను తలపించుచున్నవి. ఇందు మొదట చంద్రమతి జన్మవృత్తాంతము అత్యద్భుతమైనది.

ఒక్కనాడు హరిశ్చంద్రుని కొలువు కూటమునకు వసిష్ఠ మహర్షి యేతెంచెను. సుయజ్ఞుడు పతివ్రతామణియైన చంద్రమతి మంగళసూత్రము భర్తకు తప్ప నితరులకు కానరాకుండ గళమునందుండిన విధము తెలుపుమని ప్రార్థించెను. అంతట వసిష్ఠుడిట్లు చెప్పనారంభించెను.

చంద్రమతి పూర్వ చరిత్రము

కోసల దేశాధిపతియైన జ్యోతిష్మంతుడు సంతానము లేక కడుచింతించి శంకరుగూర్చి తపమాచరించెను. శివుడు ప్రత్యక్షమై వరమొసంగెను. జ్యోతిష్మంతుని భార్య మాగధీలతాంగి గర్భము దాల్చెను. ఇచ్చట లింగన నాలుగు పద్యములలో నాగర్భిణి వర్ణనము గావించెను.

19. పోతన భాగవతము. దశమస్కంధము. నరకాసుర వధ.

క॥ నెల మసలెడు నానాటికి
వలదయ్యెన్ గొను వేగ వళులు నశించెన్
గల కల మగు నెమ్మోమున
నంరెడు బాండిమము మేన నలసట బొడమెన్ [20]

ముఖము పాండిమమగుట శరీరము నలసట పొందుట గర్భిణీ కాంతల లక్షణములు అని కవి ఎంతో రమ్యముగను, సహజముగను వర్ణించినాడు. రామరాజ భూషణుడు వసుచరిత్రమున శుక్తిమతినదీ గర్భమును ఒక్క సీసములో వర్ణింపగా నీతడు నాలుగు పద్యములలో వర్ణించెను ([21])

అంత నెలలు నిండి యొక బాలిక దుష్ట లగ్నమున జన్మించెను. ఆ విషయమును పురోహితులు గ్రహించియు ఆ విషయము రాజున కెరింగింప లేక మిన్నకుండిరి. ఆమెకు చంద్రమతియని నామకరణము చేసిరి. ఆమె దినదిన ప్రవర్ధమాన మగుచు రమానతిని, సపర్ణను, శారదాముఖులను మించియుండెను యౌవ్వనవతియైన యామె తిరిగి దుష్ట లగ్నముననే ప్రథమ రజస్వలయ్యె పురోహితులందరు కడు వగచి రాజునకు నివేదింప న్యాయమని తలంచి రాజు మితహితపరియుక్తుండై యుండుట గమనించి సమీపించిరి. ఎట్టకేలకు నామె దుష్టలగ్నమున రజస్వల యగుటచే

ఈ రాజ్య వారణాశ్వ
సైన్య ధన ధాన్య సామంత సచివ యుతముగ
గాగ దలివంద్రుడు కట శీఘ్రముగ గీడు
నొంద వానుసు విభవయై యుండగలడు [21]

అని తెలిపిరి. ప్రియపుత్రి కా స్థితికి నోర్వజాలక రాజు.

నఱక బడినట్టి వృక్షంబు తెఱగు దోప
ధరణిపై బడి మూర్ఛిల్లె ధరణి విభుడు [22]

---

20. ఉ. హ. ఆ. 2. వ. 32.

21. వసు చరిత్ర భట్టుమూర్తి తృ. ఆ. వ 20.

22. ఉ. హ. ఆ. 2. పద్యము 35

ఆ వార్త విని అంతఃపురమంతయు ఆక్రోశించెను. సపర్యలచే తెలివి నొందిన రాజు వారిని ఉపాయమడిగెను. వారు మణి మాలికా వృత్తాంతము తెలుపుచు నది రాజున కొంటువడి యని తెలిపిరి.

మణి మాలికా వృత్తాంతము :— చిత్ర భానుడను రాజు మధురాపుర మేలు చుండెను. అతని పుత్రిక మణి మాలిక. ఆమె అపురూప సౌందర్యవతి. ఆమె రూపలావణ్యములను వర్ణించిన లింగనామాత్యుని వర్ణన ప్రబంధ వర్ణనకు పోటీ పడుచున్నది.

ఉ॥ కాముని తూపు, చంద్రకళ, కమ్మని పైడి సలాకు, మోహపున్
దీమము కాఱు క్రొమ్మెఱుపు, దీవియ, తావుల దీవి సద్రుచి
గ్రామణి జీవపున్ జికిలి రత్నము చిల్కల కాల్కి నా దగున్
సామజ రాజ యానయెల జవ్వనపున్ సిరి నివ్వటిల్లగన్ [23]

ఆ కన్యను కౌముది తూపులో చంద్రకళలో కమ్మని పైడి సలాకుల క్రొమ్మెఱుపులో చిల్కల కాల్కినాన అనదగునని ఉత్ప్రేక్షాలంకారములో వర్ణించి నాడు. ఒక్క కన్యనిట్టి ఉపమానములలో పోల్చుట లింగన ప్రతిభను చాటు చున్నది. అంతియే గాక లింగన ఆ పువ్వుబోడి వేణిని, పల్వరుస కాంతిని కెమ్మోవి దీప్తిని యేడు పద్యములలో వర్ణించినాడు.

త్రిలోకీ దుర్లభమైన ఆమె రూప సౌందర్యాతి శయమునకు శ్రీహరి మురిసి యుండెను. ఆమె అదృష్టమెట్టిదో కాని అవనజాక్షుడు కడు వేడుకతో పయనమై ఆమెకు జోడుగా వేషధారియై ఆ వనజాక్షి నగరము ప్రవేశించెను.

"వనజాక్షి భాగ్యమెట్టిదో
విని వైకుంఠ నగరంబు వెలువడి మధు సూ
దను డిలకు డిగ్గి మధురకు
ఘనమతి జను దెంచె మాయ గైకొని వేడ్కన్ [24]

---

24. ఉ. హ. ద్వి. ఆ. 50 ప.
25. ఉ. హ. ఆ. 2. పద్యము 51.

ఇచ్చట శ్రీహరి ఏ అందమైన పురుషుని మెచ్చని చాన మనస్సును చూర గొనుటకై బయలుదేరినాడు. అందుచే కడు వేడుకతో నాతడు అలంకరించు కొనినాడు. శిరోజములు దువ్వి కుల్లాయి పెట్టినాడు. నామము తీర్చి దిద్దుటయే గాక కుమారుడై జగన్మోహనాకారముతో హరి పయనమయ్యెను. ఇచ్చట లింగనామాత్యుని వర్ణనము సమయోచితమై యొప్పినది.

సీ॥ ముడి కందని శిరోజములు దువ్వి
వెనుక కల్లన జొన్పి రాజకుళ్ళాయి బెట్టి
జిగి చుక్క నామంబు శ్రీ చూర్ణ రేఖచే హోయలుగా
నుదుట జెన్నొంద దీర్చి
కుంకుమ నోటి సోకుల పైడి సరిపెణ
ల్దీగ్రిడిచు జటి జందెంబమర్చి
గడిదంబు మట్టి చల్లడము పై బంగారు సాటి
చెంగులొకింత జాఅ గట్టి
చెవుల హరు మజి చేకట్టు చిందు ద్రొక్క
జికిలి వన్నె సానె కత్తి చేత ఘల్లు
రనగ నొక్క రాజకుమారుడై పురంబు
జేరె హరి జగన్మోహనాకార లీల [25]

చిపరకారాజ కుమార వేషధారుడు ఉపవీతమును కరవాలమును కూడ మర చక బయలుదేరినాడు. అట్లు ప్రవేశించిన రాజకుమారుని జూచి వెఱగుపడిరి. చిత్ర భానుని తనయ తనసౌధాగ్రమునుండి వానిని చూచినది. విరహమున కగ్గ మైన ఆమె తుడియవస్థకు బాల్పడ చెలికత్తె ఆమెను తెప్పరిల్లజేసి కారణ మడి గెను. మెల్లన వాలుగన్నులు తేలవైచి ఆకన్య కొంకుచు నిట్లు పలికినది.

క॥ ఓయమ్మ చూడలేదా
కాయజ శత కోటి రూప కౌశలు డదెర
ధ్యాయత మార్గంబున నెట
కోయరుగు చున్న రాజ కొమరుని దరుణీ [26]

---

25. ఉ. హ. ద్వి. ఆ. 51 పద్యము.
26. ఉ. హ. ఆ. ద్వి. 58 పద్యము.

అని రాజకుమారుని చేర్చుకున్నచో సైపలేనని మన్మధ బాధకగ్గమై నామె మరల మూర్ఛిల్లెను. అంతట నాచెలికత్తెలు నావృత్తాంతము రాజున కెఱింగించి, ఇన్ని దినములకైన తన కొమరిత నారాజకుమారునకు మన సిచ్చినదని సంతసించి వెంటనే వానిని తోడి తెమ్మని భటుల కాజ్ఞ యిచ్చెను. వారి వెంట వచ్చిన రాజకుమారుడు తన చరిత్ర నతి రమ్యముగా తెలిపెను.

కుహనా భూధరుని చరిత్రము:-

రాజకుమారునిగా వచ్చిన శ్రీహరి రాజును మెప్పించుటకై తన గోత్ర నామములు తనదేశము, తల్లిదండ్రులను చమత్కారముగా వెల్లడించెను. ఆతని పేరు వెన్నెలగంటి శ్రీపతి రాజట. కశ్యపముని వరగోత్రుడట. నివాసస్థానము రత్నాకరపురమట. భోగిరాజు పడకయట. దేవరాజు, రంగపతిరాజు, వెంగళరాజు, వరదరాజులును వానికి అన్నలట. ఈ విధ ముగా శ్రీహరి తన నిజస్వరూపమును మరగు పరుచుకొనుచు పలికెను. అంతియేగాక తన భార్య శ్రీలక్ష్మి సంగతి గూడ తెలిపెను. తాను కమల పతి రాజ కూతురగు కమలను వివాహమాడితినని ఆమె గుణగణములింతింతన రానివైనను ఇల్లరికముండవలసివచ్చుటచే తానా యిల్లరికమున కడు రోసి యిల్లు వదలి వచ్చితిననియు ఎవరైన అన్న వస్త్రములనిచ్చి ఆదరించిన నిలుతు ననియు తెలిపెను. అంతియేగాక తన గుణ గణములను కూడ నమ్మ గర్భి తముగ వాక్రుచ్చెను. వాని మాటలకు సంతసించిన రాజు మహావైభవముగా తన కుమార్తెనిచ్చి వివాహమొనరించెను. తన రాజ్యభారము కూడ వహింపు మని వేడుకొనెను. కాని ఆ మాయాశ్రీహరి ఆతెరగొక్కటియే నే సమ్మతింప నని వినయముగా బలికెను. తదుపరి యా నూతన దంపతులు శృంగార క్రీడలలో మునిగి తేలిరి. కొన్ని దినములట్లు గడచిన పిదప నారాజకుమా రుడు తన యింటికి పోయివచ్చెదనని తెలిపెను. అందరు మిక్కిలి దుఃఖిం చిరి. వారి కెట్లో నచ్చజెప్పి భార్యతో ప్రతిదినము రాత్రి భాగమున వచ్చి చూచుకొనెదనని అది మిక్కిలి రహస్యమని చెప్పి అంతర్ధానమయ్యెను. అంతట పరమాత్ముడు తాను చెప్పిన ప్రకారముగా నామెను కలసి వెడలు చుండెను. కొన్ని దినముల కామె గర్భము దాల్చెను. విషయమెఱిగిన చెలికత్తెలు మిక్కిలి విచారించిరి. రాజున కెఱింగించుట శ్రేయస్కరమని

తలచి వారు రాజునకు నివేదించిరి. రాజు తన వంశమునకుమిక్కిలి కళంకము కలిగెనని విచారించెను.

"స్వాచ్ఛంబు లేని కులమున
నచ్ఛంబు మడి చీర మయల యంటిన రీతిన్
జొచ్చె నవకీర్తి నేడట
హెచ్చుగ నేమైన బాయదెట్లు తరింతున్ [27]

అని పరిపరి విధములుగా వగెచెను. తుదకామెను పరిహరించుటయే మార్గమని తలచి సుదతి నిద్రాసక్తమై యుండగ బంగరు మందసంబున నునిచి నదీ ప్రవాహంబున వదిలిరి. ఇచ్చట నదీ వర్ణనము సుదీర్ఘమై ప్రౌఢమై యొప్పినది.

ఆ నదీ గర్భమున తెలివి గాంచిన ఆ యువతి తండ్రి కృత్యమెరింగి అట్టి సమయమున నా వాసుదేవుడే రక్షయని కడు దీనముగా ప్రార్థించెను. భక్త ప్రహ్లాదుని, గజాధిపతిని అంబరీషుని కాపాడిన అ భక్త పరతంత్రుని పదేపదే కీర్తించెను. సమయ మెరిగిన ఆ విష్ణువు తనవారిచే నామందసము తెప్పించి నిలిపెను. అచ్చట నా కులకాంత భగవంతుని చూసి నమస్కరించెను. అప్పుడు విష్ణువు తన లీలను తెలిపి అమెను ఆశ్చర్యనిమగ్నురాలిగా చేసి గృహమున నామెను నిలిపెను. అంతట కొన్ని దినముల కామెకు పుత్రుడు జన్మించెను. ఈ విధముగా ని కథ సకల రసముల తోడను మనోహరమైన వర్ణలనతోడను నిండి ప్రథమ స్థానము నందుకొనినది. ఈ కథ అత్యద్భుతమైయొప్పినది. కథనుదాహరణముగా తెలిపి పురోహితులు జ్యోతిష్మంతునకు కర్తవ్యోపదేశము జేసిరి. ఋతుస్నానము చేసి బడలి నిద్రించిన ఆమెను మందసమున నుంచి నదీ గర్భము వదిలిరి. ఇచ్చట నదిలో నేగు చుండిన మందస వర్ణనము కడు రమ్యముగ సాగినది.

"క్రూర మృగ వార సంచార ఘోర విపిన
గిరి పరాక్రాంతయై యిరు దరుల దొరయు

27. ఉ. హ. ఆ. 2. ప. 97.

నమ్మహా తటి నీ ప్రవాహంబు వలనను
మందసంబేగుచుండె నపుంచ సరణి" [28]

మందస మెల్లగుచుండ నా జవ్వని మేలుకొనెను. భయకంపితురాలై ఆ మందసము నుండి గుండె తల్లడపడ బొటబొటా కన్నీరు కార్చెను. అప్పటి లింగనామాత్యుని వర్ణనము సహజమై యొప్పినది.

పంచచామరము : చటచ్ఛటా తరంగపంక్తి సారె పేటి ఢీటిగా
నెటో యెటో కటా మనుంగు నేది దిక్కు టంచుతా
దటా తటాన గుండె సారా తల్ల డింపు చుండగా
బోట హొటాన నశ్రులాటు బోటునై దొరంగగాన్ [29]

అంతియేగాక కడు శోకముతో నామె యెలుగెత్తి యేడ్చినది. ఆమె పంచభూతములను పేరు పేరున పిలిచి వాపోయినది. అంతలో ఆ సమీపముననే తపమాచరించు మయుడు కన్నులు విచ్చి మందసమును చూసి శిష్యులను బంపి తెప్పించి దానిని తెరచి అందలి కన్యను చూచి విస్తుపోయెను. అంతట నామెను గని మక్కువతో నామె వృత్తాంతమడిగెను. ఆమె తన వృత్తాంత మంతయు నుడివెను. అంతట మయుడు తన దివ్యదృష్టిచే సర్వమెరింగి తన తపోమహిమచే నామె నాపదల నన్నింటిని కడు దయతో తొలగించెదనని యిట్టు పలికెను.

"ప్రేమ నా సుత మండోదరి యును నొకటి
నీవు నొకటి యె తొల్త దీవించినట్టి
పలుకు జెల్లించెదను దేవతలు నుతింప
దెలియు మెందు కుసుమ సాధింతు నొకటి"

అని చెప్పి కాంతుడామె గళమున గట్టిన మంగళ సూత్రంబు నాతనికి దక్క మరెవ్వరికిని కానరాకుండ చేయుటచే సర్వదోషములు పోవునని దెలిపి ఆమెకు ధైర్య మొసంగెను. అంతటనామె తల్లి, దండ్రి. గురువు, దైవము నతడని యెంచి సేవలు కావించుచు నాశ్రమంబునందుండెను. ఆ గుణవంతు రాలను మయుడు కరుణించి సమస్త భోగనిలయమగు సౌధమొకటి నాశ్రమ

29. ఉ. హ. ద్వి. ఆ. ప. 125.

మమున సృజించి యందామె నుంచెను. ఇంతటితో ద్వితీయాశ్వాసము ముగిసినది.

తృతీయాశ్వాసము : ఇది వసంత ఋతు వర్ణనముతో ప్రారంభము గావింప బడినది. పదునొకండు పద్యములలో నీవర్ణనము కలదు.

"అంతట వసంత మలరె దిగంత వనల
తాంత పరిమళ తోషిత స్వాంత చలిత
శాంత విరచిత మధుక రాజ్యంతరంతయు
లాంత కేశాగ తాని లా క్రాంతు మగుచు.[30]

అట్లు వసంతము ప్రవేశించిన పిమ్మట చెట్లు పండుటాకులు రాల్చుట చిగుర్చుట, పుష్పములు వికసించుట సహజముగా జరిగినది. ఇచ్చట నాయకుని రాక సూచించుచు నీ అరణ్య వర్ణన మిక్కిలి రమ్యమై యొప్పినది. తదుపరి నా చంద్రమతి వనవిహారమునకు బయలుదేరినది.

సీ॥ పొన్న గున్నల నీడ గన్నె మావుల జాడ
మురియుచు డాగిలి మూతలాడు
వృక్షపుంజంబుల వివిధ కుంజంబుల నలరుం
దీవెలల నుయ్యాల లూగు
బుపొ్పొడుల వెరంట్లఁగప్పుర పుటనంట్ల
నొప్పుగా వెన్నెల కుప్పలాడుఁ
బొరరింటి పట్టుల జదరంపు నట్టుల
బంతుగా గోరింత బంతులాడు
వెదకి పుప్పొల జిమము దుమ్మెదల గదుము
ఫలరసంబుల చిల్చు జిల్కలను బిల్చు
సిరులు నలుదిక్కులను డీడి చెలుల గూడి
బాళి నుప్పొంగి చంద్రమతి లతాంగి[31]

30. ఉ. హ. ద్వి. ఆ. ప. 127.

31. ఉ. హ. తృ. ఆ. ప. ౩. గీ.

ఈ విధముగా నాకన్యలు దాగుడు మూత లాడుచు నుయ్యాలలూగుచు, వెన్నెల కుప్పలాడుచు బంతులాడుచు విహరించిరి. చంద్రమతి మయుని ఆశ్రమమందున్నను అంతఃపురమునందు వలెనే చెలికత్తెలతో విహరించుచుండెను. తదుపరి వారు సరోవరమును జేరి జలక్రీడలు గావించిరి. ఈ వర్ణనము రామరాజ భూషణుని వసుచరిత్ర యందలి గిరిక తన చెలికత్తెలతో జలక్రీడ లాడిన విధమును తలపింప జేయుచున్నది. వారు ఏమిచెలీ! అమ్మకచెల్లరో! రారే!!

అనుచు ఆ చెలికత్తెలు ఒకరినొకరు పిలుచుకొనుచు, ఏకసక్కెము లాడుచు అందు దిగిరి. తదుపరి వారు లకుముకి రీతిగా కాంచక నీటిలో మునుగుచు తేలుచు విహరించిన విధము లింగన ఎంతో రమ్యముగను సహజ సుందరముగను వర్ణించెను. తదుపరి, వారు నీటినుండి పైకిలేచి వస్త్రములను ధరించిరి. లావణ్యవతి, సుకుమారవల్లియైన చంద్రమతి అలంకరించుకొని చెలికత్తెలతో నుండెను. ఇంతలో తురగారూఢుడైన రాజకుమారుండొక్కడు సరసి జలములు గ్రోలి చల్లని మ్రాకు నీడల విశ్రమించుటకచ్చటకు చేరెను. చేరిని అతడు చంద్రమతిని గాంచెను. చంద్రమతియు మహా లక్షణాంగుడగు నా రాజకుమారుని గనెను. పరివేష్టించిన చానలందరు సంచడితో దిగ్గున లేచిరి. ధీరోదాత్త గావున నా చంద్రమతి చలింపక చెలికత్తెలతో నిట్లు పలికినది.

"ఎక్కడి వాడొ యీచెలువు డింద్రుని పట్టియొ రంభ చుట్టమో
చుక్కలరేడొ శంబరుని సూనుడో వసంతుడో కాక భూమిలో
నెక్కడ నిట్టి రాజు జనియించుట లెక్కడ నిక్క మెన్ననే
యిక్కువ నేర్చి నొక్క సృజియింపగ నీతని ధాత క్రొత్తగన్" [32]

అని లింగన వర్ణించినాడు.

ఈ వర్ణన శ్రీనాధుని శృంగార నైషధమునందలి నలుడు అంతః

32. ఉ. హ. తృ. ఆ. వ. 14. సీ.

పురము ప్రవేశించి. దమయంతి యెదుట ప్రత్యక్షమైనప్పుడు అచ్చటి సంఘ టనను తలపించు చున్నది. [33]

సీ॥. "ఇలుడవో యైల బిలుకూర్మి యాత్మజుడవో
పంచ బాణుండవో దేవపతి సుతుండవో"
అప్పుడా కన్య పడి లేచి చూచి చూడని
కుడి యెడమల నిగుడు కన్నుల గొనల మెఱుంగుల్
బడి బడి పెడలగ నటు నిటు
నడయాడుచునుండ జూచి నరవరు డంతన్ [34]

ఆ రాజకుమారి యిట్టి అవస్థలో నుండగా నా రాజకుమారుడును ఆమెను జూచి ఆశ్చర్య చకితుడై ఆమె అంద చందములకు ముగ్ధుడయ్యెను. అతని మనస్సు నామెపై లగ్నమగుటచే వివేకియైన అతడు ఇది మయునాశ్రమమని గుర్తించి ఇట్టి యెడ నీ రాజకన్య యిచ్చట నుండుట కేమి హేతువోయని సందేహించు చుండెను ఇచ్చట సుమారిరువది పద్యములలో నా రాజ కుమారునిచే చంద్రమతి వర్ణనము గావించినాడు. ఈ వర్ణనము అత్యంత మధురమై, శృంగారము మితి మీర కెంతో యొప్పునది. ఆమె రూప లావణ్య ములకు ముగ్ధుడైన రాజు మానవ కాంతయో, పసిడి బొమ్మయో, నిర్ణయించు కొనలేక పోయినాడు.

---

33. ఉ. హ. తృ. ఆ. ప. 48.

(34) శ్రీనాధుని శృంగార నైషధము. చతు. ఆ. నలదూత్యము

వచనము

అంగనా జనులు సముయ సముద్ధాన ఝణఝణాయమాన
మణితులాకోటి వాచాట ఖచిత్న భావవ దాళిందబుగా
నంచఋంప్రత్యుర్థానంబు నేసిరి. ధీరోదాత్త గావునన
య్యాది గర్భేశ్వరి సమున్నత కనకాసనంబున మున్నున్న యుని
కిన యుండి యనిర్వచనీయంబైన యానందంబు డెందంబున
యనుభవించును

సీ॥ మానవ మానినీ మణి గాదురా యిది
　　పొసగ దీర్చిన పైడి బొమ్మ గాని
పైడి బొమ్మకు దావి పరిఢవిల్లునే కాదు
　　నవ్య కందర్పు బాణంబు గాని
దర్పక బాణ సుద్ధతి వెలుంగునే కాదు
　　మిసిమించు క్రొక్కారు మెఱపు గాని
కారు క్రొమ్మెఱుపైన తీరేర్పడునె కాదు
　　రాణించు నూతనరంభ గాని
రంభ గాదు మదన సామ్రాజ్య లక్ష్మి
గానినీ చను జూడ మా మానవతుల
సమర గంధర్వ కిన్నర యక్ష సాధ్య
లందనుచు రాజు పారవశ్యాత్ముండయ్యె. ప 74

ఈ పద్యమునందు కవి తన ప్రతిభ నంతను జూపినాడు. ఇట్టి వర్ణనములు లోకోత్తరములు. ఇంతలో చంద్రమతి యానతితో నొక మాగధ ఆ రాజ కుమారుని సమీపించి ఆమె జ్యోతిష్మంతుని ముద్దుల పట్టి యని తెలిసి గణింపుమని వేడు కొనెను. ఆ రాజు తన మనమున నామె రాజ కన్యకయే యగుట సందియము దీరినదని తలంచెను. ఇచ్చట భారత మందలి దుష్యంతో పాఖ్యానము తలంపునకు తెచ్చుచున్నది. అట్లు తలంచిన ఆ రాజు, తాను త్రిశంకు నందనుండనని తెలుపుటయేగాక తన రాకకు కారణము తెలిపెను. తపపతి తన మనంబు నా కన్యకపై నిలిచినదని తెలిపి సూర్యవంశపు రాజులు మాట తప్పరు కాన నిక మీదట నా సర్వ సంపదలు నామె వశంబే యని పలికెను. అంతటితోనాగక ఆ రాజు క్షత్రియులకు గాంధర్వ వివాహ ముచిత మని చంద్రమతి యంగీకారము కోరెను. సమయజ్ఞయైన చంద్రమతి గురువాజ్ఞ మీఱ జాలనని మఱునాడే సమస్తమున్ సమకూర్చునని చెలికత్తెను వెంపి నంపి రాగా తన యంతఃపురమునకు పయనమయ్యెను. ఆమె పోకడలు శింగన వర్ణించిన తీరు అసమానమైనది.

అంత నా రాజ కుమారుని వెదుకుచు రథాశ్వ భటాదులు అరుదేర నా ధ్వని విని రాజచ్చటి కేగెను. ఇంతలో మయుడు తపోభూమి నుండి వచ్చి వారిని చూచెను. సత్యకీర్తి ఆ రాజు వృత్తాంతమంతయు మయున కెఱింగించెను. మయుడు మిక్కిలి సంతసముతో త్రిశంకు నందనునకు కన్య నిచ్చుట నిజంబుగ తన యదృష్టమని పలికి వివాహమున కన్ని ఏర్పాట్లు గావించెను. నాటి రేయి సాంధ్ర చంద్రా తపంబున హరిశ్చంద్ర భూపాలునిపై మోహాతిరేకంబున నామె పడిన విరహ బాధ నతి సున్నితముగ వర్ణింపబడినది చంద్రమతి ఆ రాజు కలయికను వింతగ నిట్లు తలచినది.

ఉ॥. "ఏటికి నా గతి న్వనికి నేగిన చోటికి రాజనందనుం
డేటికి వచ్చె వచ్చినను నేటికి జూచెను చూచి వేడగా
నేటికి వేడ నా మనసు ఏటికి చిక్కెను. చిక్కెనంత నే
యేటికి తాను సందుకొనె నిక్షశరాసనుడేమి సేతునే" ప 119.

అనుచు పరిపరి విధముల వగచుచు నా రాజునకు పట్టపు దేవియైన తన జన్మ ఫలించునని విచారించుచుండెను. ఇంతలో నొక సఖియ వచ్చి మయుడు చేసిన వివాహపు టేర్పాటుల నన్నింటిని పేర్కొని అమె భూషణాదులు చక్కదిద్ది పైపై సరిజేసి చంద్రమతిని మయుని ఆశ్రమమునకు తోడ్కొని వచ్చెను. ఇంతలో తెల్లవారెను. సూర్యోదయ మయ్యెను. చంద్రమతి గళమున కట్టు మంగళ సూత్రమెవరికిని కానరాదని దాని నిప్పుడే చూతుమనునట్లుగా సూర్య బింబము గగనమున కానుపించెనని కవి చమత్కారముగా వర్ణించెను.

"ఇల నృప మౌళి చంద్రమతి కింక గళంబున గట్ట నేరికిని
దెలియగ రాకయుండు శుభ దీపిత మంగళ దివ్య భూషణం
బెలిమిని జూతు డిప్పుడని యెల్ల జనుల్దిలకింప గాక
దలరుచు మీది కెత్తుగతి నర్కుడు తోచెను. గాంచెనద్యుతిన్ ప. 120

లేత సూర్యునకు వేడిమి యుండదు. అంతియే గాక రాను రాను పైపైకి సూర్య బింబము కాన్పించును. అట్టి సూర్యుని వర్ణనము గావించెను.

తదుపరి వర్ణనమెంతో వైభవముగా లింగన వర్ణించినాడు. అచ్చటికు వచ్చినవారు బ్రహ్మఋషులు, పరమ మునులు, వేద వేదాంగ తత్త్వజ్ఞులైన విద్వాంస్యులు, రాజకాంతలు ఎంతో వైభవముగా వచ్చిరి. చంద్రమతిని కడు వైభవముగా నలంకరించిరి.

సీ॥. నెఱి చల్వఁదడి యొత్తి సడుద చందురు కాని
 జిలుగు బావడ మధ్య సీమ గట్టి
నెఱులార్చి జవ్వాది మెఱుఁగిచ్చి దువ్వుచు
 నొరప్పుగా గొప్పిడి విరులు జుట్టి
బంగారు నెత్తమ్మి పసికమ్మి నరిగించు
 జిగి బ్రాత వన్నియ చీర గట్టి
చిన్నిగబ్బుంగవ పూ వన్నెల పై కావి రంగు
 కంగం జంట రవిక దొడిగి
సమ్మె కస్తూరిచే దిలకంబు పెట్టి
 రత్న తాటంక నాసికాగ్రఘన మౌక్తి
కాంగద కర కంకణ భూషణాది కాంతి
 సహిత గాగ శృంగారింప జంద్రమతియు వ 127.

అని కవి ఆమె అలంకారమును రూప వైభవము నెంతో చక్కఁగా వర్ణించెను. తదుపరి వివాహ వర్ణనము, స్థాళీపాకాది వర్ణనములు విపులముగా వర్ణించెను. చేమకూర వెంకట కవి 'విజయ విలాసము' నందలి సుభద్రా పరిణయ వర్ణనము తలంపునకు తెచ్చుచున్నది. ఈ విధముగా నీ కావ్యము నందు చంద్రమతి చరిత్రమొక రత్నగుళికయని చెప్పవచ్చును. హరిశ్చంద్రుడు చంద్రమతిని అయోధ్యకు తోడ్కొని వచ్చుటతో నీ ఆశ్వాసము ముగిసినది.

చతుర్థాశ్వాసము - ఇది చంద్రమతి పూర్వజన్మ వృత్తాంతముతో ప్రారంభము గావించబడినది. మన్మథ శశాంకుల బోలు నందచందములు గల సీల తోహితుడను ... అవంతీ దేశమును పాలించుచుండెను. జవభద్రుడను

హాలికుడా పట్టణమునందు ధనధాన్య సంపదలు కలిగి హాయిగా జీవింపు చుండెను. చక్కని సుక్కనైన కలకంధరాతని కోడలు.

కందర సమాన కచధర
కంధర లోకైక రూప కాంతుల కడ నీ
కంధర యను కోడలొకతె గల దాతనికిన్" ఆ.4 ప.5

ఈ విధముగా నామె అతిలోక సౌందర్యవతియై పంటకులమునకే కాక సర్వకులములకును కళల పంజరమని లింగన వర్ణించెను. తదుపరి ఆమె ప్రతి అంగమును సెంతగ, మనోహరముగా వర్ణింపబడెను. కాని ఆమె భర్త అను రూపుడు కాక వికారియైయుండెను. వాని వర్ణన లింగన అత్యద్భుతముగా సాగెంచెను.

"రెడ్డి కొడుకైన యొక యెడ్డె బొడ్డి గీడు
పొలము దొలకరి కాపెసు బోతువంతి
వాడాయె దాని మగడట వాని మగని
కెంత చెడిపోయినా బుద్ధి యెట్లు గూర్చె" ప॥

సృష్టించిన వాడు బ్రహ్మ. ఆబ్రహ్మయే అటువంటి వానిని ఆ సుకుమార వతికి చేకూర్చినాడు. వికారము, మోటుతనమే గాక వానికి భార్యపై వీసు మంతయు ప్రేమలేకుండెను. ఉదయము లేచినది మొదలు పొలము పనులు చేయుచు చివరకు ప్రొద్దు గ్రుంక నిల్లుచేరి కడుపు నిండ మెక్కి గురక తీయుచు నిద్రించును. ఆమె శీలమును పోషించుటకు లింగన చమత్కారముగా నేస్త్రము సృష్టించుటయేగాక అనురూప గుణములు కూడ కల్పించెను. అందుచేతనే అట్టి భర్తతో విసిగిన ఆమె మహా సౌందర్యమునకు వశీభూతయైయుండెను. భర్త అనురాగమునకు నోచుకోనిదియైనను ఆమె చక్కగా అలంకరించుకొనుచుండెను. ఆమె అలంకారమును లింగన కడు సహజముగా వర్ణించెను...

సీ॥ నిడు సోగ కురులు కీల్జడ నల్లు నొక వేళ
బూలవాసించు గ్రోమ్ముడి ఘటించు
మమదం జెంపిరము జెన్నుగ దిద్దు నొకవేళ

బెడగు గస్తురి (బెట్టు బిళ్ళ బొట్టు
నిండారు వ్రాత వన్నియ దాల్చి నొకవేళ
జిగిపట్టు బొమ్మంచు చీరగట్టు
బగడాల దండ హెచ్చుగ నించు నొకవేళ
జాలేర్చు ముత్యాల సరము జేర్చు
గ్రిక్కిరి యఱవిక గిలించు నొకవేళ
బటువు గుబ్బల దాతంచు పైట వైచు
దిన దినంబును నొక యమ్మె దిద్ది భయము
గడచినడుచు మిటారించు గాపు పడుచు" ప 15

సహజ సౌందర్యవతి యైన కలకంధర అట్టి అలంకారములచే అతిలోక సౌందర్యవతియై యొప్పుచుండెను. అట్టియెడ ఒకనాడు ఆమె వయ్యారముగా రాట్నము త్రిప్పుచుండ నీలలోహితుడు వచ్చు సందడి అయ్యెను. ఆమె రాజును చూచు వేడుకలో గవాక్ష ద్వారమున నిలబడెను. గాంభీర్యమూర్తి సౌందర్యవంతుడైన ఆ రాజు ముఖపద్మమును చూచి ఆమె నివ్వెరపోయెను. రాజు ఆమెను చూసిన క్షణముననె మోహపరవశుడై అతడెన్నో విధముల చింతించి చివరకు ముదుసలియు ప్రౌఢమునగు దూతికను పిలిచెను. వెలలేని చీనాంబరములను విభూషణాదుల నిచ్చెదనని ఆమెకు ఆశగొల్పి ప్రియమైన నా రెడ్డి వనితను తెమ్మని వేడుకొనెను.

అచ్చట కలకంధర పట్టరాని విరహముతో మదన చంద్రాదులను నిందించుచుండెను. అట్టికలకంధరను రోజుకొక నెపంబున నారాజదూతిక వచ్చి రాజుప్రేమను వెల్లడించు చుండెను. అంతనామె రాత్రిభాగమున నారాజును కలియుచుండ నా సుద్ది మామకు తెలిసి అన్నంబున విషము కలిపిపెట్టెను. ఆమె దానిని భుజించి తెలివి తప్పి నేలకొరిగెను. అప్పుడే వాడవారమంది విషమును వెడలగ్రక్కించి రాజునకా సంగతి ఎరిగించిరి. అంతట రాజు క్రోపోద్రేకముతో వారి కుటుంబమును సర్వనాశనము చేసి ఆమెను అంతఃపురమునకు తెచ్చెను. అంతట నా ప్రేమికులు సర్వమును మరచి ఉత్కృష

మైనను వదలక కామరసమునందు మునిగి తేలుచుండిరి. ఇంతలో నగర పంతటు కేదారగౌరి వ్రతము జరుపుకొనుచుండిరి కలకంధర విషయమెఱింగి విప్రుల రావింపవారు వ్రత విధానమును వివరించిరి. ఇచ్చట కేదారగౌరి వ్రతప్రాధాన్యము కావింపబడినది. కలకంధర మహాభక్తితో నా వ్రత మాచరించినది. అపర జన్మంబున నీల లోహితుడే తనకు భర్త కావలయునని కోరకానుటయే గాక అతడు సత్య ధార్మిక నిష్ఠతో మెలంగవలయునని కోరెనది. అంతయేగాక తను పతివ్రతగా కోరుకొనినది. వారే మరు జన్మంబున చంద్రమతి హరిశ్చంద్రులుగా జన్మించిరి. వారి కుమారుడే లోహితుడు

కలకంధర శ్వశుర వంశము నాశనము చేసిన కతనమున దుష్ట లగ్నమున జన్మించుట జరిగినది. దుష్టలగ్నమున ప్రథమ రజస్వల యగుటచే జనక వంశ నాశని యగుననియు, పతి రహిత యగుననియు, చిచ్చున ప్రవేశించుననని, దాసిగా నమ్ముడు పోవునని, పుత్ర శోకము ననుభవించుట జరుగుననియు జోతిశ్శాస్త్రజ్ఞులు చెప్ప తండ్రిచే వినువ బడియె. నీల లోహితుడు చేసిన పాప కర్మచే హరిశ్చంద్రుడు తనకు తాను విక్రయించుకొని నీచ సేవలం ప్రవర్తించెను. కాని మయుని కటాక్షముచే వారు నేకాబ్దములో కష్టములుడిగి సుఖంబులు చేకొనిరి. ఈ విధముగా నీ కథ అత్యంతాసక్తితో వివరింపబడినది.

హరిశ్చంద్రుని పూర్వ జన్మ వృత్తాంతము

తదుపరి సుయజ్ఞుడు వశిష్ఠుడు చెప్పిన వృత్తాంత మాలకించి గాధి తనయుడు హరిశ్చంద్రునకు తన పుణ్యము పంచి యిచ్చుటకు భూచక్రమెల్ల నేలించుటకు కారణమేమని ప్రశ్నించెను. దానికి ప్రత్యుత్తరంబుగా వశిష్ఠుడిట్లు చెప్ప దొడంగెను.

పూర్వము సర్వజిత్తను రాక్షసుడు చక్షు ద్వంద్వము వచ్చి దృష్టి రవిపై నిగుడ్చి పాదాగ్రము భూమిపై నాన్చి నూర్ధ్వబాహుండై వేయేండ్లు ఉగ్ర తప మాచరించెను. అంత హరి ప్రత్యక్షంబై కో న వరము లిచ్చి వెడలెను. వరములు పొందిన సర్వజిత్తు మదోన్మత్తుడై ములు జయింప బయలు దేరెను. ఇచ్చట వాని విజృంభణము విపులముగా ంపబడినది.

సీ॥. ఒకనాడు జంభారి సుద్ధతి వారించు
నొకనాడు పావకు దుక్కడించు
నొకనాడు శమమని వికలత నొందించు
నొకనాడు నైఋతి నుబ్బణంచు
నొకనాడు సుదధీశు నోటమి నొందించు
నొకనాడు పవసుని నొదగఁజేయు
నొకనాడు ఇంద్రుని యురు వైభవ మడరచు
నొకనాడు యీశాను నుగ్ర మడంచు
సిద్ధ చారణ గంధర్వ సాధ్య గరుడ
కింపురుష యక్ష పన్నిగ కినరులను
నుక్కడించుచు గడచు నాక్కొక్కనాడు
గర్వపటు విక్రమోన్నతి సర్వజిత్తు" చ ఆ. ప. 83.

ఈ విధముగ అష్ట దిక్పాలకులను సిద్ధచారణ గంధర్వాదులనే గాక ముని వర్యులను బాధింపజొచ్చెను. వారి తపోవనములను నాశనము చేసి మాంస రక్తములచే నింపుచు వారిని మొత్తుచు ఎదురులేక యుండెను. కాని నీల లోహితునితో మాత్రము మైత్రి పెంపుచు సకల రాజ వరులను వేధించు-చుండెను. అంతట బ్రహ్మర్షులు విశ్వామిత్రుని జేరి నీవే దిక్కని ప్రార్థించి, వాని నుక్కడించు నుపాయంబు కోరిరి. అంతట విశ్వామిత్రుడు నీల లోహిందొక్కడే వానిని వధింప గలడనియు అతడు నా రక్కసునకు మిత్రుడగుటచే నెట్లైన వాని నొప్పించి కార్యసాఫల్యంబు గావించెదనని బయలు దేరెను. అంత రాజు మునీశ్వరు నెదుర్కొని సకల మర్యాదలు సలిపెను. మునీశ్వరుడు తన రాకకు కారణము తెలియజేసి తన పుణ్యములో సగభాగము ధారపోసెదనని అంగీకరింపజేసెను. రాజు యుద్ధమునకు సర్వసన్నద్ధు డయ్యెను. ఆ వార్త విని సర్వజిత్తు కట కట పడెను.

యుద్ధభేరి ప్రయోగించెను. ఇచ్చట సర్వజిత్తు జవదారులకు నిరూపించిన విషయము నవ్వు కలిగించుచున్నది. సర్వజిత్తు తాను నరుని సమ్ముఖమునందుకు

తగిన ఫలితము కలిగినదని కోపముతో విజృంభించెను. ఇచ్చట పిరివృతి యుద్ధ వర్ణనము మనుచరిత్ర మందలి స్వరోచి యుద్ధవర్ణనమును తలంపునకు తెచ్చుచున్నది. ఆ యుద్ధములో బ్రహ్మశాస్త్ర ప్రయోగంబున సర్వజిత్తుంబెగ కూర్చెను. అంత సకల దేవతలును విచ్చేసి పూలవానలు కురిపించిరి. ఈ విధముగా నీ కథ ముగిసినది.

తదుపరి సుయజ్ఞుడు లోహితాస్యుడు పాముచే కరువబడి బాధ నొందు ..కు కారణమేమని ప్రశ్నించెను. వశిష్టుడు చెప్పదొడగెను.

లోహితాస్యుని పూర్వజన్మ వృత్తాంతము

దేవ లోకమున రంభ మేటిదై తనకు సాటి లేరని ఏ పురుషుని యందును మనంబు తగుల్కొనక తనరూప లావణ్యములకు మురియుచుండెను. కుబేరుని నందనుడైన నలకూబరుడు రంభ అందచందములను ఆహా దేవ లోకమున నెవ్వనిని నియ్యకొనదనిన విషయము నెరింగెను. అట్టియెడ ధనదుడు ఇంద్రుని యొద్దకు రాచకార్యమునకై కుమారుని జని రమ్మని తెలిపెను. చెప్పినదే తడవుగా రంభను చూడనగునను వేడుకతో ఇంద్రలోకము అతి వైభవముగా చేరవచ్చుచుండెను.

అంత ఆర్భాటములో ఇంద్రుని కొలువు ప్రవేశించు చుండిన నలకూబరుని ఊర్వశి పురపీధులలోనే గాంచినది. వాని అతిలోకరూప వైభవమునకు చెదరి చెంతనున్న సఖీమణితో 'వానిని చూచితివా? ఈతడేనా నలకూబరుడని' ప్రశ్నించినది. సందేహములో అందరి కంటెను ఈతడధికుడని చమత్కారముగా వచించినది.

"చందురుడా కళంకుడు వసంతుని వైభవము రెండునెలలు మాత్రమే రాణించును. రమ తనయుడగు మన్మథుడు అనంగుడు కదా. ఈ నలకూబరునితో పోల్చదగువారే జగన కాంచము" అని రంభ పలికినది. సాధారణముగా వర్ణనలలో "చంద్రుడో, జయంతుడో, కంతుడో" యని వర్ణింతురు, కాని వెంగన వారికంటె యధికుడని రమ్యముగా, చమత్కారముగా వర్ణించుట యూ

దని వర్ణనా పాండితిని వెల్లడి చేయుచున్నది. ఆమె "మక్కువ వీనీ గాగిటను దత్తిలి యుండిన గాక జెల్లునే" యని వాపోయినది. అంతియేగాక వానితో సుఖంబు లందని జన్మమునకు సార్ధకత లేదని తలచినది. రంభ దేవ వేశ్య యగుటచే అట్టి కామము కలిగియుండుట సహజమే కదా! సమయమునకై వేచియున్న ఆమె దేవేంద్రుని గొల్చుటకు నప్సరసలు రాగా తాను కూడ ప్రవేశించినది. తని వారగ ధనేశులు నందను వీక్షించుచుండెను. అతడును వని తాచయములో మెరయు నా వనితను చూచి రంభయని గుర్తించెను. ఆమెపై మోహమతిశయింప నాతడు అన్యాంతికిని సిద్ధపడి నామెను చేపట్టి నిశ్చయించెను.

"దివిజేట్ నవ్వీన నవ్వనీ జనకుడు దబ్బ్రుత్తిన్ బురింజేరన్
కవడిన్ ద్రోచిన ద్రోయనీ వినికచీ కాంతుండునన్ జుల్కంజే
యునగన్ జూచిన, జూడనీ గృహిణి దానుల్లంబునన్ ఖేదమూర
వేతన బొర్లిన, బొర్లనీ, విడుతునే రంభాపరీ రంభమున్"

అంతట దేవేంద్రుడు వానిని ఆదరించి విడిదికి పంపెను. విడిది కేగిన నలకూబరుడు రంభపై మోహముతో అలమటించుచుండెను. ఇచ్చట రంభయు ఆతని చేరు నుపాయ మాలోచించెను. చెలిని పిలిచి,

"ఈమెయి నీదు సౌమ్ము సుమ్మి యిప్పుడె రమ్మని కమ్మవ్రాయుచున్
ప.పాదము 122

ఆమె చేతికిచ్చి నలకూబరుని సన్నిధికి పంపినది. ఆతనిని సమీపించి చెలి ఆకమ్మ ఆతని కోసంగి వెనువెంట గృహమున తోడ్కొని రమ్మని బనిచినదని తెలియజెప్పెను. అంతియేగాక "మాయింటికి రావలను చుట్టంబు నాకి లోకములో లేడని చెలివెంట రమ్మని "కబురు చేసినది. ఇచ్చట దేవ వేశ్యయైన రంభయే ముందుగ రాజునకు కమ్మవ్రాయుట ఆతనిని రమ్మని పిలువనంపుట ఎంతయో సమంజసముగ నున్నది. నలకూబరుడు పురుషుడైనను ఆతనికి క్రొత్త యగుటచే రంభయే కమ్మ వ్రాసినది.

అంతట నలకూబరుడు సంతసించి భూషాపళులు, అంబరములు నా వెలికిచ్చి పంపి తాను పయన మయ్యెను. ధనేశుని కొడుకగుటచే రంభకు తగిన సంభారములు వెంట తీసుకొని వెళ్ళినాడు.

"కోకలు, జైకజోళ్ళు, నవరములు, పునుగు జవ్వాది కస్తూరి కుంకు మాది సర్వ వస్తువులను భృత్యులు వెంటగొని రాగా నాతడు సదన ద్వారము దాటుచుండ తక్షక కుమారుడగు నొక్క కాలసర్పము భయంకరముగ నాలుకతో ఎదురయ్యెను. ఆ పాము పరుసుకనట్ట ముంజన నది దుశ్శకునమని యెంచి ఆతడు తన చేతి మహాసిచే దానిని పరిక్కలు చేసి త్వరితగతిని రంభా సదనము జేరెను. వానిని చూచిన రంభ పయ్యారముగ వాని పాదములకు నమస్కార మొనరించెను. ముచ్చటగా కుచములు మన్న వానిని కౌగిలించుకొనుచు పయ్యారముగా పడకటింటికి తోడ్కొని పోయినది. సరసోక్తులతో వానిని మంచి చేసినది. ఇచ్చట ఒక్క సీసములో వారి మన్మథ క్రీడలను వర్ణించెను. వారు శృంగార క్రీడలలో మునిగి లోకమునే మరచిరి. అట్టి సమయమున తక్షకుడు తన తనయుని దుర్మరణమెరింగిన వాడై మిక్కిలి దుఃఖించి నల కూబరునిపై పట్టరాని కోపముతో నాతనిని "మనుజుడవై మానవ లోకమున జన్మింతువు. నేను పనిపడి పగ తీర్చుకొందునని" శపించి తనయుని దివ్య మణిచే బ్రతికించి తోడ్కొని చనెను. నలకూబరుడు తక్షక శాప భారమునకు వగచుచుండ రంభ వానిని మేనకా గృహమునకు గొని పోయెను. అచ్చట మేనక కుచద్వయముపై మకరికలు దీర్చి దిద్దు విశ్వామిత్రుని గాంచిరి. ఆ విశ్వామిత్రుని రూపమచ్చట లింగన ఎంతో అతిశయముగా వర్ణించినాడు. మేనకతో క్రీడించు నా ముని మేను శృంగార కాంతములకు ఆలవాలమైనది

"ఘన వక్షమున సమస్తన కుంకుమము
మానసమున దేలు కరుణా రసంబునంగ
విచ్చి తేరెడు మోవిపలుగంట్ల నసదంబు
సల్పుచుండెడు జపసార మనంగ
మొనయు రంతము గోటి మొనదాకి
ఘోషించు నిగమ విద్యాలేఖ గీతనంగ
బిగ్గియు కౌగిలింతల మెయి గాజు మోక్ష వల్లనంగ

వలజుట్టి కొను మోక్షపల్లు లనగ
వలరి గద్దియ గూర్చుండి వలపు మీఱ
కమ్మ కస్తూరిచే మేనకావధూటి
పలుక గుబ్బల మకరికల్ వ్రాయుచుండ
గాంచి రతిరాజపరహితుని గాధి సుతుని" ప [138].

ఆ గంతుకులను చూచిన మేనక బట్టబయలుగా నున్న తన వక్షస్థలమును పయ్యెదచే గప్పుకొని తటాలున లోనికి వెడలినది. ఇట్టి వర్ణనను ఈ హరిశ్చంద్ర కావ్యమున శృంగార కవియగు లింగన చాతుర్యమును తెలుపుచున్నది.

అప్పుడు విశ్వామిత్రుడు వారిని సాదరముగ రండురండని పల్కి కారణ మరసి వారికిట్లు తెలిపెను. "హరిశ్చంద్రుని గర్భంబున నలకూబరుడు జన్మించి బాల్యముననే తక్షకు శాపంబనుభవించి మరల బ్రతికి బహు వర్షంబులు భూతలంబున వర్ధిల్లి మిన్ను చెందగలడు పొమ్మని రంభకు తెలియ జెప్పెను.

ఈ కథను వినిన సుయజ్ఞుడు కృతాంతుడు చండాలత్వమొందుటకు కారణమేమని ప్రశ్నించెను.

వీరబాహుని పూర్వ జన్మ వృత్తాంతము

త్రిశంకుడు సర్వ సుఖములను పొంది తుదకు తన కుమారుడగు హరిశ్చంద్రునకు పట్టము గట్టి ఆశ్రమ వాసమున కేగెను. అచ్చట వశిష్ఠుని గాంచి తనకు స్వర్గమును చూడవలెనను కాంక్ష బలీయముగా నుండుటచే సశరీరముగా నచ్చటి కంపుమని త్రిశంకుడు కోరెను. అంతట నా మహర్షి ఆ కోరిక తగదని అనేక వర్షంబులు తపంబొనరింపు మని యాజ్ఞాపించెను. అంతట త్రిశంకుడు విశ్వామిత్రుని కలసిన తన కోరిక నెరవేరునని వశిష్ఠుని కించ పరచి పలుక వశిష్ఠుడు కోపముతో చండాలుడవు కమ్మని శపించెను. వెంటనే వానికారూపము ప్రాప్తించెను. వాని రూపము లింగన మన కనులకు కట్టినట్లు సహజముగా వర్ణించెను.

సీ॥. డొంకు నాసము కుడివంక వంకర సిగ
కత్తి యాలియుఁ దోటుఁ గరమునందు
నల్లని దట్టియు గల్లు గౌలును సారె
బడ బడ బోయెడు నొసలి పుత్తు
మసి మంగలము చాయమై మొగంబు
వెడఁగు నినుప కడెంబులు సింగలంబు
గురిసెడు మిడి గడ్డం నెఱ చూపులను
నేపు మీసము మెలి గొన్న కోట మీగు
అల్లి నల్ల నందించి తాల్చె యనుచు
నేటి జవనిక జవనీటు పాటు కెరలి
తొడ జఱచు కొంప బం కేక లిడుచు భయద
సరణి చండాలు డయ్యె ద్రిశంకు డపుడు

అట్టి రూపు రేఖలను చూచుకొని త్రిశంకుడు మిక్కిలి బాధ పడుచు గాధి తనయుని శరణు వేడెను. వశిష్ఠుని కృత్యమునకు మిక్కిలి కోపించి విశ్వామిత్రుడు త్రిశంకుని చండాల రూపము తోడనే స్వర్గమునకు బొమ్మని మంత్రముపదేశించెను. మునులందరు అద్భుతముగా చూచుచుండ నక్షత్ర పథమును దాటి స్వర్గ పట్టణ ద్వార సమీపమున కేతెంచు చుండెను. ఇంతలో ఇంద్రుని కొలువు నుండి పరివారముతో నరుదెంచు యముని కంటబడెను. "ఓరోరి యెట కేతెంచు చుంటివని" పలికి అతనిని నవతలకు త్రోయుడని భటులకాజ్ఞాపించెను. భయపడిన త్రిశంకుడు తన గోడు యమునకు వినిపించెను. బలీయుడైన యముడు వానిని లెక్కించక నవ్వి వానిని మెడపట్టి క్రిందికి గెంటి వేయుడని యాజ్ఞాపించెను. వెంటనే పరుగిడు భటులు వానిని బలిమిని పట్టి గుద్దుచు వేడుకతో నాతనిని ధరాతలము పైకి త్రోసిరి. వెంటనే అతడు తల క్రిందులుగా కూలుచు రక్షింపుమని విశ్వామిత్రునుద్దేశించి మొర పెట్టెను. అంతట విశ్వామిత్రుడంతయును గ్రహించి ధరాతల నాధుని మార్గ మధ్యమందే నిలిపి అచ్చటనే స్వర్గము నిర్మించి త్రిశంకునట నిలిపెను. బ్రహ్మాది దేవతలందరును మెచ్చుకొనిరి. యముని కృత్యమును క్షమింపక విశ్వామిత్రుడు వానిని చండాలుడవు కమ్మని శపించెను. యముడు కాళ్ళపై బడి వేడుకొనెను. కరుణించిన విశ్వామిత్రుడు కాటికాపరివై హరిశ్చంద్రుడమ్ముడు పోవుటకు కారణభూతుడవగుదువు. అప్పుడు నీకు శాప విముక్తి యగునని తెలిపెను. తదుపరి సుయజ్ఞుడు కాల కౌశికుని వృత్తాంతమడిగెను. వశిష్ఠుడిట్లు చెప్ప దొడంగెను.

కాలకౌశికుని పూర్వ వృత్తాంతము

త్వష్ట్రి ప్రజాపతి తన పుత్రికయగు సంజ్ఞాదేవిని సూర్యునకిచ్చి వివాహ మొనరించెను. సూర్యుడు ఆమె యందు ధర్ముని కనెను. సూర్యుడత్యంతాను రాగముతో ఒక్క క్షణమైనను సంజ్ఞను విడువక యుండెను. అతని వేడిమిని భరింపలేని సంజ్ఞతన ఛాయను యువతిగామార్చి తన పుత్రుని ప్రేమతో కాపాడుమని చెప్పి భర్తకు తెలుపకయే తండ్రియింటి కేగెను. సర్వమెరింగిన తండ్రి అల్లునితో చెప్పకరుదెంచిన తనయపై కోపించి తురగవిగమ్ము పొమ్మని శపించెను. తండ్రి పాదములపై పడినామె దుఃఖించెను సహజ సిద్ధమైన పుత్రికా వాత్సల్యముతో నాతడు కరిగి ఆమెను లేవనెత్తి శాపఫలమును భవింపవలయునని తెలిపెను. శాపవిముక్తిగా కురుక్షేత్ర వనాంతరంబుల వసింపు చుండ భర్త ఘోటకమై నామెతో రమింప సహజరూపము కలుగునని చెప్పెను. ఆమె వెంటనే తురగియై చనెను. ఇచ్చట సూర్యుడు తన భార్యయే ఛాయయని నమ్మి ఆమెతో సుఖించు చుండ నామె గర్భముదాల్చి శనేశ్వరుని కనెను. తదుపరి ఛాయలో ఈర్ష్యజనించి యముని బాధింపజొచ్చెను. అట్టియెడ నొక్కనాడు తండ్రి సమీప మున నున్న యముని ఛాయకాలు విఱుగగబడ తన్నెను. అది గాంచిన సూర్యుడు ఆశ్చర్యముతో తాజనని యే యగునేని సుతునిట్లు చూచునాయని తలచి ఉగ్రుడై య్యేవతెవని బెదరించి యడిగెను. అప్పుడామె భయముతో కంపించి జరిగిన సంగతి తెలిపెను.

ఇచ్చట లింగన వర్ణనాచమత్కృతి సహజమై యొప్పినది. సవతి తల్లి లోకములో ఎట్లు మసలునో భర్తకోపించి అదుపులో పెట్టిన ఆమె ఎట్లు మారునో ఎంతో సహజముగా వర్ణించినాడు.

నిజ భార్యకు జరిగిన అన్యాయమునకు మిక్కిలి చింతించి సూర్యుడు ఆమెను వెదకుటకై మామ యింటికేగెను. అచ్చట జరిగిన వృత్తాంతము విని వెదకుచు వెళ్ళి తాను తురగమై ఆమెతో క్రీడించెను. అప్పుడామెకు అశ్వముఖులు

జన్మించిరి. ఆమెను శాపవిముక్తి అయ్యెను. అప్పుడు సూర్యుడు భార్యాపుత్ర సమేతుండై తన స్థానమునకు తిరిగి వచ్చెను. అంతట సంజ్ఞ తానే సవతిని తెచ్చుకొంటినని తలచి చిత్రముగ నాచ్ఛాయను తన యందైక్యము చేసుకొనెను. ఆమె కుమారుడైన శనైశ్చరుని బట్టితన్ని స్వామిరాజ్యము నవహరించెను. హాహా బాలుడు విరిగిన కాలుతో వేదనతో తపించుచుండగా అచ్చట మృగద్విజ సంతతులు వానిని కాపాడినవి. తదుపరి గాధి తన యాత్రగణి అచ్చట బాలుని గని సూర్యతనయుడగుటచే వానిని మెచ్చుగ ప్రేమతో పెంచుచుండెను. ఆ బాలుని భక్తికి మెచ్చి సమస్త విద్యలను నేర్చెను. ఆ బాలుడు వానిని నేర్చి సర్వకళా ప్రవీణుడయ్యెను. అంతట విశ్వామిత్రుడు తాను వశిష్ఠునితోచలముపట్టి త్రిశంకు సంతతిని బొందించుటకై ప్రయత్నము చేయుచున్నాడు శనిని పిల్చెను. కాలకౌశిక రూపములో కాశికేగి హరిశ్చంద్రుని భార్యయగు చంద్రమతిని తనయుడగు లోహితుని ధనమిచ్చి కొనమని ఆజ్ఞాపించెను. శని వల్లెయని హరిశ్చంద్రుడు కాశికేగినపుడు. చంద్రమతిని అమ్ముటకు సిద్ధపడినపుడు కాలకౌశిక వేషము ధరించి అచ్చటకు వచ్చి చంద్రమతిని లోహితుని తగినధనమిచ్చి కొని తనపాత్ర చక్కగా నిర్వహించెను. ఈ విధముగా వశిష్ఠుడు సుయజ్ఞునకు కలిగిన సందేహములన్నిటిని తీర్చెను.

విశ్వామిత్రుని మనః ఖేదంబు సుయజ్ఞుండు తీర్చుట

తదుపరి సుయజ్ఞుండు వారి శలవుగొని తన గురుడగు విశ్వామిత్రుని యొద్దకేగెను. అతనికి సాగిలమ్రొక్కి అతని పలుకులకు రెప్పలెత్తి విశ్వామిత్రుడు ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను.

ఉ॥ "ఎన్నిక నేతపంబు ప్రియ మెంత యొనన్ నృపమౌళి బొందడ
ట్లున్నను దక్కనేమి యది యుండగ నిమ్ము వశిష్ఠ పంతమే
కన్నొకు నెక్కె నెల్లిడము వచ్చెనటంచును చూడు మాత్మనే
వన్నెటు గుండు మంటి నది హాయినుహాయము లేక సద్గుణా"

ప 204

అని మనంబులోని బాధను బయట పెట్టినాడు. హరిశ్చంద్రుడు పట్టిన ప్రతిన నెరవేర్చుకొనుటయే గాక విశ్వామిత్రుడు దానికి తపములో సగభాగము హరిశ్చంద్రునకు ధారపోసెను. కాని విశ్వామిత్రుడు దానికిబాధపడలేదు. ఇంద్ర సభలో వశిష్ఠుడు తనతో వాదనకు దిగినాడు. అతని పంతమే నెగ్గినది. అందు లకే విశ్వామిత్రునకు వశిష్ఠుని పంతము నెగ్గినది. అందులకే విశ్వామిత్రునకు వశిష్ఠుని పంతము నెగ్గి తన ఓటమికి మిక్కిలి విచారించు చుంటినని తెలిపెను. ఈ పద్యములో విశ్వామిత్రుని శీలము చక్కగా చిత్రింపబడినది. హరిశ్చంద్రుని బొంకింపుటకై ఎన్నియో మాయలు పన్నియముని వంటి దేవతలను వశీకరించు కొని సృష్టికి ప్రతిసృష్టి చేసిన విశ్వామిత్రుడు వశిష్టుని గూర్చి బాధపడుట అతని లోనిమాత్సర్యమును, పంతమును తెలియజేయుచున్నది. ఇచ్చట లింగన ఎంతో చమత్కారముగా విశ్వామిత్రుని పాత్రను పోషించినాడు.

ఈ విధముగా "ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము" సంపూర్ణమైనది. ఇందు అన్నియు చిన్న చిన్న కథలే యైనను రసపుష్టి కలిగించి వర్ణనా భరిత మగు చక్కని రచన కావించినాడు. ఆ వర్ణనలు కథ దీరములు కాక కథా భాగమునకడ్డురాక రసము పోషించుచు ఒప్పినది. అంతియేగాక ఇందు పాత్ర చిత్రణ అత్యద్భుతముగా తీర్చిదిద్దబడినది. హరిశ్చంద్ర, చంద్రమతులను ఊర్వశీ నలకూబరులను, కలకధరా, నీలలోహితులను చివరకు మణిమాలికా ప్రియుడైన కపట శ్రీహరిని ఎంతో చక్కగా తీర్చి దిద్దుటయేగాక సమయాను కూలముగ శృంగార రసమును పోషించి "శృంగార కవిత్వ వైభవుడు" అను బిరుదము సార్థకము చేసినాడు. అంతియేగాక వివిధములగు పురాణ కథలను హరిశ్చంద్రోపాఖ్యానమునకు సంబంధమును చేకూర్చుచు ఉత్తర హరిశ్చంద్రో పాఖ్యానమునకు సంబంధమును చేకూర్చుచు ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానముగా తీర్చిదిద్దినాడు. ఒక్కొక్క కథ ఒక్కొక్క రసగుళిక యని చెప్పవచ్చును. అంతియే గాక ఇందు పేర్కొనదగినవి సాయంకాల, ప్రాతఃకాల, వన వాహ్యాళి జల క్రీడాది వర్ణనలు, విరహ వర్ణనలు

ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము
(ప్రబంధము)

జూపూడి సంజీవరాయామాత్యుడు

శంకరకవి శరభకవి హరిశ్చంద్రోపాఖ్యాన ప్రబంధముల వలె తక్కెళ్ళపాటి లింగన ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము, జూపూడి సంజీవరాయామాత్యుని కావ్యము కవలల వలె విరాజిల్లు చున్నవి. లింగన తాను శృంగార కవితానాథుడనని పేర్కొనెను. జూపూడి వైరాగ్య చింతనాపరుడు. ఈతడు ఆత్రేయసగోత్ర బ్రాహ్మణుడు. జూపూడి వెంకయామాత్యపుత్రుడు. తల్లి, వెంకమాంబ. కృష్ణానదీ తీర అమరేశస్థాన సమీప సంగమేశ్వర క్షేత్రమీతని జన్మస్థలము ఈతడు సీతారామచంద్ర కరుణాకటాక్షవీక్షణ ప్రసాదముచే కవిత్వము నందెనని ఆశ్వాసాంత గద్యములో పేర్కొనినాడు1. ఈతడు తన జన్మస్థానమునందలి సంగమేశ్వర స్వామి భక్తుడు. ఆతనికే ఈ కావ్యమును అంకిత మొనరించెను. తిక్కన పోతనాదులవలె తాను కలగాంచి అందు సంగమేశ్వరునిచే ఆజ్ఞగొంది ఈ కావ్యము వ్రాయకడంగితినని పేర్కొనినాడు. ఈతడు మానవజన్మ ఎత్తుట, అందున బ్రాహ్మణజన్మ ఎత్తుట పూర్వజన్మ సుకృతమని తలచినాడు.

---

1 ఆశ్వాసాంతగద్యము ఉదా. జూపూడి. "ఇతి శ్రీమత్సీతారామచంద్ర కటాక్షవీక్షణ ప్రసాదలబ్ధ కవితా ధురంధర పన్నహస్రాఖ్య యాత్రేయాత్రేయస గోత్ర పవిత్ర జూపూడి వెంకయామాత్యపుత్ర సంజీవరాయ నామధేయ ప్రణీతంబైన శ్రీ మదుత్తర హరిశ్చంద్రోపాఖ్యానంబు నందు.

సీ॥. "పూర్వ జన్మముననే పుణ్యాని పదరజం
బురువడి సోకెనో నరుడనైతి
నేదేవదాక్షిషేకోదక కమార్జన
మున నాకో ద్విజ జన్మమును లభించె
నేయ తేశ్వరుపాద తోయ మూనితి నాకో
యంచున బురుషత్వ మందగలిగె
నే నదులందు నీ - మేను దాగిన దాకో
తెపులు లంటని జితేంద్రియములవరె

తే. గీ. గాని గత జన్మముల స్వయంబైన సుకృత
మెరుగ కుండుట కొగి(దృష్ణ(మేను గంటి
కలుష మజ్ఞత్వ మతి కష్టములు దలిర్చ్చ
విభ్రమ స్వాంత కలిత జీవితము కతన"[1]

కాని ఈ జన్మంబున ఘన పంకంబున క్రుంగితినని దానినెట్లు తరింపవలయునో యని భగవంతుని ధ్యానించు చుండ సంగమేశ్వరుడు బ్రాహ్మణవేషధారియై ప్రత్యక్షమయ్యెనని పేర్కొనినాడు. ప్రత్యక్షమైన భగవంతుడు.

---

1. జూపూడి. ఉ. హ. అవతారిక. 2. జూపూడి ఉ.హ. ఆ. 1.30 పేజీ 31 పద్యము. 3. అల్ల. పై. మనుచరిత్ర అవతారిక ప. 14

"సప్త సంతానములలో బ్రశస్తి గాంచి
శిలముగా కుండునది ధాత్రి గృతి యకాన
గృతి రచింపుము మాకు శిరీష కుసుమ
పేశల సుధామయోక్తుల బెద్ద నార్య"

తే. గీ. "ఇలనెలయు సప్తసంతానముల ప్రశస్తి
గాంచి చెడనిది కృతి గాన-గణక బురుషు
డిదియొనర్పంగ వలయు ధర్మార్థకామ
మోక్ష ఫల భోగముల గూర్చు మూలమగుట"

వ॥ కావున నఖిల కల్మష హరంబును మహా విపద రూపార సంతానకంబును గీర్వాణాది సుపర్వాణి సంస్తూయ మానంబును చతుర్విధఫల పురుషార్థ సిద్ధిదంబును, సకల జన మనోరంజనంబగుచు బ్రహ్మాండపురాణాంతర్గతంబై భాసిల్లు ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానంబును వ్రాసి నీకు మేలగునని ఆనతిచ్చినటుల పేర్కొనినాడు.[2] అల్లసాని పెద్దన మను చరిత్ర యందలి పద్యమును[3] బోలి వర్ణించెను. కాని అప్పుడ "శిరీష కుసుమ పేశల సుధామయోక్తులతో కృతి రచింపుమని కృష్ణరాయలు కోరినాడు. మనుచరిత్ర కథా ప్రాధాన్యమును ప్రయోజనమునను సరించి అట్లు వ్రాయబడినది. ఇప్పుడ "ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కథాప్రాధాన్యము ననుసరించి ధర్మార్థ కామమోక్షములకు మూలమగుటచే నట్లు మార్చి వ్రాయుట ఎక్కువ సమంజసముగా నున్నది. ఈతడు తెలిపిన స్వప్న ప్రకారమునసనుసరించి ఈతడు శ.క. 1892వ సం॥ కావ్యము వ్రాయుట ప్రారంభించెనని తలంపవచ్చును. అప్పటికాతని వయస్సు ముప్పదియైదు నలుబది సం॥ మధ్యనున్నను ఈతడు క్రీ.శ. 1850 ప్రాంతమున జన్మించెనని తలంపవచ్చును.

సీ॥ 'మహిత వైవస్వత మన్వంతరము వేళ
గలిపూర్వ పాద సంకలిత కాల
మున శాలి వాహనాహ్వయ శకమున
వెయ్యపై నెనమిది నూట పదియు నాల్గు
నడచు చుండెడు నంగనాబ్దము వైశాఖ
ప్రథమ పంచమిదినప్రభుని వార
మున మావుగత కాలమును భవ వైపతి
విధని వ్యాకులచిత్త వృత్తి చేత

తే. గీ॥ కొంత చింతించి ధీరత్వ మంత నొంది
సచ్చిదానంద మూర్తిని సర్వమయుని
దివ్యపద పంకజములు మదియ హృదయ
పేశికాభ్యంతరమున సంప్రీతి నునిచి"[1]

1. ఉహ. వే. 17 ప.

అని ఆతడు నందననామ సంవత్సర వైశాఖశుద్ధపంచమి ఆదివారము మాపుగతకాలమున స్వప్నము గాంచి సంగమేశమాహాత్మ్యము కలిగినటుల విపులముగా చెప్పినాడు. ఈతనికి ముందువాడగు తక్కెళ్ళపాటి లింగనా మాత్యుని కావ్యము ననుసరించి ఈ కావ్యము వ్రాసెనని ఇరువురి కథావస్తువును బట్టి, వర్ణనా విధానమును బట్టితలంపవచ్చును. అంతియేగాక ఈతడు "ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానపదనమ పూనుకొనినపుడు శ్రీ మచ్ఛంకరోదిత సద్గ్రంథం బెచ్చట[1] లభియించగలదో యని సంచలిత స్వాంతంబున నన్వేషింపు చుండ నొక్కరుడన్ జిక్కుటం జేసె" అని వ్రాయుట చేత ఈతనికి లభించిన కావ్యము లింగనదె మోనని ఊహింపవచ్చును. అంతియేగాక

క॥ "మున్నొకపట్టు రచియింపని
వన్నెన్ గాన్పింప చుండె వసుమతి నెనన్
జెన్నలగు సత్కథావళి
నెన్నిగతుల నెంచ రెంచనే కొరత గనున్"[2]

అని వ్రాయుటచేత ఈతడు పూర్వకవులచే వ్రాయబడినదైనను సత్కథావళి యగుటచే "పరమానందరసాంచితోక్తుల రచింపన్బూనితిన్వేడుకన్"[3] అని చెప్పినాడు. ఇది బ్రహ్మాండపురాణాంతర్గతంబైన కథయని జూపూడి చెప్పినాడు. కాని ఆ పురాణమునందు సంజ్ఞాఛాయల వృత్తాంతము, త్రిశంకు కథ చెప్పబడియున్నవి. కాని అందు హరిశ్చంద్రుని కథను గల సంబంధము కానరాదు.

1. ఉహ.వే.పద. 37 2. ఉ.హ. ప్రి.ఆ.39 ప. 3. ఉ.హ.ప్ర.ఆ.38.

తక్కిన్నపాటి లింగన 'ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము' జూపూడి ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానములును ప్రౌఢ ప్రబంధములని చెప్పవచ్చును. ప్రబంధములలోవలె సూత్రములోని దారము వలె ఒకే కథను చేపట్టరపోయినను, ఒకే రసమును పోషించక పోయినను నివి మనోరంజకములై యొప్పినవి. వివిధములగల కథలతో నిండినను వశిష్ఠుడు సయజ్ఞునితో నీకథలను చెప్పుటచేతను హరిశ్చంద్రోపాఖ్యానము సంపలిపాత్రలకథలేఅగుట చేతనునన్నియు వేరువేరుగా గాక సన్నిహితత్వమును కలిగియున్నవి. అంతియేగాక 'చంద్రమతి వృత్తాంతము' హరిశ్చంద్రుని వృత్తాంతము 'మొదలగు ఘట్టములు ప్రత్యేక వస్తురస, నాయకాది కావ్యప్రష్టిని కలిగియుండుటచేనవి రసగుళికలని పేర్కొనవచ్చును. అందుచే ఈ కావ్యములు వివిధములగు సన్నివేశములలో వివిధములగు వర్ణనలతో వివిధ నాయికా నాయకులతో అత్యద్భుతమై యొప్పుచున్నవి. లింగన కావ్యమునందలి చంద్రమతి వృత్తాంతము 'హరిశ్చంద్రుని వృత్తాంతము-వారిపూర్వజన్మ వృత్తాంతములు 'లోహితుని పూర్వజన్మ వృత్తాంతము, కాలకౌశిక, వీరబాహువుల పూర్వజన్మవృత్తాంతములన్నియు జూపూడి అనుసరణీయములని చెప్పవచ్చును. అట్టి యథానుసరణీయము గాక వర్ణనానుసరణీయములని అనికూడా చెప్పవచ్చును.

జూపూడి లింగననుసరించిన సంఘటనము

1. హరిశ్చంద్రుని కొలువు కూటమున వశిష్ఠుడు సుయజ్ఞునకు నీకథను చెప్పుట.
2. హరిశ్చంద్రుని కాశీరాజు సన్మానించుట, అతడు హరిశ్చంద్రునితో సాకేతపురమునకు వచ్చుట.
3. హరిశ్చంద్రుని సుయజ్ఞాదులు ఎదుర్కొనుట పురస్త్రీలు రాజును చూచి పలికిన పలుకులు.
4. ప్రభాత వర్ణనము.
5. హరిశ్చంద్రుడు కొలువు కూటము ప్రవేశించుట.
6. నదిలో జను చంద్రమతి పిత్రాదులను తలచుకొని విలపించుట.
7. మయు నాశ్రమాభి వర్ణనము.

8. చంద్రమతి సఖులతో జలవిహారము చేయుట.

9. కలకంఠ ఏనీలలోహితుని చూచిన విధము.

10. శరత్కాల, కేదార గౌరీవ్రతముల వర్ణనములు.

11. సత్యజిత్తను రాక్షసుని చంద్రమతి మునులు విశ్వామిత్రుని కోర అతడు నీలలోహితునాపనికి పురమాయించుట మొదలగు సంఘటనములు ప్రధాన కథలతో బాటు లింగన కావ్యమునుండి జూపూడి గ్రహించెనని చెప్పవచ్చును.

ఇరువురి కావ్యభేదములు :- ఇట్లు ఇరువురి కావ్యములలో ఒకే కథ యున్నను లింగనకావ్యమునకు జూపూడి కావ్యమునకు కొన్ని భేదములు కాన వచ్చుచున్నవి.

1. తక్కెళ్ళ పాటి లింగనామాత్యుని కావ్యము నాలుగాశ్వాసములు కలిగియుండ సంజీవరాయామాత్యుడు ఆరాశ్వాసముల వరకు కథను పెంచి యున్నాడు.

2. ఇరువురు చేపట్టిన కథ ఒక్కటేయైనను కథాసందర్భమున మార్పుకనబడుచున్నది. లింగన కావ్యము గౌరవాదుల హరిశ్చంద్రోపాఖ్యానమునను సరించి ధర్మరాజాదులతో మార్కండేయ మహరి ఈ కథను చెప్పు చున్నటులు వర్ణంపబడినది. కాని జూపూడి కావ్యమున నైమిశారణ్యమున సూతుడు మునులకు నీ కథను చెప్పుచున్నటులు కలదు.

3. లింగన కావ్యమునందు హరిశ్చంద్రుడు విశ్వామిత్రునిచే కడునిడుములు బడిన పిమ్మట కాశీక్షేత్రము దైవదర్శనముతో కథా ప్రారంభము గావింపబడినది. కాని జూపూడి కావ్యమున సాకేతపురవర్ణనముతో బాటు ఇంద్రసభా గోష్ఠి మొదలగు వృత్తాంతములు విపులముగా వర్ణించబడినవి.

4. చంద్రమతి జన్మవృత్తాంతము చెప్పుచు సందరవ్వశమున 'మణి మాలికా వృతాంతము మహాభాధరుని వృత్తాంతము లింగన వర్ణించి యుండ

జూపూడి అలి చంద్రమతి వృత్తాంతమున కెట్టి ప్రాధాన్యము కలిగించునని కాకపోవుటచే వానిని విడిచెను.

5. హరిశ్చంద్రుని పూర్వజన్మ వృత్తాంతము తెలుపుచు సర్వజిత్తను రాక్షసుని వృత్తాంతము జూపూడి కావ్యమున విపులముగా వర్ణింపబడినది.

6. లింగన కావ్యమునందు వశిష్ఠునిచే అనుజ్ఞాతుండైన సుయజ్ఞుండు విశ్వామిత్రుని సమీపించి అతని మనో దుఃఖమును బాపినటుల మాత్రమే చెప్ప బడియుండ జూపూడి కావ్యమునందు విశ్వామిత్రుని జన్మ ప్రకారము వగ్రీతిపమతి సుయజ్ఞునకు కౌశికుని చర్యలు చెప్పుట, కౌశికుడు వశిష్ఠుని గోవు నపహరించి కొనిపోవుట, విశ్వామిత్రుడు వశిష్ఠాశ్రమంబగ్ని బాణంబున గాల్చుట, చివరకు విశ్వామిత్రుడు భార్యాసమేతుండై హిమన్నగమునకు జని విధాతృ గూర్చి తప మాచరింపనాతడు ప్రత్యక్షంబై విశ్వామిత్రుని కోరికననుసరించి వరంబిచ్చుట మొదలగు కథ విపులముగా కలదు.

ఈ విధముగా నిరెండు కావ్యములకు కొంతమార్పు కానవచ్చుచున్నను పోలికయే ఎక్కువగా కాన్పించుచున్నది. అంతియేగాక లింగన, జూపూడి కావ్యములలో 1,2 ఆశ్వాసముల కథా నిబంధనము కూడ ఒకటి గానె ఉన్నది. దానితో పాటలు లింగన ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానమునకు జూపూడి కావ్యము నకు కొన్ని పద్యములందు కూడ పోలికలు గలవు.

హరిశ్చంద్రుడు చంద్రమతితో పురప్రవేశము చేయునపుడు చంద్రమతిని జూచి పురస్త్రీలు చేయు విమర్శన రెండు కావ్యములందు ఎంతో రమ్యముగా నున్నది. లింగన కావ్యమున,

ఉ॥ "ఇక్కడ జూడరమ్మురథమెక్కి నృపాగ్రణి దాని వచ్చునే
చక్కదనాల పెంకి నవసారస గంధపు బెంకి చొక్కపుఁ
జక్కెర కెంపుతేట నెఱబాయల పంకి నిపల్ దొలంకు నే
దిక్కున చిక్కఁ జక్కపల వెన్నెల చన్ను పొంకి మెచ్చగన్"।

జాషువా కావ్యమున

మ॥ "అదియే మెచ్చుకొనదగు గాంతలు రసింపన్ నాగాన్ని పుట్టిన
స్పంది బంగారు రథంబుపై మెరసు సౌవర్ణంబు మైదేవాల్
పొదలన్నేత్రయులందు పూర్ణజ జలంబుప్పొంగ వెన్గొంచుచూ
మడి రాక్షస గనులార జూడగ దరహాస్యము పరిరక్షించెన్" [2]

ఇటులనే ప్రథమాశ్వాసమందలి ప్రభాతవర్ణనమునందు ఉదయకాలమున పక్షులయొక్క ధ్వనులను ఇరువురును తమ మనోభిప్రాయము ననుసరించి ఎంతో సమంజసముగా వర్ణించిరి.

లింగన కావ్యమున:

తనువు, గుణత్రయాప్తి దగు తామస రాజస సాత్త్వికాఖ్యనే
మనుజునకైన బోధము మధ్యము నుత్తము రీతి నొప్పునే
మనుకుల సార్వభౌమునకు త్వరిత పైఖరి నిటు లింపునే
గుననిస్థితి భంగి యుక్తముగ గానెను నప్పుడు పక్షులెల్లనున్ [1]

జాషువా కావ్యమున:

పురుహూతుండంత నాడు గౌతము నరిన్ భోగింపగా గూడి మా
కరణిన్ బత్రరుచిర మెక్కువడిగ రాలించుచో నప్పుడే
కురుదబ్బంగి నరింగి పెట్టి మునుల కార్యంబు మానుండెదే
నరులారా యనునట్లు గోళ్ళరచె నన్నారుణ దీక్షాంగి ధ్వనిన్ [1]

లింగన కావ్యమున త్రిగుణములను వివరించి వర్ణింప జాషువా కోడిపుంజు ధ్వనితో కోళ్ళరచెనని అహల్యా వృత్తాంతమును ఉదాహరణముగా వర్ణించెను.

ఈవిధముగా పరిశీలించి చూచినచో వీరిరువురి కావ్యములందు క్రొత్త వెలుగులు కనిపించుచున్నవి.

---

1. తక్కెళ్ళపాటి లింగన ఉ. హ. ఆ1. ప. 31.

2 జాషువా ఉ.హ. 1. ప. 101 3. లింగన ఉ.హ. ప్ర.ఆ.ప. 48.

జూపూడి స్వతంత్ర కావ్య ప్రతిపత్తి :—

లింగనకవి శృంగార కవితా ప్రియుడగుటచే ఆయా సంఘటనల శృంగార రసయుక్తముగా వర్ణించుచుండ జూపూడి తన కావ్యములో శృంగార రసమున కంత ప్రాధాన్యము నాపాదింపక సహజముగా వర్ణించెను. ఈతడు స్వతంత్రముగా పెంచిన కథాభాగములలో నైమిశారణ్య వర్ణన మొకటి.

ఇందు నైమిశారణ్యమునందలి ఋషీశ్వరులచే నది అంబుజాసనుని లోకము తోడను వివిధములగు వృక్షజాతులతో నాకాధిపతి ఉపవనంబుతోడను పోల్చబడి వర్ణింపబడుట యాతని కవితా చమత్కృతి నిదర్శనము[1] ఇటులనే ఇతడు కావించిన సాకేతపుర వర్ణనము గౌరన, శంకరకవుల వర్ణనములను తలపించుచున్నది.

రత్నమయ సౌనవద్య విభాజమాన
గోపు రాట్టాలక ప్రఘాణోపగేహ
ద్వార సోపాన శుద్ధాంత తోరణముల
దనరి కలదొక్కపురి యయోధ్యయన జగతి” [1]

అని అందలి సౌధములను గోపురములనే గాక అది మౌని జనులకు జ్ఞానులకు నిలయమైనదని కూడ వర్ణించి చెప్పుట కవి మనోజ్ఞతను చాటుచున్నది.

ఉ॥ “మౌనిజన ప్రమోదకరమై విలసన్నగరాభి వంద్యమై
జ్ఞానజన ప్రసేవ్యమయి స్వర్గపుర ప్రతిభా సమానమై
భానుకులోద్భవ ప్రభుల పాలితమై మహిజూడ గానమో
ధ్యానగరంబు వేరుగనె - ధర్మ వినీతుల మిక్కుటంబుగన్ [2]

అయోధ్యా నగరమునకా వైభవము వచ్చుట సూర్యవంశరాజుల పాలితమగుట చేతనే అని వారి ప్రాభవమును కూడ కీర్తించి హరిశ్చంద్రుడు సకల వైభవ

1. ప్ర.ఆ.వ. 8 సీ.తే.
2. ప్ర. ఆ. వ. 9 ఉ.

ములతో రాజ్యపాలనను చేయుచున్నట్లు వర్ణించెను. కాని లింగన కావ్యము హరిశ్చంద్రుడు విశ్వామిత్రునిచే దాసినొంది చివరకు శివసాక్షాత్కారమందు సందర్భముతో ప్రారంభము చేయబడినది. తదుపరి కథలో విశ్వామిత్రుడు హరిశ్చంద్రునకు తిరిగి రాజ్య-మొసంగుట, తన ప్రతిజ్ఞననుసరించి హరిశ్చంద్రునకు సర్వము చేకూర్చుట వర్ణింపబడినది. కాని జూపూడి కావ్యమునందు ఇంద్ర సభలో సుధర్మాసనముపై ఇంద్రుడధిష్ఠించి యుండ మునులందరు చేరవచ్చి అంతట వాసవుండు ప్రత్యుత్థానంబు చేసివారిని ఎదుర్కొని సమస్కరించి తోడి తెచ్చి అర్ఘాసనముపై కూర్చుండ నియమించెనను. ఎంతో సముంజసముగా వర్ణించెను. ఇట్లు ఇంద్రుడు మునులను ఎదుర్కొనుట గౌరవాదుల కావ్యమునందు కూడ కానరాదు. తదుపరి ఇంద్రుడు వారినిజూచి

చ॥ మునివరులార మీరెపుడు మూడు జగంబులు సంచరింప పా
వనులు మహాత్ములును సకల వార్త లెరింగిన వారు మీరుం
గని నియమంబు లెందునను గానము కాన జగంబు లోపలన్
బనివడి పల్కి బొంకని నృపాగ్రణి నొక్కని దెల్పరే దయన్ [1]

అని పల్కి ఇంకను వివరించుచు,

కలనైన మరచి యైనను
నిలపాలన వేలనైన నింతుల చెంతం
గలను గల వేళ బొంకని
జలపతి కలడేని దెల్పు డేర్పడ నాకున్ [1]

అని ఇంద్రుడు సభలోని మునిపతులను కోరెను.

ఇందు రాబోవు హరిశ్చంద్రుని కథయందు గల్గు సంఘటనక్షోభలన్నియు ఈ పద్యములో సూచింపబడినవి. అంతియేగాక హరిశ్చంద్రుడి ఏ ఏ సర్గ

1. ఉ.హ. ప. ఆ. ప.16.

టనములందు సత్యసంధతను ప్రదర్శించెనో స్పష్టముగా ఇందు సూచించెను. గౌరనామాత్య హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము' లందు కూడ నీ విషయము లింతగ విపులీకరింపబడలేదు. గౌరన కావ్యమందు

"మూడు లోకంబుల మును మిడి వేరు
చూడని యట్టి రాజులు మని లేరు
వారజమును చన్న వారిలో నున్న
వారిలో బుట్టెడు వారిలోపలును
బలికి బొంకని మహీపాలుండు గలడే
తలపోసి చెప్పు డిందఱు నట్టి వాని" 1

అని ఇంద్రుడడిగినట్లుగ వర్ణించెను, ఇందు ఏ కాలమందైనను బలికి బొంకని రాజు కలడేని తెలుపుమని ఇంద్రుడు కోరెను. శంకరకవి కావ్యము నందును

"త్రిభువనముల యందగు భూ
త భవిష్యద్వర్తమాన ధరణీశులలో
నభినృత సూనృత వాచా
విభవ సమగ్రుడు గలడె విచారింపగన్" 2

అని గౌరన భావానుకరణమే కన్పించుచున్నది. కాని జూపూడి కావ్యము నందు ముందు రాబోవు కథా సూచనకై యిట్లు వ్రాయబడి యుండుట విశేషము.

తదుపరి వశిష్ఠుడు హరిశ్చంద్రుని నామము పేర్కొనిన విశ్వామిత్రుని స్థితి కవి ఎంతో సమంజసముగా వర్ణించెను.

అట్టి సమయమున నమ్మౌని బృందంబున గల విశ్వామిత్రుడు శిష్టజన శ్రేష్ఠుండగు వశిష్ఠుని పలుకులకు సహింపక క్రోధరస పరీతాత్మ సహితుండగుచు

1 గౌ. హ. ప్ర. ఆ. ద్వి. 113-118, 2. శ హ. ప్ర. ఆ. ప. 127

పిడుగు పడుపున నడించెదరి పదిలేచి నిలువంబడి జడదాటిం చి చం స్రంబును వెసకరంబు సాచి ఘనాఘనగర్జా నినాదంబు భజించుచున్నాడు”[3]

అని ఇంకను 'ఎంతో సుదీర్ఘమైన వచనముతో వర్ణించిచెప్పెను. ఇంక 'బ్రహ్మజన శ్రేష్ఠుండని వశిష్ఠుని పేర్కొనుటలోను విశ్వామిత్రుని స్థితిని వర్ణించుట లోను జూపూడి కవితా వైభవము వెల్లడి అగుచున్నది. దావోక్త విశ్వామిత్రుని ప్రచండతర కోపము హరిశ్చంద్రుని గాసి నొందించిన విషయము స్పష్టముగా వర్ణింపబడినవి. దానికి సమానముగా వశిష్ఠుడు

“సత్య సంపన్నులను నెంచ సరణి వినగ
జాల పైతేసి నిటువాసి - చనుము చనుము”[1]

అని విశ్వామిత్రుని నా ప్రదేశమునుండి వెడలు మనుటయేగాక

“తమ్మి పూదేనె చలిమ ప మ్మెరుంగు
గాక జలధార నుంచు మందాక మెరుగు”[2]

లేదనుటు సజ్జనుడైన రాజు సంగతి నీకెట్లు తెలియును. నీరము పాలను వేరుచేసెడి శక్తి హంసకము మాత్రమే కలదని చక్కని ఉపమానములతో ఎత్తి పొడుచుట జూపూడి సమయోచిత రచనను తెలుపుచున్నది. ఈ విధముగా నీరదు గౌరన శంకరకవుల హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యములననుసరించి యీ ఘట్టము వర్ణించెను.

తదుపరి జూపూడి కావ్యములో పేర్కొనదగినది హరిశ్చంద్రుడు సత్య కీర్తికి చేసిన జ్ఞానోపదేశము. లింగన కావ్యమునందు సూక్ష్మముగా వర్ణించి యుండ జూపూడి దానిని ప్రధానముగా గ్రహించి విపులముగా వర్ణించెను. సత్యకీర్తి పలుఇడుముల పడితిరిగి రాజ్యమును చేపట్టిన హరిశ్చంద్రుని చూచి

3. ఉ. హ. ప్రి. ఆ. ప. 21

2. ఉ. హ. ప. ఆ. 25

1. ఉ. హ. ప. 24.

మిక్కిలి విచారించుచు విశ్వామిత్రుని నిందించుచు సత్యకీర్తి పడిన మనోతాప మును పోగొట్టుటకై హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని గావించిన గాని తుదకు ఉపకారమైనదని ఆతడు తనకు ఎనలేని సౌఖ్యము నాపాదించినాడని యిట్లు తెలిపెను.

"అమ్ముని కౌశికాఖ్యుని దయామృత ధార పరంపరాభి వే
కమ్మున దోగి మేము త్రిజగమ్ముల యందరుదైన మేలుసౌ
ఖ్యమ్ముల నొంది కిల్బిషభయంబెడ బాసి పవిత్ర చిత్త ప
ద్మమ్ముల మైతి యట్టి సురమాన్యుని నిందయెనర్పు టర్హమె''[1]

అంతియెగాక విశ్వామిత్రుడు దవదగాట్టి పాలు ద్రావించు జనయిత్రి మాడ్కి నన్నుగాసిపెట్టి ఘనకీర్తి నాపాదించినాడని తెల్పి సత్యకీర్తికి జ్ఞానో పదేశము చేసెను.

"కష్టమని సుఖంబని ఏ కర్మఫలిత
మౌను నది యవ్వరేనియు - ననుభవింప
కను నశింపదు కావున - గష్టమౌర
నుండు పదవియె ముక్తి సుమ్ము"

అని సకలమును కర్మవశంబుననే జరుగును దానికి చింతింపవలదని తెలిపెను. ఇట్లు తెలియజెప్పుట హరిశ్చంద్రుని పూర్వజన్మ కర్మఫలితమనియే కదా ముందు వర్ణించు ఉత్తర హరిశ్చంద్ర కథాఘట్టలకు సిది నాందియగు చున్నది. విశ్వామిత్రునిచే సకల బాధలను పొంది తన ఓర్పుని సహనమును సత్య సంపదలను నిలుపుకొని చివరకు భార్యాపుత్రుల సమ్మితానమ్మకు పోయి చండా లుడై జీవించి చివరకు తన తనయుని మరణమును కూడ లెక్కింపక నిరపరాధి యన భార్యయని తెలిసియు అనుజ్ఞాతుండై భార్యను కూడ చంప సంసిద్ధుడైన హరిశ్చంద్రునకు పరమాత్ముడే సాక్షాత్కరించినాడు. అట్టి హరిశంద్రుడు సత్య కీర్తికి నిట్టి జ్ఞానోపదేశము చేయుట యెంతు సమంజసముగా నున్నది.

---

1. ఉ.హ.ద్వి.ఆ.ప. 11.

ఇటులనే కలకంధర వృత్తాంతమును వర్ణించునపుడు జూపూడి వర్ణన లింగన కావ్యము ననుసరింపక వేరుగ సాగినది. లింగన కావ్యమునందు కల కంధర జవభద్రుని కోడలుగా వచ్చినదని ప్రారంభము చేసెను. జూపూడి కావ్యములో జవభద్రుని వృత్తాంతము వివరముగా కలదు. జవభద్రుని గొప్ప తనము, అతడు సంతానము లేక చండికా పతిని భజించి పంచశరు ప్రతి రూపుడైన కుమారుని గని వామభద్రుడని నామ మిడినటుల కలదు. లింగన కావ్యమున కలకంధర భర్త పికావుడని ఆమె యందు అనురాగము లేనివాడని అందుచేతనే నీల లోహితుని జూచి మోహించినదని వర్ణింపబడినది. కాని యిందు భర్త అంధగాడైనను చాపల్యమున నట్లు మోహించినదని తెలుపబడినది. లింగన కావ్యమున నీలలోహితుడు ఆమెపై మోహముచే దానిని వంపి ఆమెతో విహరించి చివరి కామెను తనదరికి చేర్చుకొని నటుల వర్ణింపబడినది. కాని యీకావ్యమున నీలలోహితుడు అకారణముగా కలకంఘర మామగారిని హింసించి నటుల వర్ణింపబడినది.

సీ॥. లేని నేరములు పైనూని యా జనభద్రు
డను కాపువానిచే నఖిల ధనము
దండుగగా గొని ధర్మంబు విడనాడి
గో వృషాదుల నెల్ల గొట్టి బుచ్చి
దౌర్జన్య వృత్తి సంధాని తాంతః కర
ణాచింతు డగుచుఁ గాపతనిఁ జెర
నిడి వాని వారల నెల్ల సంత్యజుల క
మ్మించి యింతుల సంగ్రహించి మరియు
దొడరి నీలలోహితుండను రాహుగ్ర
హంబు బంట కులమయూరి ముఖ సు
ధాంశు బింబ మవర - దగ బరిగ్రహంబు
జేసి తనదు గృహము - జేర్చె నెలమి [1]

1. ఉ.హ.చ ఆ వ 90.

అట్లు నిష్కారణముగా రాజు అతనిని జెరసాలయందుంచ అత డవమానము భరింపలేక మొలత్రాటిచే నురిపోసుకొన వాని బంధువులు అగ్నిలో బడి మరణించిరి. అట్లు అత వారందరు నాశనమైనను కించిత్తైనను చింతలేక కలకంధర, అట్టి పాప మాచరించినను ఎట్టి చింతయులేని నీలలోహితుడు సుఖముగ జీవితము గడుపుచుండిరి. అట్టి పాపమున చరించుటచేతనే పరజన్మమున చంద్రమతీ హరిశ్చంద్రులుగా వారు జన్మించి విశ్వామిత్రునిచే పలు నిడుమలు బడిరని ఎంతో సమంజసముగా జూపూడి వర్ణించెను. ఇటులనే సూర్యుని భార్యగా నటించుచున్న ఛాయాదేవి సంజ్ఞదేవి కుమారుడగు యమునిపై సవతి తల్లియై జూపు మాత్సర్యమును ఎంతో సహజముగా నిట్లు వర్ణించినాడు.

గీ॥ స్త్రీజన స్వభావ సిద్ధమై నెగడు సా
పత్న్య గుణము మిగుల - బల్లవింప
నాత్మ తనయు లందు - నతిప్రేమయును సంజ్ఞ
సుతుల యందుఁ గసరు - జూపుటయును [1]

సీ॥ కన్నపాపలకు సంపన్నాన్న మిడుచుండు
సవతిబిడ్డల కిడు జప్పనన్న
మాత్మీయులకు నిచ్చు నమల దుకూలము
ల్మతకలు సంజ్ఞ సంతతి కొసంగు
దనవారి కిడు మణి స్థగిత భూషణ రాజి
దాయ పుత్రుల కిచ్చు మాయ నగలు
నిజ సంతతికి ధర్మనీతులు బోధించు
బెర బాలురకు జెప్పు బెద్దభయము

తే.గీ.॥ నినుడు పోగాంచి యోసి యిదేమటన్న
చిన్నపెద్దల కొకరీతి సిద్ధపడునె
యనుచు సరిచెప్పు వింటె సుయజ్ఞపవిజ్ఞ
నని విహీనాథన్ కులజీవ - నములు లెసె" [2]

1. జూపూడి. ఉ.హ.ఆ పంచమ ప. 96.
2. ఆ. 5.97 ప.

ఎంతటి వారైనను సవతి పిల్లలను లోకములో ప్రేమగా చూచువా రరుదు. అందున తమకు సంతానము కలిగిన పిమ్మట మరీ భేదము చూపుదురు. అదేవిధముగా సంజ్ఞచే రూపొందిన ఛాయకూడ తనకు సంతానము కల్గిన పిమ్మట సంజ్ఞకిచ్చిన మాటమరచి అహంకారముతో ప్రవర్తించి సవతి పిల్లలను చూచిన విధము లోక సహజమై యొప్పినది.

ఇటులనే సర్వజిత్తను రాక్షసునితో నీలలోహితుడు చేసిన యుద్ధము ప్రబంధ వర్ణనలను తలపించుచున్నది. ఈ విధముగా జూపూడి ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కథను చేపట్టి కావ్యరచన గావించెను. ఇందు పురాణములలోని కొన్ని సంఘటనములను చేకూర్చి ఎంతో రమ్యముగా చమత్కారముగా తీర్చిదిద్దెను.

ఉత్తర హరిశ్చంద్ర చరిత - చంద్రశేఖరకవి (ద్విపద)

ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యవస్తువును గ్రహించి చంద్రశేఖరకవి ద్విపద రూపమున ఉత్తర హరిశ్చంద్ర చరిత్రను సంతరించినాడు [1]

కావ్యావతారిక లేకపోవుటచే నీకవి కాలాదులు కాని యితర వివరములు కాని తెలియుటలేదు. గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము వలె రెండు భాగములుగా కాక యీ ద్విపద కావ్యము ఒకే భాగముగా నున్నది. ధర్మరాజాదులు హరిశ్చంద్రుని సత్యవృత్తాంతము వినిన పిమ్మట ఆ కథ యందలి పాత్రల కట్టి సంఘటనములు కలుగుటకు గల కారణమడుగగా మార్కండేయ మహర్షి ఈ కథను చెప్పుచున్నట్లు కలదు.

---

1. చంద్రశేఖర కవి. ద్విపద - ఉత్తర హరిశ్చంద్ర కథ కాపీడ్ బై పి. భానుమూర్తి శర్మ 169.51. ఈ ప్రతి ఎనుబది ఆరు పుటలలో తెల్లకాగితములపై వ్రాయబడియున్నది. ఇందు మొత్తము 1064 ద్విపదలు కలవు. గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ, తిరుపతి.

అనగా గౌరన కావ్యమునందలి సందర్భమునే యీతడును గ్రహిం చెను. ఉత్తరరామాయణము వలెనే "ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము" వెలసి నది. అంతియేగాక గౌరనాదుల సత్యహరిశ్చంద్రుని కథ ద్విపద రూపమును ప్రబంధరూపమును అందినటులె ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కథ కూడ ద్విపదరూపమునను ప్రబంధరూపమునను వెలసినది. ఈ కావ్యము మధురమై చక్కని పదములతో చిక్కగా సంతరింపబడినది. ఈ ద్విపద కావ్యమునందు కథా ప్రారంభమిటు చేయబడినది.

"శ్రీకంఠు కృపచేత చెలువ గూడి
ప్రాక్త రాజ్యంబు పాలించెననుచు
పూర్వ హరిశ్చంద్ర పుణ్యచరిత్ర
నర్వాంబువిని మహైశ్వర్యంబునొంది"

అని పాండవాగ్రజుడు ముందుగా పూర్వ హరిశ్చంద్ర చరిత్రను వినిన పిమ్మట మార్కండేయ మునిని జూచి

"ముక్కంటి యెదుర నిమ్ముల హరిశ్చంద్ర
నరనాథునకు గాధినందను డవని
కరమునుదారంగ క్రిందున నిచ్చె
దేవత లెరుంగగ దీవు లారొకటి
యేవిధంబున బూని యేలించెననిన
కౌంతేయు జూచి మార్కండేయ మౌని
యెంతయు ముదమంది యిట్లనిపలికె

అని కథా ప్రారంభము కావించినాడు. తదుపరి కథలో మొదట హరి శ్చంద్రుడు రాజ్యము వీడిన వృత్తాంతము తదుపరి తిరిగి రాజ్యమునకు వచ్చు సందర్భమున విశ్వామిత్రుని శిష్యుడగు సుయజ్ఞుడనువాడు సగరపుంతయును అలంకరించెనని ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము నందువలనె చెప్పబడినది.

ఇందు హరిశ్చంద్రుడు కాశీనగరమునుండి రథముపై సాకేతపురమునకు కేతెంచుట అతి రమ్యముగా చిత్రింపబడినది.

"వారణ ప్రముఖ సువస్తు సంఘంబు
తెలిమిలో కానుక లిడి చతురంగ
బలములతోడ వెంబడి గొల్వరాగ
తనయు డింతియు దాను తగు రథంబెక్కి
ఘనతర నరుగ నల్గడల భూపతులు
తడయక యమ్మహీధవున కడ్డంబు
కడుపడి నేతెంచి కానుకలిచ్చి
విడపని భయభక్తి వెనువెంట గొల్వ
నడువంగ కొన్ని దినంబుల కతడు
సాకేతపురి జేర జనిన.........[1]

ఇందు హరిశ్చంద్రుని వైభవముతోపాటు ఆతనిపై ప్రజలకు గల అభిమానమును వర్ణింపబడినది. గౌరన కావ్యమువలెనె యిదియు వస్తు వర్ణనలు కలిగి కథాగమనము కుంటునడక సాగినది. హరిశ్చంద్రుడు [illegible] నగరాలంకరణ కడురమ్యముగా చేయబడినది.

"నరనాథ చంద్రుని నగరు తత్పురము
కరమొప్ప చిత్రపైఖరి బాగుపరచి
వారుల పునుగు జవ్వాదు లమర్చి
మేడల పజ్రి నిర్మిత కృత్యములును
శృంగార మొప్పగా సేయించి వివిధ
భంగుల తోరణ ప్రతతి కట్టించి
వరవీర భటులును వారభామినులును
హరులును పల్లకీ లందలంబులును
కడు వేడ్క నృపతి వర్గము గొల్వ నంత

విశ్వామిత్రుడు పంతముపట్టి హరిశ్చంద్రుని ఓడింప లేకపోవుటచే సుయజ్ఞుడు తన గురువగు విశ్వామిత్రుని

1. చంద్రశేఖరకవి – ద్విపద పేజీ 4 ద్విపద 110

వేడపింప బోయి లో వెరచినయట్లు
కొనగాని పని జేకొనియె సత్తపసి అని

నిందించినట్లు వర్ణించెను.

ఈ విధముగా ఈ కథ వర్ణనావైభవముగా సుందరతరముగా వర్ణింపబడి యుత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యాను సరణియై విరాజిల్లినది. [1].

ఈ కావ్యమును చంద్రశేఖరకవి చెంగల్వ రాయునికి అంకితముగా కావించినాడు. కావ్యాంత గద్యము వలన ఇతడు వీరశైవుడని, వీరభద్రాచార్య విభుని కుమారుడని, సాహిత్యరస పోషణాంకుడని తెలియుచున్నది.

1. ఇంతటి కథలన్నియు తక్కెళ్ళపాటి లింగనామాత్యుని కావ్యమున వర్ణింపబడినవి. అందుచే పునరుక్తియని యిచ్చట వదలితిని.

షష్ఠ ప్రకరణము

ఆధునిక సాహిత్యంలో హరిశ్చంద్రోపాఖ్యానము.

1. నాటకములు
2. ప్రబంధములు
3. శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానములు
4. వచనములు
5. బాల సాహిత్యము
6. హరికథలు
7 జానపద సాహిత్యము.

    1. యక్షగానములు
    2 జంగమ కథలు
    3. పాట-హరి హరి నారాయణ-ఆదినారాయణ వరుస

8. ఉపాఖ్యానముగ హరిశ్చంద్రోపాఖ్యానము.

ఆధునిక సాహిత్యము-

హరిశ్చంద్రోపాఖ్యానము

బానిసత్వములో సుమారు వందసంవత్సరములు నిద్రాణమైన భారత జాతి పంతొమ్మిదవ శతాబ్ది నాటికి మేల్కాంచినది. ఒక్కసారిగా ఆంధ్రజాతి తలయెత్తి తన గతచరిత్రను విచారించినది. భవిష్యత్తుకై ప్రాకులాడినది. అట్టి మహోన్నత తరుణములో ఆంధ్ర సాహిత్యము నుద్ధరింపవలెనని సాహితీవేత్తలు కంకణముకట్టుకొనిరి. వివిధ సాహిత్య ప్రక్రియలలో ఎన్నియో కావ్యములు కొల్లలుగ వెలయింపజేసిరి. వీనిలో నాటకములు ప్రధానస్థానము నాక్రమించినవి. ఇట్టి నాటక ప్రక్రియలో "హరిశ్చంద్రోపాఖ్యానము" ప్రధానస్థానము నాక్రమించినది. కందుకూరి, బలిజేపల్లి, సెట్టి లక్ష్మీనరసింహం మొదలగు వారి నాటకములు మిక్కిలి ప్రాముఖ్యము వహించినవి. తిరుపతి వెంకటకవులు మొదలగువారు, హరిశ్చంద్రోపాఖ్యానమును, ప్రబంధకావ్యముగా తీర్చిదిద్దిరి. ఆధునిక యుగమున వచనము విశిష్టస్థానము నాక్రమించుటచే యెన్నియో వచనకావ్యములు వెలసినవి. ఇక హరికథలు, యక్షగానములు జంగమపాటల రూపమునకూడ హరిశ్చంద్రోపాఖ్యానము వెలసినది.

సత్యహరిశ్చంద్ర నాటకము-

కందుకూరి వీరేశలింగము పంతులుగారు

ఇది యెదంకముల నాటకము, నాందీప్రస్తావనా భరత వాక్యాది నాటక లక్షణ సమన్వితమై యొప్పినది. ఇందు ప్రస్తావన కడు దీర్ఘముగా నున్నది, ఈ ప్రస్తావనలో ఇది నూతన హరిశ్చంద్ర నాటకముగా పేర్కొన బడినట్లుగ ఇందలి సంభాషణలు తేట తెనుగు మాటలలో కూర్చబడినవి.

ఈ నాటకమునకు పరిచయము వ్రాయుచు భమిడిపాటి కామేశ్వరరావు గారానాడు కందుకూరి వారి సత్యహరిశ్చంద్ర నాటకము తెలుగుదేశములో విపరీతమైన ఆకర్షణలో నుండెడిదని తెలుపుచు నిట్లు వ్రాసిరి.

"రసవత్తర గద్య పద్యాత్మకమై తెలుగుదేశములో విశేష జనాదరణ పొంది ప్రదర్శింపబడిన నాటకము సత్యహరిశ్చంద్ర. గౌరనాదుల హరిశ్చంద్ర కథ వలెనే ఈ నాటకము ఇంద్ర సభతో ప్రారంభము చేయబడినది. అందు ఇంద్రాదులు, బృహస్పతి, వాచస్పతి నీతి శాస్త్రమును చదువుచుండ యానందించుచుండిరి. అప్పుడు బృహస్పతి

చ॥ కులసతి జాసినన్, సుతుడు కూలిన, నాపద వెన్కవచ్చి త
న్నలమిన, మానభంగమయినన్, సిరి పోయిన, రాజ్యమూడినం,
జెలులు త్యజించినన్, నురక సిరిగొని ప్రాణము తీయ వచ్చినం
బలుకగరాదు చూవె అణుమాత్రమసత్యము మర్త్యు డెప్పుడున్॥"[1]

అని తెలిపెను. వశిష్ఠు డుప్పొంగి హరిశ్చంద్రుని సత్యసంధతను పొగడ, వ్యతిరేకియగు విశ్వామిత్రుని హృదయము కలంచి వేసినది. ఈ మిషతోడనె వానితో వాదనకు కడంగెను. సత్యసంధతను గూర్చి యింద్రుడు ప్రశ్నింప యచ్చటి మునుల స్థితి గౌరన కావ్యము ననుకరించెను. వశిష్ఠు డానాటి

---

1 కందుకూరి వీరేశలింగ కవికృత గ్రంథములు. రెండవ సంపుటము - నాటకములు-నాల్గవ కూర్పు. ప్రకాశకులు. హితకారిణీ సమాజము, రాజమహేంద్రవరమున బొలిశెట్టి వెంకటరమణయ్యగారిచే జాన్స్ ముద్రాక్షర శాలయందు ముద్రింపబడినది. 1950.

ఈ సంపుటమునందు ఎనిమిది నాటకములు ముద్రింపబడి యున్నవి. (1) బ్రహ్మ వివాహము. (2) వ్యవహార ధర్మబోధిని. (3) తిర్యగ్విద్వన్మహాసభ. (4) మహారణ్య పురాధిపత్యము. (5) ప్రహ్లాద నాటకము (6) సత్యహరిశ్చంద్ర నాటకము. (7) దక్షిణ గోగ్రహణము. (8) వివేక దీపిక. వీరేశలింగముగారి నాటకములు పరిచయము.- భమిడిపాటి కామేశ్వరరావు. (1) సత్యనాట ప్రథమాం పేజీ 358.

కాలములోనే అట్టి మహాత్ములు కలరన గౌతమాది మునీశ్వరులు మనపేరు చెప్పునేమో, మనపేరు చెప్పునేమో యని తమలో తాము తలంచుట రక్తి కట్టినది. ఆ సభయందే నారదుడు హరిశ్చంద్రుడు చేయు యాగమునకై జను లందరు నేగుచున్నారని తెలుపుట విశ్వామిత్రుని పథకమునకు నాందియైనది.

ఈ నాటకమునందు జాబాలి మార్కండేయుని శిష్యునిగా, గాలవుడు హరిశ్చంద్రునకు వేటకు చెలికాడుగా వెలసిరి. ఇది సాధారణముగా హరిశ్చంద్ర నాటకములందు కానరాదు. అంతియేగాక ద్వితీయాంకములో హరిశ్చంద్రుడు వేటకేగిన విషయము మార్కండేయ శిష్యుడగు జాబాలి హరిశ్చంద్రుని చెలికాడగు గాలవుల సంభాషణ చేతనే తెలియుచున్నది. ఏ నాటకమునందును చెప్పబడని విధముగా హరిశ్చంద్రుడు వేటకేగి వరాహమును తరుముచు మార్కండేయ మహర్షిని దర్శించెను. గౌరన కావ్యమందే గాక మునేటి హరిశ్చంద్ర నాటకమునందు కూడ హరిశ్చంద్రుడు వేటకేగినపుడు మృగముల వధించినను ఆతడు విశ్వామిత్రుని యాశ్రమమును సమీపింప వలదని ప్రబోధించినట్లును గలదు. లోహితాస్యుడే మృగమును జూచి ముచ్చటపడ హరిశ్చంద్రుడు బట్టుటకై దానిని వెంబడించి కౌశికునాశ్రమము ప్రవేశించెను. ఇచ్చట కూడ చెలికాడగు గాలవుడు రాజునకు తోడుగా నుండెను. వీని సంభాషణలు హాస్యరసమును పోషించినవి.

"మీ కరాజనులు లిప్పుడే యిచ్చెదను గాని పేద బ్రాహ్మణుడను నన్ను మాత్రము మొరకొంటి జూచి మరి బాణమును విడువుము. నా ఋణ ఘనము లను నేను వచ్చునప్పుడు యింటివద్ద నా భార్యతో చెప్పియైనను రాలేదు,"[1] అని హరిశ్చంద్రునితో పలుకును. భయపడుచు వెనుకకు మరలి వచ్చిన గాలవుడు చంద్రమతితో "అమ్మా! రాజుగారు నన్నిక్కడనె దిగవిడిచి చేయుటచే నాకు భూతపూర్వమున్న మాట నేటికి సత్యమయినది. నారిక ఎన్ని తేళ్ళను జంపినను జంపనింతు. నే నదృష్టవంతుడను. నా తల్లి కడుపు చలువ చేతను నా భార్య మంగళసూత్ర బలము చేతను నేటికి రక్షించుకొని వచ్చినాను." అని పలికెను.

1 సత్య. నాట. ద్వి. గాలవుడు.

ఇందు యే నాటకమందును కానరాని విధముగ చంద్రమతి మొదలగు వారికే హరిశ్చంద్రుని కంఠస్వరము తోడనే ధ్వని వినబడెను. దానిచే బట్టి రాజు అలసి పోయినట్లును, హరిణము తప్పించుకొని పోయినట్లును, వారికి తెలిసినది.

చ॥ కరచరణము లలసినాడ, కసుగందెను దేహము, జిహ్వ యెండెడున్,
చరణము లెత్తలేవారె, వదనమ్మున జెమ్మట గ్రమ్మె, నింతలో
దొరకెడు జింక యింక గడుదూరము నే బరుగెత్తజాల నీ
శరమున గూల్చువాడ నిమిషంబున నీ హరిణంబు నిప్పుడన్
1 – ద్వి. అంకము.

ఇది రామాయణము ననుసరించి మాయాలేడి వర్ణన గౌరన కల్పించి పిదేశలింగము పంతులుగారు దీనిని వర్ణించిరి.

ఇంతలో విశ్వామిత్రుని శిష్యు డేతెంచి "ఓ రాజా తప్పించుకొని పోతినను కొంటపడి. రాజ్య గర్వముచేత దేహము క్రొవ్వి నీ వాశ్రమ మృగమును కొట్టిన మాట నేనిప్పుడే పోయి యనుష్ఠానమయిన తరువాత మా గురువులయిన విశ్వామిత్రుల వారితో నివేదించి నిన్నేమి చేయించెదనో చూడు" మని పలికినట్లు కల్పింప బడినది.

కలగాంచిన హరిశ్చంద్రుడు పరితపింప చెలికాడగు గాంపుడు గానము చేసి హరిశ్చంద్రుని మనఃతాపము కొంత పోగొట్టినట్లు కల్పింపబడినది.

తదుపరి మాతంగ కన్యల ప్రవేశము జరిగెను. ఇతర కవులలో వలెనే హరిశ్చంద్రుడు "యాచకు లెప్పుడును రాజులను ఛత్రచామరము లడుగరాదు. ఇయ్యదగిన మఱి యేవస్తువు నయిన వేడు డిప్పించెదను" అని పలికెను. వారు వారి తాపము బాపుటకై హరిశ్చంద్రుని చల్లని కౌగిలి కోరెలి. దానికి రాజు 'హరహరా' యనుచు చెవులుమూసికొని వారిని సాగనంప భటుల కాదేశించెను. వారా కన్యలను చావమోదిరి. అప్పుడు హరిశ్చంద్రుని

(1) సత్యహ్మనా. ద్వి. అం – పేజీ – 102.

"కొప్పులు వీడ మోములను గ్రొంజెమరెంతయు గూడ బొప్పముల్
కుప్పలు గూరి యూరి కనుగొల్కుల జాలుగ నోడ, సయ్యెడన్
తొప్పు తొఅంగి వాడ గవు నొక్కలు నల్లల నాత జేడెలా
చొప్పున జూడు పోయెనరు శోకము రూపము తాల్చినట్లుగన్."
ద్వి - 110 11 పేజీ.

అని పలికెను. ఇచ్చట పంతులుగారెంతో చక్కగా నా కన్నల వర్ణన గావించినారు.

ఆ కన్యలు విశ్వామిత్రుని పేరు పేర్కొనుటచే రాజు శంకించి యిది యేదియో విశ్వామిత్రుని మాయయేమో నని తలంచెను. సత్యకీర్తి కూడ వీరు కపట మానవులవలె నున్నారు. నిక్కంపు మాలెతలుగా దోచరని తెలియజేసి రాజుకు తగిన మంత్రి యనిపించుకొనెను. ఇంతలో విశ్వామిత్రుడు పండ్లు పటపట కొరుకుచు నేతెంచుచుండ హరిశ్చంద్రు డెదురేగి సాష్టాంగ వంద ప్రణామ మొనరింప ముని తన పాదముచే వాని శిరమును తాకించెను.

ఇచ్చట విదూషకుడు విశ్వామిత్రుని చెయిదము నధిక్షేపించుచు "ఓ ఱీద తాపసీ! మా రాజు వెఱ్ఱివాడయి బతిమాలుకొన్న కొలది నీ వంతకంతకు బిట్ట బిగిలి మిఱ్ఱెక్కు చున్నావు. దయాలేశము లేని నీ తపమెందుకు? జప మెందుకు? చదువెందుకు? స్వాధ్యాయమెందుకు? కాల్పనా! యని నిందించుట యెంతో సమంజసముగా నున్నది.

తృతీయాంకమునందు ప్రజల విలాపము, రాజు ఓదార్పు కరుణరస భరితముగా వర్ణింపబడినవి. నక్షత్రకుని పాత్ర గౌరన కథలోవలెనే ప్రవేశ పెట్టబడినది. వారరణ్యమున పోవునపుడు దంతఘాతకుని మాయాముని వేషము, అగ్నిహోత్ర సంఘటన గౌరనాదుల ననుకరించెను. భార్యా పుత్రుల నమ్మిన హరిశ్చంద్రుడు తన సత్యసంధత నిలబెట్టుకొనుటకై చండాలున కమ్ముడు బోవుట న్యాయమైన పనులన్నిటిని జేసెదనని పలికి తన రాజత్వము నిలుపుకొనుటకై నేను స్వహస్తపాకము చేసుకొని తినుచు దూర ముగ నుండి సేవచేయుట కంగీకరింపవలయునని వేడుకొనెను.(1)

1 సత్యహరి. చతుర్థాం 474 పేజీ -

పంచమాకమందు వీరదాసునకు సేవకునిగా మధుదాసుని పాత్ర కల్పింపఁబడినది. వీరిరువురి సంభాషణచే స్మశానవర్ణనము గావింపబడినది. స్మశానమునకు వచ్చి బాలుని శవమును జూచిన చంద్రమతి యేడ్పు శంకర కవి కావ్యమందిట్లు కలదు.

"అకటా చేరెడు నేలకుం దగదె సప్తాంభోధి వేష్టిభవ
త్సకల ద్వీప కలాప భూప మకుటాంచల పద్మ రాగోజ్వల
త్ప్రకటా నర్గళ నిర్గళత్కిరణ శంభత్పాదుడైనట్టి రా
జకుమారు డని యేడ్చె గన్నుగవ లశ్రుల్కాల్వలై పొంగగన్"

పై ఘట్టమున పంతులుగారి పద్యము శంకరకవి పద్యమును పోలియుండుటచే వారు శంకరకవి కావ్యమును కూడ అనుసరించిరని చెప్పవచ్చు. చంద్రమతి హంసనారిగా దెలుపబడుటయే గాక ఆమె గళమందలి మంగళ సూత్రమును హరిశ్చంద్రుడు స్మశానమందు గుర్తించుట చేతనే నామె భర్తను గుర్తించినట్లు కలదు.

చంద్రమతి "ఈ రాత్రి యేలాగుననైన నగ్నికార్యము జరిగి ప్రభాతమగు లోపల నే నిల్లుచేరి బ్రాహ్మణ గృహిణికి పరిచర్య చేయునట్లు చేయుము." అని దేవుని ప్రార్థించి భర్తకు తనయుని శవ మప్పగించి బయలుదేరినది. మధ్యలో భీషణుడును, త్ర్యామాక్షుడును కలిసి మోసము చేయుదురు. వీరదాసునకే ఆమె శిరఃఖండనము చేయ ఆజ్ఞ వచ్చినది.

హరిశ్చంద్రుడు ఖడ్గమును ధరించి స్త్రీహత్యా పాతకము కలుగకుండ ననుగ్రహింపుమని మాత్రమే వేడుకొనెను. ఇచ్చట హరిశ్చంద్రుని స్థిరత్వమును దృఢ సంకల్పమును తెలుపుచున్నది.

అట్టి సమయమున భీషణుడు ముమ్మారులు ఘోషించెను. ఇది యితర నాటకములందు కానరాదు. ఆ యవమానము భరించలేకనైన హరిశ్చంద్రుని సంకల్పము మారునని ఆ పాత్ర ప్రవేశ పెట్టబడినది.

---

2. శంకరకవి. హరిశ్చంద్రోపాఖ్యానము. పంచమాంకము.

హరిశ్చంద్రుడు మరల ఖడ్గము నెత్తగా విశ్వామిత్రుడు డేతెంచి కరము బట్టి నిలిపినను రాజు స్థిరసంకల్పు డయ్యెను. అప్పుడు విశ్వామిత్రుడు "నీ సత్యసంధతకు మెచ్చినాను బొంకెఱుగని వాడ వన్ని లోకములలో నీ వొక్కడవే" అని బాలుని నోటిలో నేదియో పోయగా లోహితాస్యుడు లేచి కూర్చుండును. ఇంతలో కాశీరా జచ్చటకు వచ్చుటయేగాక నక్షత్రకుడు రాజకుమారుని తెచ్చి వారి కప్పగించును. ఇంతవరకు కథ జరిగిన పిమ్మట శివపార్వతులు ప్రత్యక్ష మగుదురు. జరుగవలసిన దంతయు విశ్వామిత్రుడే జరిపించి హరిశ్చంద్రుని మనోతాపము వాపిన పిమ్మట నా యాదిదంపతుల దర్శనావశ్యకత కానరాదు. ఇచ్చట నారాజదంపతులు తమ మానసములు ధర్మము నందే తగుల్కొనునటుల వరమిమ్మని వేడుకొందురు. తదుపరి రాజయోధ్యకు తిరిగివచ్చును.

ఈవిధముగ యీతడు పూర్వకావ్యకథను నాటక రూపమున వర్ణించినను స్వల్పమైన మార్పులను మాత్రమే ఇందు ప్రవేశపెట్టెను. అచ్చటచ్చట నిందలి పద్యములు శంకరకవి కావ్యమును బోలి యున్నవి. హరిశ్చంద్రుడు కాఱడవిలో కాలూనని తనప్రియ దేవేరిని గాంచి

సీ॥ పికనాదముల కింత భీతిల్లి పఱచెదు
పులుల యార్పుల కెట్లు నిలిచె దీవు?
చికితోటలో నింత విహరింప నలసెదు
నట్టడవుల నెట్లు నడచెదీవు
శశికాంతములపైనె చరణముల్ కందును
మొనరాళ్ళపై నెట్లు మోపె దీవు?
పసిడిమేడల మెట్లపయి నెక్క నోడెద
విచటి మెట్టుల నెట్టు లెక్కె దీవు?
॥గీ॥ అలరు దీగె యింత డోలకు దొరయగలేవు
పాఱుపొదల నెట్లు దూఱె దీవు?

కేళి శుకముఁ దడవు కేలఁదాల్పఁగలేవు
కొడుకు నెట్లు వహించినదవు నీవు?

సత్యహరిశ్చంద్రీ. ద్వితీయాంకము.

ఈ వర్ణన శంకరకవి పద్యవర్ణనను బోలియున్నది. (1)

ఇట్టి మహానుభావుని గూర్చి యాతని శిష్యుఁడగు సెట్టి లక్ష్మీనరసింహముగారి చిత్ర హరిశ్చంద్రీయము నాటక ప్రస్తావనలో సూత్రధారుఁడు, సత్య హరిశ్చంద్ర నాటక గ్రంథకర్త జగద్విదితుఁడు అని పేర్కొని పంతులుగారిని గూర్చి చక్కని సీసపద్యము పేర్కొనెను.

సీ॥ తెనుఁగు బాసాడెడు జనులు కల్గిన దేశ
ములనెల్లనున్ పేరు మ్రోసె నెతఁడు?
నంధ్ర సంస్కారణంబు సల్పుట కెన్ని యా
పదలైన బొందుచు ముదిసె నెతఁడు?
కోరి దొరతనంబు వారీయ రావు బ
హద్దరు బిరుదంబు నందె నెతఁడు?
జగమెఱింగిన యట్టి జన్మిగట్టగుట సూ
చించి ఝందెము విసర్జించె నెతఁడు?
మాఁడు మ్రానులు మొలకెత్త బొల్చు కావ్య
ములు రచించుటయేకాక బోడితలలు

---

1. శంకర హరిశ్చం తృతీయాశ్వాసము. 38 పే;
సీ॥ భాసుర మణిమయ ప్రాసాద నిశ్శ్రేణు లెక్కంగనోప వీ యిందువదన
కోమల శశికాంత కుట్టిమస్థలములు మెట్టగనోప దీ మెఱుఁగుఁబోణి
మందిరా రామ సీమా సమీపంబుల విహరింప నోప దీ హరిణనయన
పోషిత తనద కీరపోతంబుఁగెంగేల ధరింయిపనోప దీ హరిణనయన
నగము లేరీతి నారోహణంబు జేసి మొనసి యేమాడ్కి శయనించె మొరపనేల
ఘనపద కాంతార భూము లెబ్బంగి దఱసి కొడుకు.................

మరల మొలకెత్తఁ జేసిన మాన్యుఁ డెతఁడు ?
కందుకూరి వీరేశలింగం బతండు ॥

అని పేర్కొనుటయే గాక మన సెట్టి వీరేశలింగము గారికి ఆబు నెలబం శిష్యుఁడయ్యెనని తెలిపెను. అంతియేగాక వారి కావ్యమును గూర్చి తెలుపుచు గురువుగారి గ్రంథము నీతులు బోధించుచుండును శిష్యుని గ్రంథ మేడ్చినట్లే ఉండును అని నిర్ణయముగా తెలిపెను.

మొదట వీరేశలింగము పంతులుగారే ఇంద్ర సభలో సత్యమును గూర్చిన చర్చ ప్రవేశపెట్టిరని తలంపవచ్చును. ఆ విషయమును గూర్చి శ్రీ కోలాచలం శ్రీనివాసరావుగారు తమ సత్య హరిశ్చంద్రీయము నాటకో పోద్ఘాతములో నిట్లు పేర్కొనినారు.

ఇంద్ర సభలో సత్యమును గుఱించిన కారణంబు బ్రహ్మశ్రీ వీరేశ లింగం పంతులువారు తమ నాటకములలో నూతనముగ గల్పించినారు. ఆ కారణంబు జక్కఁగ నుండెను అని వారి కల్పన సమంజసముగా నున్నదని పేర్కొనుటయేగాక తమ నాటకములో దాని ననుసరించినటుల పేర్కొనినారు. ఈ విధముగ పంతులుగారి నాటకము నాటి కాలమున ప్రజాదరణము నొంది తరువాతి వారికి ఒజ్జ బంతియై యొప్పినది.

---

(1) చిత్ర హరిశ్చంద్రీయము. సెట్టి లక్ష్మీనరసింహము. విశాఖ పట్నము 1913.
(2) చిత్ర హరిశ్చంద్రీయము ప్రస్తావన పేజీ. 21. పద్య-6
(3) ,, ,, ,, 5
(4) ,, ,, ,, ,,

(1) సత్య హరిశ్చంద్రీయము. కోలాచలం శ్రీనివాసరావు. వారి జ్యేష్ఠపుత్రికగు రత్నమ్మబాయిచే ప్రకటించబడినది. రెండవకూర్పు 1920.

సత్యహరిశ్చంద్రీయము

కీ॥ శే॥ కోలాచలం శ్రీనివాసరావు[1]

ఈతడు మునిసిప్ కోర్టు వకీలుగా నుండి పెక్కు కావ్యములను వ్రాయుట విశేషము. ఈతడు ఎక్కువగా నాటకములనే వ్రాసినట్లు పీఠికలో తెలుపబడినది. "సునందని" స్వకపోల కల్పితముగను "సుఖమంజరి" చరిత్రాంశముగను 'మదాలస', 'సీమంతిని' పౌరాణిక కథలుగానే కాక "శిలా చిత్ర" "మైసూరు రాజ్యాభివృద్ధి", "రుక్మాంగద" మొదలగు పెక్కు నాటకములను రచించినట్లును అవి "సుమనోరమ" సభ వారిచే ప్రదర్శింపబడినట్లు తెలియుచున్నది. ఆ సభవారి కోరికపైననే నీతడు హరిశ్చంద్ర నాటకమును రచించినట్లు పేర్కొనబడినది.

ఈతడు కోలచల మల్లినాథసూరి వంశమున విరూపాక్ష క్షేత్రమునకు సమీపముననుండు కామలాపురమను గ్రామమున క్రీస్తు శకం 1854 సం॥ జన్మించి 1911 వ సం॥న అస్తమించినట్లు తెలియుచున్నది. వీరు తమ పీఠికలో నాటక నూతనాంశములను గూర్చి తమ అభిప్రాయము పేర్కొనిరి. (1) బ్రహ్మశ్రీ వీరేశలింగము పంతులుగారు తమ నాటకములో ఇంద్ర సభలో సత్యమును గూర్చి వాదన ప్రవేశ పెట్టుట సమరసముగా నుండుటచే దానిని గ్రహించిరట.

---

1 సత్యహరిశ్చంద్రీయము. బళ్ళారి జిల్లా బళ్ళారి డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టు వకీలుగా నుండిన కీ. శే. కోలాచలంశ్రీనివాసరావుచే ప్రకటింపబడినది. వారి జ్యేష్ఠ పుత్రుడగు కె. శత్రుఘ్నరావుచే రచింపబడినది. రెండవ కూర్పు. చెన్నపురి. టి. వి. చెల్లప్ప శాస్త్రి ముద్రాక్షరశాల 1920 శ49 కృష్ణదేవరాయ లైబ్రరి.

2) చంద్రమతిని చంపుటకు రాజాజ్ఞ యయినదని యాసతీమణిని వీర దాసు దెబ్బింగి చంపుట సహజము కాదని సూచించిరట.

3) నక్షత్రిక కాలకౌశిక పాత్ర సంభాషణలు హాస్యరస ప్రాధాన్యము గాక విషాదాశ్రద నాటకముగాన వారి సంభాషణలు గాంభీర్యముగా నుండ వలెనని పేర్కొనిరి.

4) చంద్రమతి పాత్రకు ప్రాధాన్యము కల్పింపబడినది. చంద్రమతి దాస్యమునకు కారణము వీరేశలింగం పంతులు గారు దుర్వాస శాపమని కల్పించుట బక్కాగా నుండుటచే వీరనుకరించిరట. మరియు ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కథలనుండి వీరు పూర్వజన్మ వృత్తాంతములను గ్రహించి నట్లు పేర్కొనిరి. వీరు నటకులలోని లోపములను గుర్తించిన నటనా ప్రాధాన్యమును గూర్చి యిట్లు పేర్కొనిరి. "నటనా సామర్థ్యంబు లభించుట కష్టతమము. వన్నెఁ బూసికొని రంగస్థానమున నిలిచిన మాత్రనే నేర్చిన మాటలు వచ్చును. దైవమిచ్చిన కంఠమెత్తి పాడుట వచ్చును గాని నటన రాదు. భాషనేర్చి-దాని రసము గ్రహించి, తన వేష గౌరవమును మఱవక-తన్ను తాను మరచి తనది వేషము కాదు తాను నిజముగ నే వేషము ధరించెనోయా మనుజుడని నమ్మి నటించిన వాడే నాటక పాత్రకు యోగ్యుడు"[1]

ఇందు నాలుగంకములు మాత్రమే గలవు. అంకములలో రంగ విభజనము గలదు.

ఇది ఇతర హరిశ్చంద్ర నాటకముల వలెనే ఇంద్రసభతో ఆరంభ మైనది. అందు హరిశ్చంద్రుని ప్రసంగము వచ్చుట వేరు విధముగ మాత్రము జరిగినది. ఇంద్ర సభలో శుక్రనీతి చర్చ జరిగిన పిమ్మట యింద్రుడు భూలోక వాసుల కే నీతి సమ్మత మగునో యని అడుగ వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదనలు, ప్రతిజ్ఞలు జరిగినవి. ఇందు నారద పాత్ర ప్రాధాన్యము కూడ కల్పింపబడినది. గౌరన కథవలె గాక నక్షత్రకుని

1 సత్య హరిశ్చంద్రీయము. కోలాచలం శ్రీనివాసరావు ఉపోద్ఘాతము పేజీ - 2.

పాత్ర యింద్రసభనుండి ఆశ్రమమున కేగిన విశ్వామిత్రునితోపాటు ప్రవేశపెట్టబడి వానితో సంభాషణ కల్పింపబడినది. ఇచ్చట విశ్వామిత్రుడు తన సూర్యవంశ చక్రవర్తినే బాధింప వలసి వచ్చినందుకు విచారించినట్లు అందులకై నక్షత్రకుని నియోగించినట్లు చెప్పబడినది. హరిశ్చంద్రుని యాగమునకు వచ్చిన విశ్వామిత్రుడు ఎనుబదికోట్ల ధనమును దక్షిణగా కోరినట్లు మాత్రమే గలదు.

హరిశ్చంద్రుని సమీపించుటకు మాతంగ కన్యలు పోవుచుండ నక్షత్రకుడెదురై తనను వివాహ మాడుమని కోర వారంగీకరింపకపోగా "రాజవందన ప్రాప్తిరస్తు" అని వెడలును. ఈ సంఘటన యితర హరిశ్చంద్ర నాటకములందు కానరాదు. అంతియెగాక ఇందు హరిశ్చంద్రుడే మాతంగ కన్యలను చూపి "వీరి దేహము కొరడా దెబ్బల మెత్తపఱచి యుత్తపు గుణంబు గఱపి పంపు"మని చెప్పెను. అటుపిమ్మట హరిశ్చంద్రుడు సర్వమును మునీశ్వరునకు దానము చేసి నగరము నుండి బహిష్కరింపబడి నప్పుడు కాశీ కేగెదనని కోరుట విశేషము.

ఇటులనే భార్య నమ్మి, నామె కాలకౌశికునితో నేగుచుండ హరిశ్చంద్రుడు దుఃఖము పట్టజాలక తన కరవాలముతో పొడుచుకొనుటకు సిద్ధపడ చంద్రమతి ఓదార్చినట్లు కలదు. ఇది ఇతర కథలయందు కానరాదు. నక్షత్రకుడు హరిశ్చంద్రు నమ్ముటకు కాశీ క్షేత్ర మందలి హరిశ్చంద్ర ఘట్టమునకు తీసుకొని వెడలినట్లు కలదు. అచ్చట వీరబాహునిచే నమ్ముడు పోయిన హరిశ్చంద్రు డాతనితో "[1] నీయింట భుజింపను, అధర్మ వృత్తికి లోబడ" నని ఈ రెండు పనులు దప్ప మిగత పనులు చేసెదనని తెలుపుట యాతని ధృఢ చిత్తమునకు నిదర్శనము.

ఏ కథల యందును కానరాని విధముగ నిందు కాలకౌశికుడు తన దాసి యగు హంసనారి కొడుకు శవ దహనమున కేగ నక్షత్రకుని సమీపించి "ఏమయ్యా! మిటారికత్తెను జూపి హరిశ్చంద్రుని భార్యయని నాకు దాసి నంటకట్టితివి. నా దాసిని చూపెదవా లేక నా భార్య యొద్దకు ఈడ్చు

1 చతుర్థాంకము. చతుర్థ రంగము 12 వ పేజీ.

కొని పోదునా అని అడుగును. దానికి నక్షత్రకుడు "నేను నాలుగు దినములు బ్రతుకవలె ననుకొంటిని. అందుచే నీ భార్య యొద్దకు రా" నని సమాధానము చెప్పుచు 'నదిగో హంసనారి' యని చూపును. కాలకౌశికుడు దానిని బట్టి "రావే యింటికి మర్యాదతో" అనుచు ఈడ్చుచుండ వీరబాహుడు "ఈమె శిక్షింప దగినది నీవు వెడలు" మన "నేను బోలెడు ధనము పెట్టి కొంటిని. ఈమెను విడువ దగదు" అన నాతడు "నీవు దొంగతనముగ ధనికుడ వైతివని నే దలంచెద. ఈ దాసి నీయింట పగలు పనులు చేసి రాత్రి పరుల యిండ్లు జొచ్చి ధనము దోచును కాబోలు ధనార్జనకు మంచి యెత్తుగడ యెత్తితివి" అని చెప్పును. అందులకు కాలకౌశికుడు కోపించి "అధమజాతి వీధవా! ఏమి కూసెదవు? నీవలె వెలివాడనై పీనుగుల సొమ్ము లపహరించి బ్రతుకువాడను కాను. నా కులవృత్తి నే జరిపెద. నీవలె స్నాన సంధ్యావందనములు మాని పీనుగులు మోసి పిండములు దిని ధన మార్జించి బ్రతుకను కదా!" అని "శివ పంచాక్షరీ జపం బొనర్చి నిన్నొక దెబ్బను భస్మము చేసెద" ననుచుండ భీషణుడు "స్వామీ ఈమె శిరంబు నరకుమని నాజ్ఞ యైనది మీ రడ్డిరే కాని మిమ్ముం బట్టి కట్టి తీసుక పోదుము" అన నాతడు భయపడి "నిచటి వార్త నా భార్యకు చెప్పి నన్ను కాపాడు" డని బ్రతిమాలును.
ఈ సంఘటన మరే కథలయందు కానరాదు.

ఇందు హరిశ్చంద్రుడు భార్యను నరకుటకై కత్తి యెత్తగనే విశ్వామిత్రుడు వచ్చి వారించినను వినక నరకుటకు పుద్యుక్తుడు కాగా శివుడు ప్రత్యక్ష మైనట్లును నాతడు అందరి పూర్వజన్మ వృత్తాంతములు దెల్పి తిరిగి రాజధానికి పంపినట్లును కలదు. నాటకములలో నెచ్చటను ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కథ కానరాదు. ఇందు నక్షత్రకుని హరిశ్చంద్రునకు మంత్రిగా శివుడే నియోగించెను.

ఈవిధముగ యీ నాటకము నందు యెన్నియో క్రొత్త విషయములు ప్రవేశ పెట్టినను నవి సహజములై కథాగతికి దోహదము చేసినవి. ఆనాటి కాలమున నిది మిక్కిలి ప్రఖ్యాతి వహించిన నాటకమే గాక "సుమనోరమ సభ" వారిచే ప్రదర్శింప బడిన ప్రసిద్ధ నాటకమని చెప్పవచ్చును.

హరిశ్చంద్ర నాటకము - నాదెళ్ళ పురుషోత్తమ కవి

ఈ నాటకము నాదెళ్ళ పురుషోత్తమ కవిచే రచింప బడినది. ఈతడు పత్రికాధిపతిగా, నేషనల్ థియేటర్ గ్రంథకర్తగా పేర్కొన బడినాడు. ఈ నాటకము శ్రీ మేథా దక్షిణామూర్తికి అంకితము చేయబడినది.

ఇది యాధునిక నాటకాను సరణియై నాంది ప్రస్తావనలు లేక యంక విభజనకు బదులుగ రంగవిభజనము కలిగి యున్నది. నాటకాంతమున భరత వాక్యమునకు బదులుగ ఫలితార్థ ఆశీర్వచనము చెప్పబడినది.[1]

"అల్ల శ్రీమన్మహేశ్వరానుగ్రహంబుననే ఈ చరిత్రము పూర్ణముగా గ్రహించు వారెల్లరును ధర్మవర్తులై ధన్యాత్ములై ఆ చంద్రమతీ హరిశ్చంద్రుల ప్రవర్తనలు వారివలె సుఖులై కీర్తివంతులై పరమేశ్వర పాత్రులై యుండెదరు గావుత. శ్రీ మేథా దక్షిణామూర్తి దేవతార్పణ మస్తు" అని భరతవాక్య సరణిని పేర్కొన బడినది. ఇందు సంభాషణలు తేట తెనుగులో వ్రాయబడి యున్నవి. వశిష్ఠ విశ్వామిత్రుల శపథములను బరిశీలించిన ఇది తెలియగలదు.

వశిష్ఠ: "నీవు పలుమారు కన్నెఱ్ఱజేసి కడుపు మంట పట్టజాలక అసూయతో నన్నెంచు నా బ్రహ్మత్వము విడనాడి యీ జందెము పూడ బెరికి క్షౌరము చేయించుకొని స్మశానపు దుమ్ము మేన బూసికొని పుఱ్ఱె చేబూని

1. హరిశ్చంద్ర నాటకము- ఇది బుధవిధేయ పత్రికాధి పతియు నేషనల్ థియేటర్ గ్రంథకర్తయు నగు నాదెళ్ళ పురుషోత్తమకవి. ఈ గ్రంథము ముందు పేజీలు జీర్ణమగుటచే కొన్ని వివరములు తెలియుట లేదు. మొత్తము 196 పేజీలలో కథ కలదు.

గాడిద నెక్కి దక్షిణ ముఖముగా బోయెద. యత్నము విఫలంబయిన నీ వేమయ్యెదవో తెలుపుము.[1]

ఈ విధముగా సంభాషణములు తేలిక భాషలో వ్రాయబడినను నొక్కచో కడు దీర్ఘములై వర్ణనా యుక్తములై యున్నవి. ఇంద్ర సభలో శపథములకు ముందు చేయబడిన వశిష్ఠ విశ్వామిత్రుల సంభాషణము హరిశ్చంద్ర సత్యకీర్తుల సంభాషణము లో నాటి ప్రజల సుఖజీవనతత్వము తెలియగలదు.

కొన్ని పట్టుల సంభాషణము లో కొంత చాతుర్యము కూడ కాన్పించు చున్నవి. విశ్వామిత్రుడు కోరిన ధన మిచ్చెదనని యొప్పుకొనిన పిమ్మట విశ్వామిత్రుడు "నాకది యిప్పుడు అక్కరలేదు. నీ వాగ్దానమే నాకు ఆ ద్రవ్య దానముకంటె వేయిరెట్లెక్కువ. ఇక నేను పోయి తగు ఋత్విక్కులను చూచుకొనుట తగు ముహూర్తము నిశ్చయించుకొనుట మున్నగు ప్రయత్నము లందుండెదను." అని సమాధాన మిచ్చుట యెంతో నేర్పరితనమును సూచించుచున్నది.

నాటకములో స్వల్పమార్పులు మాత్రము కాన్పించుచున్నవి. హరిశ్చంద్రుడు వేటకు వెళ్ళుటకు నిశ్చయించి చంద్రమతిని సమీపించి "ప్రాణ నాయకి, నీ మది యెట్టిదో నా మనస్సునీవెరుగుదా? నిన్ను వదలి నేను మాత్రము యుండగలనా? ఎంత కాలమ్ము పట్టునో యచ్చట" అని తెలియపరచుట సాధారణముగా హరిశ్చంద్ర నాటకములలో కానరాదు. అటులనే వేటకు బయలుదేరిన హరిశ్చంద్రునకు పల్లెప్రజలు స్వాగత మిచ్చుటయు కానరాదు.

ఈ నాటకమునందు మధ్యలో సంధియని చెప్పబడి జరుగుచున్న కథ కవిచే చెప్పబడియున్నది. "అంతట లోహితాస్య సహితులై చంద్రమతి హరిశ్చంద్రులును మహేశ్వర సాన్నిధ్యంబున నిలిపి పట్టాభిషేకము చేయగా దేవతలందరు నానందించి యాశీర్వదించి యంతర్హితులైరి. ఈ వార్తల నెఱింగిన సత్యకీర్తి విశ్వామిత్రాజ్ఞవలన హరిశ్చంద్ర చక్రవర్తి నెదుర్కొన

1. పరిభమరంగము. స్వర్గము-పేజీ-14.
పేజీ. 184.

పోయి సింహాసనాసీనుం జేయగా పదునాలుగు మహాయుగంబు లీ భూలోకంబు పాలించి పిమ్మట దేవేంద్రార్ధ సింహాసనస్థుతయి దేవాధినాయకత్వము వహింపగలిగెను. నాటకాదిని రాగతాళములతో పాటలు వ్రాయబడియున్నవి. అందు హిందీలో ప్రార్థన కూడ కలదు.

శ్రీ కలాభిలాషక కావ్యమాలిక 9

శ్రీ చిత్ర హరిశ్చంద్రీయము నాటకము[1]

(సెట్టి లక్ష్మీనరసింహము)

ఇది యేడంకముల నాటకము. రంగ విభజనము కలిగి మిగుల విస్తారమై 179 పేజీలవరకు నాటకమున్నది. కలాభిలాషక కావ్యమాలిక సంపాదకుండగు మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు తమ మిత్రుండగు సెట్టి లక్ష్మీనరసింహము నాయుడుగారి హరిశ్చంద్ర కావ్యమును గూర్చి యిట్లు పేర్కొనిరి. "చిత్ర హరిశ్చంద్రీయము మా కావ్యమాలికలోని తొమ్మిదవ పుష్పము. నక్షత్రకుని జననము మొదలగు చిత్రములచేత గ్రంథనామము సార్థక్యము. హరిశ్చంద్రు కథ నింతకు పూర్వమే పలువురు నాటక రూపమున రచించియున్నను ఇది వెలువడుటకు కారణము దాని గౌరవమే."[2]

ఈ కావ్యము తమమిత్రుల యాదేశము పైనను లక్ష్మీనరసింహముగారు రచించినట్లు తెలియుచున్నది. కావ్యములో ఎలనే నిందు నాందికి ముందుగ అవతారిక కలదు. ఇందు సుమారు యేబది గద్యపద్యములు గలవు. మృత్యుంజయున కీ నాటక మంకితమొసంగుటచే యీశ్వర ప్రార్థన కలదు. అనంతరము క్షీరాబ్ధిని మథించుట, శివుడు గళమున గరళమును మింగుట మొదలగు విషయము లిందు వర్ణింపబడినవి. ప్రథమాంకమున నాందీ ప్రస్తావనలు గలవు.

---

(1) శ్రీ కలాభిలాషక కావ్యమాలిక శ్రీ చిత్ర హరిశ్చంద్రీయము. (నాటకము.) సెట్టి లక్ష్మీనరసింహము. బి. ఎ. ఎల్. టి. విశాఖపట్టణము. విజయ రామచంద్ర ముద్రాక్షర శాల, విశాఖపట్టణం. 1913.

(2) పీఠిక చిత్ర హరిశ్చంద్రీయము. మారేపల్లి రామచంద్రశాస్త్రి.

ప్రస్తావనలో సంభాషణ కొంతవరకు చిత్రముగనే కలదు. ఇందు చిత్ర హరిశ్చంద్ర శబ్ద మిట్లు విమర్శింపబడినది.

మారిష: "బద్ధకములో నా పెద్దన్న, ఇతడు తన నాటికమునకు" 'చిత్ర హరిశ్చంద్రీయ' మని యెందుచేత పేరు పెట్టినాడు? ఇందలి చిత్రములేమి?"

సూత్ర: "ఇది అతని నడిగి నేను తెలుసుకున్నాను. బద్ధకులలో బద్ధకు డగు తాను ఒళ్లు వంచి వ్రాయుటయే చిత్రములలో చిత్రమట, ంఅదుచేత తన నాటకము చిత్ర హరిశ్చంద్రీయమట." అని హాస్యముగా వర్ణించిరి.వీరు వీరేశలింగము పంతులుగారికి శిష్యులట.

మారిష: "వీరేశలింగముగారి గ్రంథము సీతలు బోధించుచుండుసు శిష్యుని గ్రంథ మెట్టిదట్లే యుండును."

సూత్ర: సెట్టి నేప, లింగము పదిసేర్లు" అన్న సామెతనుబట్టి వీరిపేరులే తారతమ్యము నిర్ణయించును. శూద్రుడైన లక్ష్మీనరసింహము బ్రాహ్మణాగ్రగణ్యుడైన వీరేశలింగముగారి పాదసేవకే అర్హుడు"[1]

అని వీరేశలింగముగారిపై గల అభిమానము తెలియజేసెను.

ప్రస్తావనాంతమందు కూడ పాత్రసూచన చిత్రముగా చేయబడినది.

సూత్రధారుడు పండితుల యెదుట నిండు సభలో పాట పాడుటకు మారిషు డర్హుడు కాడని తెలుపుచు—

"అంధకారంబు నలుదిక్కు- లావరించి
యున్నపుడె గ్రుడ్లగూబ తా నన్నిదిశల
కలిగి ర్రాతుల సంతోషమందు, పగలు
కేశికాంధత చాల జగత్ప్రసిద్ధి"[2]

అని గుడ్లగూబ పగటి అంధత్వమును పేర్కొనెను. ఈ పద్యమును విశ్వామిత్రుడు వినునట్లుచేసి తెరవెనుక నుండి "ఎవడురా వశిష్ఠునివలె

---

1 చిత్ర హరిశ్చంద్రీయ ప్రస్తావన పే. జీ 5.
2 ,, ,, ,, 7 ప 10

పేర్చుచు మాయందు గుర్రిడ్డితన మారోపించుచున్నాడు?" అని అరచుచున్న విశ్వామిత్రుని పాత్రను ప్రవేశపెట్టెను.

ఇందలి ప్రథమాంకము యింద్రసభతో ప్రారంభముగాక యింద్ర సభనుండి తిరిగి వచ్చిన విశ్వామిత్రుడు వశిష్ఠునిపై గల కోపమును హరిశ్చంద్రుని బొంకించు నుపాయాన్వేషణముతో ప్రారంభమైనది. ఇచ్చట నక్షత్రకుడు విశ్వామిత్రుని శిష్యుడు గాడు. అతని కోపము జటనుండి కేవలము హరిశ్చంద్రుని బొంకించి బాధించుటకై విశ్వామిత్రునకు సహాయముగా నవతరించెను.

ఆ. వె॥ "మునుపు దక్షయజ్ఞమును చెఱచుటకయి
రుద్రుజడల వీరభద్రుఁ డవత
రించినట్లుగా హరిశ్చంద్రు సత్యత
చెరప నాదు జడల శిష్య, పుట్టు." [1]

అని విశ్వామిత్రుడు తన జట నూడబెరికి నేల వేసి కొట్టగా, "స్వామీ పుట్టినాను" అనుచు శిష్యు డవతరించినాడు. ఈ శిష్యుడు క్షత్రియులకు తగిన పౌరుష కార్యములందు నియోగింప బడుటచే నీతనికి నక్షత్రకుడని గురువు సార్థకనామ మొసంగెను.

కాని శిష్యుడు తాను నక్షత్రకుడయిన తన జన్మకు కారణ భూతుడైన విశ్వామిత్రుడు కూడ క్షత్రియుడని పిలువబడునని కారణము తెలిపి తాను నక్షత్రకుడని తెలుపుట యెంతయో యుచితముగా నున్నది. అంతియేగాక తాను నక్షత్రకు డగుటచే, బ్రాహ్మణు డగుటచే హరిశ్చంద్రుని బాధించుట కంత నుపయోగించక పోవచ్చును గాన స్త్రీలనుకూడ తనకు తోడుగ సృజించమని కోరెను. వెంటనే విశ్వామిత్రుడు.

"శివుని దాసుగాగ చేసికొనగ విష్ణు
కాల పుట్టినట్టి గంగ భంగి
నాదు కాలపుట్టు నాతి, హరిశ్చంద్రు
దాసుగాగ నీకు చేసికొనగ"

---

1 చిత్ర హరిశ్చంద్రీయము. ప్ర. అం. రం. పేజీ. 9. వ. 14

అనుచు నేలమీద తన్నుగా మాలెతలు జన్మించిరి. ఇదికూడ నించు విచిత్రమే. ఈ విషయము ఇతర హరిశ్చంద్ర నాటకములందు కానరాకున్నది. వీ రిరువురకు

"సుమనసులు మధురాధర సుధను గ్రోలు
చున్న కొలదిని కళలు తగ్గొందకుండ
నధికమౌ యీనెలంత యాసనములు
చంద్రునకు మతికలిగింపజాలుగాదె" [1]

అని అర్థవంతముగా నక్షత్రకుడే "చంద్ర", మతి" యని నామము లొసంగెను.

ద్వితీయ రంగములో యజ్ఞము చేయు హరిశ్చంద్రునితో ప్రారంభ మైనది. ఇందు గణపతి పాత్ర విదూషక పాత్రగా హాస్యమునకై సృజింప బడినది. ఇతర కథలలో వలెనే నిందుకూడ విశ్వామిత్రుడు ఏనుగుమీద మనుష్యుడు నిలువబడి రత్నమును గోటితో మీటినంత పొడుగు బంగారు నాణెముల కుప్పను కోరెను. గణపతి ధనాగారము శూన్యమైనదని తెలిపెను. విశ్వామిత్రుడు రాజా నీవు లేదనిన వెళ్లెద ననెను. ఇచ్చటనే హరిశ్చంద్రుని సత్యసంధతకు పరీక్ష పెట్టెను. రా జెట్లైనను తీర్చెద ననెను. విశ్వామిత్రుడు బెదిరించినను రాజు మాట విడువలేదు. ఇచ్చట త్రిశంకుపాత్రకూడ సృజింపబడినది. తన మాటను కాదని సత్యసంధుడై నిలబడిన హరిశ్చంద్రుని పంతమునకు త్రిశంకుని స్వర్గమునుండి త్రోసివేతునని బెదిరించి యెట్లైనను తనయునిచే అబద్ధ మాడించునట్లు చేయుమనితెలిపెను. త్రిశంకుడు వచ్చి యెంత విచారించినను తనయుడు మాట తప్ప లేదు. ఇందు హరిశ్చంద్రుని కుమారుడు గౌరనాదుల కథలోవలె లోహితాస్యుడు గాక రోహితాశ్వుడుగానె పేర్కొనబడినది. [2] కోపముతో విశ్వామిత్రుడు శిష్యుని వెంటనిడుకొని యేగెను. హరిశ్చంద్రుడు వశిష్ఠుని జూచుటకై యరణ్యమున కేగుటకు నిశ్చయించు

---

1 చిత్ర హరిశ్చ. ప్ర. ప్ర. రం. పేజీ. 13. పద్యం. 19.

2 "చిత్రహ. ప్ర అం. ద్వి. రం పే. జీ. 21 హరి: తండ్రి దేవతల కరుణవలన రోహితాశ్వుడను పౌత్రుకు మీ కొకడు కలడు."

కొనెను. తదుపరి ద్వితీయాంకములో కాకి, సరస, కోకిల అను పాత్రలు అర్థవంతముగా కల్పింపబడినవి. వీరి సంభాషణ వలన చంద్రమతి పీడ కలలు గాంచుచున్నదని నందుచే అరుంధతీదేవిని పూజించుటకె చంద్రమతికూడ భర్తతో నడవికి యేగుచున్నట్లు తెలియు చున్నది.

వేటకేగిన హరిశ్చంద్రుడు గణపతితో పరివారమునకు దూరమున తిరుగుచుండ మధ్యలో ఉద్యానవన మొక్కటి చూచెను. చల్లని పిల్లవాయువులకు ముగ్ధులైరి. ఇంతలో చంద్రమతి పాడుచు యేతెంచెను. వారు వాల్మీకికి మనుమరాండ్రమని తెలుపుట విశేషము. కామములో మితిమీరిన కన్యలు తమ తాపము తీర్చుమని రాజును వేధింప సాగిరి. అప్పుడు గణపతి మాలెతలతో "మీ బుగ్గ లెంప పొడుం పాత్ర నూజి నూజిన నా చేతిమీద కాసిన వీటిని కాయలంటారు ఇవి రెండు కలిసే లెంపకాయ లవుతవి. కలుపమంటారేమో చూడండి" అనుచు హాస్యముగా పలికెను. ఇందు గణపతే వారిని కొట్టి బాధించినట్లు కలదు. సాధారణముగా నాటకములలో మంత్రియగు సత్యకీర్తి రాజు ననుసరించినట్లు గలదు కాని యిందు 'గణపతి' పాత్ర కల్పింప బడినది. చంద్రమతి అసమాన సౌందర్యవతి. మాలెతలు యీమెను చూచి ఆశ్చర్య చకితులైరి.

ఇందు హరిశ్చంద్రుడు తన సత్యసంధత నిలబెట్టుకొనుటకై సమస్తము వదలి ప్రత్యేకముగా కాశీక్షేత్రమున కేగెదనని తెలుపుచు, "అక్కడ అనేకులు తీర్థయాత్రకై వచ్చుచుందురు. వారిలో ఎవ్వరో నన్ను కొనుక్కొని అయినను మీ అప్పు తీర్చవచ్చును. ఆలాగున ను తీర్చలేనియెడల కాశీ విశ్వేశ్వరస్వామి సన్నిధిని తల బ్రద్దలుకొట్టుకొందును". అని ప్రతిజ్ఞ చేసెను.[1]

1. చిత్ర. హ. ద్వితీయాంకము. ద్వి రం. పేజీ-51.

తిరిగి వెడలిన విశ్వామిత్రుడు సాధువైన హరిశ్చంద్రుని బాధించుటకు విచారించుచుండెను. కాని కర్తవ్య పరాయణుడై "కోపంపు రక్కసీ వడిన్ పుట్టి తోడుపడుము నాకు" అని విశ్వామిత్రుడు కోరెను. తన దంత ఘాతం వల్ల జన్మించుటచే నాతడు దంతఘాతుడని, సంధ్యాకాలంలో జన్మించుటచే రాక్షసుడని విశ్వామిత్రుడే పేర్కొనెను. కాననమునకేగు రాజువెంట గణపతి కూడ గలడు. ముందు కార్చిచ్చును దాటిన పిమ్మటనే వీరు మాయా మునీశ్వరుని దర్శించినట్లు గలదు.

ఇందు నాపేరు నాది కాదని చెప్పికొన్ననే కాని కార్చిచ్చును దాటుట శక్యమని నెఱింగించిన అగ్ని చల్లారదనని కలదు. తుదకు చంద్రమతియే అందరను దాటించినది.

ఇందు విశ్వామిత్రుడే కాలకౌశిక వేషమును, దంతఘాతుడే కలహకంఠి వేషమును ధరించినటుల కలదు. ఇందునూ హరిశ్చంద్రుడు చంద్రమతి గళమందలి మంగళసూత్రమునుచూచి గుర్తించుటచే చంద్రమతి తనభర్తనుగుర్తించినది. శ్మశానమునకు కూడ రోహితుని చెలికాండ్రుడు వచ్చి మూర్ఛిల్లిన హరిశ్చంద్రుని [illegible] పట్టించి తెలివి తెప్పించినటుల కలదు. వీరబాహుడు శాపముచే వచ్చిన యముడని చివరకు విశ్వామిత్రుడే తెలిపెను. హరిశ్చంద్రుడు కుటుంబముతో తిరిగి రాజ్యపాలనకు వచ్చెను.

ఈ విధముగా నిందు కొన్ని సంఘటనలతో కొన్ని పాత్రల కల్పితములతో విచిత్రముగా రచింపబడినది.

ఇందలి సంభాషణలు, పద్యములును చమత్కారయుతమై యొప్పినవి. ఈ నాటకమును గూర్చి అప్పారావు గారిట్లు పేర్కొనిరి.[1]

"ఇది చిత్ర హరిశ్చంద్రీయము (1913) నందలి కథ. ప్రాచీనమైనదే. కాని బద్ధకులలో బద్ధకుడగు తాను ఒడలు వంచి వ్రాయుటయే చిత్రములలో చిత్రమట. అందుచేతనే తన నాటకము చిత్ర హరిశ్చంద్రీయమైనట్లు సూత్రధారునిచే చెప్పించినాడు. కాని నిజముగా ఇందు ప్రతి

1. తెలుగు నాటకవికాసము–పి. యస్. ఆర్. అప్పారావుగారు పేజీ 308

సన్నివేశమందును ఒక్కొక్క చిత్రమును వీరు కల్పించి యున్నారు. విశ్వామిత్ర వశిష్ఠుల సంవాదమును సూత్రధారుడే సూచించినాడు. నాటక ప్రారంభమందు విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని సాధింప సమర్థుడైన శిష్యుని నక్షత్రకుని-రుద్రుడు తన జటలనుంచి వీరభద్రుని పుట్టించినట్లు పుట్టించును.

హరిశ్చంద్ర - నాటకము. ఎస్. భవానందము పిళ్లె.

ఈ నాటకము ఎస్. భవానందము పిళ్లెగారిచే రచింపబడినది. నాటకమునందు వారి అభిప్రాయము తెలియపరుచుటయే గాక ప్రతి యంకమునందలి సారాంశమును పేర్కొనిరి. మొత్తము 518 పేజీల పెద్ద నాటకము. ఇంత పెద్ద నాటకము తెలుగున మరిలేదనియే చెప్పవలెను. అంకమునందు రంగవిభజనము కలదు.

మన దేశస్థులు పురాణ కథలను వినుటయందు చదువుటయందు నాసక్తి గలవారగుటచే హరిశ్చంద్రుని చరిత్ర వ్రాయుటకు ప్రారంభించి కాలానుగుణముగా కథలో మార్పులు చేసితినని పేర్కొనినాడు. "మనదేశస్థులు పురాతన చరిత్రముల యందును మిక్కిలి యాదరము గలవారై వానిని జదువుట యందును వినుట యందును గొంచెమైనను సోమరితనము లేక యుండుట నైసర్గిక మగుటచే వారలకీ యుత్తమ పురుషుని చరిత్రమును గాలానుసారముగా బొందుపఱచి వ్రాయుట ముఖ్యమని తోచుటచే నంతట నీ లేఖినిని ప్రేరేపించుచున్నాను" అని యుపోద్ఘాతమునందు పేర్కొనిరి. ఈనాటకము హరిశ్చంద్రుని సత్యసంధత నిరూపించుట కైనను నిందలి సన్నివేశములు సంభాషణలు పాత్రలు మార్చివేయబడినవి. నాటక ప్రారంభమునకు పూర్వకథ కూడ యిందే చెప్పబడినది. ఇందు పూర్వకథగా హరిశ్చంద్రుని వివాహము లోహితాస్యుని జననము పేర్కొనబడినవి.

కోసలదేశమునకు ముఖ్యపట్టణమగు అయోధ్యను నాడు చక్రవర్తులలో మొదటివాడగు హరిశ్చంద్ర మహారాజు పాలించుచుండెను. కొంతమంది మునులు వచ్చి కన్యాకుబ్జమను పేరుగల రాజ్యమున కధీశ్వరుడగు చంద్రదయుడను మహారాజు తపస్సిద్ధివలన బడసిన చంద్రమతి యను కన్నియయొక్క రూప లావణ్యాదులను గుణాతిశయమును వర్ణించి వివాహమాడుమని కోరిరి. వెంటనే రాజు బయనమై యా పట్టణము చేరెను.

"జన్మాంతరాధి కృతకర్మ విపాక జన్మై
బోన్మీలతి క్వచన కస్యచ నానురాగః"

అను న్యాయము చొప్పున చంద్రమతి రాజు కంఠమున హారముంచెను. స్వయంవరమునకు వచ్చిన రాజలోకము తిరిగి వెళ్ళిరి. ఆమెను వివాహమాడి కొన్ని దినము లచ్చటనే యుండి రాజు భార్యాసమేతుడై పట్టణమునకు తిరిగి వచ్చెను. కొన్ని దినములకు దేవదాసు యను పుత్రుడు జన్మించెను.

తదుపరి దేవేంద్రుని కొలువున జరిగిన వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదముల వలన విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని నొక కంట కనిపెట్టుచుండెను. ఇది యిట్లుండగా యయోధ్యా పట్టణ సమీపమున నున్న యడవికి సమిధలు దర్భలు మొదలగువాని కొఱకు వచ్చిన వశిష్ఠ విశ్వామిత్ర శిష్యులు ఒక చెఱువు గట్టున గలసికొనిరి. ఇచ్చటనుండి ప్రథమాంక ప్రారంభము జరిగినది.

అట్లు కలసికొనిన శిష్యులు వాదోపవాదములు చేయగా అందు విశ్వామిత్రుని శిష్యు లోడిపోయి తమ గురువుతో ఆ సంగతి తెలియ జెప్పగా నాతడు హరిశ్చంద్రుని జూడ బోయెనని చెప్పబడినది ఇచ్చట వారి శిష్యుల వాదనకు విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని గృహమున కేగుటకు తగిన సంబంధము కానరాదు. అచ్చట విశ్వామిత్రుడు నూరులక్షల సువర్ణములు మాత్రమే కోరినట్లు చెప్పబడినది. తదుపరి హరిశ్చంద్రుడు సర్వరాజ్యమును విశ్వామిత్రునకు దానముజేసి వాగ్దాన ధనమునకై కాననముల కేగుచుండ తల్లియగు చిత్రరేఖ కొడుకును విడువలేక వెంబడింపగా రాజు తల్లి నోదార్చి తిరిగి పంపినట్లు చెప్పబడినది. ఈ తల్లి పాత్ర మరి యే హరిశ్చంద్ర కథయందును కానరాదు. రాజును వెంబడించు నక్షత్రకునకు బదులుగ నక్షత్రేశుడని మార్చబడినది. వారు యరణ్యమున పోవుచుండగా నక్షత్రేశుడు యాకలియని వారిని బాధించుచుండ పరమానందుడనువాడు వచ్చి మీ తల్లి మూర్ఛబోయినది. పట్టణమునకు తిరిగి రమ్మని ప్రార్థేయపడెను. రాజు ఋణము తీర్చనిదే నగరమునకు ప్రవేశింపనని చెప్పి సరయూనది గట్టెక్కెను. ఇంతలో మంత్రి మారువేషమున వారిని గలసెను.

వారు ముందుకు బోవుచు నొక పెద్ద గుహాద్వారమును జూచి నాద్వారము గుండా బయటకు వచ్చిరి. ఇచ్చట యీ మార్పులను దగిన సమయము ప్రయోజనము లేకయే పర్ణించెను. వారు గోమతీ తీరము చేరగా విశ్వామిత్రుని శిష్యుడొకడు మునివేషమున వచ్చి తల్లి దిక్కుమాలిన చావు చచ్చిన దనియు నయోధ్యకు తిరిగిరమ్మని చెప్పగా నందరు గోడుగోడున ఏడ్చిరి. రాజు మునివరుని ధనము చెల్లింపనిదే తిరిగి వెళ్ళనని చెప్పెను.

తదుపరి హరిశ్చంద్రుడు గంగానదిని చేరి స్నానమాచరించి నొక వనము ప్రవేశింపగా వైఖానసుడు, వశిధరుడు, సారంగుడు యను ముగ్గురు వ్యక్తులు వచ్చి చంద్రమతి తండ్రి పరరాజులచే చంపబడెనని, ఆ రాజ్యము నేలుకొనమని బోధించిరి. కాని రాజామాటలను పెడచెవిని బెట్టి ముందుకు సాగి కాశీకేగెను.

ఇందు భేతాళుని సంఘటన, కార్చిచ్చు విషయము వదిలిపెట్టబడినది రాజు మనస్సును పరీక్షించుటకై పైవిధములగు సంఘటనలు కల్పింపబడి యీతని మనస్సు నాకర్షింప జేయుటకై నుపయోగించెను. కాని సర్వ రాజ్యమును అకారణముగా దానముజేసి ఆడినమాటకై అడవుల పాలైన స్థిర చిత్తున కిట్టి తేలిక సంఘటనలు చేకూర్చుటలో సమంజసము కానరాదు. ఇటు లనే కాశీక్షేత్రమున నక్షత్రకుడు కడుపు నొప్పియని బాధపడ మంత్రి వైద్యుని బిలువ నాతడు రాజుతో రహస్యమని చెప్పి రోగి రోగము ప్రమాద కరమైనదని చెప్పెను. వెంటనే దొంగరోగము నశించెనని చెప్పబడినది.

ఇట్టి యాటంకములు దాటి వారు విశ్వేశ్వరుని దర్శించిరి. విశ్వామిత్రుని శిష్యుడొకడు తాను ధనము నిచ్చెదనని నమ్మిక పుట్టించి తానిచ్చు ద్రవ్యము రెండుదినములకు వన్నె తగ్గునని దెలుప రాజు సమ్మతింపక తిరిగి యొక సత్రమున ప్రవేశించెను. విశ్వామిత్రుని శిష్యుడే కాలకంఠ వేషము ధరించి చంద్రమతిని దాసిగా గొని నూరులక్షల సువర్ణము లిచ్చెదనని చెలి పెను. హరిశ్చంద్రుడాధనము గొని చంద్రమతిని విక్రయించగా దేవదాసు నితో కూడ నామె కాలకంఠుని వెంట నేగెను. ఆ ధనము గొనిన నక్షత్రకు డింకను లంచపు ధనము తనకు రావలసినదని హెచ్చరింపగా హరిశ్చంద్రుడే

తానమ్ముడు బోవుటకు సంసిద్ధుడయ్యెను. విశ్వామిత్రుని శిష్యుడే స్మశానము కాశీక్షేత్రమున నిర్మించి వీరబాహు రూపమున నచ్చటకు వచ్చి రాజును కొని నక్షత్రకునకు ధనమిచ్చి తనవెంట రాజును స్మశానమునకు దీసికొని పోయెను.

కాలకౌశికుని గృహమున చంద్రమతి దేవదాసులు నానా బాధలు పడుచుండిరి. అచ్చట దేవదాసుడు దర్భలు కోయుటకై కాననమున కేగ పాము కరచుటకు బదులుగ ముల్లు గుచ్చుకొనగా విశ్వామిత్రుని శిష్యుడొకడు వచ్చి ముల్లు దీసి విషమెక్కించి వెడలెను. అచ్చట పాము గనబడగా అదియే కరచినదని తోటివారు వాని నచ్చటనే వదలి యాకులు గప్పి తిరిగి వచ్చి చంద్రమతికి దెలిపిరి. చంద్రమతి వచ్చి వెదకి శ్మశానములో నుంచి వానికి నిప్పుముట్టించిన హరిశ్చంద్రుడు వీరబాహుని లేపి యది చూడుమనెను. వీరబాహుడు సమీపించి మూరెడు గుడ్డ, చిన్న రూక ఇచ్చిన గాని దహనము చేయుటకు వీలులేదని చెప్పి చితినుండి శవమును క్రిందికి దోసి హరిశ్చంద్రునకు దెలిపెను. అతడు వచ్చి పరిశీలించి వారు తన భార్యాపుత్రులని తెలిసికొని మిక్కిలి విచారించెను. కొద్దిసేపటికి తెప్పరిల్లిన చంద్రమతి భర్తకు శవమును చూడమని చెప్పి తాను గుడ్డను రూకను తెచ్చుటకై బయలుదేరెను. విశ్వామిత్రుని శిష్యుడు కాశీరాజు కుమారుడగు విశ్వనాథుని వేషము ధరించి యచ్చట విశ్వనాథుని జంపి దేవదాసుని రూపము కల్పించి మార్గ మధ్యమున నుంచెను. చంద్రమతి వానిని జూచి తన తనయుడని భ్రమించి యేడ్చుచుండగా నూరి కావలివాండ్రు జూచి యామెను బంధించి శిరచ్ఛేదనమునకై శిక్ష విధించి వీరబాహుని కాజ్ఞాపించిరి. అతడు హరిశ్చంద్రున కాపని జేయమని యాజ్ఞాపించెను. రాజు సంసిద్ధుడై నిలచెను. ఇంతలో పశ్చాత్తాపము నొందిన విశ్వామిత్రుడు వచ్చి హరిశ్చంద్రుని వారించి తానే నన్నింటికి కారణమని తెలియజెప్పి తన శిష్యునిచే వశిష్ఠునకు వార్త నంపగా వశిష్ఠ నారదాది మునులు వచ్చి నచ్చచెప్పినను వినక హరిశ్చంద్రుడు తన కర్తవ్యము నెరవేర్చుటకై సంసిద్ధుడయ్యెను. విశ్వామిత్రుడు భయపడి "రాజా యీ స్మశానమంతయు యజ్ఞశాల. ఇది త్రిమూర్తుల రూపమున ప్రకాశించు క్షేత్రమని జెప్పెను. ఇంతలో నా ప్రదేశమంతయు అందరును జూచుచుండగనే

నొక దివ్య భవన మగపడినది. రాజు విశ్వసించెను. వెంటనే విశ్వామిత్రుడు తన తపములో సగము రాజునకు ధారపోసెను. తదుపరి వారి యాశీర్వచనము నొంది రాజు యయోధ్యానగరమునకు తిరిగివచ్చి సుఖముగా రాజ్య పరిపాలన గావించెను.

ఈ విధముగా ఈ నాటకమున విశ్వామిత్రుని మాయలన్నియు తన శిష్యుల సహాయముననే గావించినటుల పేర్కొనబడినది.

ఈ నాటకమునందు మరేనాటకమందును కానరాని పాత్రలు కలవు. అరువదియేడు (67) ప్రధానములగు పాత్రలు, యివిగాక మంత్రులు సామంత రాజులు అమాత్యులు సేనాధిపతులు ప్రభువులు సేద్యము చేయువాండ్రు, న్యాయస్థానములలోని కావలివాండ్రు, సంస్థాన విద్వాంసులు, మాగధులు మొదలగు పాత్రలాయా సమయములందు ప్రవేశపెట్టబడినవి.

నాటకములో నాందీ ప్రస్తావనలు లేక యైదంకముల రంగవిభజనము కలదు. అయోధ్య, అయోధ్యా ప్రాంతమునందలి యరణ్యము కాశికిబోవు త్రోవ, కాశిలోని స్మశానము మొదలగునవి యైదు రంగస్థలములుగ గైకొన బడినవి

ఇందు చంద్రమతి రాజుతో వేటకు వీగక ఇంటనే యుండినట్లును వేట నుండి వచ్చిన హరిశ్చంద్రుడు భార్యతో ఈ విషయము తెల్పినట్టును కలదు. ఇటులనే చంద్రమతి కాలకంఠుని గృహమున బియ్యము దంచుట మొదలగు పనులు చేసినటుల వర్ణింపబడినది. అచ్చటచ్చట దానికి తగిన విధముగా వాడుక భాష కన్పట్టుచున్నది.

కాలకంఠ: "ఒసే చంద్రి ఆ బియ్యం తెల్లగా సుబ్బరంగా దంపేవా లేదే ఇంకానూ? యేవోనమ్మో నీయిష్టం ఆయనిష్టం మద్దినా్న కెందుకీ నిష్ఠూరం."[1]

ఇందు అచ్చటచ్చట భాగవతాది పద్యములు గూడ జొప్పింప బడినవి. హరిశ్చంద్రుడు రాజ్య పాలన చేయునపుడు మంత్రితో యిట్లనెను.

---

1 తృ-అం-ష-రం-పేజీ. 270, 2 భాగవతము అష్టమ సం: ప్ర 58

శా॥ కారే రాజులు రాజ్యము ల్గలుగవే-గర్వోన్నతిం బొందరే ?
వారేరీ సిరి మూటగట్టుకొని పోవంజాలిరే భూమిపైఁ
బేరైనం గలదే శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు వారలన్ మరచిరే యిక్కాలమున్ భార్గవా!

అను భాగవతమునందలి పద్యము సమయానుకూలముగా జొప్పించెను.[1]

ఈ కవి తన నాటకములోని కొత్త విషయములను గూర్చి యిటు పేర్కొనినాడు.[2]

అనగా నిదివఱకు తెలుగుభాషలోనున్న హరిశ్చంద్ర నాటకములలో నిందులోని సంగతులు చాలవఱకు లేవు కనుక నీ నాటకమునకైన వ్యయ ప్రయాసములు వ్యర్థమని తలంప వలనుపడదు. ఆ మార్పు లన్నింటికిని దగిన కారణములను జెప్పుటకు ముందుగా గ్రంథకర్త స్వభావోక్తికి దగు రీతిని నాటక కథలో లేని దానిని చేర్చుటయును నున్నవానిని కొన్నింటిని త్యజించుటయు జరిగినదని చెప్పవలసియున్నది.

అంతియెగాక ఈతడు విశ్వామిత్రుని సృష్టిపైకూడ కొంతవరకు నమ్మకముంచక కేవలము లౌకికమైన మాయను మాత్రమే కల్పించెనని సన్నివేశములను ప్రవేశ పెట్టితినని పేర్కొనినాడు. అటులనే అలౌకిక విషయముల నంగీకరించని ఈతడు తన కల్పనలను మానవశక్తికి పరిమితమైనవని యట్లు చెప్పినాడు.

సర్వజ్ఞుడగు నీశ్వరుని కొక్కనికే సృష్టి, స్థితి, సంహారము లొనర్చుట కధికారము కలిగి యుండగా దక్కినవా రట్లు చేసిరనుట స్వభావ విరుద్ధము. "ఒకవేళ భగవంతుని యనుగ్రహము బొందినవారు భగవత్సమానులయి సృష్ట్యాదికమును జేయ శక్తి గలవారగుదురని యొప్పినను నట్టిశక్తి మంచి మార్గము నందున్నచో నలవడునేకాని చెడు త్రోవను బోవువారి కలవడుట యుండ

1 హరిశ్చంద్ర నాటకము ప్రథమా, షష్ఠ. పేజీ. 49.

2 ఉపోద్ఘాతము. పేజీ 21

కూడదు." [1] అని దాని కనుగుణముగా నాటకము నందిట్లు మార్పులు జేసితి నని తెలిపినాడు.

(1) విశ్వామిత్రుడు మృగములను సృష్టించుటకు బదులుగా ఆతని శిష్యులే జంతువులను దెచ్చి నగరమున విడిచిరి.

(2) మాయా లేడికి బదులుగ యడవి పందియు, ముండ్ల పందియు, వేటగాండ్రను వంచించి తప్పించుకొని విశ్వామిత్రాశ్రమము చేరినవి.

(3) మాతంగ కన్యల సృష్టికి బదులుగ విశ్వామిత్రునికి శుశ్రూష చేయు శిష్యురాండ్రిద్దరు హరిశ్చంద్రు డొంటరిగ నున్నప్పుడు వచ్చి వివాహ మాడుమని కోరగా సేవకులు రాజునకు తెలియకుండగనె వారిని గొట్టి వెడలగొట్టిరి.

(4) ఇందు విశ్వామిత్రుడు వచ్చి తన కన్యలను వివాహమాడుమని కోరినట్లు తీసివేయ బడినది అట్లు విశ్వామిత్రుడు వచ్చి యడిగినచో నాతని గుట్టు బయట పడునని కవి యభిప్రాయము.

(5) విశ్వామిత్రుడు తన శక్తిచే యగ్నిని, నదిని, వర్షమును, భూతములను, ఉరుములను మొదలగు వానిని కల్పించె ననుటకు బదులుగ మందు వేసవి కల్పింప బడినది.

(6) గడువు నెలకు బదులుగ నలుబది దినములుగ మార్చెను. ఇట్టి మార్పునకు తగిన కారణము తెలియరాదు.

(7) అటులనే నక్షత్రేశుడు రాజును బాధించెనని విడువ బడినది.

(8) హరిశ్చంద్రుడు భార్యను విక్రయించుట తగదని వదలిపెట్టి కాలకంఠుడు వచ్చి తనకు స్త్రీ దాసీ గావలెనని చెప్పినందున ధనము తీసికొని ఆమెను వానివెంట పంపినట్లు చెప్పబడినది. హరిశ్చంద్రు డంతటివాడు భార్య నమ్ముట లోకవిరుద్ధ మగునని కవి యభిప్రాయము.

---

1. హరిశ్చంద్ర ఉపోద్ఘాతము.

(9) దేవదాసు పాముకాటు వలన మరణించుటకు బదులుగ శిష్యుడొకడు వానికి విష మెక్కించినటుల మార్చబడినది. విశ్వామిత్రుడు చేయు దుష్కృత్యములకు శుక్రుడు, అగ్ని, యముడు, కుమారస్వామి మొదలగు వారు ప్రకృతి విరుద్ధ మగుటచేత యిందు తీసివేయబడెనని కవి పేర్కొనినాడు.

(10) హరిశ్చంద్రుడు చంద్రమతి మెడలోని మంగళసూత్రమును జూచి భార్యయని గుర్తించుటకు బదులు సంభాషణలలో నాతడు గుర్తించెనని చెప్పబడినది.

(11) దేవదాసుని కళేబరము హరిశ్చంద్రునకు బదులు వీరబాహుడే తిరుగ దోచినట్లు మార్చబడినది. ఇది గౌరన శంకరకవి వ్రాసిన కావ్యము లందు పేర్కొన బడని విషయము.

(12) కాశీరాజు కొడుకు చంపబడుటకు బదులుగ మూర్ఛితుడుగా జేసినట్లు మార్చబడినది. కాని ఇక్కడ యీ బాలుడు దేవదాసుగా శిష్యులే మార్చినట్లు కలదు. యే మాయనూ నంగీకరించని కవి విశ్వామిత్రుని శిష్యుల కిట్టి శక్తి ఎట్లు కల్పించెనో తెలియరాదు.

(13) కాలమునకు దగినట్లుగ అయోధ్యా నగర ప్రతినిధి యొకడు కాశికా నగరములో నివసించి యుండెననియు వాని సహాయమున స్మశానము కల్పింప బడినదని పేర్కొన బడినది.

ఈ మార్పులు గాక సమయాను కూలముగా నచ్చటచ్చట కొన్ని మార్పులను జేసినట్లు కలదు. ఈ మార్పులన్నియు తనకు న్యాయమని తోచిన విధముగా కల్పించెను.

గ్రంథకర్త ప్రతీ యంక ప్రయోజనమును పేర్కొనిరి.[1] ప్రథ మాంకమునందు జ్ఞానులకు జన్మవాసన తప్పక అంటుననియు తపస్సు కంటె మంచి నడతయే మానవునకు గౌరవ మాపాదించుననియు, స్త్రీలు వలచి వచ్చి

1. ఉపోద్ఘాతము.

నను పురుషులు జెడునడతల పాలు గాకూడ దనియు ధనము స్థిరమైనది కాద నియు పేర్కొనెను.

ద్వితీయాంకమున రాజు ప్రజలపై జూపు నాదరణము జనులు రాజుపై జూపు నాదరణము తమ ప్రభువు రాజ్యమును వదలి నప్పుడు జనులు విల పించిన విధము జోతిష్కులు, వైద్యులు మొదలగు వారి చెడు నడతలు పుణ్య నదుల ప్రభావము పేర్కొన బడినది.

తృతీయాంకమున కాశీక్షేత్రములో గంగా నదియందు జేయు స్నాన విధులు, దేవాలయ దర్శనము, దాసులు పడు బాధలు మొదలగునవి వర్ణింపబడినవి.

చతుర్థాంకమున మాయా సన్యాసులు చేయు అద్భుత చర్యలు కావలి వాండ్ర బాధ్యతలు, న్యాయవాదుని కర్తవ్యము మొదలగునవి కలవు.

పంచమాంకమున పరులకు హాని కలిగింపువారు తామే చెడిపోవుదు రనియు తమ రాజు తిరిగి వచ్చినప్పుడు జనులు సంతోషించిన విధమును పేర్కొన బడినది. ఈ విధముగా ని యంకమునందలి విషయములు మార్పులు కవి స్పష్టముగా పేర్కొనినాడు. గ్రంథకర్త నాటకము నెంతయో కష్టపడి వ్రాసిరని ఉపోద్ఘాతమును బట్టియు, కథను బట్టియు తెలియుచున్నది.

నాటకమందలి మార్పులు, పాత్రలు కొంతవరకు నమంజసమైన కల్పన అనియే తలంచినను హరిశ్చంద్ర నాటక రమ్యత యిందు లోపముగా కనబడు చున్నది. ఈ హరిశ్చంద్ర నాటకము కల్పిత గాథగా పరిగణింప వలసినదే గాని పౌరాణిక కథా మహత్య మిందు కానరాదు.

హరిశ్చంద్రోదయము

పండిత యడవల్లి వేంకట కృష్ణశాస్త్రి 1

ఈ కావ్యము తెలుగు సాహిత్య క్షేత్రమున వెలసిన సత్యహరిశ్చంద్ర చరిత్రమును గాక వాని జన్మమును గూర్చి తెలుపుచున్నది. దీని కల్పన

విచిత్రమై, మనోహరమై నూతనమై యొప్పునది. సత్యహరిశ్చంద్రుని శీలమునకు, పాత్రకు మెరుగులు దిద్దిన కావ్యములే గాక పూర్వ చరిత్రమును తెలుపు ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము వంటి కావ్యములు, నాటకములు మొదలగున వెన్నియో వెలసినవి. కాని హరిశ్చంద్రుని జన్మమును గూర్చి వివరించిన కావ్యమిదియే యని చెప్పవచ్చును. [1]

"హరేః చంద్రే జాతః హరిశ్చంద్రః" అను వ్యుత్పత్తిని బట్టి హరికి, చంద్రునికి జన్మించిన వాడు హరిశ్చంద్రుడని యిందు కథా రూపమున దెలుపబడినది. ఈ నాటకమునకు పరిచయము వ్రాయుచు పింగళి నాగేంద్ర రావు గారిట్లు వ్రాసిరి. [2] "రస పోషణార్థమై వలయు స్వల్ప పరికల్పనములచే నీ కథాంశమే ఈ రూపకముగా వెలసినది. ఇది అతని పుట్టుకకు సంబంధించి యుండుటచే నిట్టి కథ మరి యెచ్చటను కానరాదు."

వెంకట కృష్ణశాస్త్రి భారద్వాజస గోత్రుడు. వీరి తల్లిదండ్రులు కామేశ్వరమ్మ, రామస్వామి. ఇక్కవి శ్రీరామచంద్రుని భక్తుడు. సకల ప్రబుధ జన భక్తుడు. [3] ఈతడు కావ్యపీఠికలో తమ ఆంధ్ర భాషపైగల యభిమానమిట్లు పేర్కొనిరి.

"ఆంధ్రభాష యందలి నాకు గల యభిమానముచే సుప్రసిద్ధమును, పౌరాణికమునగు నీ హరిశ్చంద్రోదయమును రూపకమును యథాశక్తి వ్రాసినాను"

ఈవిధముగా తెలుపుచు తన గ్రంథమును సాంగముగా తిలకించి దోషములు పరిష్కరించి తనకు ప్రోత్సాహ మిచ్చిన బ్రః శ్రీ బాల తర్క కేసరి ఇనమర్ల లక్ష్మీనారాయణ శాస్త్రుల వారికిని ప్రస్తావనను లిఖించిన శ్రీ విద్వా

---

1. హరిశ్చంద్రోదయము. గ్రంథకర్త. పండిత యడవల్లి వెంకట కృష్ణశాస్త్రి, బందరు. సుభర్మా ముద్రాక్షరశాల (1923) 88 పుటలు.
2. హరిశ్చంద్రోదయము పరిచయము. పింగళి నాగేంద్రరావు.
3. హరిశ్చంద్రోదయము. పంచమాశ్వాసాంత. గద్యము.

స్వాల కవి పంచాంగం వెంకట రామానుజాచార్యులు గారికి తన నమస్కారములు దెలిపెను.[1]

ఈ నాటకము లక్షణ యుక్తముగా వ్రాయబడినది. నాందీ పద్యము నందే యీతని కవిత ప్రస్ఫుటము గావింప బడినది.

శా॥ శ్రీశైలాద్భుత నాట్యరంగమున సత్సాన్నిధ్యందు వాణీశుడున్
వైశారద్య మృదంగ తాళ రవ సంవాదంబుల న్నృత్యవాక్
శ్రీశోత్పత్తి విధాన తాండవియన న్సీతాద్రి సంజాత హృ
త్కోశంబుబ్బ నటించు శంభు డిడు వాక్యాటస్థుడై శ్రేయముల్

ప్రథమాంకము బృహస్పతి యాశ్రమ వనము నందు ఇంద్రునిచే పంపబడిన మాతలితో ప్రారంభము చేయబడినది.

వ॥ ఆహా! ఈ యాశ్రమ శోభ గన్నులు మిరుమిట్లు గొలుపుచున్నది. మహాఋషుల నివాస స్థలంబు లెన్నియో జూచితిగాని ఈ యపూర్వ సౌందర్య విశేషంబు లెందును గాన. జాతి వైర మింతయు లేక సశేష మృగంబు లొక్కరీతి నతి మైత్రితో మెలంగు చున్నవి. ఇది యంతయు దారా మనో నాథుని సర్వభూత దయార్ద్ర దృష్టి చేతనే కదా![2] అనుచు సుదీర్ఘముగాని వర్ణనము గావించెను.

మాతలి తాను వచ్చిన విషయము బృహస్పతి కెఱిగించినాడు. బృహస్పతి మాతలిని వెంటనిడుకొని తార ననుమతి గొనుటకై యామె మందిరము ప్రవేశించినాడు. ఆమెతో ప్రేమగా "సుదతీ దేవ విభుడు యాగము చేయుచున్నాడు. యాగాధ్వర్యమునకై నన్ను బిలువ పంపినాడు. యాగానంతర మాశ్రమమునకు తిరిగి వత్తునని తెలిపినాడు. అంతియేగాక దూరతీర మేగు నాతడు తన భార్యపై గల ననురాగము ప్రకటించుటకై నామెకు తోడవ స్వరమని గుర్తించినాడు. సర్వ జనులకు మోదంబు గూర్చువాడే గాక

1. హరిశ్చంద్రోదయము. కృతజ్ఞత యడవల్లి వెంకట కృష్ణశాస్త్రి
2. ,, ,, ప్ర. అం. పేజీ. 6

తనకు ప్రియ శిష్యుడగు శీతాంశుని నియోగించినాడు. భర్తపై ననురాగము కలదియైనను తార మనంబున నెచ్చటనో నణిగి మణిగి యుండిన చంద్రునిపై గల ప్రేమ యొక్కసారి పొంగినది. అంతరంగమున చంద్ర సాంగత్యము కోరుచున్నను భర్తపై ననురాగముతో నిట్లు పలికినది.

చ॥ సదనము లోన నొంటరిగ సంధ్యల మజ్జన మాడ నేగ మీ
వదనము జూచు నంతకును వాకిట నిల్చెడి దాన గానె యో
సదమల చిత్త యే గతిని సాపడి యుండగ నోర్తు నింట మీ
పదమును వీడి నానుడిని పాలన సేయుము వెంటదా మదిన్.

అని పలికినది. భర్తపై ననురాగము కలది యైనను వంటరి తనంబున మనంబు మారునేమో నన్న శంక భర్తకు తెలిపినది. అంతియేగాక నాతని వెంట తోడ్కొని పొమ్మని నిట్లు ప్రాధేయ పడినది.

"నాథా! వాదంబున నేమి ప్రయోజనము. నేనును మీవెంట వచ్చెదాన. మానినీ మణులకు బాలురు దోడనుట కన్న వైపరీత్యము గలదే. కావున నొండకక తోడం గొనిపోవ ననుగ్రహింపుడు." ఈ విధముగా నామె బాలుర బుద్ధులు స్థిరములు కావు సుమా! నేడేని జరుగునన్న యవమానము సూచించినది. విషయ విదూరుడైన బృహస్పతి బాలుడైన చంద్రుడు తన భార్యకు విధేయుడు గాడేమోయని తలచినాడు. ఇంకను జెప్పదలచి తార "నాథా! యవ్విధ సుఖం బెట్లయనంగాని గృహ విధానంబెట్లు? మంచి బుద్ధి యగు చంద్రుడు సదనంబున వసియింప నిత్యకృత్యంబు నేపగిది జరుపు నోయని చెండంబు సందియంబు నందున్నయది" యని సందేహము వెలిబుచ్చినది. భార్య యంతరంగ మెఱుగని బృహస్పతి బాలుడైన చంద్రునకు కర్తవ్యోపదేశము జేసినాడు.

"దివిజ నాయకుడు జన్నంబు దలపెట్టి సన్నాహ్వర్యంబునకు దోడి తెమ్మని మాతలి నంపె. బెంపెసలారు దంపతులు గవగూడి జనకూడదను నీతి నీవెరింగినదియేగా. పురుహూతుని యధ్వర్యంబున నీకేడు హవిఃపుంజంబు లగ్న ముఖంబునం బంపెద గావున నీ తరుణీమణి నొంటిగా నింట విడుచుట

ధర్మంబు గాదు" అని తెలుపుటయే గాక "ఓ సుధాకరా ! ప్రధాన శిష్యుండవై ముగుదయందతి శ్రద్ధా భక్తి యుతుండవై మెలంగుము. నీకే కొరతయు గానరాదు. ఇంట నుండుమని యాజ్ఞాపించినాడు. అమాయకుడైన చంద్రుడు వల్లె యనినాడు. అంతట బృహస్పతి తన ప్రియభార్యను పిలిచి యతి సుకుమారయైన నాకనిని కడు వాత్సల్యముతో చూడుమని యాదేశించినాడు. తారకు వెతకబోయిన తీర్థ మెదురైనదని సంతసించినది. విషయవిదూరుడైన బృహస్పతి చంద్రుని దక్క సకల శిష్య బృందముతో నింద్రలోకము జేరినాడు. అచ్చట ఇంద్రునితో సంభాషించుటతో ప్రథమాంకము ముగిసినది. ప్రథమాంక మొక రసగుళికయని చెప్పవచ్చును. నాటక సారాంశ మంతయు నిండిమచ్చ బడినది. రాబోవు కథపై పఠితల కాసక్తి పెంచినది.

తదుపరి ద్వితీయాంకమున తార భర్త వెడలుట గమనించి చంద్రునిపై ననురాగము పెంచుటతో ప్రారంభము చేయబడినది. తార తన భాగ్యమునకు మురిసిపోయినది. తన యదృష్టము వలననే శచీధవుండు యజ్ఞము చేయుచు తన భర్తను పిలువనంపుటయే గాక, యచ్చట బృహస్పతి యొక్క హాయనము కాల ముండవలసి వచ్చెనని మురిసినది. తనివి తీర చంద్రునితో కామభోగముల ననుభవించ వచ్చునని తలచినది.

క॥ "అతివకు హితుడగు పురుషుడు
పతి గృహమున లేని యెడల బాల్పడిన గదా
యతను క్రీడా సుఖములు
మితి మీరగ బడయ నగును మేదిని లోనన్" [1]

అనుచు అతని రాకకై యెదురు చూచుచుండెను. మదన తాపము మిక్కుటము కాగా చంద్ర దర్శనమున గాని నది ఉపశమింపదని వాపోయినది. గురువును ఈమె జాడలు చెలికత్తె లొకవంక కనిపెట్టుచునే యుండిరి.

1. హరిశ్చంద్రోదయము. ద్వి. అం. ప్రారంభము 1వ పద్యము.

సాగనంపి వచ్చునంతలో చంద్రుని కొఱకై భక్ష్య భోజ్యములు సిద్ధము చేసినది. స్నానంబుకై ఉష్ణోదకమునే గాక సుగంధ ద్రవ్యములు సమకూర్చినది. పైగా ద్వార ప్రవేశమున వేచియున్నది. విషయ పరిజ్ఞానము గల నాచెలికత్తె లామెకు చంద్రునిపై గల మోహమును పసిగట్టిరి.

గురువును సాగనంపి బాలుడైన చంద్రు డాశ్రమము చేరెను. రామాయణ పారాయణము భక్తి ముక్తి దాయకమని పఠింప నారంభించెను. తార వానిని చూచి మోక్షమార్గమునుండి వాని చిత్తంబు కామరస గోష్ఠులయందు కైనుంకింప జేయ సమకట్టి యిట్లన్నది. "అత్రి నందనా! యంకురిత యవ్వనుండవై వృద్ధ తాపస కృత్యంబగు ముముక్షు గ్రంథావలోకనంబు సేయు నేమి ప్రయోజనము?" అని ప్రశ్నించుటయే గాక–

క॥ "అర విరి మకరందము గొన
నర సెడి షట్పదము రీతి నసమ శర కళాం
కురమైన వెనుక నబలల
నరయుట యవ్వనుల ధర్మ మంబుజ వైరీ."

అనుచు హితోపదేశము చేసినది. కామరస ప్రధానంబైన గ్రంథంబులు జదివించినది. తార పలుకులకు, చేష్టలకు చంద్రు డలవాటు పడెను. క్రమముగా నాతడు మారజొచ్చెను. తార పలుకులు క్రమముగా నాలకించి విచ్చలవిడిగా వన విహారంబులు జేయుచు కామరసంబున మునిగి తేలుచుండిరి. యాగమును పూర్తిచేసి బృహస్పతి యాశ్రమమునకు మరలి వచ్చెను. చాటున నుండి వారిని పరీక్షించెను. సర్వమును నవగతమయ్యెను. భార్యపై గల మమకారముతో సర్వమును చంద్రునిపై నాపాదించి వానిని యింటినుండి వెడలిపొమ్మని తారతో నిట్లు పలికినాడు.

"సుదతీ! ఈ దుష్టుని ముఖవీక్షణమున పూర్వకృత తపఃఫలము నశించును గాన పర్ణశాలకు బోదము రమ్మని [1] వెంటనిడుకొని పోయెను.

1. హరిశ్చంద్రోదయము ద్వి. అం. పేజీ 42.

చంద్రుడు తన తప్పిదము లేకపోయినను సుమతి మాటలు విని [illegible]
నందులకు వాపోయినాడు. ఏమియు కానట్లు తార [illegible]
ఆశ్చర్యముతోబాటు దుఃఖమునుగూడ కల్గించెను. అతనిట్లు [illegible]

ఉ॥ "ఏ పనికైన నింతి యెద నింతయు జంకదు [illegible]
పాప మెరుంగ కన్జుదువు బాలుని నన్ను విలాస [illegible]
జ్జూపి మనోభవ భ్రమను జొన్పి ప్రియోక్తు [illegible]
తాపసి శాపమిస్వ గని తార సదుత్తర మివ్వదే [illegible]

అని వగచుచు తారపై గల మక్కువను [illegible]
బయలుదేరెను. అట్లు బయలుదేరిన చంద్రుడు కామ్య [illegible]
అందలి సుందర దృశ్యములకు మదన తాప మధికము [illegible]
హాస్యుడైనాడు. అచ్చట తటస్థ పడిన తాపస స్త్రీని జూచి [illegible]
గ్రహింపుమని వేడుకొనెను. ఎట్లైనను వానిని తప్పించు [illegible]

వాని నచ్చటి సరోవర మందు సుస్నాతుడవై రమ్మని [illegible]
దందు మునుగగనే స్త్రీ రూపము నందెను. యోగిని [illegible]
కరిగెను కుసుమ కోమల రూప లావణ్యములతో [illegible]
సిగ్గు పడుచు నాత డచ్చట నున్న లతానికుంజమందు [illegible]
స్థితికి వాపోవుచు నిట్లు విలపించెను-

"చేసిన కర్మ తప్పునె ! వచింపగ శక్యముకా [illegible]
భూసుర వర్య కాంత మది బొచ్చెము లేని [illegible]
వాసము జేయు నన్ను మృదు వాక్యము [illegible]
గాసిల జేసి కాంతు దది గాంచి మహోగ్రత [illegible]

అనుచు కుమిలి పోవుచుండెను.

ఇంతలో శ్రీ మహావిష్ణువు గరుడారూఢుడై [illegible]
ప్రవేశించి చంద్రుని జూచి కాంతయని భ్రమించి యామె [illegible]

---

1. హరిశ్చంద్రోదయము ద్వి. అ. పేజీ 42.
2. హరిశ్చంద్రోదయము తృ. అం. పేజీ. 57.
3. హరిశ్చంద్రోదయము చ. అం. పేజీ 67.

సీ॥ "అరమోడ్పు కను దోయి యానంద విభ్రమ
మొదవింప వికసింప మోదమెంతొ
చికుర సంఛన్నమై చెన్ను మీరెడి మోము
ప్రకటింపగా నెట్టి పెదలి నెంతొ
కంచుక బద్ధమై మించు చన్బంతులు
తెల్పడి దేలెడి పలుప యెంతొ
వలువ చాటున నుండి వన్నె మీరెడి బాహు
యుగళంబు వెలిబుచ్చ సొగసదెంతొ

తావి మిశ్రిత రసమయ బావి మో
జెక్క దక్కన మించెడి తక్క చెక్క
లంటి ముద్దందు కొందు నీయ తను చిల్క
బల్కరింపక బెదరెనా ! ఫలము గలదె"

అనుచు నామెను సమీపించి పల్కరించెను తన మోహమును తెల్పుచు సంభాషణ గావించినాడు. ఇచ్చట కవి సంభాషణలను కల్పనా చాతుర్యము వెలలేనిది. తేనె లొల్కు చక్కని పదములతో యుక్తి ప్రత్యుక్తులు గావించెను.[1]

సీ॥ విష్ణు : జాబిల్లి నని బల్కి జాగు సేయగ నీకు
నో భిల్ల కన్యకా యుచిత మగునె
స్త్రీ : ఉచితమా యిటు వల్కు నుదధి కన్యావర
నిజము దెల్పిన నీకు నెనరు లేదె
విష్ణు : నెనరుంచుట గాదె గన వచ్చినను నెద
కనికర మూనక కపట మిడితి
స్త్రీ : కపట నటుండవు గావె నీవెప్పుడు
విపరీతములు బల్క వినుట లేదె

1. హరిశ్చంద్రోదయము. చ. అం. పేజీ. 70

గీ॥ విష్ణు : వినక నిటవచ్చినాడనే వెలది మిన్న
శ్రీ : మిన్న తనయుకు నీ కన్న నెన్న గలరె
విష్ణు : గలిగి యుండిన నీ విట్లు బలుకుదువటె
శ్రీ : బలికితి నే నుంత విపరీత భావమిచట."

అనుచు వారు వాదోపవాదములు గావించిరి. చివరకు విష్ణు మాయచే ఖిల్లాంగనను వశపరచుకొనెను. వారిరువురు ప్రేమమయ జీవులై సంచరించిరి. చంద్రునకు బాలుడు ఉదయించెను. సంతానము లేక తప మాచరించు త్రిశంకున కాబాలు నొసంగిరి. చంద్రునకు శాప విమోచనము కలిగెను. ఇంతలో నచ్చటకు విష్ణువును వెదకి కొనుచు లక్ష్మి వచ్చుటచే నాతడు లక్ష్మితో వెడలెను. ఈ విధముగా నీ కథ సమాప్తమైనది.

సత్య హరిశ్చంద్ర చరిత్రము.

1937 (నిర్వచనము)

చెన్నాప్రెగడ భానుమూర్తి

ఇది యేకాశ్వాసము. గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన కథ యంతయు ఎంతో సూక్ష్మముగా నూట పదునైదు (115) పద్యములలో కూర్చబడినది. వచన మిందు కానరాదు.[1]

హరిశ్చంద్రుని వర్ణనము తోడనే కథా ప్రారంభము జరిగినది.

ఉ॥ భూతలమేలు రాజులను భూరి బలంబున నోర్చి భూమి నే
కాతప వారణంబుగ నయ స్థితి నేలిరి చక్రవర్తులై

1. సత్య హరిశ్చంద్ర చరిత్రము

గ్రంథకర్త. చెన్నాప్రెగడ భానుమూర్తి, 500 ప్రతులు 1937. కళానిధి ముద్రాక్షరశాలయందు ముద్రితము. సర్వసామ్య సంకలితము. మొత్తము 115 పద్యములు కలిగె యిరువది రెండు పుటలలో ముద్రింపబడినది.

యాతత విక్రమ స్ఫురణ నార్వురు వారలలోన నాద్యుఁడై
ఖ్యాతిని మించె నర్కకుల మంబుధి చంద్రుడు సత్యసంధుడై

అనుచు షట్చక్రవర్తులలో హరిశ్చంద్రుని ఖ్యాతిని బొగడెను. అంతియేగాక

శా॥ శ్రౌత స్మారక విధిజ్ఞు డాతడు హరిశ్చంద్రాభి ధానుండు సం
పూత నర్మ సుశీల చంద్రమతి యా పుణ్యాత్మ ధర్మ స్థితిం
బ్రీతి న్నిల్పిన ధర్మపత్ని పతికి న్వైభంగుల దోడు నీ
డై తత్సన్నిధి నొప్పు నర్కుకడ ఛాయాదేవి చందంబునన్.

అని సూర్యవంశంబున బుట్టిన నీతడు ఛాయా సూర్యులవలె భార్యతో నొప్పియుండెనని చక్కని ఉపమానముతో వర్ణించి చెప్పెను.

అంతకు ముందుకూడా ఎంతో గాంభీర్యముగా వర్ణించెను.

ఉ॥ కల్గ వకాల మృత్యువులుఁ గల్గ వొకప్పుడు నీతి బాధలుం
గల్గ దవృష్టి లేమియును గల్గదు దుర్ణయ చింతయెవ్వడన్
గల్గదు జార చోరుల యకార్యభయంబును సప్రమత్తుడై
నల్గడల న్సమీక్షణ మొనర్చుచు భూతల మాత డేలుచో [1]

అంతియే గాక నాతడు చిరకాలము రాజ్యమును పాలించి చివరకు కైవల్య సుఖంబు చూరగొనియె నని వర్ణించి చెప్పెను.

మ॥ చిరకాలంబు ప్రజానురంజకముగా శ్రీ వైభవోపేతు డీ
శ్వర పాదంబుజ భక్తియుక్తుడు హరిశ్చందు సర్వం సహా
భరముం దాల్చి యనూన సత్య నిరతిం ప్రఖ్యాత చారిత్రుడై
వర కైవల్య సుఖంబు చూరకొనియెం ప్రజ్ఞా ప్రభావంబునన్. 115.

ఈ విధముగా నీ పద్య కావ్యము ఎంతో విపరముగా వ్రాయబడినది.

---

1. సత్య హరిశ్చంద్ర చరిత్రము. చెన్నాపెగ్గడ భానుమూర్తి 114 పద్యం.

హరిశ్చంద్ర నాటకము

కందాడై శ్రీనివాసన్
పోకల వెంకట నరసింహరావు [1]

జంట కవుల వలె ఈ యిరువురు వ్రాసిన గ్రంథమిది. వేమూరు పతిరాజులు సెట్టిగారి సహాయముచే ముద్రింపబడినట్లు పేర్కొనబడినది. ఈ నాటకము శ్రీ సుగుణ విలాస సభవారి కోరికపై వ్రాయుటయే గాక వారిచే ప్రదర్శింపబడినట్లు తెలియుచున్నది. వీరు శ్రీ వేదము వెంకటరాయ శాస్త్రుల వారి నాటక సరణి ననుసరించి వీరి నాటకమునందు మార్పులు చేసినట్లు పీఠికలో వ్రాసిరి.

ఇది ఐదంకముల నాటకము. సాధారణముగ హరిశ్చంద్రుని కథల యందు వచ్చు మార్పుల కంటె నిందు విచిత్రములగు పాత్రలు కలవు. హరిశ్చంద్రునకు 'సత్యకీర్తి' యను మంత్రియే గాక మణికంధరుడను మరి యొక మంత్రి జయపాలుడను సేనాపతి, వసుపాలుడను కోశాధ్యక్షుడు గలరు. అంతియేగాక వందిమాగధులు, వినయంధరుడను కంచుకి, మోహన మిత్రుడను విదూషకుడు, సారథి పాత్రలు గలవు.

క్రూరవర్మ్మడు కళింగ దేశపు రాజు హరిశ్చంద్రుని శత్రువుగను ప్రవేశ పెట్టబడినవి. కాలకౌశికుని శిష్యులుగా గాలవ, మాండవ పాత్రలు గలవు. కాశీరాజు, వాని మంత్రి, వాని భటు లిద్దరు గలరు. స్త్రీల పాత్రలలో చంద్రమతి చేటి ఇందుమాలిని, సుశీల చంద్రమతి పెంపెడు కూతురుగను,

---

1 హరిశ్చంద్ర నాటకము.
మదారాసు పచ్చయప్ప హైస్కూలు సహోపాధ్యాయుడు కందాడై శ్రీనివాసన్ బి. ఎ. ఎల్. టి. చేతను మదరాసు ముత్యాలపేట హైస్కూలు తెనుగు ప్రధాన పండితుడు పోకల వెంకట నరసింహరావు నాయని చేతను రచింప బడినది. **First Edition. Printed by Dowden & Co. 'Purless' Press 1907.** ఇది కీ. శే. **W.** ముత్తు కుమారస్వామి చెట్టియారు మెమోరిగా వ్రాయబడినది.

కలహకంఠి పనికత్తెగను పేర్కొనబడిరి. వీరనాయకి వీర బాహుని భార్య, కనక లేఖ కాశీరాజు భార్య. ఈ విధముగ ఎన్నియో పాత్రలు కల్పింపబడినవి.

కథలో కూడ చాలా మార్పు కనబడుచున్నది. 'సుధర్మ' ఇంద్ర సభలో నాటకము ప్రారంభింప బడినను సుగ్రసేనుడు 'అలర్కుని' జయించి వాని కుమార్తెయగు సుశీలను హరిశ్చంద్రుని యాస్థానమునకు బంపును. రాజు నాగాదలి కూతురుగా భావించి పెంపుమని చంద్రమతి యొద్దకు నా కన్యను బంపును. ఇంతలో విశ్వామిత్రుడు వచ్చి "శత సహస్రార్బుదంబులు హిరణ్య నాణెములు గావలెనని తనకు వలయునపుడు వేగ వచ్చెదనని జెప్పి వెడలును. తదుపరి యయోధ్యా నగర పూదోటలో చంద్రమతి విచార గ్రస్తయై యుండును. సుశీల "తల్లీ" యని పిలుచుచు ప్రవేశించి తల్లికి నగల నలంకరించుమని చెలికత్తెలకు చెప్పును. చంద్రమతి తమ్మునితో నాడుకొనుమని సుశీలను పంపివేయును. చెలికత్తెతో రాత్రి తనకు భర్తపై కోపము కలిగెనని తెలుపుచుండ హరిశ్చంద్రుడు చెలికానితో ప్రవేశించును. చంద్రమతిని సరస సల్లాపములతో రాజనునయించు చుండెను. ఇది నాటకమున శృంగారము ప్రవేశ పెట్టుటకై కల్పింప బడినది. చంద్రమతి విరహము హరిశ్చంద్రు డామె ననునయించుట మొదలగు సంఘటనలు మాత్రము క్షేమేశ్వరుని చండకౌశికము నుండి గ్రహింప బడినవి. సుశీల (పెంపుడు కూతురు) పాత్ర మాత్ర మెచ్చటను కానరాదు.

రాజు వేట కేగినపుడు చంద్రమతి యింట నున్నట్లుగనే చెప్పబడినది. తదుపరి కథ యంతయు గౌరనాదుల కథను బోలియున్నది. సమయ మెరింగిన చంద్రమతి సుశీలను పాంచాలాధిపుని యంతఃపురమునకు చేర్చుమని అచ్చట తన మేనల్లుని యందు దాని మనస్సు లగ్నమైనదని తెలుపును. ఈ విధముగ సుశీల పాత్ర కల్పింప బడినది. ఈ నాటక కథ కొంతవరకు జన మనోరంజమై యొప్పినదని చెప్పవచ్చును.

హరిశ్చంద్ర నాటకము

వెంకటకవి [1]

ఈ కావ్యము వెంకటకవిచే వ్రాయబడినది. వీరు నాగినేని కృష్ణశర్మ గారి తనూభవులు. ఈ కావ్య పైభాగమున నీ విషయము పేర్కొనబడినది. ఇది గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకాలో చేరిన అమ్మనబ్రోలు వాస్తవ్యులగు శ్రీమత్కమ్మ వంశజుండును నాగినేని కృష్ణయ్య చౌదరి తనూభవుండును నగు వెంకటకవి గారిచే రచింపబడినదని తెలుపబడినది. తెనాలి రైతు ముద్రాక్షర శాలయందు ముద్రింప బడినది.

ఇది యేడంకముల నాటకము. ఇందు గౌరనాదుల హరిశ్చంద్ర కావ్యమునందు కానరాని పాత్రలు కాన్పించుచున్నవి.

ఆరుపు కంఠ్ల సుబ్బన్న
నిరక్షర కుక్షి పిచ్చన్న } - అయోధ్యాపురి కాపులు.

గాలవుడు. - హరిశ్చంద్రుని యాస్థాన సంగీత పాటకుడు.

నంగడు
సింగి } - ఎఱుక దంపతులు.

ఇవిగాక 'హంసనారి' కి బదులుగ చంద్రియని కాలకౌశికుడు చంద్రమతికి నామము పెట్టెను. ఇటులనే జాలడు, జాలి యానాది దంపతులు కూడ పేర్కొనబడిరి. ఇంతియేగాక నీ నాటకమునందు శివునకు బదులుగ దేవతలతో కూడిన విష్ణువు లక్ష్మి సహితుండై ప్రత్యక్షమైనట్లు చెప్ప

---

1. హరిశ్చంద్ర నాటకము 1919 మార్చి 4 ఏలూరు రామ ముద్రాక్షర శాలయందు ముద్రింపబడియె. మూడవ కూర్పు ఇదియే గ్రంథము ఇంకొకటి కలదు. అది తెనాలి రైతు ముద్రాక్షర శాలయందు ముద్రింప బడినది. ఐదవ కూర్పు. 500 కాపీలు వెల. 1-4-0. (108 పేజీలలో ముద్రింప బడినది) 1924 సం॥.

బడినది. ఇది నాటకమైనను పద్యకావ్యమువలె ప్రస్తావనలో కవిస్తుతి కవి వంశ వృత్తాంతములు గూడ గలవు. ఇవి యక్షగానికవలె నున్నది. ఈకవి హరిశ్చంద్ర నాటకమేగాక తారాశశాంక నాటకము, శ్రీకంఠ మోహినీ విలాసము నాటకము మొదలగునవి రచించినట్లు తెలియుచున్నది.[1] అప్పటి కాతడు పదునెనిమిది యేండ్ల ప్రాయము మాత్రమే కల్గియుండెనట. ఈతాప్పు మును భగవానుడను శ్రీపతి కంకితమొనర్చెను.

ఇంద్రసభలో ప్రథమాంకము ప్రారంభింప బడినను సంభాషణలో నూతనత్వము కాన్పించుచున్నది.

ఇంద్రుడు బృహస్పతిని జూచి "ఓ గురువర్యా ! నూతనముగా తమరొక నీతి శాస్త్రమును రచించినారని వింటి నందొక పద్యమును చదువుం"డని కోరగా బృహస్పతి లేచి లోకమునందలి నీతికి సంబంధించిన పద్యమును జదువు టయే గాక

గీ॥ "ఆలి బాసిన ప్రియ సుతుం డంత మయిన
భాగ్యమూడిన మానంబు భంగమయిన
గొంతుపై కత్తి వచ్చిన కొంచెమయిన
నరు డన్మృత మాడ జెల్ల దెన్నటికి నయిన."

అని రాబోవు కథా సంఘటనలకు సంబంధించినట్లు వ్రాయబడెను. దీనిపై తర్క వితర్కములలో వశిష్ఠ, విశ్వామిత్రులు కలహించుటకు దారి తీసినది. వారి వాదోపవాదనలు మృదు పదములతో చమత్కారముగా చిత్రింప బడినవి.

---

1. హరిశ్చంద్ర నాటకము పేజీ. 3 ప్రస్తావనము. "ఏను పదునెన్మిది యేండ్ల ప్రాయంబున శ్రీహరి కరుణా రసంబునుంజేసి జగన్మోహిని శృంగార పదంబులును తారాశశాంక నాటకంబును, శ్రీకంఠ మోహినీ విలాస నాటకంబును భార తార్థ వలఘు బోధినియు, శ్రీకృష్ణ రాయబార నాటకంబును రచించి మరల సత్య హరిశ్చంద్ర నాటకాలంకారంబు విరచింపబూని" యని పేర్కొనెను.

విశ్వా: ఉ॥ ఓరి! వశిష్ఠ నీవిపుడు యున్నవి లేనివి కొన్ని గూర్చి నీ
వీరి తనంబు జూప కడు వేగమె లేచి సురేంద్రు ప్రోలనా
ఘోరము ఖండు బొంకడని బుద్ధి నెరుంగక పల్కె దేర నీ
గారడి మాట లెవ్వరును గట్టిగ నమ్మరు మాను మానరా![1]

దానికి ప్రతి సమాధానముగా వశిష్ఠుడు హరిశ్చంద్రుని సత్యసంధతను పేర్కొనెను.

వశి: ఉ॥ ధారుణి తల్లక్రిందయిన తామరసాప్తుడు తూర్పు దిక్కునం
దారయ కస్తమించినను నచ్యుతు డాశ్రిత రక్ష దప్పినన్
వారధు లింకి నంత ఛవి వంశజు డా నృపశేఖరుండు సం
పూరిత సత్య మానసుడు బొంకడు బొంకులమారి కౌశికా!

అని నిందాపూరితముగా పల్కెను.

ఇటులనే తృతీయాంకమునందు రాజ్యము వదలి యేగుచున్న హరిశ్చంద్రుని వదలలేక వెంబడించు మంత్రి, వలదను రాజుల ప్రత్యుత్తర ప్రత్యుత్తరములు ఎంతో రమ్యముగా నున్నవి. ఇవి రాగ తాళములలో రచింప బడినవి.

సత్యకీర్తి:- నీ బడు కష్టము నే బడు చుండుదు నీ పాదంబుల గొలుచుచుందు భూవరా!

హరి :- నే పరదేశినై నేగెద నీవటులాపద నొందగ నేల మంత్రి ॥యా॥
సత్య :- మంటలో ద్రోసిన మునిశపించిన వెంటరాక నే మానను రాజా ॥మం॥
హరి :- అమ్మనన్బోలు శ్రీహరి బ్రోచును నిట నెమ్మదిగా మునిపద్దనుండుము

అని ఒక పాదము ఒకరు పాడుచుండ వేరొక పాదము యెదుటి వారందుకొనునట్లు పాడిరి. ఈ విధముగా నెంతో రమ్యముగా నిందు సంభాషణములు సాగినవి. నాటకాంతమందు దేవతల చాపలఖతి చెప్పబడినది. నందుశార్దూ చంపకమాల మొదలగునవి వ్రాయబడినవి. అంతియేగాక నాటకాంతమందు కవి పరిచయముగా చక్కని వచనము కూర్చబడినది.

1. హరిశ్చంద్ర నాటము. వెంకటకవి పేజీ 11.

గద్యము "ఇది శ్రీహరి చరణారవింద మకరంద బిందుస్వాద నొందిండి రాయమాన మానసుండును కమ్మవంశ పయఃపారావారాణకా సుధాకర నాగిహిని కృష్ణమ చౌదరి తనూభవుండును తారాశశాంక నాటక, శ్రీకంఠ మోహినీ విలాస నాటక, శ్రీకృష్ణ రాయబారాది నాటకాలంకార భారతార్థ లఘుబోధినీ గ్రంథ నిర్మాణ ధురంధరుండును సర్వలక్షణ పరిజ్ఞాన సుకవి జనవిధేయుండును నగు వెంకటకవీంద్ర ప్రణీతంబయిన హరిశ్చంద్రనాటకము సంపూర్ణము."

అను వచనముతో నాటకాంతము చేయబడినది.

హరిశ్చంద్ర (నాటకము)

సిద్ధహస్తుడు గుడిపాటి వెంకటచలం [1]

ఈ హరిశ్చంద్ర నాటకమునందు రెండు రంగములు గలవు. ఈ కథ పురాణ హరిశ్చంద్రుని మహిమకు వ్యతిరేకముగా నున్నది. నేటి సామాన్య మానవుని జీవన చరిత్రము కలదు. నాటి కథ యంతయు సామాన్యులలో ప్రవేశపెట్టి సంభాషణలలో సత్య హరిశ్చంద్రుని మహిమ పరిహసింప బడినది. అంతేగాక సంభాషణములు వాడుక భాషలో నున్నవి. 'ఒకటవ రంగము' మొదలగు ప్రయోగములు కూడా కలవు. ఈ నాటకము నందలి సంభాషణలను పరిశీలించినచో యిందలి పాత్ర చిత్రణము తెలియగలదు.

---

1) హరిశ్చంద్ర. గుడిపాటి వెంకటచలం.
నా. 1027. గౌతమీ గ్రంథాలయము. రాజమండ్రి అఖరిసారి గ్రంథ మాల. మచిలీపట్నము ఇందు. (1) సీత అగ్ని ప్రవేశము. (2) సత్యవంతుడు (3) హరిశ్చందర (4) నరసింహావతారం (5) మృత్యువు అను నాటికలు ముద్రింపబడియున్నవి.

ఒకటవ రంగం :-

(విశ్వామిత్రుని ఆశ్రమంలో మధ్యాహ్నం మూడు గంటల వేళ చెట్టు మొదట్లో హరిశ్చంద్రుడు నిద్ర పోతున్నాడు. చంద్రమతి, సుమంత్రుడు నవ్వుతూ మాట్లాడు కుంటున్నారు) [1]

చంద్రమతి :- రాణినని యెవరికీ తెలియకుండా స్వేచ్ఛగా అడవులలో తిరగగానికి వీలుంటే.

సుమంత్రుడు:- ఒంటరిగానే?

చంద్ర: - అదే వచ్చింది. యీ సంసారం, మర్యాద యివన్నీ కాళ్ళకి చుట్టుకొని ఖైదులో..

సుమం :- పాపం.

చంద్ర :- ఆ పిట్టలవలె రెక్కలు విదిలించి ఆకాశంలో ఎగిరి ఎక్కడికో పోతే బాగుండును.

సుమం :- పిట్టలకు సంసారాలు లేవనా?

చంద్ర :- ఉంటేనేం? వాటి స్వేచ్ఛకు ఆటంకం కావు కదా! ఎటూ ఈ మనుష్య స్త్రీలకే వచ్చింది. రాణిత్వంలో, భార్యత్వంలో, తల్లిత్వంలో నా యవ్వనం, నా ఆనందం, నా జీవన మాధుర్యం అన్నీ చచ్చి...

సుమం :- చావలేదు. చావకుండా నన్నే విధంగా నైనా సహాయ...

చంద్ర :- లాభం లేదు. ఆ రాణీత్వమే, ఆ మాతృత్వమే...

సుమం :- తెలుసు.

పురాణములందేగాక కావ్య జగత్తులోకూడా మహా పతివ్రతగా చిత్రింపబడిన చంద్రమతి పాత్ర విచిత్రముగా ఈ నాటకమునందు మార్చబడినవి. ఇక హరిశ్చంద్రుని శీలమును పరిశీలింపవలయును. మాతంగ కన్యలు పాడుతున్నప్పుడు హరిశ్చంద్రుడు ఠీవిగా కూర్చుని మీసాలు మెలేసి కోటు సర్దుకొని తల వూపుతూ వింటున్నాడు. లోహితుడు మాతంగ కన్యలను తనను ముద్దుపెట్టు

---

1. హరిశ్చంద్ర. ఒకటవ రంగ ప్రారంభము.

కొని వెళ్ళమనును. హరిశ్చంద్రుడు సర్వము దానముచేసి చివరకు చంద్రమతి తలనరికి పట్టుకొని ఆడుచూ ఉంటే తలారులు వచ్చి వానికి పిచ్చెక్కినదని చెప్పి కట్టివేస్తారు. ఇచ్చట హరిశ్చంద్రునకు రావలసిన కీర్తికి బదులుగా, దేవతా దర్శనమునకు బదులుగా తలారులచే కట్టివేయబడి సామాన్యునిగా మార్చ బడినాడు.

నవహరిశ్చంద్ర నాటకము

నరసింహము కస్తూరి 1906

గోదావరి జిల్లా, వేగాయము పేట. 1

ఈతని బంధుమిత్రులు శంకరకవిచే ప్రణీతమైన హరిశ్చంద్రోపాఖ్యాన మాధారముగా హరిశ్చంద్రోపాఖ్యాన నాటకమును వ్రాయుమని కోరుటచే నీతడు వ్రాయుటకు సంకల్పించెనని పీఠికలో పేర్కొనినాడు. అంతియేగాక నీతడు శంకరకవి కావ్యమును చదివి చూడగా "శంకరకవి తీసికొని వచ్చిన కథారీతిలో గొన్ని స్థలములయందు పరస్పర విరుద్ధములు గాను గొన్ని పద్యములలో గొన్ని శబ్దములు ప్రకృతానుకూల్యము లేనివిగాను గాన్పించినవి. అది దృశ్యప్రబంధమునందు బొత్తిగానె హృద్యములుగా నుండవని తోచి యవసరమైనచో మార్చి లేనిచో అటులనే పద్యములనుంచి గావ్యమును వ్రాసితి"నని పీఠికలో పేర్కొనినాడు. అవసరమైనచో నీ నాటకమునందు కొన్ని భాగములను తగ్గించుకొనవచ్చునని కొన్ని గుర్తులను నిచ్చిరి. ఇది నాటక పాత్రధారుల కనుకూలముగా జేయబడినది.

ఇందు అనేక హరిశ్చంద్ర నాటకములలో వలె గాక ముప్పదిమూడు పురుష పాత్రలు అయిదు స్త్రీ పాత్రలు గలవు. ఇది యారంకముల నాటకము.

---

1. నాటకము. నం. 17. కృష్ణదేవరాయ లైబ్రరీ.

ఈ కావ్యమునందు ఎననెన శంకరకవి పద్యములు యథాతథముగా పెట్టబడినవి. అవి బలవంతముగా గాక ఎంతో సందర్భముగా వాడుకొనుట కవి ప్రతిభను జాటుచున్నది. శంకరకవి కావ్యమునందలి మొదటి పద్యములు రెండును

1) శ్రీ వాణీ వరదాస దాది విబుధశ్రేణీ శిరోరత్న చోజాది జా్రి

....

2) జలనిధి కన్య క్రొమ్మెఱుంగు......

నాందీ పద్యములుగా పేర్కొనబడినవి. ఇటులనే అనేక సందర్భము లందు శంకరకవి కావ్యపద్య కుసుమములు వాడుకొనబడినవి.

ఇది కూడ ఇంద్రసభా గోష్ఠితోడనే ప్రారంభింప బడినను ప్రసంగములో నించుక భేదము గానవచ్చుచున్నది.

ఇంద్రుడు సత్కారసంభాషణము జరిగిన పిమ్మట "తన సామ్రాజ్యము వాసినను భార్య వదలినను తనయు డీల్గినను హీన కృత్యములచేత దుర్మరణ మొందినను వనమునందు కుందినను మనోవాక్కాయ కర్మంబులచే నెప డనృతమాడడో నదియేకదా ధర్మమని బృహస్పతి మునిబృందము నడుగ నప్పటి హరిశ్చంద్రుని ప్రసక్తి, వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదనలు జరిగెనవి. ఇంద్రుడు సాకేతాధిపతులు తమకు నాప్తకోటిలోని వారని చెప్పుట విశేషము. ఈ కథయందు చిన్న చిన్న మార్పులు గాన్పించుచున్నవి. వేటకు వెళ్ళిన హరిశ్చంద్రుడు మృగఘాతుక బాధ నడంచి చంద్రమతి లోహితాస్యుల తోడను ఆత్రేయుడను కంచుకితోడను గుడారమున ప్రవేశించును. ఇంతలో ఒక బంగారు లేడిపిల్ల గుడారమునందు సంచరించుచుండ లోహితాస్యుడు జూచి "బాబయ్యగారూ ఆ పిల్లతో నాడుకొనవలెనని వేడుక యగుచున్న" దని తెలుపును. చంద్రమతి నివారించినను వినక హరిశ్చంద్రుడు దానిని పట్టుకొనుటకై వెడలి విసిగి వేసారి యొక నెమలిని పట్టి తిరిగి వచ్చును. లేడి కాన్పించుట, హరిశ్చంద్రుడు వెంబడించి వెళ్ళుట సామాన్య విషయమైనను కొంత మార్పు చేసినాడు. తనయుడు లేడిని కోరుట, తండ్రి దానిని పట్టుటకై

వెడలుట సహజమే కదా! అట్లు అలసిన భర్తకు భార్యా, పుత్రుడు సేవ తీర్చుటకై సపర్యలు చేసిన పిమ్మట కలత నిద్దురలో హరిశ్చంద్రుడు కల గాంచినట్లు చెప్పబడినది. భర్తకు చేతికంకణములు తీసి దిగదుడిచి పార వేసినదని చెప్పబడినది. అట్టి నమ్మకము లన్ని జాతులందును నన్ని కాలములందును నుండును ఏక ఛత్రాధిపతియైన హరిశ్చంద్రుని భార్య యిట్లు చేయుట సమంజసముగా నున్నది.

సర్వమును దానముగా బడసి విశ్వామిత్రుడు హరిశ్చంద్ర చంద్రమతి లోహితాస్యులకు వల్కలములను ధరింపజేయ లోహితుడు నగరమునకు వానితో వచ్చుటకు సిగ్గుపడినట్లు చెప్పబడినది. అటులనే నరణ్యమున నిడుములు పడు హరిశ్చంద్రుడు భార్యాపుత్రులను పుట్టింటికైనను పంపనైతినని యే నాటకమునందును చెప్పబడని విధముగా చెప్పబడినది.

చంద్రమతి హంసనాంగా కాలకౌశికుని యింట పడిన బాధ పూర్వ పద్ధతిని గాక కొంచెము మార్చబడినది. హంసనాంగా పిలువబడుచున్న చంద్రమతికి కలహకంఠి కుంచెము బియ్యము చేతిలో బోసి శుక్రవారమగుటచే రాత్రి వుప్పిడి పిండి తినవలెను. దీనిని ముక్కలు చెక్కలుగా విసురుము అని రుసరుసలాడును. మధ్యలో వచ్చి యింకను కాలేదా యని జుట్టుపట్టి లాగ బూరెవలె పొంగినదని వర్ణించబడినది.

చంద్రమతి శివ హంతకిగా గొనిరాబడి హరిశ్చంద్రుడే నరకవలసి వచ్చినప్పుడు నాత డొకపరి కరవాల మెత్తగనే విశ్వామిత్రుడు వచ్చినట్లు చెప్ప బడినది. విశ్వామిత్రుడు వారించినను వినక హరిశ్చంద్రుడు మరల కరవాల మెత్తి నరకుటకుద్యుక్తుడు కాగా పార్వతీ సమేతుడై శివుడు ప్రత్యక్ష మయ్యెను. ఆ దేవతా మూర్తుల దీవనచే తెలివినొంది దిగ్గున లేచిన లోహితుడు "ఓ స్నేహితులారా నేను గోసిన యాకులును విరచిన సమిధలును దీసికొని వచ్చుచున్నాను నేను వచ్చువరకు నుండు"డని పలుకుట కడు సమంజసముగా నున్నది.

నారదుడు విచ్చేసి హరిశ్చంద్రుడు రెండవసారి ప్రతిజ్ఞ జేసి కత్తి మెత్తినపుడు కుంభిని దిర్దిరం దిరిగెను. దిశలు మ్రొగ్గెను. మేరువు గుంకెను. బ్రహ్మ మతి చలించెను. విశ్వంభరు డెంతయును జడిసెను.

'తారలు రాలునననఁ దోచె'నని చెప్పెను [1] అందులకు హరిశ్చంద్రుడు మీరు శిష్య వాత్సల్యము చూపవలదు. నాకు జ్ఞానోపదేశము చేయుడని వేడెను. అప్పుడు వశిష్ఠుని అనుమతిపై నారదుడు హరిశ్చంద్రునకు నాత్మ విద్యను రహస్యముగా నుపదేశించెను. హరిశ్చంద్రుడు కందమూల ఫలముల నాహారంబు జేసికొని వనముల వసించెద ననియు రాజ్యాంగ వృత్తిలో నున్న వీరిని మరచెద నేమోనని నడుగగా నారదుడు సంసార బంధము త్యజింప నవసరము లేదని తెలిపెను. దేవదూత వచ్చి మహేంద్రుడు బృందారకులతో వచ్చి హరిశ్చంద్రుని పట్టాభిషేకమునకు వేచియుండెనని తెలిపెను. విశ్వామిత్రుడు తన ప్రతిజ్ఞ ననుసరించి యింద్రుని అర్ధ సింహాసనమును తన తపస్సులో సగము నాతనికి ధారవోసెను. అప్పుడు నారదుడు "ఓ రాజా ! నేటినుండి నీవు సత్య హరిశ్చంద్రుడవని పిలుపబడుదు" వని తెలిపెను. ఈ విధముగా కథలో చిన్నచిన్న మార్పులు కాన్పించు చున్నను కథలోగాని సన్నివేశములలో గాని పెద్ద మార్పు కానుపించదు.

ఇందు చెప్పుకో దగినది శంకర కవి హరిశ్చంద్ర కావ్య పద్యములతో కథ నల్లుటయు వింతవింతలగు సామెతలు జాతీయములు నుపయోగించుట యిందలి విశేషము. అవి సహజములై కథాగమనమున కడ్డురాక యొప్పినవి. మచ్చునకు కొన్ని సామెతలు.

"తాళ్ళపాక వారి కవిత్వము కొంతయు తన పైత్యము కొంతయు నన్నట్లు" ప్రస్తావన పేజీ. 2

"ఊరంతయు నొకత్రోవ ఉలిపిరి కట్టి దొక త్రోవ. ప్ర. పే. 4

"చెవుకునకుఁ జేనగల దన్న నమ్మువా రెవరుందురు. ప్ర. పే. 10

"నక్క యెక్కడ. నాగలోక మెక్కడ. నృపుడెక్కడ సత్యమెక్కడ.

"తల్లి జెవి ద్రెంపిన వానికిఁ బినతల్లి చెవి బీర కాయయు గాదని నట్టు. ప్ర. పే. 14

"అడుసు ద్రొక్కనేల కాలు కడుగనేల యని పిడుగు మొత్తిన రాళ్ళ వలె నూరకున్న యా మునులు పౌరుషవంతులేనా ! ప్ర. పే. 15

---

1. నవ హరిశ్చంద్ర నాటకము. షష్ఠాంకము.

"పాలకు వచ్చి ముంత దాచనేల" ద్వి. పే. 19

"బులుపు తీరిన గాని వలపు తీరదు"

"గారాము గజ్జెల కేడ్చిన వీపు దెబ్బల కేడ్చెనన్న సామెతకు వచ్చెను." తృ. పే. 38

"అడవిలో నక్కలకు గొత్తాలాజ్ఞా ?" తృ. పే 40

"తడసిన నులకు కుక్కవలె ప్రతిమాలిన కొలదియు బిఱ్ఱ బిగియు చున్నాడు." తృ. పే. 44

ఈ విధముగా నీ గ్రంథములో చూచినవే పందలకొలది కాన్పించు చున్నవి.

సత్య హరిశ్చంద్రీయము (నాటకము)

బలిజేపల్లి లక్ష్మీకాంతకవి [1]

ఆ నాడు వెలసిన హరిశ్చంద్రోపాఖ్యానము నాటకములలో మిక్కిలి ప్రఖ్యాతమై పలువురిచే మన్ననల నొంది ఆంధ్రదేశమును నుఱ్ఱూత లూగించిన నాటకములలో బలిజేపల్లి లక్ష్మీకాంతముగారి సత్యహరిశ్చంద్రీయము మొదట పేర్కొనదగినది. అంతియేగాక వారే నటకులగుట విశేషము. ఇది పేరునందే నూతనత్వము గాంచినది. గౌరన రచన నుండి హరిశ్చంద్రుని కథ హరిశ్చంద్రోపాఖ్యానముగా నామ సార్థక్యము కలిగియున్నను నీ కవిగారు సత్య అను విశేషణమును చేర్చుట నది వేద హరిశ్చంద్ర కథ కాదని స్పష్టపరచుచు హరిశ్చంద్రుని పాత్రకు కీర్తి నాపాదించినది. ఇందు ప్రస్తావనలో నీ నాటకమును గూర్చి కవిని గూర్చి [2] కొంత కలదు.

1. సత్య హరిశ్చంద్రీయము. బలిజేపల్లి లక్ష్మీకాంత కవి.
పబ్లిషర్లు కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్సు.
శ్రీ సత్యనారాయణ బుక్ డిపో. రాజమండ్రి. 1972.

2. బలిజేపల్లి హరిశ్చంద్రోపాఖ్యానము, లక్ష్మీకాంత కవి. పేజీ-2

ఆంధ్రదేశమున చాలకాలము పేరు ప్రఖ్యాతి గాంచిన గుంటూరు హిందూ నాటక సమాజముచే మొన్న మొన్నటి వఱకు పెక్కు సారులు ప్రయోగింపబడి నేడు సర్వజనాదరణీయమై యత్యంత నీతిదాయకమై యొప్పు చున్న "సత్యహరిశ్చంద్రీయ" మను నాటక మిచ్చట నీ రాత్రి ప్రదర్శింపబడు నని పేర్కొనినాడు. ఈతడు బుద్ధిమతీ విలాసము మొదలగు గ్రంథ ములు వ్రాసినట్లు తెలియుచున్నది.

ఈ నాటకములో నాందీ ప్రస్తావన, భరత వాక్యము నాటక లక్షణాను సారముగ రచింపబడినవి. ఆరంకములుగ విభాగింపబడిన నీ నాటకములో రంగ విభాగము కూడ కలదు.

భాగవతాది పద్యముల నీతడు సమయానుకూలముగ వాడుటచే నీతని పాండిత్యమును భాగవతాది పురాణములపై నతనికి గల నభిమానమును చాటుచున్నది. [1]

వారిజాక్షు లందు వైవాహికము లందు
ప్రాణ విత్త మాన భంగమందు
జకిత గోకులాగ్ర జన్మ రక్షణమందు
బొంకవచ్చు నఘము వొందదధిప !

అని రాజ్యదానము చేయు బలిచక్రవర్తికి శుక్రుడు రాబోవు ప్రమాద మెరింగిన వాడై అట్లు పలుకవచ్చునని సూచించెను. ఇచ్చట ఇంద్ర సభలో వాదోపవాదనలలో హరిశ్చంద్రుడు చిక్కులలో పడినప్పుడు తప్పక బొంకునని వశిష్ఠునితో వాదించు విశ్వామిత్రు డిట్లు పలికెను.

"ఈతని వర్ణనలో నూతనత్వము కాన్పించు చున్నది.

వడలున్ జిక్కిలములు ఘృతంబు పెరుగు బా ల్మాంస ఖండము ల
ప్పడము ల్కుత్తుకబంటిగా దిని సురాపాన క్రియన్ మత్తులై
చెడి తబ్బిబ్బుల కూయు రాజు లెచటో చింతింప సత్యం బెటో
జడుడా ! నీగగన ప్రసూన.......చాలించి నోర్మూయుమా !

1. బలిజేపల్లి హరిశ్చంద్ర ప్రథమాంకము. పేజీ-6

అని వారి కాలము నాటి తెలుగు భాషలో రచన గావించినారు.

ఈ విధముగ నీతని వర్ణనలలో జాతీయములు కూడా సందర్భాను సారముగ నిబద్ధింప బడియున్నవి. గౌరనాది పూర్వ హరిశ్చంద్ర కావ్యము లను బోలినను నక్షత్రకుని పాత్ర సృష్టిలో నూతనత్వము కాన్పించు చున్నది. కావ్య హరిశ్చంద్రమున హరిశ్చంద్రుడు సర్వమును త్యజించి వల్కలములు ధరించి కాననముల కేగు నపుడు విశ్వామిత్రుడు నక్షత్రకుడను శిష్యుని బిలిచి యాగ దక్షిణ ధనము గైకొనుటకై హరిశ్చంద్రుని వెంట పంపును.

కాని యీ నాటకమున మాతంగ కన్యల సృష్టికి పూర్వమే హరి శ్చంద్రుడు వేటకై కాననముల కేగినప్పుడు ద్వితీయాంక తృతీయాంకము మధ్యగల విష్కంభమున నక్షత్రకుని పాత్ర ప్రవేశ పెట్టబడినది. [1]

ఈ విష్కంభమున విశ్వామిత్ర నక్షత్రకుల సంభాషణము కలదు. విశ్వా మిత్రుడు హరిశ్చంద్రుని వశీకరణము చేయుటకై నాతని నుపయోగించు కొనుట వలన నాతని చదువు పోవుచున్నదని నక్షత్రకుడు బాధపడును.

విశ్వా:- శిష్యా నక్షత్రక ! లెక్కలేని రొక్కం బడిగి యొప్పించుకొని హరిశ్చంద్రుని చేజిక్కించు కొనుటయే గాక యత డిక్కడకు వచ్చునట్లు పన్నుగడ బన్నినాడ. ఇప్పు డతని మనము నాకర్షింప శృంగార రూప రేఖా భుజంగులగు మాతంగ కన్యల సృజించెద. ఇందు నీవుగూడ న్రపమత్తుండవయి సాయపడ వలయును" అని వచించెను.

నక్ష :- గురూత్తమా ! ఏదో యొక వ్యాసంగము వలన నా చదువు మాత్రము గ్రీష్మకాల వాపీ జలంబు పలెనే దినదినం బడుగంటు చున్నది, చూడుడు

శా॥ సాంగోపాంగముగా వశిష్ఠు కడ నభ్యస్తంబు గావించె మొ
న్నం గార్గేయుడు చేరి వేదముల, మాండవ్యుండా యేడాదియే

---

1. సత్యహ. బలిజేపల్లి. తృతీయాంకము-విష్కంభము పేజీ-22.

నిం గాలేదు యగస్త్య శిష్యుడయి తా నేర్చెన్ దపోనిష్ఠ న
ష్టాంగస్వీకృతి న్నాకో రాడిపుడు సంధ్యా వందనం జేనియున్.

విశ్వా:- వశిష్ఠుని గురుత్వము నాయెదుట వర్ణింపను గట్టిగా వట్టుపడిన గడియలో విద్యలన్నియు నీకు గరతలా మలకము గావించెద.

ఈ విధముగా నీ సంభాషణము సాగినది.

హరిశ్చంద్రుడు వేటకేగి నపుడు వశిష్ఠు నాశ్రమము చేరకయే విశ్వామిత్రుని తపోవనము చేరినటుల చెప్పబడినది. [1]

ఈతని పద్యములు ఎన్నియో సామెతలను లోకోక్తులను కలిగి లోకానుభవమును కవితా ప్రౌఢిని చాటుచున్నవి.

" అశుభము వచ్చునప్పు డయత్నముగనె
బుద్ధులును వాని కనుకూలముగనె తోచు
దొంగ యిలు సేరునప్పుడె దొరను వలచి
నిదుర పెద్దమ్మ శయ్యను వదలనట్లు"

అని హరిశ్చంద్రుడు ఏమో! ఇదంతయు ఇంద్రజాలము వలె నున్నది. ఇంతకు నేదో దుర్యోగము కొఱకై మనమీ యాశ్రమ ప్రాంతమునకు జేరితిమని మాతంగ కన్యలను వెడల నడిపించిన తరువాత మిక్కిలి విచారించును. [2] విశ్వామిత్రుడు మాతంగకన్యలను పెండ్లాడమని కోరుచు నాతనికి ఉపదేశము చేయు సందర్భమున తన గొప్పను బొగడుకొనుచు తనకన్యలను వివాహమాడిన హరిశ్చందుని గూర్చి జనులు బొగడుదురని చెప్పు సందర్భములో

గీ॥ ఇతడె యీతడె నూతన సృష్టికర్త
యైన గాధేయు నల్లు డటంచు నిన్ను [3]
నందలంబుల నిల్పి జోహారు లిడరె
నర సురా సుర యక్ష గంధర్వులేని"

---

1. సత్య. బలిజేపల్లి. తృతీయాంకము. పేజీ-23.
2. తృతీయాంకము. 29 వ పేజీ.
3. తృతీయాంకము. 35 వ పేజీ

అని యెన్నియో విధముల హరిశ్చంద్రునకు నచ్చజెప్ప జూచెనుగాని నా రాజు వానిని లెక్కింపలేదు.

ఈ కవి రచన చక్కని సామెతలలో నడచినది. ఇన్నాళ్ళు ముద్దుగా పెంచి కడకు చిలుకను గండుపిల్లికివలె నీ కౌశికునకై నప్పగించెదరా? నేను మీకడ నుండదగనా? [1] అను మంత్రియగు సత్యకీర్తి విలాపము గుండెలను నీరు జేయుచున్నది.

ప్రజలందరు తమరాజును విశ్వామిత్రు డడవులకు నంపుచున్నాడని తెలిసి యొక్కుమ్మడిగ పెచ్చరేగి నామునిని గదిసి

"బలంబు మీఱగా గాధి పుత్రుఁ బట్టి కొట్టి చంపు డీ
ఖలుండు వానిఁ దాళ్ల బట్టి గట్టి యగ్గి వ్రేల్చు డీ
మతీ మసుండు వాని కాయ మాంసమెల్ల గోసి వే
పొలాన నున్న పక్షిజాతి భూతకోటిఁ దన్పుడీ" [2]

అని కత్తులు త్రిప్పుచు వానిని చంపుటకు సిద్ధపడినట్లు వర్ణించుట నెంతయో సమయానుకూలముగ నున్నది. అంత ప్రేమగలవారి చక్రవర్తి కట్టి శిక్ష నిచ్చిన వానిని వారేమి చేయుటకు వెనుకంజ వేయుదురు. ప్రజలు సాహసించిన నేదికాదు?

పూర్వ కావ్యములలో నెట్టి ప్రాధాన్యములేని లోహితాస్యుని పాత్రకు కొంత ప్రాధాన్యము కల్పింపబడినది.

ఆ బాలుడు, "నాన్నా మన మింక నెంతదూరము పోవలెను ?" అనుచు మధ్యమధ్య పలుకుటయే గాక విశ్వామిత్రుని, నక్షత్రకుని కూడ నెదిరించి నటుల చెప్పబడినది.

అంతియె గాక వారు తీరారణ్యమున పోవుచుండ నాలుగు కల్పవృక్ష ఫలములు పడినట్లు వానిని కౌశికుడు మాయము చేసినట్లు కల్పింపబడినది.

1. తృతీయాంకము. 39. పేజీ.
2. తృతీయాంకము. 39

అటులనే అరణ్యమున బేతాళునితో హరిశ్చంద్రుడు పోరాడుచుండ బెను భూతములు దిరిగినట్లు కల్పింప బడినది.

హరిశ్చంద్రుడు బేతాళుని యెదిరించినపుడు మహాస్రగ్ధరలో సంభాషణ సాగించెను. [1]

మహాస్రగ్ధర - పటుమద్దోశ్చండహాసో త్పతనమున భవత్ప్రాణము ల్లేచనే త
ద్వట వృక్షో పాంత భూమిన్ వ్యపగత భయలై పాంథ కోటుల్చరింపన్
గుటలా కాలాను భూతిన్ గువలయు పతితన్ గీలుపో నై జ మౌనా
చటులక్షా త్రోగ్ర శౌర్య చ్ఛలి యటుల హరిశ్చంద్రుడున్ దురాత్మా!

(జుట్టుపట్టి యవ్వలి కీడ్చుకొని పోవును)

హరిశ్చంద్రుని పౌరుషమునకు గీటురాయిగా నిందలి ప్రౌఢ సమాసములు నాతని పౌరుషమున కలంకారముగ నొప్పి ప్రబంధ వర్ణనను పోలి యున్నది.

అటులనే మహాగ్ని అరణ్యములను కాల్చివేయునపుడు కూడ మత్తేభ పద్యములో సంస్కృత పద భూయిష్ఠ సమాసములతో తగిన విధముగ నడపెను :

మ॥ వియ దుద్ధ్వాంత నితాంత ధూమపటలీ విస్తారిత ద్వాంతమై
భయిదావ న్మృగమై నగాగ్ర నిపత ద్వాచాల కాకోలమై [2]
అయుదార్చి స్ఫురిటి తీరు కీచక నినాదా భీలమై కీలిహా
లయ కాలోగ్ర జటాల వల్లక కరాళంబై వనం బేర్పడన్

చంద్రమతి యగ్నిలో ప్రవేశించునపుడు నామె చేయు దండకము కడు రంజనమై యొప్పినది.

శ్రీమన్మహా యజ్ఞమూర్తీ ! జగజ్జాల రక్షా ! ద్విషల్లోక శిక్షా దురాలోక తేజో విరాజీ ! కృపాభూ భవద్దివ్య చరిత్ర ...... [3]

---

1. చతుర్థాంకము. 55-పేజి.
2. చతుర్థాంకము. 58 పేజీ
3. చతుర్ధ - పేజీ - 59

ఈ నాటకమున లయ తాళ బద్ధమైన కీర్తనలు కలవు. త్రిభంగి వృత్తము గేయము ఫరజు రాగము ఏక తాళము. ద్వి. అం-21. పేజీ.

పంచ చామరము జంఝూటి రాగము - ఆదితాళము. మొదలగునవియే గాక

కాలకౌశిక - కలహకంఠి సంభాషణములు చక్కని కీర్తన ఫరజు త్రిశ్ర గతిలో సాగినది. [1]

కాలకంఠి :- ఇంత ప్రొద్దెక్కినదాక నీవెక్కడ నుంటి ఇంటికి రాక ॥ఇం॥

కాలకౌ :- యాయవార మెత్తినాడ సంతపోయి శవాలను మోసి వచ్చినాడ ॥యా॥

వీరబాహుడు హరిశ్చంద్రుని కొనుటకై వచ్చి పామర భాషలో మాట్లాడుట నిచ్చట తగియున్నది.

"దొరా ! నే గొంటానండి దర సెప్పండి."

చంద్రమతి స్మశానములో బాలుని శవమును కాల్చుటకు సిద్ధపడి హరిశ్చంద్రుడు సుంక మీయనిదే బాలువై చెద జూడుమని చెప్పినపుడు చంద్రమతీ విలాపము శంకరకవి కావ్యమునందలి పద్యము వచనములో వ్రాసి శంకర కవిపై గల గౌరవమును సూచించెను.

చంద్ర :- "అకటకటా ఎంతటి కాని కాలము సంభవించినది. విశ్వ విశ్వంభరా చక్రంబునెల్ల నేకఛత్రాధి పత్యము వహించి యశ్రాంతంబు పాదాక్రాంతులైన." [2]

ఇంతియేగాక పూర్వ కావ్యములందు వలెనె నిందు అనేకములగు వర్ణనలు సన్నివేశములు రూపొంది హరిశ్చంద్ర నాటకములకు శిరోభూషణమై వెలసినది.

---

1. పం పేజీ 73
2. హరిశ్చంద్రో. బలిజేపల్లి. షష్ఠాంకము. పేజీ. 97-98.

సత్య హరిశ్చంద్ర నాటకము.

దివాకర్ల వెంకటావధాని. 1956. [1]

ఇది ఆరంకముల నాటకము. సిద్ధ హేమశబ్దాను శాసనము వ్రాసిన హేమచంద్రుని శిష్యుడీ నాటకమును సంస్కృతమున వ్రాసెనని, దానికి వెంకటావధాని గారి "సత్య హరిశ్చంద్ర నాటకము" తెలుగు సేతయని పేర్కొనబడినది. హేమచంద్రుడు బౌద్ధుడగుటచే ఈ కావ్యమందలి హరిశ్చంద్రుని పాత్రమునందు అది స్పష్టముగా కలదని విశ్వనాథ సత్యనారాయణ గారు పేర్కొనిరి.[2] పదవ శతాబ్దమునందు క్షేమేశ్వర కవిచే సంస్కృతమున చండకౌశికమను నాటకము నంతరించ బడినది. కాని ఈ కావ్యమునకును దీనికిని ఎట్టి పోలికలు కానరావు. అంతియేగాక యే పురాణమందలి కథకును దీనికిని సంబంధము కానరాదు ఇందు హరిశ్చంద్రుని భార్య పురాణమందు వలె "శైబ్య" యనిగాని కావ్య హరిశ్చంద్రము వలె చంద్రమతి యనిగాని పేర్కొనబడక "సుతార" యని యున్నది. ఎందు మార్పు వచ్చినను "హరిశ్చంద్రుడు" త్రిశంకుని కుమారుడు గానే ఈ కావ్యము నందును జెప్పుట విశేషము

రాజ్యదానమునకై మృగయా మరణము కల్పింప బడినది. కాని సర్వ సంగ పరిత్యాగియైన కులపతి రాజ్యదాన మెందులకు గ్రహించెనో సరియగు

---

1. సత్యహరిశ్చంద్ర నాటకము అనువాదకుడు దివాకర్ల వెంకటావధాని 1956 ప్రాప్తి స్థానము : శ్రీ తిరుపతి వేంకటేశ్వర పబ్లికేషన్స్, మెయిన్‌రోడ్, రాజమండ్రి 1956 వెల. 1-8-0

2. సత్య హరిశ్చంద్ర నాటకము : విశ్వనాథ సత్యనారాయణ అభిప్రాయము.
"బౌద్ధమత మీ నాటకమందున్నది. జీమూత వాహనుని లక్షణము కొంత హరిశ్చంద్రుని యందు బొందు పరచబడి యున్నది."

కారణము కానరాదు. మార్కండేయ పురాణ కథయందును, కొన్ని హరిశ్చంద్రము నందును విశ్వామిత్రుడు కేవలము పంతము కొరకే రాజ్యదానము గ్రహించినట్లు కలదు. అది హరిశ్చంద్రుని సత్య సంధతకు తార్కాణమై యొప్పునది. ఇందు కేవలము కల్పించిన సంఘటన కులపతిపాత్రకు దోషము నంటగట్టుచున్నది. అంతియేగాక తదుపరి మరణించిన హరిణముతో పాటు తనకు కూడ అగ్ని సంస్కారము గావింపుమని కూమార్తె విలపించుచుండ ముని మిక్కిలి కోపించెను. ఆ పాప పరిహారార్థమై లక్ష సువర్ణము లిచ్చినచో పాపము శమించునని కులపతి యాదేశించెను. దక్షిణార్థమై, విశ్వామిత్రుడు కోరిన ధనమునకు బదులుగా నిది కల్పింపబడినది. సర్వజ్ఞుడైన కులపతి యట్టి మహాముని పాపోపశమనమునకై ధనమును కోరుటలో తగినకారణము కానరాదు. రాజ్యము వదలిన హరిశ్చంద్రుడు, కాశీ చేరినంతుల చెప్పబడినను నట్టి సంఘటనములు గౌరన, శంకర కవుల హరిశ్చంద్రుని కావ్యములను బోలక మాంత్రికులతో, మాయలతో నిండి కథా చమత్కృతిని కొంతవరకు హరించిన దని చెప్పవచ్చును. హరిశ్చంద్రుడు భార్యా పుత్రుల నమ్ముటకై గడ్డిని తలపై పెట్టి కన్నడ రాఘవాంకుని "హరిశ్చంద్రోపాఖ్యానము" ను బోలి యున్నది.[1]

ఎట్టి మార్పులున్నను హరిశ్చంద్రుని కథపై జనులకు మక్కువ మెండని విశ్వనాథ అప్పల నరసింహ శాస్త్రి గారిట్లు పేర్కొనిరి.

"తెలుగు హరిశ్చంద్ర నాటకము పురాణ కాలము నాటిదైనను ప్రధానమగు ఉపనిషత్తత్వమును ప్రతిపాదించునదై సర్వ మతములకు ఆదరణీయమైనది. నేటి లోకులు నమ్మరాని శాపాదులు కొన్నియున్నను మానవుల చరిత్రకు వన్నె పెట్టునదియు జగద్భ్రాతృసంధాయి యగు సత్యమిందు పరిపూర్ణత గాంచుటయే యట్టి యాదరమునకు కారణము.

1. హరిశ్చంద్ర కావ్యము కన్నడ రాఘవాంక ఏకాదశస్థల శివ పద్యం.

ఛండ కౌశికము-అను హరిశ్చంద్ర నాటకము

వడ్డాది సుబ్బరాయ కవి

ఈ నాటకము క్షేమేశ్వర కవికృతమయిన సంస్కృత హరిశ్చంద్ర నాటకమునకు అనువాదము. ఈ నాటక కథ మార్కండేయ పురాణాంతర్గత హరిశ్చంద్రోపాఖ్యానమును బోలి వ్రాయబడినది. ఏ హరిశ్చంద్ర నాటకమందును గానరాని విధముగ నిందు ప్రథమాంకమున శృంగార రసము పోషింపబడినది.

ఈ నాటకాంత గద్యమునందీ కవి సరసకవితా ధురంధరుడనని పేర్కొనినాడు.

"ఇది శ్రీ పరమేశ్వర వరప్రసాద లబ్ధ సరస కవితా ధురంధర వడ్డాది వంశ క్షీర నీరాకర రాకా సుధాకరాపస్తంబ సూత్ర హరితస గోత్ర పవిత్ర గుణ కదంబ లక్ష్మాంబా గర్భ శుక్తి ముక్తాఫల సూర్యపరాజు ప్రధాన తనూభవ విబుధ విధేయ సుబ్బారాయ నామధేయ" అని విపులముగా వ్రాసినాడు.

ఇందైదంకములు గలవు. ఇది యనువాద కావ్యమగుటచే నాందీ ప్రస్తావన భరత వాక్యాదులు యథా తథముగా పేర్కొనబడినవి.

ఇందే నాటకములందును కానరాని విధముగ ప్రథమాంకమున చండ కౌశిక నాటకము ననుసరించి శృంగారము పోషింపబడినది. హరిశ్చంద్రునకు

---

1. చండ కౌశికమను - అను హరిశ్చంద్ర నాటకము.
వడ్డాది సుబ్బారాయకవి.
రాజమహేంద్రవరము 22 జూలై 1900. సం.

రాగల యరిష్టములను దివ్య దృష్టిని గ్రహించిన వశిష్ఠుడు హరిశ్చంద్రుని రేయెల్ల జాగరణము చేయించును. అప్పుడు రాజు భార్యా విరహము చక్కగా విదూషకునితో తెలిపెను. ఈ సంఘటనతోడనే నాటకము ప్రారంభము చేయ బడినది. ఇది యారంకముల నాటకము. అనువాదమైనను నిది స్వతంత్ర ముగా కొనసాగింపబడినది. ఇందలి సంభాషణలు మృదు మధురమై యొప్పినవి. ఇందు శైబ్య. రోహితాశ్వాది నామములు మార్కండేయ కథను పోలియున్నవని చెప్పవచ్చును.

సత్యహరిశ్చంద్ర

గ్రంథకర్త: "రచన విశారద"

శ్రీయుత బల్లా స్వామి కవిగారు [1]

వీరు తూర్పు గోదావరి జిల్లా మండపేట గ్రామవాసులు. వీరు నాట కాదిని రాజమండ్రి రౌతు బుక్కు డిపో యాజమాన్యులు శ్రీ రౌతు చంద్రయ్య గారి కోరికం జేసి నాటక రంగముల కనుకూలముగా ప్రదర్శకుల కనుపగు నట్లు నూతన పక్కీని మృదు మధుర కల్పనలతో వ్రాసి పాఠక లోకమున కందజేసి యున్నారు.

ఈ గ్రంథ మంతయు వాడుక భాషలోనే వ్రాయబడినది.

ఇందు నాంది పద్యము తరువాత ప్రస్తావన లేకుండగనే ప్రథమాంకము ప్రారంభమైనది. ఇది యేడంకముల నాటకము. నాటకములో చెప్పుకో దగిన నూతనత్వము లేకపోయినను సంస్కృత పద భూయిష్ఠము గాక తేట తెనుగు పదములతో కూర్పబడి సామాన్యులకు నందుబాటులో నున్నది. ఏడంకముల కథ తరువాత నిందు కీర్తనలు రాగతాళములు వేరుగా

1. సత్యహరిశ్చంద్ర గ్రంథకర్త రచన విశారద శ్రీయుత స్వామి కవి గారు. ప్రకాశకులు యన్. అప్పలస్వామి అండ్ సన్సు బుక్ సెల్లర్లు, రాజమండ్రి-1946.

పేర్కొనబడినవి. ఇందు ఛండాలుని పాత్రకు ప్రత్యేక స్థానము కలదు. వాని పాత్రకు తగిన విధముగ సంభాషణ కొనసాగినది. వాడు ప్రవేశించునపుడు

"తప్పుకోండోయి దొరలు తప్పుకోండోయి
మాదిగోణ్ణి — పబులూ మీరు
యీధికొత్తే — యెగ్గంటారూ
మటిబిపోయి — చిరిగావత్తే
మంచిపోయి — కొట్టొత్తారూ
పరమీశరుడిట — పుట్టించే మము ॥త॥[1]

అని పాడుక భాషలో వ్రాయబడుటయే గాక నాటి సాంఘిక స్థితిని కన్నుల గట్టినట్లు తెలుపుచున్నది. ఇం దనుబంధములో సంగీతబద్ధమైన రాగ తాళముల కీర్తనలున్నను నాటకాంకములలో సీసము, తేటగీతి వృత్తములు వ్రాయబడినవి. సంభాషణ పద్య గద్య రూపములలో నెంతో తేలికయగు భాషలో నుండుట దీని ప్రత్యేకత.

సంగీత హరిశ్చంద్ర

అవసరాల శేషగిరిరావు

వీరు సంగీత హరిశ్చంద్రమునేగాక చంద్రకాంత, రసపుత్ర విజయము లంకాదహనము మొదలగు నాటక కర్తలని తెలియుచున్నది.

ఆనాడు వెలసిన [2] సోమరాజు రామానుజరావుగారి సంగీత సావిత్రి [3] డి. జి. రాఘవాచార్యుల వారి సంగీత ఇంద్రసభ [4] సంగీత హరిశ్చంద్రము

1 సత్యహరిశ్చంద్రి స్వామికవి అనుబంధము 95 పేజీ 16వ సాంగు
2. సంగీత హరిశ్చంద్ర - అవసరాల శేషగిరిరావు, శారదా పబ్లిషింగ్ హౌస్, రాజమహేంద్రవరం, 1936
3 సంగీత సావిత్రి - సోమరాజు రామానుజరావు. ప్రకటనకర్త చందా నారాయణ సెట్టి. సికింద్రాబాదు 1938.
4. ఇది కల్పితమైన మూడంకముల ప్రహసనము. శారదా భాండార ముద్రాక్షరశాల 1926 బెజవాడ.

మొదలగునవి నామము నందే తప్ప నాటకములో గాని సంగీతముతో గాని నూతనత్వ మేదియు గానరాదు.

నాటకాంతమున బళ్లారి స్వామి కవిగారి సత్యహరిశ్చంద్రమును వలెనే కీర్తనల రాగ తాళములు పేర్కొనబడినవి. కాని సంగీత హరిశ్చంద్రము 1936 ప్రాంతమున ముద్రింపబడినదగుట చేతను సంతకు ముందే 1938 ప్రాంతమున వెలసిన సంగీత సావిత్రి కావ్యము ననుసరించియే తను సత్య హరిశ్చంద్రను సంగీతమున కనుగుణముగ రాగ తాళములు గల కీర్తనలు వ్రాసిరని చెప్ప వచ్చును. అంతియే కాని ఈ సంగీత హరిశ్చంద్రమునందు నూతనత్వ మేదియు కానరాదు. సాధారణ నాటకముల వలెనే యంకములతో విభజింపబడి నాంది ప్రస్తావనలతో ప్రారంభింపబడి భరత వాక్యముతో ముగిసినది.

కావ్య - వేద
హరిశ్చంద్ర నాటకములు

విశ్వనాథ సత్యనారాయణ

ఇది ఏకాంకిక. రేడియో నాటిక. అంక, రంగ విభజనలు, నాంది ప్రస్తావనలు కానరావు. విశ్వనాథ వారి ఆధునిక యుగమ స్పష్టముగా గోచరించుచున్నది. ఇందలి కథ ముగిసిన తరువాత నొకటి మరునగా చెప్ప బడినది. రేడియో నాటిక యగుటచే ప్రదర్శనావశ్యకత లేక పోవుటచే నన్ని వేషములను మార్చ పని లేక పోవుటచే నిట్లు వ్రాయబడినది.

అన్ని హరిశ్చంద్ర నాటకములవలె నిందిరి సభతో కథా ప్రారంభము గాక హరిశ్చంద్రుని మాతంగ కన్యలు సమీపించుటతో ప్రారంభమైనది. అంత ముందు కూడ హరిశ్చంద్రుడు రాజ్య పాలనకు వచ్చుటకు ముందు నుండి తపస్వి వినయముండెనటుల చెప్పబడినది. వైరాగ్య దశను పొందుటకు మానవు డే విధముగ సరిషడ్వర్గములను గెలిచినది నిందు వర్ణింపబడినది. కావున నంవలె

మోక్ష మార్గము నవలంబింపక లౌకికుల వలె మాయా లోకమున మునుగు హరిశ్చంద్రుడు అరిషడ్వర్గమును జయించినటుల నిరూపింపబడినది. ఇక హరిశ్చంద్రుని సమాధానములను బరిశీలించినచో తెలియగలదు.

మాతంగ కన్యలతో వివాహమును గూర్చి హరిశ్చంద్రుడు "వివాహమునకు మనస్సులు తగులుట కాదు. ఆత్మ తనంత వలయును. మనస్సు చంచలము. నేడు తూర్పునకు తిరుగును. రేపు పడమరకు తిరుగును. అని వేదాంత ధోరణిలో సమాధాన మిచ్చినాడు. (1 పేజీ. 4)

ఇటులనే మాతంగ కన్యలను వివాహమాడుమని విశ్వామిత్రుడు నిర్బంధించు సమయమున హరిశ్చంద్రుడు "స్వామీ కామక్రోధాద్యరిషడ్వర్గములను యారుగురు శత్రువుల బారి బడక ప్రభూ: మోక్షమార్గగామినగు జీవుడ నేను. నన్నేల యిట్లు లాగెదరు?" (పేజీ. 7.) అని సమాధాన మిచ్చినాడు.

విశ్వా: "ఓరి పిచ్చి జీవుడా! ధర్మ కామమయిన నీకు చంద్రమతి యున్నది. ఆ బలమున నీ కామము నొకవేళ గెలిచితివే యనుకొందము. తక్కిన యైదుగురు శత్రువుల గెలువ సాధ్యము కాదు. కనుక వీరిని వివాహమాడి శరీర సౌఖ్యమును జాగ్రతగా నైనను చేసికొమ్ము" అని పలికెను.

ఈ విధముగ వింతలి సంభాషణములు కొనసాగినవి. ఈ కథ కేవలము హరిశ్చంద్రుని సత్య సంధతకు బదులు అరిషడ్వర్గములను జయించుట ప్రధాన విషయము. అందులకే కథ యంతయు తేలికగా నడుప బడినది. ఇంకను కథలో కొన్ని మార్పులు కానవచ్చుచున్నవి.

విశ్వామిత్రుడు నీ కాలును తన్నెదనని చెప్పి నాతనిని తన్ని రాజ్యదానము గ్రహించెను. అటులనే హరిశ్చంద్రుడు భార్యా బిడ్డలతో నరణ్య మార్గమున పయనించు నపుడు యెట్టి కష్టములు లేక కొనసాగిరి. పైగా

1. కావ్య వేద హరిశ్చంద్ర నాటకములు. విశ్వనాథ సత్యనారాయణ. మధుమాసము, విరోధి 1949 జనతరంగిణీ ముద్రణాం

1. నాల్గవ పే. జీ.

నరణ్యములో "ఆరమగ్గిన ఫలములు. సెలయేటి నీళ్ళు దొరకును. అంత కంటెను గావలసిన దేమి" యని హరిశ్చంద్రుడు అరణ్యవాసమును మిక్కిలి మక్కువతో భరించినట్లు గలదు. దానికి బదులుగ రజో ప్రకృతి గల నక్షత్రకుడు "నాలుక కొక రుచి. అదియుగాక రాజా ! నీవు సర్వ భోగము లనుభవించిన వాడవు. అందుచేత నీకు విసుగెత్తి యడవి జీవితమునం దభి రుచి యేర్పడి యుండ వచ్చును. మేమెప్పుడడవిలోనే యుంటిమి. మాకు రాజ భోగములు కావలయు ననిపించును." అని యెంతో చక్కగా సమాధాన మిచ్చెను.

అడవిలో భేతాళ వృక్షము నీడలో వారు విశ్రమించినపుడు పెద్ద కేకలు, అరుపులు మొదలగునవి హరిశ్చంద్రునికి వినిపింపలేదు. ఆ భేతాళుడు కూడ నక్షత్ర రోహిత చంద్రమతులకు గాన్పించెను గాని హరిశ్చంద్రుని కంటికి కగుపడలేదు. హరిశ్చంద్రుడు "అది వట్టి మోహము. భ్రాంతి భ్రాంతిమతుల కుండును" అని వదలి పెట్టెను.

ఇందలి కథలో కూడ చిన్న చిన్న మార్పులు కాన్పించుచున్నవి. వీర బాహుడు వచ్చి హరిశ్చంద్రుని వెల చేయుటకు బదులుగ నక్షత్రకుడే హరి శ్చంద్రుని శ్మశానము వరకు తీసికొని వెడలి ఇది హరిశ్చంద్ర ఘట్టమని తెలిపెను. అనగా నిచ్చట శ్మశానమునకు నక్షత్రకుడే హరిశ్చంద్ర ఘట్ట మని పేరుపెట్టినట్లు గలదు. ఏ కావ్యమునందును చెప్పబడని విధముగ నిందు పేర్కొనుట విశేషము. తదుపరి వీరబాహుడే వచ్చి "ఇంకేం ? తన ఘట్టంలోకే వచ్చాడు." అని హరిశ్చంద్రుడుని చూచి పలికినపుడు హరిశ్చంద్రుడు నక్షత్ర కునితో "ఓయి స్వామి? నీవు ఋషిశిష్యుడ వనుకొన్నాను. నీవు మహర్షివే. నీ సంకల్పమిట్లు సమకాలమున భూతకోటికి విదితమగుచున్నది. అని పలికినాడు.

ఇందు చంద్రమతి కాశీరాజు దుహితగా పేర్కొనబడినది. కథాంత మందే దేవతా ప్రత్యక్షమును లేకయే "విశ్వామిత్రునిచే తనే సర్వము పేర్కొన బడినది." హరిశ్చంద్రుడు తిరిగి రాజ్యమునుగాని స్వర్గమునుగాని బొందక శివైక్యము నొందినట్లు చెప్పబడినది.

ఈ విధముగా నీ కథ యొక క్రొత్త భావములో వెలసినది.

వేద హరిశ్చంద్ర

తెలుగు సాహిత్యమున వెలసిన వేద హరిశ్చంద్ర కథలలో నిదియే నాద్యంత కావ్యమని చెప్పవచ్చును. ఐతరేయ బ్రాహ్మణస్థ కథయే కొలది భావ భేదముతో వర్ణింపబడినది.

ఇందు హరిశ్చంద్రుడు వరుణునకే ధర్మ బోధన గావించిన మహా జ్ఞాని. కుమారునుని వరుణునకు యాగ పశువుగ సమర్పించుటను ఎంతో యుక్తిగా తప్పించి చివరకు తనయుని అనుమతికి వదలెను. కాని యసత్య మాడినట్లు కానరాదు. ఇందు హరిశ్చంద్రుడు కావ్య హరిశ్చంద్రుని వత్ర స్వార్థ రహితుడు కాడు. విశ్వామిత్రాజ్ఞను పాలించిన కావ్య హరిశ్చంద్రు డింద యడ్డదిడ్డ ప్రశ్నలతో వరుణుని మాయ చేసినాడు. ఇందు శునః శ్శేపుడు మహాజ్ఞాని. తండ్రికి ధర్మ సంపన్నులకు యజ్ఞ శాలలో బుద్ధి గరపిన బుద్ధిమంతుడు. ఈ కావ్యము నందు హరిశ్చంద్రుని పాత్ర శునః శ్శేపుని పాత్ర తీర్చి దిద్ద బడినవి. ఇందు శునఃశ్శేపుడు కవి గాయకుడు. ఈతడు తనతో పాటు హరిశ్చంద్రునకు కూడ యాగ ఫల ప్రాప్తి కలుగుటకు వరుణుని కోరుకొనెను.

శునః " ఓయి, వరుణదేవా ! కృతార్థుడను. ఈ హరిశ్చంద్రునకు యాగ ఫల మిమ్ము. నన్ను వదలి పెట్టియు నరమేధ ఫలము హరిశ్చంద్రు నకు ప్రాప్తించునట్లు దయ చూడుము" అని కోరుకొనెను.

ఈతడు విశ్వామిత్రునిచే దేవరాతుడని పిలువబడెను.
ఈ విధముగ నిందు ఐతరేయ బ్రాహ్మణస్థ కథ పేర్కొనుట విశేషము.

ARICHANDRA THE MARTYR OF TRUTH

ఆంగ్లమున వెలసిన హరిశ్చంద్ర నాటకములలో నిది పేర్కొనదగినది. ఇది ఒక తమిళ నాటకమునకు ఆంగ్లేయానువాదము. ఇది కాగితములపై

ప్రైపు చేయబడినది. ఇందు Arichandra, Vasitla, Saudramati మొదలగు పేర్లతో తెలుగు పలుకుబడి భేదముగా నున్నది.

తెలుగు నాటకము లందు కానరాని నామములును కొత్త పాత్రలును కూడ కల్పింపబడినవి.

కాశీరాజు గాక 'కేకయ' మగధ రాజుగను, శాలి, శిష్టులు విశ్వామిత్రుని శిష్యరాంధ్రుడుగను పేర్కొనబడినది. అంతేగాక 'వీరబాహుః' కి బదులుగ 'Veravakoo' దను పేరు గలదు. ఇక శేష, కూప సూప బ్రాహ్మణ బాలురు — చంద్రమతి 'మాధి'దేయుని కూతురుగను సావూన్ధి చెలికత్తెగను కల్పింపబడినది. ఈ నాటకమునకు మూలము - రంగపిళ్ళెచే వ్రాయబడిన హరిశ్చంద్ర నాటకమని తెలియుచున్నది. నాటకాంతమందు వీర వ్రాకుడు యమునిగను, కాలకండ 'అగ్ని దేవతగ'ను పేర్కొన బడెను దీనిని గూర్చి హెన్రీ వెల్స్ యిట్లు పేర్కొనెను.

---

1. Arichandra the Martyr of Truth : A Tamil Drama translated into English by Muthu Kumara Swamy Mudeliar 1863.

   Barrister A. Law of Lincoln's Inn, member of tho Margesty's Legislative Council of Ceylon, and member of the Royal Asiatic Society of Great Britain London.

   Smiths Elder and Co. 65 Cornill 1865

   ఈ గ్రంథము M. S. Krishna Murthy చిక్కడపల్లి వారి యొద్ద లభించినది.

   Introduction by Muthu Kumara Swamy. (Arichandra the Martyr of Truth.)

   Classical Drama of India, Henry. W. Wells Page 12. 86 Asia Publishing House London 1963.

"In the end this play becomes an extraordinary conjunction and synthesis of the natural and the abstract entertainment and edification the secular and divine. It is beyond doubt a major work of art."

తమిళ సాహిత్యములో ఎన్నియో నాటకములున్నను అనాడు తమిళ దేశములో హరిశ్చంద్ర నాటకము ప్రఖ్యాతి వహించినది. ఈ విషయమును గూర్చి ముత్తు కుమారస్వామి గారే యీ పీఠికలో పేర్కొనిరి.

Of all these Arichandra is held to be the most popular. The fate of the hero and heroine has again and again drawn tears from the crowds who so early congregate in all parts of Southern Indian and Tamil-Ceylon to witness its rspresentation.

ఈ నాటకమునందు ఇతర హరిశ్చంద్ర నాటకముల కంటె కొన్ని మార్పులు కన్పించు చున్నవి ఇందులో రోహిత శబ్దమునకు బదులుగ దేవ దాసుడు కలడు. చంద్రమతి తండ్రి 'కన్నమపురి రాజైన మాధిదేయునిగా' చెప్ప బడినది.

విశ్వామిత్రుని శిష్యులు శాలి, సిట్టగాను నక్షత్రకుడు కేవలము వార్తా హరునిగాను పేర్కొనెను. ఇందు మొదట హరిశ్చంద్రుడు చంద్రమతి వివాహ మాడుటతో కథా ప్రారంభము చేయబడి శృంగార రసము పోషింప బడినది. తదుపరి సామాన్య హరిశ్చంద్రుని నాటకములలో వలె ఇంద్ర సభా ఘట్టము, రాజ్యము గోల్పోవుట, కాశీని చేరుట మొదలగు కథ సాగింపబడినది. ఇందలి సత్య సంధతను గూర్చి ముత్తు స్వామి గారిట్లు పేర్కొనిరి.

'The whole gist of this play may be summed up into the words' "Better die than lie."

ఈ విధముగా హరిశ్చంద్రుని కథ ఆంగ్లము నందుకూడా నాటకముగా రచింపబడినది.

హరిశ్చంద్రోపాఖ్యానము- (నాటకము)

ఈ నాటకము ఆంగ్లభాషలో వ్రాయబడి యున్నది. ముందు వెనుక కాగితములు నష్టమగుటచే నాటకము పేరుగాని, కవి పేరుగాని, కాలము గాని ముద్రింపబడిన సంవత్సరము గాని తెలియుట లేదు. పీఠికకూడ మూడవ పుటనుండియే యున్నది. పీఠికయందు నాటక కథమాత్రయే వ్రాయబడినది. ఆరవ పేజీలో కథ ప్రారంభమై నూటముప్పది పేజీలు కలిగి యున్నది. అంతముకూడ అసంపూర్తిగానే యున్నది.

ఈ నాటకమునందు తెలుగు లిపిలో తెనుగు పద్యములు రెండు రాగ నామములతో వ్రాయబడి యున్నవి.

రాగము-సావేరి

"కుల శైలములు చలించిన
జలనిధు లింకిన దినకర చంద్రుల సన్మం!
డలములు ధరగూలిన ప్రా
రులు పలవాక్కీ విలాసులుగు గుణసదనా॥

రాగము — ఆనందభైరవి

"కనవుం దిను పసరములకు।
ననువులపై యాసజేయ నా సహజముగన్।
అసమత దూషిత మగునే।
వసుమతి జీవేచ్ఛ మృతికి వచ్చు సమమనన్॥

ఈ పద్యములే కాక నింవలి పాత్రలకు రామన్న, వెంకన్న, సూరన్న, సుబ్బన్న, గోపాలము, పెంటడు, గున్ని మొదలగు పేర్లుకూడ తెలుగు నామ వాచకములుగానే కనిపించు చున్నవి.

ఈ నాటకము తెలుగు హరిశ్చంద్ర నాటకములలోవలె ఇంద్రసభతో ప్రారంభము కాక వశిష్ఠ విశ్వామిత్రుల వాదోప వాదానంతరము విశ్వా

మిత్రుడు పశ్చాత్తాపమునంది వశిష్ఠాశ్రమము చేరి హరిశ్చంద్రుని సత్యమును గ్రహించి తాను వాదము విరమించుకొనుటకై వచ్చుటతో సంక్షేపించబడు జరిగినది. ఇది యాంగ్లేయ నాటకాను సరణి యగుటచే నిందు నాంది ప్రస్తావన విష్కంభాదులు కానరావు. మూడంకములు మాత్రము గలిగి రంగ విభజనము కలదు. ఇందలి సన్నివేశములు సగము అయోధ్యా నగర హరిశ్చంద్రుని భవనము నందును మిగిలినవి బెనారసు నందును కలవని ఈ నాటకమునందే చెప్పబడినది.

ఈ నాటకము నందలి మార్పులు.

ఈ నాటకమునందు పాత్రలలో, సన్నివేశములలో, కథా వస్తువులో మార్పు కనిపించుచున్నది.

(1) పేర్లలో మార్పు :- కాలకౌశికునికి బదులుగ కాలకంటుడు అను గౌరన కావ్యమునందలి లోహితాశ్వునకు బదులగ రోహితాశ్వ దనియును కలవు. రోహితాశ్వునకు చెలికాండ్రుగా రామన్న, సూరన్న, సుబ్బన్న పేర్లు పేర్కొనబడినవి. పింగళకుడు బెనారసు రాజుగాను, వీరబాహుని భార్య గున్నిగాను చెప్పబడినవి.

(2) సన్నివేశములలో మార్పు: —

తెలుగు నాటకములలో నెచ్చటను కానరాని విధముగ నిందు రంగ విభజనము జరుగుటయే గాక రంగములుకూడ తెలుగు నాటకము లందెచ్చటను లేని ప్రదేశములందు కల్పింప బడినవి.

వస్తువునందలి మార్పు : —

(1) హరిశ్చంద్రోపాఖ్యాన కావ్య నాటకాదులం దెచ్చటను చెప్పబడని విధముగ నిందు సింద్రసభలో హరిశ్చంద్రుని సత్యనియతిపై వశిష్ఠ విశ్వామిత్రులకు వాదోప వాదములు జరిగిన పిమ్మట విశ్వామిత్రుడు తన వాదము నుపసంహరించు కొనుటకై వశిష్ఠాశ్రమము చేరినట్లు చెప్పబడినది.

(2) హరిశ్చంద్రుడు కల గాంచినట్లు చెప్పబడిన విషయమిందు చంద్రమతియే కల గాంచెనని మార్చెను.

(3) మంత్రియగు సత్యకీర్తి హరిశ్చంద్ర మహారాజునకు తోడుగా వెళ్ళినటుల మార్చబడినది.

(4) తన కర్తవ్యము నెరవేర్చుకొనుటకై చంద్రమతిని కత్తితో వధించి తానుకూడ పొడుచుకొనుట చూచిన సత్యకీర్తి తానుకూడ కత్తితో పొడుచుకొని మరణించెనని మార్చబడినది.

(5) తుదకు వశిష్ఠ విశ్వామిత్రులు వచ్చి ప్రార్థింపగా నారాయణుడు ప్రత్యక్షమై వారినందరిని బ్రతికించెనని చెప్పి యంతము చేసెను.

ఇట్టిమార్పు లిందు చేయబడినను నది యతుకుల బొంతవలె నుండి కథాపటుత్వమునకు గాని. రస పోషణమునకు గాని దోహదము చేయలేదనియే చెప్పవచ్చును

ఏ హరిశ్చంద్రుని నాటకమునందును కానరాని విధముగ నిందు హరిశ్చంద్రునకు కాశ్మీరమునుండి వజ్ర వైఢూర్యములు, ఇంద్ర కుబేరులనుండి ంయధనరాసులు వచ్చుచుండెనని వర్ణింప బడినది. ఈ విషయములు కథావస్తువున కేమాత్రము గొప్పతన మాపాదింపక పోయినను ఇందలి సన్నివేశములు, సంభాషణములు ఆంగ్ల సంప్రదాయములను బోలియున్నవి.

వేద కాలమునుండి ప్రసిద్ధి వహించిన ఈ హరిశ్చంద్రుని కథ ఆంగ్లమున కూడ వ్రాయబడి యుండుట ఆ కథా వస్తువు ప్రాధాన్యతను చెప్పకయే చెప్పుచున్నది.

చంద్రమతి చరిత్రము[1] (పద్య కావ్యము)

కె. విశాలాక్షమ్మ 1914

ఈ పద్యకావ్యము కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి ప్రథమ పుత్రికయగు విశాలాక్షమ్మచే రచింపబడినది. ఇది యేకాశ్వాసము. శ్రీ వాసిరెడ్డి చంద్ర మౌళీశ్వర ప్రసాద బహద్దరు గారి కంకితము చేయబడినది. ఇది ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కథ ననుసరించి వ్రాయబడి చంద్రమతి వృత్తాంతము వర్ణింపబడిన తరువాత హరిశ్చంద్రుని వృత్తాంత మంతయు కూడా చక్కగా వర్ణింపబడినది. ప్రతిష్ఠాన పురమును పాలించు వీరునకు సునంద భార్య. వారికి చంద్రమతి జన్మించెను. ఆమెను వారు హరిశ్చంద్రుని కిచ్చి వివాహము చేయుదురు. తదుపరి విశ్వామిత్రునకు రాజ్యదానము చేయుట, అడవుల పాలగుట కాశీ చేరుట, తా మమ్ముడుబోవుట, చివరకు పరమేశ్వర సాక్షాత్కారమును గూడా చక్కగా నిందు వర్ణింపబడినవి.

ఈమె కావ్యమును గూర్చి శ్రీపాద కృష్ణమూర్తి గారిట్లు పేర్కొనిరి. దీనియందు కవితా విశేష మతిశయించి లేదు. ఇది లోకోపకారమని చెప్ప సాహసించను గాని సులభశైలి గలిగి సర్వజన సుబోధకముగా నున్నదని చెప్పుట కింతయును సంకోచించువాడను గాను.[2] ఇందలి పద్యములు మృదు పద సంయుతమై జటిలమైన సమాసములు లేక యొప్పినవి.

---

1. చంద్రమతి చరిత్రము (ప. 265. గౌతమీ పరిషత్ గ్రంథాలయము) కే. విశాలాక్షమ్మ, రాజమహేంద్రవరము, శ్రీ విద్యా నిలయ ముద్రాక్షర శాల యందు ముద్రితము. 1914 వెల. 0.4.0 31 పేజీలు గలవు.

2. చంద్రమతి చరిత్రము. విజ్ఞాపనము శ్రీపాద కృష్ణమూర్తి గారు (కె. విశాలాక్షమ్మ).

తే॥ వేద శాస్త్రముల్ చదివెను వేడ్కతోడ
ఘన పురాణముల్ మరియును గావ్యములను
సకల విద్యల గరిచె నా రాజ వరుఁడు
వాని బోలిన నృపతి యీ వసుధ లేడు[1]

ఆ॥ ఏడు ద్వీపములను నేలుచు వేడ్కతో
దా నయోధ్య రాజధానిఁ జేసి
ప్రజల నేలుచుండెఁ బ్రౌఢి మీఱంగను
రాజ సింహమైన రాసుతుండు.[2] పేజీ. 6

ఇందలి పద్యములేగాక వచనములు కూడ మృదువుగా సాగినవి. "ఈ విధముగా సత్యమే ధనమని రాజ్యంబు పరిపాలించు సత్యహరిశ్చంద్రునకు నన్నొసంగి వివాహముఁ జేయుమని చంద్రమతి ప్రార్థింప నుశీనర మహారాజు అత్యంత సంతోషంబు నొంది నీవు కోరినట్లే చేయుదునని [3] తెలిపెను.

ఈ విధముగా కథ కొనసాగినవి. కావ్యాంతమందు గద్య మిట్లు చెప్పబడినది. [4] "ఇది శ్రీకృష్ణ భారతాది మహా ప్రబంధ రచనా ధురంధరులు కవిరాజ బిరుదాంకితులునునగు శ్రీపాద' కృష్ణమూర్తి శాస్త్రిగారి ప్రథమ పుత్రిక యగు విశాలాక్షిచే రచింప బడిన చంద్రమతి చరిత్రంబు నందు సర్వంబు నేకాశ్వాసము."

---

1. చంద్రమతి చరిత్రము విశాలాక్షమ్మ పేజీ 6
2. చంద్రమతి చరిత్రము విశాలాక్షమ్మ పేజీ 6
3. చంద్రమతి చరిత్రము విశాలాక్షమ్మ పేజీ 6
4. చంద్రమతి చరిత్రము విశాలాక్షమ్మ పేజీ 31

హరిశ్చంద్ర విలాసము - ప్రబంధము

మారెళ్ళ సుబ్రాయ దాస కవి

ఇది రెండాశ్వాసముల గ్రంథము. ఈతడు అనసూయా విలాసము, జాహ్నవీ విలాసము, భద్రాద్రి క్షేత్ర మాహాత్మ్యము, గరుడాచల విలాసము మొదలగు కావ్యములను రచించినట్లు తెలియుచున్నది. ఈతని హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము పూర్వ కావ్యానుసరణీయమే కాని నూతనత్వ మేమియు ఇందు కానరాదు. వ్రాతప్రతి యగుటచే కొన్ని ఛందో భంగములు మొదలగునవి కాన వచ్చుచున్నవి.

పూర్వ హరిశ్చంద్ర చరిత్రము

తిరుపతి వేంకట కవులు

శ్రీ కొమండూరి అనంతాచార్యులవారి గద్య ప్రబంధము నందలి కథ ననుసరించి కొన్ని మార్పు లొనరించి దీనిని రచించినట్లు పీఠికలో వేంకట శాస్త్రిగారు పేర్కొనిరి. శ్రీ అనంతాచార్యులుచే వ్రాయబడిన గద్య గ్రంథము 1935 సం॥ స్కూలు ఫైనల్ పరీక్షలకు పాఠ్యగ్రంథమైనట్లు తెలియుచున్నది. ఈ కావ్యము చెళ్ళపిళ్ళవారి మిత్రులగు శ్రీ సోమిన కామేశ్వరరావు పంతులు గారి కంకిత మీయబడినది. ఈ కావ్య కృత్యాదిని సంస్కృత శ్లోకము కలదు.

హరిశ్చంద్ర విలాసము :- మారెళ్ళ సుబ్రాయ దాస కవి కాగితపు ప్రతి ఆంధ్రసారస్వత పరిషత్తు కాకినాడ 32 పేజీలు కలవు.

"ఈ పూర్వ హరిశ్చంద్ర చరిత్రమే పురాణమునందున్నదో నాకు తెలియదని పేర్కొనిరి. వీరు కాలక్షేపమునకై సుశీల, గోదేవి, శివభక్తి, పతివ్రత, ఆంధ్రస్కంధము, సౌభాగ్య కామేశ్వరి, మొదలగు రచన లొన రించినట్లిందలి పీఠికలో పేర్కొనిరి.[1]

ఇది యారాశ్వాసముల పద్య ప్రబంధము. ఆధునిక యుగమున వెల స్సిన కథా వస్తువునందును, ఛందో విషయమందును, వర్ణనా విధానమందును పూర్వ కావ్యములను బోలియున్నది. కాని వర్ణనా విధానము పూర్వ కావ్యము లను బోలినను నంగాంగ వర్ణనగాక నవీనత్వమును సంతరించినది. వీరి కాల మున ప్రత్యేకత నదియే. ఈ కావ్యమందు కథా వస్తు విషయముతో బాటు భారతమువలె ధర్మోపదేశముకూడ ప్రాధాన్యము వహించి యెడ నెడ కాన వచ్చుచున్నది.

ప్రథమాశ్వాసమునందు మునికుల చంద్రులు ముందరుదెంచు కలిం జూచి తలంచిన విషయ వర్ణనము కలదు. వారు రాబోవు ననర్థముల న్నిటిని విపులీకరించిరి. యజ్ఞ యాగాదులకు వినాశనము కలిగి బ్రాహ్మణాది కులము లందె నీచులు జన్మించి యధోగతి పాలుచేయుట మొదలగు వివిధ యరిష్టములు వర్ణింపబడినవి. ఈ వర్ణనమునందు కవి తన సమకాలీన సాంఘిక స్థితిని వర్ణించెనని నిందలి పద్యములు తెలుపుచున్నవి.

తే. గీ. "జన్నముల దాకఁ నెందుకు సంజకూడ
నూటికొక విప్రుఁడేని యానాటి వార్వ ।
డుండ దప్పుడు మడి మైల దండుగ యిది
యంచు సూద్రులవలెఁ డిందు రవనిసురులు ।

---

1. First Edition 1946 (Contd. from page 3.) 18-10-1970 నాడు మచిలీపట్టణంలోను జరిగిన ఉపన్యాసాలు). (ప్రచురణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు-4.)

1. పూర్వ హరిశ్చంద్రము. పీఠిక. పేజీ.1.

తే. గీ. స్నాన మొనరింత్రుగాక, ఆచారమునకుఁ
గాను ప్రొద్దుట యెక్కి పై కాలమందుఁ
జేతు, రుపనయనమ్ములు శిష్టసమ్మ
తములుగా నుండ, వుండు నత్సవముల నెడ-1

ఇవి శాస్త్రిగారి కాలమునందే జరుగు సంఘటనలు. వారి కాలమున బ్రాహ్మణ కులజులలో జరుగు యనాచారములకు రోసి వారిట్లు వ్రాసి యుందురు. ఈ వర్ణనానంతరము మునీశ్వరులు బ్రహ్మను సమీపించుట మొదలగు విషయము కలదు. తదుపరి హరిశ్చంద్రుడు, చంద్రమతి మహా త్యాగశీలురై దయా దాక్షిణ్యములలో మెలగుచుండ వారిరువురు పడిన కార కములు తెలుపుటకై వారి పూర్వ జన్మంబులిందు వివరింప బడినవి. పూర్వ లోహితుడను రాజును, కులకంధరమను రైతు కోడలును ప్రేమలో మునిగి సమస్తమును మరచియుండిరి. తదుపరి యామె కేదారేశ్వర వ్రతము నాచ రించెను. దాని ఫలితముచేత వారు చంద్రమతీ హరిశ్చంద్రులుగా నవతరి మెత్తిరి. హరిశ్చంద్రుడు త్రిశంకు మహారాజునకు జన్మించెను. కులకంధర శిబివంశజుడగు "జ్యోతిష్మతుండను" వానికి జన్మించినది. పురాణ గాథలలో హరిశ్చంద్రుని భార్య శైబ్యయని పేర్కొనబడినది. శిబి వంశజురాలగుట చేతనే శైబ్యయైనదని తలంపవచ్చును. చంద్రమతి దుష్టలగ్నమున జన్మించు టయే గాక దుష్ట నక్షత్రమున రజస్వలయగుటచే తండ్రి యామెను బ్రాహ్మణోపదేశముచే పేటికలోనుంచి నదీ గర్భమున వదలెను. తదుపరి మయూర బ్రహ్మచే గైకొనబడి కూతురుగా పెంచబడినది. ఈ కథానంతర మీ కావ్యమున చంద్రమతీ హరిశ్చంద్రుల వివాహ వర్ణనము సాగినది. తదుపరి వారు సంతానములేక వరుణదేవత ప్రసాదముచే లోహితుడను పుత్రుని గాంచుదురు. తదుపరి కథ యైతరేయ బ్రాహ్మణ కథ వర్ణింపబడినది. షష్ఠాశ్వాసమున కుబేర తనూజుండగు నలకూబరుండు తక్షక కుమారుని శిరంబు తెగవేయుటచే శాప యుక్తుండై లోహితాస్యునిగా జన్మించిన గాథ వర్ణింపబడినది. ఈ కథ

1. పూర్వ హరిశ్చంద్ర చరిత్రము ప్ర. ఆ. పేజీ. 9. పద్యం. 6.7.

తక్కెళ్ళపాటి లింగనామాత్యుని 'ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన' కథానుసరణ మైనను నిందు కొన్ని వృత్తాంతములు వదలబడినవి.

ఈ జంట కవుల వర్ణనా వైభవము సాటిలేనిది.

సీ॥ ఎపుడు చిత్తరువునం దెక్కింప నూహించె
నపుడె వింట నమర్చె నల్లెత్రాడు,
వార్తిం గైకొన వ్రేళ్ళ వామాక్షిచాప మ
న్మథుడు బాణముల నమర్చె వింట
ఫలకంబుపై రూపు వ్రాయంగ మొదలిడ
ములుకు లాకర్ణాంతమునకు లాగె
నొక్కింత దా వ్రాసెనో లేదో? యా లేమ
మదనుండు తూపులు వదలి కలచె

తే.గీ. పంచసాయక బాణ ప్రభగ్న హృదయ
యగుచు నత్తన్వి తా నే గవాక్షనుండె
నా గవాక్షకుడ్యమ్మున యందు నొక్క
చిత్రపటమయ్యె నేమింకఁ జెప్పఁగలదు.'

ఇందు కలకంధర నీలలోహితుని జూచిన పిమ్మట వానిపై మక్కువకు గురియై వానిని చిత్రపటమునందు లిఖింపదలచి తానే చిత్తరువుగ నిలబడిన దట. ఇట్లే కవి కల్పన చమత్కార భరిత ప్రబంధ కవుల వర్ణనలకు సాటియై యొప్పినది. ప్రబంధ కవుల జటిల సంస్కృత సమాసములు లేక తేట తెనుగు పదములలో నిది యాధునిక కవిత్వ ప్రభావములను సంతరించుకొని నది. తృతీయాంకమున చంద్రమతీ హరిశ్చంద్రుల యౌవన వర్ణన పోతన భాగవతమునందలి రుక్మిణీకృష్ణుల యవ్వన వర్ణనను తలంపునకు తెచ్చుచున్నది.

సీ. గతి మందగించె నక్కమలదళాక్షికి,
మందగించె నుష్మి మహీధవునకు

1. పూర్వ. హ. ప్ర. ద. ఆ. పేజీ 27. పద్య 112

సాటి విస్తరించె నక్కన్యకామణి రతి
 బాధలు పెరిగె భూనాథమణికి,
దీను దారిద్ర్యమ్ము గాంచె బాలికకు న
 కించనత్వం బాపరించె దంప్రి
కాలికాల యెడ నలు పతిశయించె లతాంగి
 కేలిక యశోమనం బెనసె నల్పు

తే. గీ. నాడునాటి కీవిధమున నాతి పుట్టు
పండిన దినమ్ము మొదలు భాగ్యంబు సుమ[illegible]
కతన దేనికి సందియం బతిశయింప
పొంతగి జాతక సాగతు లడుగ బుడిగె.[1]

ఈ వర్ణన రుక్మిణీ కృష్ణుల యవ్వన వర్ణనను చేయుంచుటచే [illegible]
ప్రాంశుత్వ గరిమ సుగ్గడించుచున్నది.[2]

ఈ కావ్యమందలి యాశ్వాసాంత గద్యములందు శ్రీ తిరుమల వేం[illegible]
[illegible]యులుగు పూర్వ హరిశ్చంద్ర చరిత్రమునందు ప్రథమాశ్వాస [illegible]

---

1. పూ. హ. చ్చం ఆ. పే 61. ప. 18.
2. భాగవత ద. స్కం. పే 233. ప 1689. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ. హైదరాబాదు. ప్రింటు 1964.
3. దేవకీసుతు కౌర్కు తీగెలు వీడంగ వెలదికి మైదీగె [illegible]
గమలనాభుని చిత్తకమలంబు వికసింపఁ గాంత నింతికి ముఖ[illegible]
 [illegible]
మధువిరోధికి లోన మదనాగ్ని పొడసూప చెలికిఁ జనుదోయి
 పొడవుసూపె
శౌరికి ధైర్యంబు సన్నమై డాయంగ జలజాక్షి మధ్యంబు సన్నమయ్యె
4. హరికిఁ బ్రేమబంధ మధికంబుగాఁ గేశబంధ మధికమగుచు బాల కమరె
బుద్ధ్నయనువలన బ్రీమదంబు సింగార నెలత యౌవనముచే [illegible]
 యుండె.

మాత్రమే వ్రాయబడినది. ఆశ్వాసాంత గద్యమునకు ముందు కృతిభర్త యగు కామేశ్వరరావును గూర్చి 'ఆశీర్వచన' మను పేరుతో నొక పద్యము వ్రాయబడినది. ఇందు నాతని గుణగణములు పొగడబడినవి కావా అంతమందు రెండు పద్యములలో ఫలశ్రుతి కూడ వర్ణింపబడినవి. ఈ విధముగా నీ కావ్యము పూర్వ లక్షణములతో నాధునిక కాలమున నాధునికత్వము నంతరించుకొనిన కావ్యమని చెప్పవచ్చును. ఆ కాలమున శతావధాన, అష్టావధానములు చేసి, పెను ప్రజల మన్ననలను చూరగొనుటయేగాక తోటి కవుల హృదయములు గుభిల్లుమన ప్రశస్తించే పారితోషికము లందుచుండిరి.

శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము

(ప్రబంధము)

రాయవరపు గవర్రాజు

ఇది యేడాశ్వాసముల గ్రంథము. ఈ కవి పద్దాది సుబ్బారాయుని ప్రోత్సాహముచే నీ కావ్యమును వ్రాసెనని పీఠికలో పేర్కొనినాడు. ఈ కావ్యము శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానమైనను గౌరన శంకర కవుల హరిశ్చంద్రోపాఖ్యానము ననుసరించియే రచింపబడినది.

ఈ కృతికి పీఠిక వ్రాయుచు జానపాటి పట్టాభి రామశాస్త్రిగారిట్లు పేర్కొనిరి.[1]

"ఈ కవి శంకర కవికృత హరిశ్చంద్రోపాఖ్యానమును మాతృకగా గొని రచించి యుండుట నందలి పోకడలన్నియు బోయియున్నాడు. నియ్యది ప్రౌఢమైన విషయము. విజ్ఞ తెలియంగక యుండలేదు. కావున నియ్యది ప్రాఙ్పాకములో ప్రౌఢమైన కావ్యమని చెప్పుచు నోతాదృశ, లోకోపకారక గ్రంథములను నింకను రచించుటకై యుక్కవిని ప్రోత్సహించుచున్నాను."

---

(1) శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము. పీఠిక.
జానపాటి పట్టాభిరామశాస్త్రి అభినవ సరస్వతీ పత్రికాధిపతి.

తిక్కన పోతనాదుల వలె కలగాంచెననియు నరుడు తండ్రిగాను కాన్పించి అచ్చ తెనుగు హరిశ్చంద్రోపాఖ్యానము వ్రాసిన సంతానము కలుగు నని తెలిపెననియు కలదు.

కావ్యారంభ మిట్లు గావింపబడినది.

చ॥ సిరి గడియించి తండ్రియను చెల్వున వేల్పయి యానె వ్రాయు న
ల్పురుడయి రాయపర్వు కొలువుంచెడు సంద్రపు జంపమానుపై
గరుసును వెన్నునిం గొలుచు కర్జము నత్తెము చీతకుంవగా
బరగిన వీర రాఘవుడు ప్రాపయి ప్రోవుత నన్ను నెప్పులున్

అని తండ్రియే వేల్పుగా నతడే తన్ను కాపాడుమని ప్రార్థించినాడు. అందులకే పోతనాదులవలె యే దేవతయు గాక తండ్రియే కలలో గాన్పించె నట్లు చెప్పినాడు.

ఇది శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానమైనను ఆటవెలది, తేటగీతి, సీసము మొదలగు పద్యములేగాక వృత్తము లన్నియు ఇందు వాడబడినవి. అయ్యనకోట పార్థసారథి సెట్టిగారిచే వ్రాయబడిన 'సత్య విజయము'ను హరిశ్చంద్రోపాఖ్యానము అచ్చ తెనుగున వ్రాయబడినది. వారు 1896 సం॥న వ్రాసిన గ్రంథమునకే వ్రాయబడినది. సుమారు అదే కాలమున నీ కావ్యము వెలువడినది.

రెండింటి యందును ద్వైతవన వర్ణనము తోడనే కథా ప్రారంభము గావించబడినది.

మ॥ సిరి చూల్మాదరి జోగిపండ్ల కిరవై జేజేల మేల్చెట్లతో
బుడుడే మ్రాకుల గూర్పు దెట్టుగరి తాల్మల్ వేల్ రౌదల్ సేయన
బ్బురమై యుంట నిజంట లొండొరుల చెల్మల్ గోరు బాల్పొంద్దచే
దకమై నేలను ద్వైత పోనడవి నుద్దిన్ గొప్పదై క్రాలెడిన్[1]

ఈ విధముగా గవ్రరాజు ముత్తెకంతో వర్ణింపగా పార్థసారథి సెట్టిగారు సీసములలో చమత్కారముగా వర్ణించిరి.

(1) శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము ప్ర. ఆ. 57 పద్యము పేజీ 18.

సీ॥ కమ్మ తెమ్మెరల వెన్కకు ముందరికి నూగు
    వలతి ప్రాకులబారు అలలు గాగ:
నచ్చటచ్చట గొమ్మలందు విచ్చిన పూల
    గుమురులు నురుగు మొత్తములు గాగ:
నెడ నెడ గుప్పలై పడిన పుప్పొడి చెంత
    నొసగెడి యిసుక తిన్నియలు గాగ
క్రొవ్విరి తేనియ గ్రోలి మ్రోనెడు తేంట్ల
    సందడి తరగల సద్దుగాగ
కరము జెలువారు తటిస్ని రాకన్నెపిండు
    నిగ్గు పగడంపు దోగెల జగ్గుగాగ
వనరి మున్నీటి సొబగొప్పు ద్వైతవనముఁ
    జొచ్చి జముపట్టి యటఁ నరిఁ బుచ్చుచుండ.[1]

ఈ విధముగా నీతిని వర్ణన కొనసాగినది. కవి తన బుద్ధి విశేషము ననుసరించి వర్ణనము సాగెంచును. ఇరువురును శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానములేఁ వ్రాసినను గవర్రాజుగారు శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానమనగా పార్థసారథి సెట్టిగారు "సత్య విజయ" మను పేరుతో "అచ్చతెనుగు కావ్యమని పేర్కొనిరి. శుద్ధాంధ్రమైనను చక్కని వర్ణనముంతో నొప్పియున్నది.

తే॥ అట్టి కొలనుల లోపల నన్నిదెసల।
బసిడి మెట్టులు గట్లపై వరలు చిన్ని
గుబురు మ్రాకులు నీటిపై గొన బుకల్వ
గములు తామర పూల్గల గ్రాలు నొకటి ॥[2]
అనుచు ధర్మరాజునకు వర్ణించెను.

---

1. సత్య విజయము.
   అయ్యన్నకోట పార్థసారథిసెట్టి. ప్ర. ఆ. పద్యం. 36
2. శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము. రాయవరపు. ప్ర. ఆ. 60 పద్యం.

ఈ విధముగా నీ కావ్యము మనోరంజకముగా వర్ణింపబడినది. కావ్యాంతమందు గద్యములో జగదాంబ కటాక్షము చేతనే నీ స్థితికి వచ్చితినని పేర్కొనినాడు.

గద్య:- "ఇది శ్రీమజ్జగదాంబ కరుణా కటాక్ష సంపాదిత కవితా ప్రౌఢ సంజనిత గద్య పద్యాత్మక సంతుష్ట పాళీ సంసేవిత శ్రీ జగన్నాథ పాదారవిందాలంకృత మస్తః పద్మ శ్రీమద్గౌతమసగోత్ర పవిత్ర రాయపర వంశ కలశార్ణవ సంపూర్ణ తారా కళత్ర పీతరాఘవ పుత్ర వెంకమాంబ గర్భశుక్తి స్వాతీ శంబర సూత్ర శ్రీ జగన్నాథ శతకాది శుద్ధాంధ్ర రచనా బంధుర చరిత్ర గౌరినామ ప్రణీతంబైన శుద్ధాంధ్ర హరిశ్చంద్ర చరిత్రంబునందు పంచమాశ్వాసము"ని సర్వాను నిందు పేర్కొనినాడు.

ఈ విధముగా నీ శుద్ధాంధ్ర హరిశ్చంద్ర కావ్యములు రెండును తెలుగు సాహిత్యమున విశేషముగ వెలసినవి.

సత్య విజయము
అచ్చ తెనుగు హరిశ్చంద్రోపాఖ్యానము
అయ్యనకోట పార్థసారథిసెట్టి, నెల్లూరు[1]

అయ్యనకోట పార్థసారథి సెట్టి నెల్లూరు వాస్తవ్యులు. కుమ్మర కులమున 1864 వ సం॥న జన్మించెను. తిరుమలయ్య, లక్ష్మమ్మలు వీరి తల్లి దండ్రులు. వీ రయ్యనకోట గ్రామ నివాసులగుటచే నది వంశ నామముగా నిలచినదని తెలియుచున్నది. వీరి అన్న రామస్వామి. వీరు రామలక్ష్మణుల వలె నన్యోన్య ప్రేమానురాగములతో నుండెడి వారట.[2] సత్యవిజయము

1. సత్యవిజయము. అచ్చతెనుగు హరిశ్చంద్రోపాఖ్యానము. వ్రాతగాడు అయ్యనకోట పార్థసారథి సెట్టి. సరిజేసి అచ్చొత్తించినది. మురుపూరు కోదండ రామరెడ్డి తొలి అచ్చు 1896. మలిది. 1968.
2. సత్యవిజయము. మున్నుడి. మురుపూరి కోదండ రామిరెడ్డి.

కృష్ణదేవరాయల పెనుగొండలో 1896 వ సంవత్సరము మన్మథ పుష్య బహుళ త్రయోదశినాడు పూర్తిచేసిన ట్లీ కావ్యముననే పార్థసారథిగారు వ్రాసిరి[1] ఈతడీ కావ్యమునేగాక, 1.కుమారశతకము (1909) 2. కుమారనీతి రత్నావళి (1909) 3 శ్రీ నమ్మాళ్వారుల వైభవము (వచనము) (1910) వ్రాసి వాడుకలో నున్నవి. ఇందు కుమారశతకము ప్రాథమిక పాఠశాలలలో ఆనాడు ప్రచారములో నుండినట్లు తెలియుచున్నది.

ఇవిగాక ముద్రింపబడి దొరకని కావ్యములు.

1. ప్రసన్న జన శిరోభూషణము
2. శ్రీమన్నాద మునీంద్ర చరిత్ర
3. యమునాచార్య ప్రభావము
4. రామానుజ విజయము
5. పుత్రీహితచేడిది

మొదలగునవి కలవని తెలియుచున్నది.

పార్థసారథి సెట్టిగారి పాండిత్య వైభవము గొనియాడదగినది. అచ్చ తెనుగున వ్రాయబడిన నీ కథ మహా ప్రబంధముగా తీర్చిదిద్దబడుట విశేషము.

ఈ కావ్యమును బెజవాడ గోపాలరెడ్డిగారి షష్ట్యబ్ద పూర్తి ఉత్సవ శుభ దినమున (జననము 5 ఆగష్టు 1907) నెల్లూరి కవితల్లజుడు వ్రాసిన యీ మధుర కావ్యము ఒక పూజా సుమముగ ముద్రింపబడినదని కోదండరామిరెడ్డి గారు పేర్కొనిరి.[2] పార్థసారథి సెట్టిగారి జీవిత చరిత్ర యంతయు నిందు వ్రాయబడినది. వీరనారోగ్యముచే బాధపడుచు మరియొక ప్రక్క ననేక ఋణములను బడుచు నీ మహా ప్రబంధమును తీర్చిదిద్దిరి. వీరు కవులేగాక మందులనుకూడ తయారు చేయుచుండెడి వారట.

(1) చర్మరోగ నివారిణి (2) జ్వరహారిణి (3) నేత్రఘృతము (4) కఫ కాసహారిణి (5) శిశుసంజీవిని మొదలగునవి వీరు స్వయముగా జేసిన మందులుగా తెలియుచున్నవి.

---

1. సత్యవిజయము. ఆ. 5. పద్యం. 304.
2. సత్యవిజయము- మున్నుడి.

ఈ గ్రంథము 1904, 1906 సంవత్సరములలో బి. ఎ. కి పాఠ్య గ్రంధముగా నుండెడిదట.[1] ఒక అచ్చతెనుగు కావ్యము స్వరాజ్యము రాక పూర్వము బి. ఎ. కి పాఠ్యగ్రంథముగా నుండుట కావ్య ప్రాధాన్యమును చెప్పకయే చెప్పుచున్నది. ఆ కాలమున వేదం వేంకట రాయశాస్త్రిగారు వీరి రచనను ఎంతయో మెచ్చుకొనుచు వాడుక మాత్రముగానున్న శుద్ధాంధ్రము వీరి కావ్యమున తీర్చిదిద్దబడినదని పేర్కొనిరి.[2] వీరుగాక యనేకులు పండితులు, పత్రికలు ఆ కాలమున వీరి కావ్యమును పొగడుచు వ్రాసిరి.

సత్యవిజయము యెదాశ్వాసముల కావ్యము.

వీరచ్చ తెనుగు కబ్బముగా హరిశ్చంద్రుని కథను తీర్చి దిద్దినను "సత్య విజయము" నామమును మాత్రము మార్చకుండు టెందులకో తెలియదు. కావ్య నామము కూడ యచ్చతెనుగున నుండినచో మరింత శోభ నిచ్చెడిది.

నెల్లూరు వాస్తవ్యుడైన నీతడు నెల్లూరు కావ్యమని పేరుపొందిన శంకర కవి కావ్యము ననుసరించి తన కబ్బమును వ్రాసెను.

ఇది అచ్చతెనుగు కావ్యమేగాక నిర్వచన కావ్యమని కూడ చెప్ప వచ్చును. ప్రబంధము మాదిరి కావ్యములో సమస్త విషయములు నెలకొని నను ప్రథమాంక, పంచమాంకాంతమం దనగా కావ్యాంతమందు మాత్రమే గద్యములు కలవు. ఇవిగాక మరియు అని మాత్రమే చతుర్థాశ్వాసములో

---

1. సత్యవిజయము. మున్నుడి.

2 "I am extremely happy to say with confidence that your work is sweet and readable; possesses much poetical merit, exhibits good taste and highly re-pays perusal. The restriction of "Suddhandhra"— A very unhappy one in the case of other writers generally one which is held up as an excuse for all shortcomings, is in your case under perfect and admirable controle.

Yours truly,
Vedam Venkataraya Sastry,
Senior Sanskrit Pandit,
Christian College, Madras.

4, Mallikeswara Koil Street,
Madras
24th September, 1897.

కలదు.[1] ఇందు వంశమును తన తల్లి, దండ్రులను, తన గురువును పేర్కొనుటయేగాక తాను నీలకంఠేశ్వర వరప్రసాదుడనని పేర్కొనెను.[1] "ఇది శ్రీ నీలకంఠేశ్వరాభిధ పరమేశ్వర వరప్రసాద సంభూత సకల కలాకుశల, కులాలకుల పారావార కళానిధి మండల మండన నాయమానోర్వీ మండలాఖండ సత్కీర్తి విభవమండిత గుండయశ్రేష్ఠి నామార్యకుల సంజాత శ్రీమద్వైష్ణవ సిద్ధాంతోద్ధార కాద్దంకి తిరుమల తాతాచార్య వర్య శిష్య ప్రశిష్య, వశిష్ఠ గోత్రోద్భవ, అయ్యనకోటి తిరుమల శ్రేష్ఠి తనూభవ, ఆంగ్లేయ భైషజ్య కర్మ చాతుర్యధౌరేయ, సరస కవితా నికాయ విద్వజ్జన విధేయ, పార్థసారధి శ్రేష్ఠి నామధేయ ప్రణీతంబైన శుద్ధాంధ్ర నిర్వచన కావ్యంబున—

అని వ్రాసినాడు. ఇందు మాత్రము అచ్చ తెనుగును గాక తత్సమములతో గూర్చెను. కావ్యాంతమందు తాను కావ్యమును వ్రాసిన తేదీని కూడా పేర్కొనెను.[2]

తెనుగు ఛందమగు ద్విపదలో వ్రాసిన శివకవియగు గౌరన కావ్యమును కూడ నీ శివభక్తు డనుకరించెను. గౌరన హరిశ్చంద్ర కావ్యమువలెనె సామెతలు, జాతీయములు నెంతో సహజముగా, రమ్యముగా నుపయోగించెను.

తెనుగు కవుల వలెనె నీతడు కూడ కావ్యమును "సిరియు" నని ప్రారంభము చేసెను. "పెరుమాళ్ళ బత్తి" యని నెనిమిది పద్యములలో దేవతా స్తుతి గావించెను. ఇందు పెరుమాళ్ళు, లచ్చి, పార్వతి, సరస్వతి, వినాయకాదుల స్తుతి కలదు. తదుపరి గురువులగు రామానుజాచార్యుని, అద్దంకి తాతయార్యులను, షిన్కి సాహెబును, నందిరాజు వీరరాజును స్తుతించెను. తదుపరి కవుల పొగడ్తలో

"మున్ను దెనుంగుగ యీసరి
మిన్నల నన్నయ, నెఱ్ఱన్న మేటిట్లీన తీ

---

1. సత్యవిజయము. చతు. ఆ. సీ. 120 "మరియు" 61.
2. సత్య. పం. పౌ. 202. పు. 307

క్కన్నను సోమనఁ దెలగన
నన్నువ మొల్లమ్మఁ దిమ్మయన్ మది దలఁతున్"[1]
అని పూర్వ కవులను స్తుతించెను.

వీరిని గాక తన కులమున జన్మించిన మొల్లను కందుకూరి వీరేశలింగము పంతులుగారిని పార్వతీశ్వరశాస్త్రిని, వేంకటరత్నశర్మను తన కయిత తీరిచి దిద్దిన కూరత్తాళ్వారును తలంచెను.

ఈ కవి తన వినయ సంపద నీవిధముగ తన కావ్యమున తెలియ బరచెను

తే. రబ్బ మొనరింపు నేర్పు నా కడను లేమి
తెలిసి తెలిసియు బొరకొంటి దీని కేను;[2]
తన యుద్ధ నౌర్వతనమేమియు లేదని తెలి
సియు కావ్యప్రారంభము చేయ సాహసించితి"

నని పేర్కొనినాడు. నిండుకుండ యెప్పుడును తొణకదుకదా! తదుపరి కవి వంశ వర్ణనము మొదలగునవి కావింపబడినవి. కథా ప్రారంభము గౌరనాదుల కావ్యములలోవలెనె ద్వైతవనమున నున్న ధర్మరాజాదులకు తటిసి మృకండుని పట్టి హరిశ్చంద్రుని వృత్తాంతము చెప్పుచున్నట్లు వర్ణింపబడినది. ఇందు వన వర్ణనమును బోలి ప్రౌఢముగ రమణీయమై యొప్పినది.

సీ. కమ్మతెమ్మెరల వెన్కకు ముందటికి నూగు
నలతిఁ ద్రాకుల బారు లలలుగాగ

1. సత్యవిజ.ప్ర.ఆ. పేజీ. 7. పద్యం. 13
తెలగున-అచ్చ తెనుగున యయాతి చరిత్ర వ్రాసిన పొన్నికంటి తెలగ నార్యుడు. గోలకొండ కుతుబుషాలలో మూడవవాడు - ఆంధ్ర భాషా పోషకుడు అయిన మల్కిభరాముని సామంత నవాబు అయిన అమిన్ ఖానునికి తాను వ్రాసిన యయాతి చరిత్రను తెలగనార్యుడు అంకిత మిచ్చినాడు. (1550-1581—ఇభరాముని కాలము).

2. సత్య.ప్ర.ఆ. పేజీ 4. పద్యం. 18.

నచ్చుటచ్చటఁ గొమ్మలందు విచ్చిన పూల
గుములు సురుగు మొత్తములుగాగ
నెడనెడఁ గుప్పలై పడిన పుప్పొడి చెంత
నెసగెడి యిసుక తిన్నియలు గాఁగ :
క్రొవ్విరి తేనియల్ గ్రోలిఁ మోపెడు తేంట్ల
సందడి తరగల సద్దుగాగ :
కరముఁ జెలువారు తలిసి రాకన్నెపిండు
నిగ్గు పగడంపు దీగెల జగ్గుగాగః
దనరె, మున్నీటి సొబగొప్పు ద్వైతవనముఁ
జొచ్చి, జము పట్టి యట దఱి బుచ్చుమండ.[1]"

ఈవిధముగ నిందు రూపకాతిశయోక్తులను జోడించి ఎంతో రమ్యముగా వనమును వనముతో ననగా మున్నీటితో పోల్చి చెప్పెను. తదుపరయోధ్యా నగర వర్ణనము కావింపబడినది.

క. పుడమికిఁ బాపట బొట్టై
యెడపక ముగితి నిడుపోర్కి నేదిత దొరిద్రై
కడలి వెలందికి నీడన
బడు సరయువు దరి, నయోధ్య పరగు జగానన్.[2]

పుడమికి బాపట బొట్టుగా సరయూ నదీ తీరములో నున్నదని చెప్పెను. ఈతని వర్ణన లన్నియు గౌరన, శంకర కవి హరిశ్చందోపాఖ్యానమును బోలి వర్ణించెను. తదుపరి హరిశ్చందుని వర్ణనమును నందును ప్రబంధ వర్ణనమును బోలి చెప్పెను. ఈ వర్ణనలు నుపమానములు యచ్చ తెనుగు కావ్యమున వెలయుట నాతని పాండితీ గరిమను చాటు చున్నది. ఇందుని పేరోలగమున వశిష్ఠ విశ్వామిత్రుల వాదన మూలముననే హరిశ్చందుడు సత్య పరీక్షకు గురియయ్యెనని నీ కావ్యము కూడ చెప్పినది. సత్య విజయ కావ్యము నందు పూర్వ కవుల హరిశ్చంద్ర కావ్యములను బోలి కథా వస్తువు

1. సత్య వి. ప్ర.పద్య. పేజీ 7 పద్యం. 36.
2. సత్య. ప్ర. ఆ. పేజీ. 9. ప. 44

చెప్పబడినను నిందు పాత్రలు తీర్చి దిద్దబడినది. సంభాషణలు కూడ యర్థ వంతమై యొప్పినవి.

ఇంద్రుని పేరోలగమున విశ్వామిత్రుడు వశిష్ఠునితో

గీ॥ రాచవారేడ ? నిజమేడ ? త్రాచులకును
మేలు గొన ముండునే ? నీవు మిక్కుటముగ
దెలిసి నట్టుల వేల్పు రాదిట్ట మ్రోల
జిగురునకుఁ జేవ యిడుమాడ్కిఁ జెప్పెదింత.[1]

నని రాజులను త్రాచుపాములలో బోల్చి చక్కగా చెప్పెను.

ఇందు చంద్రమతి పాత్ర చక్కగా తీర్చి దిద్దబడినది. భర్త కళ గాంచి బెదురు నపుడు సహధర్మ చారిణియైన చంద్రమతి

చ. అని వినిపింపఁ జంద్రమతి యంగద గుందియుఁ బైకి దిట్టమున్
గని మది దీనికింత వగఁ గందగ నేటికి మేటిజేడ ? నె
క్కొనిన కంది వంత లవి గూలుఁ పదంపడి నిండు పేరిమిన్
గనియెద; నెట్టులన్నఁ గల గల్గిన చందము విన్నవించదన్.[2]

అని మనసున భయపడుచున్నను ధైర్యము నటించి భర్త నోదార్చుటకు ప్రయ త్నించెనని పేర్కొనినాడు. ఇది యెంతయో ఉచితమైన విషయమని చెప్ప వచ్చును. భర్తకు భార్యయే తోడు. ఒంటరిగనుండి కలతనొందిన భర్తకు నామెయే అండ. అతనికి ధైర్యము చెప్పవలసిన బాధ్యత నామెపై యున్నది. అందులకై అంతరంగమందు నామె భయపడుచున్నను భర్తకు ధైర్యము జెప్ప నవలంబించినది. మరియు నీమె తన చేతి కడియము దీసి ముమ్మారు దిగదుడిచి వైచినదట. మహారాణిగా నాటి యాచారమును తెలియ చెప్పెను. అరణ్యమున హరిశ్చంద్రుడు మృగమును జూచి వెంబడించి రిక్తహస్తుడై తిరిగివచ్చునప్పుడు కూడ దూరదృష్టిగల చంద్రమతి యది విశ్వామిత్రుని మాయయని గ్రహించి భర్తకు దెలిపినది.

1. సత్య.ప్ర.ఆ.
2. సత్య.ద్వి.ఆ.పేజీ 49.పద్యం.95.

ఉ. ఎక్కడి వేట? జింకకొదమ మెక్కడ? యీనేడ మాల వాలుగం
డ్లెక్కడ? చూడఁ జూడ, మది కెక్కుడు నక్కజమయ్యె! వెండి యీ
చక్కదనంబు మాలెతల చందమె కాపెది గాధి పట్టి నే
ర్పక్కట! యెజ్జలన్న నుడినాదిఁ బొలంగితి, మచ్చె బన్నముల్![1]

మాయా మృగమును మాలెతల జక్కదనమును నిశితముగా పరిశీలించిన చంద్రమతి విశ్వామిత్రుని మాయ యేమోనని తలంచుట నామె నిశిత దృష్టిని న్యాయ పరిశీలనను తెలుపుచున్నది.

మాలెతలను హరిశ్చంద్రుడు నిరాకరించి కొట్టి పంప వారు మదన తాపమును భరింపలేక కొట్టించెనని కోపముతో "ఈ గోడు నిన్నుఁ గట్టి గుడుపక పోదు పో కటిక"[2] యనుచు పలుకుట రాబోవు హరిశ్చంద్రుని కష్టములను తెలుపుచున్నవని చెప్పవచ్చును.

విశ్వామిత్రుడు కోపముతో భగభగ లాడుచు వచ్చి తన మాల కూతుండ్లను వివాహమాడుమని కోర హరిశ్చంద్రుడు నిరాకరించెను. తిరిగి సమాధాన మీయ వలసిన బాధ్యత రాజుపై నుండె: శాంతిమంతుడును, సత్య శీలుడైన హరిశ్చంద్రుడు వెంటనే కాదనలేదు. ముని కోప మతనికి బాగుగా తెలియును. కాని తన ఏకపత్నీ వ్రతమునకు భంగము వాటిల్లరాదు. కోపించిన ముని ఏదైన చేయ గలడు. అందులకే అతనిని సమాధాన పరచుటకు ప్రయత్నించెను. తన వంశకీర్తిని తన నియమమును. మునికి దెలిపి తనకు మాలెతలను ముట్టుట ధర్మము కాదని మాత్రమే దెలుపుచు నెంతయో చక్కగా సమాధాన మిచ్చెను.

గీ. పాలవంటి కొలంబును నేలఁ గలిపి
పాటి పెంపది తొడిఁపడ నేటఁ బుచ్చి
యంటఁగా దాని యిమ్మాల యన్నదోయిఁ
గైకొనుట యెట్లు తగవగు నాకు? ననుడు.[3]

1. సత్య. ద్వి. పేజీ. 64. పద్యం 180.
2. సత్య. ద్వి. పే. 65. పద్యం 182
3. సత్య. ద్వి. పే. 69 పద్యం. 211

తనకు నిష్టము లేదని తెలుపక తగవు కాదని మాత్రమే తెలిపెను. ధీరు డెప్పుడును నిట్లే పలుకును. తన గాంభీర్యమును, సత్యనియతిని నొక్కమాటలో తెలిపెను.

ఇందు రసపోషణము ఎంతో సహజముగా జరిగినది. హరిశ్చంద్రుడు రాజ్యముతోపాటు ప్రజలనుగూడ విశ్వామిత్రున కప్పగించు పట్టులను, చంద్రమతిని, కుమారుని కాలకౌశికున కమ్మినపుడును, లోహితాస్యుడు పాముకాటుచే మరణించినపు డాతల్లి శోకించిన విధమును మృతశిశువును జూచిన హరిశ్చంద్రుని శోకమును మన గుండెలను పిండిజేయును.

క. నేలం దడవుచుఁ బాకుచు
వాలుం గనుదోయి నీరు వఱద కొనన్ లో
జాలి మునుంగుచు, దోలుచు
హాలెము నసరంది, లోహితాస్యా యనుచున్[1]

చంద్రమతి పరిపరి విధముల కుందుచుండ ఆమె యజమానురాలు నిందించుచు ఇంటిలోని ఊడిగమంతయు చేసికొని వెడలుమన ఆ తల్లి తన దుఃఖము నెట్లు దాచుకొనెనో ఎవ్వరును నూహింప జాలరు.

అర్ధరాత్రమున తనయునుని వెదకుకొనుచు కాననమున కేగి కాలికి దగిలిన శవమును తనయునిదిగా నెఱింగినప్పు డామె బాహ్య ప్రపంచమును మఱచినది. తన యింటి దీప మారిపోయినది. దుఃఖమును పట్టలేక విలపించినది. ఇచ్చట నీ కవి వర్ణన పతాక స్థానము నంటినది.

క. పడి, మైమరచి యొకించుక
పడికిన్ దెలివొంది, ఱిచ్చవడి, కొమరునిపైఁ
బడి, మోము మోముఁ జేరిచి
తడవుచు, నెద మోదుకొనుచు, దల్లడ పడుచున్.[2]

నామె విలపించినది. కొంచెము తెలివినందిన నామె వాని రాజరికము తలచి విలపించినది.

1. సత్య పంచమి. పేజి 162. పద్యం 68.
2. సత్య పం. ఆ. పేజి. 167. పద్యం. 98

క. పట్టీ, పట్టములేలన్
బుట్టియు నీ విట్టు లడవిఁ బుట్టల బడుకున్
గుట్టలఁ బడ నీ నుదుటన్
గట్టిఁడి యల నలువ యెట్లుగా వ్రాసెనయో![1]

రాజ్యపాలనము చేయవలసిన సుతుడు నిట్లు కారడవిలో దిక్కులేక చని పోయెనని విలపించినది. అందులకే "తానోటి తలంచ దైవమొకటి జేయునని" సమాధాన పరచుకొన ప్రయత్నించినది.

అటులనే భార్యా పుత్రులను కాటికాపరియైన హరిశ్చంద్రుడు గుర్తించి నపుడు కొడుకు శవముపై బడి శోకము పట్టజాలక యొడలు తెలియక విల పించెను. ఇచ్చట పార్థసారథి సెట్టిగా రెంతయో సహజముగ వర్ణించిరి.

గీ. కొడుకుపై వ్రాలి, పదఁపడి గ్రుచ్చియెత్తి
కొంచు నక్కునఁ జెక్కునఁ గూర్మిఁ జేర్చి
మోము మోమున గడియించి మున్మరించు,
నడలున దొరంగు కన్నీరు జడిగొనంగ.[2]

ఎన్నో దినములకు కలసిన కుమారుడు, ఏకైక పుత్రుడు అందున చచ్చి పడి యున్న బాలుడు, వాని నెట్లు తనివిదీరఁ గౌగలించుకొనెనో ఇందు కళ్ళకు కట్టి నట్లు వర్ణించెను.

చంద్రమతికి దొంగతన మంటకట్టి రాజభటులు లాగుకొని పోవునపుడు జూచిన జనుల పల్కులు సహజముగ నున్నవి. కొందరు

గీ॥ "పుట్టి బుద్ధి యెరిగి యిట్టి తెక్కలికత్తె
నెందుఁ గనియు వినియు నెరుగమమ్మ!
పుడమి రాను రాను ముందెట్టి వింతలు
గొజలునొక్కొ యనగఁ గొంద రందు[3]

1. సత్య. పం. ఆ. పేజి. 169. పద్యం 110
2. సత్యవిజ. పం. ఆ. పే. 177 ప. 156.
3. సత్య. పంచ. ప. 202.

గీ॥ "ఇన్నినాళ్లు వోలె నిఁకముందు నోయమ్మ
చంటిబిడ్డ లక్కనంట మనకు
నాదమరచి కూరుకంటంగ దగదమ్మ!'[1]
యనుచుండ మరికొందరు

గీ॥ "ఇంత కాముకలేని యీ నాల్క వేయి తె
ఱంగులాడుఁ: నిజమెఱుంగఁగఁ గలమె?[2]

అని అనేక విధములుగ జనుల పలుకులను సహజముగ వర్ణించెను. ఏ కాల మందైన అన్నిరకముల జనులుండుట సహజమే కదా! అందులకే పుఱ్ఱెకోబుద్ధి జిహ్వకో రుచి యన్నారు!

వీరి కావ్యమునందు వర్ణన ప్రాధాన్యమును వహించినను నిది వస్తు వర్ణనమని చెప్పవచ్చును. అనగా వర్ణనముతో పాటు కథా గమనము ప్రాధాన్యము వహించియున్నది.

హరిశ్చంద్రుడు వేటకేగునపుడు సేద్యపు తీరు నెంతయో చక్కగా సహజముగ వర్ణించెను.

సీ. వరి కయ్యలకు నీళ్లు వాఱించి, కొలదిగఁ
గలబెట్టి మడకలఁ గట్టువారిఁ
గనిమ లేర్పరచి చిక్కగ నాకు నెరువులఁ
దొ్రక్కి, వెంబడి మాను దోలువారి
చిత్తపైరొక యింత యెత్తు వొ్రదినిఁ గన్న,
వేరు వంగలు పెఱదీయు వారి
విరిచి బోటుల పైరు వెలితి పట్టుల నెల్ల
నాటుకొన న్నాఱు నాటు వారి,
బండగాఁ గోసి కట్టలఁ బన్ని తెచ్చి
కళ్ళములఁగొట్టి బంతుల గట్టఁజేసి
గడ్డి దొ్రక్కించి, వడ్లురాఁ గాంచు వారిఁ
గని హరిశ్చంద్రుఁ డవ్వలఁ జనుచుదొ్రవ॥[3]

---

1. సత్యా. పంచ. ప. 205.
2. ,, ,, ప. 212.
3. సత్యా. ద్వి. ప. 15. పేజీ. ౩౯.

నాతడు వివిధములగు పంట పొలములను గూడ చూచినట్లు నందు అనేకము లగు పంటభూములను పేర్కొనెను.

చ. ఉలవలు గొజ్జలున్ బెసలు నుద్దులు నూవులుఁ గంది ప్రత్తి స
జ్జలు నలసందులన్ సెనగ, చామలు మున్నగు మెట్టపంటలన్'

హరిశ్చంద్రుడు చూచెనని వర్ణించెను. వేటకేగునపుడు పురము దాటి పోవలయును. అప్పుడు కాననము చేరువరకు నుండునవి పొలములేకదా!

"ఇంతియే గాక అతడు 'సంజకెంజిగులు"ను 'రిక్కబాలు' ను, 'నెల పొడుపు' ను 'వేగు'ను 'పొద్దుపొడుపు'ను 'భాస్కర విలసితము'ను మొదలగు వాని నెంతో సహజ సుందరముగ వర్ణించెను.

ఇతర కవుల పోకడలు :- ఈ కవిగారు సత్యవిజయ కావ్యమున గౌరన, శంకరకవి, హరిశ్చంద్రుని కావ్యములనే గాక యితర కవుల కావ్యపు పద్యముల ననుసరించి సత్యవిజయములో పద్యములను గూర్చెను. ఆధునిక యుగమువారైనను నా సంధికాలములో కవులు ఛందమునకు, వస్తువునకు, వర్ణనకు, ప్రాధాన్య మిచ్చుటయేగాక ప్రబంధ ఫక్కిలో కావ్యమును సంత రించిరి. ఇట్టివారిలో వీరు మొదటివారు. అందుచే పాత కవుల పోకడలను తాను మెచ్చిన వానిని తన కావ్యములో ప్రవేశపెట్టెను. దీనిని బట్టి నీతని పాండితీ ప్రకర్షతో పాటు నీతడు ఇతర కవుల కృతుల నెంత విమర్శనా దృష్టితో గైకొనుచున్నాడో తెలియగలదు. శంకరకవి, గౌరన కావ్యము నందలి విషయములు, వర్ణనలు వీరి కావ్యమునం దంతటను ప్రతిబింబించినవి. చివరకు "అకటా! చేరెడు నేలకుం దగడె" అన్న పద్యముకూడ

మ. అలవున్ బేరిమి నేడు సందములు మేరై మీఱు, మాడెంపు దు
న్నెలు గోల్వన్, దమసౌసకంపు మగజా నిద్దంపుఁ గొడాలు ది
గ్గులు నివ్వాళులు హజ్జదోయి కొసగన్ గాల్వైలరిన్ గ్రాలురా!
నెలపూఁ బట్టికి నేల చేరె దకటా! నేడిందు లేదయ్యెనే ?[2]

అన్న పద్యముగా మారినది.

1. సత్య. ద్వి. ప. 16 పేజీ 36.
2. సత్య. పం. పద్యం. పద్యం. 140

అటులనే తిక్కన "నుతజల పూరితంబులగు నూతులు వేయిటి కంటె" యన్న పద్యము

సీ. కొమరారు నీటి పల్లములు నూఱిటి కంటె,
విరివి ద్రవ్వెన యొక్క వెంచ మేలు;
విరివి ద్రవ్వెన వెంచ లరయ నూఱిటి కంటె,
నడిపింప నొక్క జన్నంబు మేలు;
నడిపింప గలుగు జన్నములు నూఱిటి కంటె,
కొలముఁ బ్రోచెడి నొక్క కొడుకు మేలు;
కొలము బ్రోచెడి వేయి కొడుకుల కంటెను
నిలువరంబగు నొక్క పలుకు మేలు;
సరవి నూఱాఱు వార్వంపు జన్నములను
నిక్కవంబును ద్రాసున నిలిపి తూన్ప;[1]

బరువుచే ముల్లు సూపు..........................[1]
మార్చి వ్రాసెను. పోతన 'సిరికిం జెప్పడు' అన్న పద్యమును

మ. సిరికిన్ జెప్పడు, శంఖచక్రయుగముం జేదోయి సంధింప డే
పరివారంబును జీరఁ డభ్రగపతిన్ మన్నింప డాకర్ణికాం
తర ధమ్మిల్లము జక్క నొత్తడు వివాదప్రోత్థితశ్రీకుచో
పరిచేలాంచల మైన వీడడు గజప్రాణావనోత్సాహియై.

మ. సిరికిన్ జెప్పడు, చిందమున్ గనడు, వాసిం జుట్టు వాలుం గొనం,
దరయం డొద్ద బలంగమున్, గరుడి డాయన్ జేరఁ డొక్కింతయేఁ
గురులన్ దీర్చుకొనండు, సాల్వాడలఁ గోల్కాల్పఁడు నేల్వాఁచు కొం
చరితిన్ చన్రదమతిం ద్రిశంకుచాఱ నొయ్యన్ బ్రోవ విచ్చేయుచో[2]

పై పద్యముగా తీర్చి దిద్దెను. అంతియేగాక

"సిరి వెంట" నన్న పద్యమును

"వెన్నుని వెంట లచ్చి సిరివెంట చటారు బలంగ మూపయిన్.[3]
అన్న పద్యముగా మార్చెను. ఇంతియే గాక నీతడు సమయోచితముగా అయ్యలరాజు రామభద్రుడు, రామరాజ భూషణుడు మొదలగు కవుల కావ్య పద్యముల ననుసరించి వ్రాసెను.

---

1. సత్య. చతుర్థా. పద్యం. 61
2. సత్య. చతు. 20 ప; 21 ప. 3 సత్య. 22 ప. 23, 24, 25, 26 దండకలు

అలంకారములు :

ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష, అతిశయోక్తి మొదలగు అర్థాలంకారములను వర్ణించుటయే గాక నీతడు శబ్దాలంకారములను గూడ ఉపయోగించెను.

క. అత్తఱి, నయ్యేడ, దనకున్
హత్తిన జూపాటొకింత యడగిన, మదిలో
నత్తరమున్ దత్తరమున్
గుత్తగొనన్ గాధి చూలి గొల్పడి పూన్కిన్

ఇందు అనుప్రాసముతో పద్యమును వ్రాసెను. ఈ విధముగా నెన్నియో ఇందు కానవచ్చును.

సామెతలు-నుడికారములు

ఈ కావ్యమున పేర్కొన దగిన సామెతలు నెన్నియో గలవు. అయా సందర్భములలో వానిని చక్కగా నుపయోగించెను.

ఇల్లలుక బండువగునే,[1] కంచకు లేని దురద బచ్చలికేలా ?[2]
వెన్న నిడికొని నేతికి వెదకినట్లు[3] తన్ను గట్టు త్రాళ్ళు దాఁ దెచ్చుకొనుమాడ్కి[4]

ఈ విధముగా వెదకినచో నిందు యేబదికి పైగా నున్నవి.

ఇంతియేగాక నిందు మధురమైన తెనుగు నుడికారములు చక్కగా పొందుపరచెను.

ఇన్ని నేర్పులును మార్పులు నేటికి[1] పుట్టి బుద్ధి యెఱిగి,[2] ఇసుక జల్లిన రాలక యెందు గ్రిక్కిఱించు గుములై[3], కంటికిఁ బుట్టెడు గాగ నేడ్చి,[4] కలిమి లేముల నుబ్బుఁ గలక లందక[5] మొదలగున వెన్నియో నిందు గలవు.

---

1. సత్య. ఆ. 3. పద్య. 165. 2. ఆ. 4. పద్యం. 41 3. ఆ. 4. పద్యం. 46. 4. ఆ. 4. పద్యం. 91.

నుడికారములు. 1. ఆ. 2. పద్యం. 226. 2. ఆ. 3 పద్య. 86. 3. ఆ. 3. పద్యం 19. 4. ఆ. 5. పద్యం. 25. 5 ఆ. 5. పద్యం. 30.

ఈ విధముగా నీవి వర్ణనలో, కథా గమనములో వివిధాలంకార వర్ణనములో, విచిత్రగతి ఛందోగమనములో నందె వేసిన చేయి. ఇట్టి అచ్చ తెనుగు కబ్బము 'న భూతో న భవిష్యతి' యనిన నతిశయోక్తి కానేరదు.

ఆధునిక యుగములో తెలుగు సాహిత్యమున వచన మొక విశిష్ట స్థానము నందినది. పద్యము కూడ ఆధునికత్వము నంది యెంతయో తేలిక భాషలో వెలువడుటచే వచనము కూడ నదే మార్గము లో నెంతో మృదువుగా వెలువడుట మొదలిడినది. నవలలు, కథానికలు, కథలు, స్వీయ చరిత్రలు, ఆత్మకథలు, విమర్శనములు మొదలగు వచన రూపములు వెలువడుచున్నవి. ఇందు ముఖ్యముగా నవలలు ప్రముఖస్థానము వహించి యున్నవి. ఇందలి భాష కొంత వ్యావహారికమే గాక వ్యాకరణ నియమములను గూడ పాటించుట మానినది. దీనితోం దెలుగుభాష కొక విశిష్టత కలుగుచున్నది. ఈ సంకల్పముతో మొదట కృష్ణరాయల యుగమున వెలసిన మహాప్రబంధముల ననువదించ మొదలిడిరి. ఇది కేవలము భావానువాదమే గాక పదానువాదము కూడ. ఇట్లు వెలసిన వానిలో కాళిదాసుని కావ్యములను కూడ కొందరను వదించిరి గాని కొన్ని అనువాదములు క్లిష్టరూపములుగా నున్నవి. తదుపరి సంస్కృత కావ్యములే గాక తెలుగు కావ్యములగు ప్రబంధ కావ్యములే గాక తెలుగు సాహిత్య మందలి ప్రఖ్యాత ప్రబంధ కావ్యములన్నియు వచన రూపము నందుచున్నవి. అట్టి కోవకు జెందినవే యీ హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యములన్నియు.

హరిశ్చంద్రోపాఖ్యానము-వచనము

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము

విద్వాన్ దేవరకొండ చిన్నికృష్ణశర్మ.[1]

పద్య కావ్యములగు ప్రబంధములు పండితులకు మాత్రమే అందుబాటులో నుండును. వచన రూపము నందినచో నందరికి నందుబాటులో

1. నవజ్యోతి పబ్లికేషన్స్-ఏలూరురోడ్, విజయవాడ-2.

First Edition. August 1973. (Contd.)

నుండు నను సంకల్పముచే గాబోలు పూర్వ కవుల ప్రబంధములను నేడు వచనముగా సంతరించుట మొదలిడిరి. అట్టి కావ్యములలో నీ హరిశ్చంద్రో పాఖ్యాన మొకటి. ఇందు శ్లేషము, జటిలమైన సంస్కృత సమాసములను సడలించి చక్కని తెలుగు పదములలో నొక నూతన స్థానము వచనమునకు కల్పించిరి. ఈ హరిశ్చంద్రోపాఖ్యానములో గౌరన కావ్యమందలి యవ తారికను తొలగించి కథా ప్రారంభమునుండి వస్తువులను గ్రహించిరి. వీరి తెలుగు వచన రచన చిన్నిచిన్ని వాక్యములలో ముద్దుముద్దుగ ముద్దు గొల్పుచు వీరి "చిన్నికృష్ణ" నామధేయమును సార్థక మొనరించినది. వర్ణములను కూడ వీరెంతో రమ్యముగా చిత్రీకరించిరి. కథా ప్రారంభములోని అయోధ్యానగర వర్ణనమును చూచిన నది తెలియగలదు. "శివుని కెంజడలలో వసించు జాహ్నవీ నదికి సాటియైన సరయువు చెంతనున్నది అయోధ్యా నగరము. ధరణీదేవికి ముఖదర్పణ మనదగు, శత్రువులకు అసాధ్యమైన ఆ నగరము అతిసుందరము." [1]

ఇటులనే పిశాచ ప్రభువు వర్ణనము కూడ నెంతో సహజముగా సాగినది.

"అప్పుడా పిశాచ ప్రభువు మేను పెంచి యుండుటచేత వానికి నక్షత్ర ములే మొలపూసలుగా మెఱసినవి. బ్రహ్మాండ మెల్ల వాడే నిండినట్లున్నాడు. లెక్కకు మీఱిన ఢాకినీ ప్రేత భేతాళ శాకినీ గణములు వానిని వెంబడించినవి." [2]

ఇందు నిషిద్ధమైన తెలుగు జన వ్యవహారము కూడ గలదు. కావ్యము నకు సాధుత్వము నాపాదించుటకై వీరిట్లు భాషను మార్చియుందు రనుకొన వలయును. ఈ విధముగా నీ కావ్యము వచన రూపములో నెంతో రమ్యతను గాంచి సకల జనులకు ప్రబంధములను జదువగలుగు సౌకర్యము గలిగించిరి. వీరి కృషి కొనియాడ దగినది.

ఈ విధముగా వెలసిన వచన ప్రబంధములు. నిర్వచనోత్తర రామాయణము, రామాభ్యుదయము, భోజ రాజీయము. నృసింహపురాణము, శశాంక విజ యము, సారంగధర చరిత్రము, అనిరుద్ధ చరిత్రము, రుక్మాంగద చరి త్రము, రాజశేఖర చరిత్రము, చంద్రభాను చరిత్రము, ఉద్భటారాధ్య చరిత్రము, హరిశ్చంద్రోపాఖ్యానము, శశిరేఖా పరిణయము, ఘటికాచల మాహాత్మ్యము, శివరాత్రి మాహాత్మ్యము, క్రీడాభిరామము, బిల్హణీయము, వైజయంతీ విలాసము, రాధికా స్వాంతనము, అహల్యా సంక్రందనము.

1. హరిశ్చం. దేవరకొండ. పేజీ. 7.
2. ,, ,, పేజీ. 73.

హరిశ్చంద్ర మహారాజు కథ

వచన కావ్యము. జయంతి [1]

ఈ కావ్యము సైదాపేట పార్థసారథి నాయని వారిచే నూతనము చేయబడినది. ఇందు వరుసగా యిష్టదేవతా ప్రార్థన, వృత్తాంత పీఠిక, కథా ప్రారంభమగుచు నే యంగమున కా యంగము వ్రాయబడి యున్నది. వృత్తాంత పీఠిక అయోధ్యానగర వర్ణనముతో ప్రారంభము చేయబడినది. భాష ప్రౌఢమై వర్ణనా యుతమైన దనుట అతిశయోక్తి కానేరదు.

"లోకము నందు స్వర్గలోకమునకున్న అలకాపురికిన్ని సమానమై యున్న అయోధ్యా నగరంబు మిక్కిలి విస్తీర్ణమైన ఇంద్రసభ కంటె అధిక అలంకృతమై యున్న కొలువుకూటంబున ముల్లోకములందు కీర్తించునట్లు మహా సత్య సంధుడగు హరిశ్చంద్ర మహారాజు"[2]

అని ఎంతో రమ్యముగా అయోధ్యానగరమును అలకాపురము తోడను, గొలువు కూటము నింద్ర సభ తోడను వర్ణించి చెప్పెను. ఈశైలి చిన్నయ సూరి శైలిని పోలియున్నది.

ఈ కథ గౌరనాచుల హరిశ్చంద్రోపాఖ్యానమును పోలియున్నది. ముప్పది రెండు (32) పుటలలో ముద్రింపబడినది.

---

(1) హరిశ్చంద్ర మహారాజు కథ. వచన కావ్యము.
(ఇందిట్లు పేర్కొనబడి యున్నది. ఇది సైదాపేట పార్థసారథి నాయని వారిచే నూతనము చేయబడి, వేలూరి గంటాల రామకృష్ణనాయని వారి పుత్రుండగు పార్థసారథినాయని వారి స్వకీయ. ఆదిలక్ష్మి నారాయణ ముద్రాక్షరశాల యందు ముద్రింపబడియె. 1908 చెన్నపురి.
వెల. 0-4-0.

(2) కథా ప్రారంభము.

హరిశ్చంద్రోపాఖ్యానము - వచనము.

మంగు వెంకట రంగనాథరావు. [1]

ఇది వచన కావ్యము. గౌరనాదుల హరిశ్చంద్రుని కథను బోలి మార్కండేయుడు ధర్మజునకు చెప్పినట్లుగనే కలదు. ఇందరి సభలో కథా ప్రారంభము గావింపబడినది. ఇందు పీఠిక కానరాదు.

క. పొందరి యశశ్చంద్రుని రఘు
చంద్రుని వినుతించు సత్య చరితాస్త్రంద్రం
చంద్రమతీ విభుని హరిశ్చంద్రు
ని గీర్తింతు బాపశాంతి ఘటిల్లన్ ।

అను పద్యముతో కావ్యారంభము జరిగినది.

ఇందలి వచనము ప్రౌఢమై యున్నది. "తొల్లి ద్వైత వనంబున పాండవాగ్రజుండు సోదర, బంధు, పరిచారకాది సమన్వితుండై యుండ నొకనాడు సకల ఋషిగణ పూజ్యుండగు మార్కండేయుండు నిజ కీర్త్యాలు గొలువ విచ్చేసె. అంత యుధిష్ఠిరుండు మార్కండేయు నెదుర్కొని యథోచిత సత్కారంబుల నర్చించి క్షేమంబడిగి యతని వలన ననేక ధర్మంబులు వినుచుండె. ఇట్లుండ నొక్కనాడు పవిత్రంబును, పుణ్యంబును, రమ్యంబును శుభదంబునగు నొక్క రాజ చరిత్రము చెప్పుమని ముని వర్యు నృపవరుం డడిగిన నతండిట్లనియె". [2]

ఈ విధముగా ఈ కావ్యము డెబ్బది నాలుగు (74) పుటలలో ముద్రితము గావింపబడినది.

---

1. హరిశ్చంద్రోపాఖ్యానము. వచనము. మంగు వెంకట రంగనాథరావు వలన ముద్రించి ప్రకటింపబడియె.
   శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల 1914. కాకినాడ.
   మొదటి కూర్పు 1,000 ప్రతులు.
   (వ 643 గౌతమీ పరిషత్ గ్రంథాలయము. రాజమహేంద్రవరము.)
2. హరిశ్చంద్రోపాఖ్యానము. వచనము. కథా ప్రారంభము.

హరిశ్చంద్ర చరిత్ర. (వచనము)

దొర సామయ్య [1]

ఇది గౌరనాయని కథను బోలి వర్ణింపబడినది. ఇందు రెండు భాగములు గలవు. ప్రథమ భాగమందు వారు కాశీ చేరుట వరకును, రెండవ భాగమందు కాశీచేరినది మొదలు అంతము వరకును వర్ణింపబడినవి ఇందలి వచనము ప్రౌఢమై, పురాణశైలిని పోలియున్నది.

"ఇటులుండ స్వర్గలోకమునందు నూఱు యాగంబు లొనర్చిన దేవేంద్రుడు తన మహిమచే నూఱు యోజనంబుల వెడల్పు, నూటయేబది యోజనంబుల నిడుపును యాకాశంబున మహా ప్రకాశమై యిచ్ఛాప్రకారంబును సంచరించుచు అమరావతి యను పురంబును సృజియించెను".[2]
అని యింద్ర సభా వర్ణనము చేయబడినది.

వీరి కథను వేదం వెంకటరాయ శాస్త్రిగారు పరిష్కరించి యను గ్రహించెనని పీఠికలో వ్రాసిరి

హరిశ్చంద్ర చరిత్రము (వచనము)

ఎమ్. సీతారామారావు బి.ఎ, ఎల్.టి. [3] 1923.

వీరు మదనపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు. ఈ కావ్యము గాక వీరి సీజరు, బుద్ధుడు మొదలగు కథలు కూడ బొమ్మలలో

---

1. హరిశ్చంద్ర చరిత్ర ఓ.వి. దొరసామయ్య చంద్రాప్రెస్ మద్రాసు 1920 Price. 9 As.
2. హరిశ్చంద్ర చరిత్ర ప్రథమ భాగం. 24 July 1920. పేజి 8. ఇంద్ర సభా వర్ణనము.
3. ఈ కావ్యము "రామచంద్ర సిరీస్" అనుపేర ప్రకటితమైనది. (ఆర్కేడియన్ ముద్రాసు) చెన్న రాజధాని. అట్ట వెనుక భాగమున నిట్లు వ్రాయబడినది. "ముడియం సీతా రామారావు గారిచే వ్రాయబడి బొమ్మలచే నిండియున్నది. ఇదవ

(Contd.)

ప్రకటింప బడినవి. అవియేగాక వీరు ట్రైనింగు బడుల కుపయోగార్థము 1. భౌతిక, భూగోళ శాస్త్రము. 2 జూనియర్ భూగోళము 1వ భాగము, ఇండియా, అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా మొదలగు భూగోళశాస్త్ర గ్రంథములు కూడా వ్రాసినట్లు తెలియుచున్నది.[1]

ఈ కావ్యము సులభశైలిలో వ్రాయబడుటయె గాక గౌరన శంకర కవుల హరిశ్చంద్రోపాఖ్యాన పద్యము లిందు కలవని పీఠికలో పేర్కొనబడినది. "ఈ హరిశ్చంద్ర చరిత్రము సులభశైలిని వ్రాయబడినది. గౌరన శంకర కవుల గ్రంథముల నుండి మంచి పద్యములు కొన్ని యిందు చేర్చబడినవి. కష్టమని తోచిన యెడల వానిని వదలివేయ వచ్చును. కథ నడకకే యిబ్బందియు నుండదు." అని పేర్కొనిరి.

ఇందు తొమ్మిది ప్రకరణములు గలవు. వచనము, సంభాషణలు అచ్చటచ్చట నాటకములోవలె సాగినవి. ధర్మరాజాదులు ద్వైతవనము నందున్నప్పుడు మార్కండేయు డేతెంచుట తోడనే కథ ప్రారంభమైనది.

ఈ కావ్యము సులభశైలి యందున్నను సంభాషణలు ప్రౌఢమై యొప్పినవి. హరిశ్చంద్ర విశ్వామిత్రుల వాదోపవాదములు బరిశీలించిన దెలియగలదు.

విశ్వా:- "ఓయీ! వసిష్ఠా! ఇది దేవరాజ సభా మధ్యంబని తెలియుము. నీ మాటలు వేదము లనుకొంటివా? అసత్యములకు రాజులు పట్టుకొమ్మలని యెవ్వరెఱుంగరు కాబోలు. చలి విడిచి యిందరి యెదుట నీవే యివ్వడసత్యములాడ మొదలు పెట్టితివి. సెబాశ్ నీ గుండెకు మెచ్చవలసినదే! నేయితోడను జక్కెర తోడను గలసిన నానావిధ భక్ష్యములను షడ్రసోపేతములగు వంటకములను గుత్తుక బంటిగా మెక్కి, క్రొవ్వి మత్తెక్కి మైమఱచి మాటమాటకు బొంకునట్టి రాజాధములకు సత్యమను మాటొకటి కలదా?" అని గౌరన శంకర కవుల పద్య భావమునే గాక నా పద్యమునుగూడ చేర్చెను.

తరగతి విద్యార్థులకు మిక్కిలి ఉపయోగకరము వెల 0. 6. 0. సిద్ధముగా నున్న గ్రంథములు. సీజరు చరిత్రము (బొమ్మలతో) వెల. 1-0-0 బుద్ధుడు (బొమ్మలలో) వెల 0-10-0. యమ్ సీతారామారావు, హెడ్మాష్టరు, బోర్డు హైస్కూలు మదనపల్లి 1923.

1. ఈ గ్రంథమందే పేర్కొన బడినది.

దానికి సమాధానంబుగా వశిష్ఠుం డిట్లు పలికెను

వశి:- "ఓ గాధేయ! వెనుక ముందు లాలోచింపక నీ విట్లాడుట తగదు సుమా! సముద్రము లంఘించిన హనుమంతు నెదుట కుప్పిగంతులన్నట్లు నా యెదుటనా! నీ మాటలు! అబోతు ఱంకెకు సింహము బెదురునా! గరుత్మంతునితో బిచ్చుకలను ఫాలాక్షునితో నూరజోగులను సమము జేసినట్లు నీవా రాజేంద్రుని సామాన్య రాజులతో సమము చేయుచున్నావు. అతనికి గల సత్యమునందు సహస్రాంశమైన తక్కిన రాజ పిశాచములకు గలదే? ఆ హరిశ్చంద్ర భూపాలుని నెవ్వనిగ దలంచితివి. కన్నుమిన్ను గానక నీవిట్లు దూషించిన మాత్రాన నీకొక వాసియును లేదు."[1]

మాతంగ కన్యలు హరిశ్చంద్రుని సమీపించి సంభాషించినపుడు కూడ నార్భాటము లేని భాషలో మృదుపదములతో నడిపించెను.

మాతంగకన్యలు:- వారు కరములు ముకుళించి "ఓ రాజరాజేంద్ర! మేము మాతంగ కన్యలము. దిక్కులకు వ్యాపించిన దేవరవారి కీర్తి దెలిసి దర్శనము గోరి వచ్చితిమి. మాభాగ్య వశమున మీ దివ్య రూపమును గన్నుల కఱువుదీర గంటిమి. ధన్యులమైతిమి. మాకు వీణ వాయించుట యందొకింత నేర్పు గలదు. రసిక శిరోమణులగు మిమువంటి వారిని మెప్పించినగాని మావిద్య వన్నెకెక్కదని విన్నపించుకొను చున్నారము" అని సవినయముగా పలికిరి.[2]

హరిశ్చంద్రుని మోసగించుటకై పంపబడిన నా కన్య లేదోవిధముగ హరిశ్చంద్రుని యొద్ద విద్య ప్రదర్శించుట వారి కభిలాష యగుటచే వారట్లు బలుకుట యెంతో సమంజసముగా నున్నది.

హరిశ్చంద్రుని సత్య సంధతకూడ నెంతో చక్కగా ప్రదర్శింపబడినది. "హరిశ్చంద్రు డంతట నఖండ సాహసంబున, దేవేంద్రుని వజ్రాయుధము కంటె మిగుల దారుణమైనట్టియు తళతళ మెరియుచు మిడుగుఱుల క్రక్కుచున్నదియో యనునట్లు దోచుచున్నట్టిదియు నగు కరవాలంబును ఝళిపించి పైకెత్తి వరమ

(1) హరిశ్చంద్ర చరిత్ర పేజీ 8.
(2) పేజీ 19.20 మూడవ ప్రకరణము.

పతివ్రతా తిలకమగు చంద్రమతి కంఠంబును గొట్టెను. ఔరా! ఆ మంగళాంగి మహిమంబెట్టిదో కదా! పిడుగుకంటె జాల భయదమయిన యా వేటామె కంఠంబును బుష్పమాల నలంకరించిన చందమయ్యెగాని ఆ సాధ్వి కేమాత్రము నపాయము గలిగింపదయ్యె.[1] మరల కత్తినెత్తి ఆహా! యేమి చిత్రము బలదర్పితులగు నరివీరుల కంఠములను గఱుక్కుమని తెగనరికెడి నా యీ కరవాలమీ కుసుమాంగి కుత్తుకను ద్రెంపజాలదయ్యె! కత్తియా పదను వీడదు. వ్రేటా వ్యర్థమయ్యె. ఇట్లగుటకు కారణమేమి? అసత్యమాడితినా! నా భుజశక్తి లోటుపడెనా? ఈ కాంతామణి ప్రభావమా! అట్లుగాక కౌశికమునీంద్రుని యింద్రజాలమా! ఏమైననగుగాక ఈ సారి జూచెదనని తన సత్యసంధతకు పరీక్ష పెట్టి కత్తినెత్తగానే శివుడు ప్రత్యక్షమయ్యెను. లోహితాస్యుని పాత్ర పోషణము కూడ నూతనము గావింపబడినది.

కథాంతమందు శివుని మహిమచే మృతబాలుడైన లోహితుడు లేచి తన కట్టెల మోపుకై కంగారుపడెను.

బాలుడులేచి: "తల్లీ! నాకట్టెల మోపు కానబడదయ్యె. అయ్యయ్యో! దాని నెవరెత్తుకొని పోయిరో కదా! సూర్యుడస్తమించుచున్నాడు. వట్టి చేతులతో నింటికిబోయిన నయ్యవారు నన్నెంత కొట్టుదురో గదవే!"[2] అని వాపోవుట బాలుని ప్రాణప్రాధాన్యము సూచించుటకే గదా!

ఇంచచ్చుటచ్చుట గౌరన శంకరకవుల హరిశ్చంద్రోపాఖ్యాన పద్యములు గానవచ్చు చున్నవి.

ఉ॥ చిత్తుగ మాంసము న్మడుగు-టోగిరమున్ ఘృత శర్కరాదులుం
గుత్తుగ బంటిగా మెసగి క్రొవ్వి వధూరతి తంత్రలీలలన్
మత్తిలి దేహముల్ మఱచి మాటికి బొంకు నృపాల కోటికిన్
సత్తు దలంప నెక్కడిది సంయమి నీ కిటు పల్క బాడియే.[1]

ఈ పద్యము ప్రథమ ప్రకరణమున నున్నది ఇటులనే

1. 9వ ప్రకరణము పేజీ 113.
2. 9వ ప్రకరణము పేజీ 117
1. శంకర కవి హరిశ్చంద్రోపాఖ్యానము ప్ర.ఆ 140 ప.

క॥ సతి కిహ పర సౌఖ్యములకు
బతియె నిదానంబు చూవె పరికింపంగా
బతి నెడఁబాసి చరించెడు
సతికిన్ వృథగావె సకల సౌభాగ్యములున్.[1]

అను పద్యము ఐదవ ప్రకరణమునం దుపయోగించు కొనెను. ఇదియే గాక ఈ కవి ఎన్నియో పద్యములను తన కావ్యమునం దుంచుకొనెను.

హరిశ్చంద్ర చరిత్రము (వచనము) బాలసాహిత్యము

—వావిలకొలను సుబ్బరాయ విరచితము.[2]

ఈ వచన కావ్యము బాల సాహిత్యమని చెప్పవచ్చును. ఇందు బాలురకు తెలియని పదముల కర్థము కూడ అంతమందు వ్రాయబడినది. అంతియే గాక కథా ప్రారంభము కూడ మరి యెచ్చటను హరిశ్చంద్రోపాఖ్యానములందు కూడ చెప్పబడని విధముగ బాలురతో నీ కథ చెప్పబడినది.

ఒకనాటి రాత్రి భోజనమైన పిమ్మట రంగన్న, రాముడు, కృష్ణుడు, రుక్మిణి, అమ్మణ్ణి యను బాలకులు వేడుకగా నారుబయట వెన్నెలలోఁ గూర్చుండి ముచ్చట లాడు సమయంబున రుక్మిణి, తండ్రిని జూచి "అప్పా సత్యము పలుక

1. ప. 3 తృ.ఆ. పద్యం 161.
2. ఆర్య చరిత్ర రత్నావళి. హరిశ్చంద్ర చరిత్రము. ప్రథమకల్పము వావిలకొలను సుబ్బరాయ విరచితము. ఐదవకూర్పు. చెన్నపురి బ్రిటిష్ మాడెల్ ముద్రాక్షరశాల 1924 "ఆర్యచరిత్ర రత్నావళి ప్రణాళిక సూచిక ప్రకారము హరిశ్చంద్ర చరిత్రము తొలుత ప్రకటించితిమి. సత్యమున కంటె శ్రేష్ఠమైన ధర్మము లేకుండుటను "సత్యంవద" యను నదియే మొదటి వేదానుశాసన మగుటను దానిని దెలుపుట యందు హరిశ్చంద్ర చరిత్రమే సిద్ధమై యుండుటను ఆచరిత్రము మొదట ప్రకటింప గారణమయ్యెను.

వలయును. అసత్యమును బలుకరా దనెదవే సత్యమననేమి? అసత్యమననేమి? యని అడిగెను. తండ్రి యిట్లు చెప్పెను.

"అమ్మాయీ! అడుగ దగిన మంచి ప్రశ్ననే అడిగితివి. చెప్పెదను వినుము". సత్యమనగా నిజము చెప్పుట. ఉన్నదున్నట్లు చెప్పిన సత్యము చెప్పుట యగును. తాను చెప్పిన మాట తప్ప కుండుటయు, లేనిది కల్పించి చెప్పకుండుటయు, తాననుకొన్న యర్థము గాక వినువారికి మరియొక యర్థమగు నట్లు మాటలాడకుండుటయు సత్యము చెప్పుటే యగును. ఎన్ని కష్టములు వచ్చినను, ఎన్ని నష్టములు వచ్చినను సత్యమునే పలుకవలయునని తెలిపెను. ఆసందర్భములో సత్యహరిశ్చంద్రుని కథ చెప్పబడినది. గౌరన కథయే వ్రాయబడినను తేలిక భాషలో బాలల కర్థమగునట్లు వ్రాయుట యిందలి విశేషము.

వాదన కడంగిన విశ్వామిత్రునితో వశిష్ఠుడు.

"గాధి రాజ నందనా! నే నసత్య మాడలేదు. హరిశ్చంద్రుడు నసత్య మాడడు. మాయింటనుండు బోన కత్తెయు కల్ల లాడదు తెలిసినదా? ఆ చక్రవర్తిని గురించి నీకేమి తెలియును. మూఢులకు మౌనమే భూషణము. నీవు రాచ బిడ్డవు గనుక నీవలెనే యందఱు నని "ఆత్మ వత్సర్వ భూతాని" యను రీతి ననుసరించి చెప్పుచున్నావు. దున్నపోతు తనకు సరిగా నున్న దానినే జూచును గాని యంతకంటె ఎత్తున నున్న దానిని తలయెత్తి చూడజాలదు".[1]

ఈవిధముగా సమయానుకూలముగా చక్కని సామెతలు, జాతీయములు కూడ వాడబడి బాలుర కుత్సాహము కల్గించునట్లు వ్రాయబడినది. అంతియే గాక బాలుడగు లోహితుని మాటల కర్థము కల్పించి వ్రాయబడినది.[2]

విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని రాజధానికి వచ్చి అతనిని సమీపించి నాడు.

---

1. పేజీ 19. ఇదియేకాఖ్యానము. మొత్తము. 170 పేజీలు.
   చిన్న పాకెట్ డైరీలా వున్నది.
2. హరిశ్చంద్ర చరిత్రము. 59 వ పేజీ.

విశ్వామిత్రుడు:- "రాజేంద్రా! నీవు మిక్కిలి గొప్ప దాతవు. నీ సమానులు లేరు. పలికి బొంకని వాడవనిన నీవే సరి" అనెను.

అప్పుడు లోహితాస్యుడు "తథాస్తు" అనెను. చంద్రమతి పుత్రుని జూచి "నాయనా యేల తథాస్తంటివి, అని అడిగెను. "అమ్మా ఈ ఋషి పైకి గొప్పవాడే కాని మోసగాడుగా నున్నాడు. అప్పుడు అసత్య మాడింప వలయునని చూచుచున్నాడు. ఆయన నోటి వెంట నీవు పలికి బొంకని వాడవని వచ్చెను. దానికి నేను తథాస్తంటిని".

"బాల వాక్యము బ్రహ్మవాక్యము నాయనా నీ మాట తప్పదు" అని చంద్రమతి యనెను. ఈ విధముగా చమత్కారముతో నీ కథ వ్రాయబడినది.

వీరి గ్రంథములన్నియు శ్రీమద్ వొంటిమిట్ట కోదండరామ కైంకర్య ధర్మములకై యీయబడినవని తెలియుచున్నది.[1]

హరిశ్చంద్రోపాఖ్యానము -

బాలసాహిత్యము

'అమరచిత్రకథ' అన్ని కావ్యములను బాలసాహిత్యములో చిన్నచిన్న చిత్రములతో కావ్యములను అచ్చొత్తించుచున్నారు. ఇవి తెలుగులోనే గాక ఇంగ్లీషు, హిందీ, కన్నడ, గుజరాతీ భాషలలో ప్రచురించబడుట విశేషము.[2] ఈ విధముగా వెలసిన చిన్ని గ్రంథము లెంతో ఆహ్లాదముగ నున్నవి. ఇంటిలి

1. హరిశ్చంద్ర చరితము.

2. అమరచిత్ర కథా ప్రసారము.

సోల్ ఏజెంట్లు:-

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.

ఇంచు వెలువడినవి. భారత, భాగవత, రామాయణములు సమస్త ప్రముఖ ములు, హరిశ్చంద్రోపాఖ్యానము, నలదమయంతి. సావిత్రి మొదలగునవి.

భాష యెంతో సులభశైలిలో నున్నది. వాక్యములు బొమ్మల మధ్యన రంగు రంగులలో వాడబడి యున్నవి. హరిశ్చంద్రుని కథ యంతయు ముఖ్యములైన విషయములతో చక్కగా నున్నది. చిత్రమును బట్టియే కథను మన మూహింప వచ్చును. ఈ చిత్రములు, రంగులు పిల్లల కెంతో ఉత్సాహమిచ్చును. వారి కనుగుణముగనే భాష వ్రాయబడుట దీని ప్రత్యేకత.

హరికథలు

ఇరువదియవ శతాబ్ది పూర్వ భాగమున వెలసిన తెలుగు సాహిత్య ప్రక్రియలలో "హరికథ" యొకటి. సంగీత ప్రాధాన్యముగ రాగ తాళ బద్ధమై జనుల నాకర్షింపజాలిన ఒక నృత్య నాటిక వంటిది. హరిదాసు వేషము ధరియించి తన గాన కథా మాధుర్యముచే జనుల నాకర్షించును. ఆ నా డెందరో హరిదాసులు ఈ హరికథలను చెప్పుటయేగాక స్వయముగా హరికథా రచయితలు నై యుండిరి. పేరునుబట్టి నిది విష్ణుమూర్తి కథగానుండి క్రమముగా నదే పోలికలలో వెలసిన కథకు హరికథయను సార్థకనామ మేర్పడినది. ఆ నాడు వాడుకలో నున్న సతీసావిత్రి కథ, నలోపాఖ్యానము, హరిశ్చంద్రోపాఖ్యానము ప్రహ్లాద చరిత్ర మొదలగు కథలను నొక దినములో చెప్పుటయేగాక నీ హరిదాసులు భాగవత, భారత రామాయణాది కథలను రోజుల తరబడి చెప్పు చుండిరి. అట్టి కథలలో మిక్కిలి పేరు గాంచినది హరిశ్చంద్రోపాఖ్యానమని చెప్పవచ్చును. ఇది కరుణరస భరిత మగుటచేతను చంద్రమతి వంటి పతివ్రతా శిరోమణి కథ యగుటచేతను, ధర్మమూర్తియగు హరిశ్చంద్రుడు నాయకు డగుటచేతను, కాలకౌశిక, కౌశిక, నక్షత్రక మొదలైన వారి పాత్ర లుండుట చేతను నీ కథ పండితులు, పామరులు, స్త్రీలు, పురుషులు, వృద్ధులు, బాలురు అను భేదములేక సమస్త జనులచే నాకర్షింపబడినది. అన్ని హరికథలలో నిది ప్రాముఖ్యము వహించియున్నది.

ఆదిభట్ల నారాయణదాసుగారు హరిశ్చంద్రోపాఖ్యానమునేగాక, 1. జానకీ శపథము, 2. రుక్మిణీ కళ్యాణము. 3. మార్కండేయ చరిత్ర. 4. అంబరీష

1. హరిశ్చంద్రోపాఖ్యానము. హరికథ. 1899.

చరిత్ర. 5. భీష్మచరిత్ర. 6. ప్రహ్లాదచరిత్ర. 7. గజేంద్రమోక్షము మొదలగు కథలు రచించిరి. అంతియేగాక వీరే కథకు లగుట యొక విశేషము. ఇందు హరిశ్చంద్రుని కథ పూర్వకావ్య హరిశ్చంద్రోపాఖ్యానాను సరణీయమే. ఇది హరికథగా రూపొందుటచే వివిధగతుల రాగతాళములతో కీర్తనలు గలవు.

సీసము, గీతము కందము, ఆటవెలది, వృత్తములు, ద్విపదలు మొదలగు ఛందోబద్ధమైన పద్యములు కలవు. అంతియేగాక శబ్దార్థాలంకారములు జాతీయములతో గలసి కథకు గాంభీర్యము తెచ్చినను తేట తెనుగులో రమ్యమైన భావములు కూడ ప్రకటింపబడినవి. హరికథ యైనను నిందలి పద్యములు అర్థవంతమై అలంకార యుక్తమైనవి. కాశికాపుర వీథులలో రాజువెంబడి నడచు చంద్రమతిని

గీ॥ రెమ్మదాల్చిన యెలమావి కొమ్మ మాడ్కి
బాలకుని జంకబెట్టి యప్పంకజాక్షి
సూది వెంబడి దారంబు మాదిరిగను
ధరణిసురు వెంట నేగు నత్తెరవునందు॥

అట్లు పోవువారిని జూచు జనులును

గీ॥ విడువజాలక వెనువెంట నడచువారు
పిల్లని ముద్దు పెట్టి దీవించువారు
జనము లట్లగుచుండ బంజరములోన
గల్కి యజమాని యిల్లు జిల్కవలె జొచ్చె.

అని యెంతో సహజముగా వర్ణించి చెప్పెను. ఇటులనే సంభాషణలు మిక్కిలి రమ్యముగా చెప్పబడినవి. ఈ హరికథలు కేవలము రచనా సౌందర్యముచేతనే గాక హరిదాసుని కథా సంవిధానముపై నాధారపడియుండును. నారాయణదాసుగారి కథ సర్వతోముఖ ప్రాధాన్యము వహించినది.

హరిశ్చంద్ర చరిత్రము - హరికథ [1]

శేషాచార్య - 1901.

కుంబాల వంశమున శ్రీ లక్ష్మీనృసింహార్య పుత్రునిగా శేషాచార్యులు జన్మించెను. ఆంజనేయ భక్తుడు.[2] ఇరువది కథలలో నీ కథ ముద్రింపబడినది. ఇందలి వచనము వర్ణనాయుతమై సహజ సుందరమై మృదుపద బంధురమై వెలసినది.

వ॥ ఓ సజ్జనులారా వినుండు. పూర్వకాలంబున భూమండలమునలో అయోధ్యా పట్టణంబున త్రిశంకు మహారాజు కుమారుడైన సత్య హరిశ్చంద్రుడు సత్యవాక్య పరిపాలనము కొరకై విశ్వామిత్రునకు సకలరాజ్య భోగంబును ధారవోసి భార్యను, కొడుకును విక్రయించి సత్య వచనము చేరనే తిరిగి రాజ్యభారంబు వహించి. భార్యా పుత్ర సమేతుండై ప్రజాపాలనంబు జేసి అంత్యమున సద్గతిం జెందిన సజ్జన శ్రేష్ఠుని చరిత్రమును చెప్పబూనితి గాన మీమనస్సు పరాయత్తంబుగాక నుండు సభికులారా! అని చెప్పి అమరావతి పట్టణ వర్ణనముతో కథా ప్రారంభము జేసెను. ఇందలి కథ నెట్టి మార్పులు చేయక గౌరనాదుల హరిశ్చంద్రోపాఖ్యాన కథను బోలి వర్ణించెను. ఇది హరికథ యగుటచే వివిధగతుల తాళములో నిందు పద్యములు గలవు

---

1. హరిశ్చంద్ర చరిత్రము. హరికథ, శేషాచార్య. ఈ చరిత్రము స్వాతంత్ర్యము బొందిన భద్రాచలము తిరుమల శ్రీమాన్ పంచాంగం గంగాచార్యులచే ముద్రించి ప్రకటింపబడియె. శ్రీనివాస ముద్రాక్షరశాల. చెన్నపురి వెల. 26 అణాలు 1901. రిజిష్టర్ కాపీరైట్.
2. హరిశ్చంద్ర చరిత్రము అట్ట పైభాగమున నిట్లు వ్రాయబడినది. "భగవద్భక్తులకు సులభ శైలిలో ఈ హరికథను శ్రీరామదూత చరణ సేవాధురంధర శ్రీమదుంబాల వంశ పయః పారావారాకా నిశాకరా శ్రీ లక్ష్మీ నృసింహార్యపుత్ర శేషాచార్య కవిమిత్ర విరచితంబైన".

హరిశ్చంద్రోపాఖ్యానము - హరికథ.[1]

బాలాజీ దాసు 1914.

ఈ కథ యేబది ఆరు పుటలలో ముద్రింపబడినది. ఈ బాలాజీదాసు విశాఖపట్టణ మండల మందలి యనకాపల్లి గ్రామ వాస్తవ్యుడని తెలియుచున్నది. ఇది భగద్భక్తుల కత్యంతోపకార మగునట్లుల రచింపబడెనని తెలియుచున్నది.

ఈ కథా కావ్యము మృత్యుంజయున కంకిత మొసంగబడినది.

శా "శ్రీ రాజద్గిరి రాడ్సుతాకుచతటీ శ్రీగ్రంధ లిప్తాంగ నీ
రౌరుద్భంధన సిష్ణుజిష్ణు ముఖ నిర్జర ద్రిస్తైక ప్రియా
పారావార గంభీర శారద ఘనాభా భక్త చిత్తాలయా
కారుణ్యాస్పద మత్కృతిం గొని నను న్గాపాడు మృత్యుంజయా"[2]

అని చక్కని శార్దూల పద్యముతో మృత్యుంజయునకు కథాకావ్య మంకితము చేయుచు కథా ప్రారంభము గావించెను.

నారాయణదాసు హరికథ వలెనే కథ సాగినది. ధర్మరాజాదులకు మార్కండేయుడు హరిశ్చంద్రోపాఖ్యానము చెప్పుచున్నట్టులనే కథ కలదు. వచన రచన ప్రౌఢమై యొప్పినది.

వ॥ నైమిశారణ్యంబున సరోవరంబు చెంత నొక్క రసాలభూజంబు గలదు.

శా॥ ఆ మాకందము క్రింద ధర్మజు డరణ్యావాస సంశీలుడై
భీమాదుల్ నిజ సోదరుల్ నలువురున్ ప్రేమంబుతో గొల్వగా
భామారత్నము జేరి ద్రౌపతి మహా భక్తి న్భజింపగ నా
నామౌనీంద్ర కథా ప్రసంగముల నానందంబులో నుండగన్.

---

1. హరిశ్చంద్రోపాఖ్యానము. హరికథ. బాలాజీదాసు విరచితము. గోదావరి తీర రాజమహేంద్రపుర వాసులయిన కొళహస్తి వీరయ్య గారి పుత్రులగు తమ్మారావు అండ్ సన్సు వారిచే ముద్రింపబడినది. నాల్గవకూర్పు. రాజమండ్రి. గోల్డెన్ ముద్రాక్షరశాల. 1914 వెల. 0-6-0.

2. హరికథ కథాప్రారంభము. 1 పద్యము.

వ॥ "ఆ సమయంబున మార్కండేయుం డరుదెంచిన ధర్మనందనుం డాతనిం గనుంగొని బొగడి యిత్తాపసులకు ముత్తాతవు గాన మీకుం దెలియనివి ముజ్జగంబుల లేవు"

అని ధర్మజుడు మార్కండేయ మునితో బలుకును. అపుడు మార్కండేయ ముని ఇట్లు చెప్ప తొడంగెను.

గీ॥ ముక్తిదములైన పురములు మూడునాల్గు
వానిలో నగ్రగణ్యమై వసుధ మీద
బరగు ధనదుని పురి కనుపారిన మగుచు
యఖిల సిద్ధ జనారాధ్య యగు యయోధ్య.
ఆ పురం బమరావతీ పురంబునకు నీడౌ పురంబు
కోపులు గారచ్చుట గల కాపులు వెదకిన లేరు పాపులు.
వనితల మాటలు తీపులు మాపులు తూపులు ॥లాప్రి॥
మానుగ బాలాజీ దాసు నేలినట్టి మాధవుని గుప్పు [1]

అని రమ్యముగా మృదువైన పదములతో కథను వర్ణనతో సహజసుందరముగా రచించెను. ఇందు రాగతాళములతో పాటలు పద్యములు వ్రాయబడినవి.

అంతమందు హరిశ్చంద్రుడు పరమేశ్వర సాక్షాత్కారమంది మంత్రి దండనాథులచే పురమునకు గొంపోవ బడెనని చెప్పబడినది.

"అంత హరుండు హరిశ్చంద్రుని గాంచి రాజా నీ పురి కరుగుమని దెల్పి దీవించి పార్వతీ సమేతుండై జనియె. అంత నారదుని వలన సత్యకీర్తి హరిశ్చంద్రుని రాక యెరిగి పుర మలంకరించి యెదురుగా వచ్చి దోడ్కొని పోయి వధూవరుల సింహాసనమున గూర్చుండబెట్టి కర్పూర పట్టముగట్టి రాజ్యభారంబు సమర్పించె. [2]

---

1. అయోధ్య పుర వర్ణనము.
2. కథ అంతము.

యక్షగానము -

హరిశ్చంద్ర మహారాజు చరిత్ర.

గవండ్ల రాజలింగ కవి [1]

యక్షగానములు :- ఈ సాహిత్య ప్రక్రియ జానపద సాహిత్యమునకు చెందినను నాగరికులగు కవులచే యక్షగానములు వ్రాయబడుచుండును. తంజావూరు నాయక రాజుల యుగము యక్షగానములకు పేరు గాంచినది. త్యాగరాజు వంటి మహాకవులు కూడ యక్షగానములు రచియించి యున్నారు. చలన చిత్రరంగము ప్రవేశించుటకు ముందు జనులకు యక్షగానములపై తోలు బొమ్మలాటలపై మక్కువ యెక్కువగా నుండెడిది.

పండితులచే, కవులచే కావ్యరూపము నందిన సమస్త సాహిత్యము సాధారణముగా సామాన్య జనుల నోటిపై కదులు చుండును. వారి కనుగుణముగా నా కథలు మార్చబడు చుండును. రామాయణ, భారత, భాగవతాది పురాణ కథలే గాక సాంఘిక, రాజకీయ, భక్తి, వైరాగ్యాది సమస్త విషయములకు చెందిన కథలు జానపద సాహిత్యమున ప్రవేశించును. నలుడు, సావిత్రి, కాటమరాజు, బొబ్బిలి యుద్ధము, పల్నాటి యుద్ధము మొదలగునవి యన్నియు యక్షగాన రూపమున వెలసినవి. ఒక్కొక్కప్పుడు ప్రసిద్ధ కవులు గాకపోయినను ప్రదర్శింపబడును. భామాకలాపమువలెనే నీ యక్షగాన ప్రక్రియ కన్పించును. తెరపై పాత్రలను ప్రవేశపెట్టి వారిచే సంభాషణ గావించుచుందురు.

ఈ హరిశ్చంద్రోపాఖ్యానము యక్షగానము మొదట "జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిం" అను శ్లోకముతో ప్రారంభము చేయబడినది. సరస్వతీ ప్రార్థన మొదలగునవి వరుసగా గావించి కథా ప్రారంభము గావించబడినది.

---

1. గౌతమీ పరిషత్ గ్రంథాలయము. రాజమండ్రి.

వ॥ ఇంద్రప్రవేశమును గూర్చి ఆస్థాన సంతోషి యిట్లనియె.

ఈ తెరలో యుండెటువంటి మహా పురుషు లెవరయ్యా స్వామి అని అడుగును. అనగా ఇంద్రసభతోడనే నిచ్చటగూడ హరిశ్చంద్రోపాఖ్యాన కథా ప్రారంభము చేయబడినది. ఇంద్రుడు ప్రవేశించి తన పరిచయమును తానే గావించుకొనును. ఇంద్రుని వాక్యము ద్విపద కళ్యాణీరాగములో చెప్ప బడినది.

"భానుకోటి ప్రభా భాసురంబైన యీ నాకమున కేను
నధిపతి నగుచు నమరాపతి యను నాఖ్య చెన్నొందు
క్రమమున నుత్పత్తి ఘనతర మహిమ వర్ణింప తర
మౌనే వాణీశునకైన-స్వర్ణ మయంబగు సాల-
శోభిల్లు-దళ దళమని పైడి తళుకుల మించి. నెల
రాల తిన్నెల నీడలు దోచు నీలాల కంబాలు నిర్మల స్ఫటిక సాల....

అనుచు వర్ణన ప్రాధాన్యముగా సంగీతములో కూర్చబడుట సంగీత మున నిండిన నీ యక్షగానములు సమస్త ప్రజలకు నానందము చేకూర్చును.

ఇంద్ర పాత్ర వర్ణనానంతరము వసిష్ఠుని పాత్ర పరిచయము చేయబడి ది. ఇందు ఆస్థాన సంతోషి వాక్యము ప్రధానమైనది.

వ॥ ఆస్థాన సంతోషి వాక్యము :— త్రిలోక సామ్రాజ్య పూజ్యమైన చింతామణీ భద్రపీఠమున గూర్చుంతరయ్యా స్వామీ — వశిష్ఠుని వేషమును గురించి ఆస్థాన సంతోషి వాక్యము సర్వలోక ప్రవేశకులైన సర్వ నిష్ఠా గరిష్ఠులైన యీ తెరలో వుండే మీ రెవరయ్యా స్వామీః అని అడుగును. తదుపరి వశిష్ఠుని పాత్ర ప్రవేశించి తనను గూర్చి తానే వర్ణించుకొనును.

ఈ విధముగా కథయంతయు సాగును. మధ్య వచనములో తదుపరి రాగ తాళ నృత్తములతో, పాటలతో రసమయమై ఉత్సాహముతో సాగు చుండును. పగటివేళ గష్టించి పనిచేసిన పల్లెప్రజలు రాత్రి భాగమున వానిని చూచుచు సర్వమును మరచి ఆనందింతురు.

హరిశ్చంద్రోపాఖ్యానము - జంగము కథ[1]

సీతారామ దాసకవి

ఈ కథ సీతారామ దాసకవిచే రచింపబడినది. వీరు నర్సారావుపేట తాలూకా రూపెనగుంట్ల పుర నివాసుడు. ఉమామహేశ్వర వరప్రసాద లబ్ధ కవితా విలాసుడు. సకల జన మనోల్లాసుడు. శ్రీవత్స గోత్రుడు. రూపెనగుంట్ల వంశజుడు. భాస్కరాంహ్వయ పాత్రుడునగు వీరయామాత్యుని సుపుత్రుడు.

వీరు రూపెనగుంట్ల పుర నివాసులగుటయే గాక రూపెనగుంట్ల వంశజులని తెలియుచున్నది. జానపద భిక్షుక గాయకులలో "పిచ్చుకగుంట్ల' జాతి యుండుటచే వీరి వంశమునకు కేదైన సంబంధమున్నదేమో ననిపించుచున్నది.

జంగములు చెప్పెడి కథ జంగము కథ. వారుపయోగించెడి వాయిద్యములగు బుర్రలే (బుడిగలే) గుమ్మెటలని పిలువబడును. అందుచే నీకథ గుమ్మెట కథగా పిలువబడును. ఈ బుర్రలు చిన్నవిగా నుండి యిత్తడి లేక కంచుతో చేయబడి యుండును. వీరిని గూర్చి రామరాజుగారిట్లు పేర్కొనిరి.[2]

---

1. హరిశ్చంద్ర మహారాజు చరిత్ర. జంగములు చెప్పెడి గుమ్మెట కథ. 1906 మదరాసు. సీతారామదాసు కవి.
సంపడి నాగదాసను కవిచే లేఖ ప్రమాద జనిత దోషంబులు లేకుండునటుల బరిష్కరింప బడినది. యతిరాజుల నాయుడిగారి శ్రీ గోపాల విలాస ముద్రాక్షరశాలయందు ముద్రించి ప్రకటింప బడియె. 1906 మదరాసు. వెల. 0-6-0 అణాలు.

2. జానపద సాహిత్యము. డా॥ బి. రామరాజుగారు పే 773 (సిద్ధాంత వ్యాసగ్రంథము)

"శారద కాండ్రను వంతపాట పాడెడి స్త్రీలు కాని పురుషులు కాని వాయించే బుర్రలు పంటివే జంగముల బుడిగెలు. ఇవి కొంచెము చిన్నవిగా నుండుటయే గాక ఇత్తడి లేక కంచుతో చేయబడును శారదకాండ్ర బుర్రలు కూజా ఆకారమున నుండెడి మట్టితో చేయబడు వాద్యములు. వానికొక వెత్తెపు చట్రమును బిగించి ఒకవైపు చట్రమునకు తోలు బిగింతురు. రెండవ వైపు కూజా మూతి అనాచ్ఛాదితముగా నుండును దీనిని మెడకు వ్రేలాడ వేసికొన్న కడుపుపై నడ్డముగా నుండును. కుడిచేతి వేళ్ళతో చర్మమును పైనను ఎడమ యరచేతితో అనాచ్ఛాదితముగా నున్న మూతిపైనను వాయించుట పరిపాటి. జంగముల వాద్యము కూడ ఇటులనే యుండును. కాని వీరు మట్టి కూజాలకు బదులు కొంచెము చిన్నగా నుండు ఇత్తడి లేక కంచు కూజాలను వాడుదురు. ఇంతియే భేదము. జంగములందరు శైవులు. వీరు చెప్పెడు కథలకు జంగము కథలని పేరు. జంగం కథ వరుస రగడకు సమీపముగా నుండును. జంగములు తొలుత కేవలము శైవసంబంధమగు కథలనే చెప్పెడు వారైనను రాను రాను శైవేతర కథలను కూడ చెప్పుచున్నారు.

ఈ విధముగా నీ జంగములు బుడిగెలతో వాయించుచు రాగయుక్తముగా పాడుచు కథలు చెప్పెదరు. ఈ హరిశ్చంద్రోపాఖ్యాన జంగము కథ వినాయక ప్రార్థనతో ప్రారంభము చేయబడినది. ఇందు కందము ఆటవెలది సీసము లేక వృత్తములు కూడ రాగతాళములలో కూర్చబడినవి. అనేకములగు కీర్తనలు కూడ గలవు.

వినాయకప్రార్థన.

క॥ గజవదన ఏకదంత
రాజితాద్రి విహారపుత్ర రాజితగాత్ర
త్రిజగంబుల సేవింతురు
భుజ గద రాము ప్రకాశ బోవుము దేవా!

అనుచు కథా ప్రారంభము చేయబడినది.

తదుపరి వరుసగా సరస్వతీ, త్రిపుర సుందరీ కీర్తనలు శ్రీ లక్ష్మీస్తోత్రములు కూర్చబడినవి.

ఆంధ్ర కవీశ్వర స్తుతి చేయుచు తిక్కన, పోతనలను, కాళిదాసుని, దండి, భవభూతులను, భాస్కర కవిని, భీమ బాణులను, రంగనాథులను మాత్రమే పేర్కొనెను.[1]

సీ॥ శ్రీ రమ్యమైన యీ క్షితి నాంధ్ర కవులను
ప్రస్తుతించెద నేను బాగుగాను।
తిక్కన పోతన ధీవరులకు మ్రొక్కి
కాళిదాసాది శంకరుల వేడి
దండిని భవభూతి నలరించి కొల్చి।
భాస్కర కవి భీమ బాణుని దలచి
వరుస చితీహణుని వర్ణించి మదిలోన
రామకృష్ణాహ్వయరంగనాథు

పూర్వకవులను గొనియాడు పుణ్యకథను।
జెప్ప బూనితి కాశీశు మెప్పిదముగ
వినుడి జనులార సత్కథా విధము మీకు
దెలియ బల్కెదు బాగుగా తేటగాను

అనుచు పేర్కొని తదుపరి వంశ వర్ణనమును కీర్తించి "సుకవి జన నమస్కారంబును కుకవి జన బహిష్కారంబు గావించి" అని సుకవుల తిరస్కారము కూడ జేసినాడు.

పాండవులు వనవాసమున కేగుట తరువాత మార్కండేయుడు హరిశ్చంద్రోపాఖ్యానము చెప్పుట మొదలగునవి. గౌతమాదులు హరిశ్చంద్రుని కథను వరుసగా వర్ణించి చెప్పెను. ఇది సంగీత రూపములవలె పాటలతో కూర్చబడినది. నేటికిని పల్లెలలో నీ కథలు వాడుకలో నున్నవి. ఇట్టి కథలు వారికి భక్తి, ముక్తి, వైరాగ్యములను, నీతిని, సమస్త జ్ఞానమును మనోల్లాసమును కలిగించు చుండును.

హరిశ్చంద్ర మహారాజు కథ (పాట)

కొత్తపల్లి సూర్యారావు.

హరిహరీ నారాయణ ణాదినారాయణ అను పాట వరుసలో ఇది వ్రాయబడినది.[1] జానపద సాహిత్యములో పేర్కొనదగినవి చక్కని వరుసలతో కూడిన పాటలు. ఒకటి లేక రెండు వాయిద్యములలో వీరు వరుస తప్పక నెంతో శ్రావ్యముగా పాడుచుందురు. విశాఖపట్టణ జిల్లాలోని 'హరి హరీ నారాయణా ది నారాయణ' అను పదముతో కూర్చిన పాటను ఎంతో శ్రావ్యముగా పాడుచుందురట. ఆ వరుసకు ముగ్ధులైన సూర్యారావు గారు హరిశ్చంద్రుని కథ నదే వరుసలో వ్రాసినారు. ఇందు ప్రతి చరణమునందు వరుసగా నైదేసి మాత్రలవి యేడు గణములను, చివర నాల్గు మాత్రల గణమును కాన్పించుచున్నవి. ఇది తరువోజకు. సీసమునకు కూడ దగ్గరగా నున్నదని శ్రీ బిరుదురాజు రామరాజుగారు జానపదగేయ సాహిత్యమున నిట్లు పేర్కొనిరి[2].

"హరిహరీ నారాయణ ణాది నారాయణా, కరుణించి, మమ్మేలు, కమల లోచనుడా! ప్రతి చరణమున ఐదేసి మాత్రలవి ఏడు గణములును చివరన నాలుగు మాత్రల గణములును కలవు. చివర గణములను రెండు సూర్య గణములుగా పెంచుకొన్నచో నది సీస పద్య పాదమగును. ఇది తరువోజకు గూడ సమీపముననే యున్నది. కొన్ని పాటలను సంస్కృత వృత్తములలో **గూడ నంటగట్ట వచ్చును".**

ఇట్టి పాటలు రామాయణ, భారత, భాగవతాది కథలే గాక యెన్నో సాంఘిక కథలు కూడ వాడుకలో నుండును. వాటిని చూచిన కవి నాటి స్థితి తలంపునకు రానీకే కథ వ్రాసితినని పేర్కొనుటయే గాక యితర భాషలో వాడుకలో నున్న కొంత క్రొత్త హరిశ్చంద్రుని కథలు గూడ చేర్చి వ్రాసితినని

---

1 హరిశ్చంద్ర మహారాజు కథ కొత్తపల్లి సూర్యారావు 1906.
శ్రీ సరస్వతీ ముద్రాక్షర శాలలో గ్రంథకర్త వలననే ముద్రింపబడి ప్రచురింపబడెను. కాకినాడ. వెల. 0-4-0 మొదటి కూర్పు 1000

2. డా॥ బి. రామరాజుగారు M.A. Phd. జానపద గేయ సాహిత్యము. జానపద గేయముల వరుసలు. త్రినాథ చరిత్ర పదము పేజీ. 777.

పీఠికలో పేర్కొనిరి.[1] ఇందు 1300 చరణములు కలవు.

కావ్యములో వలెనే దైవ ప్రార్థనతో కథ ప్రారంభము గావించెను. "శ్రీ మహాదేవ గౌరీ ప్రాణ నాథ సర్వేశ్వరా రక్షింపు మెల్ల కాలంబు నీ పదంబులకు గౌరీ పాదములకు నే మ్రొక్కెదను నిత్యంబు మోక్షంబు కొరకు నారాయణుని లక్ష్మి నలినాక్షి మది దలచి బ్రహ్మను ప్రార్థించి యా శారదను దలచి మునుల నెల్లను మ్రొక్కి మున్న లోక మెచ్చుట పాట పాడెదు వారి బహుమతులు చేసి ఎవ్వరే వరుసతో నే కథను కోరినప్పుడిట్లు పాడు నాయన్న మ్రొక్కెదను నాయన్న లచ్చన్న నాకమున కేగిన నాటి నుండియు నాకీ పాట పయి ప్రియము కలిగి యుండను జూచుచుండుట కాబట్టి నే నొక్క కథలో మున కెల్ల దెలియునట్లుగ వ్రాయ దెంపు చేసితిని!"

ఇందు శివ పార్వతులను, లక్ష్మి నారాయణులను, శారదా బ్రహ్మలను ప్రార్థించినాడు. మునులకు మ్రొక్కెను. లోకమున మెప్పొంద పాడెదు వారిని స్తుతించి చక్కని వరుసలో శ్రావ్యముగా పాడు తన అన్న గారగు లచ్చన్న గారికి కూడా మ్రొక్కెను. తదుపరి కావ్యములో వలెనే సత్యహరిశ్చంద్రుని కథను స్తుతించెను.

"ఏ రాజు కథ వ్రాయ నెల్లవారికి తెలియు పసిపిల్ల బాలాది ప్రముఖంబు గాను! అని యూహ చేసి చక్కని మార్గ మెంచితిని ఆలకింపుడు మీరు బాగుండున గను!"

అని కథా ప్రశస్తిని కీర్తించెను. తదుపరి హరిశ్చంద్రుని సత్య సంధతను స్తుతించెను.

"దానములు నిలువవు ధర్మములు నిలువవు
సత్య వాక్యంబుండు సర్వకాలంబు!
గుళ్ళు నిలువవు పెద్ద గోపురము నిలువదు
సత్య వాక్యము నిలుచు సర్వ కాలంబు॥

1. హరిశ్చంద్రోపాఖ్యానము - పీఠిక.

అగ్రగ హారములు వ్యవహారములు నిలువవు
సత్య వాక్యము నిలుచు సర్వకాలంబు"

అని దానధర్మములు శాశ్వతము కావు. గుళ్ళు, గోపురములు ఎల్లకాలము నిలువవు, సత్య వాక్యము మాత్రమే సర్వకాలము నిలుచునని వర్ణించినాడు. తదుపరి గౌరనాదుల కావ్యములో వచ్చే అయోధ్య పుర వర్ణనాదులు వరుసగా చేయుచు కథ మార్చబడినది.

కథాంతమందు హరిశ్చంద్రుని సత్యసంధతను పరీక్షించిన పిమ్మట సర్వమును సుఖాంతమై అందరు నేగిరి. కాశీరాజు మాత్రం హరిశ్చంద్రుని సమీపమున నుండెను. కాశీరాజు తన మందిరమునకు తోడ్కొని పోయి గౌరవముగా అయోధ్యకు పంపెనని నెంతో రమ్యముగా వర్ణించెను.

"ముని గణము చనియెను. ముగ్గురు మూర్తులు చనిరి. యా వశిష్ఠుని గూడి యరిగె కౌశికుడు। కాశీరాజా రీతి గౌతుకంబున హరిశ్చంద్రుని భార్యతో సత్తనయుని తోడ। మంత్రి తోడను తన మందిరమ్మునకు దీసుక పోయి పన్నీట శుద్ధోదకముల స్నానములు చేయించి సకల భూషణములను కాంచనాంబరములను వేడ్క నిచ్చె। నటుగాయి పిండివంటలను భోజన మిడి, మేళములు తాళములు గావించి కొన్నాళ్ళు సుఖగోష్ఠి నున్న యామీద। రథముపై నెక్కించి రమ్యముగా నెసరారు నేనుగులు, గుఱ్ఱములు, ఎల్ల సేనలును। వెంట గా నేగి విశ్వ విసుతము గాగ నయోధ్యలోన బట్టాభిషేకంబు। నా హరిశ్చంద్రునకు నమరంగ గావించి యతనిచే మన్ననల నమితముగ బొంది యెల్లవారలకు నీ వృత్తాంతమును తెల్పి కాశీరాజేతెంచె కాశీ పట్టణమునకు"।[1]

"ఇందు నేను కొన్ని పాడుకొను వారికి సులభముగా నుండవలెననియు నర్థము కఠినమగుననియు నెంచి బుద్ధి పూర్వకముగా నక్కడక్కడ వెలితి మాటలను విసంధులను గూర్చినాడను. వానిని మన్నింతురు గాక" అని తెలిపినాడు.

---

1. హరిశ్చంద్ర మహారాజు కథ పేజీ ౖ౭౬ (అంతము.)
2. హరిశ్చంద్ర మహారాజు పీఠిక

ఈతడు తూర్పు గోదావరి జిల్లా పిఠాపురమునకు సమీపమందున్న చెందుర్తి నివాసి యని బ్రాహ్మణ కులజుడని రామన్న సుబ్బమ్మలకు పుత్రుడని కథాంశమందు పేర్కొనబడినది.[1]

ఇంతటి ప్రఖ్యాతమైన కథను చక్కని పాట పసతో కథా రూపముగా వర్ణించుట విశేషము. వేదకాలము నుండి ప్రఖ్యాతి వహించిన ఈ కథ జానపద సాహిత్యమున కూడ ప్రవేశించి 'యక్ష గానముగా' జంగమ కథగానే గాక పాటగా కూడ వెలయుట పేర్కొనదగినది. అట్టి సుప్రఖ్యాతిగాంచిన హరిశ్చంద్రోపాఖ్యానము చలన చిత్ర రంగమున ప్రవేశించి విశేష ఖ్యాతి నార్జించినది.

---

1. హరిశ్చంద్ర మహారాజు కథ పేజీ 55

ఉపాఖ్యానము కాని

హరిశ్చంద్రోపాఖ్యానము

ఐతరేయ బ్రాహ్మణమునందు శునశ్శేఫోపాఖ్యానము వర్ణింపబడినది. తదుపరి వెలసిన పురాణములు శునశ్శేఫునకు ప్రాధాన్యమును తగ్గించి 'హరిశ్చంద్రోపాఖ్యానము' గా పేర్కొనినవి. తెలుగు మారనాదుల అనువాదములందు హరిశ్చంద్రోపాఖ్యానము గానే వెలసినవి. దీనిని ప్రత్యేక కావ్యముగా తీర్చి దిద్దిన గౌరన 'హరిశ్చంద్రోపాఖ్యానము'గానే పేర్కొని ఆ ఉపాఖ్యాన శబ్దమునకు శాశ్వతత్వమును సాహిత్య లోకమును వెలయింప చేసినాడు. తరువాత వెలసిన ప్రసిద్ధ కవులగు శంకరకవి శరభకవి మొదలగు వారు తమ హరిశ్చంద్ర కావ్య ప్రబంధములకు హరిశ్చంద్రోపాఖ్యానమనియే పిలిపిరి. రామరాజ భూషణుని హరిశ్చంద్రనలోపాఖ్యానము, తక్కెళ్ళపాటి లింగనామాత్యుని ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము ఉపాఖ్యానము గానే పేర్కొనబడినవి. అంతియే గాక అనేక ఆధునిక సాహిత్య ప్రక్రియలగు వచన నాటక, ప్రబంధ, యక్షగాన, హరికథాదులు అన్నియు 'హరిశ్చంద్రోపాఖ్యానము' గానే పిలువబడుచున్నవి.

వైదిక గ్రంథములందు, పురాణేతిహాసములందు అంతర్భాగమైన ఈ ఉపాఖ్యానము తెలుగు సాహిత్యము నందు కావ్యరూపమున వెలసినది. ఈ కావ్యము, వస్తువు, నాయకుడు, రసము, వర్ణనము మొదలగు ప్రబంధ లక్షణముల నన్నిటిని పుష్కలముగ కలిగి యున్నప్పటికి గౌరన దీనిని హరిశ్చంద్రోపాఖ్యానముగానే పేర్కొనినాడు. ఇది కేవలము పురాణమునందు

ప్రసిద్ధి వహించిన ఆ సత్యహరిశ్చంద్రుని కథయే అని చెప్పుటకు మాత్రమే దీనినట్లు గౌరన పేర్కొనినాడు. కాని ఇది ఖుద్రాచి కాదని చెప్పవచ్చును. గౌరన కావ్యము ద్విపద కావ్యమగుటచే తెలుగు దేశీయ ఛందోబద్ధమైన ఈ ద్విపద కావ్యము ప్రత్యేక ప్రబంధముగా పేర్కొనుటకు ఎంతమాత్రమును 'ఉపాఖ్యాన' శబ్దము అడ్డు రాదని చెప్పవచ్చును. మరియు గౌరనకు పూర్వమే 'రంగనాథ రామాయణము' వంటి ద్విపద కావ్యములు తెలుగు సారస్వత సృష్టిలో అఖండ ఖ్యాతిని ఆర్జించుట చేతను ఆ ద్విపద దేశీయ ఛందముపై అభిమానము మిక్కుటమగుట చేతను ఈ ద్విపద రచనను చేపట్టెనని చెప్పవచ్చును. పాత్ర పోషణ సందర్భ పాత్రల సృష్టి సన్నివేశ సౌరభము సంభాషణా చాతుర్యము, వర్ణనా ప్రాధాన్యము కలిగి చక్కని కావ్యముగా సృష్టించిన గౌరవము గౌరనదే యగును. ఈ విధముగ చూచినచో 'మనుచరిత్ర' 'వసుచరిత్ర' మొదలగు మహా ప్రబంధములు 'చరిత్ర'లుగానే పేర్కొనుట వాని ఘనతకు లోపము లేదనియే చెప్పవచ్చును.

హరిశ్చంద్రుడు:- అట్టి ప్రసిద్ధి వహించిన 'హరిశ్చంద్రోపాఖ్యాన'ము నందు హరిశ్చంద్రుడు నాయకుడు. ఈతడు సూర్య వంశీయుడని త్రిశంకు నందనుడని ఐతరేయ బ్రాహ్మణము మొదలుకొని సర్వ పురాణములు కీర్తించినవి.[1] సూర్యవంశ వర్ణనము నందును హరిశ్చంద్రుని కథను తెలుపు

---

1. పద్మపురాణము—అష్టమో అధ్యా 244 శ్లో వాయు పురాణము ద్వితీయ భాగ శివ పురాణము అష్ట త్రింశో అధ్యాయము, ఐతరేయ బ్రాహ్మ, విష్ణు పురాణ, మార్కండేయ పురాణము, దేవీ భాగవత, భాగవత భారతాదులలోని హరిశ్చంద్రుని ప్రసంగము ముందే చర్చించబడినది.

సందర్భమునను త్రిశంకు నందనుడు హరిశ్చంద్రుడనియే పేర్కొనినవి. తెలుగు కన్నడ కావ్య కల్పనము నందును త్రిశంకు నందనుడు హరిశ్చంద్రు డనియే కలదు. కాని ఆధునిక సాహిత్యమున వెలసిన "హరిశ్చంద్రోదయము"[1] అను నాటకమునందు —

"హరేః చంద్రే జాతః హరిశ్చంద్రః" అను వ్యుత్పత్తి ననుసరించి హరికి చంద్రునకు జన్మించిన వాడు హరిశ్చంద్రుడని కథ వర్ణించబడి యున్నది. కాని దీనికి ఆధారమైన పురాణముగాని గ్రంథము కాని పేర్కొనుట యందున దీనిని గురించిన వివరములు తెలియకున్నవి. అంతియే గాక హరిశ్చంద్రుని నామము మొదట 'హరి' యని చంద్ర శబ్దము శ్రేష్ఠవాచకముగా "రామచంద్రుడు" మొదలగు నామములందు చేరినదని పేర్కొనినాడు. కాని దానికి ఎచ్చటను ఆధారము కానరాదు. 'హరిశ్చంద్రుడు' నృప విశేషమని మాత్రమే శబ్ద కల్ప ద్రుమాదులు పేర్కొనినవి.[2] హరిః చంద్రుడు హరిశ్చంద్రు డగుటకు అవకాశము లేనందున హరియే హరిశ్చంద్రుని పూర్వ నామమగుటకు తగిన ఆధారములు కానరాకున్నవి.

చంద్రమతి:- హరిశ్చంద్రుని భార్య శైబ్య యని ఐతరేయ బ్రాహ్మణము నందే కాక సత్య హరిశ్చంద్రుని కథను వర్ణించిన మార్కండేయ పురాణము నందును పేర్కొన బడినది. హరివంశ దేవీ భాగవతము లందు త్రిశంకుని భార్య కేకయ వంశజ యైన 'సత్యరథ' యని పేర్కొనినవి.[3] శిబికుమారులు 'వృషదర్భ' సువీర, మద్ర కేకయులని భారత, భాగవతాదులు పేర్కొనుచున్నవి. అట్టి కేకయ వంశజయగు త్రిశంకుని భార్య

1. హరిశ్చంద్రోదయము:- పండిత యడవల్లి వెంకటకృష్ణశాస్త్రి బందరు సుధర్మా ముద్రాక్షరశాల (1923) 88 పుటలు.
2. శబ్దకల్పద్రుమము—5 భాగం పేజీ 520— శబ్దకల్పము హరిశ్చంద్రః నృప విశేషః త్రేతా యుగమునందు సూర్యవంశమున ఇరువది యెనిమిదవ రాజు.
3. హరివంశము - 10వ అధ్యాయము. 24శ్లో.
"తస్య సత్యరథానామ పత్నీ కేకయ వంశజా।
కుమారం జనయామాస హరిశ్చంద్ర కల్మషమ్"॥

'సత్యరథ' కోడలు 'శైబ్య'. ఈ శైబ్య శివ వంశమున జన్మించిన దనుటకు అవ కాశము కలదు. కాని శైబ్య నామము 'చంద్రమతి' అనుటకు తగిన అవ కాశము కలదు. కాని శైబ్యనామము 'చంద్రమతి' అనుటకు తగిన అవ కాశము పురాణములను బట్టి కానరాదు గౌరనాదుల హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యము లందు హరిశ్చంద్రుని భార్య చంద్రమతి వంశ నామము లెచ్చటను పేర్కొనలేదు. కాని తర్వాతి కాలపు లింగనామాత్యుని 'ఉత్తర హరిశ్చంద్రో పాఖ్యాన' కావ్యమునందు 'చంద్రమతి' కోసల దేశాధిపుడైన జ్యోతిష్మంతుని కూతురని చెప్పబడినది. తదుపరి ఈ కన్య తండ్రిచే నీటిలో విడపబడి 'మయుని'చే రక్షింప బడెనని వర్ణించినది. అడిదము సూర కవి తన 'కవిజన రంజనము' నందు 'చంద్రమతి' ఉశీనర దేశపు రాజకుమార్తెయని పేర్కొని నాడు. వజ్ఝల వారు హరిశ్చంద్ర నలోపాఖ్యాన పీఠికలో భారతము నందును చంద్రమతి యుశీనరదేశపు రాజకుమార్తెయని యున్నదని తెలిపిరి. ప్రక్షిప్త మని కొందర భిప్రాయ పడుచున్న మహాభారత సంక్షిప్త హరిశ్చంద్ర కథ యందు హరిశ్చంద్రుని భార్య యుశీనర దేశపు రాజ పుత్రిక యని యున్నది. శిబియను వాడు శినరాపత్యమని భారతమున వేరొక చోట జెప్ప బడి యుండుటచే పురాణ ప్రసిద్ధమగు 'శైబ్య' అను దానికి మాఱుగ ఔశీనరి అనుట విరుద్ధము గానేరదు శైబ్యయని 'ఔశీనరి' అను నామములు తండ్రి వంశ మును బట్టి కలుగుటచే ఈమెకు 'చంద్రమతి' యను నామముండుటకును అవకాశము కలదు. చంద్రమతి అనగా చల్లని మనసు కలదని కాని చంద్రుని యందు మనసు కలదని కాని చెప్పుటకు అవకాశము గలుగుచున్నది. కాని ఈ 'చంద్రమతి' నామము మొదట తెలుగు కావ్యమగు గౌరన హరిశ్చంద్ర కావ్యమునందు వలెనే కన్నడ రాఘవాంకుని కావ్యమునందును కానవచ్చు చున్నది. అంతియేగాక 'స్కాంద తీర్థ ఖండస్థ' కథయని పేర్కొనబడిన భాగమందును కలదు.

---

1. హరిశ్చంద్ర నలో పీఠిక పేజీ 66. వజ్ఝల చిన సీతారామశాస్త్రి
"ఉశీనరస్య రాజర్షే ర్దుహితా పుణ్య లక్షణా"
భార. అర అ77 బొంబాయి ప్రతి.

రోహితాశ్వుడు:- రోహితుడని ఐతరేయ బ్రాహ్మణాదులు పేర్కొనినవి. సూర్యవంశ నామములను బట్టి 'కువలయాశ్వుడు' అని పురాణములందే కాన వచ్చుచున్నది. రోహితాశ్వుడన ఎట్టిని గుణములు కలవాడని అర్థము దొరకు చున్నది. అందుచే ఎట్టిని గుణములు కలవాడను అర్థమును పట్టి ఆ నామ మేర్పడుట కవకాశము కలదు. కాని లోహితాశ్వుడని గౌరన వాడుకను బట్టి తదుపరి కవు లట్టే పేర్కొనిరి. కాని ఆధునిక కావ్యములందు క్రమముగా "లోహిదాసుడని" మార్పు చెందుచు వచ్చినది.

ఉపసంహారము

"సత్యం వద - ధర్మం చర"

అనునది మన వేద వాక్కు. సత్యమును మించిన వ్రతము కాని ధర్మాచరణమును మించిన దానము కాని లేదని మన శాస్త్రవేత్తల మతము. అట్టి లోకోత్తర గుణములు కలిగిన వాడే యిహ పర సౌఖ్యము లందునని పురాణములు పేర్కొనుచున్నవి. అట్టి గుణములు పుణికి పుచ్చుకొన్న వాడే త్రిశంకు నందనుడైన హరిశ్చంద్రుడు. ధీరోదాత్తుడైన హరిశ్చంద్రుడు సత్యమును పలికి ధర్మమును పాలించినాడు. అందుకే ఈ కథ మిగిలిన కథలన్నిటి కంటె జనుల మనంబులు చూరగొనుట కవకాశము కలిగినది. గాంధీజీ వంటి మహాపురుషులకు ఆదర్శమై నిలచినది. ఎందరో మహానుభావులగు కవులు ఈ కథా వస్తువును చేపట్టి తమ కావ్యములను నిర్మించి సాహిత్య జగత్తున శాశ్వత కీర్తిని గడించినారు. వేదము నందలి అంశము లెన్నియో క్రమముగా మార్పులు చెందుచు కావ్య రూపము నందినవి. అట్టి వానిలో హరిశ్చంద్రోపాఖ్యానము ఒక విశిష్ట స్థానము నాక్రమించి యున్నది.

1. వేదమునందు మంత్ర రూపమున ఉన్న అంశములే బ్రాహ్మణముల యందు ఉపాఖ్యానములుగ వెలసినవి. ఈ ఉపాఖ్యానములే పురాణములయందు సందర్భమును బట్టి కొలది మార్పులతో వెలసినవి. ఆఖ్యానములలో అంతర్భాగములైన ఇవి వస్తువు, నాయకుడు, రసము, మొదలగు కావ్యలక్షణములతో అఖ్యానములను మించినవి. అందులకే కవులచే నాకర్షింపబడి కావ్య జగత్తున వ్యాపించినవి. ఇట్టి ఉపాఖ్యానములలో హరిశ్చంద్రోపాఖ్యానము మొదట పేర్కొనదగినది. ఈ విషయమే ప్రథమ ప్రకరణమున దృష్టాంతీకరించబడినది.

గాంధీజీ తన ఆత్మకథలో హరిశ్చంద్ర నాటకమును శ్రవణ పితృ భక్తి నాటకమును చిన్న తనమున చూచి దానిని తన జీవితా దర్శముగ నిలుపుకొంటినని పేర్కొనినాడు.

2. హరిశ్చంద్రోపాఖ్యానము వేద పురాణేతిహాసములయందు విచిత్రమైన మార్పులను చెంది చివరకు 'సత్య సంధతకు' ప్రాధాన్యము కలిగి వెలసినది. మంత్ర ప్రధానమైనవి వేదములగుటచే అశ్వమేధాది యాగములందు పఠించబడు శునశ్శేపుని మంత్రములే క్రమముగా హరిశ్చంద్రోపాఖ్యానముగా వెలసినవి. ఇది రెండవ ప్రకరణమునందు వివరించబడినది.

3. పదునొకండవ శతాబ్దినుండి ఆంధ్ర సాహిత్యము అభివృద్ధి చెంద నారంభించినది. సాహిత్యము ఏయే యుగముల యందు ఏయే రూపములుగ వెలసినదో హరిశ్చంద్రోపాఖ్యానము ఆ యుగ సాహిత్య ప్రక్రియ కుదాహరణ గ్రంథముగ వెలయుట ఈ కథాప్రాధాన్యము తెలుపుచున్నది. సతీసావిత్రి కథవలెనే ఈ హరిశ్చంద్రోపాఖ్యానము నందు ఏ కథయందును కానరాని విధముగ సత్యపాలనము గావింపబడి కరుణము పోషింప బడినది ఉపాఖ్యానమును చూచిన చదివిన, వినిన గుండెలు పగులునట్లు విచారించని వారుండరనుట అతిశయోక్తి కానేరదు.

4. సాహిత్య జగత్తున మొదట స్వతంత్ర కావ్యముగ గౌరన ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానము వెలసినది. ఇందలి వర్ణనలు స్వతంత్రములై రామాయణము నందలి సంఘటనలను తలపింప జేయుచున్నవి. మాయామృగ కల్పనమే గాక శూర్పణఖ పాత్ర సృష్టియందు కానవచ్చుచున్నది. ఈ విషయమును నాల్గవ ప్రకరణమునందు చర్చించితిని.

5. ఈ గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమునకును కన్నడ రాఘవాంకుని హరిశ్చంద్రోపాఖ్యాన కావ్యమునకును ఎంతయో సన్నిహితత్వము కానవచ్చుచున్నది. నూతన సృష్టియందు సంఘటనలయందు వర్ణనాదుల యందు ఏకత్వము కలదు. అందుచే వీరిరువురి తులనాత్మక అధ్యయనము జరిపితిని.

6. గౌరన ద్విపద కావ్యము ననుసరించియే శంకర, శరభ కవులు తమతమ హరిశ్చంద్రోపాఖ్యాన ప్రబంధముల వెలయింపజేసిరి.

7. ప్రబంధయుగమున వెలసిన సాహిత్య ప్రక్రియలలో ద్వ్యర్థి కావ్యమొక విశిష్టస్థానము నాక్రమించినది. ఆ యుగమున హరిశ్చంద్ర నలోపాఖ్యానము వెలసినది. షట్చక్రవర్తులలో హరిశ్చంద్రుడు మొదటి వాడగుటచే

షట్చక్రవర్తుల చరిత్రలలో హరిశ్చంద్రుని కథ ప్రధానస్థానము నాక్రమించినది.

8. ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము కూడ ఉత్తర రామాయణము వలెనే వెలసినది. మరి యే ఇతర కథయును తెలుగు సాహిత్యమున ఉత్తరకథ వెలువడలేదని చెప్పవచ్చును. పంచమ ప్రకరణమున యీ విషయము వివరింపబడినది.

9. ఆధునిక సాహిత్యమున వెలసిన నాటక, ప్రబంధ, వచన, యక్షగాన, హరికథ, ప్రభృతి సాహిత్య ప్రక్రియలో హరిశ్చంద్రోపాఖ్యానము విశిష్టస్థాన మాత్రమించుకొనినది. ఒక కవిచేగాక పలువురిచే నీ కావ్యరచన కావింపబడుట విశేషము. ఆ కవులు ఇతివృత్త భేదముకాక వర్ణనలలో నూతన కల్పనలో తమ కవితా చమత్కృతిని వెలియింప జేసిరి. ఇంత లోక వ్యాప్తి గడించిన ఉపాఖ్యానము తెలుగు సాహిత్యమున మరియొకటి కానరాదని వక్కాణింప వచ్చును.

ఓమ్ తత్సత్

ఉపకరించిన గ్రంథములు.

(అకారాది క్రమము)

సంస్కృత గ్రంథములు.

1. ఋగ్వేదము.
2. ఐతరేయ బ్రాహ్మణము.
3. కావ్యాధర్మము - దండి.
4. గురుబాల ప్రబోధిక.
5. దేవీ భాగవతము.
6. పద్మపురాణము.
7. నిరుక్తము.
8. పాణిని సూత్రములు.
9. భారతము.
10. భాగవతము.
11. మను ధర్మశాస్త్రము.
12. బ్రహ్మ పురాణము.
13. బ్రహ్మాండ పురాణము.
14. మార్కండేయ పురాణము.
15. రామాయణము.
16. లింగ పురాణము.
17. వాయు పురాణము.
18. వాచస్పత్యము.
19. వేదార్థదీపిక.
20. శతపథ బ్రాహ్మణము.
21. శబ్ద కల్పద్రుమము.
22. శివపురాణము.

23. సాహిత్య దర్పణము.
24. స్కాంద పురాణము.
25. హరివంశము.

ఆంధ్ర గ్రంథములు.

1. ఆంధ్ర నవలా పరిణామము	డా॥ బి. వి. కుటుంబరావుగారు
2. ఆంధ్ర ప్రబంధము-అవతరణ వికాసములు.	ఆచార్య కాకర్ల వెంకటరామ నరసింహంగారు
3. ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణము	వెలమచర్ల రంగాచార్యులు
4. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర.	డా॥ యస్.వి. జోగారావుగారు
5. ఆంధ్ర రచయితలు.	మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు.
6 ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యాన పీఠిక	పూండ్ల రామకృష్ణయ్య
7. కవితరంగిణి సంపుటములు	చాగంటి శేషయ్యగారు.
8 కావ్యాలంకార సంగ్రహము.	సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు.
9. జానపద గేయ సాహిత్యము	డా॥ బి. రామరాజుగారు.
10· తెలుగు నాటక వికాసము	డా॥ పి.యస్.ఆర్. అప్పారావు గారు
దేవీ భాగవతము.	తిరుపతి వేంకట కవులు.
శ్రీమదాంధ్ర మహాపురాణము.	డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు.
భారతము.	ఆది, సభా, అరణ్యపర్వములు నన్నయ
1. భాగవతము	సప్తమ, అష్టమ, నవమ స్కంథములు పోతన.
i. మనుచరిత్ర	అల్లసాని పెద్దన.
16. పల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి సన్మాన సంచిక.	

17. మార్కండేయ పురాణము. — మారన.

18. నవనాథ చరిత్ర. — గౌరన

19. వేదవాఙ్మయ చరిత్ర. — మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు.

20. శృంగార నైషధము. — శ్రీనాథుడు.

21 సమగ్ర ఆంధ్ర సాహిత్య సంపుటములు. — ఆరుద్ర.

22. సాహిత్య సోపానములు. — డా॥ దివాకర్ల వెంకటావధాని

23. (గౌరన) హరిశ్చంద్రోపాఖ్యాన పీఠిక. — నిడదవోలు వెంకటరావుగారు.

24. (గౌరన) హరిశ్చంద్రోపాఖ్యాన పీఠిక — డా॥ పి. యశోదారెడ్డిగారు.

25. హరిశ్చంద్ర నలోపాఖ్యాన పీఠిక — పూండ్ల రామకృష్ణయ్య.

26. ,, ,, ,, — శ్రీ వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారు

27. హరిశ్చంద్రోపాఖ్యాన పీఠిక (కన్నడ రాఘవాంక) — ఎన్. బసవరావు. బసప్ప.

28. తిరుపతి మద్రాసు, తంజావూరు, ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగార సూచికలు.

1. Thirthayatra Section (Section of Pilgrimages)
2. Ram Sawdesa Ram — English Dictionary.
3. Apte's Sanskrit English Dictionary.
4. Macmuller Ancient Sanskrit Literature.
5. Bhoja's Srungara Prakasa by Sri V. Raghavan.
6. Devebhagavatha — Thesis of Ph. D. by P.G. Lalye.
7. History of Sanskrit literature. Krishnamachari.
8. Studies in upapurana — Dr. R.C. Hazra.
9. History of Indian Literature by M. Winternitz.
10. An Index to the Names in the Mahabharatha by S. Sorenson.
11. Catalogue of the Sanskrit and Prakrit.

Manuscripts in the Library of the India Office London.

ఉపలబ్య హరిశ్చంద్రోపాఖ్యానములు.

(కాలక్రమము)

1. హరిశ్చంద్రోపాఖ్యానము	ద్విపద	గౌరన	
2. హరిశ్చంద్రోపాఖ్యానము	ప్రబంధము	శంకరకవి.	
3. హరిశ్చంద్ర నలోపాఖ్యానము	ద్వ్యర్థికావ్యము	రామరాజభూషణుడు.	
4. హరిశ్చంద్రోపాఖ్యానము.	ప్రబంధము	శరభకవి.	
5. కవిజన రంజనము	ప్రబంధము	అడిదము సూరకవి.	
6. షట్చక్రవర్తుల చరిత్ర	,,	మల్లారెడ్డి.	
7. షట్చక్రవర్తుల చరిత్ర	,,	రామచంద్రకవి.	
8. ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము	,,	తక్కెళ్ళపాటి లింగనామాత్యుడు	
9. ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము	,,	చంద్రశేఖరకవి.	
10. ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము	ప్రబంధము	జూపూడి సంజీవరాయమాత్యుడు.	
11. హరిశ్చంద్ర నాటకము		నారెళ్ళ పురుషోత్తమకవి.	1890
12. సత్యవిజయము (అచ్చతెనుగు కావ్యము)		అయ్యంనకోట పార్థసారథిసెట్టి	1896
13. హరిశ్చంద్రోపాఖ్యానము		ఆదిభట్ల నారాయణదాసు	1899
14. సత్యహరిశ్చంద్ర నాటకము		కందుకూరి వీరేశలింగంపంతులు	1900
15. చండ కౌశికము (అను హరిశ్చంద్రనాటకము)		వడ్డాది సుబ్బారాయకవి.	1900
16. హరిశ్చంద్రోపాఖ్యానము (హరికథ)		బాలాజీ దాసు	1900
17. హరిశ్చంద్ర మహారాజు చరిత్ర. యక్షగానము.		వండ్ల రాజలింగకవి	1900
18. హరిశ్చంద్ర చరిత్ర హరికథ.		శేషాచార్య	1901

9.	హరిశ్చంద్ర మహారాజుకథ (యక్షగానము)	కొత్తపల్లి సూర్యారావు.	1906
20.	హరిశ్చంద్రోపాఖ్యానము (జంగమకథ)	సీతారామ దాసకవి	1906
21.	నవహరిశ్చంద్ర నాటకము	నరసింహము కస్తూరి.	1906
22.	హరిశ్చంద్ర నాటకము కంచార్ల శ్రీనివాస్.	పోలం వేంకటనరసింహారావు	1907
23.	హరిశ్చంద్రమహారాజుకథ (వచనము)	జయంతి	1908
24.	శ్రీ చిత్ర హరిశ్చంద్రీయ. (నాటకము)	సెట్టి లక్ష్మీనరసింహము	1913
25.	హరిశ్చంద్రోపాఖ్యానము (నాటకము)	మంగు వెంకటరంగనాథరావు.	1914
26.	చంద్రమతి చరిత్రము ప్రబంధము	కె. విశాలాక్షమ్మ.	1914
27.	హరిశ్చంద్ర నాటకము ప్రబంధము	వేంకటకవి	1919
28.	హరిశ్చంద్ర నాటకము ప్రబంధము	ఎస్. భవానందంపిళ్ళై	1919
29.	సత్యహరిశ్చంద్రీయము (నాటకము)	కోలాచలం శ్రీనివాసరావు	1920
30.	హరిశ్చంద్ర చరిత్ర ,,	దొరసామయ్య	1920
31.	హరిశ్చంద్ర చరిత్రము ,,	ఎమ్.సీతారామారావు	1923
32.	హరిశ్చంద్రోదయము. ,,	పండితయ ఓపల్లి వెంకటశాస్త్రిగారు.	1923
33.	హరిశ్చంద్ర చరిత్రము. (బాలసాహిత్యము)	వావిలికొలను సుబ్బరాయ కవి.	1924
34.	సత్య హరిశ్చంద్ర ప్రబంధము చరిత్రము.	చెన్నాప్రగడ భానుమూర్తి	1937

35. సత్యహరిశ్చంద్ర నాటకము శ్రీ.యుత బల్లాస్వామికవిగారు. 1946
36. పూర్వహరిశ్చంద్ర చరిత్రము. తిరుపతి వేంకట కవులు 1946
ప్రబంధము
37. కావ్యవేద హరిశ్చంద్ర విశ్వనాథ సత్యనారాయణగారు 1949
నాటకము
38. సత్యహరిశ్చంద్ర నాటకము దివాకర్ల వేంకటావధాని 1956
39. సత్యహరిశ్చంద్రీయము నాటకము బలిజేపల్లి. 1972
40. హరిశ్చంద్రోపాఖ్యానము. విద్వాన్ దేవరకొండ 1973
(వచనము) చిన్నికృష్ణశర్మ
41. శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము రాయవరపు గవర్రాజు
42. హరిశ్చంద్ర వచనము దేశికాచార్య
43. హరిశ్చంద్ర గుడిపాడి వెంకట చలం.
44. హరిశ్చంద్రోపాఖ్యానము (పాట) హరిహరి నారాయణ ఆదినారాయణ

సంస్కృతము

1. చండ కౌశికము - నాటకము - ఆర్య క్షేమేశ్వర కవి.
2. కావ్యసముదాయః - చంపూ కావ్యము - వెంకటరమణయ్య.
3. హరిశ్చంద్ర చరిత్ర - చంపూ కావ్యము - గురురామ.
4. హరిశ్చంద్ర చంపు - ప్రబంధము - నారాయణ.

కన్నడము

1. హరిశ్చంద్రకావ్యము - రాఘవాంక.
2. భారత వనపర్వము - కుమారవ్యాస.
3. హరిశ్చంద్ర మహారాయన చరిత్ర - మహంత దేశికాంధ్ర కవి.
(యక్షగానము)
4. హరిశ్చంద్రోపాఖ్యానము - యక్షగానము - నంజర్ల భాగవత కవి.

గుజరాతీ

హరిశ్చంద్ర రాస కావ్యము - ధర్మదేవనకవి

హిందీ

1. హరిశ్చంద్ర కావ్యము - భారతేందు.

ఆంగ్లము

1. **Arichandra tbe Martyr of Truth.**
   ముత్తుకుమారస్వామి - 1863

2. **Arichandra Pakyana**—(కవి పేరు లేదు).

అలభ్య హరిశ్చంద్రోపాఖ్యానములు

(కాలక్రమము)

1.	హరిశ్చంద్రోపాఖ్యానము (వచనము)	రామానుజసూరి	1875
2.	శ్రీ హరిశ్చంద్ర చరిత్రము	యస్. జలదుర్గాప్రసాదరాముడు	1883
3.	హరిశ్చంద్ర నాటకము	ఆర్. రామన్న.	1883
4.	హరిశ్చంద్ర నాటకము	కె. వీరాస్వామి.	1892
5.	హరిశ్చంద్ర మహారాజుకథ (నాటకము)	జి. పార్థసారథి నాయుడు.	1895
6.	హరిశ్చంద్ర నాటకము	శేషాచార్లు.	1898
7.	హరిశ్చంద్ర నాటకము	నాగినేని వెంకటప్పయ్య.	1901
8.	హరిశ్చంద్ర మహారాజు చరిత్రము	ఆర్. రామన్న.	1901
9.	చంద్రమతీ పరిణయము.	దుర్గి గోపాలకృష్ణారావు.	1908
10.	హరిశ్చంద్ర నాటకము	బెడుదూరి రామాచార్యులు.	1909
11.	హరిశ్చంద్రోపాఖ్యానము (వచనము)	పంచాంగం రాఘవాచార్యులు.	1909
12.	హరిశ్చంద్రోపాఖ్యానము (ద్విపద)	టి. పెరుమాళ్ళయ్య	1911
13.	సత్యహరిశ్చంద్ర (నాటకము)	వి. నాగుకవి.	1911
14.	హరిశ్చంద్ర నాటకము.	తోలేటి వెంకటసుబ్బారావు.	1911
15.	హరిశ్చంద్ర నాటకము.	తూళ్ళూరి పిచ్చయ్య.	1911
16.	హరిశ్చంద్ర నాటకము.	టి. పెరుమాళ్ళయ్య.	1912
17.	హరిశ్చంద్ర నాటకము.	సూరపురాజు వెంకటరమణకవి.	1912

18. సత్యహరిశ్చంద్ర నాటకము. యస్. వెంకటరమణ. 1912

19. హరిశ్చంద్ర ద్విపద. ఎ. వి. శాస్త్రి. 1912

20. హరిశ్చంద్రోపాఖ్యానము పి. సూర్యనారాయణదాసు. 1912
(హరికథ)

21. సత్యహరిశ్చంద్రనాటకము. ఏ. రామకృష్ణయ్య 1915

22. హరిశ్చంద్రోపాఖ్యానము (నాటకము) వి. అప్పలదాసు. 1920

23. హరిశ్చంద్రమహారాజు నాటకము. టి. లక్ష్మణాచార్య. 1921

24. హరిశ్చంద్రనాటకము. యస్. వెంకటప్పయ్య. 1924

25. హరిశ్చంద్రోపాఖ్యానము (నాటకము) గిడుగు రామబ్రహ్మము. 1926

26. హరిశ్చంద్ర మహారాజు (నాటకము) చెలికాని నరసింహారావు. 1926

27. సత్యహరిశ్చంద్రనాటకము. కాశీనాథుని వీరమల్లయ్య. (కాలము లేదు)

28. సత్యహరిశ్చంద్రనాటకము. చక్రావధాని మాణిక్యశర్మ. „

29. చిత్రహరిశ్చంద్రనాటకము. మంత్రిప్రగడ భుజంగశర్మ „

30. సతీహరిశ్చంద్రీయము. కొండి గంగాధర రామశాస్త్రి. „

31. హరిశ్చంద్రనాటకము. జి. నాగయ్య. „

32. హరిశ్చంద్ర చరితము (హరికథ) దూబాల శేషాచారి. „

33. ఉత్తర హరిశ్చంద్రకథ (వచనము) కొమండూరి అనంతాచార్యులు „

34. హరిశ్చంద్రోపాఖ్యానము మంగు వెంకటరంగనాథరావు „
(వచనము)

35. హరిశ్చంద్రనాటకము. ధర్మవరము రామకృష్ణమాచార్యులు
(అముద్రితము)